BROWN BOOK

TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_204523
UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు.

శ్రీబాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఆదిసభా పర్వములు — మొదటిసంపుటము.

సంస్కృతభారతానుసారము.

కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

ప్రణీతము.

చింతలపాటివారిచే జమీందారులు

శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వరప్రసాద్ బహదూర్ వారి

నామాంకితము.


శ్రీసూహిసభాగ్రంథమండలీముద్రాక్షరశాలయందు

ముద్రితము.

ముద్రాక్షరములు.

All rights reserved

1916.



విజ్ఞాపనము.

ఆర్యులారా! భారతీయులారా!

శ్రీమన్నారాయణావతారం బని ప్రసిద్ధిఁ గాంచిన వేదవ్యాసమహాముని కలియుగమున కాది మహాభారతమును దేవభాషఁజేసి చేసి లోకోపకారము గా వించెఁ. సమస్తధర్మములకు నిలయ మగుటనలనఁ బంచమవేద మని ప్రఖ్యాతి నొందిన దాని మూర్తిత్రయం బన నైకవిధ్యం బొందించి యుపకరింపఁ జేసి. మన దేశములో నీతెలుఁగుభారతమును గని విని యెఱుంగనివా డొక్కఁ డుండఁ డుండఁ. ఆంధ్రప్రపంచమున కదియే లక్ష్యగ్రంథము. ఆభాషయే మన కిష్టము ప్రమాణము. ఆమార్గమే మనకును మార్గము. అట్టిమహాగ్రంథము సంగనీయం బై విఱ్ఱాఁబ్లుచుండ వెండియు నే నట్టిగ్రంథమునే రచింపఁ దొడఁగుట చాపలమే. దాని కనుగుణముగాఁ గొండఱు మహానుభావు లైసనన్నయాదులభారత ముండ నిని నేటి కనియు, ఇట్లు చేయుట నన్నయాదులఁ దిరస్కరించుట యనియు, ఆధికులు తెలిఁగించినదాని దెలిఁగించుట దోష మనియుఁ బలుఁడెఱుంగుల భాషించుచు నన్నుఁ గొందఱు నానీనులకు వినిపింపకుండ లేరు. కానీ నాప్రారంభమునకుఁ గలకారణము కృతాన్ని దిని విన్నవించుకొనియే యున్నాఁడను. దానం జేసి నాయభిప్రాయము లోకమునకు విశదము కాకపోదు. అయినను మఱియు దాని నిట వ్యక్తీకరించుట పౌనరుక్త్యము కాదు. వాల్మీకికృత శ్రీమదాధ్యాత్మరామాయణమునకు భాస్కరరామాయణం బొండు వెలుంగుచుండ నిపు డొన్నిరామాయణములు పుట్టి యున్నవో నే నిట వేఱె చెప్ప వలయునా? కవిబ్రహ్మ యనంబడినతిక్కన సోమయాజి రచించిననిర్వచనోత్తరరామాయణము సర్వోత్తరముగ నుండఁ గంకంటి పాపరాజు మఱియు నుత్తరరామాయణము రచించుట లోక మెఱుంగదా? అది పనికిమాలినపని యని కాని దానం దిక్కనం దిరస్కరించిన ట్లగు నని కాని మన మన సాహసింపఁ గలమా? ఇవ్వుడు నాకుఁ బట్టినయవస్థయే యప్పుడు పాపరాజునకును బట్టి యుండుటం బట్టియే కాఁబోలు తనరామాయణమందు:—

ఉ. వరుసం దిక్కనయజ్ఞ నిర్వచనకావ్యం బై తగం జేసి ను
త్తరరామాయణ మొందున స్మృతి పరిబంధం బూని నిర్మించు టే
పరసత్వం బని ప్రాజ్ఞులార నగపింపం బోకుఁడీ రాఘవే
శ్వరచారిత్రము నెంద నెన్నిగతుల స్వర్ణించినం గ్రాలదే.

అని వ్రాసికొనియున్నాఁడు. ఇట్లే సంస్కృతమందు భోజరాజును దనరామాయణ మునందు:—

ఉక్తం. వాల్మీకిరితరఘుపుంగవకీర్తిశేషై,స్వప్తిం కరోమి కథ మప్రథనా బుధానాం
గంగాజలై ర్భువి భగీరథయత్నలభ్యై, కిం తర్పణం న విధాతి జనః పితౄణాం..

అని మొఱ్ఱపెట్టికొని యున్నాఁడు. మతియు నిట్లనేకులు పూర్వులేకాక యిప్పటివారు నేదో యొక కారణముం బురస్కరించుకొని చేసిన పనియే మరల మరలఁ జేయుచుండుట మొఱ్ఱుగుదుము. ఇది మనదేశమం దాచార మైయున్నదియే కాని నేను గొత్తగా నవలంబించినది కాదు. నాయందుటనే స్వాన్య పాశువ లేదు. నాకు దోమము రాఁ బోదు ఇది యిట్లున్నను మతియొక్కటి చెప్ప సాహసించుచున్నాను చిత్తగింపుఁడు.

మనదేశమం దచ్చుకూటములు లేక భూర్జపత్రములు తాళపత్రములును వ్రాతకు గతియై యున్నప్పు డెప్పుడో వేయిసంవత్సరముల క్రిందట వ్రాయఁబడిన గ్రంథములనుక న్నయభట్టారకుని భారతమునందు లేఖకప్రమాదంబున నైనప్రక్షిప్తములో పాఠభేదములో స్ఖలిత్యములో గ్రంథపాతములో యేమో చెప్పఁ జాలము గాని మూలాతిక్రమణములై న్యూనాధికవ్యత్యయవినిమయాదులు పెక్కులు పడియున్నవి. మూలమునందలికొన్ని కొన్ని భాగములే తెలుఁగునఁ గాని పించుట లేదు. ఆనుగాభాగములు నన్నయాదులే తెలిఁగింపక విడిచివేసినారో లేక సంపాదకులే తొలఁగించినారో తెలిసికొనుట దుర్లభమై యున్నది. సర్వధర్మ భూయిష్ఠం బయినమహాభారతమునందలివిశేషము లిట్లు తెలుఁగునం జూపట్టకుండుటయుఁ జూపట్టినట్లు వ్యత్యయవినిమయాదులు పట్టి యుండుటయుం జూచి నే నాయాభాగములు మాత్రము మూలానుసరణముగా సరిచేసి పూరింప వలయు ననుకొంటిని గాని యదసర్వతోభద్రతం బగుటఁ జేసి దుస్సాధ్యం బగుటచే నాయున్నతమును విడిచి యీయుద్యమమునకు దొరఁకొంటిని. ఇది దానికన్న దుస్సాధ్య మయినట్లు కానిపించుచున్నది. నన్నయభారతమందు పాఠస్ఖలనములు పడియున్న వని తోఁచినపట్ల నై దాఱుభిన్న దేశప్రతులతో మూలముం బరిశీలించి నాబుద్ధికి యుక్తి మని తోఁచినఫక్కీని ప్రవర్తించుచుంటి. ధీమంతులకేని భ్రమాదిము గిలదన్న చో నల్పజ్ఞుఁడను నే నెంతటివాఁడను. నాబుద్ధి పెడతెలం బట్టి నేను దిప్పవాదిం బడినచో నిది మిద్ధ మని బుద్ధిమంతులు నాకుఁ దెలియఁ జెప్పి నాజీవితకాలములో నాభారతమును సరిచేయించినపుణ్యమునం బోవుదురుగాక. పై నుదాహరించిన కారణములం బురస్కరించుకొని నేను మరల భారతమును దెలిఁగింపఁబూనుట బ్రయత్నించితినిగాని 'నన్నయాదుల కవిత్వమున్న మిన్నగా కవిత్వము చెప్పఁగలను నాకవిత్వము సర్వోత్తమము నేను మహానుభావుఁడ' నని

యెప్పటికిని తెప్ప సాహసింపను వేయేండ్లు తలకిందుగ దపస్సు చేసినను నన్న యాదులకవిత్వములో నన్మదాది భారత్వము కొంచె మయినను సరిపడ బోదు. వారికవిత్వము కడ నాయిది పైత్యమే చీ భారతాత్పర్యాలు కలుగుటంబట్టి వెన్నెలరాత్రులు నన్నెగాంచినట్లు నాయాభార్థతిమునులన నన్నయాదులభారతమునకు మతింగ ప్రఖ్యాతియే వచ్చును గావున దీనినలన నే నొకవిధమైనపుణ్యమునే సంపాదించుకొన్నవాడ నగుదు నని విన్నవించుచున్నాడను.

నాకు భారతముపై నిట్టిప్రీతిని బుట్టించినవారు మూతండిగారు. వారిసామర్థ్యమును గుర్తించుట మానంశక్తిగతులంగూర్చియు నిట సంచుట వక్కాణించిన. మాపుగారువ్వలు వేదశాస్త్రాధ్యయనము చేసినపండితప్రవరులు. వీరాయీనాన్నలు మంచిపుత్రుల్ని బ్రబవర్తించిన వారు. నాపితామహునిపితామహులగుసర్వేశ్వరదీక్షితులు గారు రఘుదేవపురము రాజధానిగాఁ గలమంగపాటివారిసంస్థానమునందు మన్నింపఁబడి మహోన్నతఖ్యాతి గాంచినవారు. వారిసహధర్మిణి వారణాసికేశవావధానిగారిపుత్రికారత్నము పాపసోమిదేవమ్మగారు ఘనపాండిత్యముతో యజుశ్చోదము సాంగాధ్యయనము చేసి శ్రౌతవిద్యాభ్యాసముచేసినమహామహురాలు. (ఆమె మహాత్మ్యమును బోధించు పెక్కుకథలు మాయింట దాతియాసులపుస్తకములలో వ్రాయఁబడియున్నవి). మాతండ్రిగారు వేంకటసోమయాజులుగారు మండిలోనిజ్ఞులు. కోటరాజభూపతిదేవుగారిసంస్థానమున నొన్నిసంవత్సరములు మంత్రిపదమును బొందియున్నవారు. వారికి సంస్కృతాంధ్రములయం దసమానపాండిత్యము కలదు. వారుచేసిన జ్యోతిష్టోమాదియజ్ఞములు సర్వజనస్తుత్యములను లతిశయోక్తి కాదు. మాతల్లిగారికిని వేదమునందుఁ గొన్నిపనసలును గొన్నిసామములును వచ్చును. నాచెల్లెండ్రు సంచుకు చదివివే యున్నారు. నాప్రథమపుత్రికకు తెలుఁగున నొంటిమామిడి గ్రంథములు రచించినది. నాచిన్నకూఁతునకు సంగీతమునందుఁ గొంచె మభిరుచి కలదు. ఈ చెప్పినవలన మావంశమున స్త్రీలును బురుషులవలె విద్యాభ్యాసము చేయునాచారము వలిగియుండుదురని తెలియనొప్పు నది యట్లుండనిండు. మాతల్లిదండ్రులకు నాకన్న మున్ను మోమునఁ బిరునామమునలె నొప్పుమూఁడుకొలఁదులతో నుదయించి లక్ష్మీపతి యనుబంధుకు మాయందు పుట్టి (వానిఁగూర్చి మాతండ్రిగారు నాతో నెన్నోమహాస్మృతిపిషయములు చెప్పి యున్నారు.) మూఁడుపవ్వులు జీవించి చిత్తిమరి బంధువర్గమును విడిచి పరమపదంబుఁ జేరినవిచారంబున నాకు, మాతండ్రిగా నెన్నిక పదమువత్సరమున సహోదరాభ్యాసము చేసినాను. నాకు నకారము మూఁడుమాసముల వరకు రాలేదు. ఇట్టిబుద్ధిమంతుఁడను నేను మొదట హిరణ్యాపిదాభ్యాసము చేయ

నారంభించియు నది విడిచి నాగలింగారాధ్యులవద్ద సంస్కృతకావ్యనాటకాలంకారాదులం జదివితిని. మాపితృపాదులు నాకై దాత్రోండ్లు వచ్చినప్పటినుండియు మాటలతో భారతములోనికథలం జెప్పుచుండువారు, దానంజేసియే నాకు భారతముపై నత్యంత ప్రీతి యుదయించె. నే నాకాలమందుఁ దెలుఁగేమియుఁ జదువకున్నను బ్రతిదినము మాగార్హమములో నొకరియింటఁ బురాణము చదువుచుండఁ బోయి వినుచుందు నదియే నా కాంధ్రజ్ఞానమునకు సాధనం బయ్యె. భారతమునందుఁ దిక్కనసోమయాజి గద్యము వినినప్పుడెల్ల నేనును గవిత్వము చెప్ప నేర్చి గ్రంథములలో నిట్టిగద్య మెన్నఁడేని వ్రాసికొనుభాగ్యము గలవాఁడ నగుదునో యని తలంచుచుందు నట్టి తలం పిట్లు భగవదనుగ్రహంబున సఫలం బయ్యె నని వ్రాయుటకు మిక్కి లి సంతసించుచున్నాఁడ. తరువాత నేను శ్రోత్రియమును స్మార్తమును జదివి మాపితృవర్యుల యజ్ఞమున కాధ్వర్యవ మొనర్చితిని. నేను సంస్కృతకావ్యములు చదువునప్పు డొకనాఁడు అల్లమురాజుబ్రహ్మాణ్యకవి యనువారు మానివాసగ్రామ మగుకాటవరమునకుఁ బని గలిగి వచ్చిరి. వారు కవు లని విని నేను వారి దర్శింపఁ బోయి కొంచెము ప్రసంగించి మఱునాఁడు:—

"క. తొగ్రేటిగ్రామమందున, కుగ్రాసంధాన నిచ్చి కుదురుగ నీకున్
బగ్రైసెనుగుతో నన్నము, సుగ్రంగా బెట్ట గలదు చక్కం బోరా.

అని యీపద్యము వ్రాసికొని పోయి చూపిన వారు నాపద్యమునకు మెచ్చి నీకుఁ గవిత్వము వచ్చును లక్షణగ్రంథములు చదువవలయు నని చెప్పి పైపద్యములోఁ గొన్నితప్పులు కల వని దిద్దినారు. అతిప్పు లెట్టిలో తెలిసికొనుటకు నే నప్పుడు సమర్థుఁడను గా జాలనైతి. ఇదియే నా తెలుఁగుకవిత్వమునకు మొదటిపద్యము. అప్పటికి నాకుఁ బదునేనుసంవత్సరము లున్నను దెలుఁగువ్యాకరణము గాని లక్షణము గాని రాదు. అడమొదలుకొని లక్ష్యలక్షణగ్రంథములు చదివి మునుమున్న సత్య నారాయణోపాధ్యాయ మను చిన్నపొత్తము వ్రాసి పిడప మఱికొన్నిగ్రంథములు వ్రాసితిని. అందుఁ గొన్ని యాకృతిత్యాదిని దెలుపఁ బడియున్నవి నాకుఁ గవిత్వము నకు గురువు లేఁడు. శ్రీనాథునిగ్రంథములు చదివి యవియే లక్ష్యలక్షణములుగా గ్రహించితిని గావున నాకవితాగురువు శ్రీనాథుఁ డని చెప్పుచు నమ్మహాకవిశిఖామణి కంతరంగమునం దనేక నమస్కారము లర్పించుచున్నాను.

శ్రీమహాభారతము సకలధర్మముల కాకర మ్మగుటచే లోఁగడఁ జెప్పిన స్థలమప్పిఁచి సముద్రమున కేతా మెత్తినట్లు శ్రీకృష్ణభారతి మనుపేర దాని నాంధ్రీకరింపం బూని కొంతభాగము రచించి దీనిని ముద్రింపించువా రెవ్వరు? దీనిలో

నున్న నాకుటుంబమును బోషించువా రెవ్వరు?అని పేరెన్నిక గన్న కొందఱం జూచియు సఫలమనోరథుండఁ గాఁజాల నైతి. అపుడు నాయుద్యమమును విని పాలవంచ భదాద్రిచలను సంస్థానముల కధీశ్వరు లైనశ్రీరాజాపార్థసారథి అప్పారావు సవై యశ్వారావు బహద్దరు వా రయాచితముగ ధర్మబుద్ధిం జేసి వేయిరూప్యములు తపా లుమార్గమున నాయింటికిం బంపించిరి. నే నెప్పుడును గృతజ్ఞుడఁనై వారికిని వారి కుటుంబమునకు నాశీర్వాదము చేయుదును. భట్లు డ జగ్గయ్యసోమపురవాసు లగు పిరాట్లమృత్యుంజయశాస్త్రిగారు నన్నుఁ గనుఁగొనుటం బొట్లుకొని కృష్ణాతీరమునం గలముక్కాలరాజధానికిం దోడ్కొనిపోయి తత్ప్రాంతాధినాథులదర్శనలాభంబు గలిగిం చిరి. వారియెడ నేను గృతజ్ఞుఁడ. మాప్రభుపాల్లజు లగుశ్రీరాజావాసిరెడ్డి శ్రీచంద్ర మౌళీశ్వరప్రసాదబహద్దరు మున్నెన్నుల్తా నా కప్పుడ నిర్మించి చ్చిన నాటపరియాటు రూప్యములును విలువ గలకొన్ని వస్త్రములును నాకు బహూనూన మొసంగి నా చేయుభారతము నిర్విఘ్నముగఁ గొనసాగించుట కాజ్ఞ యిడి యిది మొదలుకొని ప్రతి మాసమును నాకుటుంబపోషణమునకుం దగునట్లు నూఱు చెల్లయూఱురూప్యంబు లొసం గుచుఁ గొన్ని వేలు వెచ్చించి ముద్రాయంత్రమును దెప్పించి నాభారతి మొదటంతవఱకు ముద్రింపించి న న్నాదరించుచున్నవారు. అట్టిమాప్రభుపుల కభ్యుదయపరంపరాభి వృద్ధి యగునట్లు పరమేశ్వరుఁ డనుగ్రహించుఁ గావుత మని ప్రార్థించుచున్నాను.

మఱియును శ్రీకాకుళపురవాస్తవ్యులును న్యాయవాదులును విమర్శకాగ్రగణ్యులును నగు బహ్మశ్రీ నాగిరెడ్డి కప్పస్వామయ్య బి. యే. గారు తమ కంత మాత్రమును దీరిక లేనివా రైనను శ్రమచేసి నాభారతమునకుఁ బీఠిక వ్రాసి గ్రంథమునకుఁ బ్రాశస్త్యము నలిగించిరి. అట్టివిద్వాన్మణులకును, నాపుస్తకమును జిత్తగించి తమయభిప్రాయములను వ్రాసిపంపినపండితోత్తములకును, నేను దూర మందున్నను నాకన్న నెక్కువశ్రద్ధ చేసి ముద్రాభంగములు కలుగకుండ సంస్క రించిన నామిత్రులు చల్లా సూర్యనారాయణగారికిని, గృతజ్ఞతాపూర్వకవందనము లర్పించి "భారతమునకు రెండవభారతమా" యని యాంధ్రునికృతిబుద్ధిం గొని రోయక నిష్పక్షపాతబుద్ధితో గ్రంథమును జిత్తగించి గుణాగుణంబు లరసి వక్కా ణించుటకుఁ బండితోత్తములం బ్రార్థించి నాయుద్యోగము సకలజనాదరపాత్రంబై యాచంద్రతారార్కంబై యుండుఁగాక యని కోరుచు దీని నిట్లు ముగించి కృతార్థుఁడ నగుచుంటి నని విన్నవించుచున్నాఁడను.

రాజమహేంద్రవరము.
3-3-16

కృతికర్త,
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

శ్రీకృష్ణాయనమః.

వి న తి క .

క. కరుణా దర్శ్వగ నిహమున, బరమున సౌఖ్యంబు లొసగి ♦ పాలన సేయుం
గరము భయభక్తి లొప్పగ, బరమేశ్వరు సంతతంబు ♦ భజియింతు మగిఁ.

బ్రహ్మశ్రీ నరిగాపు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు భారతమును మూలానుసారిగా నాంధ్రంబుఁ బద్యకావ్యముగా వ్రాయఁ దొడంగి యుం దాదిసభాపర్వములు వ్రాసి ముద్రింపించిరి మఱియు నీ గ్రంథపీఠికను వ్రాసి పంపుఁ డనియుఁ గోరి నాకు లేఖం బు వ్రాసిరి. ఇంతకు మున్ను వారి కేను గ్రంథరచయుండను గామిచే వారు వినుకలివలం నిట్లు వ్రాసికొనుఁడు నని తెలుపరి నా కవకా ఁబు చాలదని తెలిపియు మరల వారి కోరిక నను సరించి నే నిట్లు పీఠిక వ్రాయుట కియ్యకొంటిని.

మహాభారతము జనుల కై హికాముష్మిక సుఖంబు లొదవించును పాఖ్యానంబు లను సీత్తులను వేదాంతార్థంబులను విలసిల్లుచు లోకము సుప్రసిద్ధమై యుండి యెల్లరు నెఱింగియే యున్నారు. అట్టి కలియుగాదిని నారాయణాంశసంభవుఁ డగుశ్రీకృష్ణద్వైపాయనమునీంద్రుఁడే బ్రహ్మతేజుఁ డై వ్యాసశిష్యులచే సకలభువనంబులలోఁ బ్రకటితుఁ డై తనరారు. ఇమ్మహాభారతము వేదవేదాంగసమ్మతంబు సకలపురాణేతిహాసహితంబు కలికల్మషప్రధ్వంసనచణంబు ధర్మార్థకామమోక్షప్రదంబు కావ్యనిధి పంచమవేదంబు నాఁ బరఁగు. "చతుర్ణాం పురుషార్థానాం మహి హేతో ర్జయో మతః" అనువచనమున దీనిఁ "బంచమవేదం" బనుట కేరు గలదను. ఇమ్మహాగ్రంథంబు సకలోపనిషత్సారమయంబగు భగవద్గీతలకు బీజభూతంబు నంటనేలను నా భగవంతుం డగుశ్రీకృష్ణునిమాహాత్మ్యము దీని యందుఁ గీర్తనఁబడి యుండుటనేలను నీ మహిమ యిట్టి దని నానావర్ణనము గాను. అదికాలమున జీవితాలు త్రోసిరాజనుకొన్న ప్రక్రియ నాలుగునేఁబులను మాకిచ్చిన ప్రక్రియ నుగ్గాఁబట్టి పెట్టి తూఁగఁగా భారతము నించినవైపు భారమెక్కువై కానం బడియెను. నాటఁగోలె పీఠగర్భమున కాహాభారత మనుపేరు గలిగె. దీనియందుఁ జెప్పఁబడినవిషయములను గల్పనలను వేఱొకగ్రంథమున లేవు. పుట్టోకి కిలరమును విరాటపీనులకుఁ గాకయ పంపు లింపు గానికై వచ్చి నీలిం పిడిపోయిలకు నొగ్గకొని పోయిరి విజయంపు నొసంపుమి. కావ్యం —

"తే. ఈనిమిత్తులతో నంగయుష్టాపేదమును నెఱింగి స్వీయాం డైనపురుషుఁ డెన్న
భారతి మెచ్చునంగి యున్నఁ బండితుఁడు డని, వేఱు వొందంగఁ బాలఁడు పృథివియందు."

శ్రీకృష్ణద్వైపాయనమునీంద్రుని నామహాభారతము సీతాన్వితభాషానిబద్ధంబుగాఁ బురభక్తులుండఁగలను. నొప్పారుగా నుండఁ జేయఁదలఁచి నెల్లలు గడుఁబట్టు లాముగా దేశభాషలయందీప్రబంధవాఙ్మయమును విస్తరిల్ల పిశ్వసంపు భాషాంతరీకరము చేసి యున్నారు. ఆంధ్ర

దేశమువారి కుపయుక్త మగునట్లు భారతమును దొల్లి సన్నయభట్టును తిక్కనసోమ యాజియు నెట్టాగడయును బద్యకావ్యముగా రచియించి శాశ్వతం బగుకీర్తి కి భాతు లయిరి. కవిత్రయవిరచితం బగుభారతమున సంస్కృతగ్రంథమున సున్నయన్నికథలును నీతులును గన్పట్టవు. వారు ప్రాచీనకథాభాగములను గ్రహించి సంక్షేపముగా నాంధ్రీ కరించి వ్రాసిరి. సంస్కృతగ్రంథానుసారంబుగ భారతమును నాంధ్రము బద్యకావ్య ముగా వ్రాసినచో సాధారణజనస్మృతముగా నుండ దనియెలంపున రాజమహేంద్రపురాస్థ స్థులను పండ్రెండ్రు పులు నగునవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు శ్రీకృష్ణభారతం బనుపేర నాంధ్రీకరింపఁ గడంగి రను దిపు డాదిసభాపర్వములు రెండిం ముద్రించి పండి టలోపఁ బూనిరి. నన్న పభట్టారకులు వ్రాసిపవ్యభారతము నందలు వాదరించి చనువు చుండ నెండియుఁ జిన్నతిచర్వితచర్వణముగా భారతమునే పద్యకావ్యముగా వ్రాయ నేల యని యధిక్షేపించుజనులకుఁ గవిరాజుగారు,

"ఉ. వన్నయతిక్కనాదికవివాక్యులకన్నను మిన్నగాఁ దెలుం
గు న్నుడుపంగలాఁడ నధికుండను నే వని కాదు గ్రంథమం
దు న్నెరిగిల్లు లంతలును గోయఁగ నట్టం చని కాదు వెండియుఁ
బన్నుట భారతీవిభుని బట్టివచాపల మంచు నెంచుఁడీ,"

అని సమాధానము చెప్పి యున్నారు. తిక్కనాదుల చూపినపథమున వ్రాసినగొన్ని చరిత్రములనే తెనుఁగుతిక్కనులును వ్రాసి యున్నారు. తిక్కనసోమయాజి సంస్కృతనాటకా మాయణమును దొల్లి వివియించియున్నను మఱల నెన్నఁడు నామాయణపఠనమునే కంకంటి పాపరాజు పద్యకావ్యముగా వ్రాసియున్నాఁడు. కవిసార్వభౌము లిట్లు వ్రాసినదియే నాంధ్రులకు కాకధయందుఁ దమకుఁ గలభక్తి వేమఱొరవంబులే కారణములు.

ఈగ్రంథమునకు 'శ్రీకృష్ణభారతి' మనుపేరు మెట్టుట మిగులఁ దమకాశ్చర్యముగా నున్నయది. 'నామైకదేశే నామగ్రహణా' మ్మనున్యాయముచే, 'శ్రీ' యనుపదముచే 'శ్రీపతి' యనియు 'కృష్ణ' యనుపదముచే 'కృష్ణమూర్తిశాస్త్రి' యనియు సూచ్యార్థ మగుఁగు. శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారిభారతము గాన నిది "శ్రీకృష్ణభారతం" బని సార్థకనా మం బయ్యె. 'శ్రీకృష్ణ' పదంబుచే శ్రీకృష్ణద్వైపాయనాఖ్యుఁ డగు వ్యాసుఁ గ్రహించుఁబు గాన శ్రీకృష్ణ ద్వైపాయనమూర్తిప్రోక్తభారతమునకు ఛాయ యుండుఁ గావున నిది 'శ్రీకృష్ణ భారత' మనుపేరు తగియుండు నని. శ్రీకృష్ణద్వైపాయనవ్యాసప్రణీతములగు మూలభారతమును సంగ్రహించి చెప్పఁబడి యున్నకథాంశమును గాయ్యది 'శ్రీకృష్ణభారత' మని చెప్పఁ బడుచున్నది.

శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారు దేవగుప్తులై యనువారిమూలపురుషులగోదా మం దక్షయసంవత్స రాశ్వయుజమా సాసితపక్ష షష్ఠీ సోమవారము (29—10—1866) జనసం బందిరి. వీరిగోత్రవిమూలప్రవర్తకములోని 'జయకృచ్ఛాలిశేకింబు' అనుపర్ణ ముపిలసఁ దెలియుచున్నది. వీరు బాల్యమును రాజమహేంద్రివరమునకుఁ గుఱ్ఱగాట నున్నకాటవరి మనుగ్రామమున నుండువారై సిదప రాజమహేంద్రపురము నివాసస్థల ముగా నిర్ణయించుకొనిరి. వీరు వెలనాటివైదికబ్రాహ్మణులు, ఆపస్తంబసూత్రులు,

కాశికాగోత్రులు, అష్టావధానశతానధానములు చెప్పుచేతులం జేసి ప్రఖ్యాతి నొంది యున్నవారు. వీరికిఁ గవిరాజ జనుబిరుదనామము గలదు. వీరు పిన్ననాటనుండియు ననేకగ్రంథములను రచియించినట్లు కృత్యాదిం గలపండ్రెండవపద్యమువలనఁ దెల్ల మగు చున్నది.

సన్న యభట్టారకుఁడు తాను ప్రాసినభాగవతమును గాజమహేంద్రపురవరాధీశ్వరుం డగురాజరాజనరేంద్రుఁ కింకరత్వము చేసెనఁబాడ్కిని నిక్కవిరాజు తనరచించిన శ్రీకృష్ణ భారతమును నిష్టామండలములోని చిరంజీవులగు వీరభద్రాదులును, మన్నెసుబ్బా నిత్యాదిబిరుదాంకితులును గనుశ్రీగాదె వాసిరెడ్డి శ్రీనరేంద్రసూళినీశ్వరప్రణవబహుభద్రరు వారి కంకితము చేసెను. ఇమ్మహీవరుఁడు కిమ్మనులతోఁబుట్టిన నిజరాజధాని యగునుక్కల పురమునఁ గొలువుండునుండి ఇమ్మన్నెసుబ్బాగారిప్రతాపహరుండై జగదభీతఖ్యాతిఁ గాంచిన వేంకటాద్రినాయఁడుగారును భూలోకదేవేంద్రుఁడని ప్రసిద్ధిగాంచిన వేంకటాద్రినాయఁడు గారును మాటమ్ము ఱుగఁగొనఁ దనివినవెంబుటఁ బుట్టినవాఁడే. ఇన్నినరుల కుపకారమహస్మనిగణుం డనియు, నిజకులోచితకర్మానుష్ఠాయకుఁడనియు, వేనబ్రాహ్మణభక్తియుక్తుఁ డనియు, శ్రీయుమామహేశ్వరపూజాసక్తచిత్తుఁడనియు, విద్వాలోలుఁడనియు, సమంచితసుగుణ గణసమన్వితుఁడనియుఁ బరియు బ్రస్తుతింపఁబడెను. ఈవిద్వాప్రియుఁడు మఁకవిరాజు నాదరించి శ్రీమహాభారతమును జెప్పుమనుట కెంతయు సంతసించుచున్నవాఁడ. దీనివలఁ దనప్రపితామహుఁడగు భారతకర్తృఁబును విద్వత్ప్రియుఁడు పాతెంబును దెల్లం బగు.

ఇఁకఁ గృష్ణమూర్తిశాస్త్రిగారికవిత్వముంగూర్చి యించుక వచియించెద. ఇక్కవి చంద్రునికవిత్వ మనఁగనొనరాదనిసెంతైసులలితమధురనవచనచమత్కారగ్రాహ్యము మృదు శయ్యాచమత్కృతులు గూర్చుటఁ జేసి మిగులు మనోహరంబై యలరారుచుండు. ఎక్కడనో యొకకొన్నిచోటులం దక్కడక్కడ నాకృతులుం గంటయు నైలి సులభమై యన్వయకాఠిన్యము లేక ప్రాఁకొపాకమై రసపరంపరమై యు నొకతంబుఁ విరులపొట్లము విప్పినట్లు సద్య ములఁ జదువరినుండఁగనే వానిభావము మాఁకసోచుచుమై చదువువారికిని వినువారికిని నాహ్లాదం బొనరించును. ఎన్నియులువ్రాయుచో నిత్తఱి పదియులఁ దడవికొనినచందం బేమియు నుండఁ గారణము గాను. వీరికిఁ గొన్నియుదాహరణములు చెప్పఁబడి:—

ఉ. జాలరిదానఁ బుట్టి పెలుచం దిరిసిండుగిలచాటు కన్నెఁ బే
మీలపొలం గడున్వ్యసుమేనున మానఁజే యిట్టలుంటి నీ
కేల వికారి నవ్ గడియ నిందలు చూతురు కన్యకాత్వముఁ
బోరిలెడు నింద రచ్చు జనసీజనకు ల్వెడలింతు రిల్లారిఁ." పుట 118

చ. కొడుకులుఁ గోడలుం దివ కకుంఠితశక్తిని మెచ్చికొన్నం గడుం
గడు ముద మంది కుంతి బిగికౌఁగిట నెల్లరఁ గుచ్చిచ్చెయొత్తి నా
కొడుకులు శత్రులం గలిచి కోడలితోఁ గుసుఁ గాంగలంబునఁ
గడుకొని పట్టభద్రు లయి కౌతుకమందుచు నుండ్రు గావుతఁ. పుట 312

ఉ. పూవులఁ దావి వోలె నిజపూర్ణమపంథకమందు భక్తమై
నీవు మెలంగుచుఁ బిడక నిచ్చలు మచ్చిక మీఱి రాజనూ
యానభృతాధిపూశతనుడై ఘనవై భవ మంది పొంగుగఁ
బావనమూర్తులఁ గుతులఁ బల్వురఁ గాంచి తలీర్చు మమ్మిరో. పుట 812

చ. చలువల నీనునీడలును సౌరభ మ్మెసఁగల్గుపూలుఁ దీఁ
గలును నుసోహ్యంబు లయి క్రొత్తెడు కోరుల నొప్వనాకులుం
గలిగి నిరంతరంబు గనఁ గన్నులపండువుగాఁ దలీర్చుచుఁ
దళ మగుతోట బాసభకు నల్లడ నిల్పె మయుండు మెండుగఁ. పుట 852

క. ఒరుఁ డొక్కఁ డర్చితుం డయి, పరిశ్రమం బొరుఁడు నొక్కఁ డపగతోత్సాహుఁ డీ
హరియొక్కఁ డర్చిసుఁ డైనఁ, బరిశ్రమం బొందు విట్టపశ్రీకు మెల్లఁ. పుట 405

సంస్కృతభారతమునుగోని కథలను విపులకథయు మూలము తిక్కనిసంకథయు శాస్త్రి గారు ప్రతిజ్ఞచేసి చంకఁబు, మూలానుసారంబుగనే భారతంబును వ్రాసియున్నారు. మూలగ్రంథము నున్నట్లుగా నీతులును గొన్నిచోట్ల వివరములు విడిచి పెట్టుటకు కారణము సంక్షేపించి భారతమును వ్రాయవలయుటకై యుండవచ్చును గాని మూల ముపకరణంబుగఁ గొన్ని చోటులఁ వారు వ్రాసియున్నవాక్యము వేయ్యడిగాఁ నిశ్చయింప సాధ్యము కాదు. వారువ్రాసినకాలంబు సంస్కృతభారతంబుఁ భారతభేద ములు చాల నుండెనేమో యని యూహింపవలసియున్నది. నన్నయభట్టారకుఁ డాది సర్వంబును శ్రీవేదవ్యాసమునీంద్రుఁడు మహాభారతమును మఁగుఁ నిర్మింపఁ బూని వానిని బ్రహ్మమూర్తిమెయి రచనాప్రారంభమే వ్రాయించుటకు, నాయాదరాభ్యుదయ నిజశిష్యు లగుసుమంతుఁడు మున్నగు వారుచే వేఁడ వమమూర్ధ్వగ లివయుఁ బ్రతిక్రియాకార్యంబు లొనర్చి నిజాసనాసీనుఁ డగుచు వారలకు వక్తవ్యాంశమెంబు బోధించుచుండు, స్థితిదాత్మ్య వశ నిశీథంబు వెల్వడు జాడలు గాన్పింపఁ బ్రాచీ యుషస్సు వికసిల్లి పట్టి యయ్యాత్రీని సృష్టకాయుఁడైన వ్యాసభగవానుఁడు మున్నగు వారలు సహితమై వ్యాసుఁ డాన్ని భారతములను విపులించి చెప్పెను. మూలంబు నందు నీయభారతంబుఁదగు వివరత్వాక్యములు లిఖ్రగ్రంథనిస్థితిచే బ్రహ్మాండ మైతి.

మహకవిరాజుగారిభారతాంశకథారచనము సుతిపాత్రము. మూలంబు నున్నక్రమంబు దప్పక వ్రాయుట కలిగి. ప్రాయికముగాఁ గొన్ని చోటులఁ గోపించి వ్రాసి నట్లు చెప్పుకొన్నారు. మూలమునకు భిన్నమైన కొన్ని విషయములకు వారిమై తెలుఁగు చేసి యున్నారు.

"మా. రాష్ట్ర ప్రతిష్ఠితో ధర్మో ధర్మాన్ స్వాన్ పరిపాలితః
రాష్ట్రో యజ్ఞక్రియా స్వా యజ్ఞా దేవాః ప్రతోషితాః ॥
దేవా వృష్టిప్రదాస్తేభ్య ఓషధయః స్మృతాః
ఓషధిభ్యో మనుష్యాణాం భూయో స్యాత్ సంభవో హితం" సంస్కృతభారతము.

చ. ధరపై ధర్మ్యము న్నిలుపు ధర్మ్యులు ధర్మ్యము లిచ్చు సస్యరా
ధ్యములు నేఁగోటికి నుదం బగు మాదితు లైనదెనతల్

పరఁగ సువృష్టి నిచ్చెదరు వర్ష మునం బ్రభవించు సోషధుల్
కర మగునోషధీప్రతతులం బ్రజ వర్ధిలు నాతఁ డల్పుఁడే. శ్రీకృష్ణభారతము పుట 89

ఇది నన్నయభారతమున లేదు.

"మూ. అహం హి పూర్వో వయసా భవద్భ్య స్తే వాధివాదం భవతాం వ్రయుంజే
యో విద్య మూ తపసా జన్మనా వా వృద్ధ స్స పూర్వో భవతి ద్విజానాం॥" సం. భా.

లే. వయసునంజేసి నేఁ బెద్దవాఁడఁ గాన, వినఁ బి మీ కొనర్వఁగ లేదు విద్యచేఁ
దపముచేఁ బట్టుకచేఁ దగి యెసుండు, పెద్ద యను వాఁడె పూజ్యుండు ద్విజాలలోన.

శ్రీ.కృ.భా. పుట 145

ఇదియు నన్నయభారతము లేదు.

"మూ. నాస్యచ్ఛిద్రం పరం పశ్యే చ్ఛిద్రేణ పర మన్వయాత్
గూఢో గూఢస్య హి వాంగాని రక్షే ద్వివర మాత్మన॥" సం. భా

క. తనఛిద్రము వెలిపుచ్చ కొ,రునిఛిద్రము లెఱిఁగి కార్యరూఢి మెలఁగుచుఁ
మనుజేంద్రుఁడు రాజ్యాంగము,లను గూర్మను రీతి లోన డాఁపఁగ వలయున్. శ్రీ.కృ.భా. 245

దీనికి నన్నయార్యుఁడు:—

క. అమలినమతి నాచ్ఛిద్రిము లన్య లెఱుంగ కుండఁ దా నన్యచ్ఛి
ద్రము లిమ్ముగ నెలుఁగుచు జే,ర్మ్ము గాలము నెఱిఁగి మిత్రసంచన్నుం డై.

అని వ్రాసియున్నాఁడు.

"మూ. కంటకో హ్యపి దుశ్చిన్న ఆస్రావం జనయే చ్చిరం
న చ మేధా ప్రశంసంతి శత్రూణా మువకారిణాం
నాసన్నిజేయో రిపు స్తాత దుర్బలోపి కథంచన
ఆల్పో ప్యగ్ని ర్వనం కృత్స్నం దహ త్యాశ్రేయసంశ్రియాత్." సం. భా.

క. సులు యని తోలఁచి సాఁ, లలఁతి గదా యనుచు నున్న నరి భీకరుఁ డా
ములు సగము వచ్చి నిలిపిన, బలుఁ ద్రాణ ముదయించి నేలఁ బడ మిడ నగునే.

క. అలఁతి యని దాయ తమలో,మెలఁగెడు నని కరుణఁ దలఁచి మిన్నక నిలకా
డలఁతు లనుగ్గిక్కణములు, పాలమునఁ బడి నమునెల్ల నూడ బడఁగించుఁ. శ్రీ.కృ.భా. 245

ఇప్పట్టున నన్నయభట్టు:—

క. తన కపకారము చేసిన,జనుఁ డల్పుం డనుచు నమ్మి జడమతియై చే
కొనఁ జన దించుక ము ల్లయి,నను బాదతలమున నున్న నడవఁగ నగునే.

క. చాలుఁ డని తలఁచి రిపుతో, నేలిదమునఁ గలసి యునికి యిరి కార్యమె యు
ద్ధాలానలకణ మెంచక, చాలదె కాల్పంగ నుగ్రశైలాటవులన్.

అని నెలిఁగించెను.

"మూ. మహారాజ విజానీహి య త్త్వాం వక్ష్యామి భారత
మమూర్షు కాషధ మివ నరోచే తాపి తే కృతం
య ద్వై పురా జాతమాత్రో రురావ గోమాయువ ద్విస్వరం పాపచేతాః
దుర్యోధనో భారతానాం కులఘ్నస్సోయం వక్తుం భవతాం కాలహేతుః

గృహే వసంతం గోమాయుం త్వం వై మోహా న్న బుధ్యసే
దుర్యోధనస్య రూపేణ శృణు కావ్యాం గిరం మమ.'' పం. భా.

చ. ఖలుఁడన్నుయోధనుం డిరేఁడు గర్జినవేళ శివారపంబునక్
గొలుపతి యేఁడ్చి దుర్భికుమల్ గన నయ్యెను లెక్కలప్ప డేఁ
జెలిసితి నీకు వీఁడు కులతిక్తము వీడు మటంచు నీవు నా
వలుకు నుమాన్ము వౌమనముభంగి గ్రహించ వనిస్తవృత్తి మై.

క. నక్క నుయోధనుపమ, నక్కట కొని నీగృహాంబునందు మెలంగుట్
మిక్కిలికష్టం బగు నీ,కిక్కడిమోహంబు కాని యెయ్యుఁగవు దీనిక్. శ్రీ. కృ. భా. 484

ఈప్రకరణమందు నన్నయభట్టారకుఁడు:—

క. ఖలుఁడ డగురోధనుఁ డెన్నఁగలతోడన యుద్ధబిల్లె గోమాయుగణం
బులు సెలఁగె దుర్నిమిత్తం,బులు పెక్కులు పుట్టె వీనిపుట్టినవేళక్.

అని సంగ్రహంబుగాఁ జెప్పెను.

ఁమా. హిరణ్యస్థీవినఃకాంక్షి త్వమీణో వనఁచరాట్
గృహే కిల కృతానాపాట్ లోభా క్రాంతా న్యపీడయత్
స చోపభోగలోభాంధో పైరణ్యాస్థీ పరంతపః
మోహాత్మా తప్యతే పశ్చా న్నృత్తీమా పురుషో యథా.'' పం. భా.

చ. ఆడవులఁ జెఱిడి నీసెదునిహంగములం గని రాఁ జొకండు వే
గపడ ధనలోభ మాశకునిపం క్తులఁ బట్టి గృహాంబునందుఁ గ
ట్టుదు నవి చిత్ర మోయెను గదుంగదునాస చెలాఱ్చి తర్జగిక్
జెడకుము పాండుపుత్రులకుఁ జెడ్డఁ దలంచి శపింతు వవ్వలక్. శ్రీ. కృ. భా. 484

నన్నయ దీనిని విడిచిపెట్టినాఁడు. ఇట్లక్కడ నక్కడఁ జూచుకొనునది. ఈగ్రంథ కర్తగా రుభయభాషాప్రౌఢిమ్యము గలవా రనుటకు వారిరచనలే నిదర్శనములు. ఆయా సందర్భములకుఁ దగినకరణిని గొన్ని చోటుల సంస్కృతభూయిష్ఠములుగాను నక్కొన్ని చోటుల దేశీయములుగాను రచన చేసియున్నారు. సంస్కృతమైనను దేశీయమైనను సమంచిత పదములనే కూర్చియుండుటచే జదువరులకు మనోజ్ఞముగా నుండును.

సంస్కృతరచనలు:—

న. సలలితోత్పలదీపికాసన్నిభైకవరాంగుల న్నదీ
ప్రులినతలంబులన్ గృహకభూధరకందరమందిరాంతరం
బుల మృగయానిలప్రకితపుష్పసరీమళ సందినంబులన్
సలిపె నృపప్రసంగము లనాతృషు న్వీడ కేదుగ్ధముల్. పుట 184

క. ధరణిం దోఁచె నిదాఘము, తమ్మిఁ బాసి కణంగలేదనిద్ధగ్ధరా
ధరకందరప్రస్థితపరమృగాక్రందనంబు పరికింపంగన్. పుట 339

ము. హరినీలప్రతిమానగేయరుచి లయ్యాకాశకాంతారవ
ప్రణతాక్రాంతనకింకిణీకలితనాపం బూని రంగస్థలాం

తరమం దొప్పె నువర్ణకంటకము మేనం గ్రాల నేంద్రాయుధో
త్తర కాలాంబుదమో యన న్వివిధవాద్యంబు ల్మ్రోయఁగన్. పుట 235

తెలుఁగురచనలు:—

సీ. కడుపులోపలిచల్ల గదలకుండఁగ నింట, నిట్లుండ కడకు కే లేగినాఁడ
నేగి యంతన పోన కట్టెట్టు మెట్టుచు, మెకములగమి నేల మెసవినాఁడ
మెసవి యంతన పోక వెసఁ బాఱుపందిపో నఁటకరిన యేల పఱచినాఁడ
బఱచి యూరిగ పోక పాపపీనుఁగు నెత్తి తపసికుస్తుక కేల తాపినాఁడఁ

గీ. దాపిటిని గాన దియ లేక శాపనుండు, పామునే జూపు మని తిట్టె భామ చెట్టె
నకట చెడుపోకలం బోయి యూగడముగఁ, గ్రొవ్వియుండినవారికిఁ గొడవ లరుదె. పుట 90

చ. మడతికొ నీవు ముష్కరఁ గుమారులఁ గంటివి గాని చెండియఁ
బడయఁగ జిత్త మా నయినఁ బంపను ది ప్పని నిన్ను వారికిం
గొడుకులమీఁదఁ బ్రేముడి యగుం గద నీ కది కూర్చుఁ గాన న
ప్పడఁతికినిం దయం గడుపు పండఁగఁ జేయవె నాకుఁ గ్రీతిఁగన్. పుట 214

ఉ. కొండల నాలఁ గాయుచును గుస్తుగబంటిగ మెక్కి మాంసముల్
మిండఁడు వీఁడు వెన్నలును మీఁగడ పాలును దొంగిలించుమఁ
మెండుగఁ జెయ్యఁబట్టి బలిమిం గలభేతల నంటి తూలఁడై
యుండుట యిందుఁ గాని మతిదొక్కి విశేషముకల్మి యిందుమే. పుట 408

నెక్కి వీశ్వరునికవిత్వము నెక్కు నోటుల నన్నయాదికవిత్రయమువారికవనముం బోలె నెంతయు లలితమధురమై నున్నయది. కొన్నిస్థలంబులఁ బన్యములఁ జదువుచు నన్నయార్యుభారతంబులోనిపద్యములను జదువుచున్నట్లే తోఁచెను. ఒకేసందర్భమున నీకవిగారు వ్రాసిపద్యములను నన్నయార్యుఁడు వ్రాసినపద్యములను జదువరులు పోల్చి చూచుటకై కొన్నింటిని వ్రాసెద:—

శ్రీకృష్ణభారతము:—

మ. ధరణీదేవునిమానసంబు నవనీతప్రాయముం బల్కు బం
ధురధారానిశితాసితుల్య మిఁక రెండుఁ రాజవంశంబు నఁ
బరికింపఁ బరీతి నందునను శాపంబుం గొలంగింప భూ
సురసంతానిని నేర్చు నేర్చఁడు మహీశుం డెవ్వఁ డీనియ్య. పుట 44

నన్నయభారతము:—

ఉ. నిందునునంబు నవ్యనవనీతసమానము పల్కు బాహుజా
ఖండశస్త్రశౌల్యము జగన్మతి బ్రాహ్మణమంత్ర నిక్క మీ
రెండును రాజులందు నిరసింపము గాన్పన విప్రుఁ డోపు నో
పం డతిశాంతుఁ డయ్యు వరపాలుఁడు శాపము గర్మమృతింపఁగన్.

శ్రీకృష్ణభారతము:—

మ. ఇనుఁ డస్తంగతుఁ డైన ధర్మ్మముల కెంతే లోప మా నంచు నే
ననుమానింపక లేపితి న్నిను మునీంద్రా యిందు శాతప్ర గ

లిన్ని వైరింపు మట్టించు వేడెడ్డ గృపం గీలించి రక్షింపవే
యన వే మేలొక్కానుదాక నుండ కినుఁ దే లస్మంగసుండరుయ్యిడిఁ. పుట 87

సన్నియభారతము:—

క. ఇనుఁ డస్తమించఁ బోయిన, వనభూ లోధింప నలసె నవుడు నామే
ల్కానునంతకు నుండక యినుఁ, హొనరఁగ నస్త్రక్రికేగ నోడఁడె చెపుమా.

శ్రీకృష్ణభారతము:—

ఉ. అలఘుఁడు కుంతిభోజునకు నాత్మజ గ్రొ నసుదేవుచెల్లె లై
సలితకీర్తి కాసుఁ డగుశంతనుభూపతినూతికోడ లై
కులపతి పాండుభూవిభునకు న్నతి గ్రొ తగి మమ్ముఁగంటిలి
డ్డలఁ గని పాల్చుచెల్లి కకటా యిటు శాలను ఁండ నయ్యెనే. పుట 282

సన్నియభారితము:—

సీ. కుంతిభోజాధిపుకూఁగురు నసుదేవుచెలియలు మఱియు ఁచిత్రవీర్యు
కోడలు కాఁగపుటిభూషణుఁ డైనపాండుమహాదేవి పగమధ్య
పగ లైనకొమకులఁ బడసినయది పుణ్యనుకుమారమూర్తియు ఘనిపరార్థి
శయనతలంబున శయనించియును నిద్ర వోనియది దిప్పఁ గొంది కటికి

ఆ. నేల గండ్లు బూర్వ నిదరి వోయెడు నన్నెయ్య, లెల్ల కంటె నిద్రఁ దగిన నుతులు
వాలుమెకము లున్నవాని మని తలఁపక, మంచి యుండి రేమినుడిక్కి యొక్కొ.

శ్రీకృష్ణభారతము:—

ఆ. కూపశతముకన్న వాఁ యొక్కఁడు మేలు, వాపిశతముకన్న వరము క్రతువు
క్రతుశతంబుకన్నఁ నుతుఁడో ప్పుఁ దప్పుఁ, శతముకన్న ఘనము సత్య మరయ. పుట 187

సన్నియభారితము:—

వ. నుతజలపూరితంబు లగునూఁతులు నూఱిటికంటె నూనృతి
ప్రాఁ యొకబాఁ మేలు యుతీ ర్థులు నూఱిటికంటె నొక్కఁ స
క్రతు వది మేలు తత్క్రతుశతంబునకంటె నుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు నుడఁగఁ.

ఇట్లు కొన్ని యోసులు సన్నియభట్టు విస్తరించి వ్రాసిపోవఁబడి కృష్ణమూర్తిశాస్త్రి గారు సంగ్రహించిరి. సన్నియభట్టు సంగ్రహించి వ్రాసిపోవఁబడి కృష్ణమూర్తి శాస్త్రిగారు విస్తరించియు వ్రాసి యున్నారు.

ఈగ్రంథమును చక్కఁ జేసి పుడఁ దన్ను నిజాశీర్వచనములు పూర్వకముగా ప్రోత్సహించిన బ్రయుక్తంబు లై చదువరుల కెంతో యుపయోగపడు నని తలంచెను:—

"కానక కన్నకందువులు"	పుట	175
"ఆందనిక్రూనిపండులకు నన్నులుసాఁచి"	పుట	179
"ఆన్నులమిన్న కన్నుఁగవకుం గట్ట నట్టు గా"	పుట	179
"కడుపుపండగఁ జేయఁ"	పుట	214
"పిలువనిపేరంటము"	పుట	285

"లెక్కకు మిక్కిలి"	పుట	278
"మూడుకాళ్లమనలి"	పుట	318
"పెట్టనికోట"	పుట	379
"పిల్లను గ్రుడ్డు వోలె బెదరింప"	పుట	382
"చెప్పకు చెమ్మరు"	పుట	386
"నాడివత్తలయి"	పుట	421
"నిలువెల్ల నీటుగా"	పుట	488

ఈకవినిన్నాన్నికివసంబుసఁగొంచెమించుమించుగ సంస్కృతాంధ్రంబులు రెండును సమానంబులై యున్నట్లు తోఁచుచున్నది. సంస్కృతి మైసును దీసుఁ గైసును సురుచిర పదములనే ప్రయోగించి యాయాసందర్భముల కనుగుణంబుగా హృదయంగమం బగు రీతిని రసపోషణంబు చేసి యున్నారు.

శృంగారరసము:—

చ. ఆరవికుంతలప్రవాళ స్వేదలు నాపుఁబాదాబియు నూర్పుఁబాదాబియుఁ
సిరిఁ గొనుచెమ్మటం బడిసి సిస్తగుకస్తురిబొట్లతాబియుం
గురుసుచపాళిగందవోడిఁ గూరినపయ్యెదవిప్పతాబియుఁ
బరియఁగఁ దార్చి గాఢ సనవీధి విహారము సల్పిరొల్పుగన్. పుట 134

చ. పరిమళ మెల్లుచుండు తెగబారెడు నల్లనిసాగకొండ్రుకల్
సుపలుదీసు లేఁతిపరిఁ బచ్చెమ్మగివోనఁగఁ బాఱు ప్రోలు బం
గరు గిసెమెమ్మగంబు నెఱి గ్రాలెడువెన్నెలతోని దూఱు భా
స్వరమయి చేరలం గొలుపఁ జక్కనిచక్కనిదొక్కు వీనిచేర్చిమల్. పుట 328

వీరరసము:—

శా. దైత్యుల్ నిత్యపరాక్రమక్రమలసద్ధైర్యాతిశౌర్యంబునం
బ్రత్యాలీఢపదన్నఁబో స్థగితరత్నవ్రాతహేతిచ్ఛటా
పర్యాహారవిహారధూరిసమరవ్యాపారుఁడై పోర నా
దగ్ధుల్ శ్లాఘ్యము దక్కి ధైర్యము చెడఁ దిక్కు ల్వీలోకించుడున్. పుట 63

కరుణరసము:—

చ. కలకలలాడునీమొగము కన్నులఁ గాంచినదాది గాఁగ నా
లలపలపంట యందు నెద భాగన నేయుమఁ బెండ్లియాడఁ గా
దలఁచితి నట్లనీవు ఖిలధంబుగఁ బోయితె నన్నుఁ బాసి పా
ములకొనఁబాలై యంట ముద్దియ నే నిఁక నెట్లుబ్రాతుదున్. పుట 54

అద్భుతరసము:—

స్రగ్ధర. ఏనాఁడే మేగుశైలం బిడిసి పడినఁ గానీ సహస్రాంశుఁ డాభా
పీనుండై పొడ గానఁ డెందరియుననులు నే ల్లఁడ జల్లాయుఁ గానీ
సారిణాపాయుఁ డగానీ నడి గిలకిడుగుఁ జేఁ బాయిం గూలి పోనీ
నానోట న్వమ్మనూట న్నడతు నిఖిలము న్నాథ్యఁగా నెవ్వఁడంటిన్. పుట 185

హాస్యరసము:—

సీ. స్ఫటికసంఘట్టితస్థలము జలాశయ మని నిశ్చయ మెగఁ దోచికొని గమించె
స్ఫటికాంబుజములఁ బరిస్ఫుటవాపి గని స్థలం బని నొచ్చి నీటిలో వార మునిఁగె
సంపూర్ణద్వారదేశము విహారం బని చొరఁ దలఁ గొట్టుకో మొక్కపడియె
విపులాంబు సంపూర్ణం బవ్రప్రదేశం బని నడిఁ జని రొలఁదిందు నడి నగచ్చె

గీ. సమతలం బున్నతం బని చక్కనడచి, యొకసిమెంటీదిఁ జెక్కుచక్ల మూహ చేసి
శ్రీ నెన్నుఁ గొనక భిన్నుఁడై యున్నఁ గాంచి, నలుగురును వాస్తు లెఱఁగుల నగిరి గగిరి. పుట 419

భయానకరసము:—

సీ. బ్రహ్మాండభాండంబు పటపటఁ బగిలెనో భూమండలం బెల్ల బూరటిలెనో
కులపర్వతం బేది కూలెనో పిడినిఁ బ్రళయాగ్నులము రేఁగి పగిలెనో యేమొ
మింట నూగ్యుఁడు చెగి మంటిపైఁ బడియెనో పుష్కరావర్తముల్ పాఱి నిండ్కొ
లిట్టు సాగర మొక్కపెట్టున ప్రీలెనో పితుగులమొత్తంబు పడియెనేమొ

గీ, యనుచు నెల్లరుఁ బిద్ధ్వా మాయుచుండఁ, బాండవులు ద్రోణ పీఁదికిఁ బాఱఁ జనిరి
సుకుమారశరీరంబు నివ్వాఁడగు దోపఁ, బూచి గురోధ్యనునిమేటిమఱువు సనిరి. పుట 286

ఇట్లు తక్కిన రసముల కుదాహరణములు చూచుకొనునది.

ఇందుశబ్దాలంకారములును నర్థాలంకారములును సముచితగీతులం గిస్పష్టముచున్నవి.

వృత్త్యనుప్రాసము:—

సీ. కన్నఁ బిడ్డలకన్న మిన్నగా బ్రజ నెన్ని మన్నించి చన్నలో నోన్నతుండు
పున్నె మున్నె మెఱుంగి కున్నోదల నెన్ని తమ్ముగా గన్నవిద్యున్నతుండు
జన్నిగట్టు లటన్న వెన్నులుగా నెన్ని కర్నిన్నఁ గైకొన్నమహోన్నతుండు
మన్ని యీఁడుల మన్ని కన్నన్న యని యెన్ని తెన్నుఁ జోకున్నఁ గాఁజన్నయుండు

ఆ, నిన్నుఁ గన్నతండ్రి వెన్నుని కిష్టుండు, నేల యుఱివాఁడు లేలినవాఁడు
మనపరిక్షీతుండు గొనిసె వైవాతంబు, పాపకర్ముఁడైన పాము గఱచి. పుట 88

బమ్మెరపోతన కిష్టం బగునంత్యప్రాసము సీకవిగారు కొన్ని చోటులఁ గూర్చి యున్నారు.

శ్రీకృష్ణభారతము:—

మ. కనియెన్ సర్వపిశాచేశ్వరుఁడు వేడ్క న్మాలతీతీరమం
దనఘాచారమునీంద్రకోమలకంధాకీర్ణదివ్యారమున్
వినివృత్తోన్మృగవాహనైరము జగద్విఖ్యాతసద్వ్యాగమున్
ఘనమాహాత్మ్యనివాస ముగ్రధవసంకాశమ్ము గాంగాగమున్. పుట 155

పోతన:— (దశమస్కంధము--పూర్వభాగము)

మ. కనియెం గృష్ణుఁడు సాధునీరము మహాగంభీరముం బద్మకో
కనదస్వాదుననోదమొదమదభృంగధ్వంధ్వకుంకారమున్
ఘనకల్లోలలతావితానవిహరత్కాదంబకోలాహలా
స్వనవిస్ఫారము మందవాయుజవకాసారంబు గాసారమున్.

శ్రీకృష్ణభారతము:—

మ. శశలాంఛనుఁ గృష్ణుఁడు నెమ్మనమ్మున జగద్రక్షాహితప్రక్రియా
పటిమాక్రమము విక్రమాపహృతభవ్యద్వేషికృన్నక్రముక్
బలదాంతానురవక్రముక్ ఖరముసీట్పాపాపహుకర్ముక్
విలసద్వైధవబద్ధశక్ర మఖతోర్వీచక్రిముం జక్రముక్. పుట 414

ప్రతాపరుద్రీయము:— (అష్టమస్కంధము)

మ. కరుణాపాంగుఁడు కోరి వాటిచనుక్ ఖండింపఁగాఁ బంపె స
త్వరనాకాకంపితభూమిచక్రము మహాహోప్తిద్విస్మృతిగచ్ఛటా
పరిభూతాంగుకుక్రముక్ బహుసిద్ధబహ్మాండభాండచ్ఛటాం
తరనిర్వక్రము భాసితాఖిలనుధాంధర్ఛక్రముం జక్రముక్.

శ్రీకృష్ణదేవరాయలవారి ఆముక్తమాల్యదలోని శ్రీనాథకవి వ్రాసిసనీనపద్యములయందు సాహిత్యంత్రాలోచనలు గలవారి దృష్టిని బాగుగా ఆకర్షించినవి.

శ్రీకృష్ణభారతము:—

సీ. నీలంపుఁజాయఁ గన్నులఁ గాఁగా జాఱి యుగిమిన్నులఁ దేలు మేనివాఁడు
కందమ్మునం గస్తూరి లలమ్మునఁ గప్పిన చందనమ్ము లగుకన్ను లమరువాఁడు
ఘన్నమజాల్మి పొలికి కిలసిల్లి మున్గఁగు లెక్కఁడునగువెలుఁగువాఁడు
మేటిమారునికొమ్మకూటంబు గాఁ గొప్పి డిం పైనవెడఁదయురంబువాఁడు
గీ, సన్నపుఁ గనుమీఁగనూఁగుమీసములవాఁడు, పిడికిటిను బట్టి నిమి డెదునడుమువాఁడు
మేనయత్తకు నాపుట్టువైనవాఁడు, సర్వకళాఖిలదుర్జనుం డర్జునుండు. పుట 334

శ్రీనాథుని పలుకులు:— (కాశీఖండము—ప్రథమాశ్వాసము.)

సీ. ఱుఱు వెన్నలగోనిధాటిఁ బెల్లికొనఁగ నంసుధాకర్పూరము గాఁగఁ
బన్నీరిపొన్నారిచిఱుతకొమ్మకటిన్నాయ నసలుకొల్పినమషీరసము గాఁగఁ
నిర్మలాల్కుంచిత శ్వేతస్మిత్రమొగిడెలసరసంపుపుప్పొడ్లు వారిదళముగఁ
దొగయుమన్నియ లేఁతతోలసంఁగకొంబాయ కమిసియ గాఁతురాగంబుగాఁగ
గీ, పన్నములు నూఁడి యామిన్యపుమముస, నమముచిత్రింపఁ దూలికచుండ మైనఁ
గొమ్మురఁ యంపుగాదనఁ గొనిపోవుచుండె, ప్రాచికఖ్యాత మాణిక్యపదక మయ్యె.

శ్రీకృష్ణభారతము:—

సీ. పకలోసనవ్యత్యసంకోళితంబులు దిర్పుకాపులసహితీయములు
బిధవాసామనాఁరిభ్రాంతులయాంగలాపనేకరాగలత్యున్నతములు
చిత్రనిర్మాణప్రసిద్ధి నంగీ నాట్యశాసనాదన్నిన్నయాలములు
పరిచితానుస్వారపసుటక్షరిం బులుసవ్యామణీకుట్టమాదిసమంచితములు
గీ, పుష్పదామసరిచ్ఛన్నభూతలములు, భిన్నభాష్యాన్వితంబులు లలితాకములు
భూసురేంద్రులు వీడియిచ్చిరి నాసనంనిండ్లు, గన్న నొనరించె నాసహాదేవుఁ డపుడు. పుట 398

శ్రీనాథుని పలుకులు:— (కాశీఖండము—చతుర్థాశ్వాసము)

సీ. పరిచితభూపాలపరిచితంబులు మాణిక్యాంగశ్మశ్రుణపాణింధమములు
బజాంళసిద్ధార్థిజంబాలకుండంబులు పటురామామాదిభాషితములు

తింత్రిణీకరసోపదేశధూర్తగములు బంభీరసీరాభిమంత్రితములు
హైయంగవీనధారాభిషిక్తంబులు లలితకుస్తుంబురుల్లంఘితములు
సీ, శాకపాకరసావహీపాడనములు, భక్ష్యభోజ్యలేహ్యంబులు పానకములు
నున్న నాగలయోగిం బు సమృద్ధి, వెలయు నొని యిచ్చె నొండొంప వివిధములను.

ఈగంధకర్త గారు ప్రాచీనగీర్వాణాంధ్రకవులకవిత్వములయందు బరమూదసంబు కలవా ననుటకు శ్రీకృష్ణభాగతమునందలి పెక్కుపద్యములు నిదర్శనము లై యున్నవి.

శ్రీకృష్ణభాగతము:—

మ. ధర గంపించెఁ బయోనిధు ల్లలఁగెఁ బ్రాణాళిఁ భేదిల్లె ది
క్కరులుల్ ఘీమ్మని గంతుఁబడియె రిక్కల్ రాలె భూమీధ్రములో
విరిసెన్ కృష్ణపదం బఖిలభవ్యోత్పత్తి రేవెట్లనుం
దరపే దగతి దప్పి చెల్లకడలిన్ దీపించెఁ జెండీరకటుల్. పుట 74

తిక్కనసోమయాజి:—(విరాటపర్వము, చతుర్థాశ్వాసము.)

మ. కలఁగెం గోయధినస్తకంబు గిరిగర్భం బెల్ల నూటాఁగ సం
చలనం బొందె సుధాకరాలయ మాకాశక్రి నుల్లంఘించె నొం
దల మండెం ద్రిదశేశ్వరుబ్రహ్మ పాకారంబు ఘూర్ణిల్లె నా
కులమయ్యెన్ గరిహారకాకులను సంక్షోభించె నవ్వేధయన్.

శ్రీకృష్ణభాగతము:—

తే. చంద్రుఁ డుదయించి దీపింపసమయమాదు, సంద్ర ముప్పొంగు హాగఁ డప్తంబు నొందఁ
దాను నస్తంబు నొందు నాఁ దఱుగు నగయఁ, దనయుత్పత్తిక్షయంబులు తండ్రివ కద. పుట 88

ఈపద్యము జమన్నపుకు ముదానికవివిరచితం బగు సర్వాశ్వమవనాటకం బుగా నున్నది:—

"ఉ దిందో రత్యేతి వ్యసన ముదయం యాతి విభవా, ముపాధి స్త్రైణాయం జయతి జనికర్తుఃప్రకృతికా
అయం క స్సంబంధో ధ్రువ మనుహరంతే తిన్య ముదయం, విశుద్ధ శుద్ధానాం ధ్రువ మనధిసంధిప్రణయినః"

అనుశ్లోకముచ్చి, శ్రీకృష్ణభాగతము:—

"ఓ రాజులను గొంతగొంతతేయులు గూడి యాడు"

అనుపేక్షగీతిపాదము జమన్నపుకు శ్రీనాథునిశాకుంతలమునఁ బ్రథమాశ్వాసము నున్న

"ఓరిమిలో మైత్రి వాటిం మఁ గొంచ గాతియ"

అనుతేటగీతిపాదముగా ష్టాంతీకరించుకొనెను.

శ్రీకృష్ణమూర్తిశాస్త్రి గారు లోకానుభవము కలవా ననుటకును వేశ్యాసంభోగముల నిదర్శనములు గా బ్రయోగించిరి. లో మిత్రోపాఖ్యానములలోనివే వీరు సంగ్రహించిన పద్యములు నావలను గడపుచిత్రములను జూపుమను నెక్కటిపద్యము నిట్లు నన్నయ్యచియుచ్చారు.

సీ. కుడిగాళ్ళ గొట్టుగోడ లాక్కాని బిగియించి గాలివాటుగఁ జాప ప్రేలఁ గట్టి
కడల నందినగోట గడ వేసి నడిపించి లోఁతునీటను దెప్పలో లోని తిప్పి
యొటవాలుమ్రుగా నేగఁ గలసు నిప్పి యొడ గాలిచిన్నిగా నీలఁ గొట్టి
యను వైనయొడఁ గట్టి మంత్రచక్రము త్రిప్పి భంగపా టన్నచో లంగ వేసి

గీ, సంతతము కాకపోకలు సలుపునట్టి,పరుస నానది దాటించి గరిమ నావ
నడపుమండెను ఓడువ కప్పడఁతిమిన్న,చాళరాజాతుమతి ధర్మశీలతను. పుట 112

శైశికాద్యవృత్తులకును నోజఃప్రసాదమాధుర్యకాంతాద్యదికార్యగుణంబులకును సి
గ్గింథంబున నుదాహరణంబులు చూపఁ దగి యున్నను వానిని గ్రంథవిస్తరభీతిచే
వ్రాయక విరమించితి. వానిని సహృదయు లాలోకింపఁగలరని నమ్మియుంటి.

గ్గింథకర్త గాఁగ "ఓపు" వర్ణమునకును "ఱము" వర్ణమునకును యతి చెల్లునట్లు
పెక్కుపద్యములు వ్రాసియున్నారు.

"ముదుసలివాఁడఁ బిక్కిటిని ♦ పూర్ణిమ కస్తము లిచ్చి పెత్తిలే" పుట 85
"పుగమున కోగుచించి పటి ♦ ముగ్గటఁ జాతి మటంచుఁ బొరులలోఁ" పుట 218
"మునిసి థూరలంబునకుఁ ♦ బోనఁ దలంచితిరే మదగ్రకం దహ" పుట 864

ఇట్టియతి కవిప్రతియమువారిభారతిముందు మృగ్యంబుగా నున్నను నప్పకవిచెప్పినచొప్పున
"ముత్తపుఱుల్లరులలోఁ డిబ్బిట్టుఁబొమ్మల్"

మొదలగుపూర్వకవిప్రయోగము లునికిం జేసి యూవిరమమును సాధువు గానే గ్రహించి శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారు ప్రయోగించియున్నారు.

ఇక్ష్వాకు వినుద్రులు విరాటోద్యోగపర్వములను వ్రాసి పూర్తిచేసి పదంపడి యార
ణ్యపర్వమును వ్రాయఁ దొడఁగి యందుఁ జాలభాగము వ్రాసి యున్నారు.

ఇందలిశైలి తద్దయు మనోహరము పాకము ద్రాక్షాపాకము. అస్వయకాఠిన్యము
కానరాదు. పదములును గిల్పాటును మధురములు. గ్రంథముఁ జదువఁ జదువ నింపు
గలిగించుచు వైఖీయుం జదువఁ జేచ్చ గొనుపు. ఇక్కాలంబున నింతసరసముగా నిట్టి
మృదుశైలిలోఁ గావ్యరచనము గావింపుఁ బూనిన కవిరాజు లరుదని భావించుచున్నాను,
ఈగొప్పగ్రంథము సంకీర్తము సొందఁగలిగి శ్రీరాజా వాసిరెడ్డిశ్రీచంద్రికామోహీశ్వరప్రసాద
బహాదరువారిభాగ్యము సామాన్యము గాదు.

ఈచ్ఛనంబున సకలజనమానసాసాదనకంబుగ సంస్కృతానుసారిగా భారతం
బును బ్యక్తీకాన్యంబుగా వ్రాయఁ బూనిన కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారీకా
వ్యము నిరంతరాయంబుగఁ గొనసాగుటలనుగాంక్షింపఁ బరమేశ్వరుని ప్రార్థించుచు గ్రం
థమును వ్రాయుమన్నటు లీక్రిందిపద్యమువలఁ దెలుపుచు నగు,

శా. ఆధివ్యాధుల కాకరంబు తను వత్యల్పంబు కాలంబు సం
బోధించుఁ జనుఁ డింతలోఁ జపలతం బొందారి నీ భాగతా
గాగ్రాక్షిం బరియింపఁ బూనితిని నీకారుణ్య మబ్బేప నా
కాధారంబగ నిచ్చి ప్రోవఁ గదె దేవా నిన్ను నేపించెదఁ. పుట 416

వీరు ప్రార్థించుచున్నట్లే వడి నీమహాగ్రంథమును నిర్విఘ్నముగాఁ గొనసాగించు
టకై శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారికి దీర్ఘాయువును సుస్థిరారోగ్యంబును బరమేశ్వరుం
డొసఁగి మనుచుఁ గావుత మని నెమ్మనమ్మున నేను సనయమ్మున ప్రార్థించుచున్నాఁడను.

నాగపూడి కుప్పన్నామయ్య.

పండితాభిప్రాయములు.

[రాజమహేంద్రవరము గార్నమెంటు ఆర్ట్సుకాలేజియందు సంస్కృతాంధ్రభాషాప్రథమపండితులు
బ్రహ్మశ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రులవారు వ్రాసిపంపినది.]

శ్రీకవికాంజబిరుదాంకితులగు శ్రీసాదకృష్ణమూర్తిశాస్త్రులుగారికి.

ఆర్యచూడామణీ!

మీరు రచించిన శ్రీకృష్ణభారతము మధ్యమధ్యను గద్యాభాగములు పఠించి మెక్కువగా నానందించితి. మీకవిత్వము మాధుర్యాదిగుణగణమనోహరమైన నిర్దుష్టధారతో నివ్వటిల్లుచుండెను. సరసమగు లైయర్థము లైన సంస్కృతాంధ్రపదములతో నల్లికబిల్లిగొన్న మీపాండిత్యము తెలుగుపలుకులకవితాధారాప్రవాహసంగమ మనోజ్ఞమగుచున్న తత్తత్ప్రదేశములు లైనసిద్ధసాధ్యమతిమంత్రులమంత్రాంగమును సిద్ధించుట లైనగాయమునా నదీప్రవాహసంగమతీర్థమును స్మరింపక మాకు వేరే నాయభిప్రాయము. కవితాపాకము మొత్తముమీది ద్రాక్షాపాకమునం దమరుచుండును. సరసమైయుభయసాహితీసంపదం జేసి యియ్యది యిట్లున్నది. ఏతద్గ్రంథరచనోద్యమంబు పరమేశ్వరుని కరుణాకటాక్షంబునం గొనసాగుం గాక. ఈగ్రంథకర్తృత్వంబు పండితాదరణీయంబై యాచంద్రతారార్కము తేజరిల్లెడుంగాక.

కల్లూరి వేంకటరామశాస్త్రి.

[విజయనగరవాస్తవ్యులు సుప్రసిద్ధమహోపాధ్యాయ
తాతా సుబ్బరాయశాస్త్రులవారి యభిప్రాయము.]

తమశ్రీకృష్ణభారతము పచ్చటచ్చట స్థాలీపులాకన్యాయముగా జూచితిని. ఇది గ్రంథము మీకవిత్వశబ్దము సమర్థింపుగా జేయుచున్నది. మీరు మాకు నాంధ్రభాషావాఙ్మయము, కృష్ణరాయోపకారకము.

తాతా సుబ్బరాయశాస్త్రి.

[జగత్ప్రసిద్ధి వహించిన కాంచీపురాధీశ్వరుల కందుకూరి వీరేశ్వరలింగముగారు తమయభిప్రాయము వ్రాసిపంపినది.]

బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రికవితార్కికసింహులకి.

భవదీయప్రేమాస్పదులం గందుకూరి వీరేశ్వరలింగము తమకాంక్షాపూర్వకముగా వ్రాయునది.

ఆర్యవర్యా!

తాము నాయనుపలిపూతి యమునాచేత బంపిన శ్రీకృష్ణభారతములోని ముద్రితము లయిన పూర్వపశ్చాదధ్యాయములు మాకు గలసంపుటమును చిరకాలమునుండి కోరుచున్నవే కృతజ్ఞ

తాభివ్యంజకవందనముతో సందిగొన్నాఁడను. పుస్తకముద్రణంతను పూర్ణముగాఁ జదివి దానిపైని నాయభిప్రాయమును దెలుపఁ దలఁచుకొన్నవాఁడ నయినను వార్ధక్యదౌర్బల్య మునకుఁ దోడు వ్యాధిబాధితుఁడ నయి యుండుటచేత నాయభిమతసిద్ధిని బడయఁ జాల నందులకుఁ జింతిల్లుచున్నాఁడను. అయినను నే నాదిపర్వములోనిప్రథమాశ్వాసమును రెండవసన్వయములోని కొన్నిభాగములను జదువఁ గలిగినాఁడను. నేను చదివినదానినిబట్టి కవిత్వము మొత్తముమీఁద మృదుమధురపదగుంభిత మయి ద్రాక్షాపాక మయి నిర్దుష్ట మయి యస్ఖలత్ప్రవాహముకల దయి యించుమించుగాఁ బూర్వకవులకవిత్వమును బోలి యున్నది. రచనానైపుణ్యానుసం ధానమువేఁ మిగాభారతము కవిత్రయమువారియాంధ్ర మహాభారతములతోఁ సరితూఁగలేకపోయినను, వారు తెలిఁగింపక విడిచిపెట్టినభాగముల నన్నిటిని గల దయి యథావ్యాసభారత మనఁ దగి వన్నె గాంచునని యెన్నుచున్నాను. తోడోపకారికముగా పుస్తకమును ముగింపఁ గలుగుటకు మిగాను, ముద్రణాద్యుద్యోగకార్యముల యందు మిగాఁ దోడ్పడుచున్న శ్రీరాజావాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వరప్రసాదబహద్దరు గారికిని సర్వేశ్వరుఁడు సిద్ధాయుస్సును బ్రసాదించుఁగాక.

శుభమస్తు సర్వజగతాం. ఇట్లు విన్నవించి నమస్కరించు మిగాధేయాపుత్రుఁడు,
కాకినాడ సంస్కృతాంధ్ర బాలమనోరమావారము. కందుకూరి వీరేశలింగము.

[తిరుపతివేంకటకవులు లని ప్రసిద్ధిగాంచినవారిలో నొకరగు శతావధాని
చెళ్ళపిళ్ళవేంకటశాస్త్రిగారు వ్రాసిపంపించినది]

బ్రహ్మశ్రీ వేదమూర్తు లైనకవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులువారిచరణసన్నిధికి. నమస్కారోపధయకుశలోపదేశ. శిష్యప్రతిమాఖిలప్రపన్నవిన్నపంబులు వినుచుండుకొనుమనవి. తమచే నూతన ముగా యథామూలముగా నాంధ్రీకరింపఁబడి శ్రీశ్రీముక్కామ్యాలసంస్థానాధిపతులచే ముద్రింపఁ బడినశ్రీకృష్ణభారత మనఁదగుశ్రీమదాంధ్రమహాభారతము మొన్ననే నాకు నందినది. నిన్న తమవియోగలకార్డును జేర్చినది. తమరు పంపినరెండుపర్వములందును, ఆదిపర్వము లోని కొన్నిస్థలములును, సభాపర్వములోని కొన్నిస్థలములును నేను జదివితిని. చదివి నంతలో నాయభిప్రాయమును మనవిచేయుచున్నాను:— నిర్దుష్టధారాప్రవాహము గల్గి నిర్దుష్టమై చగివింకొలఁదిని జదువఁ గుతూహలము గల్గించుచు ననేకగుణముల కాట పట్టయి మిక్కిలి యూహనీయమును గల్గించుచున్నదనుటలో నతిశయోక్తి లవమును లేదు. ఇట్టికవితాధారా యనన్యసాధ్య మనినివా రుండరు నాతలంపు. ఇది కేవలము నాయ భిప్రాయమే కాదు. నే నాయీభాగములు చదువునపుడు కవితారసాస్వాదననిపుణు లగుమన్మిత్రులు మఱికొందఱు గూడ నావద్దఁ గలరు వారుగూడ నిదే యభిప్రాయ మును బొందియున్నారు. త్వరలో సంగ్రహముగా జవాబు వ్రాయవలసినదిగాఁ దమ

యూదేశమగుటచే నింతసంగ్రహముగా వ్రాయవలసివచ్చినది గాని లేనిచో జాల విపులముగా వ్రాసి పంప నెంచుమంటిని. చిన్నచిత్తమునకుఁ దోఁ చొరినాను.

ఇట్లు భవచ్ఛిష్యుఁడగు,
శతావధాని, చెన్నపల్లి వేంకటశాస్త్రి.

[చెన్నపురినుండి బ్రా॥ వేదము వేంకటరాయశాస్త్రులవారు వ్రాసినది.]

నేను బరించినపద్యములు అమ్మగారప్రవాహముగా నుండినవి. ఇంతకన్న నెక్కువ ప్రశస్తముగా వ్రాయఁ గూడ.

వేదము వేంకటరాయశాస్త్రి.

(శ్రీపేరాపురసంస్థానాస్థానకవులు శతావధానులు నగురామకృష్ణకవులు వారినకుభిప్రాయము.)

ఆర్యనార్యా!

వయఃపూర్వకముగా చాలపెం శ్రీకృష్ణభారతమును జదివి మీరాయత్నమునకు మిక్కిలి యానందించినారము. పుణ్యపాకముచే భారతమునకు మఱికొన్నవన్నెలు గలుగక పో వని మాయాశయము. తమకవిత్వమాధుర్యము జగత్ప్రసిద్ధమే కావున మేము విశేషించి వ్రాయఁ కలంము కొన లేదు. ఇక్కి నపద్యములును గూడ నచిరకాలములోనే ప్రచురింతు రని కోరెదము.

చిత్తగింపవలయును.

విధేయులు,
రామకృష్ణకవులు.

(విజయనగరవాసులు వైయాకరణశిరోభూషణులు వేది కాశీనాథశాస్త్రులవారియభిప్రాయము.)

కవిరాజబిరుదాంకితులు లగు శ్రీపాదకృష్ణమూర్తిమహాకవిగారిసముఖమున కు:—

ఓమహానుభా! తాము రచించి యంపించిన శ్రీకృష్ణభారతము మాకార్యస్థానమునకుఁ జేరినది. అందుఁ గొన్ని పద్యములభట్టారకుఁడు విడిచిపెట్టియు సంస్కృతమందున్న ట్టియు యావత్కథలను చాలు విసరు రచించి శ్రీకృష్ణభారతము పండితపామరసాధారణముగా లోకానందకరం బై యుండు.

వేది కాశీనాథశాస్త్రి.

(రాజమండ్రీనగరము బోధనాధ్యసనపాఠశాలయం దాంధ్రపండితులును సంస్కృతకవిపితామహాది గ్రంథకర్తలు నగుబ్రా॥ మల్లాదిసూర్యనారాయణశాస్త్రులవారు వ్రాసినది.)

బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తికవిరాజప్రణీతం బయిన శ్రీకృష్ణభారతము ప్రథమసంపుటమును జదివి యానందించితిని. "వాసుదేవస్య మాహాత్మ్యం పాండవానాంచ సత్యతాం దుర్వృత్తం ధార్తరాష్ట్రాణా ముక్తవాన్ భగవాన్ ఋషిః" అను వ్యాసవచనముం బట్టి శ్రీకృష్ణునిమహిమమును దెల్పునది యగుటను నామైకదేశన్యూ

.యుముగబట్టి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు రచించిన దని తెల్పుచుండుటను దీనికి శ్రీకృష్ణభారత మనెడునామ ముభయసమ్మతమై యెంతయు నుచిత మగుచున్నది. మతీయు బహుశ్లోకములగు బ్రాచీనకవిత్వమును స్మరింపఁజేయునిది యీకవిత్వ మి కవివఱకే చెందియున్నకవినాజబిరుదమును గుఱుడస్థిరము గావించిన దని చెప్ప వచ్చును.

ధారాశుద్ధి గాంది సుకవిత్వము నుభయసాహిత్యసంపదయుఁ గలయిక్కవి యిప్పటి కాంధ్రపర్షత్సభలు తెనిఁగించిన శ్లోకములగును. నేఁపించిన సర్వసభలను మూఁడ నిశ్లే శ్రద్ధతో వాక్కై శైలిం దెలిసించి భాషాపోషణము గావింపఁ బూమేశ్వరుఁ డను గ్రహించు గాక. ఇక్కవినాజుమహోన్నతంబుగను శేయూతి యొసంగిశ్రీకాజా వాసిరెడ్డి శ్రీచంద్రనాళేశ్వరిప్రసాదబహద్దరుగారు చిరాయువ్రలై విలసిల్లెదరుగాక.

మల్లాది సూర్యనారాయణశాస్త్రి.

[బల్లారిపురవాస్తవ్యులును నుండవిపరిగ్రహాగ్రహింపకర్త్రులును న్యాయవాదులునగు శ్రీచలంశ్రీనివాసరావుగారి యభిప్రాయము.]

తవపద్యాలసంగ్రహము జదివించి వినిపుంచినది. మృదుమధురశైలి నొప్పి పండితప్రౌఢులగు న్యాయమై, పూర్వగ్రంథకర్తలయిక్కి మేమూహించుటకు మనోరంజకముగ మీరుగ్రంథరచనము చాలాశ్లాఘ్యమున్నది. శాస్త్రవిషయమభంగపుఁ లెచ్చట నున్నట్లు నాకగపడలేదు. ఈగ్రంథము మీనామంబును వాసిరెడ్డివారివంశనామంబును నాచంద్రతారార్కంబుగ జగత్తు నిలుపు సందియము లేదు.

చలాచలం శ్రీనివాసరావు.

[మదరాసుప్రెసిడెన్సీకాలేజియం ధ్రాంధ్రప్రధానపండితులును, ఆంధ్రవాల్మీకిరామాయణాది మహాపరిబంధరచనాధురంధరులును, అగు బ్రహ్మశ్రీ వాకిలికొలను సుబ్బారాయశాస్త్రిగారు వ్రాసిపంపినది.]

తమరు పంపినధారణకాముని నమయుత్తరమును జేరి, వి. నాయందలి తమవాత్స ల్యమునకు మిక్కిలి కృతజ్ఞుడను. నిరామయము లేమిచేఁ నిమ భాగ్యవిషయం కచ్చట చ్చట నొంగుగ్రంథము చనివిత్తిని. సుప్రసిద్ధులైన మీకవిత్వమును జూచి నే నేమి వ్రాయగలను జగన్మాతృగాయానికి జుండె మేల యున్నట్లు మీకవిత్వమునుత్వము తెలియనివారుండు డెవరను. మీరాశయమును గవిత్వా మభ్యసించి యుత్సాహపులచే బ్రసిద్ధి కాంక్షించువారికిఁ బ్రాయసము గాని తమయట్టివారికిఁ గాదు. అందు మీకున్ను గొప్పవారియుత్సాహములు మీ కవిత్వ మనునేమోగాని నాయట్టివారియుత్సాహము మీ కన్నులకోపహేళలమై మీగ్రంథమునై నన్నిరాయ మెచ్చినట్టి వాక్యాలగాఁ మీరు మీస్వభావసౌశీల్యముచే నన్నాదరించి పుస్తకము నంపితిరి. నేమును శిరసావహించి గ్రహించితిని. అయిన నా నాయభ్రిప్రాయము మీకు వలయునేని చెప్పుదను:—

. కవిత్వము సరసముగాను హృదయంగమముగా నున్నది. శైలి గ్రంథయోగ్యతకుఁ దగి యున్నది. నేను జూచినంతలో లక్షణశాస్త్రవిరుద్ధములు లేవు. నేను మూలముతో

వరి చూడలేదు గావున యథామూలముగ నున్నదో లేదో చెప్పఁ జాలను. ఇదే విధముగఁ బదునెనిమిదిపర్వములు నాంధ్రీకరింపఁ బ్రార్థించు,

భవద్విధేయుఁడు,

వా. సుబ్బారావు.

[పరిశీలితముగ గుంటూరునందుఁ జెరసనల్ అసిస్టాంటుగ నున్న బ్రా॥ జయంతిరామయ్యపంతులు బి. ఏ. బి. ఎల్. గారు ఆ 1918 సం॥ ఆర్యయుజమాసపాహిత్యపరిషత్పత్రికలోఁ బ్రకటించిన యభిప్రాయము.]

బ్రహ్మశ్రీ శ్రీ వానకృష్ణమూర్తి కవివిధాదప్రణేతం బయిన శ్రీకృష్ణభారతమందలియాది పర్వాపర్వములు గలపుస్తకము కృతిజ్ఞతాపూర్వకముగా సంగ్రహించి గ్రంథ మచ్చటచ్చటఁ గుతూహలాయత్తచిత్తముతోఁ జదివి యానందించినాఁడను. కవిత్వానాఁ యసర్గ మైనది. శైలి సుప్రసన్నమై మనోహరముగా నున్నది. మొత్తముమీఁద నవిత్వము చనువులకేమి విమలకేమి యుచితమయ్యునై బహుభంగులఁ బ్రాచీనకవిత్వము బోలియున్నది. సుప్రసిద్ధ మగుకవిత్రయాంధ్రభారతి ముండ నిగ్రంథ మేలరించుపలయు నని యనేకులకుఁ దోఁపక మానదు కాఁ:— "కలికల్మషహా మనియుం। గలకాలపు కోర్కి- యనియుఁ గడఁగితి నీనిం। దెలిఁగింపఁ" నని యీశంకకు సమాధానము కవి కృత్యాదియందే చెప్పఁబడెను. ఈభాగము నూఁడు వాక్యాలు హెందిపద్యములనే చెప్పుటవలఁ విశేషము. అచిరకాలమున నిర్విఘ్నముగా గ్రంథపరిసమాప్తి యగునట్లీశ్వరుఁడు ప్రసాదించుఁ గావుత. ఆదిభాగము బోలె నిదియు నాంధ్రలోకమం దెల్లెడల నాచంద్రార్కముగా బహుకాలంబుఁగాత.

ఇట్టిమహోద్యోగంభమునకుఁ దోడ్పడిన శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వరప్రసాద బహద్దరుగారిపుణ్య మతులము.

జ. రా.

శతావధాని బ్రహ్మశ్రీ చెల్లపిళ్ల వేంకటశాస్త్రిగారు మరల బంపినది.

బ్రా॥ శ్రీ॥ గురుచరణారవిందసన్నిధికి.

శిష్యపరమాణుకృతబహునమస్కారపూర్వకవిజ్ఞప్తి.

ఇదివఱలో సుమారు మూఁడత్రయముక్రిందటఁ దాము నాయందలివాత్సల్యమ్ము నంజేసి యనిపినభవన్నామాంకితంబును, భవదాంధ్రీకృతంబును నగుభారతమ్ము నందలి ఆదిసభాపర్వములను, ఇతిహాసములచేఁ జదివించుకొమ్ము మేనే స్వయముగాఁ జదివితిమి, ప్రత్యక్షరమును రసి కృతార్థుఁడ నైతిని. కవిత్రయాంధ్రీకృతభారత ముండఁగా మరల ని దేటి కనువాదమునకు బూత్తిగా నవకాశము చిక్కనీయక, ఎయ్యెడ నెట్టిరసము కరియవలయునో అయ్యెడ నట్టిరసోదయము సమగ్రముగా నొలుకుచు నిరర్గళధారాపూరితమై, నిరంకుశప్రతిభాస్ఫోరక మగుమీభారతము తక్కుపర్వములచేఁ గూడ సచిరంబున జగత్ప్రసిద్ధిపర్వం బొనరించి మించవలయు

నని భగవంతు నర్థింపనివా రుండ రని నానిశ్చితాభిప్రాయము. మాతిరుపతిశాస్త్రి కూడ నిట్టియభిప్రాయమునే పొందిన ట్లాకాక్రపసంగమున నతనిముఖమునసే విసియుం టిని. ఎవరేని దీనింగుఱించి యిట్లే సంతసింతురనుటలో ననృతము లవమును నుండఁ గూడదు ఎంతో శ్రమాయవలసియున్నను గ్రంథవిస్తరభీతిచే సూత్రప్రాయముగా వ్రాసి విరమించుచున్నను మన్నించి యాశీర్వదింపఁ గోరుచున్నాఁడను. ఈనా వ్రాసినవిష యము నాకు భగవంతుఁడు తోఁపించినదికాని కేవలము తమయందలిగురుభక్తిని దెల్పుటకుఁగాఁ బ్రవర్తించినది కాదని తా మును లోకమును గూడ విశ్వసించుఁగాక యని యింతితో విరమించుచున్నాఁడను.

బందరు
23-3-16

ఇట్లు భవదాశ్రితేయుఁడు,
చెల్లపిళ్ల వేంకటశాస్త్రి, శతావధాని.

(గుంటూరు హైస్కూలు బందరు సంస్కృతపండితులును అవధానిశిరోమణి బిరుదాంకితులును శ్రీకాశీకృష్ణాచార్యులవా రొసఁగినది.)

శా. ధారాశుద్ధికి జహ్నుకన్య, పదసంధర్భంపుబూదోట, భా
సారామామణిదర్పణంబు, కవితాసామ్రాజ్యసింహాసనం
బౌగా సర్వకళాసృష్టాంబునిధి, శ్రీవ్యాఘ్రాకసృత్త్యాద్యలం
కారాగారము, కృష్ణభారత మనంగా నెన్న సామాన్యమే.

కాశీకృష్ణాచార్యుఁడు,
అవధానిశిరోమణి.

(చెన్నపురిప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమునందలి)
(పండితులు వేటూరిప్రభాకరశాస్త్రిగారు పంపినయభిప్రాయము.)

శ్రీకృష్ణభారతము సర్వవిద్యాయము ఇదికించిత్తని. మాగడ్డపాలము తొగిక్కక నా యుద్దేశము నెఱఁగించుచున్నాఁడను తెలిఁగింపు సంస్కృతమిగింపమును జీర్ణించుకొని క్రొత్త వెలయించినట్లు తోఁపులేక నినుపారి యున్నది. శైలిమందు శవధాని గలదు. తెలిఁగింపుఁ దిట్టిమేటికూర్పు నేర్పరికవులకుఁ బెక్కుపాకు గక్కఁ కున్నది. సన్నివేశాచార్యము గిద్ధమైనశిల్పము హృద్యము గానున్నది. గద్యస్థితియు నుచితస్థలములందే పరిమితమై వినువుదోఁపించుకున్నది. సన్నివేశాచార్య కవులనే యీమహాగ్రంథరచన మును నిర్విర్తించుటకు వలయునుదెరిక లన్నియుఁ బరామర్శముగా నీ వివర్యులకుఁ గుదిరియున్నవి. పారమైవిద్యప్రకాశకులిత్తెము లగుసంస్కృతభారతప్రతులు సూచి సాధుసాధనియము సుసుమ్మరముగా నూహించుచుండువాఁడను. ఈకవివర్యు లెట్టికీర్తనుఁ బొల్పుశి కృతార్థులు కాఁగలుచున్నారోకదా! మహాభారతప్రబంధము నిట్లు చక్కఁగా బూరింపు దొరతనమున్న శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారికిని వారిని ప్రేరింపు నొడఁబడున్న శ్రీచదలవాడశ్రీనివాసప్రసాద ప్రభు నకును శాశ్వతకీర్తులు దొరకనవి.

పెదకళ్లేపల్లి
4-4-16

వేటూరి ప్రభాకరశాస్త్రి.

శ్రీ రస్తు.

ఇందు ముఖ్యముగా గమనింపవలసినకొన్ని

వి ష యు ము లు .

ఇంగు మొదట్లం గలయంకెలు శ్రీకృష్ణభారతములోనిపాఠభేదములసంఖ్య యనియు, న. భా. యనిన నన్నయభారత మనియు, శ్రీ. కృ. భా. యనిన శ్రీకృష్ణభారత మనియు, మూ. అనినఁ జూడుం డనియు, మూలము అనిన సంస్కృతభారత మనియు, పు. నో. అన పుట నోట్ అనియు సౌఙ్ఞ లుగా నెఱుంగునది.

22 అనుక్రమణికాపర్వప్రారంభమున సూతశౌనకసంవాదమునందు దీనికిని న. భా. కును చాలవ్యత్యాసము కలదు. న. భా. లో సూతుఁడు నేను దక్షుఁడను నాలన మీ రేకథ వినవలతు రని శౌనకాదుల నడుగఁగా వా రుత్తమ మేదియో యది చెప్పు మన్న ట్లున్నది. మూలములో భారతము చెప్పు మన్నట్లేయున్నది.

23 వ్యాసునకు బ్రహ్మ పరిత్యక్తమగుట గణపతిచే భారతమును వ్రాయించుట పెక్కుపఠితులందు లేదు, పరిక్షిప్త మని నిర్ణయింపఁబడినను వాడుకంబట్టి యిట వ్రాయఁబడె నని యెఱుంగునది.

24–35 ఇందుఁ గలవిషయ మంతయు మూలమున విస్తరించి యున్నది. న. భా.లో లేదు. ఆశ్వాసాంతములయందుఁ బూర్వకవులవలెఁ గాక క్రొత్తమార్గ మిం దవలంబింపఁబడియె. న. భా. లో శమంతపంచకమున పెప్పి మత్తియు నక్షౌహిణీసంఖ్య నిటు డని "సీ. వరరథమొక్కండు..." అని చెప్పఁబడియున్నది. శ్రీ. కృ. భా. లో అక్షౌహిణీసంఖ్య పద్యమునఁ దెప్పక 35 లో పు. నో వ్రాయఁబడియె. ఈవిడుమట కొంత లోపమే. ఇది ద్వితీయముద్రణమందు సవరించుకొందుమగాక.

34 మూలములో "అహానియుయుత్సోభీష్మో [illegible] గాయుద్ధమతఃపరం। దుర్యోధనస్య భీమస్య, దినార్ధమభవత్తతో॥ తస్యైవ దివసస్యాంతే, ద్రోణహార్దిక్యగౌతమాః। ప్రసుప్తం నిశి విశ్వస్తం, జఘ్నుర్యోధిసైరంబలం" అని యున్నది. దీనికి న. భా. లో రెండుపద్యము లున్నవి. దేనియందును మూలార్థము సరిగా లేదు. రెండవపద్యమందు విపరీతార్థము కలిగియున్నది. దీనిలో శల్యుఁ డొక్కఁ డనుట నాగపురీశుఁడు (దుర్యోధనుఁడు) ఒక్కఁ డేయియును యుద్ధముచేసిన ట్లున్నది. శల్యుఁ డుదయము 6 గంటలు మొదలు 12 గంటలవఱకును అది మొదలు సాయంతనము 8 గంటల వఱకును నాగపురీశుఁడు యుద్ధముచేసినట్లు సైమూలశ్లోకమునలనఁ దెలియుచున్నది. కాని నాగపురీశుఁడు రాత్రి యుద్ధముచేసినట్లు లేదు. ఇటిగాక అరాత్రి యశ్వత్థామాదులు చేసినయుద్ధము రెంటి యందును లేదు.

38–42 మొఱకుం గలకొంతభాగమును, ఉదంకగురుచరిత్రము—ఇం దయోదధ్యాన్యనియు వానిశిష్యులయు చరిత్రము వ్రాయఁబడియె. దీన గురుకులవాసక్లేశ మెఱుంగ నగు. అశ్వదేవాస్తుతి అరోగ్యకరము, ఇది యంతయు న. భా. లో లేదు.

45 "చ. ఖలుఁ డగు .." ఈపద్యార్థము న. భా. లో లేదు. తక్షకుండు పోయినవివరంబునుండి యుదంకుఁడు నాగలోకంబునకుం బోయిన ట్లున్నది. ఎట్లు పోఁ గలిగెనో వివర మట లేదు. మూలమున స్పష్టీకరింపఁ బడి యున్నది. న. భా. లో ఉదంకుఁడు నాగపతుల స్తుతించె నని పద్యములు వ్రాయఁబడియున్నవి. అవి యన్నియును మూలమందు లేనివే. 39 ని పద్యార్థము కొన్నిమూలప్రతులందు లేదు.

46 హయాపానంబునం దూఁదు మని మూలమున నుండ న. భా. లో నశ్వకర్ణరంధ్రధ్మానంబు సేయు మని మార్పఁ బడియె. ఆశ్లీలాభికోదాత్తము కా నోపు.

48 ఉదంకుఁడు జనమేజయునికడకుఁ జని తక్షకునివలనఁ దనకు జరిగినపరాభవము ప్రధానముగాఁ

జిప్పి పరీక్షిత్తును గర్భచుట అప్రధానముగా న. భా. లోఁ జెప్పఁబడి యున్నది. ఇది యమాలకమం-లోకానుభవమునకు దూరము. తనకార్యమును సాధించుకొనులోకర్ష్ణుఁడు వెఁగవారికిఁడ వారికిష్ట మగునది చెప్పి యొప్పించి తరువాఁ దనసంగతి చెప్పుకొనును. అట్లయినఁ గార్యానుసంధాన మగును. మూలములో నీతండ్రి యగుపరీక్షితుని దక్షకుఁడు కఱచి చంపి లోకమునకు మహోపకా రము చేసె నని జనమేజయునిమఱికిఁ గినుక పుట్టించి పవసఁ దన్మృత్యాగతేము చెప్పి నట్లున్నది.

58 కద్రూవినతలకుఁ బుట్టినగ్రుడ్లఁ నుపస్వేదభాండంబు (ఊష్మ్రుగిలకుండ) లలోఁ బెట్టినట్లు మూలమున నుండఁగా న. భా. లో గ్రహించుకుండం బులం బెట్టిన ట్లున్నది.

84 కద్రూవినత లుచ్చైశ్శ్రవమూలమునఁ బందెములు సఱచికొనుట లో నగునది న. భా. లో మూలము కన్న భిన్నముగా నున్నది.

85 ఇంద్రుఁ డగుపయ్యు కొంచె ఓడిచి లోఁగ పరీక్షితునకుఁ బాముసంత్రిము వేయ బ్రాహ్మణుఁడు వచ్చినప్పుడు పరీక్షిత్ప్రభంగముగా న. భా. లో వాఁడయుఁబడి యున్నది.

87 గరుడావిర్భావమునందు దేవతలు గ్రహస్థితి మొదలగునవి మూలభిన్నముగా న. భా. లో నున్నవి.

89 న. భా. లో వినత తనకొడుకును బిలిచి పొగ్గిడించి తనదాసీత్వము వాపు మని కోరినట్లున్నది. మూలములో ఎట్లు గాక వశిష్ఠక్రతువాఁడి యున్నది. చూ. శ్రీ. కృ. భా.

89 రాజ్ఞి భాగము కేటాయించి మూలసుందు ఉన్నాఁబడియున్నది న. భా. లోఁ క్షత్రియవంశ్యులై' అనుపడ్యా వెండు మాత్ర మనర్థముగా వాఁడయుఁబడి యున్నది.

90 పరీక్షితునఁడు బాముమంత్రిసు వేయఁబిచ్చినవాఁడి కిశ్వపగోత్రుఁడు వసుసోకబాహ్మణుఁడు వని మూలసులో నుండఁగా న. భా. లో 'ధరణిచరాచరా' అనుపడ్యములన బ్రహ్మణెలన సర్పమంత్రము నొందినట్టికశ్యపుఁ డనుబ్రాహ్మణ్ణి యని చెప్పఁబడియున్నది. బ్రహ్మణెలనఁ బాముమంత్రముఁ గొన్న వాఁడు గరుత్కర్దులను ఇంద్రారిరులను నన్నకశ్యపప్రజాపతియే (చూ. శ్రీ. కృ. భా. 85) సర్పసంగ పరిత్యాగినై గంధమాదనసుండుఁ బెద్దగుహయనమ్మహాహ్రదకి ధనము కాలసిచ్చి యొండుచో లభించుక పరీక్షితునిఁ సర్పమంత్రము వేసి ధనము స్వీకరించుకొని పో వచ్చెనా? కొడు కిగుతక్షకుని మాయ గ్రహించులేక నానిపలలోఁ బడిపోయె నా? దక్షకునికిఁ దండ్రిని (ప్రజాపతిని) మోసపుచ్చు నంతిటిశక్తి కలదా? ఇట్లు వాఁడయుట యసంగతము సమాలకమును. న. భా. లోనిమధ్యాక్కర యింపయినర్థమును గల్పించినది. చిన్నగించుఁడు.

తరు. అతఁ డంత నిజపుర ♦ మరుదెంచి పిత్ర్య ♦ మగురాజ్యము వహించి ♦ యశమునఁ మించి
సతి శాకమూరినం ♦ శజ వేంకటాంబ ♦ సహధర్మిణి గ నొంది ♦ సకలసౌఖ్యంబు
లతుక వైభవమున ♦ నలరారి మేటి ♦ యగురాజనూత్న ♦ చ్చన యనులక్ష్మి
పతిని గాంచి ధరిత్రిఁ ♦ బదియుమూఁడేండ్లు ♦ పాలించి ప్రాపంచేఁ ♦ బరమపదంబు.

ఉ. అంతట రాజమౌళి ప్రభు ♦ వై చిరుమామిళపాపమాంబిక
గాంతి గ సేకరించుకొని ♦ కాంచి కుమారుని జంద్రమౌళి ని
మ్మెంతయు నందిగామమున ♦ యేటికిఁ గాల్వలు త్రవ్వఁ బెట్టి య
చ్చింతలపాటివంటు వరి ♦ చేలను బండఁ గఁ జేసె వాసిమై. ౧౦౧

ఆ. దానకర్ణుఁ డనఁగఁ ♦ దగి.రాఘవునిరాజ, మౌళి యెన్మిదేండ్లు ♦ నేల యేలి
కీర్తిశేషుఁ డయ్యె ♦ మూర్తి యొక్కటిలేదు, గాని రాజమౌళి ♦ గిలఁడు జగతి.

ఉ. భూపతిసూతి బాల్యమును ♦ బొందుట నచ్చెన రాజ్యమేలి ల
క్ష్మీపతి నాఁగఁ బేరుగఁ బ్రభ ♦ సిద్ధి వహించుచు నట్టికాలమం
దే పగురామరాజ్యము ప్రభ ♦ హించి విభాజ్యము చేసి వాసిమై
నాపము నాఁగఁ బంచుకొనె ♦ నాఅడి వోఁ బినతాతపౌత్రులో. ౧౦౩.

తే. అట్లు రాజ్యాభివృద్ధి గా♦నవని యేలి,జాణ మై చంద్రమౌళి పొ♦సంగఁ జూచి
వానిరాజ్యమువాని క♦ప్పనముచేసె, సుజనుఁడై యచ్చెనాహ్వాయ♦ట్టోణివిభుఁడు.

చ. తనపినతండ్రి రాజ్యమునఁ♦ద న్నటునిల్పిన జంద్రమౌళి పెం
పునఁ దగి సీరుకొండకుల ♦ భూషణ మై తగుపార్వతమ్మ యం
దనితను బెండ్లియాడి కడు ♦ నైభవ మేర్పడ రామలింగవీ
రన లనుసూనులం గని ధ ♦ రం బెడఁబాసె నెంతలోపల.

క. మనుమలు శైశవదశలో మై, గనుపట్టఁగ మరల బుడమిఁ ♦ గైకొని యేలెఁ
ఘనుఁ డగునచ్చన సీలువది, యెనిమిదియేం డ్లిల విభుత్వ ♦ మెసఁగె నతనికిఁ.

మ. ధరణీరాజ్యభరంబు పూని పొలు పొం ♦ దంజంద్రమౌళిప్రభూ
త్తిరపుత్త్రుం డగురామలింగమనుజా ♦ ధ్యక్షుండు నష్టాంశము
బరిపాలింపఁ గ నాత్మసోదరుని నె ♦ ప్పం బుచ్చి కృష్ణానదీ
వరతీరంబున నుండెఁ దా వరణ మొ ♦ ప్పం గట్టి ముక్త్యాలలోఁ.

ఉ. వీరన నష్టరాజ్యమును ♦ వేఱుకఁ గైకొని వేంకటాద్రిగో
త్రారమణాగ్రగణ్యునకుఁ ♦ దండ్రి యు నాగసపుత్త్రుఁ డై కడుం
బేరిమిఁ గన్నజగ్గపృథి ♦ వీపతితో సరి గాఁగ నేలుచో
వీరనఁ ద్రోచి జగ్గపృథి ♦ వీపతి చేకొనె సర్వరాజ్యము.

సీ. రామలింగనృపరమణుండు చిరుమామి, శ్వాన్వయభవవేంక♦టాంబ దొలుత
సవలఁ బుట్టుంబోక♦మనువంశమున నైన, పద్మాక్షుమను వేడ్క♦బరిణయ మయి
తేజు మీఱఁ గాంచె♦రాజమౌళిని లక్ష్మి, పతిరామురాఘవ♦ప్రభువుఁ జంద్ర
మౌళి వేంకయ యనం♦బడువేంకటాద్రి నా, నగువాని నేపుర♦నాత్మజులను

తే. వార లేవురునుం బంచ♦పాండవు లనఁ, బంచబాణము లనఁ బంచ♦పర్వము లనఁ
బంచరత్నము లనఁ బంచ♦వదనము లన, నెంచ నెప్పిరి ధరణీయం♦దంచితగతి.

శా. వర్షీయుం డగురాజమౌళి కడిమి ♦ న్బాసిల్లి దేశంబు లా
కర్షింపం దగుపాదుషాదయకు యో ♦ గ్యత్వంబు దానం జగ
ద్ధర్షంబుం గొనఁ గూర్చునట్టిబిరుదుల్ ♦ తద్రాజ్యముం బొంది స్వో
త్కర్షంబుం భువిఁ బాదుకొల్పె రిపువ ♦ ర్గం బెల్ల భీతిల్లఁ గన్.

సీ. అట్లు విభుత్వంబు♦నంది యొక్కే-టిలోఁ, బ్రతికూలవిధి కయ్యె♦రాజమౌళి
తద్వ్యసనంబునఁ♦దండ్రి గుందుచు నుండ, జగ్గన మరల రా♦జ్యంబు నెడిచె
నిరువదొక్కేం డ్లు భూ♦భరముఁ దాలిచి మీఁద, రామలింగన స్వఃపు♦రంబుఁ జేర

నవల లక్ష్మీపతి♦యధిపుఁడై రెండేండ్లు, పాలించెఁ జింతల♦పాటివంటు

తే. నతనితమ్ముఁడు శ్రీరాఘు♦వాహ్వాయుండు, నష్టరాజ్యమునకుఁ బోక♦యిష్టవృత్తి
నెన్మిదేఁడులు నిజరాజ్య♦మేలి చనియె శాంతగుణభూషణుం డయి♦సంతతంబు.

తే. అంత జంద్రమౌళి ధరణి♦కాంతుఁ డగుచు, శ్రీపురంబౌకవంశజ♦యై పవిత్ర
చరిత యైనలక్ష్మీదేవి♦సతిగఁబడసి, కనియెఁజనవేంకటాద్రినా♦ముని గొమరుని.

సీ. సకలసంప్రస్తుత ♦ సత్యవాక్యప్రీశ, స్తగుణంబునఁ హరి ♦ శ్చంద్రుఁ డనఁగ
లోకాతిశేకవ ♦ ర్తైకపత్నీవ్రితా, చరణమునఁ రామ ♦ చంద్రుఁ డనఁగ
నిఖిలజనాహ్లాద ♦ నిత్యయశఃప్రభ, సంపూర్ణపూర్ణిమా ♦ చంద్రుఁ డనఁగ
నిజశత్రుమిత్రాది ♦ నిగ్రహానుగ్రహ, శక్తి నమ్మహారాజ ♦ చంద్రుఁ డనఁగ

తే. గవులువర్ణింపఁ గా నెప్పి ♦ భువిఁడలిచ్చె, సతతజితిసిష్టశాత్రవ♦సంచయుండు
సుగుణసంపదంచితుఁడుఁ♦రగణహితుఁడు, సకలసృష్టిలోకమాన్యుఁ♦డాత్రచూళ్ళ.

తే. శిరము సై ద్విజరాజాను♦జేర్చుఁగాన, భూతులన్నియు ముదమునఁ♦గొందుఁగాన
నలికిఁ బతి గాన క్షితిలలే♦శ్వసుఁడఁగాన,జన్మమా ♦యసగరుఁడు♦జగ్రహూళి.

మ. ఫసలీ రుద్రదినేశసంఖ్యఁ గన నౌ ♦ వర్షంబునఁ రాష్ట్ర విహా
గి సహాయార్థము చంద్రమౌళి ధరణిఁ ♦ గీర్తిఁ బెం నా నాల్గవా
జసభాస్థానములందుఁ దెల్పుకొనుచుఁ ♦ సస్తాబ్దము లర్వాల్చి క్రీ
స్తుసమత్ నేత్రవియద్గజేలలఁ దగం ♦ గొచ్చెఁ బరంధామునిఁ. ౧౧౫

సీ. అవనిసోదరుఁడు వేం♦కయ రామలింగరా, ఘవలక్ష్మీపతులను♦గనియె సుతుల
నందు శ్రీరామలిం ♦ గాఖ్యుఁడు వేంకయ, రాజమాంధుఁడఁగ నెఁ♦దేఁ పొలయఁ
బ్రబలి లక్ష్మీపతి ♦ రామలింగనవేంక, టాద్రిస్మరిహరుల ♦ నవనిఁ గనియె
గన నందు రామలిం ♦ గసఘనుండై సేతు, వమ్మను బెండ్లియై ♦ [illegible]

తే. నలరుసాంబశివప్రసా ♦ దాఖ్యు వేంక, టాద్రినాయని సుబ్బరా♦యాభిధేయుఁ
బడసె వారిలో నాద్యుఁడు ♦ భారతిమ్మ, యనెడుసతిను జేకొని♦వనరుచుండు.

తే. వేంకటాద్రిసింహనా♦మాంకితుఁడయి,పచ్చమాంబను వేడ్క♦పెండ్లియాడి
యాపడఁతియందు ముప్పుర♦నాత్మజులను, బడసి నెలుగొందుచుండు♦నప్పుడమి

ఉ. పూజ్యుఁడు చంద్రమౌళివర ♦ పుత్త్రకుఁ డాచినవేంకటాది సా [యంచు.
త్రమాద్యముపోకకు స్వగచి ♦ మానసమం దలవేంకటాద్రిపై
వ్యాజ్యెము వేసి న్యాయసభ ♦ లందుఁ బ్రభుత్వమువారిప్రాపునఁ
రాజ్యము వెండియు నబడసి ♦ రాజిలెఁ జింతలపాటివంటునఁ. ౧౧౭

సీ॥ మెఱలనీఁడయ్యె నే ♦ సదమలహృదయుండు, రాజద్ధనంబున ♦ రాజరాజుఁ
బోదల నీఁడయ్యె నే ♦ బుధమాన్యచరితుండు, జ్ఞానప్రపత్తి మై ♦ జనకరాజుఁ
గదల నీఁడయ్యె నే ♦ కరుణావలోకనుఁ, డతివినర్జనమున ♦ నంగరాజుఁ
బ్రిదుల నీఁడయ్యె నే ♦ విఖ్యాతనామండు, దివ్యభోగంబున ♦ దేవరాజు

తే. నతఁడు పెంపొందు వాసిరే♦డ్డన్వయాయ, కలశవారాశిచంద్రుండు♦కాశ్యపీంద్ర
వినుతసద్గుణసాంద్రుండు ♦ విమలసుగుణ, పాళి చినవేంకటాద్రిభూ♦పాలమౌళి.

సీ. రామరాజ్యము వోలె♦రాజ్యమేలుచుఁ బ్రోచెఁ, బ్రజలను దనకన్న♦ప్రజలయట్లు
కోమరొప్పఁ జేయించె ♦ గోపురప్రాకార, ములను ముక్తీశున ♦ కలుషభక్తి
సోపానములు గట్టి ♦ శ్రుతిశైలనరసింహ, మూర్తిదేవళములఁ ♦ బొదలఁజేసె
నివుల మన్నించి రే♦ళ్లలుగ సృష్టాన్నదీ, మాహాత్మ్యకృతి నంది♦మహిమమీఱ

తే. మఱియ సగాతులుచిఱున్నలు♦మహిషనిచ్చి,పాటలంబుఁ బెందోఁటలు♦పాదుకొల్పి
వసుధలోనన్ని యొసాఫ్ఫి♦నసులకిచ్చి,యశముగడియించెఁజనవేంక♦టాద్రివిభుఁడు

క. అతని నేంకొన్నమ్మయుఁ బెమయుఁడు దనకుఁగూర్చి ♦ పత్నులు గాఁగ
శ్రీపతికరుణావాత్సుం, డై పండ్రెండేఁడు ♦ లేలె సవనీస్థలమున్. ౧౨౧

ఉ. అచిరగవేంకటాద్రిసతు ♦ లందు సుతుండగు నొప్పె నెంతయు
న్యాచకకల్పనల్లి సుగు ♦ ణప్రణుతోర్తిమతల్లి కాగసీ
వాచకపాత్రభూతి గుణ ♦ నల్లి పవిత్రసతీమణల్లి తా
నాచిరుమాఱిలాన్వయము ♦ హేమణ పాపము పాపనూగ నై. ౧౨౨

తే. పుట్టనిల్లెల్లఁ గడగించి ♦ మెట్టనిల్లు, నను చెఱపులించె శ్రీ ♦ వనిత యనుచుఁ
దిట్టి పుట్టసయిటఁ ♦ దెట్టసుంటి, కిరయఁ బొబ్బ మిక్కిలి ♦ గిరిమఁ దెచ్చె.

ఆ. అన్నపూర్ణవోలె ♦ నన్నదానము చేసె, లచ్చిచోలె సిరులఁ ♦ బెచ్చుపెఱిగి
ముక్తిపురిమనంతు ♦ ముక్తీశునకు గాలి, గోపురంబుఁ గట్టెఁ ♦ బొపవరాంబ.

తే. అట్టిపతమాంబికయంపు♦సతఁడు గనియెఁ, గ్రివముసభవానిముక్తీశ్వ♦రప్రసాద
నాయనిం జంద్రికాభూ♦నాథుని న్న, దాశివప్రసాదాఖ్యునా♦త్మజుల మురుర.

క. నిసుగు లగుముగురు నెల విడి, వసుపావకసూర్యసంఖ్య ♦ వరయనవాబ్దం
బెసఁగఁ జినవేంకటాద్రి ది, వసనాథుం డస్తమించె♦వగవఁగ జగముల్. ౧౨౬

శా. శ్రీముక్తీశ్వరసుప్రసాదమున నై ♦ చెన్నారునవ్వారిలో
భూమీశుం డయి సల్పవిప్రణతుఁ డై ♦ పొల్పొందఁ గా నై భవా
నీముక్తీశ్వరసుప్రసాదవిభుఁ డు ♦ న్మేషింప కున్నట్టి సా
ధ్వీమాణిక్యము తల్లి యేలెను ధరి ♦ త్రీపూజ్యసామ్రాజ్యమున్. ౧౨౭

క. అరయ భవానీముక్తీ, శ్వరప్రసాదవిభుఁడు వెఱ ♦ వరి మై యవలీ
ధరణీరాజ్యవిభుత్వము, భరియింప సమర్థుఁ డెయ్యెఁ ♦ బ్రాయమునకలిమిన్. ౧౩౮

మ. హరిదంభోనిధిమిత్రసంఖ్య యవనా ♦ శ్లాంతంబుసం ప్రాప్తి మై
ధరణీరాజ్య మెసంగ- నాతఁడు గడుం ♦ దాల్మి న్విభుత్వంబు సు
స్థిరుఁ డై చేయు చరణ్యము ల్వ్యాలము ♦ లై చెన్నొందఁ బఁడించుచుం
బరిపోషించుచు రాష్ట్రపుంబ్రజలఁ జె ♦ ప్పం జొప్పఁకే మెప్పునన్. ౧౩౯

తే. అట్టు లాతేండ్లు జరిగిన ♦ యంత దొరలు, రామనాథుని దిగునంది ♦ గాముతోడ
మరలఁ జంతలపాడు ప్ర్రీ♦మాదమునను, బన్నకంచును గొనిరి కై ♦ నపముగాఁగ. ౧౪౦

శా. ఆకీర్తి న్నిజరాజ్య మేగినను బా ♦ పంబాగ్రపుత్రుండు ధీ
సారం బేర్పడ నేర్పునం దనరె కృ ♦ ష్ణామండలేశుండు ప్ర.
తారన్నాల్దొర కూర్మిమై సలుపుచు ♦ త్యంతోపకారంబునన్
భూరిప్రాభవ మంది వెండియును బెం ♦ పుం బెంచె మదార్యసుఖన్. ౧౪౧

సీ. మదరాస్‌గవర్న రై ♦ పొదలెపవిల్లియం, ధామసు డెనిసను ♦ నాముఁ గవలఁ
గొన్నిలు మెంబర్లు ♦ క్లార్కును డబ్లియు, మోన్టై స్టు నామలు ♦ ముఖ్యులుగిను
ఫెల్లి స్ట్రెంజియు మాల్టు ♦ బీహడిల్‌స్టను నారు,బత్నాట్టు పై కాట్టు ♦ ప్రభ వెలిసను
సెక్రటరీ యగు ♦ జే. డి. సిం నాముఁడు, మొదలగునధికారి ♦ ముఖ్యు లెల్లఁ

తే. దనకుఁ బరనాఁ ♦ చుండ, రాజకీయంపుఁబను లెల్లఁ ♦ దేజ మెలుగ
సెఁ గడఁక, నాసిరెడ్డికులేశ్వర ♦ ప్రవరుఁ డలరఁ. ౧౪౨

తోరపురాసిరితోడ రాష్ట్రము
బలరారఁగ దక్షిణస్థలాం
ధ్రము లన్నియుఁ జూచి వెండియుం
చెను ముక్తిపురం బేరఁగన్. ౧౪౩

శా. శ్రీముక్తీలపురంబునందు విలస ♦ త్సింహాసనాసీనుఁ డై
శ్రీమంతుం డయి పట్టభద్రుఁ డగుచున్, జెప్పంగ నై సత్కవుల్
భూమీశుల్ వ్యాగడంగ నైభవమునం ♦ జూల్పొందు నా శ్రీభవా
నీముక్తీశ్వరసుప్రసాదవిభునిం ♦ గీర్తింప సామాన్యమే. ౧౪౪

సీ. తనధన ... ంబుల, యందునే కాని వే ♦ ఱెందు, లేదు
తేసేయ ... ణరక్షణా, మందునే కాని వే ♦ ఱెందు లేదు
తనయ ... డనఘుఁ డ, యంచునే కాని వే ♦ ఱెందు లేదు

తనదూషణం బంత ♦ యును బురోభాగుల, యందునే కాని వే ♦ తెందు లేదు

తే. తనదురాలోచనం బంత ♦ తద్దయుఁ బర, దారగమనం బొనర్చెడు ♦ కూరిజనులు
యందునే కాని తలఁప వే♦తెందు లేద,నఁగ భవానిముక్తీశ్వర ♦ నాముఁ డొప్పు.

సీ. శ్రీరంగనాయక ♦ సేవకు నేఁటేఁట, ముప్పదార్డూప్యము ♦ లెప్పటి కిడుఁ
దిరుపతివేంకటే ♦ శ్వరునర్చ కేఁటేఁట, నేడార్లరూపిక ♦ లిచ్చ నిచ్చుఁ
గంచికామాక్షిఁ బూ ♦ జించుట కేఁటేఁట, నలుతొమ్మిదులురూపి♦కల నెసంగఁ
వేదాద్రిముక్తీల ♦ వేల్పుల నర్చింప, శాశ్వతభూములు ♦ చాల నిచ్చుఁ

తే. దారణాబ్దమున స్వేద ♦ ధరనృసింహు,నెదుట నిలై ధ్వజస్తంభ ♦ మెనక మెసఁగ
షష్టిపూర్త్యుత్సవముచేసి♦క్ష్మాసురులకు, భూమిదానములొసఁగె నా♦భూవరుండు.

క. ధన మింత యని గణింపక, మునియేటికిఁ గాల్వ త్రివ్వి ♦ భూములు పండం
బొనరించి ప్రజలఁ బోషిం, చె, జనునాముక్తీశ్వరపతి ♦ సాదాఖ్యుఁ డిలన్. ౧౩౭

తే. ఎట్టివారికి సమకూర ♦ సట్టిపర్వ, మైనసూర్యోపరాగము ♦ నం దొనంగ
నుభయతోముఖగోదాన♦ముర్వి ధనము, దక్షిణగఁ బెట్టి పార్థివో♦త్తముఁ డతండు.

ఉ. పార్థివు లెల్లరుం దనకు ♦ బానట మై నలుచక్కి నిల్వఁ గా
నర్థులు దేహి దేహి యని ♦ యందఱును నిందును సందడింపఁ గా
నార్థికులుం గవుల్ గురులు ♦ సార్థక చరిత్రము లుచ్చరింపఁ గాఁ
బార్థివలింగపూజఁ గడు ♦ భక్తి నతం డని ం బొనర్చెఁ గ్రమ్మఱన్. ౧౩౮

క. చిరుమామిళ్లకులార్ణవ, వరచంద్రుం డన్నపు
పరఁగినవేంకటరామయ, వరసుత సౌభాగ్యఁ

సీ. చాపలంబునఁ బెర ♦ జనుఁ జేర నెల్లని, మఁ
బలుఱాఁగ మై నోళ్లఁ ♦ బడి రచ్చ లెక్క
మగనిసామేను ♦ దెగి గద్దరింపని, మృగీ
పాటి చెప్పినఁ గాని ♦ మఁ ... ...

తేయనుచు నెల్లరుఁగొనియాడఁ బ్రాణనాథు, నెదవసించియువాక్కానమెలమిఁగొనియుఁ
గలసికొనియనువర్తన♦ములనిలిచిఁ గొలుచుసౌభాగ్యవతిభక్తి ♦ కొనలుసాఁగ.

తే. ధరనుమామహేశ్వరులన♦గరిమఁగాంచి, యెసఁగువారలకునుమామ♦హేశ్వరప్ర
సాదవేంకటాద్రివిభులు♦సాంద్రయశులు, తనయులిద్దఱువాడమిరి♦జనులు మెచ్చ.

వ. అభవానీముక్తీశ్వరప్రసాదనాయనితమ్ములఁ ౧౪౩

తే. చంద్రమౌళి పార్వతీయను♦సతినిగొనియుఁ, ఒ ♦వప్రసాద
విభుఁడు వేంకాయమను వేడ్కఁ♦బెండ్లియాడి,సూర్య ♦నిగనియె

చంచచామరము. ధరాధరంబు వూని తండ్రి ♦ దండ నుండి దండి యై
నిరంతరంబు నేర్చి ధర్మ ♦ నిత్యసత్యనిష్ఠ నీ
శ్వరాంఘ్రిదత్తచిత్తుఁ డై పొ ♦ సంగు నయ్యుమామహే
శ్వరుం డిలేశ్వరుండు నై ప్ర ♦ శస్తిఁ గాంచె నెంతయున్.

సీ. నడయాడ నేర్చిన ♦ నాఁడె ధర్మము నాలు, గడుగుల నడిపించె ♦ నవనియందు
నత్త తాత యటంచు ♦ నాడ నేర్చిననాఁడె, సత్యహరిశ్చంద్రు ♦ సరణిఁ దాల్చె
నోనమా ల్నే ర్చెడు ♦ నానాఁడె చాగపు, టాకులవాయుచొ ♦ ప్పరసికొనియెఁ
జీజులఁ గట్ట నే ♦ ర్చిననాఁడె కుడికేల, బీదలఁ బ్రోవంగ ♦ బిరుదుఁ గల్పె

తే. వెలయఁబద్మాక్షి వెత్తెమఁ ♦ బెండ్లియాడి, వీథులందేగు పెండ్లికి ♦ వెడలునాఁడె
వెలయుకీర్తికన్నెనుగడల్ ♦ వెడలనడచె, నెన్న ఁగాఁదగఁ దెయుమామహేశ్వరుండు

తే. కాశిరామేశ్వరంబులుఁగంచిగయయు,మధురయున యోధ్యయునుజనంబరమునూ
మొదలుగాఁగలక్షేత్రములు ప్రదముతోడ,నయ్యతోఁడని సేవించెనతఁడుభక్తి [యు

తే. మేటిప్రతిభను జంతల ♦ పాటిలోన, గుడియు గోపురమును గట్టి ♦ కోర్కి మీఱ
శివుఁబ్రతిష్ఠించితత్పూజఁ ♦ జేయుటకును, వసతిఁగల్పించె నాప్రభుఁ ♦ డొసఁగిభూమి.

తే. తనయుముక్తీలలోధ్వజ ♦ స్తంభములను,హరిహరాలయములయందు ♦ నతఁడునిల్పెఁ
గడఁకముక్తీశ్వరస్వామి ♦ గుడిశిఖరము, శాశ్వతముగఁగట్టెనుమామ ♦ హేశ్వరుండు.

ఉ. అన్నరనాథచంద్రునకు ♦ నాం డ్రయి యుండినవారిలోనఁ బే
రెన్నికఁ గన్న వెత్తెమ మ ♦ హిం బొలుపొందినకల్పనల్లి నా
వన్నె యు వాసి యుం గలిగి ♦ వర్తిలు నెప్పుడు భర్త సన్నిధి
సన్నుతిపాత్ర యై మెలఁగి ♦ సద్గుణముల్ గ్రహియించెఁ గావునన్.

ఉ. శాకమూరివంశ ♦ జలధిచంద్రుం డగు ,వేంకటాద్రిపుత్త్రి ♦ వెత్తెమాంబ
వెలసి యద్రిపుత్త్రి ♦విధమున నుమ యై మ, హేశ్వరునకు మొదట ♦నెంచ నయ్యె.

ఉ ఆమనుజాధినాథునకు ♦ నాత్తమహేంద్రున కిష్టవైభవ
స్తోమజితామరేంద్రునకు ♦ సోదరుఁ డై సుగుణాభిరాముఁ డై
భూమిఁ దలిర్చు బెంపునను ♦ బూజితరుద్రుఁడు వేంకటాద్రిధా
త్రీమహితామరద్రుమము ♦ దీనజనావనభద్ర మారయన్.

క. పితృభక్తితత్పరుండును, బితృసమూ [illegible]
డతికరుణామతి సజ్జన, హి[illegible]డనఘుఁడు

ఉ. ధీరుఁ డతండు సన్నుతము ♦ తి న్వెలుగొందుచు నేపుమీఱి పో
పూరున గోపురంబు గుడి ♦ యు న్వారణంబును గట్టి శంకరుం
డేరిసభ క్తిమై నటఁ బ్ర ♦ తిష్ఠితుఁ జేసి తదర్చనార్థమై
కూరిచి చేసి భూవసతిఁ ♦ గోవిదు లెన్నఁగ నెప్పు నెప్పుడున్. ౧౫౪

ఉ. ఈశ్వరభక్తుఁ డాతఁడు స ♦ మిద్ధమతిన్ మును ముక్తిభూమి ము
క్తీశ్వరసన్నిధి న్నిజపి ♦ తృవ్యుఁడు భవ్యుఁడు నౌసదాశివ్రో
ర్వీశ్వరుఁ డిచ్చమై నలుప ♦ నెంతయు నెప్పుసదాశివాఖ్యగా
రీశ్వరుచేర గోపుర మ ♦ హీనగతిం బొనరించె మించఁగన్. ౧౫౫

తే. ఆవిభునకు రంగమహార్వి ♦ తమ్మదుర్గ, మాంబ మఱియు లక్ష్మీదేవ ♦ మాంబ్రతిపుర
మాంబయనువార లేవురు ♦ నాండ్రుగాఁగ, నెసఁగిస్తుతియింపఁబడిరొగినసముకలిమి.

తే. చంద్రమౌళీశ్వరప్రసా ♦ దేంద్ర వరస, దాశివప్రసాద దుర్గాస ♦ దాశివప్ర
సాద దుర్గామహాదేన ♦ సత్ప్రసాద, నాము లాదంపతులసుతుల్ ♦ నల్వురైరి. ౧౫౭

క. అరయఁగ నం దాద్యులు సుతు, లిరువురు పార్వతికిఁగడమ ♦ యిర్వురుసుతులుం
దరుణీమణి త్రిపురాంబకుఁ, బొరి నెదవిరి వేంకటాద్రి ♦ పుణ్యముకతనన్. ౧౫౮

చ. నలువచతుర్ముఖంబు లన ♦ నాలుగుసంద్రిములో యస న్మహా
జ్వలగరుడధ్వజప్రథిత ♦ బాహుచతుష్కము నా వసుంధరన్
గళల గశీరతన్ రిపుని ♦ కారణదక్షపరాక్రమంబునన్
నలువురు నన్నదమ్ములు ఘ ♦ నమ్మి పొగడ్తల కెక్కి రున్నతిన్. ౧౫౯

తే. ఆకుమారులలోనవి ♦ ఖ్యాతిగాంచి, ప్రబలుశీచంద్రిమౌళీశ్వ ♦ రప్రసాద
సుప్రభునుమామహేశ్వర ♦ సుప్రసాద, భూవిభుఁడుచేతొనియెదత్త ♦ పుత్త్రుఁగాఁగ.

ఆ. కొడుకుఁ బడసి యట్లు ♦ కొంతలోన నుమామ, హేశ్వరప్రసాదుఁ ♦ డేలి చనిన
వెనుకఁ జంద్రిమౌళి ♦ నెలయు ముక్యాలసిం, హాసనాధికార ♦ మంది పొదలు.

చ. సుగుణము లెల్ల పోగుపడి ♦ చూపఱకున్ మదు లుల్లసిల్ల ని
జ్జగమునఁ జంద్రిమౌళి యన ♦ జన్మము నొందెనె లేక తల్లి దా
సుగుణము లుగ్గునఁ న్మెదపి ♦ సొంపుగఁ బోసెనె బొజ్జలోనఁ గా
కగణితసద్గుణంబు లిటు ♦ లారయ నాదొర కేల కల్లెడిన్. ౧౬౩

నసృతఁబు ♦ పలుకఁబూనుట లేదు, లేదు లే దనుమాట ♦ లేనె లేదు
[illegible]నాడుట లేదు, లేదు లే దనుబుద్ధి ♦ లేనె లేదు
లేదు లే దనుచింత ♦ లేనె లేదు

నిజకులోచితకర్మ । నియతి మీఱుట లేదు, లేదు లేదనువిద్య । లేనె లేదు

తే. సన్నుతాచారనిరతుఁడైశాంతుఁడై దయాళుఁడైశ్రుతిప్రియుఁడై సమస్తసుగుణ
సాంద్రుఁడైనరాజచంద్రుఁడై । జగతినిపుడె, సంగునాచంద్రిమాళిప్ర।సాదమకును.

చ. గురుకరుణాకటాక్షమున । కుఁ గుతిరైయె నిరతంబు యోగముఁ
దారకొని భక్తితత్పరతఁ । దోఁగుచుఁ దోరపుశక్తి లోకముల్
పరఁగ నెనర్చు నీశ్వరుని । భానమునఁ భజియించి తన్మహిమా
త్తరకృతి జ్ఞానియై యతఁడు । తత్త్వవిచారము చేయుచుండెనుఁ. ౧౬౮

క. సతతపురాణశ్రవణ, ప్రతిపత్తి దగిలి చేయుఁ । బవలును ఘనుఁడా
క్షితిపతి వేకువజామున, మతి నారాధించు యోగ।మార్గమునఁ బరుఁ. ౧౬౯

క. దేవబ్రాహ్మణభక్తియు, జీవేశ్వరభేదవిముఖ । చిద్రక్తియు స
ద్భావప్రసక్తి పరమో, చ్చానచశక్తియును వాని । సహజగుణంబుల్. ౧౭౦

సీ. విరచించె వేదాద్రి । సరసింహదేవాల, యమునకు శిఖరి మే । యవనినేత
పొదలించె నిగమాద్రి । పురి శివాలయగోపు, రశిఖరధ్వజము లే । రాజనరుఁడు
చేయించె నామ్నాయ । శిఖరినృకేసరి, సర్వాంగకవచ మే । శ్రీవిభుండు
కావించె శ్రుతిగిరిఁ । గలగుళ్లకిడి ధ్వజ, స్తంభగోపురము లే । ధరణివిభుఁడు

తే. తనదుగ్రామంబులంగల । హనుమదాల, యములుమంటపములొనర్చియర్చకు ధన
మిడియెనేప్రభువాప్రభు । వెన్నఁదగఁడె, కృతులనలరుశ్రీచంద్రిమా । శ్వరుండు.

మ. వరముక్తిలపురీశ్వరంబున లస । త్కోకారమధ్యంబునఁ
నిరహంకారుఁ డతండు భూరిధనము । న్వెచ్చించి పెం పెచ్చఁ గా
నరుదారఁ రచియించె హర్మ్యమునునా । ల్గంతస్తులం దొప్ప ని
ద్ధరణిం దానికి సాటి రా దొకఁడు సాం । దర్యంబునం దెన్నఁగన్. ౧౭౫

ఆ. అధికవైభవమున । నలరునమ్ముక్తిల, రాజధాని గాఁ గ । వైజయంత
మట్టిసోదరాజ । మం దుండి నిజరాజ్య, మేలుచుండుఁ జంద్ర । మౌళి నృపతి.

తే. ఆనృపతి యేర్లగడమల్లి । కార్జునప్ర, సాది ధరణీశ్వరునకును । సాధ్వియైన
శ్రీవిశాలాక్షమకుఁ బుత్రి । యై నెలసిన, నెలఁది వేంకటదుర్గాంబఁ । బెండ్లియాఁడె.

క. అలవేంకటదుర్గాంబిక, యిలఁ గల్పకవల్లి తల్లి । యిద్ధగుణంబుల్
గలసాధ్వి పుట్టిమెట్టిన, కొలములకుం గీర్తి దెచ్చెఁ । గొంతటిలోనన్. ౧౭౮

తే. వెనుక శ్రీచంద్రిమాళిపృ । థ్వీధవుండు, ముదము పొదలఁగ శ్రీశాక । మూ
టాదివిభునకునంపత్ర్య । దాంబుధిసూన్య,యుగుళ[illegible]

సీ. ఎంతకాలంబు ది ♦ గ్దంతిసంతతితోడఁ, దిరమై వసుంధర ♦ పరఁగు చుండు
నెంతకాలంబు తా ♦ కేశదినేశాది, ముఖ్యగ్రహంబులు ♦ పొనరు చుండు
నెంతకాలము ప్రజా ♦ సృష్టి చేయుచుఁ బర, మేష్ఠి నిశ్చలతమై ♦ మెలఁగు చుండు
నెంతకాలంబు దే ♦ వేంద్రాదిదేవతా, వారంబు నిచ్చమై ♦ వఱలు చుండు

తే. నంతవఱకును వాసిరె ♦ డ్డ్యన్వయాయ, చంద్రమౌళీశ్వరప్రసా ♦ దేంద్రనాముఁ
డాయురారోగ్యపుత్రపౌ ♦ త్రాభివృద్ధిఁ, దనరు చుండెడుఁగాత భూ ♦ తలమునందు

వ. అట్టి శ్రీవాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వరప్రసాదభూమీశ్వరున కభ్యుదయపరంప
రాభివృద్ధి యగునట్లుశీర్వదించి పరమేశ్వరార్పణంబు గా నాయొనర్పంబూనిన
శ్రీకృష్ణభారతంబునకుం గథాక్రమం బెట్టిదనిన నైమిశారణ్యపుణ్యక్షేత్రనివాసు
లగుశౌనకాదిమహర్షులు హర్షోత్కర్షంబున ద్వాదశవార్షికోత్తమసత్రయాగం
బు గావించుచు సమాగతుం డైనరోమహర్షణపుత్రుం డుగ్రశ్రవుం డనుసూతు
నర్చించి స్వాగతంబు వలుకుచు నెచ్చటినుండి వచ్చితి వేమివృత్తాంతం బని యడి
గిన నతండు వారి కభివందనం బొనరించి యిట్లని చెప్పం దొడంగె. ౧౭౪

అనుక్రమణికాపర్వము.

శా. ప్రద్వేషించి పరీక్షిదాత్మజుఁడు స ♦ ర్పవ్రాతము న్వేల్చుచో
విద్వాంసు ల్వినుచుండఁ బార్థివునకు ♦ న్విచ్చేసి తా విన్చెఁ గృ
ష్ణద్వైపాయనమౌనికృద్వివిధపు ♦ ద్యూప్రస్తుతాఖ్యానముల్
సద్వేద్యంబుగఁ బండితోత్తముఁడు వై ♦ శంపాయనుం డచ్చోటన్. ౧౭౫

ఉ. భారతసంహితంబు లయి ♦ భాసిలునట్టిమహావిచిత్రపుం
ధోరణు లెల్ల నే విని ప్ర ♦ తుష్టమనస్కుఁడ నై మహోన్నతుల్
భూరినదీనదంబులు ను ♦ బుణ్యనగంబులు దాఁటి వచ్చితిన్
మీరు పొనర్చుసత్రము త ♦ మిం గని పోవుతలంపు వెంపునన్. ౧౭౬

తే. అనిన శౌనకముఖ్యు లి ♦ ట్లనిరి ధర్మ, శాస్త్రములు పుణ్యనృత్తముల్ ♦ సత్పురాణ
కథలు నీ వెఱుంగుదుమాకుఁ ♦ గౌతుకంబు, భారతామ్నాయము వినఁగ ♦ భూరితేజ

వ. అనుటయు నక్కథకుండు. ౧౭౭

మ. సరగన్ సత్యవతీపరాశరులకున్ ♦ జన్మించి సత్వంబున
వ్వరుస న్వేదము లచ్చుకట్టి యుఁ బురా ♦ ణంబు ల్వినిర్మించి ధ
ర్మకరహస్యార్థము లెల్లఁ దేట పడఁ గా ♦ మర్త్యాళి రక్షించుమ
[illegible] వ్యాసభట్టారకున్. ౧౭౮

వ. అని వినుతించి పరుండును బరాపరుండును బురాణుండును బురుషుండు నగుపుం
డరీకాక్షునకు నమస్కరించి యిట్లనియె నట్లు కృతార్థుం డయినమాతీర్థపా
థుండు లోకహితార్థంబు గాఁ జతుర్వేదంబులు ను విభజించినవెనుక నేకతంబ
హిమవత్కందరంబున దర్భాసనాసీనుం డై తనహృదయపద్మంబున సమస్తప్రపం
చోత్పత్తిస్థితిలయాకుల నెల్ల మోగదృష్టిం బరికల్పించి ధర్మార్థకామమోక్షపదం
బును వేదవేదాంగసమ్మతంబును నానావిధపురాణేతిహాసభర్మసహితంబును బంచ
మవేదంబు నగుభారతాఖ్యానంబు సంగ్రహంబుగను సవిస్తరంబుగను మనంబునం
దలంచి దీని నెట్లు జగంబుల వ్యాపింపం జేయుదునో యని చింతించు చున్నంత.

చ. నలినభవుండు వొల్చి ముని ♦ నాథునిపజ్ఞ వివేక మొప్పఁ జే
సలిపినదాని విష్ణుపతి ♦ చక్క లిఖించెదు నట్లు చేయుమం
చలర వచించి వోవ నతఁ ♦ డాగణనాథుని వేఁడి వానిచే
గల మది యోఁగకుండ వడి ♦ గాఁ గవనంబునఁ గూర్చె నంతయున్. 1౮౧

క. వెనకయ్యచేతివడికిఁ, వెనుకం దనకొడుకు వడిన ♦ వేదవ్యాసుం
డును నర్థ మెఱిఁగి వ్రాయుమి, యని ఘట్టము లందునందు ♦ ననుసంధించెన్.

వ. అట్టిమహాభారతంబునందు సర్వపర్వవృత్తాంతంబులు ను గల సంగ్రహాధ్యాయప
ర్వంబు నూటయేఁబదిశ్లోకములు గ మొదట రచియించి దానిఁ దనపుత్త్రుం డగు
శుకునిచేఁ జదివించి పిమ్మట నుపాఖ్యానములు లేక యిరునదినాలుగువేలగ్రం
థంబుఁ జేసె నవల నఱువదిలక్షలగ్రంథంబు గ భారతసంహితం జేసి యందు
ముప్పదిలక్షలు దేవలోకంబు నందు ను బదియేనులక్షలు పితృలోకంబునందు ను
బదునాలుగులక్షలు గరుడగంధర్వయక్షరాక్షసలోకంబులందును నొకలక్ష భూ
లోకంబునందు ను వ్యాపింపం జేసె నిందు రెండువే లధ్యాయంబులు గలవు.

ఆ. భారతంబునందు ♦ నారాయణం నమస్కృత్య యనెడు శ్లోక ♦ మే మొద లని
యాస్తికునిచరిత్ర ♦ మది మొద లని వసు, చరిత మొద లని పలు ♦ వురు దలంత్రు.

వ. తొల్లి వేదవ్యాసుండు తల్లినియోగంబున విచిత్రవీర్యక్షేత్రంబుల ధృతరాష్ట్ర
పాండురాజవిదురులం బుట్టించె నందు ధృతరాష్ట్రునకు దుర్యోధనాదులు నూ
ర్వురుపుత్త్రులు ను పాండురాజునకు ధర్మజభీమార్జుననకులసహదేవు లనునేవురు
పుత్త్రులు నుం బుట్టిరి. పాండురాజు మృతుం డయినవెనుక బాండవులు కౌల
క్యమంబున వేదంబునందు ను ధనుర్వేదంబునందును విద్వాంసులై విలుకాండ్ర
లోనగ్రగణ్యులై రాజులం గెలిచి రాజసూయంబుచేసి రట్టివైభవంబునకుఁ జూపో

పకి దుర్యోధనుండు శకునికైతవంబున వారిసిరుల నపహరించుటంజేసి మహా
యుద్ధంబు సిద్ధించి విజాత్యయం బయ్యెనందుఁ దమకు విజయంబు గామి వినివగచి
ధృతరాష్ట్రుండు సంజయుంబిలిచి కొడుకు నామాట వినమి నింతలు పుట్టి నేను గన్న
కడు పగుటం జేసి పెలివి మాలినవాఁ డాడినట్లు పడి మూఢుండ నైతి నింక వీరికి
వారితోడం బోర లావు చాలదని తొంటినుండియు నే నెఱుంగుదుం జెప్పెద వినుము విజయుండు మత్స్యయంత్రం బేసి ద్రౌపదిం గొంటయు, నింద్రు నోర్చి ఖాం
డవం బేర్చుట యు, భీమసేనుండు జరాసంధు సంగిసంధు లెడలించి గిట్టఁ గలుగుట
యు, చౌర్జన్యంబున మనమస్సేనుండు చార్పిదిపుట్టం బొలున నది యక్షియం
బగుటయు, నిర్ధను లై నవంబున నున్నను వారి బ్రాహ్మణసమూహం బంటి యుండుట
యు, సవ్యసాచి మహేశునితోడం బోరిఁ గలిగి పాశుపతాదిదివ్యాస్త్రంబు లెన్ని
యేవడసి దేవదుర్జయు లగుకాలకేయాదుల నిర్జించుటయు ను, ఘోషయాత్రో
ద్యోగ సంధ్యాబద్ధు లయిననాపుస్త్రీలను భీష్మాజ్ఞనులు విడిపింపఁ గలుగుటయు,
యక్షప్రశ్నెముల కుత్తరం బిచ్చి ధర్మజుండు వానిచియకుం బ్రాతుఁ డగుటయు,
విరటునిపాలనుండి వారు కీచకాదులంజంపి గోగ్రహణంబున మనవారినెల్ల నెల్లఁ
బోఁ జేయుట యు, విరటునితో వారికి బంధుత్వంబు గలుగుట యు, సేడక్షోహి
ణులబలంబు కాకి లోకారాధ్యుం డగుశ్రీకృష్ణుండు వారిపక్షం బగుటయుఁ, గృ
ష్ణాస్థను లిచ్చి అనరనారాయణు లని నారదుండు నాకెటేలఁగించుట యు, సంధి
సేయ వచ్చిన నారాయణు నెఱుంగం బాలక నాకొడుకు దుర్యుకుతసంబునం గట్ట
నెంచిన నతండు కోపంబున విశ్వరూపంబు సూపుటయు, భీష్మద్రోణులు లో
లో వారి నాశీర్వదించుచుండుటయు ను, గర్ణుండు భీష్మునితోఁ గలహించి సంగ
రరంగంబునుండి తొలంగి పోవుట యుఁ, బ్రజాగరదీక్షయుండగుగాంధేయుండు పాండ
వులయందలిప్రేమచేఁ దనచావునకుఁ దానే మార్గంబర్మికుం డగుట యు, సుభద్రాసు
తుం డతిరౌద్రంబున దిగ్గజంబువలె మొగ్గిరంబు భేదించుకొని వచ్చి మనమూఁ
కల నెల్లఁ జించి చెండాడి నటయు, నలిరథుం డగునరుండు జయద్రథుం జంపి
దోణాది యోధవరులు సూచుచుండఁ దనప్రతిజ సెరివేర్చుకొనుటయుఁ, గర్ణుండని
భీమునిం బట్టి యు గిట్టక విడిచిపెట్టుటయు, నర్జునుం ఛంపు నున్నయిద్రదత్తశక్తి
వ మ్మగుటయుఁ, బ్రాయోపవిష్టుం డై నద్రోణునిశిరంబు ధృష్టద్యుమ్నుండు నఱకె
ననుటయు, దోణాయనినారాయణాస్త్రమింతయుం బని సేయ లేకపోవుటయు,
భీమసేనుండు మత్తిల్లి దుశ్శాసనునినెత్తురు ద్రావుచుండ మనవారు వారింప లేక

పోవుటయుఁ, గర్ణశల్యశకునిప్రభృతు లెల్లం బ్రెల్లినప్పుడొంటిపాటి దుర్యోధనుం డొక్కమడుఁగునం డాగి యుండవలసినవాఁ డగుటయు, వాని గదాయుద్ధంబున భీముం డక్రమంబునఁ దొడలు విఱుఁగఁ గొట్టి చంపుటయు, నశ్వత్థామ నిద్రితు లనెల్లం జంపి యుం బెం పంద నేరక వారక వారిచేఁ దనబ్రహ్మశిరంబు వారింపంబడుట నోడి తలమానికంబు తీసి విజయునకుఁ గానుక పెట్టుటయు లోనగునవి వినిన ప్పుడెల్ల మాకు జయంబు లేదని యెఱుంగుదు నెఱింగి యు నెఱుంగనివాఁడ నై నేను నుం గాంధారి యు మోహాంధకారంబున మునింగి పరితపింప నైతి మక్కటా! మొండికట్టకు నా కీప్రాణంబు లేల యని పెట్టు దుఃఖించుచు నిట్టూర్చి మూర్ఛిల్లిన సంజయుండు నేల దేర్చి యి ట్లనియె. 185

క. నరవర సర్వజ్ఞుండవు, పరిదేవన మిట్లు సేయఁ ♦ బాడియె నీకుఁ
జరుగఁ గల దెట్టు లైనఁ, జరుగకపో దిందు వగవఁ ♦ జనునే చెపుమా. 186

వ. తొల్లి దేవేంద్రుఁడు బోలి మహాబలపరాక్రమవంతు లై ధర్మయుద్ధంబున దిగ్విజయంబు చేసి బహువిధయజ్ఞంబు లొనర్చి ప్రసిద్ధిఁజెందినశైబ్య, సృంజయ, రంతిదేవ, బాహ్లీక, చైద్య, నల, విశ్వామిత్ర, త్రాంబరీష, రామ, శశిబిందు, భగీరథ, కార్తవీర్య, జనమేజయ, యయాతి, పురు, కురు, యదు, యువనాశ్వ, కకుత్స్థ, రఘు, విజయ, వీతిహోత్రాదు లెందఱో మహారాజులు నీపుత్త్రులకన్న నన్నిటఁ వేనవేలమడుంగు లెక్కువ యైనవారు దయాసత్యశౌచాదిసమస్తసద్గుణంబులు గలమహామహు లీమహామహీవైభవంబు లెల్ల విడిచి కాలధర్మంబు నొందిరి. నీపుత్త్రులపవిత్రులు క్రూరచిత్తులు దుష్టవృత్తులు నున్మత్తులు వారికై నీకు శోకింపం బని లేదు దేనికిని నీశ్వరుం డొక్కరుండు గాక కర్త మఱియొక్కరుం డెవ్వండు ను లేఁడు సమస్తంబునకు ను గాలమే మూలము కాలమే సృష్టి స్థితిలయహేతుభూతము కాలమే బ్రహ్మ మట్టికాలముఁ గడవ నీఁడఁ గాలునకు నుం దరంబు గాదు నీవు నుం గాలంబుబాటిం బడి యున్నవాఁడ వ కాని వెలి యైనవాఁడవు కావు గావున నియ్యంతయుం గాలమాహాత్మ్యం బని నెమ్మనమ్మున నమ్మి యూఱటం బొందము మనినఁ నతండు ప్రాజ్ఞుండు గావున ధైర్యం బూఁది శాంతి బొందియుండె నిక్కథాప్రపంచంబునఁ బంచమవేదంబు వుట్టి జగత్ప్రసిద్ధం బయ్యె నని మతీయును. 187

భారతపరిశ్రమ.

తే. ఇతిహాసికు లితిహాస♦మంచు లాక్షణికులు లక్షణ మంచుఁ గా ♦ ర్మికులు కర్మ
కాండ మంచు జ్ఞానులు జ్ఞాన♦కాండమంచుఁ, జదువ భారతకల్పవృ♦క్షంబు పొడము.

సీ. సంగ్రహాధ్యాయబీ ♦ జమ్ము పౌలోమమూ,లము సంభవస్కంధ ♦ సముదయమ్ము
విమలసభావిటం ♦ కము వనపర్వరూ, పము విరాటోద్యోగ ♦ పర్వసార
మాభీష్మపర్వము ♦ హాశాఖము ను ద్రోణ, పర్వపర్వము కర్ణ ♦ పర్వసుమము
శల్యపర్వసుగంధ ♦ సహితంబు స్త్రీపర్వ, సాధువిశ్రామము ♦ శాంతి ఫలము
తే. అశ్వమేధామృతం బాశ్ర ♦ మాధివాస, సంశ్రయం బైనభారతా ♦ శ్రీయకుజంబు
భూతములకుఁ బ్రజన్యుండు♦ఓలె నెల్ల, ద్విజుల కుపజీన మై యొప్పుఁ♦బృథివియందు

మ. *స్థితికృద్వ్యాసవచస్సరోజము లన ♦ ద్గీతార్థగంధోత్కటం
బతిచిత్రం బతిపాత్ర ముత్తమము నా ♦ నాఖ్యానకింజల్క మూ
ర్జితవై పంతకథామధూన్నతము స ♦ ద్భృంగప్రపేయంబు భా
రతపంకేజ మొసంగెడుం గలిమల ♦ ప్రధ్వంస మై శ్రేయముల్ 190

తే. తీర్థముల గంగవలె నోష♦ధితతి సమ్మత, మటులు శ్రుతుల నారణ్యక♦మట్లు నరుల
యందు ద్విజుఁ డట్లు తిక్కకు♦లందుగోవు,పగిది నితిహాసముల నెప్పు♦భారతంబు.

మ. సరహస్యశ్రుతులెల్ల నొక్కయెడ భా ♦ స్వద్భారతం బొక్కెడ
సురవర్యుల్ తులఁ బెట్టి తూఁచి రపు డే ♦ నొక్నె కెట్లభారంబు సు
స్థిర మై భారతభాగమందుఁ గనుఁగొ ♦ ల్లె న్మహాభారతో
త్తరనామం బది నాఁటనుండి కలిగెం ♦ దద్ధ్యంబు గా దానికిన్. 192

తే. తలఁప ధర్మార్థకామశా ♦ స్త్రంబు భారి, తంబు దీనిని వినిన ♦ న్యంబు వినఁగఁ
దివురునెవఁడు పుంస్కో-కిల♦రవము వినఁగఁ, గలుగుచెవి కింపు సేయు నే♦కాకికూత

మ. భువి గార్హస్థ్యము లోలె శ్రేష్ఠతమ మై ♦ పొ మ్మొందునీభారత
ధ్రువమందుం గసరానియట్టికథ లెం ♦ దుఁ లేవు సర్వోత్తమం
బవు నిక్కావ్య మెఱింగికాని కవు లై ♦ హర్షింప రెవ్వారలున్
గవు లిందుం గలకల్పనాంశముల నే ♦ కైకొండు కావ్యంబులన్. 194

క. పారాశర్యునిమన మను, పారావారంబునందు ♦ బహుశోభితము లై
భారతకథ లనురత్నము, లారయఁ గ విశీర్ణభూమ ♦ లై యెలరారున్ 195

క. ద్వైపాయనోష్ణనిస్మృతి, మీపుణ్యోద్య మైనకావ్య ♦ మేవాఁడు వచో
వ్యాపృతి గఁ గొనునెవానికి, నేపుణ్యఫలము లైన ♦ నేమిటి కాదన్. 196

మ. భగవద్గీతలు నాఁ గ నై నుపనిష ♦ ద్భాగంబు పుణ్యప్రదం
బగు నాభారతవేదమధ్యమున ♦ ప్పారున్ జగద్వేద్యమై

---

* స్థితి=లోకమర్యాద.

భగవంతుం డగువాసుదేవునిమహా ♦ త్వం బందుఁ గీర్తింప నై
జగదారాధ్యము ముక్తిదం బగుచు నెం ♦ చఁ భారతం బొప్పెడున్. 197

సీ. భారతంబనియెడు ♦ బాలభాస్కరునిచే, నజ్ఞానతిమిరంబు ♦ లడఁగి పోవు
భారతం బనుపూర్ణ ♦ పార్వణచంద్రుండు, తెలియ శ్రుత్యర్థచం ♦ ద్రికలుగాయు
భారతంబనెడుదీ ♦పము మోహమనుమాటు,దొలఁచిలోకగృహాంబు ♦ వెలుఁగఁజేయు
భారతం బనునగ్ని ♦ ప్రజ్వలింపక యున్న, జడ మై జగంబెల్ల ♦ బడలువడును

తే. ఆశ్రమములు మూఁడును గృహ ♦స్థాశ్రమంబు, నతిశయింపనియట్ల మ ♦హాకవీంద్రు
లతిశయింపఁగ లే రెవ్వ ♦ రైన భార, తంబు నాఁబడుకావ్యవ ♦ ర్యంబుఁ దిలఁప.

తే. ఉపనిషత్తులతో నంగ ♦యుక్తవేద, ములఁ నెతింగి ద్విజుం డైన ♦ పురుషుఁడెన్న
భారతమ్మె ఱుంగకయున్న ♦బండితుఁడని, పేరువొందఁ గఁజాలఁడు ♦పృథివియందు.

సీ. భూతపంచకమున ♦ భువనంబు లగునట్లు, భారతంబునఁ గవి ♦ ప్రతిభ లగును
బ్రాణు లాకసమంమఁ ♦ బరఁగున ట్లెల్లపు, రాణముల్ పరఁగు ధా ♦రతమునందు
నాహార మంటక ♦ దేహ ముండనియట్లు, భారత మంట కే ♦షధము లేదు
భటుఁమస్త్రభృఁగొల్చి ♦బ్రదుకునట్లుబుధుఁడు, భారతంబునుగొల్చి ♦బ్రదుకుచుండు

తే. మనుజుఁ డింద్రియలోలుఁ డై ♦మహి నెనరున్న, పాపసంచయముల నెల్ల ♦భారతంబు
వినిన నెప్పటి కప్పుడే ♦ వైస నశింపఁ, జేసికొనినట్టివాఁ డగుఁ ♦ జిత్తశుద్ధి. 200

చ. జయ మనుపేర భారత మె ♦ సంగుట సంగరరంగమం దిలన్
జయమును గోరునట్టినృప ♦ చంద్రుఁడు దానిఁ బఠించెనేని ని
శ్చయముగ నెక్కఁ బ్రేల్మిడిని ♦ శాత్రవసంహతి నుక్కడంచి ని
ర్భయుఁ డయి భూతలంబునను ♦ భాసిలు చుండు శుభావహంబు గన్. 201

ఖే. భూణహత్యాఘమునశించుఁబుణ్యమెచ్చుఁ,బురుషసంతానములభించుసిరులుమించు
మంత్రతుల్యమైమునిలోక ♦మాన్యమైన,భారతామ్నాయముఁబఠించు ♦వారలకును

తే. గాతిజలం గొమ్మలం బైఁడి ♦గోమగులునిచ్చి,కపిలగోశతమార్యుల ♦కుపకరింప
నీఁగనగుపుణ్య మాభార ♦తాగమంబు, వినినఁ బఠించిన లభియించు ♦విశ్రుతముగ.

పర్వసంగ్రహపర్వము.

వ. అని మతియు నది పౌష్య పౌలో మాస్తి కాదివంశావతార సంభవ జతుగృహ
దాహ హైడింబ బకవధ చైత్రరథ ద్రౌపదీస్వయంవర వైవాహిక విదురాగమ
రాజ్యార్థలా భార్జునవనవాస సుభద్రాహరణ హరిణహారికా ఖాండవదాహ మయ
దర్శనపర్వంబులతో నాదిపర్వంబు ను, సభా సంగతి జరాసంధవధ దిగ్విజయ రాజ

సూ యార్ఘాభిహరణ శిశుపాలవధ ద్యూతానుద్యూతపర్వంబులతో సభాపర్వం బును, అరణ్య కిమ్మీరవ ధేంద్రకీలాభిగమన కైరాత తీర్థయాత్రా జటాసురవధ యక్షయు ద్ధాజగర మార్కండేయోపాఖ్యాన సత్యాద్రౌపదీసంవాద ఘోషయాత్రా ప్రాయోపవేశ వ్రీహిద్రోణకాఖ్యాన ద్రౌపదీహరణ కుండలాహరణారణేయ పర్వంబులతో నారణ్యపర్వంబు ను, వైరాట కీచకవధ గోగ్రహణాభిమన్యువి వాహపర్వంబులతో విరాటపర్వంబు ను, ఉద్యోగ సంజయయాన ధృతరాష్ట్రప్రజాగర సానత్సుజాత యానసంధి భగవద్యాన సేనానిర్యాత్రోలూకదూతాభిగమన సమరధాతిరథసంఖ్యాన కర్ణభీష్మవివా దాంబోపాఖ్యానపర్వంబులతో నుద్యోగ పర్వంబు ను, భీష్మాభిషేక జంబూషండవినిర్మాణ భూమి భగవద్గీతా భీష్మవధప ర్వంబులతో భీష్మపర్వంబును, ద్రోణాభిషేక సంశప్తకవధాభిమన్యువధ ప్రతిజ్ఞా జయద్రథవధ ఘటోత్కచవధ ద్రోణనధ నారాయణాస్త్రప్రయోగపర్వంబులతో ద్రోణపర్వంబును, కర్ణపర్వంబును, శల్యప్రాహరపర్వేశ గదాయుద్ధ సారస్వతపర్వం బులతో శల్యపర్వంబు ను, సౌప్తిక ఐషీక జలప్రదానపర్వంబులతో సౌప్తికపర్వం బును, స్త్రీవిలాప శ్రాద్ధ రాజ్యాభిషేక చార్వాకవధ గృహప్రవిభాగపర్వంబుల తో స్త్రీపర్వంబు ను, శాంతి రాజధర్మానుశాసనాపద్ధర్మ మోక్షధర్మపర్వంబుల తో శాంతిపర్వంబును, బ్రహ్మప్రశ్నానుశాసన భీష్మస్వర్గారోహణపర్వంబులతో నానుశాసనికపర్వంబును, అశ్వమేధికానుగీతాపర్వంబులతో నశ్వమేధపర్వంబును, ఆశ్రమవాస పుత్రసందర్శన నారదాగమనపర్వంబులతో నాశ్రమవాసపర్వంబును, మౌసలపర్వంబును, మహాప్రస్థానపర్వంబు ను, స్వర్గారోహణపర్వంబును, హరి వంశపర్వంబును, భవిష్యత్పర్వంబు ననునట్టి మహాపర్వోపపర్వంబులం బర్వించ శ్రీమ హాభారతంబు తొల్లి పారాశర్యుండు ద్వీపాద్వీపవ్యాప్తం బగుపపంచంబు విరించి నిర్మించినట్లు వినిర్మించి తనశిష్యులకుం గఱపి దాని దేవదానవాదిలోకం బుల వాకోనం బుచ్చె నందు నారదుండు దేవలోకంబునందును నసితుం డగుదే వలుండు పితృలోకంబునందును శుకుండు యక్షరాక్షసలోకంబులందును నక్కా-ణించిరి. మనుష్యలోకంబున జనమేజయునకు వైశంపాయనుండు వక్కాణించె నక్కథాసంగ్రహం బెట్టి దనిన. 204

కథా సంగ్రహము.

క. పదునెనిమిదిపర్వంబుల, విదితం బగునట్టికథను ◆ వేదవ్యాసుం
డొదవించె సంగ్రహంబు గ, నది వినిన భారతార్థ ◆ మంతయుఁ దెలియున్.

వ. అం దాదిపర్వంబునఁ బౌష్యోత్తంకమాహాత్మ్యంబు ను భృగువంశకథనంబు ను సర్పసరుడాదిసంభవంబును సముద్రమథనంబును జనమేజయునిసర్పయాగంబును నాస్తీకచరిత్రంబును వేదవ్యాసాదులజన్మంబును వంశావతారంబును వంశానుకీర్తనంబును యయాతికథయును శకుంతలాదుష్యంతులవృత్తాంతంబును భరతోత్పత్తియు భీష్మసంభవంబును సత్యవతీశంతనులపరిణయంబును జిత్రాంగద విచిత్రవీర్యులజన్మాదికంబును ధృతరాష్ట్ర పాండురాజ విదురుల జన్మంబును పాండవధార్తరాష్ట్రులజన్మంబును గృపద్రోణులవృత్తాంతంబును సుమంత్రాస్త్రవిద్యాగ్రహణాదికంబును దుర్యోధనాదులదుశ్చరిత్రంబును జతుగృహదాహంబును హిడింబవధయు ఘటోత్కచజన్మంబును నేకచక్రపురప్రవేశంబును బకాసురసంహారంబును ద్రౌపదీస్వయంవరంబును విదురాగమనంబును నర్ధరాజ్యప్రాప్తియును ఖాండవవనంబును నగ్నిసతీర్థయాత్రయు నులూపీచిత్రాంగదాసంగమంబును బభ్రువాహనోత్పత్తియును ద్వారకాప్రవేశంబును సుభద్రాహరణంబును నభిమన్యుజన్మంబును ద్రౌపదీపుత్రోత్పాదనంబును ఖాండవదహనంబును మందపాలోపాఖ్యానంబును లోనగునృత్తాంతంబులతో నెనిమిదివేలయెనమన్నూటయెనుబదినాలుగు శ్లోకంబులు నిన్నూటయిరువదియేడధ్యాయంబులు నుం గలిగి. 206

క. విదితముగ భారతమ్మున, మొదటం గీర్తింపఁ బడుచు ♦ మోదానహమై
పదునెనిమిదియుపపర్వము, లదుకఁ గ నిది యాదిపర్వ ♦ మన నొప్పెనఁగన్.

వ. పిదప ద్వితీయం బగుసభాపర్వంబునఁ బాండవులకు సభాప్రాప్తియు నారదాగమనంబును లోకపాలసభావర్ణనంబును రాజసూయారంభంబును జరాసంధవధయును దిగ్విజయంబును నర్ఘ్యప్రదానంబును శిశుపాలనధయును శకునికృతద్యూతంబును ద్రౌపదీపరిభవంబును ధృతరాష్ట్రవరంబును బునర్ద్యూతంబును పాండవనవవాసగమనంబును లోనగుకథలతో నెనుబదివేలయేనూటపదునెనిమిది శ్లోకంబులు ను డెబ్బదిమెనిమిదియధ్యాయంబులు నుం గలిగి. 208

క. లొమ్మిదియుపపర్వంబుల, నెమ్మెయిఁ గీర్తింపఁ బడుచు ♦ నిల కెన్న నపూ
ర్వమ్మయినసభ ప్రథాన, మిమ్మహిఁ గొనినది తగెఁ న ♦ భాపర్వ మనఁగ.209

వ. అవలఁ దృతీయం బగునారణ్యపర్వంబున యుధిష్ఠిరుండు సూర్యు నారాధించి వరంబుఁ గొనుటయు ను ధృతరాష్ట్రుండు విదురుం ద్యజించి మఱలఁ బిలిపించుకొనుట యు దుర్యోధనుండు వనమం దున్న పాండవులు జనఁ జెంచుట యు మైత్రేయుండు దుర్యోధనుని శపించుటయు భీముండు గమ్మీరుం జంపుటయుఁ

గృష్ణాగమనంబు ను వ్యాసదర్శనంబు ను సర్జునుని యింద్రకీలగమనంబు ను శివు నితోడియుద్ధంబు ను దివ్యాస్త్రలాభంబు ను స్వర్గగమనంబును బృహదశ్వుం డనుముని వచ్చి యుధిష్ఠిరునకు నలోపాఖ్యానంబు సెప్పుట యు సర్జునకుశేల వార్తాశ్రవణంబు ను దీర్థయాత్రాభిగమనంబు ను బరశురామాగస్త్యమాంధాతృ ఋష్యశృంగాద్యుపాఖ్యానకథనంబు ను భీముండు వానుమంతుం గాంచుట యు జటాసురసంహారంబు ను సౌగంధికహరణార్థగమనంబు ను సర్జునాగమనంబును గాలకేయనివాతకవచసంహారకథనంబును నాజగరంబు ను మార్కండేయుండు వచ్చి పృథూపాఖ్యానంబును నింద్రద్యుమ్నోపాఖ్యానంబును దుంధుమారోపాఖ్యా నంబును బతివ్రతోపాఖ్యానంబును లోనగు నానావిధోపాఖ్యానంబులు సెప్పుట యు సత్యాద్రౌపదీసంవాదంబును దుర్యోధనుని ఘోషయాత్రయుఁ గలియుగ ధర్మకథనంబును సైంధవపరాభవంబును శ్రీరామచరితంబును సావిత్र్యుపాఖ్యా నంబును గర్ణకవచకుండలాహరణంబును నారణేయోపాఖ్యానంబును ధర్మదేవతా ప్రసాదంబును లోనగువృత్తాంతంబులతోఁ బదునొకండువేల యాఱునూర్లయఱు వదినాలుగు శ్లోకములు నిన్నూటయఱువదితొమ్మిది యధ్యాయంబులుం గలిగి.

క. తనరి పదా ఱుపర్వము, లను నానాకథలు గలిగి ♦ లా వయి నృపతుల్
వనవాసం బొనరించుట, వనపర్వం బనఁ గ నిది పృ ♦ థ్వర మై పరఁగున్. 211

వ. అంతఁ జతుర్థం బగువిరాటపర్వంబునఁ బాండవులు ద్వైతారణ్యమం దొకజమ్మి పై ధమయాయుధంబులు వెట్టి మాఱువేషములతో విరాటనగరమునఁ బ్రవే శించి యుండుట యు భీముఁడు కీచకుం జంపుట యు గోగ్రహణంబున సర్జునుం డు కౌరవుల నోడించి గోవుల మరల్చుట యు నుత్తరాభిమన్యులవివాహం బుచి తరీతిం బొనరించుట యు లోనగుకథలతో నఱువదియేడధ్యాయంబులు రెండు వేలయేఁబదిశ్లోకంబులు నుం గలిగి. 212

క. ఉపపర్వచతుష్టయమున, నుపమానము లేనిరీతి ♦ నొంది విరాటా
ఖ్యపురనివాసంబున నిది, ప్రపంచమునఁ దగె విరాట ♦ పర్వ మనం గన్. 213

వ. మఱియుఁ బంచమం బగునుద్యోగపర్వంబునఁ బాండవు లుపప్లావ్యంబున విడి యుట యు దుర్యోధనార్జునులు కృష్ణునిసాహాయ్యంబుఁ గోరుట యు శల్యుని దుర్యోధనుఁడు వంచించి తనపక్షంబున నుండఁ జేసికొనుట యు మద్రపురోహి తునిఁ గౌరవులయొద్దకుం బంపుట యు సంజయరాయబారంబు ను విదురుండు ధృతరాష్ట్రుని బోధించుట యు సనత్సుజాతుం డధ్యాత్మకథ లుపదేశించుట యు

శ్రీకృష్ణరాయబారంబు ను గాలవచరిత్రంబు ను విశ్వరూపప్రదర్శనంబు ను సేనాసన్నికర్షంబు ను నులూకాగమనంబు ను సమరథాతిరథనిర్ణయంబు ను నం బోపాఖ్యానంబు ను లోనగుకథలతో నూటయెనుబదియాఱధ్యాయంబులు ను నాఱువేలయాఱునూర్లతొంబదియెనిమిది శ్లోకంబులు నుం గలిగి. 214

క. ఉద్యోగాద్యేకాదశ, హృద్యాంతఃపర్వవరన ♦ మేతం బై యు
ద్ధోద్యోగ మెనర్చుట నిది, యుద్యోగం బనఁ గఁ బర్వ ♦ మొప్పు ధరిత్రిన్.

వ. పిమ్మట షష్ఠ మ్మగుభీష్మపర్వంబున జంబూఖండనిర్మాణకథనంబును నద్దునవిషా దంబును భగవద్గీతోత్పత్తియుఁ గృష్ణవిజృంభణంబును భీష్మపతనంబును శరత ల్పంబు ననువృత్తాంతంబులతో నై దువేలయెనమన్నూటయెనుబదినాలుగు శ్లోకం బులు నూటపదియే డధ్యాయమ్ములు నుం గలిగి. 216

క. పంచోపపర్వవృత్తస, మంచిత మై భీష్మముఖ్య ♦ మై కార్యము వ
ర్ణించుట నిది పా లెవనఁగఁ బ్రబ, పంచంబునయందు భీష్మ ♦ పర్వం బనఁ గన్.

వ. సప్తమం బగుద్రోణపర్వంబున ద్రోణాభిషేకంబునుం బ్రతిజ్ఞయు సంశప్తకయుద్ధం బును భగదత్తసంహారంబును నభిమన్యువధంబును జయద్రథవధయును జల సంధ విరాట ద్రుపద ఘటోత్కచ సోమదత్త భూరిశ్రవో బాహ్లీక ప్రముఖ యోధనిధనంబును ద్రోణపతనంబును నారాయణాస్త్రప్రయోగంబును గృష్ణార్జున మాహాత్మ్యకథనంబును మున్నగుకథలతో నెనిమిదివేల తొమ్మన్నూట తొమ్మిది శ్లోకంబులు నూటయెబ్బదియధ్యాయంబులు నుం గలిగి. 218

క. ఎనిమిదియుపపర్వంబులఁ, గనఁ దగి ద్రోణప్రముఖ్య ♦ కం బయి ప్రథనం
బొనరుచుటఁ జేసి యిది మే, లనఁ బడియెఁ ద్రోణపర్వ ♦ మనునామమునన్.

వ. అవల నష్టమం బగుకర్ణపర్వంబున శల్యసారథ్యంబును త్రిపురసంహారకథనంబును గర్ణశల్యసంవాదంబును హంసకాకీయోపాఖ్యానంబును దండదండసేనపాండ్యనృప యును ధర్మజప్రాణసంశయంబును యుధిష్ఠిరార్జున కోపోత్పత్తిప్రశమనంబులు ను దుశ్శాసనవక్షోవిదారణంబును గర్ణవధయు ననువృత్తాంతంబులతో నాలుగువేల తొమ్మన్నూటయఱువదినాలు గుశ్లోకంబులు నఱువదితొమ్మిది యధ్యాయంబులుం గలిగి. 220

క. నానాస్త్రశస్త్రవిద్యా, నూనయశోరాశి కర్ణుఁ ♦ డొగి ఋణభారం
బూని మెలంగుట నిది యొం, డై నెగడెం గర్ణపర్వ ♦ మన విదితం బై. 221

వ. నవమం బగు శల్యపర్వంబున శల్యాభిషేకమ్మును గురుకుమారనిధనంబును శల్యమరణంబును శకునివధయు బ్రాదబ్రవేశంబును గదాయుద్ధంబును దుర్యోధనోరుభంగంబును లోనగుకథలతో మూఁడువేలయిన్నూటయిరువదిశ్లోకంబులు నేఁబదితొమ్మిది యధ్యాయంబులుం గలిగి. 222

క. అని శల్యవిభుత్వము దగఁ, బనిత మ్మగుకతన శల్య ♦ పర్వ మనం గాఁ
దనరె నిది భూతలమ్మునఁ, దనలోఁ బర్వములు నాల్గు ♦ తద్దయు నెప్పన్. 223

వ. పిమ్మట దశమం బగుసౌప్తికపర్వంబునఁ బఱియున్నదుర్యోధనునికడకుఁ గృపకృతవర్మాశ్వత్థామలు వచ్చుట యు నశ్వత్థామ రాజు విన సర్వశత్రుసైన్యంబును హతం బొనరింతు నని ప్రతిజ్ఞ సేసి చని రాత్రి నిద్రితు లయినవారి ధృష్టద్యుమ్నాదిపాంచాలురను బ్రతివిం ధాదిపాండవసేనాసమూహంబును సంహరించుటయుఁ గృష్ణానుగ్రహంబునఁ బంచపాండవ సాత్యకులు దానికిం దప్పుట యు దుఃఖిత యగుద్రౌపది యనశేషవధంబు సంకల్పించుటయు ను గదచే భీముఁ డశ్వత్థామం దఱుమ నతం డపాండవం బయ్యెడుఁ గాత మని మహాస్త్రంబు విడుచుటయు ను దాని గృష్ణార్జును లుపసంహరించుటయు వ్యాసాశ్వత్థామలు శాపంబులు పెట్టికొనుటయుఁ బాండవు లశ్వత్థామశిరోరత్నముం గొని పాంచాలి కిచ్చుట యు ననుకథలతో రెండువేలు నెనమన్నూట డెబ్బదిశ్లోకంబులును బదునెనిమిది యధ్యాయంబులు నుం గలిగి. 224

క. సుప్తులఁ జంపియు నిషువున, దృప్తుం డయి ద్రౌణి మెలఁగ ♦ నిది పొలుపొందెన్
సౌప్తిక మైషీకము నాఁ, బ్రాస్తిం గొని మూఁడు లోని ♦ పర్వంబులతోన్. 225

వ. ఏకాదశం బగుస్త్రీపర్వంబున ధృతరాష్ట్రదుఃఖంబును నయుప్రతిమాభంజనంబును మోక్షస్వరూపకథనంబును యుద్ధస్థలదర్శనంబును వీరపత్నివిలాపంబును గృష్ణకృతగాంధారీమనస్తాపోపశమనంబును దహనసంస్కారాదికంబును గర్ణజననప్రహాణంబును లోనగువృత్తాంతంబులతో నిరువదియేడధ్యాయంబులు వేయునేడునూర్లడెబ్బదియైదుశ్లోకంబులుం గలిగి. 226

క. ఏ నుపపర్వంబులతో, నై నెఱి వో స్త్రీలదుఃఖ ♦ మతిమాత్రము గాఁ
గానంగఁ బడుట నియ్యది, జా నగు స్త్రీపర్వ మనఁగ ♦ జాలిఁ గొలుపుచున్.

వ. ఇంక ద్వాదశం బగుశాంతిపర్వంబున ధర్మరాజునిర్వేదంబును భర్మివృత్తకథనంబును నాపద్ధర్మంబులును మోక్షధర్మంబులు లో నగువానితో మున్నూటముప్పదితొమ్మిది యధ్యాయంబులును బదునాల్గువేలయేడునూరులముప్పదిరెండుశ్లోకంబులుం గలిగి. 228

క. ఎంతయు ధర్మశ్రవణము, చింతలఁ బెడఁ బాపి శాంతి ♦ చేసినదానన్
శాంతి యనఁ బర్వ మియ్యది, పొంతస మగు నాల్గుపర్వ♦ములు లోఁ గొనుచున్.

వ. త్రయోదశం బగుననుశాసనపర్వంబున ధర్మాధర్మవ్యవహారకథనంబును దానఫ
లంబులును బాత్రవిశేషంబును నాచారవిధియు సత్యప్రయోజనంబును గోబ్రా
హ్మణభాగ్యంబును దేశకాలజ్ఞానంబును ధర్మసూక్ష్మంబులును భీష్మస్వర్గగమనం
బును లో నగువృత్తాంతంబులతో నెనిమిదివేలశ్లోకంబులును నూటనలువదియూ
ఱధ్యాయంబులు నుం గలిగి. 230

క. తనవిజ్ఞానంబున జగ, మనుశాసించుచుఁ బలిర్వ ♦ సలరుట ననుశా
సనపర్వం బిది తనరుం, దనలో పర్వములు రెండు ♦ దనరుచు నుండన్. 231

వ. చతుర్దశం బగునశ్వమేధపర్వంబున సంవర్తమరుత్తీయాఖ్యానంబును సువర్ణకో
సంప్రాప్తియుఁ బరీక్షిజ్జననంబును నశ్వవిసర్జనంబును సజ్జనానుగమనంబును బభ్ర
వాహనయుద్ధంబు ను నకులాఖ్యానంబు ను మొనలు గా గిలవృత్తాంతంబులతో
మూఁడువేలమున్నూటయిపవది శ్లోకంబులు ను నూటమూఁడధ్యాయంబులు
నుం గలిగి. 232

క. ఘనుఁ డశ్వమేధయాగము, పొనరించినకతన నదగె ♦ భువనంబులఁ బెం
పున నశ్వమేధపర్వం, బన నుపపర్వనులు రెంట ♦ నధికం బగుచున్. 233

వ. అంతఁ బంచదశం బగునాశ్రమవాసపర్వంబున గాంధారీసహితుం డగుధృతరా
ష్ట్రుండు విదురసంజయులతో నాశ్రమవాసంబునకుఁ జనుటయుఁ గుంతియు వారి
ననుసరించుట యు వ్యాసానుగ్రహంబున నతండు మృతు లగుతనవారి నెల్లం
జూచి దుఃఖంబు విడిచి సద్గతి వడయుట యు విదురుండును సంజయుండును సిద్ధి
పొందుటయు నారదునివలనఁ బాండవులు యాదవులన్యాయప్రవృత్తాంతం బెఱుంగు
ట యు మున్నగుకథలతో వేయునేనూటయాఱుశ్లోకంబులు గలుపవది రెండధ్యా
యంబులుం గలిగి. 234

క. ధృతరాష్ట్రాదులు ప్రాంచ, న్మతి నాశ్రమవాస ముంట ♦ నలు వొందె జగ
న్నుత మాశ్రమవాసం బన, క్షితి నుపపర్వములు మూఁడు ♦ చెలు వొప్పారన్.

వ. మతీయు షోడశం బగుమూసలపర్వంబున యాదవు లెల్ల మదిరాపానపరవశు లయి
ముసలకారణంబునం దమలోఁ దారు పోరి చచ్చుట యు బలరామకృష్ణులనిర్యా
ణంబు ను నర్జునుం డటఁ జని వారిం జూచి వ్యసనంబు నొంది యందు ముఖ్యు
లగువారి కగ్నిసంస్కారం బొనరించి బాలవృద్ధులం దోడ్కొ ని పోవుట యు గాం

డీవాదులతేజం బెగుట యు ధర్మజుకడకు వచ్చి నివేదించుటయు వ్యాసోపదేశం బును ధర్మజరాజ్యత్యాగంబును లో నగుకథలతో మున్నూటయిరువదిశ్లోకంబులు నెనిమిదియధ్యాయంబులుం గలిగి. 236

క. ముసలసముద్భవమున నిది, యెసఁగె న్మాసల మసం గఁ ♦ బృథివీస్థలిలో
నసదృశమము పర్వరాజము, ప్రసవిష్ణుం పం గ లోనఁ ♦ బర్వరహిత మై. 237

వ. పిదప సప్తదశం బగు మహాప్రస్థానికపర్వంబునఁ బాండవులు రాజ్యంబు విడిచి ద్రౌపదీసహితు లై మహాప్రస్థానంబు వోవుట యు వారు రక్తసముద్రంబున నగ్నిం గాంచుట యు నగ్నిచే నాజ్ఞాపితుం డై యర్జునుండు గాండీవం బతని కిచ్చు ట ము యుధిష్ఠిరుండు పడిసతమ్ములం దన్వినిం జూచియుం జూడక విడిచి పో వుట యు ననుకథలతో మున్నూటయిరువదిశ్లోకములు మూఁడధ్యాయము లుం గలిగి. 238

క. స్వస్థులు పాండవులు మహా, ప్రస్థానం బేగుకలనఁ ♦ బ్రిత్యేకం బై
సుస్థితిఁ గైకొనియె మహా, ప్రస్థానం బనఁ గఁ బర్వ ♦ వర్యం బవనిన్. 239

వ. అనంతరం బష్టాదశం బగుస్వర్గారోహణపర్వంబున ధర్మజుఁడు తనవెంట నచ్చు శునకంబును విడిచి స్వర్గప్రాప్త బగుదివ్యరథం బధిష్ఠింప నెల్ల కుండుట యు ధర్మదేవతాప్రత్యక్షంబు ను స్వర్గగమనంబు ను సరకమందుఁ బడినతమ్ములదైన్యం బు విని ధర్మజుండు జాలిపడుట యు నతం డాకాశగంగ నాడి మనుష్యదేహంబు విడిచి స్వర్గపదంబు నొంది దేవతాపూజ్యం డగుట యు మొద లగువృత్తాంతం బులతో నెండువందల తొమ్మిదిశ్లోకంబులు నై దధ్యాయంబులుం గలిగి. 240

క. ఘనుఁ డాధర్మతనూజుఁడు, తనపుణ్యమువలన స్వర్గ ♦ ధామమ్మును గై
కొనుటఁ స్వర్గారోహణ, మనుపర్వము వర్ణనీయ ♦ మై వెలుఁగొందెఁ. 241

వ. ఇవి యష్టాదశపర్వంబులు మఱియు ఖిలంబులందు హరివంశంబును భవిష్యంబు ను జెప్పంబడియె హరివంశంబునఁ బండ్రెండువేలశ్లోకంబులు వర్ణితంబు లయ్యె నివి యన్నియుం జేరి మహాభారతంబు నాఁ బడు నట్టి మహాభారతంబున కాల వాలంబు పాండవధార్తరాష్ట్రీయోద్భంబు. 242

చ. పదిదినముల్ నదీసుతుఁడు ♦ పంచదినంబులు కుంభజుండు రెం
డుదినము లంగభూమివిభుఁ ♦ డుం దివసార్ధము మద్రరాజు న
ర్ధదినము కౌరవేశుఁ డల ♦ రాత్రిఁ గృపాదులఁ గూడి ద్రౌణియుఁ
మదమునఁ బోరి రాహవము ♦ న న్వెను దీయక శత్రుసేనతోఁ. 243

మ. * ఎర వోటుం గలరాజరాజబలఁగం ♦ బేకాదశాక్షౌహిణుల్
హరిమిత్రుం డగుధర్మపుత్రుబల మే ♦ డక్షౌహిణుల్ వార లొం
డొరు బీరం బుడిపెొక పోరిన మహా ♦ యుద్ధంబు సిద్ధించె నీ
స్థిరభారం బుడియోయె నెంతయుఁ గుసు ♦ క్షేత్రంబునం దొల్లిటన్. 244

క. † అలయుద్ధమునం బొండన, బలమున నేపువ్వరు మఱి కురు ♦ బలమున ముగురున్
గలసి పదుగుంద్రు దక్కం, గలసోటరు లెల్ల బెగిరి ♦ కడు ఘోరము గన్. 245

తే. మహిని దుర్యోధనుఁడు మన్య ♦ మయమహోద్ర
మమ్మ కర్ణుఁడు దానిస్కం ♦ ధమ్మ శకుని
పలవ దుశ్శాసనుఁడు పుష్ప ♦ ఫలసమృద్ధి
మూల మమసీషి ధృతరాష్ట్రి ♦ భూవిభుండు. 246

తే. మహిని ధర్మసుతుఁడు ధర్మ ♦ మయమహోర్వ
మమ్మ విజయుండు స్కంధమ్మ ♦ కొమ్మ భీముఁ
డెన్న ఁ గవలు పుష్పఫలస ♦ మృద్ధి మొవలు
వాసుదేవుండు బ్రహ్మము ♦ బ్రాహ్మణులును. 247

వ. అని మతియు ను. 248

మ. ఇది వర్ణింప ననుత్తమంబు బుధలో ♦ కేష్టంబు శిష్టాంతరా
ర్థద మత్యర్థము సంగ్రహగ్రథిత మా ♦ ద్యం బత్తమాఖ్యాన మై
పొదలుం దీనిని విన్న భారతమహిం ♦ భోరాశిమధ్యంబునం
దొచవుం జుండి సుఖానగాహ మది యెం ♦ తోసంతసం బిచ్చుచున్. 249

వ. అనిన విని నైమిశారణ్యవాసు లమ్మహాభారతనృత్తాంతం బంతయు సవిస్తరంబు
గం జెప్ప మని సూతు నడుగుటయు ను. 250

ఆ శ్వా సాం త ము .

ఉ. భారవివర్షధర్మములఁ ♦ బ్రీస్తుతి కెక్కి నకారణంబునన్
భారత మన్న నెంతయును ♦ భక్తి భజించెపుచంద్రమౌళిపై
ధ్వీరమణుండు సుస్థితి ల ♦ భింపఁగఁ జేయుటఁ జేసి నాకు ని
న్నారసి కొల్వ ఁగల్గె నిటు ♦ లాంధ్రిమునన్ జగదేకవల్లభా. 251

---

* ఎరవు=భేదము; ఓటు=అపజయము, భంగము; కలది గనుకనే పదునొకండక్షౌహిణు లైనను గురుబలం బోడె ననియు, హరిబలము గలది గనుకనే యేడక్షౌహిణు లైనను పాండవబలంబు గెల్చెనని సూచన. అక్షౌహిణి=21870 రథములు, 21870 ఏనుంగులు, 65610 గుఱ్ఱములు, 109350 కాల్బలము గలసేన.

† ఏష్వరు=పంచపాండవకృష్ణసాత్యకులు; మురుగురు=కృపాశ్వత్థామకృతవర్మలు.

చ. దురితము లెన్ని చేసితిని ♦ దుష్టుఁడ శిష్టజనప్రసంగతిఁ
బరఁగినవాఁడఁ గా నయినఁ ♦ బొవసఁగాంగజలంబు లానుచుఁ
నిరతము నిర్మలం బయిన ♦ నెమ్మది నిఁ భజియించు చుంటి నఁ
గరుణ ననుగ్రహింపుము జ ♦ గత్త్రయరక్షక! పాపశిక్షకా! 252

మ. భగవంతుం డగుభానరాయఁడు దా ♦ భాసించె మున్నాఁడి కొం
తగ నయ్యన్నపళంబులం గలిగి నం ♦ ధవ్యాపకిం బై పసం
దగునియ్యాదిసుమంబు సీపనముల ♦ స్వఁకిఁ సమర్పించితిఁ
జగదాధార! పరిగ్రహింపు మిఁకఁ బై ♦ సర్వం బనెక్షించుచుఁ. 253

గద్యము. ఇది శ్రీమదఘనాభోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునం
దానిపర్వంబుఁ బ్రబంధమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణ భారతము

ఆదిపర్వము – ద్వితీయాశ్వాసము.



మ్మనరాజమహీం
ద్రామోదాష్టాసభార ♦ తామ్నాయనుతా!
భూమండలవిఖ్యాతా!
కామితఫలదాతా! లోక ♦ గణారామ్రతా! 1

జనమేజయునిచరిత్రము.

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు వ్యాఘ్రపాదాంశం
బుసం బదునెనిమిదిసంబులు కుపపాండవయుద్ధం బై కారణంబుసం జేసి మహ
త్క్షేత్రంబు నాఁ బరఁ బట్టి శమంతపంచకప్రదేశంబుఁ. 2

మ. మును రామండు ♦ క్రమక్రమముఁ ♦ ముయ్యేడువారంబు లీ
మ్మీ నెఱిం గ్రాలఁ బరశ్వధంబున సమ ♦ స్తక్షత్రియుం ద్రుంచి యా
జ్ఞితాస్యక్తి జేసి యేనుమపుఁగుల్ ♦ సంధిల్లఁ గాఁ జేసి భ
క్తి నెసంగి బితృతర్పణంబు లిచ్చుం ♦ గీర్తింప ముల్లోకమున్. 3

వ. అట్టి పరమపవిత్రం బగుకురుక్షేత్రంబునందు. 4

ఉ. పాండవవంశవర్ధనుఁడ ♦ పాపరాక్షసనిర్జితాసనీ
మండలనాయకుండు మతి ♦ మంతుఁడు నీజనమేజయుండు తా
నెండకొకాలమందు మఖ ♦ మెంతు బొగర్చుచు నుండ సారమే
యుం బొకఁ డాప్రదేశమున ♦ కొప్పనివాఁ డయి వచ్చె వచ్చినన్. 5

తే. ప్రభువునసుజులు ముగురు వే ♦ ల్లగ్రహతసేన, భీమసేనోగ్రసేనులు ♦ మచ్చరంబున నాసర ♦ మాకుమారు, నడఁపఁ నది వాఁకె నేర్చుచు ♦ నంబరడపఁ. 6

వ. అ శ్లేష్మచు నచ్చినకొడుకుం జూచి తల్లి యిట్లనియె నీ వెన్నఁడుం గా
కొట్టు జెప్పఁ మనిన నతం డిట్లనియె. 7

శా. అమ్మా! నేనపరాధ మేదియును జే ♦ యం బోవఁ గా లేదు భా
వమ్మం దేర్పు విలాసమార్గమునఁ బో ♦ యం బోవ నాదారి రా

తమ్ముల్ మోదిరి నల్ల రా వెత యగుం ♦ దాపమ్ము కోపమ్ము పా
పమ్ముల్ ముప్పుకి యయ్యో బోనఁ గడె నా ♦ పాలింటి పైనంబ వై. 8

క. అని వగచుకొడుకుఁగుల్లను, గని కరిమునఁ దేర్చి సరమ♦ కనలెడుచిత్తం
బున రవిలి యతనితోఁ నటఁ, జని దీక్షితుఁ గాంచి పలికెఁ♦సాశ్వాస మొడవన్. 9

తరలము. నిరపరాధుఁడు నాకుమారుఁడు ♦ నీకు నెగ్గు లొనర్చ్వఁ డీ
వరుస మొత్తిరి నీదుతమ్ములు ♦ వారి కేమి ఘటిల్లె రా
సరవరుండను దీక్షితుండను ♦ నా కె నేఁ బురు డంచు నీ
గరువమే సుమి నిన్ను శిక్షితుఁ ♦ గా నొనర్చెర దుర్మతీ. 10

మ. తపనీయాంచితచూడ వీఁ డిట హవి ♦ ర్ధానంబునం దూలెనో
నృపఁ దా మూర్ఖ్యానెనో మహాత్ములకుఁ బా ♦ పం బెద్దియేఁ జేసెనో
విపరీతంబుగ హోమవహ్నులకడ ♦ విఘ్నాత్రములు వేసెనో
యపచారం బెది యయ్యె నాకొమకు నా ♦ రా! యిట్టు కొట్టింతురా. 11

క. మనమున యుక్తి మయుక్తం, బని తెలియక నోరు లేని ♦ యఁబేదలకుఁ
మునులకుఁ బేదల కెగ్గుల్, పొనరుచుఁ జుఖులుల కనిమిత్త ♦ ముగ భయము లగున్.

సీ. అని యోగిన విషణ్ణుఁ ♦ డై జనమేజయుం, డద్దీప్తసత్రిత ♦ మాప్తఁ జేసి
హస్తిపురం బేగి ♦ ప్రస్తుతాలోచన, పరుఁ డై పురోహితు ♦ నరయఁ గోరి
చని యొక్కమునివాటి♦ననురూపుని శ్రుతశ్రేష్ఠ, ఘనిసుఁ ♦ శమగ్రీ♦పుని గ్రహించి
వినుతించి ప్రార్థించి ♦ మునివరి నీసుతు, నిడు మిచ్చ నాపురో ♦ హితునిఁ గాఁగ

తే. నన శ్రుతశ్రవసుఁడు వాని ♦ కనియె నీఁడు, నామశుక్రంబుఁ దాల్చిన ♦ నాగవనిత
కడుపునఁబుట్టిమత్తపఁ♦కలితుఁడయ్యె, ఘనుఁడు స్వాధ్యాయసంపన్ను డనుదపస్వి.

వ. ఎట్టిపాపంబు లైన శమియింపం జేయఁ గలండు నీకు లగ్గుం గాని వీని కెవం
డేది యడిగిన దాని నిచ్చునట్టివాఁ డంబుగల దది నీ కిష్టంబ యోని కొని పో మ్మనిన
జనమేజయుం డట్లగుంగాకపో మని వానిం దోడికొని పోయి తదిష్టక్రమంబున
దేవశునీశాంతప్రతీకారార్థి మసవరతశాంతికపౌష్టికక్రియలు నిర్వర్తించుచుఁ దమ్ము
లం గూడి తక్షశిలాదిదేశమ్ముల జయించి హస్తినాపురంబునఁ బూజ్యసామ్రాజ్య
మేలుచు సుఖం బుండె నయ్యవసరంబున. 14

ఉదంక గురు చరిత్ర ము.

చ. * తనకు నయోదధౌమ్యుఁ డను ♦ ధర్మపిధిజ్ఞుఁడు విజ్ఞుఁ డెన్న నా
తని కుపమన్యుఁ డారుణి యు ♦ దంకగురుం డగువేదుఁ డాత్మవి

ఉదంక, ఉతంక అని పాఠభేదములు గానవచ్చెడిని; వేక, భేద, యని మూలమున రెండురూపములుండ నన్నయభారతకుండు పైలుఁడు అనియున్నది ఇదిమ్యగ్యము; అయోద, ఆపోద, అనికలదు.

ద్యను గొన శిష్యు లైరి ముగు ♦ రాయన వారిని జేల దుస్సఁ గాఁ
బనిచి యు నాలఁ గాయు మని ♦ పంచి యు నెంచెను గష్టనృత్తులఁ. 15

వ. తత్ప్రకారం బెట్టిదనిన. 16

ఉ. † ఆరుణి దేశికాజ్ఞఁ బను ♦ లన్నియుఁ జేయుచు నొక్కనాఁడు కే
దారమునందు మళ్లకు ను ♦ దారత నీళ్లులు గట్ట నేగి పెం
దూరకు నడ్డుగాఁ దనదు ♦ దొడ్డశరీరముఁ జేర్చి శే ల్పన
శ్వారయ నొక్కగీతిఁ బడి ♦ యక్కడ నుండెఁ జనుల్ నుతింపఁగ. 17

తే. అంత ధౌమ్యుఁడు శిష్యుల ♦ నరసిమెచటి, కరిగెనారుణి నా వాపు ♦ గుపనరేణ్య
వినుఁడుమీపంపుననవ్వాఁడు ♦ చనియెఁగాదె, కపుకొనినభక్తిఁగేదార ♦ ఖండమునకు

వ. అని వారు చెప్పిన న ట్లయిసచో మనము నటకుం బోయి వత్తము రం డని శిష్యులంగూడి. 19

ఆ. ‡ ధౌమ్యుఁ డటకుఁబోయి ♦ తత్ప్రకారమెఱింగి, మెచ్చిలెమ్మనంగ ♦ నచ్చటం విడి
లేచె సతఁడు వానిఁ ♦ జూచియుద్దాలకుం, డనుచుఁ నిలిచి పుచ్చె ♦ ఘనునిఁ జేసి.

తే. అంత నుపమన్యుఁడును గురు ♦ నాజ్ఞ నడసి, వనులఁ బవలెల్ల గోపులఁ ♦ దనరఁ గాచి
గుపకుళంబున రే లెల్లఁ ♦ గొలిచి యుండు, భక్తియుక్తుల నిన్నలుం ♦ బ్రస్తుతింప.

వ. అ ట్లనవరతానంతపరిచర్యలం జేయుచుం గొలిచి యుండునుపమన్యుం జూచి యుపాధ్యాయుం డొక్కనాఁడు నీవు కడుం గము బలిసితి వెట్లు వృత్తిఁ గల్పించు కొంటి వనిన సతండు. 22

సీ. భైక్ష్యంబునను వృత్తిఁ ♦ బరిఢవించితి నన, గురుఁడు నా కిడఁ దగ ♦ కిమువకు మనె
నతఁ డట్లయగుఁగాత ♦ మని భైక్ష్య మంతయు, నతని కిచ్చుచు నాల ♦ నరయునంత
గురువు బలిసి యెట్లొ ♦ కో నా నతఁడుమీకుఁ, దొలిభైక్ష్యమిఁ డనెండి ♦ మెలఁగుచుఁటి
నావ్రతు నతఁ డది ♦ న్యాయ్యంబుగాదు భై, క్ష్యోపజీవులవృత్తి ♦ యుమగు చాన

ఆ. నను వల్లె యనుచు ♦ నతఁ డాలఁ గాయుచుఁ, బొలు పెదికి వ్రావి ♦ బలిసె గురువు
దానిఁ దెలిసి నీకుఁ ♦ దగదు గురుద్రవ్య, మహరించునట్టి ♦ దనుచ ట నియె. 23

వ. అంత నుపమన్యుండు నప్పాలు నుం ద్రావ మాని చనుఁ గుఱుచుఁ లేఁగలనోళ్లనుండి నేల రాలుఫేనంబుఁ దిని కాలక్షేపంబు సేయు చుండ నది యుం దగ నని ధౌమ్యుండు శాసించుటం జేసి యుదరపోషణంబున కెల్లనుం గాసర ప్రుధార్తుఁ డై

† తూర=నీళ్లగూము; గనిమ లెగినచోటు.

‡ ఉద్దాలకుఁడు= (భూమిని) పెకలించుకొనివచ్చినవాఁడు.

యొక్కనాఁ డరణ్యంబునఁ నాల మేపుచు దౌరతిక్తికటురూక్షంబు లగునర్క-
పత్రంబుల భక్షించి తప్తోగ్రతీక్ష్ణవిపాకంబున నంధుండై తిరుగుచు నొక్క-
కూపంబునం బడియెనట నయోదుండును వానిమనులుటకు శంకించి శిష్యులతో
నెనసుచు నట వచ్చి యుచ్చైస్వరంబునం బిలుచుటయుం గూపగతుం డగునతం
డు నట్లనత్రిభిక్షణంబున నంధీభూతుండ నై కూపంబునం గూలి యుంటి నని
ప్రత్యుత్తరం బొసంగిన గురుండు వగచి దేవవైద్య లగుసశ్వినీదేవతల వేనవా
క్యంబుల బినుతింపుము వారు నీకుఁ గన్ను లొసంగెద రనిన నతండు మహాపు
నాదం బని నాసత్యులం బ్రసన్నులంజేయుటయుం దివ్యకాంతి. 24

అశ్వినీదేవతాస్తుతి.

మ. దనసనాథాత్మజు లై మహామహిమ ను ♦ ద్దీపించి లోకంబులం
దనుపూహ్యస్థితి నిర్వికారగతు లై ♦ హా లోకంబు యజ్ఞాంబులన్
మునుముస్నా లొగ డొంది వేలుపులకున్ ♦ మ్రొక్కంగ నై చిత్రికాం
తి నవంతాకృతులం నెన్నలుంగనుఘనులన్ ♦ గీర్తింతు నాసత్యులన్. 25

చ. * తపనతేజోబలంబున ను ♦ తం బనుసాధ్యముఁ ధరించి పా
పవిదూరస్థితంబులన్ రుజలఁ ♦ బాఱఁ గఁ దోలఁగ నై జయంతు లై
యపరిమితప్రభావమున ♦ నై భువనంబుల శాంతిఁ గూర్చు నా
సుపురుషవర్యులం గనుల ♦ స్తోత్రము సేయుదు నాశ్వినేయులన్. 26

మ. దినసారంభములందు నె ట్లనుఁగుఁ గు ♦ త్తేజంబునం దోఁచునో
నవనాసంభములందు నట్లు తిరిగ ♦ చ్చస్తప్రభావంబునన్
స్తనముల్ గ్రాలఁ గఁ దోఁచి దేవతలకుం ♦ దాల్మిన్ మహిత్వాముఁ
దివులం జేయుమహాత్ములం దలఁతు నే ♦ నాసత్యులన్ దస్రులన్. 27

మ. నవమాసంబులు మాతృగర్భమున నుం ♦ డం బోక సద్యోగతి
న్భనముం గాంచి సువైద్యులై యమృతముఁ ♦ జాబిల్లిలోఁ జేసి య
ద్దివిషత్కూటుల నన్నమంబు బల మ ♦ ర్థిం గూర్చి మర్త్యానఁ
సవిమర్శంబుగఁ బ్రోచునశ్వినులను నే ♦ స్వాంతంబునం దెంచెదన్. 28

చ. † తెలియ సువేము లట్లు కడుఁ ♦ దెల్లనివర్ణము గ్రాల సర్వరూ
పులకు సుపాగ్రహేంద్రులకుఁ ♦ బుట్టి దివంబున నింత లంత లై

---

* జయంతులు=జయశీలురు.

† సువేములు=మంచిమూర్తము గలవారు; గ్రహేంద్రుఁడు=సూర్యుఁడు.

బలముమెయిఁ వెలుంగుచును ♦ భానునిమై నగునల్లకుప్పముం
దొలఁగఁ గఁ జేసినట్టియఘ ♦ దూరులఁ గొల్చెద వేల్పువెజ్జులన్. 29

ఉ. ‡కన్నులు లేనిజీవనము ♦ కస్తి కగున్ జగ మెల్ల వానికిన్
సున్న యగున్ జడుం డనఁగ ♦ సొం పలి యుండెడు వాఁడు దారియుం
దెన్ను నెఱుంగ లే కిపుడు ♦ నే నటు లై పడి యుంటిఁ గావునన్
గన్ను లొసంగి సన్ గరుణఁ ♦ గావఁగ వేఁడెద దేనవైద్యులన్. 30

వ. అని ప్రస్తుతించినం బ్రసన్నుఁ డై నాసత్యు లతనిసమక్షంబున బ్రత్యక్షంబై నీవు స్నానం
బునకు మెచ్చి దర్శనం బిచ్చితి మియ్యవూపంబు పుచ్చుకొని తినుము దీన నీ కామ
యనివృత్తియై కన్నులు వచ్చు ననిన బ్రాంజలి యై యతండును. 31

చ. గురున కెఱుంగఁ జేయ కిది ♦ కొమ్మని మీ రనిసంత నేమహా
త్తర మయినన్ గ్రహింప నన్య ♦ తంబునకుం జలియింతు నాప్రమా
ణ్యుర లిది మందు నీగురువు ♦ ను న్మ్మను మమ్ము నుతించి పొం డనం
గురున కెఱుంగఁ జేయక య ♦ గుం డగు నీకును నట్లు చేయఁగన్. 32

తే. అనుము నతఁడు ను నోయయ్య ♦ లార మీర, లెట్లు చెప్పినఁ గాని నే ♦ నిదిగురునకు
నిడక మున్ను భుజించుట ♦ కిచ్చగింప, నని న నాసత్యు లిట్లని ♦ రాత్మ నలరి. 33

వ. వత్సా! నీగురుభక్తికి మెచ్చితిమి నీకుఁ గన్ను లిచ్చితిమి నీగురుం డుపాధ్యాయుం డలవా
డుఁ నీవు బంగారుచంతంబులవాఁ డై శ్రేయంబు లందఁ గలఁ డని యంతర్ధా
నంబు నొంది రంత నుపమన్యుం డబ్ధిచన్నుఁ డై యుపాధ్యాయుం డనుమోదనుం
జని సమస్కరించి సర్వంబు నివేదించుటయు నతండు నీవు పరమాప్తుఁ డవు
నీకు సర్వవేదంబులును సర్వశాస్త్రంబులును గరతలామలకంబు లై శ్రేయంబు
లొసంగు చుండు నింక గృహస్థుండ వై సుఖం బుండు మని నతని నట్లు పరిగ్రహిం
బడి గురుపదూపాత్తుం డయి కృతకృత్యుం డయ్యె నంత వేదుండును. 34

తే. అధికశీతోష్ణతృష్ణాక్షు ♦ ధాదినుఁ డ్ము, మును సహించి గురునియోగి ♦ మున సుతము
వాని కనుకూలుఁ డై యెట్టు ♦ వలెను బూని, భారవాహనుఁ డై పాలు ♦ పడుచునుండె.

క. గురుకులమునందు గురులకుఁ, బరిచర్య లొనర్చి చుండి ♦ బహుకాలము దా
గురుశుశ్రూషాపరుఁ డై, చరితార్థుం డయ్యె నెల్ల ♦ జగము నుతింపన్. 36

తే. అట్లు చరితార్థుఁ డై గేస్తు ♦ డైన వేదుఁ, డొద గురుకులవాసుల్లో ♦ నెఱిఁగియున్న
వాఁడగుటఁ జేసితనశిష్య ♦ వర్గమునకుఁ, గనికరముఁ బూపుచుండెన ♦ క్కాలమునను.

‡ 'దారియుండెన్నను':—ఇదిలోలోఁ కి గాని పునరుక్తి గాము.

క. తనగురువుసకుం బలెఁ దన, కును మూవురుశిష్యు లందు ♦ గుణనిధి యగుచుఁ
ఘనుఁ డగుచుఁ దగు నుదంకుం, డనునాతఁడు గొలువ వేడుఁ♦డలరెఁ బ్రీతిఁ.

క. జనమేజయుఁడుం బౌష్యుఁడు, ననుపార్థిను లిరువు రట్టి ♦ యనసరమంచుఁ
జనుదెంచి వేదవిప్రునిఁ, గని గురునిఁ గఁ జేసికొనిరి ♦ కడుభక్తి మెయిఁ. 39

ఆ. అంతఁగొంతికాల♦మరుగ వేదుఁడుచూడ్యకార్యమొంపతినకుఁ ♦గలుగుటయు ను
దంకుఁ బిలిచి వస్తు ♦ తతు లిల్లు నిల్లాలు, భద్ర మని నుడివి ప్రవ ♦ వాసమరిగె.

వ. అంత నయ్యుపంకుండును. 41

చ. గురునినియోగముం దలఁచు ♦ కొంచు మఖాగ్నుల వేల్చుకొంచు స
ద్గురుకులవాసముఁ ♦ గలుపు ♦ కొంచు జనావళి నేలుకొంచు న
ద్గురుసతివాక్యముల స్నడచి ♦ కొంచు గృహం బది చూచుకొంచు నుఁ
గురుమతి శాస్త్రములఁ చదువు ♦ కొంచుఁ జరించి విశేషభక్తి ♦ మై. 43

సీ. గొడ్డంట ప్రాఁతిలు ♦ గొట్టుఁ గట్టియలకై, కుద్దాలములఁ ద్రవ్వుఁ ♦ గూరమల్లు
నీఁగెత్తుఁ దోమోట ♦ నీటికాల్వలు నింఁడఁ, బంటపైరుల నెల్ల ♦ భద్రపఱుచు
నిద్ర వేఁకువ లేచి ♦ నిత్యకృత్యముఁ దీర్చు, దున్ననాఁగలి గట్టి ♦ లొట్టు నూడ్వ
నాలసుండలు గాచుఁ ♦ చేలఁ జెంగిలి మేపి, వేఁపి వేగోలాల ♦ నాపి పుచ్చు

తే. నిచ్చలుఁ భక్తియుక్తుల ♦ నిట్టి పసియు, సుగ మనకకష్ట మన కట్లు ♦ చూడఁ జూడ
నింటిపను లెల్ల నెరవేర్చు ♦ చుంట కెంచి, రతని నందఱు గురుకుల ♦ మందుఁగూర్మి.

తే. అట్టిబుతుమతి గురుపత్ని నంటిబుత్తువు, సఫలముగఁ జేయుమంచుఁ దత్సుతులుగోర
నియ్యకార్యకరణమున ♦ కే గడంగ, ననిన నాపనిఁ గలహించి ♦ రతివ లెల్ల.

వ. అంతం గొంతకాలంబున కుపాధ్యాయుండు వచ్చి వానిచేతకు మెచ్చి వత్సా నీవు
నా కత్యంతప్రియుఁ♦డంతేకాసివి నీచే నే నెంతయు శుశ్రూషితుండ నైతి నింక నీవు
గృహస్థుండ వై సుఖంబుండు మనుటయు నయ్యుపంకుండు. 45

క. గురుశుశ్రూషాకరునకు, గురుదక్షిణ లిచ్చికోలు ♦ కొఱ గా దన నే
నురుశుశ్రూషుఁడఁ గా, నరయం గరుణించి వేలుపు ♦ మా ప్రియతమముఁ.

వ. అని యర్థించినం బ్రతిరోధించి పునఃపున్నఃప్రార్థితుం డయి విసిగి యుపాధ్యాయుం
డుపాధ్యాయికిం జెప్పు మనుటయు నతం డట్ల చేసిన నామెయు. 47

ఆ. * పౌష్యరాజు దేవి ♦ భర్మకుండలములు, దొడుగునిచ్చె నాకుఁ ♦ బూడమె పుణ్యా
కవ్రతంబునందు ♦ సువ్రతు లెల్లరు, మెచ్చి చూడ వానిఁ ♦ దెచ్చి యిమ్ము. 48

* పుణ్యకము=వ్రతవిశేషము, బ్రాహ్మణసమారాధనమిందుఁ బ్రధానము.

ఉదంకుండు తులమ్మల కరుగుట.

చ. † అనవుడు నాతఁ డట్లు యగు ♦ నం చని వీడ్కొ-ని కుండలమ్ములఁ
నను పుగఁ దేరఁ బూని పయ ♦ స మ్మయి పోయెడువాఁడు ముండఱఁ
గని యె నతిప్రమాణవర ♦ గాత్రిమహీహారుఁడు నెక్కి వచ్చునె
క్కనిఁ బురుషుఁ మహోగ్రతు నె ♦ కాని యెఱుంగ నతివిస్మయంబుగఁ. 49

వ. అంతి నప్పురుషుం డుదంకునిం జూచి వత్సా నీ వీవృషభపురీషంబు భక్షించి పొ
మ్మని వానియనుజ్ఞాకారంబు గ్రహించి వెండియు. 50

ఆ. నిగుడుఁదు మున్ను ♦ మీఁగిక భక్షించె, దీని నీవు నట్లు ♦ సూనసమున
నేనిగింప కింత ♦ యేనియు భక్షించి, పొమ్ము లెస్స గిలుగు ♦ నమ్మ్మ దాన. 51

వ. అనిన నటుండు సమ్మతించి యమ్మహోన్మృషభమూత్రపురీషములు భక్షించి సంభ్ర
మంబున లేచి లోచనమింపక పయనం బై పౌష్యరాజపాలికం డని యాశీర్వదిం
చుచుం బ న్నెఱింగించి. 52

సీ. అవ నినే గుర్వ్ని ♦ మష్ఠి నై నీచేవి, నరకపుంభోములఁ ♦ బ్రిచ్చగాఁ
మునులు వీరు నిన్నుఁ ♦ గినిసి కాల్పఁ దలంప, రనుచుఁ దేర్చి కశ్య♦పాహ్వయుండు.

వ. వాలఖల్యాదులం బ్రార్థించి యి ట్లనియె. 137

చ. మునివరులార భాసురత ♦ పోషనులార భవత్తపోబలం
బున సురనాథు నెడ్డఁ గల ♦ పుత్త్రుని నాకు ముఖాగ్ని వేల్చి ముఁ

తనర ననుగ్రహించితిరి ♦ దాన జనించె విహంగమేంద్రుఁ డై
వినతకు వీడు వీని నెన ♦ పించెడుభారము మీదియే సుఁడీ. 138

మ. జననీదాస్యము వాప వీఁడు సుధకై ♦ స్వర్గంబు వో నెంచి నే
బనుపం దా గజకచ్ఛపంబుల నెగిఁ ♦ భక్షించి పో రోహిణం
బున కూయున్కి యెయ్యుగ కి ట్లవినయం ♦ బుం జేసె సైరించి వీ
నిని గారుణ్యసమంచితేక్షణముల ♦ స్వీక్షించి రక్షింపుఁడీ. 139

వ. అని ప్రార్థించి పరిసన్నులం జేసి వారినెల్ల హిమనగాంతంబునకుం బుచ్చి కొడుకుం
జూచి నీ వీశోకం గానిపోయి యిటుపం శతసహస్రయోజనంబుల దూరంబునం
దున్న హిమరుద్ధమహాకందరం బగునిష్పురుషనగంబునం బడ నైచి హిమవంతం
బున నీగజకచ్ఛపంబులం దిని నాకసంబుకుం బొమ్మ నీకుఁ గార్యసిద్ధి యగుం
గాత మని దీవించిన గరుత్మంతుండు నర్హుఁడంబున నట జని నిష్పురుషనగంబునఁ
దరుశాఖ విడిచి గజకచ్ఛపంబులం భక్షించి బుభుక్షుండీర్చుకొని బుభుక్షలోక
పరియాణాభిముఖుం డై పక్షవిక్షేపంబు సేయుటయును. 140

మ. ధర గంపించెఁ బయోనిధుల్ గలఁగెఁ బొ ♦ తాళంబు భేదిల్లె ది
క్కరులుల్ మ్రొగ్గి నసంతుఁడుం బడియె ది ♦ క్కుల్ రాలె భూమీధ్రముల్
విరిసెన్ విష్ణుపదంబు వేలి పగిలె ♦ న్వోనెల్లు గోవెల్లు నుం
దెరు వేదం గతి దిప్పఁ గొల్లకడలన్ ♦ దీపించెఁ బెంజీకటుల్. 141

గరుడునిస్వర్గగమనము.

సీ. రిపుకావలిఁ దోలి ♦ దప్పుఁ డై సుధఁ గ్రోలు, ననిచెప్పనా మీఁదు ♦ లావరించె
నాగాంతకుఁడు పుట్టె ♦ నాగంబులను గొట్టు, ననిచెప్పనా గ్రిందు ♦ లావరించె
ఘనతేజ మడఁగించి ♦ నను తేజమునఁ జించు, ననిచెప్పనా నిను ♦ నావరించె
బ్రహ్మాండ మగలించి ♦ బ్రహ్మాదులను వించు, ననిచెప్పనా దెస ♦ లావరించె
తే. పక్షవాతాహతోద్భూత ♦ నృత్యచయము, పాదసంఘట్టితాఖిల ♦ పర్వతాళి
పుచ్ఛవిక్షేపజాతాతి ♦ భూరజంబు, భూరిగాత్రోచలాంచలో ♦ ద్భూతరవము. 142

వ. ఇట్లు సుపర్ణుం డతితూర్ణగతి నాకసంబున కెగయ నురంచె నప్పుడు. 143

చ. త్రిదివమునన్ సుధర్మ్య మిడు ♦ దేవరు వుట్టఁగ వెట్టఁ జూచుచున్
వనలక నిప్పక ల్గురిసె ♦ వారిధరోదరబద్ధదిగ్గజంబు లు
క్కడఁగి వజ్రధారలతి ♦ క్రూరతి మయ్యెను దిక్పతుల్ మదిం
జెదరిరి వాహనంబులకుఁ ♦ బెల్లుగ రాలెను గంట నక్షువుల్. 144

క. ఇట్టిమహోత్సాతంబులు, పుట్టుటఁ దలపోసి త్రిదశ ♦ పుంగవుఁడు మదిం
దిట్ట చెడి దీసికారణ, మెట్టిది యని యనుగ ఫిణుఁగుఁ ♦ డిట్టని పలికెన్. 145

చ. అతులతపఃప్రభావనిధి ♦ యై నెలుగొందెడుకశ్యపప్రజా
పతికి వరప్రసాద మొద ♦ వ న్వినతాసతీయం దతిప్రభ
సుతుఁ డయి పుట్టి యింద్రునకు ♦ జో డగునాఁడు విహంగమేంద్రుఁ డై
తతబలుఁ డైనతాగ్న్యుఁడు సు ♦ ధం గొన వచ్చెడు నిన్ను నోర్చెడున్. 146

సీ. పుట్టిపుట్టకమున్నె ♦ మిట్టి ముల్లోకముల్, మట్టాడ లేచిన ♦ యట్టి స్థైర్య
కోటానఁగోటు లై ♦ నీటఁ డాఁగినబోయ, కూటువల్ స్రుంగిన ♦ మేటియొడయఁ
డింతలింతలు గాని ♦ దంతికచ్ఛపశాఖ, లెంత్తో వింతగ మోయు ♦ నూంతకాని
వెల్లుబ్బి తే జెల్ల ♦ మొల్లమై రవి నల్ల, గ్లిబిల్లికొన్న ♦ బల్లిదుండు

తే. తల్లియూడిగ మెల్లను ♦ జెల్లఁ జేయ, నెంచి సుధఁ గొంచుపో నేగు ♦ నెనయనాతఁ
డిచ్చవచ్చినమచ్చునఁ ♦ బెచ్చుపెరుగు, నీ కజయ్యుఁడు నెయ్యుఁ బాఁ ♦ బొకనైరి. 147

వ. అనిన శౌనకాదు లాగరుమున కట్టిప్రభావంబు పుట్టులకును వరప్రసాదంబునకును
గారణం బున్నం జెప్ప మనిన సూతుం డిట్లనియె. 148

గరుడప్రభావకథనము.

తే. కశ్యపునిపుత్త్రికామేష్టి ♦ కాలమందు, నతనిపంపున వాలఖి ♦ ల్యాదిబుధులు
నింద్రుఁడును దేవతలుగూడి ♦ యిధ్మములకు, నిచ్చఁజని వానిఁ జేకొని ♦ నచ్చునపుడు.

మ. పెనుగొండంతటియిధ్మభారమును దో ♦ ర్వీర్యంబుమై నశ్రమం
బున నెత్తిం గొని వచ్చునింద్రుఁ డలుపం ♦ బున్మోదుగుంజెట్టుపై
మ్మను బెక్కండ్రను వహించి భారము సహిం ♦ పఁ లేక గోరంత దా
టునెడం గష్టము నొంది కుందుచు మునుల్ ♦ ఱోఁగాఁ జీక్షింపుచున్. 150

క. అంగుష్ఠోదరతనుల నై, గిం గిమ డిగి యున్నవాల ♦ ఖిల్యాదుల వా
రిం గేరి నవ్వి తివ్వున, సంగతి విడి యేగె గర్వి ♦ సహితుం డగుచున్. 151

వ. అంత వారు సవారితకోపతాపపరివృతు లై చని కామగమనుండును గామ
వీర్యుండును దేవరాజభయప్రదుండు సగురెండవయింద్రుండు తమతపఃప్రభావం
బునఁజేసి పుట్టుఁ గావుత మని సంకల్పించి సప్తతంతుతంత్రంబు సమంత్రంబు గా
సంధించి నడపించుచుండి రపు డింద్రుండు వెండునవడి తండ్రి యగుకశ్యపునిశరణు
సొచ్చుటయు నతండు కరుణాతరంగితాంతరంగుం డై వాలఖిల్యులకడకుం జని
యడిగిన వారు నైశ్వర్యగర్వదుర్వినిర్ధుం డగునింద్రుండు మత్పుత్రవధానించే
గావున మే మిట్లు గడంగితిమి దీనఁజేసి. 152

తే. ఇంద్రునకఁబించి శతగుణ మింద్రుఁడగుచు, నడరుతేజున నెప్పెదు గొడుకునీకుఁ
బుట్టఁగలఁడన్న వినికశ్యపుఁడు బిడ్డఁజు, డైన్యమున కెంతయో జాలిఁదనరనపుడు.

తే. ఆర్యులార తపోధన వర్యులార, ముజ్జగంబుల కింద్రుఁడై మొనసె నితఁడు
బ్రహ్మశాసన మది దాని వమ్ము సేయ, దగదు ప్రార్థింతు దయసేయఁ దగును వీని

క. ఇంద్రుం డగు నని మీ రిట, సాంద్రతపోమహిమవలనఁ జదివినవాకల్
తండ్రిఁ గొనఁ బోవు కాసఖ, నేంద్రుం డగు నాకుమారుఁ డెంతయు శక్తిన్.

వ. అని సమర్థించి పలికినం గరుణించి వారు మాతపోఫలంబు నీ కిచ్చితిమి పోలినట్లు
చేసికొను మని రంత నతండు వ్రతస్నాతయై వచ్చి యున్నవినత కాఫలప్రసాదం
బనుగ్రహించి దీన నీ కరున్నుబలపరాక్రమసంపన్నులు పుట్టఁగలరని దేవేంద్రు
దిక్కు మొగం బై. 156

మ. వినతాగర్భమునందుఁ బుట్టెడుసుతుల్ ధీరప్రతిష్ఠాఢ్యలా
ర్యనుతానంతమహత్త్వతత్త్వనిధులం ద్రా నీకు సైఁదోడు లె
వ్వు నెకింతేనియుఁ గీడు వారి వలనం బొందంగఁ బో వీవు నీ
కనయం బింతయు యుండుఁ బెద్దలను నో నాడంగఁ బో కెప్పుడున్. 157

వ. అని బోధించి కశ్యపుం డింద్రు ననుగ్రహించి పుచ్చె వాలఖిల్యాదులతపఃప్రసా
దంబునం బుట్టుటంజేసి యరుణుండు సూర్యరథ మధిష్ఠింపఁ గలుగుటయు గరు
డుండు పక్షీంద్రపదాభిషిక్తుం డగుటయుం గలిగె నింక నమ్మహాప్రభావనిధి యగు
గరుత్మంతునివృత్తాంతంబు వినుఁ డట్లు బృహస్పతి చెప్పిన విని దినస్పతి యమృత
రక్షకుల రావించి మీ రందఱు నప్రమత్తు లై యమృతంబు రక్షించుచుండుననది
యని యాజ్ఞాపించుటయు ననేకశతసహస్రసంఖ్యకు లగువారును సర్వసన్నద్ధు లై
నానావిధశస్త్రాస్త్రపాణు లై నలుగడం బరివేష్టించియుండి రింద్రుండును వజ్రంబు
దాల్చి కాచికొనియుండె నంతట. 158

మ. క్షితికృద్ధాలహలాగ్రశిత్రోగ్రబడబా స్నిజ్వాలజాలంబు నా
నతిమాత్రప్రతిసూచితానికవిలో లారక్తగాత్రప్రభ
మితిమీఱి న్వెలిఁగించుచుఁ దశదిశ ల్మిన్నెల్ల మై గా వెఱం
బ్రతిపాదించుచుఁ దోఁచెఁ దార్క్ష్యుఁడు సుధా పాలోపకంఠంబునన్. 159

గరుత్మంతుఁడు దేవతల నోడించుట.

శా. విద్యుత్పుంజము నాఁగఁ దోఁచి భటుల నిర్యత్స్తులం జేసి దు
ర్వేద్యుం డై చొఱుఁడున్ సుధాభవనమున్ విద్యాధరుల్ సాధ్యులు

నైవ్యు ల్లుహ్యకులుం బిశాచులును గం ♦ ధర్వ ల్సుర ల్సిద్ధులుఁ
ఖద్యోతాఖ్యులు దిక్పతు ల్గరుడు వీఁ ♦ కం దాఁకి గొక్కుమ్మడిఁ. 160

క. తాఁకి వియచ్చరవీరులు, వీఁకం బెల్లార్చి పేర్చి ♦ వివిధాస్త్రములఁ
డీకొనఁగం గరుడి మహో, సీకినితో భీమనుండు ♦ నిలిచి పెనంగెఁ. 161

ఉ. చీమలు మూఁగిన ట్లమర ♦ సేనలు మూఁగి పెనంగు చుండ న
ప్పామునలతిండికాఁ డలిగి ♦ పక్కొస తెక్కల సప్పళించె నా
భీమసమీరణాహతిని ♦ వెక్కసమై రజ ముప్పతిల్లి దృ
క్సీమల కడ్డ మై సకల ♦ సీమలభూముల ముంచె మించఁగఁ. 163

తే. ఆరజోవృష్టి సనిమిషు ♦ లంధు లగుచుఁ, గాలు సే యాడనేరక ♦ జాలిఁ బడిస
జిష్ణుపంపునఁ బవనుఁ డా ♦ సేగి సెదరి, వీచె నప్పుడు సురసేన ♦ లేచె మబ్బల.

సీ. బ్రహ్మాస్త్ర మంత్రౌ సె ♦ బ్రహ్మ దేవుఁడు డాసి, చక్రింబు సంధించెఁ ♦ జక్రిపాణి
శూలంబు గుఱి సేసెఁ ♦ శూలాయుధుం డేచి, కాలదండము వైచెఁ ♦ గాలుఁ డలిగి
యాగ్నేయమడరించెఁ ♦ నగ్ని యత్యుగ్రుఁడై, వరుణపాశముఁ ద్రిప్పెఁ ♦ వరుణుఁ డాఁగి
వాయవ్య మెసఁగించె ♦ వాయుదేవుం డంతి, శక్తియుక్తులఁ జూపె ♦ శక్తిధరుఁడు

తే. పరశుపట్టసముసలము ♦ ల్గదగదాసి, భిండివాలాస్త్రశస్త్రాదు ♦ లొండొకండు
మెండుకొన నేసెఁ బక్షిమా ♦ ర్తండుమీఁద, గరుడగంధర్వకిన్నర ♦ సురగణంబు.

వ. అప్పు డప్పక్షీంద్రుండు గండుమిగిలి. 165

సీ. పట్చ్చదాష్ట్రేప ♦ విష్ట్రేసములచేత, నఖలాస్త్రశస్త్రాళి ♦ నపహరించి
తుండదండాధికో ♦ ద్దండచండిమచేత, దుండెతుండెములు గా ♦ బిండుఁ జెండి
మఖవాస్త్రదృఢఖర ♦ నఖరాగ్రములచేత, రక్తప్రవాహాంబు ♦ వ్యక్తసఱచి
యంక్ష్వేప్రహూణాబా ♦ ఘాభూతములచేత, దిమ్మఁ దిరిగి మూఁగఁ ♦ బ్రహ్లఁ జేసి

తే. తూఁటిమడుఁ గేన్గు సొచ్చిన ♦ సాటి దోఁప, నార్చి వేల్పులఁ బట్టి ప ♦ ల్లార్చి పేర్చి
ంచి చెండాడె నప్పుడు ♦ చెన్ను దఱిఁగి, వారలూడనిఁ బాడిరి ♦ పోరు దక్కఁ.

వ. ఇట్లప్పక్షిరా జక్షీణపరాక్రమంబున ఖగనఖరతుండదండాద్యాయుధంబుల నిర్జర సమూహంబు నిర్జించుచున్న సమయంబునఁ గా లూఁదఁ జాలక సాధ్యులును గంధర్వులును దూర్పుగను వసువులు రుద్రులును దక్షిణముగను నాదిత్యులు పశ్చిమంబుగను నాసత్యు లుత్తరంబుగను దత్తఱంబడి గుంపులుగుంపులై పాఱి పోయి రశ్వక్రిందుండును రేణుకుండును గ్రథనుండును దపనుండును నులూకుండు ను శ్వసనుండును నిమేషుండును బ్రరుజుండును బలినుండును గల్పానల్పగభీరభైర

వాకారుం డగుగరుత్మంతునిబారిం బడి సముత్కాంతజీవను లై రిట్లుబ్బందారక
బృందంబు నెల్లఁ జిందఱవందఱయై కాందిశీకు లైన వారి నతిక్రమించి. 167

మ. *గరుడుం డాజి జయంబుఁ గాంచి యమృతా । గారంబునం జుట్టునుం
బరివేష్టించి జ్వలించుచున్న భము నా । స్వాదించుఘోరాగ్ని భీ
కరి యై చండసమీరణేరితము నై । కన్పట్టి వేఁడ్రంబునన్
జొరిఁ బాఱం దెరు వీయకున్న మిగులన్ । జూపెట్టి యప్పట్టునన్. 168

ఆ. వేసవేలునోళ్లు । వెసఁ దాల్చి పుక్కిళ్లఁ, బట్టి నదిజలంబు । లక్కటఁ దెచ్చి
బగ్గుమనుచు మండు । నగ్ని పెం పడఁగఁ జ, ల్లార్చి సూక్ష్మరూపు । డగుచునతఁడు. 170

వ. అతిరయంబునం నందుఁ జొచ్చి ముంగఱ సుధారసనమీపంబున. 170

మ. క్షురము ల్వో లవి చుట్టునుం గలిగి కొం । చుఁ తీక్ష్ణధారంబు నై
పరఁగం జేరినవారి ప్రక్కలు పొన । ర్చుం జాలి వేవెల్లు నా
గరిమం గ్రాలుచు దేవనిర్మితము ను । గ్రంబై సదా దిర్దిరం
దిరుగం బాఱెఁ బయంత్రచక్ర మొకఁ డు । ద్దీపింప నీక్షింపుచున్. 171

వ. అమోమయం బైనదానిచుట్టు నంతరం బరయఁ దిరుగుచు నొకింతలో నరాం
తరింబుల నణుమాత్రగాత్రుం డై చొచ్చి దానిక్రింద. 172

క. మెఱుపులు నా నాల్కలు గమ, మెఱయఁగ జ్వాలదగ్ని పైనిం । మేనులు పొదలన్
గిఱుకు గలరెండుచ్ఛ్రాచులు, మఱువక సుధఁ గావ నుండె । మచ్చరి మెచ్చన్. 173

చ. †కనుల విషంబు గల్గి యవి । గన్గొనినంతన కొండలంతలన్
జనవుసఁ నీఱు గా సలుపఁ । జాలి చలంబున నెప్పసాటు లే
కనిశము బిట్టుగాఁ గనుచు । సయ్యనయ్యతనుంబు జుట్టి కాచుచున్
దనరుటఁ జూచి తార్క్ష్యుఁ డు । దంబఱఁ చింతిలె నింతి వింతిగన్. 174

వ. ఇట్లొక్కనిమేషంబు తెజ్జయోపాయంబునకై చింతించి వానికన్నుల నెన్నరాని
పరాగపటలంబుఁ జల్లి వైనతేయుం డల్లన సదృష్టరూపుం డయి వానిమేనులు
తెఱ నడంగఁ ద్రొక్కి మిక్కిలిజవంబున సమృతకలశంబు వెఱికికొని యు నాస్వా
దింపకయంత్రచక్రం బపక్రవిక్రమంబున సత్యంతంబు భగ్నంబు గావించి య
చ్చోటు దాఁటి గగనతలంబున కుద్గమించుటయు సప్ప డలనిపరాక్రమంబునకు
నలౌల్యంబునకు నచ్చెరువడి మెచ్చుచుం బొంచజన్యధరుండు ప్రత్యక్షుం బై వా
త్సల్యంబున వత్సా వరంబు వేఁడు మనుట యు నతండును. 175

---

* చూపెట్టి = కనుపెట్టి. † వనవు = చెల్లుబడి.

మ. ‡ అమరేంద్రాంచిత నేను నీపయిని వి ♦ ఖ్యాతిం గొనం జేయు మి
య్యమృతాస్వాదన మాచరింపక జరా ♦ వ్యాధ్యాదులున్ లేక నా
కమరత్వంబు లభింపఁ జేయు మన న ♦ ట్లాఁ గాత మంచుం బ్రసా
దము గావించెను బొంచజన్యధరుఁ డ ♦ త్యంతానురాగంబునన్. 176

తే. అ ట్లాసంగినవరముల ♦ నంది గరుడి, హృదయమున సంతసించుచు ♦ నేను నీకుఁ
గూడవరములనెసఁగెదఁ ♦ గోరుకొనుము, వలయువానినటంచును ♦ బలుకఁ హరియు.

ఆ. వైనతేయ నీదు ♦ భక్తివిశ్వాసధై, ర్యాదులకు మదిం బ్ర ♦ హ్లా మయ్యె
నాకు వాహనంబ ♦ వై కోర్కి నుండుము,ధ్వజము గాఁగ మీఁదఁ ♦ దాల్తు నిన్ను.

చ. *అనుచు మహాప్రసాద మని ♦ యూడుచు నాతఁడు మ్రొక్కి పోవుటల్
గని శతమన్యుఁ డస్య మెఱుఁ ♦ గ న్మ్రగ్గిదిఁ జాలక వజ్ర మెత్తి వై
చిన గరుడుండు దానిఁ గని ♦ చెన్నటివజ్రమ నన్ను నేమి చే
యను జనుదెంచుచుండెఁ బవ ♦ హా యిఁక జాలును ని న్నెఱుంగుదున్. 179

క. మునిసంభవంబ వగుట, న్నిను నవమానింప నోప ♦ నే నిదె పర్ణం
బునఁ దాఁకి యొక్కశకలం, బును గొన లే వనుచు నింద్రు ♦ బొడఁగని నగుచున్.

చ. వినుము మహేంద్ర నాపయిని ♦ వేసితి వజ్రము రిత్త వోయెడిఁ
ఘనుఁడు దధీచియెమ్మెవల ♦ సం బ్రభవించిన చూటఁజేసి దీ
నిని ద్రిజగత్ప్రభుండ వగు ♦ నిన్నును నమ్మని గౌరవింప ని
త్తును గొను మొక్కయీఁక యని ♦ త్రుంపి యటం బడవైచె నైచినన్. 181

వ. సుందరం బగుదానిం జూచి సర్వభూతంబులును సంతుష్టంబు లై యపుడు వాని
పర్ణంబులసుస్థిరత్వంబునం జేసి వాని కపుడు సుపర్ణుం డనుపేరు వెట్టి రంతఁ బురం
దరుండు వానిప్రభావంబుసకు నిచ్చ మెచ్చుచు ని ట్లనియె. 182

ఉ. నీవు మహాబలుండ వని ♦ నేఁ గనుఁగొంటి మహాబలుండను
న్నీవలె లాఘ చూపుటకు ♦ నేరఁడు నీవరపక్షవాత మీ
స్థావరజంగమాంచితర ♦ సావలయంబునె కాదు సర్వలో
కానలి నొక్కపెట్ట విల ♦ యంబుగఁ ద్రొక్కదలించెడుం జుమీ. 183

శా. నీతేజఃప్రథితప్రభావమును నీ ♦ నిర్మిక్షసత్వంబునున్
నీతత్త్వజ్ఞత నీసమర్థతయును ♦ న్నే వించు ని న్నెంచుచున్

---

‡ నీపయిని...జేయుము = నన్నుధ్వజముగానీరథముమీఁది నుండునట్లు చేయు ము అని తాత్పర్యము.

* కొన్నిప్రతులలో నింద్రుని సంబోధించినట్లుమాత్రమే యున్నది.

నీతో సఖ్యము సేయ వచ్చితిని నే ♦ నే నీవు నీ వేను గా
నేతత్కాలమునుండి యుండుటకు నా ♦ కిష్టంబు పట్టీశ్వరా. 184

వ. మతియు నీబలం బెంతయో విని యెఱుంగుటకు నంతరంగంబు సంతసించుచున్న యది గావునం దెలియఁ జెప్పి నాయందుఁ జెలిమిం గూర్చు మనిన గరుత్మంతుండును. 185

క. విను మాత్మస్తుతి మరణం, బునకంటెను సేగి యనుచు ♦ బుధవరు లనుటన్
మనుజుండు స్వగుణకీర్తన, మును దనకుం దాన సేయఁ ♦ బోలదు తెలియన్. 186

వ. అయినఁ గారణాంతరంబున నొరు లడిగినం జెప్పుకొన నెప్పు ననుటంబట్టి మిత్ర మనోరథ మవశ్యకర్తవ్యము గావున మిత్రునకు నీకుం జెప్పెద నవధరింపుము. 187

చ. వనులును బర్వతంబులును ♦ వారిధులుం గలభూమి యంతయుం
గొనలోని తెక్కదోయికొనఁ ♦ గొంచుఁ జరించెద నంట మేటి గా
దనయము సర్వలోకము ల ♦ నంతబలంబున నొక్కపెట్టఁ గై
కొని యిసుమంతశ్రాంతియును ♦ గూడక యుండ వహింతు వింతగన్. 188

వ. అనిచెప్పిన నప్పక్షివల్లభునిశక్తిసామర్థ్యంబులకు మెచ్చి వియచ్చరవల్లభుండు వెండియును. 189

ఉ. వావికి నాకుఁ దమ్ముఁడ వ ♦ పారపరాక్రమమందు నన్న వో
దేవగురుస్తుతా వినుము ♦ దేవుఁడ వీ వమృతంబు నెండ్ల కీఁ
గా సలదయ్య నీకుఁ గొఱ ♦ గా దమరుండవు గాన వెండి నా
కీవలయున్ జగంబులకు ♦ నిష్టము గూర్పఁ గ నెంచితేనియున్. 190

వ. అనిన గరుడుం డిట్లనియె. 191

తే. మాతృదాస్యనివారార్థ ♦ మేతదమృత, మేను గొని కాద్రివేయుల ♦ కీయ వచ్చి
నాఁడ నిదివారికడ నిదు ♦ నాఁడు నీవు, వారు గొనకుండఁ గొనిపొమ్ము ♦ వడిగవచ్చి.

వ. అనుచు వానిమహానుభావంబున కచ్చెరువడి మెచ్చుచు వియచ్చరాధీశ్వరుం డా ఖగేశ్వరునితో సఖ్యంబు వాటించి. 193

క. నీమాటకు సంతోషము, నామది నుదయించె నీకు ♦ నావలన వరం
బే మైన వలయు నేనిన్, నీమది యిది యున్న దాని ♦ నే నెనరింతున్. 194

వ. అనిన గరుడుండు కద్రూపుత్రులదుర్జనత్వం బనుస్మరించి కార్పణ్యంబున. 195

తే. ఏ సమర్థుఁడ నైన నీ ♦ కేడులోక, ములకు నీ వీశుఁడవు గాన ♦ సలలితాత్మ
మాకు నపకార మొనరించి మసలుచున్న, యట్టి సర్పము లాహార ♦ మగుత నాకు

చ. అని యర్థించిన నతండు వాని కురగభోజనము ప్రసాదించి జనార్దనునకుం జెప్పి
తదనుమతంబున నమృతార్థము వాని ననుసరించె నంత నతండును. 197

చ. వడివడి వచ్చి తల్లి కట ♦ వందనముం బొనరించి తెచ్చితిం
దొడిఁబడ కే సుధారసము ♦ దొడ్డభుజాబల మందుఁ జూపి యి
క్కడ నిఁక నేమి చేయఁ దగుఁ ♦ గార్య మెఱుంగఁ గఁ జెప్ప మన్న నా
బిడ కడు సంతసించి తన ♦ బిడ్డను నక్కునఁ జేర్చి యిట్లనున్. 198

తే. తండ్రి నీచేత మిక్కిలి♦స్తనము సేయఁ, దగిన దే ధన్యురాలు నీ♦దాస్య మీఁగఁ
గంటినిఁకసినవసుఁడవు♦గాన దేవ, హితుఁడవై యుండు మిదినాకు♦హితమునుమ్మి.

చ. అనిన నతం డిట్ల యగుం గాక యని సరీసృపంబు లున్నకడకు వచ్చి నే నిదె య
మృతంబుఁ దెచ్చితి నిఁక మాదాస్యంబు వాసి దీని మీరు కృతస్నానుల నై
వచ్చి యనుభవింపుం డని యొక్కకుశాస్తరణంబుఁ దక్కలశంబు వెట్టి తల్లిం
దోడ్కొని యెటకేనియుం జనియె నిట భుజంగమంబులు జలం గాఁడి వచ్చు
నంతలో బిడ్డాజుం డదృశ్యుం డై నచ్చి కలశంబు గ్రహించుకొని చనియె నురగు
లమృతంబు గానక యచటిదర్భలు నాకుటంబట్టి నాలుకలు రెండుగా వ్రయ్యుటంజేసి
ద్విజిహ్వు లనం బరఁగిరి సుధాకలశస్థానంబున దర్భలు పవిత్రంబు లయ్యె నంత.

శేషునిస్వాంతము.

ఉ. ఇల్లఁదనంబునుం దమకు ♦ వచ్చినశాపము పాపహేతు వై
త్రెళ్లఁగఁ జేయు సంచు నెద ♦ దేవరు పుట్టఁగ బిట్టు కుందుచున్
దల్లిని దమ్ముల న్విడిచి ♦ తా నలశేషుఁడు వ్రాయి భూతలం
బెల్ల నొకండ కస్తికి స ♦ హించి చరించి తపించె మించఁగన్. 201

చ. మఱియు నతండు గంధమాదనగోకర్ణపుష్కరారణ్యాదిపుణ్యక్షేత్రంబులం జటా
వల్కలధారియు జితేంద్రియుండు నై యతవ్రతంబునఁ బితామహుం గూర్చి
పెక్కేం డ్లగ్నితపంబు చేసె నపుడు బ్రహ్మ ప్రత్యక్షుఁడై యేమి యిట్లు ఘోర
తపంబునం బ్రజలఁ బీడించుచుంటి వేమి కావలయును వరం బడుగు మనిన
శేషుం డిట్లనియె. 202

చ. *జననియు సోదరుల్ కడు న ♦ సత్య మధర్మము నొంది మూర్ఖులై
వినతకు వైనతేయునకు ♦ వేరముతోఁ గడు నెగ్గు సేసి రం
తన బలవంతుఁ డైనవిన ♦ తాసుతుఁ డేమి యొనర్చఁ బోవఁ డం
దున మది రోసి మే న్విసువ ♦ నోసి తపించెదఁ బద్మసంభవా. 203

* నోసి = కొచ్చి.

శా. అనిన వనజోదరుం డిట్టు♦లనియె వత్స, యెఱుఁగుదును సర్వవృత్తాంత♦మంచు వగవ
దగవు గా దెల్ల మును నివృ♦త్తంబయయ్యె, నదివిమ్ము ప్రియమేది యే♦నడిగికొనుము
వ. అనిన గుణవల్లభుం డతని కిట్లనియె. 205
చ. వరమొయ్యఁ జేల నాకు, ప్రభు♦వా కరుణింపుము మీఁదిసౌఖ్యముల్
నిరయము నొంద కుండునటు♦లి ల్వాగఁ జేయుము ధర్మమందు సు
స్థిరమును నామనుద్ధి నని♦తొల్లినట్లు చిత్తముతోనికోర్కి, నా
నుసిరసగాథపుట్టు మతి♦సంతత మమ్మచు వాని యిచ్చునట్.
ఉ. పూర్వపుణ్యనాగ్నిసన♦పట్టనాభూతిభరోపనస్న మీ
యుర్వరఁ గంపనం బుడుగు♦నోడ శిరంబులఁ దాల్చి నీ వికీ
సర్వజనైజనప్రియము♦ సల్పుము నాన ఫలంబు నీ కియ్
నిర్వృతియయ్ లభించెడిని♦నీవు సదా ప్రపితామహుండవా. 207
శా. నేలక్రందిను నిచ్చి♦నిసహాయుఁ, డిమ్ము సుపుత్రుఁ నాపంపు♦దగ వహించి
చనుము వివరం బాసంగు నీ♦జగతి నిఁకి, బలవద్వైరమనొకీర్తి♦లలితమూర్తి.
క. అని లోకేశుఁడు శౌనిం, చిన చేమఁ డశేషభూవి♦శేషధరుండుం
గొని వేయితలల నిశికొని, మునిమెం గిరుడాచ్యుతాది♦మాన్యుం డగుచున్. 209

—●●◆◆ వాసుకివృత్తాంతము. ◆◆●● —

వ. ఇట వాసుకియు నాగశేషుఁడు గోయిన నెనుక నాగాగ్నిసంసగా నభిమెఁకిందం
బడిగుమమండనిరాణసంఁ చాను వేగిరం బయిసనాఁడు తొంగ బ్రహ్మాదులను నవ్యయ
త్వంబు సంప్రాప్త మయినను సకలజగద్భయపినాశకరం బగుపల్లిశాపంబునకు లోనఁ
డల్లడిల్లుచు నై నానలప్రభృతు లగునెల్లబోదరుల నావించి సర్పకులప్రియహితకా
రంబుగ నిపాయంబు చింతించుచు వారితో నిట్లనియె. 210
ఉ. అక్కట తెమ్మిరార ప్రభ♦యుం గయి యున్నది మాతృశాప మే
చక్కని చాని దాఁటఁబడుము♦ పొంతకెఁ బెన్నిధి దోని కేని యొం
డొక్కఁడు డిగ్గు ప్రజ్వలిమ♦ మనాగ్నిఁ బెల్లి సేఁచు చానికిఁ
ది కి యుమంతి లేము మఱి♦దీసి సుపాయమునం బొలుఁ దెచ్చుఁడీ. 211
ఆ. నీవు మాలి తల్లి♦నెగు దొక్క నిమయిం చె, నలఁ చటు చు ప్రభ్న♦ వలుకఁ డయ్యె
నవ్వడల్లి పుంజాఁ♦ పెద్దయు నాచిత్తి మాయ పలుఁ గునోల♦మయిం తెరుస్సు. 212
వ. అని పలుకుచున్న సమయంబున. 213
చ. *మునులమ్ము లోలె నై క్రతువు♦ చోలఁ చటించును జెప్ప మాన్తు మెం
†యయ్యన ధన మిచ్చి బుత్విజుల♦ నాఁగుకు మాగిముగాఁ బొర లయ్యడం

---

* ఆగముగా = తప్పగా. † పాఁలయ్యడిక్ = పాఁదపుట్టఁగా.

బొనరుతు మెల్లరం గఱచి ♦ పుత్తుము చొత్తుము ప్రముచ్చిలింతు మ
ప్పని నుడిగింతు మంతన స ♦ నంబున కంతెము సంభవించెదన్. 214

వ. అని మఱియును. 215

సీ. మెఱుఁగులత్రోఁ గూడి ♦ మేఘంబులై సన, గాఁగ్నిఁ నగ్నంబున ♦ నార్పిపుత్తు
మధ్ధాత్రేయము ఎోయి ♦ హవ్యకవ్యాంబులు, ప్రసుగ్భాండము హరింపఁ ♦ జూచి వత్తు
మగ్న్యగారం బెల్ల ♦ నట్టిట్టు గాఁ జేసి, వి ఖ్యాతులు వేసి ♦ విడిచిపుత్తు
మధ్వరదీక్షితుం ♦ డగుటకు జలమాఁడఁ, బనున్నపతిం బట్టి ♦ నగఁ నగ్తు

తే. మచటిమఖశాల లన్నియు ♦ నగ్ని నెట్టి, కాల్చి పుత్తుము యజ్ఞము ♦ గూల్చి నగ్తు
మంగలిపుఁగోహితునిఁ బట్టి ♦ యంటఁ గట్టి, శాంబరి హారించి నగ్తుము ♦ సాహసమున. 216

వ. అంత నాసుకవారి కిట్లనిరి. 217

చ. ఉపగనఁ గేఁ్యలాఁ భవ ♦ దుక్త లయుక్తికములఁ బలుఁ నా
నాయ ననిష్టములఁ భుజగు ♦ లంబటకు న్నిరుపద్రవంబు చే
కూఁ దిలపోసి యున్నమన ♦ షఁ జనకుం డగుకశ్యపాశ్య సు
స్థితమతిమైఁ బ్రసన్ను నిఁ గ ♦ జేయుట పాడి యటంచు నెంచెదఁ. 218

వ. అని యంతటు పన్నిచాదంబులం బలుకుచుండి నేలాపత్రుఁ డనునాగరాజానుజుండు
వారల కిట్లనియె. 219

చ. పలుకులి వెవ్వియుం దగిపు ♦ పద్మజుఁ డిట్లని యాన తిచ్చె మా
నేలియఁగ పింటిఁ దల్లికడ ♦ నిద్దురవోఁ మెసుసట్ల యుండి నే
దుటనలు వోయిన స్మృతము ♦ ఁగోడన నాఁగెడువాఁడ వుట్టుమా
నిలిచెద రుత్తమోత్తములు ♦ నిక్కము నాపలు కాలకింపుఁడ. 220

ఆ. ఎవఁడు మనలఁ జెఱుచు ♦ నెంచెఁడినో వాని, నాత్రయించి యూఁటఁ ♦ యదియ లెస్స
పలికినట్లు మీరు ♦ పలుపఁ బూరు రాజు, సమ్ముఁ దీయకుండ ♦ సన్న వోఁడు. 221

తే. మనజరిత్కారుపుత్రుకు ♦ గ్జనవిధేయుఁ, డగుజరత్కారుఁ డనువిప్రుఁ ♦ డగునుభర్త
వాని కిచ్చయించు నాస్తీక ♦ సారనామఁ, బాఁడఁ బుడిగించునృపతి స ♦ ర్పాధ్వరంబు. 222

వ. అనుటయు నేను ప్పిరేసం బేగసంపర్కంబునఁ జెచ్చె బానినిక్కంబు చెప్పి మనిన వా
సుకి కైలాషత్రుండు వెండియు. 223

తే. జనని శాపంబు వెట్టిన ♦ దినమునందు, బ్రహ్మ ప్రత్యక్షమై మంచి ♦ పని యటంచు
మెచ్చుచుండి దేవత లెల్ల ♦ తెచ్చ పిడి పి, తావుచానితోడఁ దా రిది ♦ యేమి యనుము.

తే. ఘోరరూపులు కొందఱు ♦ గూలుట జగ, దుపకృతికి మూలమగు దాన ♦ నిపుడు మేల
టని ప్రశంసించితి నని స ♦ ర్పాధ్వరప్ర, శమనవిధమును జెప్పె ని ♦ ర్జరుల కజుఁడు.

క. అనిచెప్పిన యేలాప, త్రుని వాసుకి యెత్తికొని పృథుప్రమనస్కుం
డును ముద్దులచెలియలిపెం, డ్లిని గోరినవాఁడు నగుచు ♦ నెతేఁ గొని యుండెన్.

జరత్కారునిచరిత్రము.

వ. *ఇంక నా జరత్కారునిపుత్రుం డాస్తీకునివృత్తాంతంబు చెప్పెద వినుండు తొల్లి యాయానరాన్వవాయోత్తరుండు జరత్కారుం డనుబ్రాహ్మణుండు బ్రహ్మకుం బోనితపస్స్వాధ్యాయనిరతుండు దారపరిగ్రహంబు సేయ నొల్లక మహోగ్రం బగుబ్రహ్మచర్యవ్రతంబునం దగిలి గ్రామంబునం దొకరాత్రికన్న నుండనియ మంబునం బ్రొద్దు గ్రుంకినచోటన విశ్రమించుచు నాఁకలికి వాయు వాహారంబు చేసికొనుచు భూతలం బెల్లం జుట్టి పరిభ్రమించువాఁ డొక్కనాఁ డొక్కవనం బులో నవురుగంటవే రవలంబంబుగాఁ దలక్రిం దై లోఁతుగోతిలో వ్రేలు చున్న కొందఱం జూచి వారి కిట్లనియె. 227

మ. †అవురుంగడ్డికిఁ బుట్టువే రొకఁడు మీ ♦ కాధార మై యుండ మెం
డువునిష్ఠం దలక్రిందుగం బడి తమో ♦ వ్యాప్తాంతరం బై యధో
భువనం బట్టిమహావటంబునఁ దపం ♦ బుం జేయుచున్నారు మీ
రెవరో సన్మనివర్య్య లేమితపమో ♦ యిప్పేదకుం జెప్పుఁడీ. 228

వ. అనిన విని వా రిట్లనిరి. 229

మ. తపమా కా దిది మేము పాపులము గ ♦ స్తంబే మహోరావం
బెపుడో కూలుదు మిందు మూషికవరం ♦ బీపీరణస్తంభమున్
గృపలే కింతకుఁ దెచ్చె శేష మిసుమం ♦ తే పో జరత్కారుఁడ
గ్రహణుం డొక్కఁడు మాకులంబునకు మే ♦ మిట్లార్తిఁ బోఁ జూచెదుఁ. 230

వ. అని మఱియును. 231

ఆ. అవురుగంట యస్మ ♦ దన్వయం బగు దాని, వ్రేళ్లపత్య మొంటి ♦ వేరు బ్రహ్మ
చర్యమున మెలంగు ♦ జపుఁడు జరత్కారుఁ, డెలుక యముఁడు దాఁప ♦ నేల నింక.

వ. మే మాజరత్కారునిపిల్లిపితానుహులము వాఁడు దారపరిగ్రహంబు చేసి సంతా నంబు వడయక మూషికవ్యాజకృతాంతునిచేతం జెడఁ నేని మా కధోగతి సిద్ధించు నని వెండియును. 233

క. చుట్టమటు నీవు మాయి, క్కట్టులఁ జెవి యొగ్గి వినఁ గఁ ♦ గలిగితి వానిం
గు ట్టెఱిఁగి తేని మాగొడ, లిట్టిట్టని పెలియఁజేయు ♦ దే దయతోడన్. 234

* జరత్కారుడు = జరయన క్షయము; కారు వన దారుణము; శరీరము (తపమున) క్షయింపఁ [జేసినవాడు; † మహోపటము = పెద్దగొయ్యి.

వ. అనినం గరుణాతరంగితాంతరంగుండయి గడగడవడంకుచు జరత్కారుండు పితృ
వర్గంబున కిట్లనియె. 235

శా. అనిద్రారకుఁ డాదరిద్రగతుఁ డా ♦ యప్రాజ్ఞుఁ డాపుణ్యసం
తానేచ్ఛారహితాత్ముఁ డాజడజర ♦ త్కారుండు వీఁడే మిముం
బ్రాణాచారము పడ్డయట్లు పడి నం ♦ ప్రార్థించుచున్నాఁడు మీ
యానఁ శీర్షమునందుఁ దాల్చి భవది ♦ స్టారూఢి వర్తించెదన్. 236

వ. అని మఱియును. 237

ఉత్సాహము. ఏమిచేయువాఁడ మీకు ♦ నేను నాతపంబులో
నా మొసంగ నుంటి చాని ♦ శక్తి గొంచు మీర లీ
భూమివివరనుందు నుండి ♦ పోయి స్వర్గిమందు గో
డేమి లేక సౌఖ్య మెనఁగ ♦ నెప్పుడు న్వసింపుఁడీ. 238

వ. అనిన సంతసిల్లి పితృదేవత లిట్లనిరి. 239

ఆ. మాకు నూర్ధ్వగతులు ♦ గైకొంటకే వన్న, యట్లు తపమువలన ♦ నరయఁ గాదు
వత్స నీదుకలన ♦ వంశాభివృద్ధి గా, నగును దపముకన్న ♦ నదియ ఘనము. 240

క. తనవంశవిస్తృద్ధికి స, త్తనయులఁ గని ధర్మమార్గి ♦ తత్పరుఁ డైనఁ
జనుఁడు జపంబుఁ దపంబుం, బొనరింపఁగ నేల పుణ్య ♦ ముసఁ బోవ్రుటకుఁ. 241

ఆ. జపము తపము బ్రహ్మ ♦ చర్యంబు స్వాధ్యాయ, దానధర్మములు స ♦ దక్షిణాధ్వ
రములుచేసి సుగతి ♦ సముపార్జకుఁడు గాఁడు, పుత్త్రుఁడొకఁడులేని ♦ పురుషనరుఁడు. 242

వ. కావున నీవు దారపరిగ్రహంబున సుకృతసంతానంబు వడసి మా కూర్ధ్వగతు
లొసంగు మనుటయు జరత్కారుండనుఁ. 243

తే. బ్రహ్మచర్యవ్రతంబును ♦ బట్టి యూర్ధ్వ, రేతసుఁడనై పరం బందు ♦ చేత నున్న
నిపుడు మీవాకునం బుద్ధి ♦ నెనఁగఁ ద్రిప్పి, పెండ్లి యూడఁ దలంచితి ♦ నెఱుకులార.

చ. ముదుసలివాఁడఁ జిక్కితిని ♦ పూజ్యము విత్తము బిచ్చ మెత్త నే
నిది విని కన్నె నే రిడఁగ ♦ నెంతురు నా కెటు పెండ్లియౌను మీ
చదివినదీనవాక్యములు ♦ చాల మదిం గరఁగించె నింత కా
దొదవినకన్యపేరు పొలు ♦ పొందనగుం దగ నాదుపేరునన్. 245

వ. మఱియు నయాచితోపపన్నం బై కన్యాభిక్షము చానిబంధువులసలన వచ్చినం
గ్రహించునట్టినియమంబును నాకుఁ గల దనిసఁ బితృదేవతలు కృతవ్యయత్నం
బెప్పుడును వితకాదు సిద్ధిదాయకం బగుం బొమ్మనుటయు నతండు వారిక్షభి
వందనం బాచరించి వీడ్కొని చని కన్యాన్వేషణంబు చేయుచు నెందునుం బడ

యం జాలక వనం బరిగి. 246

జరత్కారుండు పెండ్లిచేసికొని తీర్థయాత్రకు వెళుట

క. పితృవాక్యతత్పరుండను, మతి చేసితిఁ బెండ్లియాడ ♦ మహిం నెచ్చోటన్
బతిపడ దయ్యెం గన్నియ, సతికింపరె భూతసంచ ♦ యములారి దయన్. 247

క. అనుచు విలాపించు నంటఁ, బ్రీనుకలిఁ గనుకలిని దెలిసి ♦ నెన వాసుకి దాఁ
బనిసోరిఁ దోడ్కొని చని, నసము జరత్కారు నెఱిఁగి ♦ వనిత నెసఁగుచున్.

మ. ఇది నా సోదరి సాధ్వీమణి సరా ♦ క్షేప్సించితిస్వాంతి స
త్యసియాశోచసమేత సుందరి జర ♦ త్కా రుప్రసిద్ధాభిధే
యు డయ్యఁ దీనిని స్వీకరించి విధినై ♦ నర్థాంగిఁ గాఁ గొమ్మ్ దీ
నఁ డవస్మాపణతంబు మాకులము ధ ♦ న్యం బయ్యెడిఁ బత్తమా. 249

వ. అని ప్రార్థించుచున్నంత నాజరత్కారుండు సనామధేయ యగుటంజేసి దానిని స్వీకరించి విధిపృష్టవిధానంబున వివాహం బై. 250

క. ప్రథమసమాగమమందుఁ, వృథగా సమయంబు చేసె ♦ విప్రియ మెపుడేఁ
గథియింతు వేని నిన్నున్, వ్యథగా విడి పోదు సనుచుఁ ♦ బత్నీమణికిన్. 251

క. అసిధారావ్రతముగ సతి, విసువక భయభక్తు లడరఁ ♦ బెనిమిటిసేవల్
వాసగించుచు పరిగర్భం, బసవమ్మునుగఁ దాల్చె నగ్ని ♦ సరణిం దెఱఁగునన్. 252

వ. అంతఁ గొంతికాలంబున కొక్కనాఁడు. 253

మ. సతియుత్సంగముసన్ శిరం బిడి పతి ♦ శ్రాంతిన్ జరత్కారుఁ డం
చితనిద్రం గొని యుండ నస్తశిఖరిం ♦ జేరెం జగచ్చక్షు వా
సతి తత్కాలముసంచు నిద్ర గొనుటన్ ♦ సద్ధర్మలోప మ్మగున్
యతిఁ జేపన నాకుఁ గోపభయ మా ♦ నంచు న్వితర్కించుచున్. 254

ఆ. కోపభయముకన్న ♦ గుపతిరా బగు సువ్వె, ధర్మలోప మనుచు ♦ ధర్మపత్ని
సంజవొడ్డి నిలిచి ♦ నిలుపుమగని లేప, నెడఁద నిశ్చయించి ♦ యిట్లు పిలిచె. 255

మ. అపరాహ్ణం బయి సూర్యుఁ డస్తగిరి డా ♦ యం బోయె డుం బైనసం
ధ్య పడఁ వార్వఁగ వేల్వఁ గా నవసరం ♦ బయ్యె న్మునీంద్రోత్తమా
కృపతో నాపలు కాలకించి వడి లె ♦ మ్మా కాలకృత్యంబులన్
సుపవిత్రుండవ వై పొనర్పుము జన ♦ స్తోత్రాతిపాత్రంబుగన్. 256

వ. అని మృదుమధురవచనంబుల లేపుటయు నతండు కటకటం బడి కటంబు లదరఁ బండ్లు పటపటంగొఱుకుచు నామెఁ జూచి యిట్లనియె. 257

ఆ. నిమిర వోవునన్ను ♦ నెఱి పీడ లేపితి, తప్పచేసి తిపుడు ♦ తగదు నాక
నమయభంగ మయ్యెఁ♦జనియెద నవమాన, మిదియ తలఁప నాకు♦నిగురుబోడి.

వ. అనిక్రోపించి పలికినం గడగడ వడంకుచు సప్పడంతి పతికిట్లనియె. 259

మ. ఇనుఁ డస్తంగతుఁ డైన ధర్మముల కాఁ ♦ తేలోప మా నంచు నే
ననుమానింపక లేపితి న్నిను మునీం ♦ద్రా యిందు నాకప్పు గ
ల్గిం బైరింపు మటంచు వేఁడఁగ గృపం ♦ గీలించి రక్షింపవే
యన నే మేలగ్గానుదాఁక నిండ నీనుఁడే ♦ లస్తంగతుం డయ్యెడిఁ. 260

వ. నీవు చేసినది నాకపచారంబు కావున నే నిపుడ నిన్నుఁ బెడఁబాసి పోయెద దీని
కింతయును జంతింపకు మని జరత్కారుండు పలికిం గంటఁ నీప వెట్టుకొనుచు
జరత్కారు విట్లనియె. 261

చ. నను బెడఁబాసి పోవుటది ♦ న్యాయము గా దిసుమంతిదోస మే
నెనరిచి యున్నదాన నన ♦ నెప్పుడు నాకుసహోదరుండు ష్ణా
తీనిచయక్షణాగ్ని ము ♦ దిం దలపోసి యొసంగ నీకు నీ
దనయునిఁ గోరి యయ్యది వృ ♦ థా చనఁ జేయుఁడ జీవితేశ్వరా. 262

తే. అన జరత్కారుఁ డనుఁ గర్భ ♦మయ్యె నికుఁ, బరమభర్మాత్మకుఁడును వేఁ ♦పారిగుండు
పొడమునా తేజమునఁ వాఁడు ♦భుజగకులము, నెల్లఁగాచుఁడనుచుఁయ ♦ చ్చటి కనియె. 263

వ. అంతి నమ్మగువ మిగుల వగలం బొగులుచు నన్న యగువాసుకిపం వచ్చి జర
త్కారునివృత్తాంతం బంతయుం జెప్పి సంతసింపును. 264

శా. మోసు బయ్యె నయో కుమారుఁ డొకవుం ♦ బో నీకు వా రల్లు
త్రాసంబుల్ దగులంగఁ చు వంచుఁ గినునా ♦స్థంజేసి మే ముంటి మే
కాసక్తైనను లేకపోయె నని నో ♦ నిబుం బ్రబర్హింపుచో
నాసాధ్వీమణి గర్భ మస్సి యనియె ♦ య్యం బల్కె నయ్యన్న ట్ల. 265

వ. అంతఁ గొంతకాలంబునకు శుక్లపక్షచంద్రునివలె వర్ధిల్లి నయాగర్భం బున. 266

మ. ఉదిత్వం డయ్యె సుతుండు లోకహితుఁ డా ♦ముద్యన్మహా తేజుఁ డ
భ్యనయాగ్నోత్రపముఁ డున్నతుం ఉభయనం ♦ శోద్ధారకుం డిద్ధస
త్యదయాశౌచరతుం డపాకృతభయుం ♦ డాస్తీకుఁ డక్వాఁడు సా
ర్వదిశాభాగములందు నిండుకొని ప ♦ స్వా గీర్తి విస్ఫూర్తితోఁ. 267

తే. మొదట జనకుండుతల్లితోఁ ♦బిదపఁడల్లి, మామతోఁగర్భమస్థియ ♦నూటవఱుట
నాకఁడాస్తీకుఁ డనుపేర ♦ నలరి చ్యవను, కడ సకలవిద్యలను నేర్చి ♦ ఘనతి కెక్కె.

జనమేజయునకు మంత్రులు పరీక్షిత్తునిశాపముం జెప్పుట.

తరళము. అట నుడంకుఁడు వోఁ బరిక్షితు ♦ నట్టుగాఁ బగవట్ట నే
మిటికిఁ దక్షకుఁ డించు నాజన ♦ మేజయుండు సమాత్యులఁ
స్ఫుటగతి న్వివరించి కారణ ♦ ము న్వచింపుఁడు నావుడుం
గటకటంబడి వారు వల్కిరి ♦ కంట నీళ్ళులు గ్రిక్కుచున్. 269

సీ. *కన్న బిడ్డలకన్న ♦ మిన్నగాఁ బ్రజనెన్ని, మన్నించి చన్నలో ♦ గోన్నతుండు
పున్నె మన్నె మెఱుంగ ♦ కున్నబీదల నెన్ని, తన్ను గాఁ గన్నవి ♦ ద్వన్నితుండు
జన్నిగట్టు లటన్న ♦ వెన్నులుగా నెన్ని, క్రన్నఁ గైకొన్నమ ♦ హోన్నతుండు
మన్ను జేఁయులమన్ని ♦ కన్నన్న యనియెన్ని, తెన్నుఁ బోకున్నరా ♦ జన్నయుండు

ఆ. నిన్నుఁ గన్న తండ్రి ♦ వెన్నుని కిష్టుండు, నేల యఱువ దేఁచు ♦ లేలినతఁడు
మనపరిక్షితుండు ♦ గొనియె దిష్టాంతంబు, పాపకర్ముఁ డైన ♦ పాము గఱచి. 270

వ. తద్వృత్తాంతంబు చెప్పెద మవధరింపుము కృష్ణప్రియుండును గృపాచార్యశిష్యుం డై
వన్నెఁ గాంచిన మీతండ్రి కౌరవులెల్లఁ బరిక్షీయం బయినవెనుక నయినవాఁడు
గానఁ బరిక్షీతుం డని పిలువంబడుచుండు నాతం డొక్కనాఁడు మీతాతతాత యు
గుపాఁడురాజుం బోలె మృగయావిహారార్థి మడవి కరిగి నానావిధమృగవిహంగమ
వధం బాచరించుచు భగవత్తుం డగురుద్రుండు యజ్ఞమృగంబు వెన్నంటు చుం
దంబునఁ దనచేత వేటు వడినయొక్కమహామృగంబు వెంట నంటి యొంటి వోయి
క్షుత్పిపాసార్తుండై పరిశ్రాంతిం జెంది తనమనంబున. 271

తే. సుకముగా రాజకీయముల్ ♦ చూచుకొనుచు, సతులుసుతులును వేడ్కఁ జెలఁగ ♦ సౌఖ్యపడక
వేట నే నేల వచ్చితి ♦ వెఱ్ఱి నగుచు, నకట వ్యసనంబు లన్నియు ♦ నెకటి గాదె.

క. సప్తవ్యసనములందుం, బ్రాప్తించిన నొక్కఁ డేని ♦ పండితుఁ డైనం
దృప్తుఁ డయి చెడును వానికి, వ్యాప్తిం బడు నెల్లనైమలు ♦ పరముం దప్పున్.

వ. అని మృగంబు నన్వేషించుచుం బెద్దదవ్వు వోయి యట నొకగోప్రచారంబునఁ
బయఃపానంబు సేయు లేఁగలనోళ్లనుండి రాలిన ఫేసం బాహారంబుగామౌనవ్రతుం డై
తపంబున్నశమీకుం డనుమునివరుం గని నేను బరిక్షితుండ నావేటుపడినమృగం
బిటు వచ్చెఁ గంటివే యని ప్రశ్నించియుఁ బ్రత్యుత్తరంబు వడయం గానక యు
లుకి వాడమ నుం డరయక యటఁ జచ్చి పడి యున్నపాముం దనవింటికొప్పున
నెత్తి వానియఱుతం దగిలించి మరలి కరిపురంబున కరుగుదెంచె నంత నట.

---

*నెన్నులు = విష్ణులు; దిష్టాంతము=మరణము.

ఉ. ఒండొకచోఁ దపంబమ మ ♦ హోద్ధతి నొప్పెనాశమీకనూ
నుం డది యంతయుం గృశుని ♦ నోటన వించుఁ గలంగి శృంగి నా
నుండిసవేరు స్వార్థముగ ♦ నుగ్రుఁడ మై జల మాని తండ్రిపై
నెంకువ నేయునీచు డెగు ♦ నేడవనాటను దక్షకాహ్వాచే. 275

చ. అని శపియించి శృంగి సర ♦ యం బగుకాల్నడఁ దద్గిపాలికిం
జని శవ మంసమందుఁ గల ♦ జాడ లెఱుంగక నిశ్చలస్థితిం
బూనరుటఁ జూచి సర్పశవ ♦ ముం బెడఁబాసి పరిక్షీదాగమ
మసమున నెంచుచు స్వసుట ♦ మానతి కందుచు నున్నయంతటన్. 276

వ. సమాధి విడుం గనులు దెఱచి సలుగడం బరికించుచున్ద్రికి కండప్రాణాము చేసి పరి
క్షీత్తుండు వచ్చి సర్పశవంబు వేయులయుఁ దా నతని శపించుటయుఁ దలియుఁ జెప్పు
శమీకుండు కరం బలిగి కొనసుచెక్కి మొగం బై. 277

క. సీ సీ దోసము చేసితి, భూసురుఁడుపు మఱి గసిస్వి ♦ ముఖ్యుఁడ విది ని
ద్దాసుమతి ధర్మం బని, చేసెనయనిమే ప్రసాద ♦ శీలుఁడ నకటా. 278

ఉ. కోపము సత్యముం జెఱుచుఁ ♦ గోపము తాపముఁ గల్గఁ జేసెడుం
గోపము నైరకారణము ♦ కోపము ధర్మముసుం డూలంచెడుం
గోపము సర్వకార్యములు ♦ కుం బ్రతికోధకరంబు కోపమే
పాపము కోపి యైన జను ♦ నంచితుఁ డై సరుఁ డంచుఁ గిష్టముల్. 279

ఆ. దయయు క్షమయు లేని ♦ తపసితనంబును, మత్తుఁ డైనవాని ♦ మిత్రదయము
ధర్మబాహ్యుఁ డైన ♦ ధనికోరాజ్యంబు, నోటికిపలోని ♦ సుడిగోలు. 280

వ. అని మఱియును. 281

ఉ. రాజులు ధర్మమార్గమున ♦ రాజ్య మొనర్చుటఁ జేసి తాపసుల్
తేజము నొందుచుం దపము ♦ లిచ్చి పొనర్చుచు నుం డ్రభీతులై
రాజులు లేనిపోనేగు ల ♦ రాజకమైనఁ జొరక సుసస్థముల్
రాజులు రక్షణీయు లసు ♦ రాధము చేసిన మానిపుంటకా. 282

ఆ. ప్రజకు రాజు తండ్రి ♦ ప్రజ రాజు నకు బిడ్డ, పోష్యపోషకాది ♦ ముఖ్యధర్మ
ములను బిడ్డ తండ్రి ♦ నెలన నెగ్గుసునను, సైచియుంట కొత్రము ♦ సుకరి గాదె. 283

చ. ధరసుని ధర్మము న్నిలుపు ♦ ధర్మముతం దగు సద్విపంబు ల
ధ్వరముల దేవకోటికి ము ♦ దం బగు మోదితు లై సదేవతల్
పరఁగి సునృష్టినిచ్చెదరు ♦ వర్షముఁ బ్రభవించు సోషధు
ల్కరి మగునోషధిప్రతతు ♦ లం బ్రజ వర్ధిలుఁ నాతఁ డల్పుఁడే. 284

తే. ధర్మపరిపాలనము సేయు ♦ ధరణిపతికి, దురిత మనునది యింతయుఁ ♦ దొడరఁబోదు
పదుగురుకుశ్రోత్రియులకెన ♦ నిచ్చుస్వపతి, యనిమనువువల్కె-నెఱుఁగవే ♦ తనయనీవు.

క.* శ్రుతిహితధర్మవ్రతుఁ డతు, లితవిక్రమకీర్తి సల్ల ♦ లితమూర్తి పరీ
క్షీతుఁ డనఁగనిక్షితిం బగఁ డిప, మతికినమన నుతఁడు చితుక ♦ నలుఁగిం దగునే. 285

వ. సకలధర్మసనాథుండుం డగునప్పాండవేయుండు క్షుత్పిపాసాతురుం డయి నావాసితం
బెఱుఁగక చేసెనదానికి నీ నిష్ఠాపంబునందేసి పనివాఁడుబోలెఁ గసిమసంగి కోపంబున
శాపంబు వెట్టి పాపంబు మూఁటకట్టికొంటి విది నాకె కా దఖిలలోకంబుల కపి
యంబు. 287

తే. ఎయసు మీఱినవాఁడేని ♦ ప్రాజ్ఞుఁడేని, కొమకు గుణవంతుఁడై కీర్తి ♦ గొనెనయట్లు
తలఁచి బోధించు మంచును ♦ దండ్రి యెపుడు, గాన నే నిప్డు చెప్పెడు ♦ దాని వినుము.

క. మనలింపఁ గలిగిశేనియు, మునిలింపును శాప మనుచు ♦ మది జెదరుచు నే
మునిలింప నోప నాపలు, కినియంగి మృషాత్వి మంద ♦ వనె శృంగి వడిన్. 289

వ. అనిన శమీకుఁడు మిగుల నగిలం బొగులుచుఁ జేయునది యెద్దియును లేక శృంగి
శాపంబున నగుతెఱఁగెఱిఁగించి శమీకుని కుమారుం డగు గౌరముఖుని నిలుఁ బరీక్షీతునకుం జెప్పి పుచ్చె నంత నెఱ్ఱ చేయుండును.

క. తన్నెఱుఁగఁ కెదిరి నెఱుఁగక, యున్నట్టుల యుండి తపము ♦ నొనరుచుమునులం
గన్నిం గానక పరుషము, బన్నంబులు సూచ్చుజనులు ♦ బడలం బడఁ జీ. 291

సీ.† కడుపులోపలిచల్ల ♦ నిడల కుండఁగ నింట, ని ట్లుండ కడవి కే ♦ లేగినాఁడు
నేఁగి యంతిన పోవ ♦ ట్లట్లు మెట్టుచు, మెకములగమి నేల ♦ మెసవినాఁడ
మెసవి యంతిన పోక ♦ నెసఁ బొలుచుంటితో, గఱకరిసై యేల ♦ పఱచినాఁడఁ
బఱచి యంతిన పోక ♦ పాపసీనుఁగు నెత్తి, తపసికుత్తుక కేల ♦ దాపినాఁడ

తే. దాపితిని గాన దయ లేక ♦ తాపసుండు, శాముచేఁ జావు మని తిట్టె ♦ నాము వెట్టె
నకట చెప్పఁబోకలం బోయి ♦ యాగడముగఁ, గ్రొవ్వి యుండినవాఁడ ♦ గూడ వలరుఁ దొ.

వ. అని చింతించుచు మంతిసత్తంబుతో నాలోచించి. 293

మ. మనుజేశుండు విశాంగిరక్షకులఁ బ్రమత్తుల్ ♦ మన్నించి ముఖ్యుల్ప్రల
స్వనివాండజ్ఞం గొని పోతుటేఁగ యయిన ♦ న్గా దీఁద మైనం బొరం
గ నశక్యంబుగ నొంటికంబపుమహా ♦ గారంబు నిర్మించి చు
ట్టును రక్షావిధి నేర్పరించె మది కా ♦ టోపంబు లేనట్లుగన్. 294

---

* చితుక=నలుగు, చెడిపోవు; † మెసవినాఁడ=చంపినాఁడ; అని లక్షణచే నీయర్థము సిద్ధమగుచున్నది.

ఆ. దానిలోనఁ దాను ♦ దనమంత్రివర్గంబు, మంత్రియంత్రితంత్ర ♦ మహిత మైన
విప్రనగ్ర మలరు ♦ నెజ్జలు మంత్రికాం, క్రొప్పి రౌషధంబు ♦ లుప్పతిల్ల. 295

వ. అంత నట విప్రశాపవేదితుం డగుతక్షకుండును బరీక్షితురాజావిశేషం బాక్షేపంబుగ
నెఱింగి తనకార్యం బెట్లగునో యని విచారించుచుండ నాఱునా ళ్ళతిక్రమించె నా
మఱునాఁడు. 296

—●●◆ తక్షకుఁడు కాశ్యపునకు ధన మిచ్చి మరల్చినకథ. ◆●● —

తే. కాశ్యపుం డనువిప్రుం డొ ♦ కనకు శ్యంగి, శాపమున బరిక్షితు తక్ష ♦ కాహివిద్దుఁ
డగును నేఁడె సప్తమదె ♦ మట్టె నేను, వాని బ్రతికింతు నామంత్రి ♦ బలముకతన. 297

వ. దానం జేసి నా కధికధనంబు సంప్రాప్తం బగు నని హస్తిపురంబుకడకుం బయనం బయి
వచ్చువాని వృద్ధబ్రాహ్మణరూపుం డగుతక్షకుం డెదురుకొని నీ వెన్నఁడు వెడలుదు వెం
దు వోవుచుంటి ననినఁ గాశ్యపుం డిట్లనియె. 298

మ. విషవైద్యుండను దక్షకుం డనువిపా ♦ స్వితుండు నేఁ డిమ్మహా
విషయం బేలుపరీక్షితుం గఱుచు నా ♦ విద్యాప్రభావంబునఁ
విష మెల్లఁ హరియించి కాతు నలస్య ♦ భ్రీనాథునిం దాన నా
తృష దీఱఁ లభియించు విత్త మనుబు ♦ ద్ధింజేసి నేఁ బోవుమఁ. 299

వ. అనిన సతండనుం బసన్నాత్తాంతం బంతయుం జెప్పి తిన్నగాఁ బ్రతిష్ఠానపురంబు
కరిగి. 300

క. ఎంపులకుఁ బోవు దీనీ, మంచులు మాటలును యంత్రి ♦ మంత్రిం బులు నా
యం దేమి నేయ నోపెను, మంచుఁడ నెమకొండ వేయు ♦ మా నా డేనిన్. 301

క. ఊనటయుఁ గిబుచి నావిసు, పావకుఁగోరాల్చివలుఁ ♦ భస్మ మొనర్చున్
దేవుఁడనై చాలితివే, నానల బ్రదికింపు దీని ♦ నని కినుకమయిన్. 302

వ. తక్షకుం డమ్మహాసర్పంబుఁ గఱచిసుమ్మటయు నదియు నాక్షణంబు నా భస్మం
బయ్యె నంతఁ గాశ్యపుండును. 303

ద్వి. ఆభస్మచయ మంత ♦ నంతంతఁ జేర్చి, లోభుఁడా నాశక్తి ♦ నొ నెంచు మంచు
నాభాను నెఱిఁగి నుం ♦ త్రాసంతశక్తి, నాభద్రవృక్షంబు ♦ నట్టె పుట్టించి. 304

వ. అంత నదియును. 305

క. మొలకయు దివ్యపుమొగడయుఁ, జిలవలుఁ బలవలును దొడిగి ♦ శ్రీసుమనాగ్రా
బలుశాఖలుఁ బలుసేఖలుఁ, గలవృక్షం బగుచుఁ దొంటి ♦ కరిణిఁ నిలిచెన్. 306

వ. తక్షకుం డతివిస్మితుండై మునీంద్రా నీమంత్రిప్రభావం బత్యంతస్తోత్రపాత్రంబని యెట
నేర్చె తనిఁ బ్రాహ్మణుండు. 307

తే. తొల్లి యురగులవిషవహ్ని ♦ కెల్లగలిమి, నల్లడిల్లఁగఁ దలపోసి ♦ దాని నడఁప
బ్రహ్మ మంత్రిము కశ్యపబ్రహ్మ కిచ్చె,నతఁడు వెలయించె జగమున♦నిదియెయిదియు.

వ. అంత నాసరీసృపేశ్వరుండు తనసీతికౌశలంబున నాతనితో సఖ్యంబు చేసి పరీక్షితుం డిచ్చుచ్ఛగంబుకంటె నేఁ గొన్నిమహుంగు లెక్కువ యిత్తుం గొని పొమ్మ్ము పరీక్షితుం డమోఘమిత్రశాపనినిహతుండు గావున నట్ల కావలయు ననినం గాశ్యపుండు ధన లోభంబునం దీసి వానివలనం బెద్దమొత్తంబు విత్తంబు పుచ్చుకొని క్రమ్మఱి చనియె.

తే. *గోడి చాఱుగించు సత్యంబు ♦ పాడిఁ జెఱుచు,దుష్టబుద్ధులఁ దగిలించు♦దొనఁగువెంబు
లాఘనసుఁ గూర్చు స్థిరతి దొ ♦ లంగఁ జేయు, నేమిచెప్పను ధనలోభ♦మెంతచెడ్డ.

వ. కాశ్యపుండు ధనలోభంబునం జేసి కదా యిట్లు చేసె నని వెండియును. 311

తే. కట్టియల కొక్కఁ డట కేగి ♦ చెట్టు నెక్కి, దానితోఁ గాలి మఱి దాని ♦ తోన బ్రదికె
నచ్చి కాశ్యపుముంబ్రాఁకి ♦ భూన మంత, వెలయ నెల్లరకును జెప్ప ♦ వింటి మేము.

వ. అంత నాతఁడుకుండు నాకిరుమారులఁ గొందఱుం బిలిచి సూరు తాపసులై పరీక్షితు నికడఁ ఫలంబులుఁ బుష్పంబులుం గొని పోయి యిందుఁ నేను మీరొనిపోవుఫలంబు లలో నిమిడి యుండెద ననినఁ గామచారు లగువా రట్లు గావించి సంగీకరించి.

——●●◆ పరీక్షితుఁడు మృతుఁ డైనకథ. ◆●●——

తే. తపసులై వేదశాస్త్రముల్ ♦ దగఁ బఠించు, కొనుచు భూజానిపిర్యంబఁ ♦ గోరి కొన్ని
స్థలములను వెంటఁ గొని పోయి ♦ ప్రస్తుతించి, కాన్క-వెట్టిరి వానిని ♦ గౌతుకమున.

న. అంతట. 315

చ. ఫలములఁ గొందఱు బార్శిపృ ష్ఠ ♦ వారిఁ గ వారి బహూకరించి సూ
రెలఁ గలమాత్రులం బలుక ♦ రించుమ సం బొకపండు విచ్చడుక్
మిలమిలఁ గొట్టుకొంచు నొగి ♦ మిట్టి యుఁ బు ర్గణనంతియై కసు
గలు పగుకిన్ను లెఱ్ఱసెయి ♦ నల్వగుమేనును గిల్గి వెల్గుచున్. 316

చ.† పురుగువిషంబునం దనకుఁ ♦ బుట్టు భయం బిసుమంతయేని యుం
బరఁగదు ప్రౌఢు గుఁగాకు మని ♦ వాక్యము వ మ్మగు నంచు దాని ను
క్కురువిభుఁ డుత్తమాంగమునఁ ♦ గొంచఁ బకాలున సవ్వి సంత స
ప్పురు గుగంబు గాఁ బ్రిబలి ♦ బోసిన భూపతి ముట్టె ముట్టినన్. 317

క. ఆతఁడు ఘోరవిషానల, పాతముఁ బూరు వట్లు ♦ పడి చచ్చి కసుఁ
భీతిగ భస్మం బయ్యెఁ, భూతలజన మెల్లఁ గుందఁ ♦ బురునింశవినా. 318

---

* గోడి=గౌరవము; (వాడుగోడిగాసంసారము చేయుమండెనవి గోదావరిమండలమున వాడుదురు.)

† ముట్టె=కఱచెఁ;(ఇట్లు గోదావరిమండలమున వాడుదురు)

తే. అశనిపాతము నప్పింప ♦ నమిపు గలమ, కాలసూటము హరియింప ♦ వీలుపడును
ఘోరకోపము లుడుగంగి ♦ మేర యగును, విప్రశాపము డిప్పింప ♦ విధికి గాదు.319

వ. అంత సంతెంతి నిన్న జనం బంతియుం బంతాక్రాంతిం బాయు భయంబున నాకోర్కిం
చుం బఱచు సాధనంబునుం గాలి కాలి నేలఁ గూలి భస్మానశేషం బయ్యె నపుడు
సితండ్రి కుత్తరక్రియలు నిర్వర్తించి నెమకి సకలజగమ్మిచ్చుఁ రాజపుత్రోహి
తుండు బాలుండ వగుని స్నికౌరవరాజ్యంబుం బరిపాలించుచుం గొంచెం బు చెప్పుడ గింట
నీరు వెట్టుకొనుచు నిట్టూర్పు వుచ్చి జనమేజయుండు మంత్రుల నిట్లనియె. 320

మ. మునిశాపం బది హేతుభూతమగ నా ♦ మూర్ఖుండు మాతండ్రిని
స్మనుజేంద్రుండు మునుండు నాకు వృథలా ♦ వర్ణించుఁ గాల్చి నై
చెను నాసత్యులఁ బోలుకాశ్యపులకుం ♦ జుట్టంబు మన్నించ మ
ట్టని వానిం దెగటార్చ కుండిదిను నా ♦ శోకంబు చల్లారునే. 321

మ. ధనలోభంబునఁ బోమె సక్కిటల గరు ♦ త్మత్తుల్యుఁ డిక్కార్యపుం
డనివార్యుం డయి వచ్చెనేని నిజమం ♦ త్రాసంతశక్తిం జగ
జ్జనులెల్లన్ మెఱుఁగొంది బ్రోచితిని వి ♦ శ్వం బెన్న నిట్లుండ నో
పును గా మా కిటువంటిభాగ్య మెలు ల ♦ బ్ధం బిట్లు మిన్నుండఁ గ. 322

వ. అని దుఃఖించు జనమేజయు నోదార్చుచు మంత్రులిట్లనిరి. 323

క. మందులు మాకులు మెసవిం, చెం దేనియుఁ జన్న నితరు ♦ లెఱుఁగనినిలయం
బం దున్న వేల్పు లడ్డిన, సందేహము లేమి చాపు ♦ జనులకు వచ్చున్. 324

వ. అని మఱియును. 325

చ. జనకునిపోకకు న్మది వి ♦ చ్చాపము నొంచకు మెట్టివారి కో
పును జానంబును స్మరణ ♦ ముఁ ధరణి స్వర్గితోదితంబులై
జనవర నీ వనేకస్మృతి ♦ చంద్రసమాచిత్రపాదపేతు లై
తనరు మశేషభూధరణ ♦ దక్షుఁడవై సరిజ నేలు మెప్పుడున్. 326

చ. తగఁ బగఁ దీర్చుకొంట విహి ♦ తం బది రాజుల కంము మూర్ఖుఁడై
తగ వన కమ్మహీపతికిఁ ♦ ద ప్పొనరించినతక్షకాధముం
దగిలి సభాంధనంబుగ ధ ♦ నంజయశేలముల్ముదు వేల్చుటల్
వగు నని స్వయాగము ను ♦ దంకుఁడు సెప్పె సదొప్పు భూవరా. 327

క. మాకు ను నీకు నుదంకుని, కాకుమువిప్రియకులేశ్వ ♦ రాత్మలకును సి
లోకమునకు నది యిష్టము, చేకొని సర్పాధ్వరంబు ♦ చేయుము వేగఁ. 328

వ. అనిన విని పరీక్షిత్తుం డశ్వినాకోపోద్దీపితుండయి తన్మాతృ బుత్విజులం బిలుపిం

బంచి వారి కిట్లనియె. 329

జనమేజయుని సర్పయాగము.

చ. హృనులవిపాసలంబునఁ బ రిక్షీతు నేర్చెను గాఁ దక్షకు
నిర్వహిహితాధ్వరంబున హా ! విర్భుజు లెన్నఁగ దుర్భరాగ్నిలో
నిఘనము నొంగ వేల్చుటకు నే సమకట్టితి నెట్టి దైవ ది
ద్వి ధి గల దేని చెప్ప సత్య ! చెనతఁ బ్రీతి నహింసఁ జేయుఁడీ. 330

వ. అని యిట్లనియె. 331

క. సకై దేనవినిర్మితి, నై కిల సర్పోగవిధాన ! మగ్ని యెయురు లేరుం
బ్రాకొం బోసు పురాశము, లీకిరిసిన బలుకుఁ గాన ! నిది నీకు తెగుఁ. 332

వ. అని సన్నుతశ్రీవిశాలంబు గల దని విన్నవించిన జనమేజయుండు నది యట్టిద యగుం
దేని యజ్ఞాయతనంబు వినిర్మింపుఁ డని నియమించుటయు వారుమిం ద్యుణజలకాష్ట
సమేతంబై శతసహస్రసంప్రభూతంబు బగుచొక్కవిశాలమన్నిచి దేశంబుఁ శాలానిర్మా
ణంబు సేయుటయు నాయుగానిమిత్తంబు లనిసి వాస్తువిద్యావిశారదుం డగుసేక్ష్ణపతి
భూపతి కిట్లనియె. 333

క. సనుశాలావినిర్మితి ! సుదతీ సుతయ, నీయొనర్చెను నత్రి మ ! నింద్య మగుచు
నుపమనొకవిధమునఁ ! నుడిఁ యంచి, రాయసునుబాగానునిక్క మో ! రాజచంద్ర. 334

వ. అనిన వానినుప్పు మెచ్చుచెవిగ బెట్టి యజ్ఞంబుం గృతనిశ్చయుం డై జనమేజయుండు
సువర్ణనాస్త్ర యమునాతీరాయనుచాత నపుత్రమాదేవి ధ్యానస్థిన్నా యజ్ఞదీక్షితుం డై
యథాశాస్త్రవిధిన్నిర్వర్తింపఁగను యజ్ఞాయతనంబునకు బ్రవేశించె నపుడు చ్యవనవాల్మీయసం
భూతుం డగుచండభార్గవప్రముఖ హోతగ మై కొత్తుం డగుజై మిని యుద్గాత మై కాణ్వ
వంశ బ్రహ్మ మై సింగిరి నధ్వర్యుం డై శిష్యపరిపక్వసహితుం డగువ్యాసుం డపు
దర్శిష్ట మై యజ్ఞకర్మాధ్వర్యులకు క్రమంబునఁ గొండొక్కకొంతలిచ్చి సర్వోపనారంబు మై తేనిమాత్రోదూ
సితచెనలతోఁ బ్రీతనగ్నిమత్రన పరిభూతులు సదస్యు లై సస్తితంతుసంబంధంబు నిర్వ
ర్తింపఁ మొదఁ గృష్ణాంబరధరుఁడై నాసాక్తనేత్రులు నై సాపోహస్వధానమంత్రాను
లెనంగి సర్పంబుల నాహ్వానంబు సేయుటయు సమ్మోహనమంత్రప్రభావంబున వాసుకి
లసంభవపు లైన సర్పంబు మాసి నాలవేగ కాలనంచి పెచ్చలాకులును దక్షకసులసం
భూతు లైనపుచ్ఛండక మండలక శరభ ముద్గర విద్యోహకాములును నై కావతికుల
సంభూతు లైనపారావత పారేవత పాండర హరిణాములును గాన్యకులజు లైనవేశ్మ
స్కంధ కుమార కేకకపండిల శాపాయక శ్యేనగబేర ఘోర్ణికాదులును ధృతరాష్ట్రకు
లజు లైనశంకుకర్ణ పిఠరక సుకారి సుఖసేచక కామఠక శ్థిరవ మణిస్కంధ వీరణకా

దులును సైసనాగసుమారులు ద్విత్రిదశశతశీర్షులును ద్విత్రియోజనప్రమాణాయామ
పర్వతప్రతిమాన కాయులును బ్రహ్మదండనిపీడితులై వేలు లక్షలు కోటులు నర్బుదం
బులు న్యర్బుదంబులు ఖర్వంబులు మహాఖర్వంబు గాఁ గట్టలు కట్టుకొని చెట్ట పరుచు
నయ్యగ్నికుండంబులం గుప్పఁగూలి రప్పుడు. 335

శా. స్వాహాకారవషట్కారవంబు స్వదిశేలక్ ◆ వ్యాపింపఁ గా నత్తెఱిక్
హాహాకారముతో భయప్రచలిత ◆ స్వాంతంబుతో నెంతగాఁ
దేహంబు లసడఁకంగ దద్ధ్వనులు ◆ స్వీనాతిదీర్ఘస్వనిక్
సాహాయ్యంబును గోరి పిల్చుకొనుచుం ◆ జూడఁ జొచ్చి రయ్యగ్నులక్. 336

మ. కపు నిట్టూర్పుచు నొండొరుం దియుచుచుం ◆ గిందుచుం గన్నీటిమ
స్తఁపఁ లున్నటుమి శోకక్లిష్టముఖనా ◆ నానర్ణదేహాంగులో
నడి రాసైజ్వలదగ్నికుండములఁ గు ◆ స్పల్ లిప్పఁ లై వేనవేల్
పడుశబ్దంబును భీలిశబ్దమును భూ ◆ భాగంబు మ్రోఁ గంగ నిర్. 337

ఉ. మస్తగడంబు లట్లనల ◆ మధ్యముసం బడి కాలిపోవ్రుక్
దుస్తము లైన దేహములు ◆ దొప్పలు దోలు కుప్పఁలై
మొత్తము లై చెఱంగ మును ◆ మున్న నిసాపలలాదు లెంతయో
స్తోమ గాల్వ లై పడిచె ◆ సంతట గో లవి యుప్పతిల్లగిన్. 338

వ. అనమయంబున. 339

మ. అనరాధాచరణైకదీక్షఁ మునిగా ◆ ధ్యక్షులసం బెరాతెఱఁగున
పుడు డార్తుం డయి నాఁగాత్మికల్పితమహా ◆ యజ్ఞక్రియాకిం దా నే
కసియాశంబుఁ బాకశాసనకిడక ◆ త్యంతవర్షం బోయు నట
గృహతోఁ గాపుము కావు కావు మనుచా ◆ రీయంచఁ బ్రార్థించుచోన్. 340

వ. దేవేంద్రుండు పడి యయ్యెయు నెత్తెంగి యున్నవాఁడ కాపున వాని నోడ కుండు మని
తనచెంతం బెట్టుకొనియె నిటవాసుకియు సర్వస్వనాంతరవినాశనంబుగాఁ బ
రత్యంతక్రూర్ణ మానమానసుండై శోకంబుచు నిజసహోదరిం బిలిచి స్వాకులత్వంబు మ్రొగ్గం
గించి యిట్లనియె. 341

ఆస్తీకుఁడు సర్పయాగ ముడుపుట.

శా. తల్లీ తల్లడిలు స్వకాం చాడలు నుం ◆ దాపంబు నే పెయ్యెఁ బ
ల్కెల్లం దోటిరిలు దర్భరం దిరుగుఁ జూ ◆ సేనుం జముం గొల్పుటల్
డెల్లం బయ్యె సమస్తబంధుజనముం ◆ దేలించుకాలంబు సం
ధిల్లె స్నీ కపు డెంచి వేగపడు మా ◆ స్వీకోక్తి మూలమ్మునన్. 342

క. ఇది కోరి కొడె ని న్నా, నుయుస కిడి వీనిఁ బడయఁ ♦ జాలితి మింకఁ
బసు లన కాస్తీకుని సృపు, సదనునకుం బుచ్చి మమ్ము ♦ సాకవె తల్లీ. 343

వ. ఒక్కింతి తడనిన గరలసర్పవినాశనం బగు ననిన జరత్కారు వాస్తీకుం బిలిచి కార్యం
బెఱింగించి [illegible]మె. 344

శా. అన్నా [illegible]ముఖ్యు లెల్లరును ని ♦ న్నాశించి యున్నారు వీ
రెన్నో [illegible]ల్లఁ బడంగ నైతి మును ని ♦ న్నీక్షింపఁ బాగ్యంబు గ
ల్గి [illegible]మ్మని వీకి నెల్లఁ గరుణం ♦ గాపాడుకాలంబు న
చ్చె న్నిర్వాహకశక్త మాని [illegible]వా ♦ సి న్వేగిసెంపం బగుఁ. 345

వ. అని చెప్పి నిప్రనీమాగులనిమోగంబు నెఱవేర్పు మనుటయు సతంపు స్వప్నజ్ఞుఁడు
నాపుఁ నల్లె యెఱాఁ పంపం డని నాసుకిప్రభృతుల నాహ్వానింపుచు. 346

క. మూసూ [illegible]యుకడ, నిమందు నే [illegible]యి సత్ర ♦ మిఁకఁ గా కనుండఁ
నామముసఁ జేసి మిగిలిన, సాములఁ బ్రదికింపు మనిపు ♦ వాయుఁడు మీరల్. 347

వ. అని పయసఁ బై వారి వీడ్కొని హస్తినాపురంబునకుం జని ద్వాపాలకుల స్తుతించి
జనమేజయునియాగాయతనంబుకుఁ జనుదెంచి స్వస్తివచనపూర్వకంబుగా నిట్లు ప్రస్తు
తించె. 348

మ. కురుదేశంబుఁకు నిర్విభూషుఁడ నై ♦ ఘోరారిమధ్యే భకే
సరి నై సాంపినసింహసన్నిభుఁడ నై ♦ స్వర్గాపగాసూతికిఁ
నుభరాశ్మిలకు సనూనుఁడవు నై ♦ వర్ధిల్లుచుం బొల్చునో
సురనాథప్రతిమాంనై భన భవ ♦ త్పోమంబు నామాస్యమే. 349

లయగ్రాహి. స్వాజ్ఞుఁడు సుయజ్ఞసృపు ♦ యజ్ఞమును దాశరథి
యజ్ఞమును నైశ్రవణు ♦ యజ్ఞమును మేఘో
యజ్ఞమును వ్యాసమును ♦ యజ్ఞమును చంద్రిమును
యజ్ఞమును నైషధుని ♦ యజ్ఞమును నాహరా
డ్యజ్ఞమును భాశ్వరు ♦ యజ్ఞమును గేశవుని
యజ్ఞమును భృగ్వజుని ♦ యజ్ఞమును శ్రాద్ధే
డ్యజ్ఞమును నాసగిరు ♦ యజ్ఞమును సదయున
యజ్ఞమునఁ బోల్చెనరు ♦ యజ్ఞభుజు లెల్లఁ. 350

శా. సాక్షాద్విష్ణుఁ డనంగఁ బ్రోడి జగ ♦ త్సంభావనీయప్రభ
లక్ష్మీపం దగుబాదరాయణుఁడు లీ ♦ లం దా నుపద్రష్టయై

రథ్యాభారముఁ బూని నీమఖమునం ♦ బ్రత్యక్షమై యుండె నీ
వీక్షింపన్ రఘురాముఁ బోలుదువు లో ♦ కై కప్రభావోదయా. 351

ఉ. నీ వొనరించుయజ్ఞముల ♦ నిచ్చలు హవ్యము లిప్పదక్షిణల్
సావకసాక్షి గా నొసఁగఁ ♦ బట్టుచు నేల్పులు నేలవేల్పులున్
లావుగ నీమనోరథము ♦ లన్ ఫలియింపఁగఁ జేయుమంద్రు నీ
వే వసుధన్ సురేశ్వరుఁడ ♦ వెన్నఁగ లేరు భవాదృశుల్ సృపుల్. 352

సీ. పార్థివోత్తమ నీప్ర ♦ భావము మాంధాతృ, ననుమతీశ్వరుప్రభా ♦ వమును బోలు
ఖ్యాతినాథ నీవృష్ణ ♦ వ్రతము ముండాకేసి, నందనుప్రతమును ♦ గింది వచ్చు
రాజాధిరాజ నీ ♦ తేజోధికి మ్మహా, స్యరునితేజమునకు ♦ సాటి యగును
ధరణీశ నీప్రభు ♦ త్వమహత్త్వము సహస్రా, క్షయనుప్రభుత్వంబు ♦ నకు నగుఁ గాన

తే. ధర్మ్మనిం బోలుదువు నీవు ♦ ధర్మ్మమునను, వనుపులం బోలుదుపు నీవు ♦ వాసవునిమిం
గృష్ణునిం బోలుదువు నీవు ♦ కీర్తి గరిమ, రాజమాత్రుండనా నీవు ♦ రాజరాజ. 353

వ. అని యనుచా వచనంబులం బ్రస్తుతించిన నంతయుం బ్రీతుం డగుచు నసురు జయుండు సరిసన్నుం డయి ఋత్విజులచేతకు మొగంబై. 354

క. బాలుం డయ్యును వృద్ధుని, పోలిక నీవిచరిసుతుండ ♦ పూర్ణప్రజ్ఞా
శీలము మదిఁ గరంచెను, వాలాయం బితని కిత్తు ♦ నా నే డైనన్. 355

చ. అనిన సదస్యు లెట్లని ర ♦ హస్యతేజ యుతంపు బాలుఁ డ
య్యును స్థవిరుండు పోలెఁ గడు ♦ నున్నతుఁ డై వెలుఁగొందు మున్నటా
డనితెరిలబ్ధతేజముల ♦ నర్భుఁడు నివులు స్వరంబులం
గొనఁగ సమగ్రుఁడై విబుధ ♦ కుంజరుఁ డన్న మహామహిప్రస్తుఁడై. 356

క. స్వస్తి నవోముఖితుఁ డగు, నాస్తికుని నాచి యనిదెము ♦ నిర్భరమం
నిస్తుల మగునవ మేధ, బ్రస్తుతిముగ నత్తు నిమిగ ♦ నలయుం బ్రియముల్. 357

శా. ఆలో నాహూతా వచించుఁ దక్షకుఁడు రా ♦ డయ్యెన్ సుపర్వేష్ట నై
కా లూఁడెం దినమందు వాఁ డిలకు రా ♦ నిం బయఁడో నన్నవం
బీలో నాఁగెము నా సరేంద్రు డను వే ♦ పిరా యింద్రు డాజాల్మునిన్
బాలింపఁ సమకట్టె నా మఱియు నా ♦ పట్వీంబు గావింపఁగా. 358

మ. మనకుం దక్షకుఁ డొక్క డేడ పగతుం డై ♦ మా తోడ్డి ము న్నెగ్గొ
ర్చినవాఁ డాతని మంత్రశక్తికలిమిఁ ♦ శీసుత్రిబు కప్పింపుఁ డీ
ర్ష్యనిధోఁ గూడ సతండు దుష్టుఁడను నం ♦ దుం దాపు దా నిచ్చ సం
చని మీపల్కుట శిష్ట కర్తృ డనుచుఁ ♦ స్వాంతంబునం దెంచెదిన్. 359

మ. అనిరక్తాహ్వానసహేంద్రతక్షకముగా ♦ నాహ్వానమంత్రం బొగిన్
ఘనతేజఃప్రథితప్రభావమున నా ♦ కర్షించి ఘర్షించుచు
న్వినియోగించిన నింద్రుఁ డాసనముతో ♦ విత్రస్తుఁ డై తెక్కుచుం
గొని యేతెంచి దివి న్మేలంగుచుఁ గనుం ♦ గొంచు న్వనం బార్చుఁ డై. 360

తే. తన్నుఁ దక్షకుతోఁ గన్నఁ♦దగులఁబడుము,వడిగి నని పల్కుచును హోమ♦మడరువిధిని
సలుపుచుండఁగ నల లోన ♦ జంకి యురగుఁడు, పుట్టముఁ దక్షకాహిఁ ♦ జుట్టఁ బెట్టె.

మ. లపమాత్రం బట్టు లున్న నక్కఁ గెనప్రోఁ ♦ లా వేది తాను న్మహా
హానసిమాగ్నిని ద్రెళ్ల నో నని మనం ♦ బల్లాడ సుత్రామునిఁ దో
క్కఁ నడిం దక్షకుఁ ద్రోచి తా దివికి నే ♦ ని న్వాఁడు విత్రస్తుఁ డై
నసనిప్రస్తుతులార నీరుఁడ నను ♦ జా కుండ రక్షించెఁ. 362

క. అని వేఁడుచు నగ్నిం బడు, ననుపున నాస్తీకుఁ డాఁగు ♦ మాగను పనుటయుఁ
జనినాథ యని మెసంగుము, మనుపుము సన్నములు నింకి ♦ మఖ ముడిగి వడిన్. 363

మ. అనఁ బాలెగ్గితుఁ డిట్లు నల్కఁ జను మహా ♦ త్మా నీ విటం గోపిన
ఘనధాన్యంబులు వస్తువాహనముఖ ♦ దన్యంబు లే మైన ని
న్నును గా కెంతయు నంతెరిగి ముయం ♦ దుం దత్పరత్వంబు మే
ల్లుఁ గావించెదు సభ్యరిం బుమగఁ జా ♦ ల న్నన్ను మన్నింపుమా. 364

తే. అనుడు నాస్తీకుఁ డిట్లను ♦ మనుజనాథ, నరము లితరమ్ము లెవ్వియు ♦ వలన దీఁ గ
లాడ వేనియు నిమ్ము నా♦యాడిపట్లు, సలుపు టనుసట్టినరి మొంపు♦చాలు నాకు.

వ. అవె నాతల్లినంకి మట్టంబుల క్లేమకరంబు గావున ని ట్లర్థింపుమంటి నని పలుకు
చున్నంత. 366

ఉ. తత్వవిదీశుఁ డాస్తికుఁడు ♦ తక్షకు నాఁగు మటన్న మాత్రఁ గీ
సత్వము వీగి వాఁడు సన ♦ నద్వలసంబుఁ ద్రెళ్ల కుంపటిల్
బుత్విజు లెల్లఁ గాంచి మది ♦ నెంచి మునీంద్ర నరేంద్రుఁ గోడ నీ
సాత్వికమూర్తికి స్వరి మొ ♦ సంగు మితంపు మహాత్ముఁ డాయఁగ. 367

వ. అని పలుకుటయును. 368

చ. విని జనమేజయుం డచటి ♦ విప్రులు చెప్పఁగఁ జేసి తొల్లి యి
చ్చినవరవాక్యముం దలఁచి ♦ చేయున దేమియు లేక వానినిం
గని వరి మిచ్చితిఁ మదిఁ ♦ గా దయిన స్వవనంబు మానితిఁ
మనిచితిఁ దక్షకాద్యహికు ♦ మారుల నింకిట సంచుఁ బల్కుచున్. 369

తే. అవభృథము చేసి యాగం, బవశిష్టము గాక యుండ ♦ నార్యులు మెచ్చ్
సవిశేషభూరిదక్షిణ, లవనీశుం డిచ్చె భూసు ♦ రావళి కెల్లన్. 370

చ. ద్విజులు సదస్యముఖ్యులకు ♦ విత్తము మొత్తము గా నొసంగి యా
సుజనుఁడు లోహితాస్యుఁ డను ♦ సూతునకు స్మృతియుం బ్రసర్పకుల్
పజలకు వేనవేల్ ధరప ♦ రంపరిలు స్మశేభూషణంబులున్
వృజినపరాఙ్ముఖుం డొసఁగి ♦ వేమక నాస్తికు నంపి పుచ్చుచున్. 371

ఆ. రత్నకాంచనాంబ ♦ రంబు లాభరణంబు, లెన్నియే నొసంగి సన్మతించి
ద్విజవరేణ్య నీవు ♦ వెండియు నపు డిప్డు, ప్రీతి రాగ నవధ ♦ రింప వలయు. 372

క. అవలక్ ముఖ్యముగా నే, దవిలి పొనర్పింగ నుంటి ♦ ధరణీంద్రులు మే
లపు నన హాయమేధం బను, సవనం బందులకు రాఁగ ♦ జను నీ కనఘా. 373

వ. అనన నయ్యాస్తికుం డట్ల యగుం గాక యని ప్రీతుండై వెడలి మాహిష్మత్యభిహం
బరిగి తనపోయినచ్చిన వృత్తాంతం బంతయు నెఱిఁగించుటయు వారు నవాలిక్కొతూ
హలాయత్తచిత్తు లై భాగినేయుం జూచి. 374

ఉ. అల్లుఁడ నీకతంబున మ ♦ హామఖవహ్నిముఖాంతరంబునం
ద్రెళ్లక మే మిలం బ్రబుకఁ ♦ దీరి శుభంబులఁ జేరఁ గంటి మీ
వెల్ల విషంబులం దగుము ♦ వెన్నఁగ నీకు వరం బొసంగ మా
యుల్లము వచ్చెఁ గోరుకొను ♦ మోయి కుమారనవేణ్య యిష్టమూ. 375

వ. అనిన నతం డీయాఖ్యానంబు పఠించువారికి సర్పభయాములు లేకుండ నమగ్రి
హింపుఁ డిదియ నాకు వరం బనిన వారును. 376

చ. ఘనుఁడు పరీక్షిదాత్మజుఁడ ♦ ఖంబుఁడ ద్రెళ్లక యుండఁ బామునల
న్మనిచితి మేటి నైనను ♦ మానసమంబుఁ దలంచునట్టిభూ
జనులకు సర్పభీతి యని ♦ శంబును భాయు వరంబు నీకుఁ గా
మునుజుల కిచ్చినారి మిట ♦ మాటలమై మంత్రిము గా నెసంగుతన్. 377

"శ్లో. న వాసన సర్ప భద్రం తే గచ్ఛ సర్ప మహావిష
జనమేజయస్య యజ్ఞాన్తే హ్యాస్తీకవచనం స్మర."

వ. అని యీమంత్రంబు పఠించినవారికి సర్పభయంబు గలుగ నేరదని మఱియు. 378

తే. ఆస్తికునిమాట వినియు న ♦ హంకరించి, తొలఁగ కేసర్పమేనియు ♦ నిలిచి యున్న
దానితలనూఁపయ్యాలై ♦ ధరణిఁద్రెళ్లు, ననుచువరమిచ్చెఁ బాము ల♦య్యాస్తికునకు.

మ. అట్లు సర్పరా జగువాసుకివలన వరంబు వడసి యాస్తీకుఁడు చని గృహస్థుఁడై కాల
క్రమంబునఁ బుత్త్రులం బౌత్త్రులం బడసి పరంధామంబు నొందె నది జరత్కారు

పుత్త్రుం డగు నాస్తీకునిచరిత్రంబు. 380

ఆ. ఇది యెవ్వరేని జదివిన, మదిఁ బొదలఁగ విన్న వారు ♦ మహిఁ సుభయం
బది యెయ్యుఁగాక దురితములం, బిదికిం చిరంజీవు లగుచుఁ ♦ జెలఁగెదరు సిరిఁ. 381

క. అని చెప్పఁ విని శౌనక, మునిముఖ్యులు సూతుఁ జూచి ♦ ముదిఁ మొదఁ బొదలఁ
జనమేజయుఁ డపు డనిచిం, ఘనభారతకథలు వినఁగఁ ♦ గాతుకి మనుజుఁ. 382

ఆశ్వాసాంతము.

మ. తనయుస్థానిఁ గవీంద్రమూర్తినిఁగఁ బి ♦ స్తం బందు నూహింప ఁ
బ్లునిగా నిత్తునిగా గుణోత్తమునిగాఁ ♦ జుట్టంబుగాఁ జూచుచుఁ
నను నెల్లప్పుడుఁ దండ్రినూహిధరణీ ♦ నాథుండు మన్నించుటఁ
నిను సేవింపఁగ సుస్థితిం గలిగి కొం ♦ టిఁ సర్వలోకేశ్వరా. 383

శా. పాల్యోద్యద్బలములంబను స్మృదులభా ♦ స్వత్పల్లవుం బోనిగో
చానన్నంగజాతసైకతవలు ♦ స్థాంబుసం బుండి నే
నేనేర్పఁ భవియించుచు న్నిను మదిఁ ♦ వీక్షించుచు స్నిగ్ధయుఁ
గావింతుం గృతు లెన్నిదేమి నను దయం ♦ గాపాడ సర్వేశ్వరా. 384

గద్యము. ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్త్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునం
దాదిపర్వంబునం దృతీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

బాలాత్రిపురసుందర్యై నమః.

శ్రీకృష్ణభారతము

ఆదిపర్వము – చతుర్థాశ్వాసము.



ముక్తిలసత్కిశోర
సోమార్చితపాదపీఠ ◆ శ్రుతిపారగస్తు
త్యాగాదాంచితహృదయా
స్తోమప్రియ విగతభీతు ◆ సుగుచిమహాపా. 1

భానుప్రకారంభము.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులఁ గిట్లనియె నట్లు జనమేజయుండు సర్పసత్రంబుపకర్మించి చేయుచుం గర్మాంతరంబులఁ బురాతనపుణ్యకథాశ్రవణాసక్తిం దగిలి విద్వద్గోష్ఠి నున్నసమయంబున. 2

సీ. కనియె నేమహితాత్మ ◆ కుని సత్యవతి శక్తి, వరపుత్రుఁ డగుపరా ◆ శరునివలనఁ
జదివె నేమహనీయుఁ ◆ డుదయించినంతనే, పరఁగి యై సాంగవే ◆ దంబు లెల్లఁ
గలిగించె నేమును ◆ తిలకుండు శంతను, సంతతి నెసఁగింప ◆ సత్యవతుల
రచియించె నేకవి ◆ రాజు పురాణముల్, మించి జగం బుద్ధ ◆ రించుబుద్ధి

తే. వఱలె నేయతి లోకైక ◆ వంద్యుఁడగుచు, నతఁడుసత్యవ్రతుఁడుబాద ◆ రాయణుండు
వచ్చె శిష్యసమేతుఁడై ◆ సచ్చరిత్రుఁడు, డయినజనమేజయుఁడు వ్రేల్చు ◆ పట్టియెడకు. 3

వ. అట్లు వచ్చువాని కఖలబుల్విగ్రహపరివృతుం డగుజనమేజయుం డెదురు వోయి తోడితెచ్చి బృహస్పతి నింద్రుండుంబలె నాబుధి నావాహనాసనవిన్యాసనార్ఘ్యపాద్యాదివిధుల నభ్యర్చించి వినయవిశ్రమితోత్తమాంగుండై యిట్లనియె. 4

ఉ. భారతవంశభూషణులు ◆ పాండుకుమారులు ధార్తరాష్ట్రులున్
వారికి భేదకారణ మ ◆ వారిగఁ బుట్టి పరాక్రమంబునం
బోరి సమస్తలోకమును ◆ బోకడఁ బెట్టిరి భీష్మముఖ్యులున్
మీరలు నుండ నిట్లు మితి ◆ మీఱుటకుం గతి మేమి చెప్పుఁడీ. 5

వ. అని యిట్లు మహా భారతకథాశ్రవణకుతూహలాయత్తచిత్తుం డై విన్నవించినం గరుణించి కృష్ణద్వైపాయనుండు వైశంపాయనుం జూచి భారతాఖ్యానం బంతయు నాద్యంతంబుగా నాచెప్పినయప్పన నితనికిం జెప్పు మని నియోగించుటయు నతండును. 6

క. వేదవ్యాసమహాముని, కాదిం దండప్రణామ ♦ మర్పించి మునీ
ట్వోదితుఁ డై మోదితుఁ డై, వేదంబును బోనిదాని ♦ విధమి ట్లనియెన్. 7

ఉ. ఘను లాపాండవధార్తరాష్ట్రులకు లో ♦ కవ్యాప్తభేదంబు లా
ధనలోభంబున రాజ్యకాంక్ష మెయి జూ ♦ డం బయ్యె నద్దానిచే
వనవాసంబు ఘటిల్లెఁ బాండవుల కా ♦ పై వారి కాలంబు న
చ్చెను సత్సర్వము ప్రస్తుతింపఁ బడియెన్ ♦ శ్రీభారతాఖ్యాన మై. 8

భారతకథాసంగ్రహము.

సీ. పాండుభూపతి తొల్లి ♦ ప్రవ్రజితుం డయి, తనయులఁ గని కాసఁ ♦ దనుపు విడిచె
మునులు పాండవులను ♦ బురమునకుఁ దెచ్చి, ధృతరాష్ట్రునకు నివే ♦ దించి చనిరి
వేదమునఁ ధను ♦ ర్వేదమునఁ వారు, విద్వాంసులై జగ ♦ ద్వేద్యు లయిరి
ధార్తరాష్ట్రులు పాండు ♦ తనయులకభ్రికి, సైపఁ కీర్ష్యాకుల ♦ స్వాంతు లైరి

ఆ. తొడరి కర్ణశకుని ♦ దుశ్శాసనాదుల, దుష్టబోధఁ జేసి ♦ దుష్టుఁ డాసు
యోధనుండు వారి ♦ కుజుక యెగ్గులు సేసె, రాజ్యలుబ్ధుఁ డగుచు♦ నమ్మ చెడఁగ.

చ. అలసి నదీసమీపమున ♦ యం దొకచో నిదురించుభీమునిం
బాలుపఱి నంటఁ గట్టి జల ♦ పూరమునం బడఁ ద్రోచియుం గుటీ
సిలుగుగఁ గృష్ణసర్పముల ♦ చే గఱపించియు భోజనంబునం
గలిపి విషంబు వెట్టియును ♦ గాఱియ వెట్టిరి వారు చెట్టలై. 10

ఆ. బలము దైవబలము ♦ కలిమి నాభీముండు, ప్రబలవిషముఁ
దినియు నంగసంధు ♦ లనుగోడ్రి తాఁచుల, గములచేతఁ, దట్ట ♦ కొనఁబడియు. 11

తే. ప్రబలి ధృతరాష్ట్రసందనుల్ ♦ పాండవులకుఁ, జేయునపకారములు దుష్ట♦చిత్తునకును
జేయునుపకారములువోలెఁ♦జెన్న దటకిగి,వ్యర్థములయయ్యెనెగిడై న♦బలముకలిమి.

చ. త్రిదివమునందు నుండియును ♦ దేవవిభుం డెటు ప్రాణికోటులం
బాదలఁగఁ జేయునో సుఖము ♦ పొంపిరివోవఁగ నెందు నుండియున్
విదురుఁ డొకండు వారి నటు ♦ వీఁగ కపాయములం దొలంచుచుం
బాదలఁగఁ జేయుచుండె నటఁ ♦ బోలు నుపాయములన్ ఘటించుచున్. 12

మ. *ధృతరాష్ట్రానుమతిన్ సుయోధనుఁడు గుం♦తీపుత్త్రులం గూల్పఁ గా
జతుగేహం బది వారణావతమునన్ ♦ సంధించి బంధుత్వముల్
మతిలోఁ నెంచక వారి నుంచి యట హో ♦ మంబుం బూనర్పంగ ను
న్నతతిన్ దాని నెఱింగి వారు మృలికిన్ ♦ న్గాకుండి రాయుస్సితిన్. 14

ఆ. నడికిఁ జేయిఁ బచ్చు ♦ వడి దరికొలుపంగ, నున్నవానితోడ ♦ మున్న లక్క
యిల్లు గాల్చి భీముఁ ♦ డగ్గి సొరంగంబు, వలనఁ గొంచును వస ♦ వారి నెల్ల. 15

సీ. అన్నదమ్ములఁ దల్లి ♦ నఱుకడ నిడికొని, వడముసిఁ చనుచుఁ గా ♦ ఱడవియందు
ఖలుఁడు హిడింబుఁ డడ్డ ♦ క్రవ్యాదు నడఁగించి, వానిసోదరి హిడిం♦బను వరించి
ఘనుని ఘటోత్కచుం ♦ డనుకుమారునిఁ గని, సతి సుతు విడి చెక్క ♦ చ్రమరిగి
తనవారితో నట ♦ ధరణీసురుఁడుమోలెఁ, దనరి ఒకపుం జంపె ♦ వనులఁ గాచె

ఆ. నంత ద్రౌపదీస్వ ♦ యంవరం బని విని, వడుగు లల్లు వాగు ♦ నడచి ద్రుపదు
పురికిఁ బోయి యచట ♦ భూసురావలితోడఁ, గలసి నిస్మహింబుఁ♦గాంచి రపుడు. 16

ఉ. ఎచ్చట నెవ్వరుం గొనయ ♦ మెక్కిడఁ జాలనినిల్లు వంచి పి
వ్వచ్చుఁడు పంచబాణము ల ♦ వారణలీల నిడ్చి సై ఁ గినఁ
నచ్చెరుమత్స్యయంత్రమును ♦ ఎనక్కలు సేసి జయించి చాపలన్
జెచ్చిన పేర్మి ద్రౌపదిని ♦ వే కొనివచ్చి రమోసంగఁ దల్లికిన్. 17

వ. తల్లియుం దాని నేవు రనుభవించుఁ డనుటంజేసి నాండవు లగ్గతుం ద్రౌపదిం బెం
ప్లియాడి కాంపిల్యపురంబున నొక్కసంవత్సరం బుండి ధృతరాష్ట్రానుమతింబునఁ
దమ్ముఁ దోడ్కానిపో నచ్చినవిదురునితో హస్తినాపురం బరిగి తండ్రిచే నర్ధరా
జ్యంబు విడసి ఖాండవప్రస్థంబు రాజధానిఁ గాఁ గొని యటఁ బెక్కువత్సరంబులు
రాజ్యం బేలుసప్పు డడ్డనుండు తీర్థయాత్రలు సేవింపుచు ద్వారకకుం బోయి
బలభద్రానుజుం డెఱుంగ సుభద్రం దెచ్చి పెండ్లియాడి యభిమన్యుం డనునీతండ్రి
తండ్రిం గనియె సతండును. 18

మ. ‡పతియాజ్ఞేయములయ్యెనాఁ డయినయ ♦ భ్యాన్యుఁడం దొక్కఁ డా
ముదయాస్కుండన మండి యెయ్దక్కవశం ♦ బా ద్రౌపదిం జేదించి భీ
ప్రపరుఁడై శత్రుల నూఁచకోతలుగఁ నెఁ ♦ పం గోని వేవేలఁ ద
త్పదమందుం బనహించఁ జేసెఁ గరులీఁ ♦ దం జాలఁ గీలాలముల్. 19

వ. అట్టిపుత్త్రునిఁ బడిసినపుకుహూతపుత్త్రుం డగ్నిభట్టారకునివలన ననశ్వరరథాశ్వం
బులును గాండివంబు నక్షయతూణీరంబులు నుం బడసి ఖాండవవనంబుం బరగ

---

* ఇట హోమము బొనర్చెనఁగా గాల్చిపుచ్చెనని లక్షణార్థము. ‡ ఆభ్యామండము = యుద్ధము.

కామపీతి గావించె నంత. 20

తే. మయుఁడు దివ్యరత్న ♦ మయసభోభవనం బ, పూర్వమున రచించి ♦ పూరువంశ
జుల కొసంగ వారు ♦ తులలేనివైభవ, మునఁ జెలంగి రెల్ల ♦ జనులు మొగడ. 21

వ. ధర్మజుండు భీమసేనునిచే జరాసంధుం జంపించి దిగ్విజయంబు సేసి సార్వభౌముం
డయి రాజసూయాధ్వరంబుఁ గావించె నట్టి పాండవులమహావైభవంబుసకుఁ జా
పోషక దుర్యోధనుండు శకునికైతవంబున మాయాద్యూతంబు గల్పించి పాండవే
యులం బరాజితులం జేసి పదిరేండ్లు వసవాసంబు నెక్కడోఁ డజ్ఞాతవాస
బును గా సమయంబు చేసిన వారును వసం బరిగి యున్నంత. 22

మ. సురరాణ్మంచనుఁ డిగ్రడకీలమున నీ ♦ మం గొల్వ నాతండు స
ద్వరముల్ పాశుపతాస్త్రముఖ్యము లటం ♦ బ్రత్యక్ష మై యిచ్చె న
క్కురుముఖ్యుల్ గొనిపోయి స్వర్గమునకుం ♦ గోర్కి బిడౌజుండునుం
బరమాస్త్రంబు లొసంగెఁ దున్మె నతఁ డో ♦ వ్వం గాలకేయాదులన్. 23

వ. అంతరంబ. 24

సీ. విరటునిపాల న ♦ క్కురువంశశేఖరు, లజ్ఞాతవాసంబు ♦ నధిగమించి
రపుడు మదాంధుఁ డై ♦ కపటద్యూతంబునం బడు, సింహబలుని భీమ♦సేనుఁ డడరఁజెఁ
గురుముఖ్యు లెల్లరు ♦ విరటునిపై దాడి, నచ్చి గోగ్రహములఁ ♦ బట్టుకొనిరి
నపుఁ డుత్తరునిఁ దోడు ♦ నకు సారథిగఁ గట్టి, గోగణంబు మరల్చ్చి ♦ గొట్టి రిపుల

తే. సట్లు పదుమూఁడువర్షము ♦ లార్తిఁ గడపి, వెనుకఁ డమరాజ్యమిమ్మని ♦ వేఁడికొనియు
నీయకుండిన నప్పాండ ♦ వేయు లలిగి, పోరి గెలిచిరి కౌరవ ♦ వీరవరుల. 25

తే. అంత బాఁపెపు లజ్జలచా ♦ జ్యంబు నలి, తురగమేధ మొసర్చి వి ♦ దురుఁడును ధృత
రాష్ట్రుఁడు నగ్నిముఖ్యు లు ♦ ర్వరను విడిచి, స్వర్గ మరిగిన నరగితి ♦ వాయనపల్.

భారతకథామంజరీప్రారంభము

వ. ఇక్కథ యంతయు మహాభారతంబు నాఁ బ్రసిద్ధికెక్కి నని మతీయును. 27

సీ. నాకిసౌధారోహ ♦ ణాకల్పనిపరుఁ, డానంబు శ్రీమహా ♦ భారతంబు
తతపాతకోపపా ♦ తనిపర్వతవ్రాత, వజ్రంబు శ్రీమహా ♦ భారతంబు
ఘనతరధర్మార్థ ♦ కామమోక్షాకర, పరిపూర్ణ శ్రీమహా ♦ భారతంబు
నారకద్వారబం ♦ ధసమర్థవజ్రక, వాటంబు శ్రీమహా ♦ భారతంబు

తే. పరమపదగామిమిత్రంబు ♦ భారతంబు, భక్తివైరాగ్యవరదంబు ♦ భారతంబు
భవ్యవిద్యోపదేశంబు ♦ భారతంబు, బహుసునీయమసారభూతంబు ♦ భారతంబు. 28

ఉ. అట్టిమహాప్రబంధము మ ♦ హోత్కుడు వ్యాసమహర్షి తొల్లి దా
నెట్టియెడం దదేకమతి ♦ నిట్టటు మెట్టక మూఁడువర్షముల్
కట్టడ చేసె శీతనగ ♦ కందరమం దొకలక్షపద్యముల్
వుట్టఁగఁ జేసె నిజ్జగము ♦ పొంచెను దాని వచింతు నిమ్మెయిన్. 29

క, మేరుగిరీంద్రమువ్రాలె, నిన్నిరాకారమ్ములు రత్న ♦ నిధులకు నెల వై
భారత ముఖలార్థంబుల, సారతరం బగుచు వెలసె ♦ సర్వజగములన్. 30

క. ఇంచుం గలధర్మములే, యెందుం గల వింకలేని ♦ నెందును లే వే
సందేహము నెందఁగ వల, దిందే నేదంబు లెల్ల ♦ నిమిడిక నుండెన్. 31

క. భరతకులముఖ్యనృపతుల, చరితలు గీర్తించుకతన ♦ క్రొత్తలమందున్
బరఁగెన్ భారత మన నిది, గురువరుఁ డొనరించె నాకుఁ ♦ గొన ముట్టంగన్. 32

మ. నిరతిం బీయితిహాస మెవ్వఁడు కడు ♦ న్నేమంబునన్ సర్వవా
క్ఛిరతుండై పఠియించునో పరులకు ♦ న్నేరొప్పఁ గాఁ జెప్పునో
వరచిత్తుం డితఁ డెల్లకల్మషముల ♦ న్వర్జించి పుణ్యాత్ముఁడై
ధరణిం బ్రస్తుతి కెక్కుఁ బండితుఁడునై ♦ ధర్మార్థికామంబులన్. 33

సీ. విజిగీషు వగురాజు ♦ విని దీని రిపుల ని, ర్జించి భూచక్రి మా ♦ ర్జించి మించు
సుతుల నర్థించిన ♦ సతి భారతము విని, మించికోమాళ్ళను ♦ గాంచి మించు
నామయుగస్తుఁ డీ ♦ యాగమార్థి మెఱింగి, మించినరోగంబుఁ ♦ జించి మించు
నిఱువేద భక్తితో ♦ నిరత మీశాస్త్రు మా, లించి ధనాఢ్యతఁ ♦ గాంచి మించు

తే. సరయు ధర్మార్థకామమో♦క్షోచితంబు, భారతంబు దీనిని భక్తి♦భరితు లగుచు
వినినవారికిఁ బాపముల్ ♦ వెన నశించుఁ, బుణ్యమునుమించు దేవత్వ♦మునులభించు. 34

వ అనిన విని జనమేజయుండు నైశంపాయనున కి ట్లనియె. 35

తే. వింటి సంక్షేపముగఁ గురు ♦ వీరవరుల, నిస్తులచరిత్రి మెల్ల స ♦ విస్తరముగ
వినఁగఁ గౌతూహలం బయ్యె♦మునివరేణ్య, తెలియ నానతి యీయవే♦లలితఫణితి.

పూరువంశవృత్తాంతసంగ్రహము.

వ.*అని మతీయు మాకుఁ బుట్టినపుట్టలపుట్టిచరిత్ర మెంత విన్ననుం దనివి తీరదు గావున మా పూరువంశవృత్తాంతం బంతయు నాద్యంతంబుగాఁ జెప్పు మనిన వైశంపాయనుం డిట్లనియె నట్టియవ్యక్తం బగుపరబ్రహ్మంబువలన బ్రహ్మదేవుండు పుట్టె నతనికన్నులంగవ వలన మరీచియు సంగుష్మంబువలన దక్షుండునుం బుట్టిరి. మరీచిపుత్త్రుం డగుకశ్యపు

* ఈవాసనములో నుసంక, నుండన, భాస, వాసుదేవ, లోసన నీపేళ్లు నన్నయభట్టారకుని తెలుఁగులో మా తీ మటీయొకవిధముగా నున్నవి. కారణము మృగ్యము.

నికి దక్షపుత్రి యగుదితియందు సూర్యుండు పుట్టె నతనికి వైవస్వతమనువు పుట్టె నతనిపుత్రిక యగునిలకుఁ బురూరవుండు సుతునికి నాయువు సుతనికి నహుషుండు సుత నికి యయాతియుం బుట్టిరి యయాతికి యమఘారుద్రి భృతులు పుట్టిరి. యదువునలసు యావనినంశమును బూరునినలసం బూరుసంశమును సమ్యోబారునకుఁ గౌసల్య యనుదానియందు జనమేజయుండు పుట్టి మూఁడశ్వమేధంబులు నొకవిశ్వజిద్యాగం బుసుం జేసి సుతునికి మగిళ్ళాజనంబని యగుసుగుణయందుఁ బ్రాచీస్వంతుండు పుట్టె సతఁడు దివాకరుం బునరుగుండుపలోమునిజనితం బూర్వదేసు ం జయించె గావు నట్లు పేలునంబట్టె సుతనికి యదుసంశజ యగుసశ్శ్రేయంబు సంయాతి పుట్టె సతనికిఁ ద్రిశంకు లసయ యనుదానియందు హరిహయంగుణి పుట్టె నతనికిఁ గృతివీర్యునిసుతఁ యగుభా నుమతియందు సాస్వీభానుండు పుట్టె సునికిఁ గేకయరాజపుత్రి యగుసుందరియందు జయత్సేసుండు పుట్టెఁ బతనికి విజ్ఞరాజసుతాత్రు దగుసుశ్రేసియందు సహదాచీసుండు పుట్టె సతనికి వైదర్భి యగుమద్రాకయందు రిపుజయుఁ డు పుట్టె సతనికి నాంగియందు మహా భౌముండు పుట్టె సునికి గిరిసుత్తియ యగుసుయజ్ఞ యందు సయుతనాయి పుట్టి పదవేలుసంవత్సరంబు లొగసర్చె సతనికిఁ బృసుశ్రేవునికూఁ తసుభాన యందు సకోస్థసుండు పుట్టె సునికి నిందుమతీరాజపుత్రి యగుసుండువుఁడు దేవాతిథి పుట్టె సతనికి నిర్వృతిరాజక న్య యగుసుమద్రాసయందు బుచుండు పుట్టె సతనికి నదసి దేశరాజసుతాతి యగునవామదేవియందు బుశ్శుండు పుట్టె సతనికిఁ బడుగునిసుతాత్రు దగు జ్వలయ యనుయందు సంయ్యనాటసుండు పుట్టె సతనికి సుసస్వతీనదియందుఁ ద్రిస్సుండు పుట్టె సునికిఁ గాంచనియందు నిసిలుండుపుట్టె సతనికి సంగ్రహియందు దుష్యంతుఁడు పుట్టె సని నికి భగీరథపుత్రి యగులాస్మియందు జనమేజయుఁడు పుట్టె మఱియు నామమ్యాంశ నకు మిత్రసహపుత్రిక యగుసైసిలయందు భూతాసుండుపుట్టె సతనికిఁ గాశీరాజసుతా యగునుగ్రయ మహిషమహిష్యందు పుట్టె సతనికి దాశార్హ్యాసంశజ యగువిజయయందు సుసాహోత్రాసుండు పుట్టె సునికి నిర్వాహసంశజ దైమాసువస్తి యందు హస్తి పుట్టె సతనిచేత హస్తినాపురంబు ప్రశస్తం బయ్యె సతనికిఁ ద్రిసస్తి రాజపుత్రి యగుయశోధయందు విసంకసుండుపుట్టె సునికి నజమీఢపుత్రి యగునుదేవియందు నజమీఢుండు పుట్టె సునికిఁ గైకేయి గాంధా విమిల ముఖ్య యనుభార్యలయందు సెందువేలసున్నారు గురు పుట్టికి ముఖ్యయందుఁ బుట్టినసంవరణునకు సూర్యపుత్రి యగుతపతియందుఁ గు రుండు పుట్టె సతనికి దాశార్హ్యాసంశజ యగుసుధాంగయందు విదూరథుండు పుట్టె సత నికిఁ మాగధి యగుసంప్రియయందు నసశ్వంతుండు పుట్టె సతనికి మాగధి యగునమృ తయందుఁ బ్రతీక్షిత్తు పుట్టె సతనికి బాహ్లకునినుతి యగునుయశయందు భీమసేనుండు

పుట్టె సతనికి కేకయరాజపురోహితుయగుసుకుమారియందుఁ బరిశ్రేష్ఠుండు పుట్టె సతనికిఁ బ్రతీపుండు పుట్టె సతనికి శిబిచక్రవర్తి కూతు లిద్దఱుసుందయందు దేవాపి శంతనులు పుట్టిరందు శంతనునకు గంగాదేవియందు భీష్ముండుపుట్టె సతండు సత్యవతిం దెచ్చి తనతండ్రికిం బెండ్లిచేసెఁ గావ్యయసునాఁడు సత్యవతికిఁ బరాశరునినలనఁ గృష్ణద్వైపాయనుండుపుట్టె మఱియు నాశంతనునకు సత్యవతియందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యులు పుట్టిరి విచిత్రవీర్యకళత్రంబులందు ధృతరాష్ట్రపాండురాజవిదురులు పుట్టిరి ధృతరాష్ట్రునకు గాంధారియందు సుయోధనాదులు నూర్వురు పుట్టిరి పాండురాజునకుఁ గుంతీమాద్రులయందు ధర్మనందనాదులు పుట్టిరి ధర్మభీమార్జునకులజులమూఁడేండ్లు పుట్టిరి వారికి ద్రౌపదియందును సరసురాఁ బ్రతివింధ్యశ్రుతసోము లనుపుత్త్రులు పుట్టిరి మఱియు ధర్మజునిం గై బ్యునికూఁతురగు దేవికయందు యౌధేయుండనుపుట్టె భీమసేనుఁ కుఁ గాశీరాజపుత్రికి యగుబలంధరయందు సర్వతాతుండు పుట్టె సర్జనునకుఁ గృష్ణసోదరి యగుసుభద్రయందు నభిమన్యుండు పుట్టె నకులునకుఁ జేదిరాజసుత యగుకరేణుమతియందు నిరమిత్రుండు పుట్టె సహదేవునకు మద్రరాజపుత్రి యగువిజయయందు సుహోత్రుండు పుట్టెఁ దొలుదొల్త భీమునకు హిడింబయందు ఘటోత్కచుండు పుట్టె సర్జనునకు నాగకన్యయగు నులూపియందు నిరావరణుండును మణిపూరకేశునికూఁతు చిత్రాంగదయందు బభ్రువాహనుండునుం బుట్టి రిట్లు పదుముప్పురగుపాండవపుత్త్రులలోవశకీరుండు డగునభిమన్యునకు విరాటపుత్త్రి యగునుత్తరియందు మితాత్ముండ్రి పరిక్షీణుండు పుట్టె నశ్వత్థామాస్త్రనిహతుండై మృతుండు పుట్టినవాని శ్రీకృష్ణుండు బ్రదికించెఁ గులము పరిక్షీణ మయినవెనుకఁ బుట్టినవాఁడు గాపున నతని కాపేరు సుభద్ర పెట్టె నాపరీక్షితునకు భద్రావతియందు జనమేజయుండు నాఁ బడునీవు పుట్టితివి నీకుఁ గాశీరాజపుత్రి యగువపుష్టమయందు శతానీకశంఖకర్ణులు పుట్టి యుండిరి శతానీకునకు విదేహరాజపుత్రికి యగునై దేహీయందు నశ్వమేధదత్తుండు పుట్టియున్నవాఁ డిది మీవంశవృత్తాంతసంగ్రహమిది యంతయు ననేకేతిహాస సంయుతం బై మహాభారతం బయ్యె నేతన్మహాప్రబంధంబునకు ముందు మంగళాచరణంబు గా భారతవంశవివర్ధనుండును భారతగ్రంథకర్తయు నగువ్యాసభట్టారకునిజన్మప్రకారం బభివర్ణించెద నాలకింపుము. 37

ఉపరిచరోపాఖ్యానప్రారంభము.

చ. ఉపరిచరుండు నాఁగ నృపుఁ డొక్కఁడు డిమ్మహి ధర్మనిత్యుఁ డై
యపగతదోషుఁ డై శుచియు నై నిగమంబు లెఱింగి మున్ను దా

నెపుడు ధృతవ్రతుం డయి సు ♦ రేంద్రునిపంపునఁ జేసి రమ్యమై
యపచిత మైనచేదివిష ♦ యంబును జేకొని యేలె మేలుగన్. 38

క. పౌరవకులనందనుఁ డగు, నారాజేంద్రుండు వేట ♦ లాడెడునిచ్చ
గూరినమనమునఁ దిరుగుచు, భూరాజ్యం బేలెఁ దొల్లి ♦ బుధు లగ్గింపన్. 39

మ. వసురా జాతఁడు పెద్దకాలము మహిం ♦ బాలించి నిర్వేద మిం
పెసఁగం గానఁ దపించుచుండ విని దే ♦ వేంద్రుండు చింతించి లో
నసమానేంద్రపదంబు నొందు నని తా ♦ నచ్చోటఁ బ్రత్యక్ష మై
పొసఁగన్ సఖ్యము చేసి నిల్వఁగ దపం ♦ బుం బల్కి నేర్పొప్పఁగన్. 40

చ. నరవర నీవు ధర్మ్మము ని ♦ వారతము న్విడకుండ భూప్రజం
గరుణ బలిర్పి నేలుకొనఁ ♦ గాఁ దగు ధర్మ్మమునం జుమీ జగం
బరుదుగ నిల్చి యుండు విను ♦ మట్లు ప్రవర్తిలఁ జేయురాజు సు
స్థిరుఁ డయి పుణ్యలోకములఁ ♦ జెంది సుఖించెడునం చెఱుంగుమా. 41

చ. తనయులు లేక నీ విటు లు ♦ దారతిపం బొనరింపఁ బూన భూ
వనిత నిరీశ్వరత్వమున ♦ వాసి దొఱంగెడు వర్ణసంకరం
బును మఱి ధర్మ్మలోపమును ♦ బుట్టెడుఁ గావున స్వర్గమందు నే
నును బలె ధాత్రి నీవును ఘ ♦ నుండవ యై విభుతం గాంఁ దగున్. 42

ఉ. మిత్రమ వైతి మాకు దుర ♦ మిత్రనిబర్హ్మానక్షత్త్ర యీ
ధాత్రియె కామధేను వగు ♦ దానిపొదుం గగుఁ జేదిదేశ మా
క్షేత్రము సారవత్తర మ ♦ శేషవిశేషవిరాజితంబు వ
స్తుత్రయసాధనంబు విస ♦ ర్దనధాన్యసమృద్ధ మెన్నఁగన్. 43

సీ. సకలసంపదలకు ♦ సదనమై, సుఖమై తృణజలకాష్ఠ ♦ మృద్ధి గలిగి
చేదిదేశము జగ ♦ జ్జేగీయమానమై, దుర్భిక్షరహితమై ♦ తోఁచు నెపుడు
ధర్మ్మతత్పరు లయి ♦ తద్దేశవాసులు, సత్యంబు దప్పని ♦ సరణి నుండ్రు
పితలతోఁ గ హించి ♦ సుతులు దాయవిభాగ, మును జేసికొనరుష ♦ క్తిని భజింత్రు

తే. కాఁడిగట్టరు చిక్కనఁ ♦ గాని కొంత, ముదిసినం గాని యెద్దులఁ ♦ బుష్టిగూర్తు
రీ వెఱుంగనివిషయ మెం ♦ దేని లేదు, చేదివిషయంబునఁ దీవు ♦ స్థిరుఁడ వగుము.

వ. అని దేవేంద్రుం డతని కొక్కదివ్యస్ఫాటికవిమానంబును నింద్రమాల యనునమ్లాన
కమలమాలయు నిష్టప్రద మ్మగువేణుయష్టియు నెసంగి వెండియు. 45

తే. ఆకసంబునఁ దిరుగంగ ♦ నగువిమాన, మునను సుమమాలఁ దాల్చిన ♦ నని శరములు
గాఁడవు జయం బగుఁ యష్టి ♦ గాచు శిష్టజనుల నిష్టము లొడఁగూర్చు ♦ మనుజనాథ.

వ. అని మఱియును. 47

క. ఓవసురాజా నీ వీక, నీవసురాజితవిమాన ◆ మెక్కి ముదమునఁ
మావీటికి మావీటికి, నేవేళఁ రాకపోక ◆ లెసఁగింపు మగుఁ. 48

చ. మనుజుల కేఁ కొట్టివి వి ◆ మానము లెప్పుడు లేవు నీవు మా
కెసఁ యగుపట్టివాఁడ వగు ◆ మొన్ని యొసంగితి దీని దీనిపైఁ
జని విబుధత్వ మేర్పడ నె ◆ సంగుము యష్టియు నిష్టముల్ పొన
ర్చును సుమనూల శత్రుజయ ◆ సూచక మయ్యెడుఁ గాత మియ్యెడఁ. 49

సీ. అని యింద్రుఁ డరిగిన ◆ సతఁడు క్రమ్మఱఁ జేది, పురమేగి ప్రజ నేలు ◆ గరిమ నుండి
సురయూపముఁ దా ను ◆ పరిలోకచరుఁ డౌట, నుపరిచరుం డను ◆ నామ నొంది
రాజులం గూడి యిం ◆ ద్రప్రీతిగా నున్న, వసు యష్టికిఁ బొనర్చి ◆ ప్రతిభ నిట్లు
ప్రతినర్ష మింద్రోక్త ◆ నము నేయు చేపురఁ, గులకర్త లం బుత్రి ◆ కలను గాంచి

తే. యమబృహద్రథమఁ శివాహ ◆ నాకులై న, వారి వేర్వేఱ దేశాధి ◆ పతులు గాఁగ
నిలిపి రాజ్యాభిషేకంబు ◆ నలిపి తాను, రాజ్య మేలుచు నుండె సం◆పూజ్యముగను.

ఆ. నాటఁగోలె మహేశ్వరప్రీతిఁ లిం ◆ ద్రప్రీతిగా నున్నవాఁ
బోఁటఁబొ బొనరించుచుండ్రు విభవం ◆ బెంతేనియుం గ్రాల సం
క్లోఁటఁబొ బొనరించు దాఁ విజయం ◆ బిష్టార్థసంసిద్ధియుం
జాటింపంబడుఁ గీర్తి యు న్నిరియును ◆ నైశ్వర్యంబునుం గల్గెడుఁ. 51

వ. అది ప్రదేశం బనునింద్రోత్సవంబు ప్రతిసంవత్సరాంతరంబునఁ బ్రవేశకాలత్రిప్ర
మాణంబు గలవేణుయష్టికిం బూజించి మహోత్సవంబు గావింతు రన్వితా ఁ జెట్టి
దనిఁ. 52

ఉ. పూజ యొనర్చి యష్టికిఁ ప ◆ భూతవిలాసముతోడ నట్లట
న్రాజులు నాఁడు పుచ్చి మఱు ◆ నాఁ డలకోలను బాలచండలల్
రాజితవస్త్రభూషణు ◆ రరపరులం గియిసేసి మంగళ
శ్రీజయవాద్యఘోషముల ◆ చేరిక బోరుకొనంఁ జేయుచుఁ. 53

వ. భూసురకృతస్వస్తిపుణ్యాహవాచనంబు లెసఁగ దానం బను క్రియ పటుసంపుఁ గాంతి
మహామహం బొనరింతు రపుడు వాసపుండు హంససూపంబున నచ్చి రాజులచే
సర్చింపంబడి వారికి వసురాజుసనంబోలె నై శ్వర్యం బొసంగుమండు భూసురసమూ
రాధనంబు నొనరించి మెనుక పౌరుహూతాదిపక్రియాసపరిణతు లై రాజు లెల్ల
నానావిధాలంకారాలంకృతు లై వేడుకమెయి నాడుచుం బాడుచుం బ మోత్సవం
బునం బ్రవర్తింతు ర ట్లింద్రపూజాప్రభావంబునఁ జేసి ప్రబలుం డయిసయుపరిచరుండు
బృహద్రథ ప్రత్యగ్రహ కుశాంబ మావేల్ల యసుప్ర లనుతనయోన్నతపుత్త్రులను వేఱు

వేఱ నంశకర్త లై మగధకుశాంబప్రత్యగ్రహాదిస్వస్వనామాంకితదేశంబులం బరిపాలింపఁ; దాను జేదిదేశంబు పరిపాలించుచు ననేకయజ్ఞంబులు గావించి భూమండలం బెల్లఁ డెల్లంబుగా నేలుచుఁ గామచారియు నింద్రాప్యపరిస్పందవ్యమానుండు నింద్రప్రియుండు, నై యుండె నంత నయ్యుపరిచరుం డొక్కనాఁడు పుత్రోత్పత్తిం బుహ్వించి

తే. శుక్తిమతి యనుపురిఁ జూచి చూచి కామి, మోహితుం డయి సఁడు లాహలాద్రిఁ
గాలిసోటం మిగిలి తి తెఱఁగులమందు, ముప్పు దోలఁగించుటను నది స్వస్థుఁ డాంచె.

వ. అట్లు నిక్షిప్తంబయిన శుక్తిమతి చేతిసయుక్తం డగుకోలాహలుచే సమాక్రాంతుండయిన గర్భవతి యై యొక్కకొమరు నొక్కకూఁతుం గని వారిని బృహద్రథుకుఁ గామునకు నిచ్చుటయును. 56

ఉపరిచరుండు గిరికం దెండ్లియాడుట.

క. గిరికని నదికని బొడమిరి, గిరికయు వసుమండు తెఱఁగు గిరి నది రా
గిరిక నదిగా ననుపమ, నరసేనాపతిఁ గొనియె నసురా జంతన్. 57

చ. గిరికయుఁ గామపాలా మృతిఁ గని రజస్వల యై జలంబులా
డి వసుఁ గొప్పు మ్రుచ్చిం పి డిందితమిగ లొనికోర్కి యై నసురా
వాచమునం డుండె నగ్నిశుభ వాఁడుగుం చిత్రదేవతల్ మురం
బరుగి నంబు వోమ్ము వస్త్రగ యాస్థిము నీ నని చూ నెట్టుకొన్. 58

చ. ధరణిపుఁ డానియోగమును ధాటుఁ గి లేక సతి స్మరించుచుఁ
నసారుకోధితం బగుస నంబుకుం జని వేరుట్టామని
స్వజులెమ్మనున్నసూర్యకుల వి నంబమ్రోకలకాకలీధ్వనిన్
మరుదొంచాఁ కిగ్గమును మాఁ స్పుడే చిత్తము తత్తఱింపఁగన్. 59

చ. చిలుకిలపల్కు కోయిలల చిక్కనికూతలకుల్కు తేటిదా
టులమునుఁబాలతెమ్మెమి గి హుంగడు నెల్లడ నిండఁ బాటలా
దులఁ గి కొప్పి నైత్రపెథ తుల్యగుణం బగుసవ్వనంబునుం
బొలుచుఁ గోకభూరుహము పొంత నృపాలుఁడు సంచలించుచున్. 60

క. కమ్మనిలతాంతవాసన, లమ్మొయిఁ బవనుండు తెచ్చి యర్పించుట యున్
నెమ్మది నెమ్మది చొఁ నసుఁ, డమ్మహి సలుగడలు మెట్టె నతినఁ దలఁచుచున్. 61

చ. కులుకుమిటారిబిబ్బిచను గుబ్బలిదోయిబెడంగు పొంగునుం
బలుకులముద్దు సోయగపుఁ బద్దు నెడంపకిఱుంపపొందమును
దలఁపుల రా దమిం దగిలి తాలిమిఁ దూల విశాల సోలి లో
గలఁగి వసుండు మెట్టునెడఁ గల్గెను వానికిఁ దేడ మీఁగుటల్. 62

చ. స్ఖలిత మమోఘమీర్య మది ♦ గైకొని యొక్కపూటలంబుక్
బాలుపుగ సంగ్రహించి తను ♦ పొంత మెలంగెడునొక్కడేగతో
జెలిమి ఘటించి నీడ నను ♦ చెల్వకు ని మ్మని దానికాళ్లలో
మెలపున నాఁడ గొంచము ని ది ♦ మిన్నులు ముట్టి గమించె గ్రిన్నఁక. 63

తే. గగనమున నట్లు సఁజెచెమ♦ఖగము గాంచి, యంస్రులక్ క్రేలుఁ బోట్లు♦మామిష మని
దారి ఖగి మొంపు దానిని♦చాఁకె దాఁకి, సిప్ప డాఁకొంఁ గొని గడు♦నాల మయ్యె. 64

సీ. పటుతాక్ష్యసుఁడవా ♦ ర్భటిఁ బ్రతిఘటియింపఁ, జొక్కలుక్ తొక్కలు ♦ నొక్క నొక్క-
క్రొండపైఁ బై నుండి♦ గొండఁ మూలిఁ బోల్కి, మొమ్ములిక్ మొమ్ములు♦గ్రమ్మ గ్రమ్మి
పెనువెట్టి వేయుం ♦ ల్పీటసగ్గంబు నాఁ, గాన్పించుం గాన్పించు ♦ నట్టి నట్టి
దండిజోదుల గుబె ♦ లొండొంటిఁ బఱిట్లు,ముక్కలుక్ ముక్కలు ♦ వాడిచి వాడిచి

తే. తెగక సవ్యాపసవ్యము♦ లిటిగి లిటిగి, పైఁ గ్రిందఁ బేరములు♦ చాఁ పాఁటి
జెట్టిమల్లులనిశీ బోఁదఁబట్ట లఘుఁ,మాటిమాటి కార్పులు చెవుల్♦ బాఁగు నిట్ట. 65

సప్తమాశ్వాసము

వ. అట్లు మహాయుద్ధంబు సేయుసమయంబు. 66

తే. పెఱఁగువాఁ బర్ణపులముని, స్సిగ వసుమీర్యంబు వాఁ ♦ చెవరి యయ్యు నాఁ
ఘనవాయునశేతఁ బఱిఁ, గొని దానిఁ బ్రియాగ మిఁ నొ ♦ కొంఁ బ్రాఁ నెఱఁతఁ. 67

వ. దానంజేసి దానిక గర్భంబై పరమాసంబు లయిన్నీకు జాలరులు చచ్చి సలఁ బ్రాఁ నిదానిం బట్టి పోట్ల విప్పుడు నం దొక్క కొడుకు నొక్క కూఁతు నుండఁ గని యమం బున నెఱిఁగంది వారిం దెచ్చి నమ్మసాలున కచ్చి రంత నద్దేవుఁడు ప్రాఁ మ్మాఁ గాపం బుడ నవు కయిచీమునుహాఁబు విడిచి యద్రిక యనుఁచ్చు యయు వీడగన్నని లోకంబునకుఁ డెచ్చెరఁ జనియె నంత. 68

చ. కొమరుఁడు మత్స్యదేశము ♦ కిం బ్రిభుఁ డై తగి మత్స్యరాజు నా
గొమరితిఁ జేదిభూవిభుఁడు ♦ గొన్నదినంబులు పెంచి మిత్రుఁడు
త్తముఁ డగుదాశరాజు కిఁ ♦ దాఁతలి నిచ్చెను దా నపుత్రతా
ఘను చెఱఁ బాపుగొ మ్మనుచుఁ ♦ గై కొని పెంచె నతండు పుత్రిక. 69

ఉ. ఆయమ దాశరాజుకడ ♦ నాత్మజయట్టిద యై పెరుఁగుచుఁ
నాయము వేమ్మి సత్యవతి ♦ నా జనిపెంపున మత్స్యగంధి నా
సోయగ మంది ధూమవతి ♦ నొప్పఁడ నప్పుడు తండ్రిపంపు
న్యాయక చేయుచుండె యను ♦ నాఁదిరేవున నోడఁ ద్రిప్పుటల్. 70

సీ. నుడిగాలి గొట్టువోఁ ♦ జుక్కాని బిగియించి, గాలివాటుగఁ జూప ♦ వ్రేలఁ గట్టి
కడల నండిన వోట ♦ గడ చేసి నడిపించి, లోతుసీటను దెమ్ము ♦ లోఁచి త్రిప్పి
యేటవాలోర్మిగా ♦ నేగఁ గలము నిల్పి, యెడగాలిరెవ్వ రా ♦ నీలఁ గొట్టి
యసువై నయెడఁ గట్టి ♦ యంత్రచక్రము త్రిప్పి, భంగిపా టన్న వో ♦ లంగ రేసి

తే. సంతతము రాకపోకలు ♦ సలుపునట్టి, పెరుస నానది చాటించి ♦ గరిమ నావ
నడిపుచుండెడు విడువ క ♦ ప్పడఁతిమిన్న, దాశరాజానుమతి ధర్మ్మ ♦ తిత్పరతను. 71

వ. అయ్యవసరంబున. 72

పరాశరుఁడు మత్స్యగంధిని వరించుట.

క. పరమవిబోధనుఁడు పరా, శరుఁ డమునిఁ తీర్థయాత్ర ♦ సనువా డవ్వో
సరుఁ డొంచి యోడ రేవున, బరికించెఁ మత్స్యగంధి ♦ మనుగుణకంధిఁ. 73

సీ. తొగలరాయని గేరు ♦ నగవిమాఱునిద్దంపు, ముద్దు గుల్కెడుఁ గాఁగు ♦ మోముదానిఁ
జిగురుఁగై దువ్వజోదు ♦ నిడ మేనువడి నూఁది, సొగసు లీనెడు వాలుఁ ♦ జూపుదానిఁ
దొలుకారుమెఱుఁగుఁదీఁ ♦ గలసారు నగఁ జాలు, మిసిమినిగ్గులుదేరు ♦ నేనిదానిఁ
జిలుకలగిమిఁ దోలి ♦ వలపులఁ దమి నేలు, జిలిబిలిపలుకుల ♦ కులుకుదానిఁ

తే. బిలుఁగుఁబుట్టంబు గట్టిన ♦ పొలుపుదాని, నడుము వసియూడి గడవేయు ♦ వడువుదాని
సత్యవతిఁ గాంచి మోహించి ♦ సంభ్రమించి, పూవిలుతుబారి కగ్గమై ♦ మునినరుండుం

వ. ఆమెతోడ నయోధ్యకు పోవుచు. 75

సీ. పరుసలో నక్షత్రి ♦ పొరిబొరిఁ జెలిఁ జూచు, చూచి చూడనియట్లు ♦ చోట్లు చూచుఁ
గనుమూసి నసఁబోడి ♦ మనములోఁ దలపోయు, దలపోత లుడిగిన ♦ తపసియట్లు
బిగియుఁ గౌగిటఁజేర్చు ♦ బెరిమ నువ్విళ్లూరు, వెడఁగుఁజెయ్యు లటుంచు ♦ విశదపడఁగఁ
జూపుచూ పేకమై ♦ చొప్పడఁ దమకించు, నై క్యానుసంధాన ♦ మయియట్లు

తే. పలుకరింపఁగి వాతెఱ ♦ బెలుచఁ గదుపు, నోటిపలు కాలకింపంగ ♦ నోరు దెఱచు
నీవిమోహమె మోక్షమ ♦ నెఱిఁ నెఱుఁగు, నాశరము నామెఁ గవయఁ బ ♦ రాశరుండు.

మ. కనులుం గాంపులు లేక సౌఖ్యమునకుం ♦ గానట్టికష్టాత్ముఁడున్
దనుమం జాలుమహోధిఁ గుందెడుఖలుం ♦ డుం గాటకిం గాళ్లు సా
చినవృద్ధుండు నిఁ కెట్టిహీనుఁడయినన్ ♦ స్త్రీ యన్నశబ్దం బొగిన్
వినుపింపంబడి సంతమాత్రమననే ♦ విభ్రాంతుఁడై క్రాఁగెడున్. 77

తే. శాంతులై జితేంద్రియులై వి ♦ చారమూరు, లయి పయిం బుట్ట లారింగ ♦ సధికతపము
నేయుమునులైన జెలి దార ♦ సించెనేని, గలఁగరే కాముశక్తి ♦ గలదె కొఱత. 78

చ. అని యిట్లు లమ్మునీశ్వరునకు ♦ లాభరణంబు సరాశరుండు నె
మ్మి♦మునం శంకయుం ద్రపయు ♦ మాని మనోజజలేజసాయక
ప్రణిహతచిత్తుఁడై ♦ తెలిసె ♦ భామినికెం గలమాట నెట్టి నా
గరఁబడుమిం గపంబడి వి ♦ కారవనంబునఁ దెల్వఁ దల్వసెక్. 79

వ. మున్నగంధియు సమ్మహాత్మునికామవిచారం దెలిసి యిట్లనియె. 80

ఉ. జాలరిదాఁడ బుట్టి పలు ♦ చం పలివర్ప్రలచాటుకన్నె నై
నీలపులం గిసు స్వలయ ♦ నీయెడ నూఁతఁ బుట్టు లుట్టి గా
కేల వివాహ ♦ క గిడియ ♦ నిరసకు చూతురు కిల్బిషాత్మికా
ప్రీతెఱఁ నింక నప్పు డదు ♦ ఎఱుకుల్ నెఱలింతు రిట్లగొన్క. 81

వ. అనినం బరాశరుం డామెకిట్లనియె. 82

క. జాలరిచాఁపు గా వీ, యోలలితాంగీ యెఱుఁగుగా ♦ నీ నిజ్మా
బే లని నెఱుఁగఁ జాలితిఁ, గోలిది నసుకాశకన్న ♦ పుత్రిసి నీవనే. 83

వ. నీపూర్వవృత్తాంతంబుమం బెప్పుడు మిము మయ్యులు వంటు నేసు బుద్ధిమ్మో లనుఁగ్మై
చేవలు నిన్ను మరంబుం గిన్నవాసు నె నమోఘదివ్యదృష్టిసన్నం బుట్టి యుగో ప
యుం బుగతివి మరఁబుం గిన్నతెఱంగిల నెఱుంగిం బలుకఁ యత్రకై యను
సచ్చుతోడం గూడి వినూఁబు నెక్కి విహరించుమి మయుప్రస్తా పమెఱుంగ్రి
జూచి తింత్రి యు పలుచిపోవి చాఁడసి నన్ని బహుళ సేవలు ఎడుమో ప్రసవసు
నూఁహాం బుల నంపరిమ్ముం గెరుగునంతెమ్మిలగ మొఁ బ్బులమ్ము వారు ప్ర
సన్నుఁడై పుత్రు మినోభిమతవరు నిలిగి ఎఱవాపు సంప్రీతుఁడ నలంచి తెన్న చెనిటి
గాప్రుఁ డేసుఁ చేఁతకుం పగుఁగలు బుమిభవనంబుట పాఁడి యసు ఎయ్యకైకయు ప్ర
హ్లాదుఁ డాఁబుం నిపుణు ఁ గవాయమునాసంగమంబుఁ బుణ్యు ఁ బ్రియాత్మ పుత్రు నిన్ను
వసువిర్యంబుస నామమన్నిగగ్నంబుం బుట్టి కన్నియై యుదారుఁడనిలు ప్రభావ్యాపై యసు
నూక్కఁ పుత్రుని శాంతిమనులు నిర్వురుపుత్రులం గని యుష్టావింశతిమహాయుగంబు
సందలిద్వాపరయుగంబు మొల నిభోకంబుకు నప్పు బోఁగల నని చెప్పి చనిరి నప్పు
నట్లు నసుకాశుకుం బుట్టినదాఁపు గాని దాశకాశుకుం బుట్టించాఁపు గా నని
మఱియును. 84

క. నే నాపదాశరుండను, మా నలీ నన్నుఁ గూడు ♦ మా నీకు శుభం
బౌ నెమ్మదిఁ గులనర్దనుఁ, డై నసుతుం గోరుమంటి ♦ వని పలుకుటయున్. 85

వ. ఆమె తనపూర్వజన్మంబు స్మరియించిటండేసి యత్యంతాశ్చర్యంబు నొందుము సతసుం
జూచి. 86

క. అడె చూడు మోమునీశ్వర, పొడలుచు నున్నారు జనులు ♦ మునువెనుకల ని
స్పదమునఁ గదియం గూపునె, కిదిసిన సి గ్గగును గాడె ♦ కినుఁగొనికేనిఁ. 87

వ. అనిన సమ్మోహోత్థాంపు తా మామోహోత్థ్యాంబుఁ. 88

శా. యాతాయాతజనాపనోదనమునఁ బ్రాహారంబుఁ గల్పించి స్వ
ర్భూతాసాధ్యతమంబుగాఁ జెలి స్పష్టిం ♦ పఁ దానిమేఁ కసము
ధ్యాతం బయ్యె సుగంధ మల్లుకొని గ ♦ వ్యాతిథ్యయం బుద్వా ద
ఖ్యాతి నోర్వఁజుగంధి గంధవతి నాఁ ♦ దద్వాంగి యొంగారుచున్. 89

చ. మునిఁ గని నివ్వెఱంబడి స ♦ ముచ్చిన మ్రొనసనోగ్ధంబుఁ బెం
పున సనుఁ దంత్రిచాటునను ♦ గొల్చెడుకన్నియ సన్నెఱుంగు మో
మునివర కన్యకాస్వ మగు ♦ నోయిఁ నే నెవ్వని లింటి కేగ నే
ర్తును నచి యింపవే యనుచుఁ ♦ దోయదుహోను కాత్మఁ జి ట్లనున్. 90

ఆ. నామనోగ్ధంబు ♦ నాథి యీడేర్చి, కితవుఁ జెడిమ కన్య ♦ కాత్వ మ్మొ
సఁగి మొసంగినాఁడ ♦ నలయునేఁ గోరుము, నాము లెవ్వి మైన ♦ నఁ జనేత్ర. 91

ఉ. నావుపు సంతసించుచు మ ♦ ఏంబుఁ సంబురుహోటీ పెల్కు నో
దేన భవత్కుటాఁటీమము ♦ దేహాముగం నిలమత్స్యగంధిముఁ
బోవుటయుఁ సుగంధి మరి ♦ ఫుల్లుటయుఁ లభిగుంచె నింక నో
జేమియుఁ గోరుఁగాఁ దగను ♦ దంతిసు లేదని సవ్వమోమునఁ. 92

వ్యాసభట్టారకునియవతారము.

వ. స్త్రీస్వభావానుగుణభూనితియై మిగుల నగలం గులుకుచు సంగీకారం బభినయించిన
సమ్మోహోత్థాంపు దానిం గిలసి తనయభీష్టంబు నెఱవేర్చుకొనియె సంత. 93

క. విద్యాస్థానుఁడు పరాశరుఁ, డుద్యన్మైత్రి సట్లు నలచి ♦ యోజనగంధిఁ
మాద్యద్గంధం గిలసుకొనఁ, బదోన్యగచ్ఛము జనిందె ♦ నాశ్చర్యమొఁగ. 94

వ. అంత నాపదోన్యగచ్ఛంబుఁ. 95

మ. ఉదితుం డయ్యె సుఖుండు లోకవినుతుం ♦ డుద్యద్విసస్వత్ప్రభా
భ్యుదయుం డంబుసిలదేహుఁడు జుగా ♦ భూపావిశేషుండు కాం
తైనకృష్ణాజినవాసుఁ డుద్ధతిలో ♦ నిష్టాగరిష్ఠుం డఘు
సుదహద్దండకమండలుస్రధితుం డా ♦ కిఁజోద్భవాంతర్గణుఁ. 96

క. యమునాద్వీపంబున సఁ, ట్లమర్చి శ్రీవ్యాససూర్యుఁ ♦ డుద్భవితుం డై
సుమహితతేజంబున ది, వ్యమునిసమూహంబు వెలుంగఁ జేసె ♦ జగ మ్మగ్గింపఁ. 97

వ. ఇట్లనియతుండై కనుచుండుసంతలోనం బెద్దవాడై తల్లికిం దండ్రప్రణామంబు గావించి పని వడి సేతలంచిసప్పఁ డెల్ల నత్తుఁ నని చెప్పి యనుజ్ఞం గొని తండ్రితోఁ దపోవనంబునకుం జని యాజ్ఞవలెఁ గానిచే నుసితుండై పరమతపం బొనరించి మొదల నొక్కటి గాఁ గలసి యున్నవేదంబులు విభాగించి పురాణంబులు విరించి భారతార్థంబులం బ్రబలించి వాని నెల్ల శిష్యు లగునుమంతుం జైమిని పైల శుక వైశంపాయనులకుం బ్రబోధించి క్రిష్ణాంగుఁ టగుటంజేసి క్రిష్ణుం డనియు యమునా ద్వీపంబున జన్మంబు వడుటంజేసి ద్వైపాయనుం డనియు వేదంబులకు వ్యాసం బొనర్చుటంజేసి వ్యాసుం డనియు బదరీవననివాసుం డగుటంజేసి బాదరాయణుం డనియు జగన్నాథుండంజేసి నాత్యసతేయుండుఁ గాఁ గార్యంబు గనియుఁ బ్రసిద్ధిం గాంచి భారత సంహితవినగ్గనుండై ప్రసిద్ధి గొనియె నట చెప్పిం జనమేజయుండు వైశంపాయనుని కిట్లనియె. 98

ఉ. భారతయుద్ధవీరు లయి ప్రస్తుతి కెక్కినవారి లెవ్వ రే
వ్వారలభాస్వదంశములు వర్ణనయుం బొనరింప నొప్పిరో
వా రటు భూమిఁ బుట్టుట కి వారణకారణ మేమి నెచ్చెనో
వారియధాస్వరూపమును వాఁడొన నయ్య సవిస్తరంబుగ్. 99

న. అనిన వైశంపాయనుం డి ట్లనియె. 100

చంద్రవంశవర్ణనంబును భీష్మోత్పత్తియుఁ బ్రతిపాదించుట మొదలుగాఁ గలయది.

ఉ. ఆదిని దేవదానవసు రాంశకులం గొని మత్స్యముందు భీ
ష్మాదు లనేకు లుప్పతిలి రిందఱఁ బోలిన బ్రహ్మతేజకున్
గా దయినం గథాక్రమము గా మును భారతయుద్ధముఖ్యులు
భూదయితాదులం బలియఁ బుట్టిరి వి న్మిట సంగ్రహంబుగ్. 101

మ. జమదగ్నిప్రభవం డరాతిఖలరా జన్యాంతకుండై ధరా
రమ లీర్ష్యం దెగ నేయ రూపఱియె క్షా త్రం బంతఁ దత్కాములన్
ఋమ సంతానకలార్థమై బుతుపులం గామించి భూదేవతో
త్తములం బెక్కురి బిడ్డలం బడసి రం తన్నిల్చె బడ్వంశముల్. 102

వ. ఇట్లు బ్రహ్మతేజఃప్రభవు లైనక్షత్రియు లాకృతయుగంబున నెప్పటియట్లు చతుస్సముద్రముద్రితం బగునీధరారాజ్యంబు లేలుచు ధర్మమార్గానుసరణ బ్రజాపాలనంబు సేయుటంజేసి బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులు వర్ణాశ్రమధర్మతత్పరులై. యాధివ్యాధిజరామరణభయవర్జితులై సకలసంపత్సమేతులై బహుయజ్ఞయజ్ఞములొనరించి సమృద్ధిం గాంచి సహస్రశతజీవులై ప్రవర్తిల్లుచుండి రపుడు కృతయుగ

ధర్మంబు చక్కఁగా నడచు చుండె నది విని నిర్జరలోకవినిర్జితులు నై శ్వర్యభ్రం
శితులు నగుదైత్యదానవు లెల్ల భూలోకంబున సుఖం బుండ శిక్షపాలాదిరాజన్యు
లై పుట్టి మదోన్మత్తు లై జగం బావరించి ప్రజల వేధింపం జొచ్చి రంత నత్యం
తప్రజాభారపీడిత యైనభూదేవి సకలలోకపాలపరివృతుం డగులో కేశునికడకుం
బోయి. 103

తే. పత్తనంబులు పల్లెలు బాట లెల్ల, గిరులు గుహలును వసము లం తరము లెల్ల
బ్రిజలతోనిండి నెండయి ధాత్రమయ్యె, మోయఁజాలనుగరుణింప మోయిదండ్రి.

వ. అని విన్నవించిన బ్రహ్మాయు నోడకుండు మని భూదేవి సంపిపుచ్చి మీ రెల్ల
భూతలంబున నవతరించి దుష్టరాక్షససంహారంబు గావించునది యని దేవళ్ల కా
జ్ఞాపించె నంత నిర్మలపుకోగిను లగువాపను నారాయణసహితులై క్రమక్రమం
బున మర్త్యలోకంబున బ్రహ్మర్షిరాజర్షివంశంబులం బ్రభవించి రందు. 105

తే. వరసురాంశజు లెల్లరుఁ బాండవేయ, పటు మసురాంశజు లధర్మ పరులు ధార్త
రాష్ట్రపక్షము నై పోరి పక్షినమందు, నీల్గి ధరభార ముడిగోయె నెంతయేని.

వ. అనిన విని జనమేజయుండు దేవదానవయక్షోరగగంధర్వాన్నరోరగనరాదిసకల
ప్రాణిసంభవంబును విన వలతు సవిస్తరంబుగం జెప్పు మని యడిగిన వైశంపాయ
నుండు. 107

క. జనమేజయ నీయడిగిన, ఘనతరమార్గమున భూతి ప్రాణసంభవ మె
ల్ల నెఱిఁగి సవిస్తరంబుగ, వినుతింపఁగ దుర్లభంబు వినుమఁట లైనన్. 108

సంధిగ్రహ్వప్రాణించము.

వ. అందు ముఖ్యు లగుకొందఱవృత్తాంతంబు చెప్పెద నాకర్ణింపుము తొల్లి బ్రహ్మ
మానసపుత్త్రు లయినమరీచ్యంగిరోత్రి పులస్త్య పులహ క్రతువు లనునార్వురిలో
మరీచికిఁ గశ్యపప్రజాపతి పుట్టి దక్షునిపుత్త్రిక లయినయదితి దితి దనువు కాల
దనాయువు సింహిక క్రోధ ప్రాధ విశ్వ విసత కపిల ముని కద్రువ యనుపదుమూ
వురం బెండ్లియాఁడె. 109

క. ఘనుఁ డగుకశ్యపువలనం, దనియ మొగిం బ్రజలు దేవ దానవముఖ్యుల్
జనియించి రెండవమనియుఁ, గనుఁగొన నద్దాన జగము ఘనతర మయ్యెన్. 110

వ. అం దదితికి నింద్రాదిదేవతలును ధాతృ మిత్రార్యమ శక్ర వరుణాంశ భగ
వివస్వత్పూషసవితృ త్వష్టృ విష్ణు లనుద్వాదశాదిత్యులును బుట్టిరి. 111

క. అందుఁ గడగొట్టు విష్ణుఁడు, బృందారకబృందమందుఁ జేర్పడి కడిమిన్
బొంది ఘనుండై తగె ఘను, లందఱకును వందనీయుఁ డై నిజమహిమన్. 112

క. దితి కుదయించెఁ దైత్యక, ప్రతతికి నధినాయకుండు ♦ బాహాబల సం
న్నుతుఁడు హిరణ్యకశిపుఁ డన, నతని స్మరసింహమూర్తి ♦ యై హరి ననిమేఁ.

వ. ఆహిన్యాకశిపుసకుఁ బ్రహ్లాద సంహ్లా దానుహ్లాద శిబి బాష్కలు లనునేవురు పుట్టి రందు. 114

క. హరిభక్తుఁడు ప్రహ్లాదుఁడు, పరమతియై తండ్రిదుష్ట ♦ వర్తనములచే
నిరసింపఁబడియు నోఁగి, గరిమ నెఱిఁ బాఁతె ముజ్జ ♦ గంబులయందున్. 115

వ. అట్టిప్రహ్లాదునకు విరోచన కుంభ నికుంభు లనుమువ్వురు పుట్టి రందు విరోచనునకు బలి పుట్టె నతనికు వామనుం డయిసవిష్ణువునకు విశ్వం బంతయుం ధారపోసి నబ్బలిచక్రవర్తికి బాణాసురుండు పుట్టె. 116

క. బాణాసురుండు ఘనుఁడై, త్రిశ్రేష్ఠలిం దప మొనర్చి ♦ శుద్ధమనీషన్
స్థాణువ కనుచరుఁ డగుచున్, రాణించె జగత్ప్రయంబు ♦ ప్రస్తుతి కెయ్. 117

వ. ఇది దితిసంతానంబు మఱియు నాదనుపునకు విప్రచిత్తి శంబర సముచి పుల్లో మాశిలోమ కేశి దుర్జ యాయశ్శి రోశ్వగ్రీ రోశ్వనేమి గగనమూర్ధ నేగన త్కేతుమ ల్వ్యాఖ్యా న్వ శ్వాశ్వేపతి వృషభ నర్మాజ కాశ్వగ్రీవ సూక్ష్మ తుహుం డ్డైకపా దేకచక్ర విరూపాక్ష మహోదరాహ నిచంద్ర నికుంభ కుపథ కపట శరభ కోభ శలభ నృమిపర్వ చంద్ర సూర్య బక ప్రలంబ వనాయు దిశ్వగ్రీవు లనుపలువంపుగాక యేకాక్ష మృతిప ప్రలంబ నరక వాతాపి శతుర్తిపసం శర గవిష్ఠ దీర్ఘజిహ్వ నవనాయుపు లనుపదుగురును బుట్టి రావు లయిరి. వారిపు త్రపౌత్రసంతా బసంఖ్యేయం బయ్యె నింక సింహికకు రాహువు చంద్రార్కమ్మున సుచంద్ర చంద్రహంతృ చంద్రప్రమర్దను లనునేవురు పుట్టిరి క్రోధకుఁ డూరిం బైనక్రోధవశేగణాళు పుట్టె వారిపుత్రపౌత్రసంతానం బసంఖ్యం బయ్యె మఱి దనాయువునకు విక్షర బల వీర వృత్రు లనునల్వురు పుట్టి యసురనాయకు లైరి కాలకు వినాశనక్రోధ క్రోధహంతృ క్రోధశత్రువు లనువారును గాలకేయు లనం బరఁగి కాలకల్పు లైనమఱికొందఱును బుట్టిరి. 118

క. ఈకాలకేయసంఘము, లోకంబుల కెల్లబాధ ♦ లుం గలిగింపన్
వీఁ కమెయి గండుమిగిలినఁ, బాకారిసుతుండు వీరిఁ ♦ బట్టి వధించెన్. 119

వ. మఱియు నమ్మునియనుదానికి భీమసేనోగ్రసేన సువర్ణ వరుణ గోపతి ధృష్ణ రాప్తి సూర్యసర్ప స్సత్యవా గర్కపర్ణ ప్రయుత భీమ చిత్రరథ శాలిశిరః ప
ర్జన్య కవి నారద 'లనుపదునాప్వురుదేవగంధర్వులు పుట్టిరి వినతకుఁ దార్క్ష్య రిష్టనేమి గరు డారు ణారుణి వారుణినాము లార్వురు పక్షీంద్రులు పుట్టిరి.

వినతాసుతుం డగునరుణునకు శ్యేనివలన సంపాతిజటాయువు లనువారు పుట్టిరి.120

ఆ. రావణుండు తొల్లి ♦ రామపత్నిని జెఱ, పట్టి పోవుచున్న ♦ యట్టియెడల
వానితోడఁ బోరి ♦ ప్రాణంబులను గోలు, పోయినట్టిఁ డీజ ♦ టాయు నరయ. 121

వ. మఱి కద్రువకు శేష వాసుకి తక్షకేలాపత్రాను లనువేగుఱు నాగకుమారులు పుట్టిరి ప్రాధ యనుదానికి ననవద్య మను వంశాసుర మూర్ధన్యప్రియ యైరూప సుభగ భాసి యనునెనమండ్రిపుత్రికలును సద్ధ పూర్ణ బర్హిణ పూర్ణాయు ర్బ్రహ్మ చారి రవిగుణ సువర్ణ విశ్వావసు భానుసుచంద్రు లనుపదుండ్రుపుత్రకులును బుట్టి చేనగంధర్వులయిరి. ప్రాధాపుత్రిక యగుసుభగా దేవికి దేవస్థవలన సలంబు స మిశ్రకేశి విద్యుత్ప్ర్ణ తిలోత్తమ యరుణ రక్ష్మి రంభ మనోరమ నెలిని సుకా హుపు సురత సురజ సుప్రియ యనుపదుమూవ్వురప్సరసలును నతిబాహు హూహూ హూహూ తుంబురు లనునలువురుగంధర్వ శ్రేష్ఠులును బుట్టిరి కపిలకు నమృతము బ్రాహ్మణులు పశువులు గంధర్వులు నప్సరసలునుం బుట్టిరి. 122

క. అలకాన్యప్రజాపతి, వలనన్ విఖ్యాత మగుచు ♦ నర్థిల్లినపు
ష్కలమగుసంతానం బిది, తెలియఁగ వినిఁ తశుభము ♦ తీఁ శ్రేయ మగున్.

వ. మఱియునుం గలమానసపుత్త్రులలో సంగీరసునకు బృహస్పత్యుతథ్య సంవర్త లను మూవురుపుత్త్రులు పుట్టిరి. 124

క. అందు బృహస్పతి వేల్పుల, కందఱ కాచార్యుఁ డగుచు ♦ ననుదినము జగ
ద్వందితుఁ డైన విమలయశో, నందితుఁ డై యిద్ధరిత్రి నొల్వ ♦ నం బేరందెన్. 125

గీ. అన్నతో నెట్టి సంపన్నుఁ ♦ డైనయప్పు, ముఖమునకు నుపలబ్ధి యై ♦ మసలుచున్న
యపుడు దేవేంద్రుఁ డలిగి వ ♦ జ్రాయుధంబు, వేయ నది రిత్థ మోఁ జేసె ♦ నెనసతంబు.

వ. మఱియు నత్రి యనుమానసపుత్త్రునకు సర్వవేదవిదు లగుసిద్ధులును శాంతాత్మ లగుమహాస్థులును బెక్కండ్రు పుట్టిరి పులస్త్యుం డనుమానసపుత్త్రునకు యజ్ఞరాజస కన్నెర వాసరప్రభృతు లనేకులు పుట్టిరి పులహుఁ డనుమానసపుత్త్రునకు సింహ శార్దూల లేహ్యమృగ నరిభ వృక భల్లూకాదులును గింపురుషాదులును వేనవేలు పుట్టిరి. క్రతు వనుమానసపుత్త్రునకుఁ గ్రతుసములు సత్యవ్రతపరాయణులు పతిం గసహాచారులు నగువాలఖిల్యాదిమహామును లెండఱో పుట్టిరి మఱియు బ్రహ్మ దేవున కేఁవమానసపుత్త్రుం డైనరుద్రునకు మృగవ్యాధ సర్ప నిర్ఋత్యజైకపా దాహిర్బుధ్న్య పినాకి దహన కపాలీశ్వర భగ స్థాణు లనునేకాదశరుద్రులు పుట్టిరి. మఱియును బ్రహ్మదక్షిణాంగుష్ఠంబున దక్షుండును వామాంగుష్ఠంబున వీరిణి యనుస్త్రీయుం బుట్టి రామిథునంబునకు వేఱుఱుకొనుకులు నేఁబండ్రుకూఁ

తులుం బుట్టిరి నారదోపదేశంబునఁ గొడుకులు సాంఖ్యులై ముక్తిం గాంచిన వగచి దక్షుండు కీర్తి లక్ష్మి ధృతి మేధ పుష్టి శ్రద్ధ క్రియ బుద్ధి లజ్జ మతి యనుపదుగురుకూఁతుల ధర్ముం డనుమనువునకును నక్షత్రతారాగినుల సశ్వినాద్యా దుల నిపుణదేవ్వరు కూఁతులఁ జంద్రునకును నదితి ద్యాదులఁ బదుమూవ్వురుకూఁ తులఁ గశ్యపునకు నెసంగె మతియుం బ్రేతామహుం డగు మనువునకుఁ బ్రజాపతి పుట్టె నతనికి ధర ధ్రువ సోమ శ్వస నా హోమూనల ప్రత్యూష ప్రభాసు లనునెన మండ్రవసువులు పుట్టి రందు ధూమ్రయందుఁ బుట్టిన ధరునకు ద్రవిణ హుతహవ్య వహులును బ్రహ్మవిద్యయందుఁ బుట్టినధ్రువునకుఁ గాలపురుష లోక ప్రకాశలును మనస్వినియందుఁ బుట్టినసోమునకు లోకమునకు వర్చస్సు నెసంగునర్చసుండు లోసగునల్వురకొమరకులును బృథ యనుకూఁతునఁ బ్రాణుఁడు బదుంప్రగంధకర్ప రులును శ్వాసయందుఁ బుట్టినశ్వాసనునకు మనోహరియందు శిశిర ప్రాణ రమణులును శివయనుదానియందు మనోజవుఁడు నవిజ్ఞాతగతి యనువారును గతియందుఁ బుట్టిన యహస్సునకు జ్యోతి శ్రేష్ఠ శాంత మునులును శాండిల్యయందుఁ బుట్టినయనలునకుఁ గుమారుండును గుమారునకు శాఖ విశాఖ నైగమేయ ప్రష్ఠజులును బ్రీతియం దుఁ బుట్టినప్రత్యూషప్రభాసులలోఁ బ్రత్యూషునకు దేవలుండును దేవలునకు క్షమానంతు లగునిద్దఱుకొమరకులును బ్రభాసునకు బృహస్పతి వెలియ లయినయో గసక్తవలన శిల్పప్రజాపతి యగువిశ్వకర్మయును బుట్టిరి. 127

తే. అడ్డు లే కాకసంబున ♦ నరుగునట్టి
దేవయానంబులుం దొట్టి ♦ దివ్యశిల్ప
ములను బెక్కులఁ బూనరించి ♦ పూబ్యఁ డగుచుఁ
జెన్నుమీఱె నశేషము దేన ♦ శిల్పి యగుచు. 128

వ. మతియు బ్రహ్మాదక్షిణాస్యనంబునం బుట్టిధర్మునకు శేష కామ హర్షు లనఁగ వ్వురు పుట్టి రందు శేషునకుఁ బ్రాప్తియుఁ గామునకు రతియు హర్షునకు నందియు భార్య లై పెక్కుర్ర బడసిరి సూర్యునకు బడబ యగుత్వాష్ట్రినలు నంతిరక్షుం బున నశ్వి దేవతలు పుట్టిరి. 129

క. ఆవగఁ బుట్టినవారలు, దేనశేలకు నైద్య లగుచు ♦ దివ్యౌషధముల్
భావించి చేసి రుజలఁ, బాసఁగ నెనరించి పెర్మిఁ ♦ బూల్చి రిసమునఁ. 130

వ. ఇట్లు దేవత లెల్ల మ్మిప్పిదమూఁ డన్వయంబులుగ నెప్పుచుండ రిందు రుద్రులు సాధ్యులు మరుత్తులు విశ్వేదేవులు నపరపక్షు లై శుక్రునిం గూడి వసువులుం జేరి యుందురు వినతాపుత్త్రు లగుసురుణగరుడులును బృహస్పతియు నాదిత్యులం

జేరుమరు నాసత్యులు నౌషధులుం బశువులు గుహ్యకులం జేరుదురు కవియుఁ
గవిపుత్త్రుండును గ్రహంబులం జేరుదురని నుతియును. 131

క. దేవగణంబుల నెల్లన్, భావంబునఁ దెలియ వినిన ఁ బాపము లెల్లన్
బో విడిచి జనుఁడు విజ్ఞా, నావృతమతి యగుచు శుభపు ♦ లందు ధరిత్రిన్. 132

వ. మతియును బ్రహ్మహృదయంబు భేదించుకొని పుట్టినభృగుసుతకు నగ్రపుత్త్రుండగు
శుక్రుండు కవి యసం బరఁగి బ్రహ్మ శాసనంబున నష్ట వస్తాభావ భయాభయంబు
లాసంగసధికారం బంది యసురగురుం డై గండమిగిలె నతనికి నగ్ని త్వష్టృ కౌ
ద్ర కర్మ్మ లనునల్వురకొమరులు పుట్టిరి భార్గవ్రు డగుచ్యవనునికి ధార్మ్యయు మనువు
నకుఁ బుత్త్రియు నగునాబుషియు కువునుండి యూర్మ్వీండు వుట్టె మహాశ్వుం డగు
నతనికి బుషీకుండు వుట్టె నతనికి జమదగ్న్యప్రభృతులు నూర్వురు పుట్టి రీనూర్వుర
కం దొకప్ప వేలు పుట్టి రందుఁ జమదగ్నికి నల్వురు పుట్టి రందుఁ గడగొట్టువాఁ డై.

చ. హరి యనఁ జెప్పి రామునకు మ ♦ హామహిమ న్వివిధాస్త్రవేది యై
పరశువు చేతఁ బూని నిజ ♦ బాహుబలంబున నెల్లనాఁటలన్
బడిపడి సంహరించి ధరి ♦ త్రి మడంచి తొరంగు నెప్పుడున్
బుడమొన నేను పెద్దమడు ♦ వు ల్వాసరించె నిరస్థలంబునన్. 134

న. మఱియు నాబ్రహ్మసుతులలోపల ధాత విధాత యనువారు మనుష్యలోకంబు బుట్టిరి
వారికిఁ బ్రాణబ్రుటు మనుమహాలక్ష్మికి మార్కండేయుఁడు ప్రాణుఁడు లక్ష్మీవారు
లను పుట్టిరి వరుణునకు భృగ్వాదులకు నగస్త్యుఁడు పుట్టె నగస్త్యునకు దృఢ
స్యుఁడు పుట్ట

లునుం బుట్టె నాస యనుదానికి నైతెండ్య శ్రమ శాంతులు పుట్టిరి మఱియు నిర
యనుదానికి ముగ్గురుస్త్రీలు పుట్టిరి వారివలనం దరుగుల్మలతాదులు నెల్లవనస్పతు
లునుం బుట్టె ననలకుఁ బిండఫలంబులం గనునేహజాతులన్యక్కుంబులు పుట్టె నసురకు
లకు యనునొక్కకూఁతురును సురసకుఁ గంకుఁ డనుకొమరునుం బుట్టిరిట్లు చరాచరాత్మ
కం బగుసకలప్రపంచంబు నుత్పన్నం బయ్యె నని వెండియును. 135

మ. భగవంతుం డగువానిలీలనలనం ♦ బొగ్గిప్తంచి యున్నట్టియీ
జగదుత్పత్తి విధాన మెవ్వరియిచ్ఛ ♦ శ్రద్ధాన్వితస్వాంతులై
తగుగీతి న్వినిశేని వారలకుఁ జి ♦ త్తప్రాప్తస్వస్థము సౌఖ్యము
ద్విగుణశ్రీభూతమై శుభం బగు మహా ♦ దేవప్రసాదంబునన్. 136

దేవదానవాస్యంగులచే భూమియంగుఁ బుట్టినవారిక్రమము.

వ. అనిన జనమేజయుండు వైశంపాయనుని కిట్లనియె. 137

క. సరలోకనమంచు దేవా, సురు లెవ్వ రెవ్వనివలన నెట్లు పుట్టి ♦ సురచోరులం
బరిగిరో వారలచరితం, బరుమగ నెఱిఁగింపు మనిన ♦ నతఁ డిట్లనియెన్. 138

క. జనమేజయజనాయక, వినియించెద వినుము నేను ♦ వినినవిధమునన్
మునుము న్నసురులచన్మం, బును వెనుకన్ సురులజన్మ ♦ మును వినఁదగున్. 139

వ. అని మఱియు నావిప్రచిత్తి జాతసంభ్రమం డయ్యె హిరణ్యకశిపుండు శిబిపాలుం డయ్యెఁ
బ్రహ్లాదానుజు లగునహ్లాదానుహ్లాదులు శల్యధృష్టకేతు లైరి ప్రహ్లాదిశిష్యుఁ డగున
గ్నచిత్తి సుబలుం డనురా జయ్యె శిబి ప్రముం డనురా జయ్యె బాష్కలుండు భగద
త్తుం డయ్యె నయశ్శిరఃప్రభృతులు కేకయరాజు లైరి కేతుమంతుం డమితౌజుం డను
రా జయ్యె స్వర్భానుం డుగ్రసేనుం డయ్యె నశ్వపతి హార్దిక్యుం డయ్యె నృపహర్యంసు కీర్తిప్రజ్ఞుం డయ్యె నజసుండు నాభివో డయ్యె నశ్వగ్రీ
వుండు సోచమానుం డయ్యె సూక్ష్మాండు బృహత్క్షణుం డయ్యెఁ జుహాలుండు సేనా
బిందుం డయ్యె నేకపాదుండు నగ్నిచిత్తినురా జయ్యె నేకచక్రుండు ప్రతివింధ్యుం డయ్యె
విరూపాక్షుండు చిత్రభర్మం డయ్యె హరుండు సుబాహుం డయ్యె సహరుండు భాస్కరం
కుం డయ్యె నిచంద్రుండు ముండకేశుం డయ్యె నిసుంభుండు దేవాధిపుం డనురా జయ్యె
శరభుండు పోరవుం డయ్యెఁ గుపథుండు సుపార్శ్వుం డయ్యె గ్రహుండు పాపతేయుండను
రా జయ్యె శలభుండు ప్రహ్లాదుం డనుభాస్కరుం డయ్యె వైద్యచంద్రుండు చంద్రవర్మ
యయ్యె వైద్యసూర్యుండు బుధుకుం డయ్యె మృతపుండు పశ్చిమానూపుకుం డయ్యె
గవిష్ఠుండు క్రమసేనుం డయ్యె మయూరుండు విశ్వం డనురా జయ్యెఁ సుపర్ణుండు కాల
కీర్తి యయ్యెఁ జంద్రహంతశునకుం డనురా జయ్యెఁ జంద్రప్రమర్దనుండు జానకియనురా

జయ్యె దీర్ఘజిహ్వుండు కాశీరాజయ్యె సర్వేందుమర్దనుండు క్రాంతుం డనురాజయ్యె విక్రమరుండు వసుమిత్రుం డయ్యె విక్రాంతుజుండు పాండ్యుం డయ్యె బలీనుండు పౌండ్రమాత్స్యకుం డయ్యె పృథుండు మణిమంతుం డయ్యెఁ గ్రోధహంత దండుం డనురాజయ్యెఁ గ్రోధవర్ధనుండు దండధారుం డయ్యెఁ గాలేయు లెనమండ్రుగురును గ్రమంబుగ జయత్సేనుఁ డనురాజితుఁడు నిషాదరాజు క్రైతేమంతుండు మహాజసుండు సభీరుండు సముద్రసేనుండు బృహన్మాముండు సునురాజు లై రి కుక్షి పార్వతీయుం డనురాజయ్యెఁ గ్రథనుండు సూర్యాక్షుం డయ్యె నసుసూర్యుండు దరిదుం డనుబాహ్లీకుండయ్యెఁ గ్రోధవశగణంబునుండి మత్రికి కర్ణవేష్ట సిద్ధార్థ కీటక సుమీ సుబాహు మహావీగ బాహ్లీక క్రథు విచిత్ర సుండ సీ చీరవాసో దంతవ్రీ రుక్మి జనమేజ యాపాష వాయువేగ సుచి శైల్యకిలన్న భూరితేజో వాటధాన గోముఖ కాపాష శ్వేమ ధూర్త క్రతాయు రుద్రసేన బృహత్సేనుఁ శ్లే మాగ్రోత్థ కుహార మతిమ దీశ్వరులనురాజులసమూహం బయ్యెఁ గాలనేమి యుగ్రసేనుఁ పుత్తుల్ డగుకంసుం డయ్యె దేనకుండు దేనకుఁ డనురా జయ్యె మతీయు బృహస్పత్యంశంబున ద్రోణుండును శినియమాంశంబులఁ గామక్రోధంబులనుండి యశ్వత్థామయు నసువులయంశంబుఁ భీష్ముండు నేకాదశరుద్రులయంశంబుఁ గృపుండును ద్వాపరియుగాంశంబున శకుని యు సప్తమరుత్తులయంశంబున సాత్యకియు మరుద్గణాంశంబున ద్రుపదవిరాటులును సరిష్టాపుత్త్రి డగుమూసుం డనుగంధర్వునంశంబుఁ ధృతరాష్ట్రుండును సమస్త మరుద్గణాంశంబుఁ బాండురాజును సూర్యసంశంబుఁ గిర్ణుండును బుట్టిరి కలిపురుషుండు దుర్యోధనుం డయి పుట్టెఁ బాలస్త్యక్రోధాత్మవ్గము దుర్యోధనానుజశతం బయి పుట్టె స్త్రీరూపధరుం డగుదుశ్శలుండు శిఖండి యయి పుట్టె మాండవ్యశాపం బున యముండు విదురుండై పుట్టె గవల్గణంబుఁ ముని తుల్యుం డగు సంజయుండు పుట్టె ధర్మాంశంబున యుధిష్ఠిరుండును వనిలాంశంబున భీమసేనుండును నింద్రాంశం బున నర్జునుండును నాసత్యులయంశంబుఁ నకులసహదేవులును బుట్టిరి సోమాత్మజుం డగుసువర్చసునంశంబున నభిమన్యుండును నగ్నియంశంబున ధృష్టద్యుమ్నుండును విశ్వేదేవాంశంబులు కౌరవులును బుట్టిరి మత్యంశంబున గాంధారి పుట్టె నాదిశక్తి యగుశచీదేవియంశంబుఁ ద్రౌపది పుట్టె సిద్ధి బుద్ధి యనుదేవతలు కుంతీమాద్రు లై పుట్టిరి. 140

క. యదువంశంబున విష్ణుం, డుదయించెను గృష్ణుఁ డనుగ ♦ నొగి శేషుం డ
భ్యుదయం బందెను సతము, క్తిదుఁ డయి బలభద్రు డనఁగ ♦ గృష్ణాగ్రజుఁ డై.

వ. మతీయు మరుదంశంబున సత్యకహృదికులకు సాత్యకి కృతవర్మలును రమాంశంబున

రుక్మిణియు సనత్కుమారాంశంబునఁ బ్రద్యుమ్నుండును సప్తర్షిగణాంశంబునఁ
గృష్ణాంతఃపురస్త్రీలును దేవాంశంబుల యదువృష్ణిభోజాంధకాదివంశంబులవారును
బుట్టి రీచెప్పినవారు గాక మఱియు ననేకు లనేకాంశంబులం బుట్టి రని చెప్పఁ విని
జనమేజయుండు వైశంపాయనుం జూచి యిట్లనియె. 142

క్రౌంచవ్యూహవిస్తారము.

మ. ధరణీరాజ్యరమాధురంధరు లుదా ర్తిప్రోద్ధతోత్సాయుతుల్
గురుబాహాబలనిర్జితారిసృతు ల్భుక్తాస్త్రశస్త్రప్రస్తుతుల్
భరితుంవోట్టిమహీమహేంద్రవరు లే నంశంబునం బుట్టి రా
పురువంశస్థితి నాదినుండి వినఁ నా కుం బ్రీతి వా యీయవే. 143

వ. అనిన వైశంపాయనుండి ట్లనియె. 144

క. కౌరవనరేశ యపారిమ, పారావారంబు చాఁ బ్రవర్ధమానుఁడగా
నేరఁడు వేనో నుండిన, ధీరుఁడు నొక్కండఁ గొంత ధృతి వినుమా. 145

వ. తొల్లి ప్రాచీనబర్హిపుత్త్రు లగుపచేతసులకుం బుట్టి ప్రాచేతసుండు నాఁబడువసిష్ఠుని
పుత్రిక యగునబలితియందుఁ గశ్యపుసుతుం బుట్టి వివస్వంతునకు వైవస్వతుం డనుయ
ముండును శనైశ్చరుండును యమునయు నవలితియుం బుట్టి రా వైవస్వతమనువునకు
వేఁ ధృష్ణు నరిష్యంతి నాభా గేక్ష్వాకు శార్యాతి ధృషధ్రు ధార్ష్టు లను
తొమ్మండ్రపుత్రకొడుకులు నిల యనివొక్కనూఱుతెరుం బుట్టిరి మఱియు
వేఁబఱ్ఱు కొడుకులు మున్న పుట్టి వారిలో వారు పోరి చచ్చి రిట్లు బ్రహ్మపుత్త్రియాను లా
మనువునకుం బుట్టి మానవు లైరి తొలుతఁ బురుషుండును బిమ్మ స్త్రీయు నై నయిల
యందు నిందుఁడంచరుం డనుబుధునకుఁ బురూరవుండు పుట్టి చక్రవర్తియై త్రయోదశ
ద్వీపసముచ్చితమహిత బగువిధర్తాచక్రం బెల్ల వనకరివిక్రమంబునం బరిపాలించుచు.

మ. మనుజుం డెయ్యు నమానుషక్రియల నుం ద్యక్తుండు నృప్తుండు నై
ఘనుఁడై వీర్యమునన్ మెఱుంగి ద్విజసం ఘంబేష్టమై పోరి తి
ర్థసరాశిక హరియింపఁ గా దనుచు నో ధర్మజ్ఞయే వేత్తెఁగా బ్ర
హ్మ నియోగింపఁ సనత్కుమారుఁ డట బ్ర హ్మర్షుల్ సునుం గొల్వఁగన్. 147

వ. ఇట్లు నచ్చి బోధించిన వానిమాట సకుగొనక నిరాకరించిపురూరవుని గినిసి నీ
వున్మత్తుండ వగు మని మహర్షు లెల్ల శపించి చనిరి దానంజేసి యతండు. 148

క. ఎఱుక విడి బలమదంబున, మఱుకువమై మోది యగుచు మహిమాదికముం
దొఱఁగి చెడి గ్రామ్యధర్మము, నిఱుగొఱ లేకుండ నొండె నభిలాషమెయిన్. 149

వ. అతండు గంధర్వలోకంబున నూర్వశిం బగలుకొని యెయి డెఱుంగ కుండె నట్టిపురూర

వున కూర్వశీయందు నాయువు ధీమంతుఁడు నుదావసువు దృఢాయువు వనాయువు శతా
యువు ననునార్వురు పుట్టి రందు నాయువునకు స్వర్భానవియందు నహుషు వృద్ధ
శర్మ గ యనేసను లను నల్వురు పుట్టి రందు నహుషుండు. 150

తే. రాజ్యపట్టాభిషిక్తుఁడై ♦ పూజ్యుఁ డగుచు, విక్రమక్రీమమున శత్రు ♦ వితతిఁ దోలి
నేలనాలుగుచెఱఁగులు ♦ నేలి నూఱు, యజ్ఞములు చేసి దేవేంద్రుఁ ♦ డై తలిర్చె.

వ. ఆనహుషునకుఁ బ్రియంవదయందు యతి యయాతి సంయాతి యాయాతి యయాతి
ధృవుఁడు ననునార్వురు పుట్టి రందు యతి మోక్షం బనుసంధించి బ్రహ్మభూతుం డయిన
యయాతి రాజై దేనయానిశర్మిష్ఠలం బెండ్లియాడి రాజసూయాశ్వమేధంబులు చేసి
రాజ్యపాలనంబు సేయుచు దేనయానియందు యదు తుర్వసు లను నిద్దఱను శర్మి
ష్ఠయందు ద్రు హ్యానుపూరులను మగని శుక్రశాపంబునం జేసి జరాభార
పీడితుం డై విషయేచ్ఛం దగిలి కొడుకులం బిలిచి మీలో నొక్కండు నాముదిమి
కొని తనజన్మంబు నా కిచ్చువాడు య ట్లిచ్చినవాఁడె రాజ్యార్హుం డగు ననిన యదు
ప్రభృతులు దాని కంగీకరింపకున్నం బూరుండు పైమనోరథం బవశ్యకర్తవ్యం బని
యట్లు చేసె యయాతియుం దనయభీష్టంబు నెఱవేర్చుకొని యనలికాలంబున వాని
యౌవనంబు వాని కిచ్చి పూరుసకుం బట్టంబు గట్టి తాను దపోనసంబుసకుం జనియె.

తే. అనిస జనమేజయుం డను ♦ నార్య యాయ, యాతి భార్గవసుత దేన ♦ యానిఁ బెండ్లి
యై నసుఖ నేలె నంటి వా♦యఘచరిత్ర, వినఁగలతుఁ జెప్పనయ్య స ♦ విస్తరముగ.

యయాతిచరిత్రము.

వ. అనిన నై శంపాయనుం డి ట్లనియె. 154

తే. భూతలేశ్వర వినుము య ♦ యాతి తొల్లి, దేనరాజసముం డయి ♦ తేజరిల్లె
గవిసి నృపపర్వసకు నల్లుఁ♦డపుచు నట్టి, పూర్వకథను జెప్పఁ దాను♦పూర్వముగను. 155

క. సురలకు నసురులకుఁ బరి, స్ఫురి మైశ్వర్యంబుకోఱకుఁ ♦ బనివడి యుంటం
బొరిపొరిచ్చె మంకురించియుఁ, బురిగొఱ్ఱ నై రంబు విడని ♦ వడువున నెపుడుఁ. 156

మత్తకోకిలము. దేవదానవ లంత వింతగ ♦ ద్వేషము స్మరదిఁ బెంచుచుఁ
జేవ నొండొరు గెల్వ నెంచుచు ♦ జివుని స్మారతల్లజులన్
దేనసై రులు కావ్యునిం గడుఁ ♦ దేఱఁ జూర్చిగి నొజ్జలం
గా నరించి పురోహితత్వముఁ ♦ గైకొనం బొనరించుడున్. 157

క. దానవ గురువుల కన్యో, న్యానుపసర్థి వొడమి ♦ నందుం వారల్
మానసమున ద్వేషింపుచుఁ, గానంబడుచుండి రుగ్ర ♦ కల్పులు గ నెగిఁ. 158

వ. ఇట్లు గురుశుశ్రూషాపరిలబ్ధమును దేవదానవులకు గురుత్వమొందియున్న యవసరంబున.

ఉ. శుక్రుఁడు దానవేంద్రుఁడగు ♦ చొప్పడునావృషపర్వునొద్దనిం
ర్వక్రతపోమహత్వమునఁ ♦ గ్రాలెడువిద్యను బోరనీల్గుచున్
య్యక్రమనర్గుల్ బ్రబుకు ♦ నట్లుగఁ జేయుచు నుండె నందునన్
శక్రపుకోగముల్ సురలు ♦ చాలఁ గృశించిరి శత్రువృద్ధిచేఁ. 160

దేవతలు మృతసంజీవనిం దేఁగఁ గచుం బుచ్చుట.

వ. అప్పుడింద్రాదిబృందారకులెల్లను సొల్లబ్రాపులు చచ్చియు శుక్రవిద్యాశ్రేయబలంబునం
జానక బ్రబికి పోరుచుండిరి బృహస్పతికిఁ మృతసంజీవని లేమిఁజేసి మన మోఁపు
చుంటి మని భయోద్విగ్నమానసులై చానిఁ బడయం గోరి గురుపుత్త్రుం డగుకచుం
డునువానికడకుం జని కార్యం బెఱింగించి ప్రార్థించుచు. 161

మ. మృతసంజీవని నీదుతండ్రికడ లే ♦ మిం జేసి నీవారు వీ
రతిభీతిం గొని మిత్తినాఁడఁ బడి యెు ♦ య్యం బోవుచున్నారు ని
ర్గతి విద్వేషులు వొల్చుచుండి రధిక ♦ త్వం బంది నీ విమ్మహా
కృతికిఁ శక్తుఁడ వొమ్ము గా రమలమూ ♦ ర్తీ మమ్ము రక్షింపవే. 162

తే. కవికిఁ సూతుఁడరిపై ఁ గడఁ ♦ గరుణ గలసు, దాని నుడి దాఁట నోపఁడు ♦ గాన నీవు
దేవయానిని నేవించి ♦ లోని విద్య, గలిగి సురలను బ్రబికింపఁ ♦ గలవు కాన. 163

ఉ. బాలుఁడ వీవు పోయి వృష ♦ పర్వునిమీఁట మెలంగు కావ్యునిం
బోలఁగఁ జూచి శిష్యుఁడను ♦ భ్రోవ మటుం చని వేఁడి పోడిమిఁ
బాలికదేవయానివది ♦ నట్టి మెలంగుచుఁ గొల్చుచుండవే
మేలు గ్రహించి నేలుపుగ ♦ మిం బ్రబికించిసపుణ్య మయ్యెడిఁ. 164

తే. అనుచు నౌఁ గాక యని కచుం ♦ డటనుఁ బోయి, శుక్రుఁ గని మ్రొక్కి నేను ని ♦ మ్మహిత గురుని
పుత్త్రుఁడ మిమ్ము యంగీకసుని ♦ పౌత్త్రుఁడను ని, లార్థి వచ్చితి శిష్యుఁగా ♦ నియలెలమ్ము.

క. కరుణించి దీని కింగీ, కరించితి వేని విద్య ♦ గిఱుచుచు నిచటఁ
గురుశుశ్రూషఁ జెయుచున్నచోఁ, బరికింపఁగ నొక్కవేయి ♦ పడినత్సరముల్ ♦ 166

ఉత్సాహము. అనిన నిక్కుమారు వినయ ♦ మలరుసాకుమార్యమున్
గని మదిం గరంగి పొంగి ♦ కావ్యుఁ డత్మలింగచం
గొని గృహంబునందు నిల్పు ♦ కొని గురుత్వ మండె జీ
వనిపయిం గలట్టి కినుక ♦ పూనఁ బోక నెమ్మదిఁ. 167

వ. కచుండును గురుదయాపాత్రుం డయి భయభక్తియుక్తులం బ్రవర్తించుచు. 168

కచుండు శుక్రునారాధించుట.

మ. పని యన్నం బని యున్న మాని పొసరిం ♦ పం నూచి తచ్చిత్తవృ
త్తిని గైకొం చనుకూలుఁ డై వినయభ ♦ క్తిశ్రద్ధలం జూపుచున్
మనముం జెయ్వులు మాట లొక్కమొగి నై ♦ మానొంద నానందసాం
ద్రుని గాఁ జేసెఁ గవీంద్రునిం గచుఁడు శు ♦ శ్రూషావిశేషంబులన్. 169

సీ. దేవగాయకులలో ♦ దిగు లొంద గాంధర్వ, మెసఁగించి నృత్యంబు ♦ వొసఁగఁ జేసి
వేణువీణాముల ♦ రాణ లెసంగ నా, యించి పురాణము ♦ లెంచి చదివి
బుధు లెచ్చఁ గా మృదు ♦ మధురకవిత్వంబు, గురువర్ణనంబునఁ ♦ బరఁగఁ జూర్చి
పూ ల్పండ్లు ప్రేముడి ♦ పుట్ట నివేదించి, మంచిమాటలు నెయ్య ♦ మంచు వినిచి

తే. యుబును పోమి కథల్ సెప్పి♦యొఱపిమ నెప్పి, మేలిచదుగున నుతికెక్కు ♦నాట లాడి
నిశ్చిత్తవినోదముల్ ♦చేసి నెమ్మి, నిలుచి గురుభక్తి గురుపుత్త్రిఁ ♦గొలిచెఁ గచుఁడు.

వ. ఇ ట్లేనూఱేం డ్లక్కచుండు నియమనిష్ఠాగరిష్ఠుండై గురుని గురుపుత్త్రిని గొలిచి వారిమైత్రికిం బాత్రుండునుం బ్రియశిష్యుండు నై యున్నయప్పు డొక్కనాఁడు గోరక్షణార్థ మడవిం గ్రుమ్మరుచుండఁ జూచి పోషకు వాహకర్మ్మ లగుదానవులు సురాచార్యునిపైఁ గలవేరంబునం జేసి వానిం బట్టి గట్టించి నేఁ నింతింతలు గావించి చంపి ముద్ద చేసి తోడేళ్లం దినిపించి చని సాయంతనం బగుమ ధేనువు లింటికి వచ్చుటయును గచుండు రాకుండుటయు నుం దెలిసి దేనియొని దేవుర్చిమచుఁ దండ్రికి నిట్లనియె. 171

ఉ. ఎఱ్ఱలు వాఱె నింగి మొగు ♦ లొక్కఁగఁ బొద్దు మునింగెఁ బుణ్యులు
దోఱ్ఱలు సేరఁ జొచ్చె కొద ♦ తో భవదగ్నులు వేల్వఁ గాఁబడిం
దోఱ్ఱలు నింటిమో మగుమ ♦ ఏమాడలఁ జూడఁగ నచ్చె నొంటిమో
గుఱ్ఱ కచుండు రాఁ డపవి ♦ గోసిరొ కొట్టిరొ వాని రక్కసుల్. 172

మ. పులి సింగి చెలుఁ గేదు వేఁపి గొఱ కా ♦ ర్చో తేన్లు పా మేదియో
జులుకఁ న్మృద్దులు మూఁటగట్టుకచునిం ♦ జొక్కించెనో చిక్కెనో
యిలు సేరిం డిరు లయ్యె నియ్యెడల నా ♦ కాతేనియుం దోఁప దా
చెలిమిం గూర్చెదువాని జూడ కిదియుం ♦ జెల్లు న్నిజం బౌడవా. 173

మృతసంజీవనిచే గచుండు పునర్జీవితుం డగుట.

వ. అనిన శుక్రుం డది యంతయు నెఱింగి వానిం దేర మృతసంజీవనిం బుచ్చుటయును దత్ప్ర
భావంబున నతండు బ్రదికి తోడేళ్లపొట్టలం జించుకొని వచ్చి దేనియొనికిం బొడమూ
పుటయు నామె యానందంబున వానిం జూచి యి ట్లనియె. 174

చ. తడసితి వింతసే పెచట ♦ దాఁగితి వేగతిఁ దాఁపుదాన నో
వఱుగ నినుం గనుంగొనకి ♦ వత్సగుణం బిది యేమొ నా సతం
డడఁగునవఁ జూపుచుం బలికె ♦ నక్కట భార్గవపుత్రి నేఁడు నే
నడవికి నాలఁ గాయఁ జని ♦ యుంచు సమిత్కుశకాష్ఠభారముఁ. 175

ఆ. సంతరించికొంచు ♦ శ్రమ నొక్క వృక్షంబు, నీడఁ బట్టపగటి ♦ వేడి కుడికి
తొంచుకుగములు నేను ♦ గడఁ నిల్చి యున్నచో, నసురు లటకు వచ్చి ♦ కసరి నన్ను.

చ. ఎవఁడవురోరి నీ విచటి ♦ కేటికి నచ్చితి ముచ్చు వోలె నుం
టివి యని రేఁగి నే ననును ♦ డి న్వీన కెల్లరు నన్నుఁ బట్టి బి
ట్టవియఁగ మొత్తి పిండి యగు ♦ నద్ది వృకాళికిఁ బెట్టి పోయి నీ
భవమున నిట్లు నే బ్రదికి ♦ వచ్చితి భార్గవుపేర్మి పెంపునఁ. 177

వ. అనిన విని దేవయాని వాని కై నకష్టంబుసకు వగచి యిష్టభాషణాలాపంబుల వానిఁ
దేలించుచుండె నంతఁ గొంతకాలంబునకు. 178

క. మరియొకనాఁ డడవిలోఁ బూఁ, బరుదుగఁ దేఁ బోవుకచుని ♦ నసురు లసురు వ్రాఁ
బూరి నాఁతి సముద్రజలాం, తరమంతం గలిపి చనిరి ♦ తెఱఁ గాశ్చర్యమునఁ. 179

వ. తొంటియట్లు దేవయాని తండ్రి కెఱిఁగించి వానిం బ్రదికించె నంతఁ బృతీయ
వారంబున. 180

క. కర మలిగి నిర్జరారులు, పరిపరివిధములను గచుని ♦ భంజించు చొగిఁ
బూరిగొని కాలిచి భస్మము, సుఁతోఁ బ్రోలించి రొకట ♦ శుక్రాచార్యున్. 181

వ. దానంజేసి శుక్రుండు మోహితుం డయి యుండఁ దొంటియట్లు గచుం గానక
దేవయాని తండ్రికడకు వచ్చి కచుండు లేకున్న నేను బ్రదుకఁ లే నని చెప్పి
దుఃఖించుటయు సతనను. 182

క. మృతసంజీవని బ్రతికెడు, నసురుం బగ మఱియు మఱియు ♦ నడఁచెద రసురుల్
బ్రతికింపలేను విసిగితి, మఱిఁ గుంచకు మతఁడు సుగతి ♦ మార్గము పట్టున్. 183

క. నీదయకుఁ బాత్రుఁ డొకకచుఁ, డా దొరకెను నీదు తండ్రి ♦ కసురులు సురలుఁ
భూదేవు లాశ్చర్య మొందఁగా, పాదాక్రాంతు లయి యుండఁ ♦ బరిపింపవొకో. 184

వ. అనిన దేవయాని వలనల వలపోయుచుఁ దండ్రి కి ట్లనియె. 185

మ. అకటా నీ కిటు లాడఁ జెల్లునె మహా ♦ త్మా దేవతాచక్రవ
ర్తి కి నాచార్యునియంతవానిసుతుఁ డా ♦ దిత్యాభుఁ డాసృష్టికి
ర్త కునుం దీటగునీకు శిష్యుఁడు జగ ♦ ద్వింద్యప్రభావుండు బా
లకుఁ డాతం డటు వో నుపేక్ష గొనుటల్ ♦ ధర్మంబె మీబోంట్లకున్. 186

ఆ. వానిఁ జూచి కాని ♦ నేను గుమువ నొల్ల, ననుఁగూఁతుసందు ♦ నలరుప్రేమ
నతఁడు మంత్రశక్తి ♦ నాహ్వాన మొసరించెఁ,గచుని వాఁడు బ్రదికి ♦ కడుపులోన.

చ. *కడుపున నున్న వాఁడ నని ♦ కావ్యునితోడ నలంతివాకున్
నెఱిఁవిన నాతఁ డెట్లు చొరి ♦ నోయుచు నుంటివి నాఁగచుం డనుఁ
జుడు లసురుల్ ననుం బొడిగ ♦ నల్పి సురఁ గలయంగఁ గూర్చి నీ
కిడి రది ప్రదావి తీ విపుడ ♦ యేనిటు లైతి నటోమ మహోదయా. 188

క. స్మృతి చెడదు నీప్రభావం, బతులితమై కలిగి యుంట ♦ నఖిలజగద్వం
దితపాదపీఠ నే నిట, సతిఘోరక్లేశ మొంద ♦ నై యుంటిఁ జుమీ. 189

వ. అనిన విని భార్గవుండు సురాపానంబున నిట్టిప్రమాదంబు సంభవించె నని విచా
రించుచు. 190

ఆ. †ఎఱుకఁ జెఱచు నెడలి ♦ కెక్కించు రోగంబు, లోకనిందఁ దెచ్చు ♦ వేఁకి గూర్చుఁ
దలఁగఁ జేయు నరుని ♦ ధనమానబీనముల్, మలఁచు నిహము పరము ♦ మద్యసేవ.

క. నాలుగుజాతులవా రీ, పోలనిసురసేవ సేయఁ ♦ బోయిర యేనిం
భాలసులై పాతకులై, కూలుదు రిదిమొదలుగాఁ గఁ ♦ గుతిలమునంకున్. 192

వ. అని సురాపానంబు మహాపాతకంబుగా శపియించి దేవయానిం జూచి యిట్లనియె.

క. ఆకచుఁడు వచిన నేనో, కా కేఁ గిడ తేరఁ గచుఁడు ♦ కార్యలెద మింకున్
నీ కేది ప్రియమొ చెప్పుము, నాకూఁతురి రెండుఁ బాసఁగు ♦ నా రా దిచటన్. 194

వ. అనినం దేవయాని యై త్యాచార్యున కిట్లనియె. 195

క. ఏతద్వ్యయంబు గామది, నాతతకల్యాగ్నిహోత్ర ♦ నై యెరియించున్
నాతండ్రి నిన్నుఁ బాసియు,నాతనిఁ బాసియును బ్రదుక ♦ నని పలుకుటయున్. 196

వ. కరుణాంతరంగితాంతరంగుండై శుక్రుండు తనకడుపులో నున్నకచునిం జేరి కుమా
రా నిన్ను దేవయానీప్రార్థనం జేసియు బ్రాహ్మణోత్తముఁడ వగుటంజేసియు నుద్ధరిం
పం దలంచితిని నీవు సంసిద్ధరూపుండ వై తి మృతసంజీవనీవిద్యం గొని నాయుదరం
బు భేదించుకొని వెడలి వచ్చునది యని మంత్రోపదేశంబు చేసి మఱియును. 197

ఆ. కొముక వైతి నాదు ♦ కడుపునయందుండి, వెడలి వచ్చుకతన ♦ వడుగ నీవు
నన్ను తలఁచికొనుచు ♦ నంతరంగమున నే,మఱక నాదుబ్రదుకు ♦ నరసికొనుము. 198

వ. అంతఁ గచుండును. 199

శా. విద్యావంతుడు వీర్యవంతుఁ డగుచున్ ♦ భేదించి వజ్రాయుధా
భేద్యం బైనకవీడ్యగర్భమును నా ♦ విర్భూతుఁడై తద్భిదా

---

* నోయు=నొచ్చు, బాధపడు. † మలచు=తొలఁగఁజేయు.

హృద్యద్వారమునుండి మెండుకొని మో ♦ హింపం జగం బొప్పి నా
ఖిన్నోత్తుండు ఘనాంతరప్రభవుఁ డై ♦ కన్పట్టుచందంబునన్. 200

వ. ఇట్లుదితుండై కచుండు మృతుం డై పడియున్నఁ శుక్రాచార్యు నవార్యసంజీవని
ప్రభావంబున నుజ్జీవితుం జేసి నమస్కరించుచు నిట్లనియె. 201

ఉ. తల్లియుఁ దండ్రియుం గురువు ♦ దైవము నై కడుఁ గూర్మిఁ జూచుచున్
బెల్లముగా సువిద్య లుప ♦ దేశము చేసి భరించు టొండు గా
కెల్లవిధంబులం గరుణ ♦ నెంచుచుఁ జచ్చిననన్ను గర్భమం
చుల్లసలంగఁ జేసి యిటు ♦ లోమిసనిమ్ము భజింతు భార్గవా. 202

క. వినుము గురుద్రోహ మొసఁ, గ్వనిపాపుస కిసుతిష్ఠ ♦ చేకుఁ జెడు నిహం
బు యందుఁ బరమునందున్, ఘనునాకకిరూపగతియుఁ ♦ గలుగు నిజముగన్. 203

న. అని వినయం బభిరుచిచుసతని నభినందించుచు దైత్యగురుం డల్లనానవ్వులు
నావించి వారి కిట్లనియె. 204

శా. నాకుం గూర్చెహవమ్మునం డై నకచునిన్ ♦ నానాప్రకారంబుల
నేకొంచు న్వగ్ధియింప నెంచి చటులే ♦ నిన్వాఁడు జీవించి లో
కైకకేడ్యం బగువిద్య నేర్చి యధికుం ♦ డై బ్రహ్మభూతుండు నై
మీకున్ నాకును మించి యుండెనను చున్ ♦ మీ రెంచి ప్రేమింపుఁడీ. 205

వ. అని వారిమన్నయం బెత్తిపొడుచు నట్లు పలికి విరమించె నని మతియు. 206

ఆ. ఒరులఁ జెఱుప నెంచి ♦ పరిపరివిధములు, జెఱుగుపను లొనర్పఁ ♦ గడఁగువారు
తెలఁచుట్లు గాకి ♦ తమమొనటికె మోస, మితరులఁ గలుగ వగల ♦ బొగులుచుఁగ్రి

వ. అట్లు కచుండు గురునిచే సభిరక్షితుండై వేయినత్సరంబులు గురుకులవాసంబు సేసి
మొక్కనా డాచార్యానుమతిం గొని త్రిదివనంబుకుం బ్రస్థితుం డగుటయు
విని దేవయాని వియోగదుఃఖార్తయై కచునిచెంతకు వచ్చి యిట్లనియె. 207

దేవయాని కచుని వరించి నిరాకరింపఁబడుట.

చ. సలుపులఁ దేనె లొల్కు మునుఁ ♦ బొట్టులఁ గమ్మఁగ గ్రుమ్మరించి న
వ్వులఁ బవరమ్ములో చిలిక ♦ పొత్తులఁ జిత్తము గుత్తఁ జేసి వె
న్నలపులు ముంచి చక్కఁ గలఁచి ♦ నామహృదయం బిది దొంగిలించి పో
నలె నని చూచుమంటి మఱు ♦ వా! యిటు పోలునె సిద్ధు డెద్దుమూ. 209

ఉ. *చేతులు గాన్మొ బట్టుకొని ♦ చెప్పఁగ నొప్పిమాట లెవ్వియే
నాతెల మిట్టి భాస నిక్షి ♦ నామెడ నంచి గుణాఁబు గట్టి సం

* పాణిగ్రహణము చేసి, సప్తపదములఁ క్రొక్కించి, ధర్మైకపత్నీవాక్యములు చెప్పి, వీలుకల్గి చెల్లము నె
త్తిపై పెట్టి ప్రమాణము చేసి, మంగళసూత్రము గట్టి వివాహము చేసికొనవలయు నని స్వస్వర్ణిష్ఠము. సూ
త్ర = సూత్రము; ఉపత్ర = ఆపలంబనము.

ప్రీతి పుటించితే నుమకు ♦ వీడి నెవంబు గణింప కొప్పి నే
నూతగఁ బోని పా మ్మనుచు ♦ నుందును గా కిటు పోవ నిత్తునే. 210

వ. అని యిట్లు సాభిప్రాయంబుగాఁ బలికి మఱియు. 211

ఉ. ఈవు సువంశసంభవుఁడ ♦ వేను సునంశసముద్భవ గరిం
బీవు నతిష్ఠుఁ డౌనసుగి ♦ వేను వరిష్ఠను గన్నె నెన్నఁ గా
నీవును నేను గూడుకొన ♦ నీప్సను బొలును గూడిన ట్లగుం
గావునఁ బెండ్లియాడి నను ♦ గాతుకముం గలిగింపవే పయ్య. 212

క. ఇది కోరి కాదె ని న్నా, త్రిదశారులు చంప నొంప ♦ దిగు లంది గురుం
బదిపదులు వేఁడి మఱి మఱి, బ్రదికించుచు నచ్చిలిం గ్ర ♦ సాపాధోధీ. 213

క. నావ్రుఁడు గచుఁ డధికవిషా, దావిలహృత్పద్ముఁ డగుచు ♦ నను ని ట్లయయో
వానియు వరుసయుఁ దలఁపక, యీవరుసఁ బలుకఁ జెల్లు ♦ నే గురుపుత్త్రీ. 214

ఆ. గురుపు తనఁటి శిష్య ♦ కోటికి గురుపుత్త్రి, చెల్లె లగును వావి ♦ చెల్లుబడిని
గాన నిప్ప నేను ♦ గావ్యనికషపుఁ, బొడమినాని మిట్లు ♦ నొసఁగ వలదు. 215

క. ధర్మముఁ బోకార్చి చ, ము, శ్మ్మశానములకుఁ బోవుటిది ♦ కష్టాత్ముండ
న్నిర్మలవివేకశూన్యుఁడు, దుర్మరణము నొంది సరికి ♦ ధనిఁ బడుదు గోగి. 216

కచుఁడు దానవులు నిమ్మడు నొండొరులు శపించుకొనుట.

న. నీవు నాకు సాక్షాద్గోసరివి గాని మఱి యొకరుండు గా నట్టినీ విట్టియధర్మంబు లాడక
నన్ను నియఁ జూపు మేను బోయినచ్చెద నంపిపుచ్చు మని ప్రార్థించుటయు నాపె
పెప్పు వెఱుగుఁబమచ్చరంబు నిన్నుఁ బెండ్లియాడఁ గొండెం తాస పెట్టుకొని యుస్న
ని న్నిట్లు చేసితివి గావున నీకు సంజీవనివిద్య సిద్ధింపకుండుఁ గావుత మని శాపం బిచ్చినఁ
గచుండు నేను ధర్మవిధంబు తప్పనివాఁడ నేని నాకు సిద్ధింపకున్నను నే నిచ్చినవారి కీ
విద్య సిద్ధించెడు ని ఎధర్మిష్ఠనర్తని వైతివి గావున బ్రాహ్మణేతరుండు నీకు భర్త
యగుఁగాక యని ప్రతిశాపం బిచ్చి స్వర్గంబునకు నిర్గమించి మృతసంజీవనివిద్య హృ
ద్యం బని యెల్లసురల కుపదేశించి కృతార్థులం జేసె నిట వృషపర్వనికూతురు శర్మిష్ఠ
యొక్కనాఁడు. 217

ఉత్సాహము. *కిన్నకాసహస్ర మంటఁ ♦ గదలి చేవయానితో
వన్న మూసకోవరింబు ♦ పజ్జఁ బెట్టి పుట్టముల్
కిన్న లాడి సీట వచ్చి ♦ గాలిఁ గలియువాని న
న్యోన్యవినిమయంబు గాఁగ ♦ నవధరించి రత్తఱిఁ. 218

* ఆవధరించి = తాల్చి.

వ. శర్మిష్ఠ దేవయానిపరిభాషంబు గట్టిన దేవయాని దానిపుట్టంబుఁ గట్ట రోసి. 219

క.† నీతాతకు నీతండ్రికి, నీతోయమునారి కెల్ల ♦ నెఱి నారాధ్యుం
డై తనరు దైత్యగురుకుఁ, గూఁతుర నే బూజ్యురాలఁ ♦ గొమ లంపఁ గదే. 220

సీ. నాకట్టుపుట్టంబు ♦ నీ కేల కట్టంగ, నిమ్మెలఁ గిట్ట నా ♦ కేమి వచ్చె
నన మండి శర్మిష్ఠ ♦ యను నేను రాకన్నె, నను నీవు గొలుచుట ♦ నాయ మగును
నీతండ్రి నాతండ్రి ♦ నిలిచినవో నిల్వ, రాదు భవంచియే ♦ బ్రదుక నలయు
నిమ్మహి మీవాన ♦ లందఱు మాయిండ్ల, భిక్షాటనము చేసి ♦ పోఁగనారు

ఆ. నీకు దేటి గర్వ ♦ మేఁ గట్టుపుట్టంబు, నీకుఁ గట్ట రాదు ♦ నాక యేమి
యనుచు నెగ్గులాడి ♦ యాదేవయానిని, బడుగఁ ద్రోచి నూత ♦ మెడలె నంతి. 221

చ. నహుషుఁ కాత్మజుండగు నుజ ♦ నప్రమితుండు యయాతి నేల కా
గహనముఁ జొచ్చి శ్రాంతుఁడగు ♦ నుండఁబిపాసితుఁ డై మెలంగుచున్
గుహవలెఁ గప్పి యున్నయొక ♦ కూపముగం దనలార్చ్చలోలనా
గ్రహమతి గోజుదానిఁ గనె ♦ గందొనవిందుగ దేవయానినిన్. 222

మ. కని నీవెవ్వఁడవా నెవ్వతివి యగా ♦ కాంతారమధ్యంబునం
జనుదే నేమి తృణావృతంబును భయా ♦ స్థానంబు నిన్నూతిలో
వసటం గుందఁగ నేల నెప్పు మనస ♦ వ్యామోహి నెన్నిద్దురం
గనువారిఁ బ్రదికించుభాగ్యవు కే ♦ గణ్యం జగన్మాన్యకా. 223

యయాతి దేవయాని నుద్ధరించుట.

వ. ప్రమాదనశంబున నిందుఁ బడి నిందుమన్నదాన నీ వార్తత్రాణపరాయణుండవుం
గులీనుఁడ వని నే నెఱుంగుదు ననుగ్రహించి నన్నుద్ధరింపు మని ప్రార్థించి తనదక్షిణ
హస్తం బెత్తుటయు నత్తాపసశేఖర్యుండును దన్ను నుండి దానిం గ్రహించి నూయి
వ. వారును వానిం గౌఁగిలించుకొని తమమంచికాలంబుఁ బ్రశంసించుకొనుచుండి నిపుణ భీమసేనుండు తనతల్లికి నన్నదమ్ములకును దుర్యోధనుడు చేసిన పాపంబును నాగలోకన మాచారంబును జెప్పి నప్పుడు ధర్మతనయుం డిపరినమార్థంబు నెవ్వరికిని దలియ నిక మీ రెల్లరు నేమఱ కుండ్రు గావుత మని ప్రబోధించి తాను వసుతమ్ములం గూడి యప్ర మత్తుం డయి యుండె నంత దుర్యోధనుండును భీమసేనుఁ డాగమనంబునకుఁ జూ పోపక పరితపించి కర్ణశకునిదుశ్శాసనాదులతో దురాలోచనంబు చేసి మఱియు ననే కాభ్యుపాయంబుల నప్పాండవుల హింసింపం దొడంగె నప్పుడు. 270

దుర్యోధనునిదుష్కార్యములు.

చ. మఱి యొకనాఁడు క్రూరుఁ డగు♦మానవనాథుఁడు సంప సూత్తుఁ డిఁ
గొఱకు మహోగ్రసర్పములఁ ♦ గుక్కినభీముని సర్వసంధుల
గఅవఁగఁ జేసెఁ గాని యుర♦గంబులకోఱలు వానిమేనిలో
ల్వొఱుకఁగ లేక పోయెను బ♦లం జెదపుర్వులు గొట్టఁ జాలునే. 271

తే. కఱుచునంతసె మేల్కొ ని ♦ గాలికొమకు, సమరి కడకాలఁ బొమ్ముల ♦ సమయఁ జేసి
చఱచె నఱచేత సారథిఁ ♦ జచ్చె వాఁడు,ముక్కు-లను నోట నెత్తురు ♦ గ్రక్కు గొనుచు. 272

క. మరియొకనాఁ డన్నంబున, గురువిషముం గలిసి పెట్టఁ♦ గురుపతి దానిం
గరువలిపట్టి మెసంగె న,చిర మమృతముఁ♦బోలె నదియుఁ ♦ జీర్ణం బయ్యెన్. 273

వ. మఱియు ని ట్లనేకవిధంబులఁ దమకు దుర్యోధనాదులు చేయునెగ్గు లన్నియుఁ బాండవేయు లెఱింగి లగ్గు లని తలంచి వారిపై సమర్షం బూనక విమరుండు చెప్పిన చొప్పునం బ్రవర్తిల్లుచుఁ గురుపితామహానుమతంబుఁ గృపాచార్యునొద్దఁ గౌరవు లంతో వినువిద్యం గఱచుచుండి రనిన జనమేజయుండు వై శంపాయనున కిట్లనియె.274

ఆ. కురుకుమారు లెల్లఁ ♦ బరమాస్త్రవిద్యలు, దోఁ
ఁకుఁ డనెఁగురునితోడఁ జదివి
రనుచు విందునుగృపుఁ ♦డనఁగ నెవ్వఁడు మాకు, వానిచరిత మెలుప ♦వలయు నిపుడు.

వ. అనిన వైశంపాయనుం డి ట్లనియె. 276

కృపాచార్యులవృత్తాంతము.

మ. తనరుం గౌతముఁ డగ్నిమునిందుర్వీడు శర♦ద్వంతుండు నా వానికిఁ
దనయుం డమ్ములతోడఁ బుట్టి శ్రుతుల ♦ స్వల్పింప కస్త్రావలిం
గనువేడ్కం దపమున్న నించుఁ దపు భయా♦క్రాంతాత్ముఁడై తత్తపం
బును వారింపఁగఁ బుచ్చె జానపది యగ్ర♦పూఁబోఁడి సద్భోటికిఁ. 277

సీ. క్రతుభుగంగ దానిఁ ♦ గని శరద్వంతుండు,మహసిజాహతుఁ డయి♦ తనువు మఱచె
సంత శేతఃపాతి ♦ మగు నటఁగి యంతండు, విల్లమ్ములను విడి ♦ వెడలి పోయె
నది శర స్తంభము♦నం దొల్కి ద్వివిధ మై, పుత్త్రీఁడుఁ బుత్త్రియుఁ ♦ బొడమి రిందు
నపుడు శంతనుఁ డట ♦ కరుదెంచి వారిని, గొనిపోయి కృపఁ బెంచు♦కొనియె దానఁ

తే. గృపుఁడు కృపి యనుసేహి ♦యిర్వురుఁ గొప్పి, రింత నాశరద్వంతుండు ♦నటకు వచ్చి
వారు తనకన్నవా రని ♦ గోరఁ జెప్పి,తనయు నుపనీతుఁ జేసె ♦ద్ధరణిసురుఁడు. 278

మ. విలసత్పర్వజ్ఞఁ గృపుండు విప్రులకడ ♦ న్వేదంబులు న్శాస్త్రముల్
లలితాస్త్రప్రతిపాదకంబులుగ నె♦ల్ల న్నేర్చి విద్వాంసుఁ డై
నెలయం దండ్రికడం జతుర్విధధను♦ర్వేదంబు సాంతంబుగాఁ
దెలియ న్నేర్చి చుచాచుచుండఁగనెఁ బృ♦థ్వీం బొల్చె నాచార్యుఁ డై. 279

మ. పితృపుత్త్రప్రతిమానుఁ డౌట నతనిం ♦ బ్రేమించి పూజించి భా
రతవంశోత్తరుఁ డైన సభీష్ముఁ డటఁ గౌ♦త్స్యవ్రతము న్వానితో
శ్రుతి మొప్పన్ నిలువిద్య నేర్పఁ బనుపం ♦ జూల్కం గృపాచార్యశి
క్షితుఁ జేఁ కొనివపాండవుల్ దొలుత వా♦సిం గాంచి రొక్కింతగన్. 280

వ. మఱియును వారికి ధనురాచార్యుం డగుద్రోణునివృత్తాంతంబు సెప్పెద వినుమని
వైశంపాయనుండు వెండియు. 281

ద్రోణునివృత్తాంతము.

శా. సద్వేదోపరతాంతరంగుఁడు భర♦ద్వాజుండు నా మౌని గం
గాద్వారంబున కేగి స్నానము దగం ♦ గావించుచుండంగ సం
పద్వామాక్షి యలర్క ఘృతాచి యటక్ర♦ వయ్యాళి కై రాగ నా
విద్వద్వంద్యుఁడు దానిఁ జూచి విగళ♦ద్వీర్యుం డనార్యుండు నై. 282

ఆ. అయ్యమోహమీర్ష్య ♦ మత్తఁడొక్కద్రోణంబు,నంను సంగ్రహింప ♦ నందుఁ బుట్టి
గురునియంశమునను ♦వసుమూర్తి ద్రోణుఁడ,బాలసూర్యుఁడోని♦బాలుఁడొకఁడు.

తే. అలభరద్వాజుఁడను సఖుం ♦ డైనపృషతుఁ, డనెడుపాంచాలపతి తపం ♦బునఁ గడంగి
మేనకాదర్శనంబున ♦ నైనఁగుంది,సాతమును దనపదమునఁ ♦ బ్రీతి నుండఁగాఁ. 284

వ. దానంజేసి ద్రుపదుండును నాసొమ్మకొమరుకు పుట్టిన వాని శాంతద్వాజునిచెంత నిడి స్వగృహంబు రాజ్య మేలం జనియె నంత. 285

చ. ద్రుపదుఁడు ద్రోణుఁడుం దమలోఁ ♦ దోమను నీడయు నైనసూని నె
ల్లపుడును గూడిమాడి వసు♦లంబు మెలంగుచు నాట లాడుచున్
ఱిం లోకమంచ మొక్కఁ డెయ్యె♦కంచముండఁగ మొక్కఁ డ్రాగ్దులక్
సుపచేయంబునం జదువు♦చు నిర్వులవిద్యలు నేర్చి రొక్కచోఁ. 286

క. పాలును నీళ్లును బోలెం, బాలురు వా రలరు♦పుడు ♦ పలికెం ద్రుపదుం
డేలిక నై పాంచాలము, లేలెడుతఱి నీవ నాకు ♦ హితుఁడవ్వు మటంచున్. 287

ఆ. నేను నాది కాని ♦ నెలయంగఁ బాంచాల,పతివి నీవ నీకు ♦ వలసినట్లు
పుడమినేలఁ మెల్ల ♦ నడపించి ను న్నేలు, మనుచుఁ దొయ్యలి మేలు ♦ మలువ నన్నఁ.

వ. అవి ద్రోణుఁడును వాగ్దత్తంబు సేసి కాంపిల్యంబు ద్రుపదుండు పాంచాలదేశంబు నకుఁ బట్టాభిషిక్తుం గావించి ద్రోణుండును దనకుఁ స్వర్గధామంబు సేసిన సఖుని వేఁడుకవలఁ, వేఁడవేదాగమంబులును ధనుర్వేదంబునుం గఱచి సకలవిద్యాపారంగతుం డై త్రిమార్గంబు, నాగ్నేయాదిదివ్యాస్త్రంబులు నడపి కృతకృత్యుం డై కృపాచార్యునిచేలియలిఁ గృపిని వెండ్లియాడి దానియం దొక్క కుమారునిఁ గనియె నతండు. 289

క. అశ్వత్థామ యటంచును, శశ్వద్రావమునఁ బుట్టు♦సమయము స్వర్
డశ్వత్థామ యటంచును, శాశ్వతనామంబు మిన్ను ♦ చనుచుచు నిలిచెన్. 290

వ. ఇట్లు పుట్టుంబి యైన భరద్వాజుండును. 291

మ. ఇలు నీర్వా ధరమై ధనార్థి యగుచుం ♦ బృద్ధిన్ ధరం బెచ్చువా
రలఁ జింతింపుచు రామకథ్ను విని హ♦ర్షం బంది డెంకంబునం
చెలియం బోయి మహేంద్రపర్వతమునం ♦ దీపించు నాభార్గవు
లలి వీక్షించి సమస్కరించి పలికెన్ ♦ బ్రార్థించి యర్థించుచున్. 292

క. భారద్వాజుఁడ నే సం,సారార్ణవ మీఁద నర్థ♦సంభృతతరి నీ
కారుణ్యంబునఁ బడయం, గా రామా! వచ్చినాఁడఁ ♦ గాదె నీకడకున్. 293

వ. అనినం బరశురాముం డి ట్లనియె. 294

మ. ఎలమిన్ రత్నము లాదిగాఁ గలధనం ♦ బెల్లన్ సమర్పించి వి
ప్రుల కీభూతల మెల్లఁ గశ్యపునకున్ ♦ ము న్నిచ్చితిం దానధా
రలు వొంగన్ దపమున్ననాకడ శరీ♦రం బస్త్రశస్త్రంబులుం
గల విం దేది యభీష్ట మో తెలుపు మే♦ గాదాడ నీ కిచ్చెదన్. 295

చ. అసవుము సస్త్రశస్త్రములు♦యంతటిపాటిధనంబు లోకమం
దొనర దొకంపు సర్వజగ♦దుస్నత దాని సనుగ్రహింపు నా
కని భృగురాముచేత మహి♦తాస్త్రములు న్వీలువిద్యయుం గ్రమం
బుసఁ గృతకృత్యుఁ డై పడసి ♦ పోయె ఘటోద్భవుఁ డింటి కంతటన్. 296

ద్రోణుని ద్రుపదుఁడు నిరసించుట.

క. తనబాలసఖుఁడు ద్రుపదుఁడు, మును చేసిన బాసకలిమిఁ ♦ బోషించెదఁ బ
స్నని పాంచాలము చని యా,తనిఁ గని తనరాక దెలిపి ♦ తగ ని ట్లనియెన్. 297

ఉ. బాలసఖుండ సిన్నఁ బెడఁ♦బాయక యెప్డు మెలంగు వాఁడ సీ
కోలి మహాఁపకారిములు ♦ నుండిసవాఁడఁ గలావిశేషముల్
చాలఁగ నిన్నుఁ గూడి కిల♦చక్కఁ నెఱింగినవాఁడ నోయి పాం
చాలుఁడ నచ్చినాఁడ నుడి ♦ సాగఁగ ద్రోణుఁడ సన్నె ఱుంగుదే. 298

వ. అని పలికిన ధర్మచాంధ్రుం డై విన సహింపక ద్రుపదుం డి ట్లనియె. 299

ఉ. ఎక్కఁడివాఁడ వోరిపసి♦హీనుఁడ కాఱులు నల్కఁ జూచి తీ
వెక్కఁడ నే ని దెక్కఁడ స♦యింప సఖిత్వముఁ గొం ట దెక్కఁ డీ
యిసు,వఁ వాఁ తెమ్మ మొక♦యింత యెఱుంగక నేస్తకాఁడ నే
నిక్కఁట సన్వి మి మ్మనుచు ♦ నాడెద దొంగతెఱంగు దోఁపఁగన్. 300

క. బిచ్చపు బాఁపనితో నే, నెచ్చట సఖ్యంబు చేసి ♦ యెఱుఁగను బో పో
మ్మెచ్చటి కై నను నింకిట, నచ్చిలివేఁ బిండివెట్టి♦వై చెద నిన్నున్. 301

తే. వేదవిప్రుఁడ పీపు భూ♦విభుఁడ నేను, నీకు నాకును నెయ్య మ♦వాకు నాకు
లోకమున సిగ్గు వెంచెదఁ ♦ గాక మాఱు, వలుక కెం దేని బొమ్మ వే ♦ నిలక యిచట.

ద్రోణుఁడు హస్తిపురికి వచ్చుట.

వ. అని దురాత్మకై శ్వర్యగర్వంబునం గన్ను గానక పలికినపలుకులు విని ద్రోణుం డవమా
నామర్షఘూర్ణమానమానసుం డై యెద్దియుం జేయ నేరక పుత్రమిత్రకళత్రాగ్నిహో
త్రాదులతోఁ గూడి కరిపురంబున కరుగుదెంచి శ్యాలకునియింటఁ బ్రచ్ఛన్నంబుగా విడిసి

యుండె నాసమయంబున నపు డుపుసు కృపాచార్యానంతరంబున నశ్వత్థామ తనొక్కరు
లెఱుంగకుండఁ గురుకుమారులనెల్ల శస్త్రంబున దిద్దుచుండు నిట్లు కొన్నిదినంబులు
గడచిన వెనుక నొక్కనాఁడు. 303

చ. *కురునుతు లెల్లరుం బురికిఁ బొంతసమీపమునందుఁ జేరి మ
త్సరమునఁ గొందరుం గెలువ దండముతోఁ గొనిబిళ్ళఁ గొట్టుచున్
గర మరుదంద నాసుతునకాలమునం దలవీట మీఁదికిన్
సరగున లేచి చెంగట నె సంగునొకానొకనూతిలోఁ బడెన్. 304

ఆ. పడినదానిఁ బైకి వెడలఁ దీయఁగ లేక, మెడలు వంచి నూతి యంచుఁ జూచు
చున్నయపుడు బసుగు బొగడలి పొడ లొక్కండు, వచ్చి వారు పలికె నాయు చూచి.

క. భరతాశ్వత్థామాయజాతులు, ధరణీశ్వరపుత్త్రు లీరు తగునే మీ కి
ట్లురుక కను చుంట వీట, సరగున వెడలింప లేక చాలఁగ్గాలు బలే. 306

వ. అని పరిహసించుచు నిజాంగుళివేష్టనంబునుం దీసి పడవైచి వాని కొక్క యిషీకప్రయో
గంబునఁ గూపంబునుండి వెడలఁ దిగిచి కుమారుల కొసంగుటయు వా రెల్ల విస్మ
యంబునొంది పోయి గాంగేయున కెఱిఁగించిన నతఁడు తనలోఁ దోఁచి వారి కాజ్ఞ యొ
సంగె వారును మరలి వచ్చి ద్రోణుం దోడ్కొని పోయి చూపిరి భీష్మునకును. 307

క. అనుపూర్వ మయినగురుఁ డితఁడు మనమున నుత్సాహించి యను మీ రెవనో
ఘను లిటకు రాఁగ హేతువు, వినఁ గోరుచు నున్నవాఁడ విప్రవరేణ్యా. 308

వ. అనిన ద్రోణుం డిట్లనియె. 309

క. భారద్వాజుఁడ ద్రోణము, కారణమున ద్రోణుఁ డనఁగఁ గ్రాలినవాఁడన్
గౌరవుల కెల్ల గురు వగు, శౌరద్వతుఁ డతఁడు నాకు శ్వశురుఁడు సుమ్ము. 310

సీ. వడుగ నై యున్నవే శుఁ డమునుసీంద్రుని,కడ ధనుర్వేదంబుఁ గఱచునాఁడు
సహపాఠియై యిష్ట సఖుఁ డైన ద్రుపదుండు, తాను బొంచాలేశుఁ డైన నాకు
నొలికింతు నర్థరా సుల నెల్ల నని చెప్పి, పోవ నే గేస్తు నై పుత్త్రు గంటి
ధనము లేమిఁ గుటుంబ మును భరింపఁగ నస,మర్థుండ నయ్యు ధనార్థి నగుచు

తే. పృషతసుతునొద్ద కేగి న న్నెఱుఁగఁ జెప్ప, వాఁడు రాజ్యమదంబునఁ బొడ దప్పి
కన్ను గానక యవమాన మున్నఁ జేసి, నన్నుఁ బెగడిన నిట వచ్చి నాఁడ నేను.

---

* గొనిబిళ్ళ = పీట; యువాకారప్రాదేశమాత్రకాష్ఠము. దీనిని హస్తమాత్రదండమున మీఁదిమీఁదికిఁ గొట్టి బాలురు క్రీడింతురు. "క్రీడంతోపీటయాత్రా" (సం. భా.) పీటను గొనిబిళ్ళ యనియు గోనిబిళ్ళ యనియు గొనికజ్జయనియు గోదావరిమండలమున వాడుదురు.

చ. మునివరనంశమందు జనిఁ ♦ బొందుట దుష్టపరిగ్రహంబు సే
యను మది రోసి మో మెఱుఁగ♦నట్టిధనాఢ్యులపాల వేఁడకో
లనుచిత మంచు మాని కొడు ♦ కాఁకలి కేడ్వ మదిం గలంగి నేఁ
జనఁ దగుమిత్రమే యని వె♦సం జని యి ట్లయితెం గురూద్వహా. 312

ఉ. *కల్గినపిండినీ ళ్లెపుడుఁ ♦ గమ్మనిపా లని క్రోలునాసుతుం
డా ల్గులవారిబిడ్డ లపు ♦ డిప్పుడి పిండినపాలు క్రోలుచో
మూల్గుచు నేడ్వ నెడ్లు నను ♦ బ్రయ్యఁగఁ దిట్టఁగ లేమి కోడి నే
నల్గుల మేఁగఁ బాఁడిపసి ♦ నైన నతిం డిడు నంచు నెంచితిఁ. 313

వ. అనినం గురుపితామహుండును. 314

క. నిను నే నెఱుఁగుదు రామున,కును మించినమేటి వీవు ♦ గుణసంపదఁ దో
డ్కొ ని రాఁ దలంచు చుండఁక, ఘనభాగ్యముకతన నీవ ♦ కస్పట్టితిటఁ. 315

ఆ. ఇల ధనాఢ్యసంబు ♦ నలుపఁ దత్క్రియలకై,విసుగఁ దిరిగెదనిరు♦వేద కరయఁ
బెన్నిధాన మింటి♦పెనిటిలో దొరికిన,కరణి నీవు మాకు ♦ దొరిక తిపుము. 316

క. కొన్నులకుఁ గలవిత్తము, ధారుణిరాజ్యంబు వస్తు♦తతు లస్మియు నో
భూర్విభావ నీవియ, వీ రెల్లరు నీదుప్రజలు ♦ వే యేమిటికిఁ. 317

వ. నీ వీకురుకులమాకుల కెల్ల నస్త్రగురుండ వై మాయింట సకలోపభోగంబు లను
భవించుచుఁ బూజనీయుండ వై సుఖిం బుండు మని. 318

చ. తనియఁగ వాని కిక్కు రుపి♦తామహుఁ డిచ్చు నెసఁగి ధాన్యముల్
ధనములు వస్తువాహనము♦దాయములుల్ నరదివ్యసౌధము
న్నమలు నెల్ల నన్నసం మొ♦నర్చి శరాసనవిద్యలందు వీ
రిని స్పృహకృత్యు లై మెలఁగు♦రీతి నెనర్చుము విప్రపుంగవా. 319

వ. అని భీష్ముండు చెప్పిన క్రోణుండు నప్పాండవధార్తరాష్ట్రాది కురుకుమారులనెల్ల
నంతేవాసులుగాఁ బరిగ్రహించి కరిపురంబున నివసించియుండె ననిన శౌనకాదు
లవ్వలికథ చెప్పుమనుటయు. 320

ఆశ్వాసాంతము.

మ. విభవాధిక్యముతోఁ బ్రభుత్వగతితో ♦ విద్యావిశేషంబుతో
శుభసంపర్కముతోఁ బ్రభాగరిమతో ♦ శుద్ధస్వభావంబుతో

* ఆల్గులము – పాఠ.

ఋభురాట్సంపదతోఁ దలిర్చుసనఘుఁ ♦ శ్రీచంద్రికాళీశ్వరి
ప్రభుచంద్రుం గరుణించి ప్రోనఁగదె శే♦ర్వా సర్వలోకేశ్వరా!. 321

గద్యము. ఇది శ్రీమదఘునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వగిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయినశ్రీకృష్ణభారతంబునం
దాదిపర్వంబు ష ష్ఠాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

శ్రీబాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఆదిపర్వము—సప్తమాశ్వాసము.



మన్మార్కండేయమి
హాముని పరమాశ్రిమక్ష మావాసలస
ద్భూమిసుపర్వపరిణుతా
సామాన్యమహాప్రభావ సదమలభావా! 1

ద్రోణుడు కురురాజుల కెల్ల విలువిద్య గఱపుట.

వ. అక్కథకుండు శౌనకాది మహామునుల కి ట్లనియె నట్లు ద్రోణుం డాకురుమారుల నెల్ల శిష్యులుగాఁ బ్రతిగ్రహించి సంతోషితస్వాంతుం డై యేకాంతంబున వారితో ని ట్లనియె. 2

శా. మి మ్మెల్ల నవిలువిద్య నేర్పరులఁ గా మే లెంచి కావింతుఁ గా
ర్య మొక్కం డగు నాకు నిం కెవఁ డానర్పం జాలుఁ జెప్పండు నా
దమ్ముం గా దినునట్లు వాంచి మొగముల్ దా రున్న నయ్యర్జునుఁ
డమ్మై నేను బానర్పఁ జాలుదు ననెన్ సానందచిత్తంబునన్. 3

క. అని పూని పలుకుకుంతీ,తనయునిఁ బ్రియమువఁ గ్రుచ్చి తనకౌఁగిటిలోఁ
గొని శిరము పుడికి మూర్కొ నె, ధనురాచార్యుండు సమ్మదంబునఁ బేర్మిన్. 4

వ. అనంతరంబ ద్రోణుండు కురుకుమారులకెల్ల విలువిద్య గఱపుచుండె నది విని యాదవవృష్ణిభోజాంధకాదులు నెల్లదేశంబులరాజపుత్త్రులును వచ్చి వారితోఁ గల సి విద్యం గఱచుచుండి రంత. 5

క. రాధేయుఁడు విలువిద్యం, బోధింపంబడుచు నిందఁ బుత్త్రునితోడన్
గాథల కెక్కం గైకొ నె, నాధృతరాష్ట్రజునికూర్మి నధికస్పర్ధన్. 6

క. శరలాఘవసౌష్ఠవముల, గురుతరశస్త్రాస్త్రవిద్యఁ గోవిదు లెన్నన్
నరుఁ డధికుఁ డగుచు గురునకుఁ, బరమప్రేమానుబంధబంధురుఁ డయ్యెన్. 7

తే. కొమరునకుఁదండ్రిమిక్కిలికూర్చి విద్య, చెప్పెడిని గాన గురుపుత్త్రు♦నెప్పుడువిడ
కిం[1]ద్రపుత్త్రుఁడు మెలఁగుచు ♦ నెల్లశస్త్ర,విద్యలను నేర్చె ద్రోణుని♦విశ్రుతకృప. 8

చ. ఎవరును లేనిచో సుతున ♦ కెక్కువ నేర్పెదఁ గాత మంచుఁ దా
నవలకుఁ బుచ్చ నెంచి గుడుఁ ♦ డంతఱికిన్ జిఱువాతికుండలన్
దవుపెనువాత నో ప్పెసఁగు♦దానిని సూనున కిచ్చి మీ రొగిన్
బ్రబిమలవారి నించుకొని ♦ రా వలయు న్నది కేగి నావుఱున్. 9

ఆ. కొమరులెల్లఁ బోయి♦కొనుచుండ జలములు, వడిగఁ గుండ నిండ♦నడచె ద్రోణి
ఘల్లుఘల్లుమను కుండి ♦ వారుణాస్త్రంబున, నించి వాని ననుస♦రించె నపుడు. 10

మ. గురుశస్త్రాస్త్రసమంచితుం డగుచు నా♦కుంతీసుతుం డొప్ప న
గ్గురువర్యుం డెపుడుం దమంబునను గై ♦కోఁ బెట్ట కాక్రీడి కో
గిర మన్న న్వాని సూతుఁ డట్టులు మెలఁ♦గెం గజ్జె యొండొక్కరా
తిరిలో సాపడుచుండ నట్టి మలఁగెం ♦ దీపంబు వాతాహతిన్. 11

వ. అప్పు డాచీఁకటియందు సతం డెప్పటివలె నలవాటున నన్నంబు నోటియందుఁ
బెట్టుకొని విద్యలెల్ల ని ట్లభ్యాసవశంబునం బడయ సాధ్యంబు లని నిశ్చయించి.

ఉ. చీఁకటిలోన నేయుటలు ♦ చెచ్చెర నేరిచి యొక్కకాత్రిఁ బెం
జీఁకటి నొక్కలక్ష్యము ర♦చించి శరంబుల నేయఁ జొచ్చినన్
వేగిరపుశింజినీధ్వనిని ♦ విస్ఫధనుర్ధరు వేగుచెంచి లో
నాఁకఁ దొఱంగి మెచ్చి బిగి♦యం చనకొఁగిటఁ జేర్చి యిట్లనున్. 13

శా. నీకంటెన్ ఘనుఁ డెవ్వఁ డస్త్రమున నీ♦నిర్మాణమం దెచ్చటన్
లేకుండం బొనరింతుఁ జూడు మిదె నా♦నిర్మిద్రసామర్థ్య మో
పాకారిప్రభవా యటం చతనికిన్ ♦ ఎవ్వండ్వాదియుద్ధంబులున్
లోకాతీతశరప్రయోగవిధులున్ ♦ ద్రోణుండు నేర్పె న్దగన్. 14

వ. మఱియు గజాశ్వరథాదులయందును గదాసితోమరప్రాసాదులయందును నానా
విధవ్యూహరచనాభేదనాదులయందునుం బ్రవీణుం గావించె నిట్లు కుమారుల
నందఱ నారితేఱం జేయుచున్నచాపాచార్యులప్రసిద్ధి విని. 15

ఏకలవ్యనిచరిత్రము.

పంచచామరము. హిరణ్యధన్వుఁ డన్ని షాదు♦నేకలవ్యుఁ డక్సుతుం
డరిప్రమాపణోపయోగ ♦ మస్త్రవిద్యఁ గోరి రా
గురుండు వాని శిష్యుఁ జేసి♦కో నిరాకరింప వాఁ
డరణ్యమందు మంటిద్రోణు ♦ నాపి నేర్చెవిద్యలన్. 16

ఆ. గుఱియుఁ బట్టుదలయు ♦ గురుభక్తియును గల్గి, విడక పూని పనికిఁ ♦ గడఁగి లేని
పృథివియందు నెంత♦లెంత లైనను నిర్వ,హింప వచ్చు జనుల ♦ కిది నిజంబు. 17

సీ. ఇట రాకుమారు లొ♦క్కట నందఱును గురు,ననుమతి వేఁటకై ♦ చనిరి వనికి
నపు డొకసారమే♦యము దప్పి యేకల,వ్యుఁ జూచి మొఱఁగిన♦నులివువలన
నలిగి వాఁ డేనువా♦లమ్ముల దానిమో,మున నేసి తోలిన ♦ నదియు బెదరి
కఱకుటమ్ములతోడఁ ♦ గడువడి నచ్చుడుఁ, గని వారు విస్మయం♦బునొంది

తే. యిట్టు లొకయమ్ము వేసిన ♦ ట్లేసె బెక్కు
లక్క జమ్ముగ వాఁ డెవఁ♦డొక్కొ యనుచు
వనము నల్దిక్కు లోయుచు ♦ వచ్చువార
లమలతల మగు నొక్క ది♦వ్యాశ్రమమున. 18

చ. కని యొకమంటిబొమ్మకడఁ ♦ గాథుల మ్రొక్కుచు లక్ష్య మేయుచుం
దు రెరవానిఁ గాటుకను ♦ దాఁటిన నల్లనిమేనివానిఁ జే
బనుపడువిల్లు నమ్ము గల♦వాని మృగాదులమేనులెల్లఁ దు
త్తునియలు సేయువాఁ బులి♦తోలు ధరించినవాని వానినిఁ. 19

వ. ఇట్లు కని వాకు వానినిలాఘవంబున కచ్చెరుపడి మెచ్చుచు నీ వెవ్వండ వని
యడిగిన వాఁ డిట్లనియె. 20

క. ధనుర్వేదాచార్యునిశిష్యుఁడ, ధనదుని కెన యగుహిరణ్యా♦ధన్వనిసుతుఁడఁ
బరచరసేనాసహితుఁడ, నసఘుఁడ నే నేకలవ్యుఁ ♦ డనియెఁదువాఁడఁ. 21

వ. అనిన వారు వాసి నెఱింగి కరిపురంబునకు మరలి చని,ద్రోణున కది యంతయుం
జెప్పి రిప్పుడు రహస్యంబునఁ నజ్ఞనుం డాచార్యున కిట్లనియె. 22

శా. నీకు నిర్మించి వాఁ డీజగమునఁ ♦ లేకుండ విద్విద్యలఁ
బాకల్యంబుగఁ గూర్తు నంటి రిటు ము ♦ న్నాకంకె మీకంకె నీ
లోకోత్పాతముకంకె మించినబలా♦భ్యుం డొక్కరుం డొప్పు నే
నీకంటం గనుఁగొంటి శిష్యుఁ డఁట వాఁ ♦ డీమాకు సత్యవ్రతా. 23

వ. అనిన నదరిపడి ద్రోణుం డతనిత్రో నెఱుకుకడ కరిగిన సతం డతని కెఱిఁగి నేను
మీశిష్యుండ ని ట్లారాధించి విలువిద్యలం గఱచితి ననిన గురుం డరుదంది యది
యట్టిదయేని నాకు గురుదక్షిణ యి మ్మనుటయు నతండును. 24

క. ధనమా పశుధనమా పరిజనమా వనమా కళత్ర♦జనమా కాదే
నను వగునాత్మగమా, కొనుఁ డిచ్చెద నెద్ది యైన ♦ గురుదక్షిణగఁ. 25

ఉ. నావుడు నివ్వి యెవ్వియును ♦ నాకుఁ బ్రియంబులు గావు దక్షిణా
న్నీ విడు దేనిఁ గొంక కిడు ♦ నీకుడిచేతిది పెద్దవేలు నా
దేవురు లేక సత్యనియ♦తిం దనబొట్టనఁ గొట్టి యిచ్చి మే
ధావి నిపాదుఁ డమ్మ్రిలకుఁ ♦ దాఁ జెడె నర్జునుఁ డుత్సహింపఁగన్. 26

క. తనరూపుఁ గొలిచి విద్యా,ఘనుఁ డగునయ్యెఱుకు నట్లు ♦ గావించి గురుం
డనుమానింపక దోషం, బని శిష్యున కిడినభాస ♦ యది చెల్లించెన్. 27

తే. అపుడు ధర్మజుఁ డతిరథుఁ ♦ డై మెలంగె, భీమదుర్యోధనులు గదా♦భీము లైరి
నకులసహదేవులును గ♦త్తి ♦ నలువుపడిరి, ద్రోణసుతకర్ణ లఖలా♦స్త్ర♦ధుర్యు లైరి.

చ. అతులితకీర్తిశాలి యగు♦నగ్గుసుతుల్యతరోపదేశప
ద్ధతి విలువిద్యలం దయినఁ ♦ దద్ద పరిశ్రమకౌశలంబునన్
స్తుతమతిసౌష్ఠవంబునను ♦ దోర్బలశక్తిని యుక్తి రక్తిఁ దా
నతిరథవర్యుఁ డయ్యె నరుఁ ♦ డందఱలోఁ బరుఁ డై వరుండు నై. 29

మత్త. ధూర్తు భీమునిభీమవిక్రమ♦దోర్బలప్రతిపత్తియున్
గార్తవీర్యునిఁ బోలునర్జును♦కార్ముకాదికశక్తివి
స్ఫూర్తియుం గని పాండవేయుల♦పోడిమి న్మది సైఁప కా
ధార్తరాష్ట్రులు వంత వందిరి ♦ తద్దయుం గలుపాత్ము లై.

ద్రోణుఁడు తనశిష్యులం బరీక్షించుట.

సీ. అంత వారలవిద్య ♦ యంతఁ బరీక్షింప, నరసి ద్రోణుం డొక్క♦యవసరమున
వృక్షాగ్రమున శిల్పి♦కృతిమైనకృతిమ,భాసంబు లక్ష్యంబు ♦ పదిలపఱిచి
యచ్చ భాస మేయుఁ డే♦ననినప్ప డొక్క డొక్కఁ, డందఱు సన్నద్ధ♦లై నిలుఁ డని
మున్ను ధర్మజుఁ జీరి ♦ మును పక్షిఁ జూపి నా,పలుకులు విని వెన్క♦వలయు వేయ

తే. వృక్షశాఖాగ్రమున నున్న ♦ పక్షిఁ జూడు
మనిన జూచితి నెల వేమి ♦ యనుఁడు గురుఁడు
క్రమముగా వృక్షమును నన్ను ♦ భ్రాతృవరులఁ
జూతువే యన నాతండు ♦ చూచితి ననె.

క. అది విని గురుఁ డాధర్మజుఁ, బదరుచు నీదృష్టి సెదరె ♦ బదపద లక్ష్యం
బిది యేయ నేర విం కిట, మది సెడినం బనులు సేయ ♦ మనుజున కగునే.

వ. అని యిట్లాకళ్లొక్కళ్లం గాఁ గురుకుమారాదికుమారుల నెల్లరం బిలిచి యడిగిన
వారు ధర్మజుండు సెప్పినట్ల చెప్పుటయు నంత నవ్వలఁ గవ్వడిం బిలిచి వారి
నడిగిన ట్లడిగిన నతం డతని కిట్లనియె.

ఉ. పక్షిశిరంబు మాత్రమది ♦ పారఁగఁ జూచితిఁ దచ్ఛరీరమున్
వృక్షము మిమ్ముఁ దమ్ములను ♦ వీక్షణముం బొనరింప లేదు నా
కీక్షణమందు నాజ్ఞ యిడుఁ ♦ డేయుఁగ నా గురుఁ డేయు నావుడున్
దక్షుఁ డతండు తక్షణమ ♦ ధారుణిఁ గూలఁగ నేసె భాసమున్. 34

వ. ఆచార్యుండును వానియచలదృష్టికి మెచ్చి గుచ్చి కౌఁగిలించుకొని వీనిచేత ద్రుపదగర్వాపహారణం బగు నని సంతసించు చుండె నంత నొక్కదివసంబున. 35

శా. గంగాస్నానము సేయుచుండ గురుకోఁ♦గా లొక్కగ్రాహంబు నీ
టం గన్గొంట కగోచరం బగుచుఁ బ♦ట్టం దా సమర్థుండ య
య్యుం గంజోద్భవవంశజుండు వడి రం♦ధ్రో దీని వీడింపుఁ డం
చుం గౌరవ్యులఁ బుచ్చె వా రవశత్వ♦ జూడంగ నున్నంతటన్. 36

ఉ. చాపగుణుండు వల్కనుడి ♦ జానుగులం బడిసంతలో ధను
ష్పాణితహస్తుఁ డై నరుఁడు ♦ సత్వరుఁ డై చనుదెంచి యేనువా
ల్తూపుల నేసి కోల్మాసలిఁ ♦ దుత్తునియల్గ నెనర్చి ద్రోణు న
య్యాపదనుండి కాచె జను ♦ లందఱు ని వ్వెఱఁ గంది చూడఁగన్. 37

వ. ఆధనుర్ధరుండు వాసిచేతకునుం దనయందలిప్రీతికిని జేతంబుఁ సంతసించి వాని కపుడు బ్రహ్మశిరోనామాస్త్రంబు ప్రయోగోపసంహారంబులతో నుపదేశించి యిట్లనియె. 38

క. నను స్నేయస్త్ర మగస్త్యుం, డన్న యవిడుఁ డగ్నివేశుఁ ♦ డనుముని కిచ్చెన్
సన్నుతుఁ డతఁ డిచ్చెను నా, కన్నే నిచ్చితిని నీకుఁ ♦ గుతుక మెలర్పన్. 39

ము. ఇది దివ్యాస్త్రము దీనిమాసవ్వలపై ♦ నేయంగ రా దెప్పుడున్
గదియ స్వల్పులమీఁద వేయఁ బడి లో♦కంబుల్ దహించుం గడున్
ద్రిదశారిప్రతిమానశక్తిభయ మే♦తేరం బ్రయోగింప నా
నిది సామాన్యము గాదు లోకవిదితం ♦ బింద్రాత్మజా వింటివే. 40

కుమారాస్త్రవిద్యాప్రదర్శనము.

వ. అనంతరం బాగురుం డారాజన్యకుమారులధనుర్విద్యానైశద్యమంతయు గాంచేయ విదుర కృప సోమదత్త బాహ్లీకాదులసమక్షంబునం జూప నెంచి ధృతరాష్ట్రు ననుమతంబు వడసి యొక్కనాఁడు విదురపరిష్కృతసువిశాలరంగప్రదేశంబున నెల్లవారునుం బ్రవేశకు లై యథోచితస్థానంబుల విశ్రమించి యుండ శుక్లమాల్యాంబరధరుం డై తా నశ్వత్థామతోడం బ్రవేశించి తనవెంట ననుక్రమంబుగా

రంగం బలంకరించినకుంకుమారులకెల్ల నాజ్ఞాపించిన వారును ధనుర్బాణతూణీర పాణు లై. 41

సీ. వివిధాస్త్రశస్త్రముల్ ♦ వేర్వేఱుపేరులఁ, బేర్పడ లక్షించి ♦ వేయువారు
దృఢముష్టిలాఘవ♦స్థిరసౌష్ఠవంబులు,చూప తెన్నఁగ వేడ్కఁ ♦ జూపువారు
గజవాజిరథయాన♦గతులఁ బోరాటంపుఁ,గృతులఁ గౌశల మెఱిఁ♦గించువారు
పరఘట్టసగదా♦ప్రాసాసికుంతాది,నైపుణ్య మెంతయుఁ ♦ జూపువారు

ఆ. నగుచు ద్రోణశిష్య ♦ లందఱుఁ దమతమ,యస్త్రశస్త్రభుజబ♦లాదికౌశ
లమ్ము సూపి రెల్ల ♦ రమ్మకచెల్ల మే, లనుచు గురునిశిక్ష ♦ కలరి మెచ్చ. 42

వ. ఆసమయంబున. 43

మ. త్రిదశేంద్రస్ఫులబాహుగర్వపరిపూ♦ర్తి భీమదుర్యోధనుల్
గదలం దిగ్విప్లవ రంగమధ్యమున వీఁ♦కం బూల్చి పెల్చ న్మహా
మదమాతంగములట్లు తాఁకి మిగుల ♦ న్మాత్సర్య మెచ్చ న్సభా
సదు లత్యద్భుత మందఁ జూపిరి రణా♦చచ్చక్తిసామర్థ్యముల్. 44

క. ఒండొరులగదాహతులక, మొండగుహుంకృతులు గలసి ♦ మేదిని యెల్లన్
నిండి భయంకరరవ మై, గుండియ లవియంగ నయ్యెఁ ♦ గురుభూప్రజకున్. 45

వ. విదురుం డానంరంభ బంతయు గాంధారీధృతరాష్ట్రులకుం దెలియఁ జెప్పుచుండె నప్పుడు రంగభంగభయంబున ద్రోణుం డశ్వత్థామం బంచి వారించి తాను రంగ మధ్యగతుం డై వాదిత్రంబు లుడిగించి మేఘగంభీరస్వరంబున ని ట్లనియె. 46

ఆ. కొడుకుకన్న నాకుఁ ♦ గూర్చెనుప్రియశిష్యుఁ, డింద్రసుతుఁడు వాని♦సాంద్రచాప
కౌశలంబు చూడఁ ♦ గలరు మీ రెల్లరు, ననినయంతలోన ♦ నప్జనుండు. 47

మ. హరినీలప్రతిమానదేహరుచు లయ్యాశావకాశంబు ని
ప్పరణత్కాంచనకింకిణీకలితచా♦పం బూని రంగస్థలాం
తరమం దొప్పె సువర్ణకంకటము మే♦నం గ్రాల సేంద్రాయుధో
త్తరకాలాంబుద మో యన న్వివిధవా♦ద్యంబు ల్మొరుఁగ్ర మ్మోయఁగన్. 48

అర్జునుని విద్యాప్రభావము.

ఉ. వీఁడె మహేంద్రసంభవుఁడు ♦ వీఁడె సమర్థుఁడు శస్త్రవిద్యలన్
వీఁడె సమస్తధర్మనిధి ♦ వీఁడె ఘనుంచును వంశకర్త యిఁ
వీఁడిట సస్త్రకౌశలము ♦ వేసుకఁ జూపెడు నంచుఁ జూప ఱం
దాడుచు నుండ గొంతి ముద♦మందెఁ గుమారనుతిప్రసంగతిన్. 49

క. అది విని ధృతరాష్ట్రుం డ,భ్యుదయం బగునర్జునుంబొ।కో యన దివముఁ
విదళనము సేయునటు రవ, నిది యే మని విదురు నడుగ । నిట్లను నతఁడున్. 50

ఆ. పాండునందనుండు । పార్థావరజుఁ డగు,ఫల్గుణుండు వింటి।బలువుఁ జూపఁ
గడఁగి రంగభూమి । నడర జనస్తోత్ర, రభస మిడియ సూవె । ప్రభులలామ 51

వ. అనిన ధృతరాష్ట్రుండు. 52

క. ధన్యుండ ననుగృహీతుఁడ, మాన్యుఁడ రక్షితుఁడ నైతి । మనపాండవు లి
ట్లన్యజనాసాధ్యు లసా,మాన్యులు నై రనుచు విన్న।మాత్రిన ధాత్రిన్. 53

వ. అని మఱియు నీపృథారణిసంభూతపాండవాగ్నిత్రితయం బఖలశాత్రవకులారణ్యదా
హకంబు గా కుండ దని పొగడుచుండఁ బొండవమధ్యముం డాచార్యునాజ్ఞ వడసి.

మ. అనలాస్త్రంబున ఘోరవహ్నియును మే।ఘాస్త్రంబునం గారుమ
బ్బనిలాస్త్రంబున హోరుగాలియును దీ।వ్యద్వారుణాస్త్రంబునన్
ఘనవాఃపూరము పర్వతాస్త్రమున ఱా । ల్లల్లించుచుం జూప తె
ల్లను మే ల్మే లని మెచ్చ నేర్పుకలిమిన్ । లక్ష్మింపఁ గాఁ జేయుచున్. 55

శా. అంతర్ధానముఖాస్త్రము ల్వఱపి తా । నంతర్ధ్యాతుం డయ్యుఁ గొం
డంతై కొంతయి కొంతకొంత యయి య।డ్డపై రథస్థుండు నై
కొంతన్ భూర్గతుఁ డై మహీగతుఁడు నై । కుప్పించి యెప్పించుచున్
వింత ల్సూపెఁ బృథాతనూజుఁడు జను । ల్విభ్రాంతు లై చూడఁగన్. 56

చ పఱచుమెఱంబుమోఅ నెక।వాడిశరం బడరించినట్లు లే
కఱుకుశరంబు లింపలరఁ । గాఁ బఱఁగించియుఁ ద్రాట । వేల నై
యిఱు కగుగోపిపాణమున । నిర్వ్యధియొక్కశరంబు లేసియున్
జుఱుకున నస్త్రకౌశలము । జూపె జనాళి కతండు మెండుగన్. 57

వ. ఇ ట్లస్త్రవిద్యావైశేద్యం బంతయుం జూపి పురందరనందనుండు జనుల కత్యానం
దం బొపాడించుచున్నంతఁ గర్ణుండును దనవిద్యావిశేషంబు లెల్లఁ బ్రకటింప స
మకట్టి రంగద్వారంబుకడ నిలిచి భీమంబుగా భుజాస్ఫాలనఁబు సేయుటయును. 58

కర్ణుని విద్యావైశేద్యము.

సీ. బ్రహ్మాండభాండంబు । పటపటఁ బగిలెనో, భూమండలం బెల్లఁ । బూరటిలెను
కులపర్వతం బేది । కూలెనో విడివడి, ప్రళయానలము రేఁగి । పడెను యేమొ
మింట సూర్యుఁడు దెగి।మంటిపై ఁ బడియెనో,పుష్కరావర్తముల్ । పొంగి నెక్కొ
ట్టిన సాగర మొక్క । పెట్టున ప్రీలెనో, పిడుగులమొత్తంబు । పడియె నేమొ

తే. యనుచు నెల్లరుఁ దద్ధ్వాన ♦ మరయు చుండఁ
బాండవులు ద్రోణపితృదికిఁ ♦ బాఱఁ జనిరి
కురుకుమారశతంబు ని♦వ్వెఱఁగు దోఁప
బజచి మరోధ్యనునిమేటి♦మఱువు సనిరి. 59

వ. ఆసమయంబున. 60

ఉత్సాహ. సహజకవచకుండలములు ♦ జాను మీఱువిల్లు మ
స్తహస్తశరంబులుఁ ♦ ధరించి ♦ సర్వశస్త్రవిద్వరుం
డహహ నాఁగ ద్వాదశాత్మ్య♦నాత్మజుండు రోదసీ
కుహర మెల్ల మేనికాంతి ♦ కుదిరి నిండ మెంపుగ. 61

క. అర్జవగంభీరుం డా,కర్ణాంతవిశాలనేత్ర♦కమలుండు జగ
త్కర్ణాభరణోస్మతగుణ,పూర్ణుఁడు కర్ణుండు రంగ♦భూమిం బొలిచెన్. 62

క. నడగొండ వోలె రవిజుఁడు, నడచుచు గురువులకు నెఱఁగి ♦ నలుగడఁ జూడ్కుల్
విడఁబాఁ గరసి నరునకుఁ, గడువడి ని ట్లనియె మేఘ♦గంభీరరుతిన్. 63

శా. ఓనాకేశ్వరజాత యిప్ప డిట నే♦మో చేసితిం బెద్దపా
పంనే బల్వీలుకాఁడ నిందఱును న♦న్నే మెచ్చి రం చెన్నఁ గో
కీనిచేసినయంతయు స్మతియుఁ బై ♦ నెంతేనియుం జేయువా
రీనేలం గల రింతమాత్ర గరువం ♦ బెక్కించుకో నేర్తికిన్. 64

క. ఆపలుకు సవ్యసాచికిఁ, గోపోద్రేకంబు సిగ్గు ♦ గురువుల కతిసు
తాపముఁ గురుపతికిం బ్రి♦య, మావాదించె మఱి చూప ♦ అచ్చెరుపడఁగన్. 65

లయవిభాతి. అంత గురునాజ్ఞ గొని ♦ యారవికుమారుఁ డవు ♦
డర్జునుఁడు చూపినమ♦హాస్త్రవిధు లెల్ల
బంతముసఁ జూపుటయు ♦ వానిని సుయోధనుఁ డ♦
పారదయఁ గాఁగిలిడి ♦ భాగ్యవరి నాఁగో
సంతసమునం గలిత♦సఖ్యుఁడవు మై ప్రియ మె♦
సంగఁ గురురాజ్యరిమ ♦ సాఁకఁ దగు నా నా
గొంతితొలిచూలికొమ♦కుం దగరి యట్టుల య♦
గుం గురువిభూ కరుణ♦కు న్నిలయ మైతిన్. 66

వ. అని మఱియును. 67

చ. కురువర యింతమాత్ర మది♦కోరిక దీఱదు నాకుఁ బార్థుతో
దుర మొనరింప నిష్ట మన ♦ దుష్టసుయోధనుఁ డడ్డ మేని నా

సరస సమస్తభోగము ల♦జసౌఖ్యము నొందుము బంధుకోటికిఁ
గరము ప్రియంబుగా నెడమ♦కా లిది వైరులనెత్తిఁ బెట్టుచున్. 68

వ. అప్పుడు ధార్తరాష్ట్రశతమధ్యంబున సచలంబు వలె నున్నకర్ణుం జూచి యర్జునుండు తన్ను మూకిని క్లేంచుచు నిట్లనియె. 69

క. పిలువనిచేఁటముగాఁ, బలువ సభాస్థలుల నిట్లు ♦ పలికెదు దీనిఁ
ఫల మనుభవింతు నాసీ,కొలఁదు లెఱుంగెదరు గాక ♦ కురువృద్ధు లిటన్. 70

వ. అనినఁ గర్ణుండును. 71

కర్ణార్జునులద్వంద్వయుద్ధము.

ఉ. మాటలఁ జాలుదే తగవు ♦ మాఱి పరాక్రమ మున్నయేని నీ
వేటులఁ జాలఁగా నలవ♦డే యిపు డీ వెడఁగా యెఱుంగవో
పోటరు లెల్ల రుం జూడఁగ ♦ గోలిచి పో టిది గాని పిల్వఁ గా
నేటికిఁ బొట్టరి వ్రాతతి ♦నే నిపు ఫర్మున్సు కాదె చూడఁగన్. 72

వ. అని గర్వించుచు సంధిక్షేపంబుచు నిపుణ గురుసమక్షంబున నీశిరంబు శేరంబుల హరింతు
నని వానిం గిడియ నాచార్యానుమతంబు వడసి యున్నం భార్గవోదితుం డగు
సర్జునుండును గురునానుమతంబు వడసి ప్రతిక్షుభించి రంగమధ్యంబున నిలుచుటయు
చుయోధనోపలాలితుం డగుకర్ణుండును. 73

మ. వసుధార్జ్యమ్ము నాఁ డోసి సరుపై ♦ భాసుండు నేయ స్ఫుయం
కరణిమూర్తిము సంభవించి జగముం ♦ గిప్పుం దదర్థక్షణాం
తరమందు న్నుతుఁ గాన కంతయును భీ♦తస్వాంత యై నింతి నం
దుని నాను న్విదురుండు దేర్చె సభయో♦క్త ల్వల్కి చుఁ భక్తి మై. 74

వ. అప్పుడు ధార్తరాష్ట్రులు కర్ణుఁ డున్నవలనను గురుకృపభీష్మ్ము లర్జునుఁ డున్నవలన
నుండ రంగం బంతయు రెండుపాయలై యుండె నంత. 75

చ. తిమిరము లెల్లెడం గవిసి ♦ దిక్కులు గానక క్రుక్కి యున్నయ
న్నముచినిషూదనాస్త్రజుఁ డ♦నంతధృతిం బవనాస్త్ర మేసి మే
ఘములఁ బెడంగు వాసి కుతు♦కం బొనరించె జనాలి కెల్ల నా
సమయమునందుఁ గుంతి మది ♦ సాధ్వస మొందె సుతప్రియంబునన్. 76

ఉ. అంత సర్వధర్మవిదుం డగుకృపుండు కర్ణు నులఘించి యి ట్లనియె. 77

చ. తలఁపఁ గులీను లై ననృప♦తిల్లజు లెల్లరు నీచజాతితో
సలుపరు.ద్వంద్వయుద్ధము ప్ర♦శస్తకులుం డగుపార్థుతో ననిం

దలపము దేని నీదుతలి♦దండ్రులగోత్రముఁ జెప్పు చెప్పినన్
దుల యని తోఁచెనే నినికిఁ ♦ దూలొను నీతఁ డెదిర్చి నీ కటన్. 78

వ. అనిన వివర్ణుం డై కర్ణుండు సిగ్గునం దల వాంచి యుండె నపుడు దుర్యోధనుండు కృపునిదిక్కు మొగం బై. 79

చ. కులమును శౌర్యముఁ బల మ♦గుం ద్రివిధంబులు రాజు లేర్గికిన్
దలఁపగ రాజు గా నరుఁ ♦ దాఁకడయేని నరుండు తేజుఁడన్
మెలఁగెడునిట్టికర్ణునకు ♦ మే లన సంగమహేశ్వరత్వమున్
గలుగఁగఁ జేసెదన్ గనుఁ డ♦ఖండమహావిభవంబు నెంపుసన్. 80

వ. అని యప్పుడ మంత్రవిదు లగువిప్రులచే నంగి దేశంబునకు రాజుగా నభిషేకంబు సేయించుటయు.

దుర్యోధనుఁడు కర్ణున కంగరాజ్య మిచ్చుట.

క.*అభిమతమిత్తుం డై కర్ణుఁడు, విభవసమృద్ధిం దలిర్చి ♦ విభుఁ గని నే నో
యిభపుంవల్లభ దీనికిఁ, బ్రభవంబున నే మొసర్తు ♦ బ్రతికృతి యనియెన్. 82

తే. అనిన దుర్యోధనుఁడు కర్ణు ♦ నసిసి పలికె, నాకుఁ బ్రతికృతి యునరింప ♦ నీకు మనమ
యేని సఖ్యంబుఁ గోరితి ♦ నిమ్మన సతిఁ, డట్లగుతి మనె హాస్తినంచె ♦ నతఁడు మదిని 83

వ. అట్టిసమయంబున హర్షసనసోతుం డై సూతుం డరదంబు డిగి వచ్చి కొమకుం గాఁగి లించుకొని రాజ్యాభిషేకజలంబులం దడిసి యున్న వానిశిరంబు మరల నిజానందబాష్పం బులం దడుపుచుంబటయు నతం డితనిఁ బిత్రృగౌరవంబున వందనప్రణామంబు గావించె నది యంతయుం గనుచున్న భీమసేనుండు కర్ణుని సూతపుత్రునిగా నెఱింగి నగుచు ని ట్లనియె. 84

తే. సూతజా నీకుఁ గోచిత♦రీతిగాఁ బ్రభోవముం గొని గర్వమును ♦ వోలఁ దొడఁగ
నెలయునే కాని నృపకుల♦తిలకుఁ డైన, యర్జునునితోడి నని సయ ♦ నగునె నీకు. 85

క. మరి యంగరాజ్యలక్ష్మియు, సరదంబులు దోలునీ క♦న్యాంబ మహా
ధ్వరపూతపుఁబోడాశము, గురుజనులకుఁ గాక మొఱుఁగు♦నొక్కఁడుఁ బోలెన్. 86

వ. అనిన వెల్ల నై రాధేయుం డధరంబు చలింప నిట్టూర్పు నిగిడించుచు మిన్ను మున్న యంతఁ గోపోద్రేకంబున దుర్యోధనుండు తిమ్మిలనుండి వెడలి వచ్చి భీమున కి ట్లనియె. 87

ఉ. ఓరివృకోదరా యిటు ల♦యుక్తము లాడఁగ నీకుఁ జెల్లునే
శూరుఁడితండు నీచకుల♦జుం డనరాదు బలంబె పెద్దిగాఁ

* పరిభవము = పరాక్రమము.

బేరుకొనంబడుం గలన ♦ బెబ్బులి లేటికిఁ బుట్ట దారయఁ
శూరులజన్మము న్నదుల♦సాంపగుజన్మ మెఱుంగఁ బోలునే. 88

సీ. ఇంద్రాయుధము వజ్ర ♦ మెమ్మునఁ బుట్టదే, నీటఁ బుట్టఁగ లేదె ♦ నిగిడి వహ్ని
బమ్మదేవర బొడ్డుఁ♦దమ్మికిఁ బుట్టఁడే, సురసేనదొర తెల్లు♦చూలు గాఁడె
కుంభమందు నగస్త్య♦సంభవం బెసఁగదే, శుకముఁ గొదవఁడే ♦ శుకమహర్షి
ద్రోణుండు కలశమం♦దు జనింపఁ డయ్యెనే, కృపుఁడు శరస్తంభ♦కృతుఁడు గాఁడె

తే. యవని ఋత్రాస్వయోద్భవు ♦ లై సవారు, కౌశికాదులు విప్రు లై ♦ క్రాలఁ బోరె
వేయు నేటికి మీజన్మ♦వృత్తములును,నిట్టియవి గావె భీమ నీ ♦ వెఱుఁగ వలదె. 89

ఉత్సాహము. కవచకుండలములతోడఁ ♦ గలిగె నిత్తఱి ప్రాకృతుం
డవు సనంగి వశమె నీకు ♦ నట్టియీమహాత్ముఁ డ
గవిషయ మెమ్మెకండ యేలఁ ♦ గాదు సర్వభూతలం
బవల నేలుటకును జాలు ♦ ననుచు నీ వెఱుంగుమా. 90

ఆ. నాకుఁ గూర్చునట్టి♦లోకైకవీరుఁడ, కితని.కంగరాజ్య ♦ మిచ్చినాఁడ
నేను జేసినట్టి♦దీనిఁ గా దనువాఁడు, గలిగినపుడు చూడఁ ♦ గలను బొమ్ము. 91

వ. అని పలికినసమయంబుఁ నాసభామధ్యంబున సాధువాదానుసంబంధం బగుహాహాకార రవం బుప్పతిల్లి మెంచుకొనియె సప్త డహస్కరుం డస్తంగతుం డగుటయు సానుజుం డగుదుర్యోధనుండు కర్ణునికై దండం గొని కరిదీపికాసహస్రంబు వెలుంగ రంగంబు మెడలి చనియెఁ బాండవులును గృపవిదురద్రోణభీష్మాదులతో నిజనివాసంబుల కరిగి రంత. 92

ఆ. బళిర కర్ణ మేలు ♦ బళిర దుర్యోధన, బళిర పార్థ యనుచుఁ ♦ బ్రజలు విరిసి
వేయువేఱ తారు ♦ వేవేఱెఱుంగులఁ, బొగడుకొనుచుఁ జనిరి ♦ పురములకును. 93

మ. ఘనతేజంబున నంగనాథుఁ డగునా♦కర్ణుండు వర్షీయుఁ డై
చనువుత్త్రుం డని గొంతి పోల్చి మది హ♦ర్షంబంది దుర్యోధనుం
డును దన్మైత్రినిజేసి పార్థువెఱఁ దో♦డ్తో నీఁగె నాసూతపు
త్త్రున కేవాఁడును జాలఁ డంచు యమపు♦త్త్రుం డెంచెఁ జిత్తంబునన్. 94

కురుకుమారులు ద్రుపదుం బట్టఁ జనుట.

వ. అనంతరం బాచార్యుండు కృతాస్త్ర లగుకురుపాండవాదిశిష్యుల నెల్ల రావించి మీరు నాకు గురుదక్షిణగాఁ బాంచాలవిషయాధీశ్వరుం డగుద్రుపదుం బట్టి యిం డనని వా రెల్లరు నంగీకరించుటయు నంత. 95

మ. చతురంగధ్వజినీసహస్రములతో ♦ శస్త్రాస్త్రసంపత్తితో
ధృతరాష్ట్రాత్మజు లెల్లరున్ రథికు లై ♦ దివ్యత్రతారంబునన్
గతివేగంబున నేగ యేసి యసుచుం ♦ గాంపిల్య మన్నోమహీ
కాంతనాథాగ్రశివీరు మట్టిరి నిజ♦స్థేమంబు దీపింపగన్. 96

వ. పాండవేయులు ద్రోణసహితు లై రథంబు లెక్కి వారిపెఱుంగ నడరి రంతఁ బాండవ
మధ్యముం డాచార్యున కిట్లనియె. 97

శా. మేమే శూరులు మంచుఁ గౌరవులు దు♦శ్శీఘ్రాతిగర్వంబునన్
దామే సోమకుఁ బట్టుకొందు మనుచున్♦దర్పంబునం బోదు రా
హా మీకు స్పృహపాఠి గా యతఁడు వీం♦డ్రా చేరు వా రమ్మనన్
ద్దామం జూచెదఁ గాక వీరిబలముల్ ♦ దర్పంబు శౌర్యంబునన్. 98

వ. అని ప్రశంసించుమండఁ బాంచాలపురం బరక్రోసుదూలంబుగఁ దత్తీయంబుచ్ఛి రంతకు
మున్ను చనుదెమ్మని ధృష్టద్యుమ్నశాసనకర్ణవికర్ణజలసంధాములు నానాసేనాపరివృతు లై
పురంబు ముట్టడించి రణభేరి వేయించుటయుం బాంచాలు డాభేరీభాంకారనిష్క్వాణం
బాలకించి కల్పాంతకల్పఘోరభైరవుం డై బాంధవంబు దొడిగి భుజాస్ఫాలనధ్వానపాణి
యై గదాదండంబు భుజాదండమండితంబుగా నమరించి సర్వసన్నద్ధుం డై సేనలం
గూడి భేరీధ్వానపూర్వకంబున రథాధిరూఢుం డై సంగ్రామరంగంబునకుఁ బోయి చు
ట్టు ముట్టడించినకౌరవసేనానివహంబుం జూచి సటాసముత్ఫాలనామర్షతరహర్యక్షౌద్ధత్య
క్షుబ్ధం బోలి కనలి సింహనాదంబు సేసె నంత వారు నవారితశౌర్యగాంభీర్యధైర్యస్థై
ర్యంబులం బూలివోక నిలిచి మెదిరించి రప్పు డుభయసైన్యంబు లభయస్థర్యస్ఫూర్తనఁ
బూర్వాపరిపారావారంబులం బోలి తాఁకె నట్టి సమయంబునఁ బాంచాలుండును. 99

చ. అరుణాకరంబులుం జూఱి రి♦వంతయుఁ జోటును లేనియట్లు మేల్
శరములు వర్షముం గురియు♦చక్కిని నెక్కుడఁ జూడఁ దాన యై
యగదమఁ ద్రిప్పుచు న్మెఱసి♦నట్లు గ నందఱి కన్నిరూపు లై
కురుబలసాగరంబుఁ బడఁ ♦ గొట్టి కలంచెను మందరంబు నా. 100

తే. పరశుపట్టసములు♦ద్గదాసి,తోమరాద్యాయుధమ్ముల♦తోడ ద్రుపద
నాగరికులెల్ల నలిసేఁగి ♦ మూఁకలొనుచుఁ, గౌరవులనెల్ల నేసిరి ♦ కసిమసంగి. 101

అర్జునుండు దుర్యోధనుం బట్టి తెచ్చుట.

శా. ఆదుర్యోధనముఖ్యకౌరవులు ధై ♦ర్యస్థైర్యశౌర్యంబులం
బ్రాపుర్యాతెగుణాస్త్రశస్త్రము లొగిం ♦ బాంచాలుపై నేయ న

య్యాదిత్యప్రతిమూనతేజుఁ డెడ న♦య్యస్త్రావళిం ద్రుంచి బా
*హాదర్పంబున మించి యాడె నట భీ♦మాలాతచక్రక్రియన్. 102

వ. అట్లతములయుద్ధంబునం బొంచాలుబాణవ్యష్టికినిలు పోసిక ధార్తరాష్ట్రు లెల్లరును వెల్లఁబోయి నెఱచఱుచి పఱచి వచ్చుటం జూచి విద్వచ్ఛం డాచార్యుఁ కభివందనం బు చేసి యుచ్ఛ్వాసముల నట నుండఁ బ్రార్థించి తనసు భీమసేనుండు సేనాగ్రచరుండు నుం గివలు చక్రరక్షకులును గా సంరంభించి విజృంభమాణశౌర్యంబునం గనలి రథనేమినిస్వనంబున ధనుశ్శబ్దంబు లదర నడచి మంచరసుశబ్దంబో యనం ద్రుపద సేనాసముద్రీమధ్యంబునం జొచ్చి యసాధారణవిక్రమక్రమంబునం బరాక్రమించు చుండె నప్పుడు. 103

ఉ. దండధరుండు నాఁ బరిఁగి ♦ దండధరుం డయి భీమసేనుఁ డ
ద్దండసరాక్రమంబున ♦శంబులు నేన్గులు వాహసంబులుం
బిండిగ మొత్తి మొత్తి గజ♦పీథము తుంగమదుంగు సాచ్చిసం
ట్లుండినసేనలం గలఁచి ♦ యోహరిసాహరిఁ బౌఱఁ ద్రోలుచున్. 104

క. భీమగదాఘాతములన్, భూమిం బడె నెత్తు రొల్క ♦ భూరికిరీటా
స్తోమంబులు వజ్రాహతి, భూమీధ్రములట్ల లోక♦ములు ఘటిల్లన్. 105

క. గోవాలుఁ డడవి గోవుల, నేఁగిడిం జేతికోల ♦ నేయుచుఁ ద్రోలున్
గోగణమున నాయుఁ డనఁగ, డాఁగిడిం గిరుల భూరుల ♦ రయ్యనఁ దోలెన్. 106

వ. అసమయంబున. 107

శా. కల్పాసల్పవిధాభ్రనన్నిభ♦కుద్రోధాస్త్రాళుఁ డై
వేల్పుంగోరుకుమారుఁ డాస్రసరా♦జ్వీదండతండంబులన్
మేల్పత్త్రిసమంబులన్ రిపహనూ♦మేనూనులం దూపులం
గెల్పుం దెల్పెడుసింహనాదములతో ♦ గిట్టించె నప్పట్టునన్. 108

మ. బలఁగంబుం బడలించి త్రోలుఁ బరునిం ♦ బొంచాలురున్ సృంజయుల్
బలునవ్వింబున వచ్చి శాత్రవ శరము ♦ ల్వర్షించి ల్లేసి ది
క్కులు ప్రాయం గము నార్చి వేర్చిన మహా♦క్రోధంబునం బార్థుఁ డ
మ్ములమొత్తమ్ముల ముంచి వారిఁ దఱిమెం ♦ బో రీఁగి పాఱి న్వడిన్. 109

చ. మగఁటిమి లేక్క గోలుపులి♦మాడ్కిని మూఁకలఁ దోలుసవ్యసాచిం
దగఁ ద్రుపదకాంద్రుపదు♦తమ్ముఁడు సత్యజితుం డెదిర్చి నూ

---

* అలా కొఱవి.

అనునిశితాస్త్రములు వదల ♦ నన్నిటి నన్నరుఁ డర్ధమార్గమం
దెనుఁగనేసి యూనునఁ బ♦దేనుశరంబుల మొత్తె నాతనిన్. 110

మ. విరథుండు న్విగతాస్త్రుఁడు న్వివశుఁడు ♦ న్విత్రస్తచిత్తుండు నై
నకనాథానుజుఁ డంత వెన్నిడి చనన్ ♦ బొంచాలుఁ డు క్కొక్కఁ స
త్వర మయ్యార్జునుమీఁద వాఁడిశరము ♦ ల్వర్షించి హర్షించినన్
నరుఁ డుగ్రుం డయి కేగి వానిఁ గడిమి ♦ న్వారించె వాస్తూపులన్. 111

ఉ.*సంబరమప్పుడల్బలె వెసం ద్రుపదార్జును మోడ్డి పోరువో
నంబర మెల్ల బాణమయ♦మై ధర యెల్లను బీన్గుఁబెండ్లలై
సంబర మయ్యె నయ్యెడ వి♦శాలయశస్కుఁడు పార్థుఁ డల్గి మే
లంబున వాని వి ల్విఱుగు♦లాగున నేసి కడంక నార్చుచున్. 112

శా. పాంచాలుండు మహోండువిల్లు గొని కో♦పప్రజ్వలన్నేత్రుఁ డై
సంచాస్త్రంబుల సూతకేతుహయచా♦పంబు ల్వడిం గోట్టినన్
గించిద్ధాసవిలాసవక్త్రుఁ డగుచుం ♦ గీర్వాణరాట్సూనుఁ డా
ల్గాండ్రము న్వానిపదంబుమీఁగ నుఱికెం ♦ గు య్యెట్టఁ దాఁ బ్రాణికుల్. 113

క.† పూహాకారముతోఁ బి,ద్వాహిని యంతయును జెదరి ♦ దశదిశలకు నం
దేహా మొకింత యెఱుంగక, మోహరిసాహారిని బఱచె ♦ మార్చుచు భీతిన్. 114

తే. శత్రుదుర్జయుఁ డర్జునుఁ ♦ డాత్రపడెను,ద్రుపదునిఁబట్టి బంధించి ♦ తోన కొంచు
సింహనాదము సేయుచుఁ ♦ జెలఁగి వచ్చి, గురువునకు దక్షిణగ నిచ్చెఁ ♦ గరము పేర్మి. 115

వ. ఆచార్యుం డర్జునుచేతకిం బ్రీతుండై ద్రుపదుం జూచి పరిహసింపుచు నిట్లనియె. 116

శా. ఓహోహోహో యెనరియ్య వీరు ద్రుపదా♦ఖ్యు ల్భూమిభృద్వర్యులే
మీహుంకారము మీప్రభుత్వమదముల్ ♦ మీరాజ్యగర్వంబులున్
నీహూకారము నొండెనే కటకటా ♦ బంధంబె మీబోంట్ల కీ
రూహిం బొందిరి పుట్టువాసనలెయిం ♦ గుల్లంబునం దోఁచెనే. 117

క. అని బాలసఖుం డగుటన్, గనికరమున నుల్లసంబు ♦ కడఁగా ద్రుపదుం
జను మని బహుళాకరిణిం, బనిచెం ద్రోణుండు విప్ర♦పలుక ఘనంబే. 118

వ. ఇట్లు పరిభూతుం డై విముక్తుం డగుద్రుపదుండు సిగ్గునొంది దానిఁ బ్రతీకారంబు సేయ
నెంచి పుత్రార్థియై బ్రాహ్మణుల నారాధించుచు ఘోరతపంబు సేయుచుండె నంత
నిట నాచార్యుం డర్జునుం గాంచి యి ట్లనియె. 119

---

* సంబరము=వేగిరపాటు. † పూహరిసాహారి=తండోపతండముగ. సందేహా మొకింత యెఱుం♦గక=పాతిపోఁగూడదని సందేహింపక యని యభిప్రాయము.

‡ తరుణోజ. విలువిద్యకుం దగ ♦ వేడ్క దక్షిణను ♦ బెట్టితీ వైంతయుఁ ♦ బ్రీతిగా నిపుడు
బలుబ్రహ్మశిరమును ♦ బడసితి కాన ♦ వలయు దక్షిణ వెట్ట ♦ బంధులయెదుటఁ
గలను దానికి నొండు ♦ కలసి నే మున్ను ♦ కడఁగినప్పుడ నన్నుఁ ♦ గలయు మియ్యదియె
యలరుదక్షిణ యన్న ♦ నౌ నని వెనుక ♦ నతని కహిచ్ఛత్ర ♦ మనుదేశ మిచ్చె. 120

ధర్మరాజయౌవరాజ్యాభిషేకము.

వ. అంత నాసంవత్సరాంతంబున. 121

క. ధృతరాష్ట్రుండు గాంగేయ, ప్రతిబోధితుఁ డగుచు యౌవ ♦ రాజ్యమ్మునఁ వి
శ్రుతధర్మ్ము ధర్మజు న్నరి, నుతు సభిషేకించె జనులు ♦ నోఁచి భజింపన్. 122

ఉ. పూవిలుకాఁడొబ్బాణములు ♦ భూతవరంబు లనర్ఘరత్నముల్
నా వసుధాస్థలంబున ♦ నారతముం గొనియాట కెక్కుచుం
జేవమెయిఁ జతుర్దిశలఁ ♦ జెల్లినభూపతు లప్పసంబు లీ
నేపురు నన్నమమ్మ లొకఁ ♦ డే యన నొప్పిరి పాండుసందనుల్. 123

తే. ఆర్జవంబున నానృశం ♦ స్యమున శౌర్య్యధైర్య్యముల సహిష్ణుత ధృతి ♦ స్థైర్య్యములను
సౌహృదంబుల సనుకంప ♦ శమదమముల, ధర్మజుఁడు పేరుఁ బెంపునఁ ♦ దండి మించె.

కి. అసియుద్ధగదాయుద్ధవి, లసనంబులయందు నవ్వ ♦ లఁ శ్రీబలరా
మసుశిక్షితుఁ డై భీముం, డసదృశుఁ డనుపేరు వడసె ♦ సకలధరిత్రిఁ. 125

మ. శరసంధానవిమోక్షలాఘవములఁ ♦ శస్త్రాస్త్రలక్ష్యంబులఁ
సురరాణ్మంచను నేఁ బోలునెవనిం ♦ జూడంగ లే దంచు నీ
ధరణీచక్రముఁ దెల్లకడలం ♦ దళ్కొత్తువిఖ్యాతి సు
స్థిరశౌర్యోన్నతుఁ డైనపాల్గుణుఁడు భా ♦ సిల్లెం బరాజయ్యుఁ డై. 126

క. హయయుద్ధాతివిశారదుఁ, డయి నకులుఁడు దనరె భ్రాతృ ♦ సనుచరుఁ డగుచున్
నయవిద్యానిపుణుం డతఁ, చయదుర్జయుఁ డగుచు నలరె ♦ సహదేవుండున్. 127

క. వీరవరేణ్యులు పాండు, క్షౌరమణునిసుతులు వారు ♦ సమరంబున సౌ
వీరుం దనితమ్ముని తండ్రికిఁ, బోరం గా వశము గాని ♦ పోటరి మేటల్. 128

క. పదివేలగజంబుల కై, గదతో భీముండు తోడు ♦ గా నరివరులన్
ద్రిదశేంద్రసుతుఁడు మార్కొని, కదనంబుల విజయ మండ ♦ ఘనతేజమునన్. 129

చ. నలువురుతమ్ములుం బుడమి ♦ నాల్గుచెఱంగుల నున్నరాజులన్
గెలిచి సుమిత్రుని న్వీమలు ♦ ని న్యవనేశ్వరుఁ బాఱఁ ద్రోలి భూ

‡ అహిచ్ఛత్ర మనుదేశ ముత్తరహిందూస్థానమందుఁ గలదు దాని నవ్వల నర్జునుండు జయించి గురువు నకు దక్షిణగా నిచ్చె నని లెలియం దగు.

తలమునఁ గల్గువిశ్వసము♦దాయ ముదారతఁ దెచ్చి యిచ్చినన్
మెలఁగె యుధిష్ఠిరుండు కడిమిన్ నిజరాష్ట్రము పెంపు సేయుచున్. 130

కణికుఁడు ధృతరాష్ట్రునకు రాజనీతిఁ దెప్పుట.

వ. అంత ధృతరాష్ట్రుండును బాండవేయులదినదిన ప్రవర్ధమానమహోన్నతికిం జూపోపక లేలు కంటికిం గునుకు రామిం బొక్కుచు నెక్కనాఁడు మంత్రాలోచనపరుం డగు కణికుం డనుసాబలమంత్రిం బిలిచి యి ట్లనియె. 131

క. అలఁతులు గోలెఁ గఁబడి, తేలియఁగఁ బయవారి మించి ♦ దినదినవృద్ధిం
జెలఁగెడునదాయలయునికిఁ, జలుపఁగఁ బగు నెట్లు దాని♦సరణిఁ దెలుపవే. 132

వ. అనిన గణికుం డతనియభిప్రాయం బెఱింగి నేను గొన్ని రాజధర్మంబులు సెప్పెద విన సవధరింపు మని యి ట్లనియె. 133

మ. భగణీశుం డగువాఁడు దండధరుచం♦చంబుం గొనం బోలుఁ గా
కరయన్ శాంతుఁడ యై స్వభావమృదుల♦స్వాంతంబునన్ వాఁడి లే
కుతిం బూనిన వానిలక్ష్మి మిసుమం♦తైనం బ్రజల్ సూడ లే
కరముం గట్టరు కూముగుడ్డలకుని♦క్కై చెమ్మ వాఁ గొగిన్. 134

మ. ఇదిగో చంపెద నంచుఁ గారుషమునే♦వీక్షింపఁ గా జేయుచున్
మది నొక్కింతయు జాలి లేక రిపుల♦స్మర్దింపుచు న్నిత్యముం
బదలం బోవక భీకరిత్వమును భూ♦వాలుండు వర్తించినన్
బెదరుం డెంది భజింతు రెల్లరును మే♦లెం బొందెడు న్వానికిన్. 135

క. తనచిద్రము వెలిపుచ్చ కొ, రునిచిద్రము లెఱిఁగి కార్య♦మూహించి మెలఁగుమయ్
మనుజేంద్రుఁడు రాజ్యాంగము, లను గూర్మమురీతి లోన ♦ మాపఁగ వలయున్. 136

క. అలఁతి యని దాయ తెమలో, మెలఁగడు సని కిరుణఁ దలఁచి ♦ మిన్నక నిల రా
దలఁతు లగుసగ్గికణములు, పొలమునఁ బడి వనము లెల్లఁ ♦ బొడ వడఁగించున్. 137

క. తులువ యని తోలఁచి సాఁ, బో, లలఁతి గదా యనుచునున్న ♦ నరి భీకరుఁ డౌ
ములు సగము వుచ్చి నిలిపిన, బలురణ ముదయించి నేలఁ ♦ బడ మిడ సగునే. 138

చ. పగతు రలంతు లై చెడి వి♦పద్దశ నుండిన యప్పు డెట్లుఁ జే
బగ మొన లంటఁ బో సలుపఁ ♦ బొడమి సమూర్జితు లం చుపేక్ష గా
దగములచాటునం దృణము ♦ లందు సణంగియు వేటకాఁడు వా
మృగమును నమ్మఁ జేసి వధి♦యించును గా కపుముం దలంచునే. 139

మ. వరసామాదులచే వశేంవదుఁడు వి♦శ్వాసాతిపాత్రుండు నై
శరణుం బొచ్చిసవోని దాయ కరుణా♦స్వాంతుండు గా కంతయున్

దురితంబుం దలపోయు కుర్వీపుఁడు త।న్మూలంబును న్నాశ మై
తోరఁగం జేసి మెలంగ నొప్ప నిలయం।దుఁ ముప్ప లే కెప్పుడుఁ. 140

తే. పగఱ నెప్ప డుపేక్షింప । వలవ దగ్ని,హోత్రముల యుజ్జ ములు నఱి।నోత్తరీయ
ములజటావల్క లములు నీ।భూజనులను,బోలె నమ్మించి వంచింపఁ । బోలుఁ బతికి.

క. దీనాలాపము లాడిన,యేనిం జే ఱిక్కి నట్టి।కృతవిద్వేషుం
బూని వధింపఁగ వలయుం,గాని దయం జూపి విడువఁ।గా గా దెపుడుఁ. 142

క. తఁతి యగుసంతకుఁ బగతుఁడు,గుఱుకొని మిత్రుండు మోలె । గూడి మెలంగుఁ
దఁతి యగుము సర్వ మట్టులు, గఱచి నరుం జంపి తనప।గం దీర్చుకొనుఁ. 143

చ. సమయము వచ్చుదాఁకఁ దమ।జాతికి నెగ్గు గొనర్చుదాయనే
నమిత్రదయారిసంబునను । నౌదల మోయుచు నంత మృష్టటం
బవురిఁ బ్రకాశ మై చిరకా।లాతిని నై చి పగుల్పఁగా నగుం
గ్రమమున నగ్నిఁ గాల్ప నగుఁ । గత్తుల మొత్తి నధింపఁగా నగుఁ. 144

మ. ఇవి దాయాదులపట్ల ధర్మములయే । నెల్లప్పుడుఁ సర్వశ
త్రువుల రాజులు సామభేదములచేఁ । ద్రుంగింపఁగా నెంత్రు నా
నవి యేనీతి నమర్చి శత్రువులసం।హారంబు గావింపఁగా
నవునో దానియథాస్వరూపమును నీ । వాడంగదే మిత్రమా. 145

వ. అని ధృతరాష్ట్రుం డడిగినఁ గణికుండు నీయర్థంబు దేటపడ నొక్కకథ గల దాకర్ణింపు
మని యెఱిగియును. 146

కణికుఁడు చెప్పినయొక్కకథ.

చ. కల దొకనక్క- దానికి వృ।కంబును ముంగిస వాల్మికంబు గం
డెలుకయుఁ దోడునీడ లది । యెల్లపుడుఁ వనులందు మెట్టుచుఁ
బలిసినయిట్టిఁ జూచి యొక।నాఁడు మెసంగఁ దలంచి దానిమై
పొలసు వశంబు గామిఁ దల।పోయుచు నెయ్యురతోడ నిట్లనుఁ. 147

చ మనకు నశక్య మీమృగము।మాంసము మెక్కుట లైన నొక్కసా
ధనము ఎచింతు నియ్యెలుక । దానిపదంబులు పండిసప్ప డ
ల్లనఁ గొఱుకంగ నెప్పు డవ।లం బులి వోల్మిఁడిఁ బట్టి చంప నా
మన మలగంగ నందఱము । మానక పొట్టలు నించుకో నగుఁ. 148

వ. అని బోధించిన మూషకంబు మృగంబు కాలు కొఱికి కుంటిం జేసి నపుడు వ్యా
ఘ్రంబు దానిం బట్టి చంపె నంత జంబుకం బామృగకళేబరం బరసి సంతసిల్లి మీ

రెల్లరు కృతస్నానులై వచ్చి భక్షింపుఁడేను మీవచ్చుసంతకు దీని రక్షించుచుండెద
ననిన నవి వల్లె యని పోయి వచ్చునంతలో నది యెంతియుఁ జింత నభిసయించు
చుండుమఁ దొలుదొల్త శార్దూలంబు వచ్చి దానిం జూచి యిట్లనియె. 149

తే. బుద్ధిమంతుఁడ వీ వయో । బద్ధసఖుఁడ, యేల చింతించుచుంటి వీలీల మనము
దీనినంజూడు కిపుపారిఁ । దిని ముదమున, నావిహారము సేయుద । మనుము నదియు.

వ. విషాదం బభిసయించుమ నిట్లనియె. 151

కి. జలమాడఁగ నేగుచు న,య్యెలుకలరా జిట్లు వలికె । నిహేహీ మీమీ
బలములు వితి మృగరాజులు, నలఁతులు నేఁ దెచ్చి మీకు । నశనం బిపుడున్. 152

వ. అని మృగంబుం దానుఁ జంపితి ననుకారణంబునం గర్వించి పలికె దానంజేసి నాకేమాం
సంబునం దిట్టంబు వొడమకున్న దనిన శార్దూలంబును. 153

క. నీ నీ మీ రీనంజుడిఁ, కాసింతురి యేమొ కాని । యూసింపను నే
కోసితి నాభుజశక్తిం, జేసి భుజించెదఁ నటంచుఁ । జెచ్చెరఁ జనియెన్. 154

వ. అంత మూషికంబు వచ్చిన దానికి జంబుకం బిట్లనియె. 155

ఉ. మూషికరాజ వింటె మసు । ముంగిసమాటలు లేడిమాంసమో
దోషము చేఁదు నుంచుఁ దినఁ । దోఁపదు నీవ్రసగుజ్జ యిచ్చినే
మూషికము న్నుచంతు నని । పోయెను నా విని సంభ్రమించుచున్
మూషిక మూర్ఛుచుం బఱచి । పోయి పొటంబడె నొక్కలాగలోన్. 156

వ. అంతఁ దోడేలు నచ్చినం గని జంబుకంబు. 157

శా. నీపై వ్యాఘ్రము కోపగించె మిగుల । న్నే నెంతగాఁ జెప్పితిన్
గోసం బాపుకొనంగ లేక తుదకుం । గుర్వెట్టి ఘూర్ణిల్లుచున్
నాపైఁ గన్నెఱ సేసి పోయె నిదె కా । న న్వచ్చు నొక్కంతలో
నీపైఁ బోలినయట్లు చేసికొను మిం । దేఁ జేయ లే నేమియున్. 158

వ. అనిన వ్యకంబు వెఱచి తోఁక ముడిచి పఱచె నంత సకలంబు వచ్చి మనవా రెల్లరు
నాబలంబున నోడి మృగమాంసంబు నాకు విడిచి పోయిరి నీవు లావుగలదాన వేని
న న్నోడించి కొను మని నక్క వలికిన నదియును. 159

తే. మెకములకు రాజు వ్యకము నె । లుకిలరాజు, నిను గెలువ లేక పోయె నా । నీవు మేటి
వేను నీతోడఁ బోరుట । కిచ్చగింప, నను మృగేంద్రయును బోయె । ననోలు వాసి.

వ. అప్పు డాశ్చర్యులమాటలనక్క- యొక్కం డామృగమాంసంబు రూఢిప్రేమంబుగా భక్షించె
నట్లు సమయానుకూలనామదానభేదదండంబులు నాలుగును నాధనంబులుగా నుప

యోగించుకొని కార్యనిర్వాహకుం డైనమహామహీశ్వరుండు వర్తిల్లుచుండు నని వెండియు. 161

తే. భీరుని నృపయపెట్టియు ♦ శూరుఁ గేలు, మొగిచియును లోభిఁ గోరిన♦మొత్త మిచ్చి
యు నలఁతిఁబరాక్రమించియు♦నోడయఁ డరులఁ,గైవసము చేసికొనఁదగుఁ♦గారవేంద్ర.

తరు.మరియొకండు వచించుఁ♦మనుజేంద్ర వినుము♦మహిఁ మిత్రుఁ డైనను♦మన్నింప నైన
గురుఁ డైనఁ దనకన్న♦కొడు కైనఁ దమ్ముఁ♦కుఱ్ఱఁ డైనను జనఁ♦కుం డైనఁ దనకు
నరిపదంబున నున్న ♦ నృపయ మిచ్చి ధన ♦ మగపఱిచియు విష♦మమరఁ బెట్టియుము
సిరిఁ గోరువాఁడు హిం♦సింప నోఁ గాని ♦ చిత్తమం దెపు మపే♦క్షింపఁగ రాదు.

క. మఱియును వాగ్వ్యాకార్యము, లెఱుఁగక పెడఁబోవఁ ద్రొక్కు♦నే గురు నైనన్
వెఱవక దండించుట యే, నెఱి యని తెలియంగ వలయు ♦ నేర్చరి కవనిన్. 164

సీ. *క్రోపించి యును దన♦కోపము వెలిపుచ్చఁ,గపుము నవ్వుచు మాట♦లాడ వలయుఁ
దఱిఁ జేరి దాయూ♦దా తప్పునయప్పు, తొడిఁబడఁ బడి వానిఁ ♦ బ్రుంప వలయు
వధియింపఁ దగినట్టి♦వానిగృహంబున, నెనుగీయ కిలుంబు ♦ వెట్ట వలయుఁ
గత్తిక నెఱఁ వచ్చు♦చిత్తంబుఁ బోరఁ బైకి, మెత్తనిమాటల ♦ మెలఁగ వలయు

తే. సిరి నభిలషించువాఁడు చా ♦ నెరులపట్ల
వినయ మభినయించుచు వంగి ♦ వినతి సేసి
పాదముల వ్రాలి తియ్యని♦పలుకు పలికి
యెదుఁగునడి నైచ్యముఁ గోర్చి ♦ యుండ వలయు. 165

క. తల యెత్తుచున్నశత్రుని,తలఁ ద్రుంపక యున్న నాఁడు ♦ తాఁడిలెఱుఁగునఁగా
బల మయి మూలం బేర్పడ, నలఁతులఁ బో కొరుల మించఁ♦నై మిన్న యగున్.

ఆ. విశ్వసింపఁ దగిన♦విందు నైనను విశ్వసింప రాదు పాన ♦ సిలుగు గలుగు
శంక లేనిచోట ♦ శంకింప నగు నభ, యమును గోరుచున్న ♦యట్టివాఁడు. 167

క. తనమనము కత్తి కె త్తయి, తనరింగాఁ జేసి మాట ♦ తిక్కి వడుఁనెడలఁ
ననకన్న మృదుల మనిజను, లనుకొనుఁ జొఱఁగునను మెలఁగ ♦నగు రా జెపుడుఁ.

ఆ. ప్రాణసంకటంపుఁ♦బనుల నధిష్ఠించి, భద్రముల నరుండు ♦ పడయఁ బోడు
పగఱ నమ్మరాదు ♦ పార్థివసంకట మైన, మంత్రిరక్షణంబు ♦ మఱువఁ జనదు. 169

తే. పరులమర్మము జెల్పక ♦ పగఱఁ గూల్ప, కధికదారుణకర్మము ♦లాచరింప
కవనినాథుఁడు శ్రేయము♦లందఁబోఁడు,భూతదయతోమెలఁగుమత్స్య♦ఖ్యాతియట్లు.

---

* క్రోపించి=తొడిఁబడు.

చ. అరివధ మానరించి జయ ♦ మందఁ దలంచినతేఁడు వేఱుకఁ
గురుతరసైన్య మర్థమును ♦ గూరిచి పోకున కుత్సహింపుచుఁ
దొరకొనినట్టికార్యమును ♦ దూలఁగ నీక ముగింపఁ జేయుచుఁ
బరులకుఁ గాలకాలుఁ డను ♦ భంగి మెలంగఁగ నెప్పు నెప్పుడుఁ. 171

తే.*దండమును బూంది కవిసిన ♦ దాయ నెవఁడు
మించి దండింపక యనుగ్రహించి పుచ్చు
నాతఁ డెటు లైన మృత్యువ్రు ♦ నందు నిక్క
మశ్వతరి గర్భమును బోలె ♦ నవనియందు. 172

ఆ. అడవి నిడిననహ్ని ♦ యట్లు సహాయసం,పత్తి నరుఁడు ప్రబలి ♦ పగఱ నెల్ల
సంగరమున గెలిచి ♦ జయ మంది తనకోర్కి, సఫల మందుగతిని ♦ సలుపుగొనును. 173

వ. అని మఱియును. 174

చ.† కురువర నీవు చేయ నొగ ♦ నూడినవానిన చేయు మీమెడం
బురపురలాడి నీకుఁ దల ♦ ముక్కలు వచ్చెనపుంతఁ బోకు ము
ర్వర నినుఁ గాచుకొమ్ము బల ♦ వంతులు పాండుకుమారు లెంతయుఁ
గిరి చెడ నీడ లే కవల ♦ ఁ బంతిలువాఁడవు గాకు మార్తి నిన్. 175

వ. అని యుపదేశించి కణికుండు చనియె నంత ధృతరాష్ట్రుండును బంతాజ్ఞారసంతప్తచిత్తుం
డయి యుండె నవుడు భీష్మద్రోణకులసహాదేవులసంక్రమంబుసకును ధర్మరాజ
యౌవరాజ్యాభిషేకంబునకును లోన సహింప నోపక దుర్యోధనుండు కర్ణశకుని
దుశ్శాసనులతో మంత్రసంబుండి నానావిధాభ్యుపాయంబులఁ బాండవేయుల హింసిం
పుచుండె వారును వినురసనుగ్రహంబున నాపత్పరిహారంబు గావించుకొనుచు నుండి
రక్కాలంబున.

పాండవులు పాండవులం బ్రశంసించుట.

చ. పుగుజను లెల్లరుఁ సుగుణ ♦ భూషణభూషితు లైనపాండుభూ
నరవరపుత్త్రగణ్యులను ♦ నాసి సభాభవనంబులందుఁ జ
త్వరములయందుఁ బొందుపడ ♦ వల్లెలు వేయుచు నెల్లచోట్ల
ధరణి విభుత్వముంగుఱిచి ♦ తారు ప్రశంస యొసర్తు రొండొరుల్. 177

ఆ. పుట్టుగ్రుడ్డి గాఁ ♦ బును ధృతరాష్ట్రుండు, రాజ్య మొందఁ డమ్మెఁ ♦ బ్రభువు నా న
తిం డెసంగు నెట్లు ♦ తాఁ ధ్వజుఁడు మున్న, విడిచెఁ గాన మరిలఁ ♦ బడియుఁ డతఁడు.

---

* ఆశ్వతరి = గుఱ్ఱమువకును గాడిదకును బుట్టినది, కంచరగాడిద; ఇది గర్భమును ధరించెనేని పిల్లలకా దులవలె నశించు నని లేలుచున్నది. † పురపురలాడు = మిక్కిలియాశింపఁబడు.

ప్రభుపుత్త్రుం డగుపాండవాగ్రజుని ధ॥ర్మజ్ఞు॥ ధరారాజ్యమం
దభిషేకింత మతం డభిజ్ఞుఁడు షడం॥గాత్యంతదక్షుండు తా
విభుఁ డై సాధుపథంబునన్మెలఁగుచున్ ॥ ప్రీతి న్వియద్వాహినీ
ప్రభవుం గౌరవనాథునిం బ్రజలఁ బ్రో॥వం జాలు భోగంబులన్. 179

వ. అట్టియవసరంబున. 180

తే. ఖలుఁడు దుర్యోధనుం డట్లు ॥ పలువిధముల
గుటగుజలు మోపుమను దన్నుఁ ॥ బ్రీజలు రోసి
పాండవేయానురాగంబు॥వలఁ బలుకు
పలుకులను మాటికిని విని ॥ పలవరించి. 181

వ. ఈర్ష్యాసంతప్తచిత్తుం డగు సితి్మ అంబునఁ దండ్రిసాలికిం జని మొఱ్ఱనెట్టుచు నిట్లనియె.

దుర్యోధనుఁడు తండ్రితోఁ దనమనోదుఃఖముం దెల్పుట.

ఉ. వాఁడ్రును వీఁడ్రు దేవ్పగతి ॥ నచ్చెను బాండవు లుగ్రు లెమున్ఱ్
వాఁడ్రికిఁ లొంగిపోయితిమి ॥ వాయుతనూజునిపేరు విన్న నో
తిండీ యొడిల్ వడం కెడిని ॥ దానికిఁ దోడుగ యూఁవరాజ్య మీఁ
గాఁడ్రిసుమండఁడే గోలుపులి॥కై వడి ధర్మసుతుండు గండ్రి యై. 183

మ. యమసంజ్ఞాతుఁడు యూఁవరాజ్యసవిధం ॥ బ్రాపించి వ్రాఁచిన
క్రియ మొప్పం బ్రభ్యులెల్లఁ ధాఁవరులఁ ॥ దాష్ట్రప్రజాఁ బోలుగా
బ్రమసుం డై నిమమండ ఁ బంపఁబను సి॥త్పథంబుం దుంచి రా
జ్యముఁ నిల్పుచుఁ బూమి మించిరిఁట దే॥వా నిన్నుఁ గా దాపుచున్. 184

తే. *నాఁచెపులలోఁ డి వింటిని ॥ నాలిప్రజలు, సూయుచుండఁగ నిన్ను గాంగే॥యు వారు
తోసిరా జని పాండుపు॥స్త్రునిఁ బత్తిగిను, గోరుచున్నాఁ డయే మేమొ ॥ గొఱ్ఱిగికొనుదుం.

మ. ధృఁ స్టద్యుమ్నుఁ శిఁ పుట్టుగుడ్డి యగుట ॥ దేనప్రతుం డిక్కు_రు
క్షీతిఁ నాఁ నుఁడు గాఁగ దొల్లి యభిషే॥కంబించె నప్పాండుసుం
బిల్మిఁ తామహ మైనరాజ్యమునకు ॥ నిర్భ్యాతుఁ డై ధర్మరా
జుఁ డుండి బరుఁ డెట్లురా జని జనం ॥ బిం దందు నొచ్చించెడిన్. 186

క. రాజ్యము గోరఁడు గావున, బూజ్యుం డగుభీష్ముఁ డిందుఁ ॥ బొగఁడఁడు సిగ్గై
రాజ్యముఁ గోరుమా కే, పాజ్యాశము వచ్చిపడియెఁ ॥ బొరులవలనన్. 187

సీ. అవనీశ జనుపాంచుఁ॥డవు కాఁగ నీ వండ, నగుకురురాజ్యంబు ॥ నంద లేదు
తనతాతతండ్రుల॥ఘరాజ్య మప్పాండు, జననాథకుఁడు మున్ను ॥ గొనియెఁ గాన

* తోసిరాజను ఇది చదరంగమందలిపరిభాష. దీనికి నిరాకరించి యనునర్థము వ్యవహారవిరుద్ధము. 'కల్వలరాయనిఁ దోసిరా జనున్' విజ.

నప్పాండుదాయాద్య ♦ మిప్పు డీపాండవప్రవరుండు గడిమి మై ♦ బడసె నేని
సతనిపుత్త్రుఁడు మఱి ♦ యతనిపుత్త్రుం డొగిఁ, బాండవంశజుల్ ♦ ప్రభుపు లగుదు
తే. రేము మాపుత్త్ర పౌత్త్రాదు♦లెల్ల రాజ్య,హీనులమ యై బడల్పడి ♦ యెల్లప్రొద్దు
పరుల సేవించి కుమనంగ ♦ వలసి వచ్చు,నట్లు గాకుండ దయఁ జూడ♦వయ్య తండ్రి. 188
వ. ఇది యిట్లు గాక. 189
క.*మును నీవ రాజ్యభారం,బును గొంటివ యేని నీదు♦పుత్త్రుల మగుమే
మును రాజ్యార్హుల మై బ,ల్మిని గొందుమ యనఁగ మైసె ♦ మిడిజప మధిపా. 190
క.† అని కొమకు నొడువ్రుసుతులను, విని కనికరునితెలుపుధర్మ♦విధు లలసి మదిఁ
మునువెనుకలాడ నించుక, కొని తలఁచి కుహూద్వహుండు ♦ కొడుకున కనియెన్. 191

ధృతరాష్ట్రునిదురభిప్రాయము.

ఉ. భారతవంశభూమిసురు ♦ పాండు డసంశమహీమహేంద్రుఁ డై
కౌరవపూజ్యరాజ్యరమఁ ♦ గైకొని చీఁ కని నన్ను లోకు లీ
తీరునఁ జూచినం దరమ♦దిం గలభక్తి స దెల్ల నాపయిం
జేరిచి సర్వపూజ్యుఁ డయి ♦ చెన్నలరారెఁ గుమారశేఖరా. 192
ఆ. పాండురాజు భోగి♦పాండుపులును ధర్మ,పరులు వీరలోక♦వరులు లోక
హితులు సుగుణనంతు ♦ లనుచులితాగంభులు,వారి నెట్లు నే ను♦వలయుఁ దండ్రి. 193
క. పిత్రృపై తామహా మగునీ,క్షితిరాజ్యము నుండి మఱి వి♦శేషసహాయ
ప్రభుపత్తి గలిగి మెలఁగుఁ,సుతులక్ వెడలించు టట్లు ♦ సులభము తండ్రి. 194
మ. ధనశేషుం డగుపాండురాజువలనం ♦ దా రెల్లసామంతులుక్
వరసేనాసచివప్రధానపురుషుల్ ♦ బంధుప్రజంబుం బ్రజల్
భరియింపం బడి రెల్లరాజులును ముక్ ♦ వా రందఱు న్వీరిసిం
బరమేష్ఠసితిఁ జూచుచుండఁ దనుజ♦న్మా యిట్లు నీ కేటికిక్. 195
ఆ. పాండురాజువలనఁ ♦ బొలిందఁబడియెయో,ప్రజలు పక్షిసాఁ♦భరతు లగుచుఁ
జంప కుందు రెట్లు ♦ సకలబంధులలోఁడ, నిట్లు లున్నమనల ♦ నెట్లు లైన. 196
వ. అనిన నతనియభిప్రాయం బెఱింగి దుర్యోధనుండు. 197
తరళము. ఇది యెఱింగియ కాఁడ లోకుల ♦ కెల్లయర్థము లిచ్చుచుఁ
మది గరంగఁగ గౌరవించుచు ♦ మంచిమాటలు చెప్పుచుం

---

* మిడిజపము = మిడిసిపాటు గలజపము. † కొని = సరిచేడి, అనఁగా గొడుకుమాట కిష్టపడి యని యభిప్రాయము; ఇట ధృతరాష్ట్రునకుఁ బాండవులను వెడలించుట యిష్టమేకాని యిది సులభసాధ్యము గా దని తనయభిప్రాయము కొడుకునకు మతీయొక తీరున వెల్లడించినాఁడు.

బదిల ముంటిని వార లెల్లరు ♦ మత్సహాయులు సై న్యసం
పదయు దుర్గము మంత్రివర్గముఁ ♦ బట్టి యుండెడు నాదెసఁ. 198

వ. అయిన నిపు డింతకుం బని లేదు మృదుమధురమార్గంబునన కొంతకాలము కుం
తీసహితంబుగాఁ బొండవేయుల వారణావతంబున నుండఁ బుచ్చినం జాలు నీప్రకృతి
జనపతి వ్యతోక్తి లుడిగి మనకు రాజ్యంబు సుప్రతిష్ఠితం బయినవెనుక వెండియుం
దోడితెత్తు మనిసం గొమకునకుఁ దండ్రి యి ట్లనియె. 199

శా. ఈయర్థంబ తలంపు సేయుమను నే ♦ నేప్రొద్దు లోలో నభి
ప్రాయం బియ్యది దుష్ట మూటఁ జులక ♦ న్వాకుర్వి వ్వో బో నెప్డు గాం
గేయుంగీరసగాతమార్యవిదురుల్ ♦ కీ డెంచి కా దంచు కొం
తేయు ల్మీరును వాని కొక్కఁ డెటు లొం♦టిం బుచ్చ నెం వారలఁ. 200

వ. అనిన దుర్యోధనుండు వెండియు. 201

సీ. వినవయ్య నీమాట ♦ విని శాంతనవముఖ్యు, లొడఁబడుదురు దీని ♦ కొంపు గాదు
సము లయ్యు వారు నా♦జ్ఞవార గురుసూతి, నా కిష్టసఖుఁ డయి ♦ వీఁక నుండుఁ
గొమ కృష్ణకుఁ దండ్రి ♦ వడుఁ జుట్ట లగువారి, కై కృపుండును నాదు♦కడన యుండు
మద్భక్తుఁ డగుట ని ♦ న్మన్నించు భీష్ముండు, విదురుఁ డె ట్లుండినఁ ♦ గొదవ లేదు

ఆ. పాండురాజుతోంటి♦భక్తి దలంచి త
త్తనయులందుఁ గరుణ ♦ తగుల నీక
తలఁగఁ జేసి నిద్ర ♦ మలఁచునాహృదయశే
ల్యము సముద్ధరింప♦వయ్య తండ్రి. 202

వ. అని యనేకవిధంబులఁ బ్రార్థించినం బ్రసన్నుం డై ధృతరాష్ట్రుండు నేను నీయిష్టక్ర
మంబునం బ్రవర్తించెదం బోయి రమ్మని దుర్యోధను నంపిపుచ్చె ననిన జనమేజయు
నకు వైశంపాయనుండు చెప్పె ననిచెప్పిన విని నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతం
బు చెప్పు మని సూతు నమగుటయును. 203

ఆశ్వాసాంతము.

చ. బుడగవలెఁ* క్షణార్ధమునఁ ♦ బోవుశరీరము నమ్మి యెన్ని యే
నిడుములఁ గోర్చి సౌఖ్య మన ♦ నేమొ యెఱుంగక రిత్తవోయెడుఁ

---

* బుడగ=బుగ్గ, బుద్బుదము. ఈరూపము కోళదృష్టము గాకున్నను గోదావరిమండలమున వాడు టంబట్టి ప్రయోగింపఁ బడియెను.

జడుఁ డయి మర్త్యుఁ డత్తెఱఁగు♦నఁ బడ నీయక సన్నుఁ బోవు నీ
యమగుల మొక్కి నిఁ గృతుల ♦ నర్చన చేసెద నోపరాత్పరా. 204

మ.*నిను సేవించెడువాఁడఁ గాన మదిలో ♦ నీపాపు నే నమ్మి నే
ననుమానింపక భారతార్ణవము నీ♦హంజేసి యేతద్విధం
బున నీదం గడగట్టినాఁడను భవ♦త్పాదాబ్జానుకంపోడుపం
బొనరం బారము నెందఁ జేయఁగదె న ♦న్నార్మిఁ జగద్వల్లభా. 205

గద్యము.

ఇది శ్రీమదఘునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయినశ్రీకృష్ణభారతంబునం
దాదిపర్వంబున సప్తమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



* ఈవా = పూనిక. ఉడుపము = ప్లవము, తెప్ప.

శ్రీ

శ్రీ చాలాతిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఆదిపర్వము—అష్టమాశ్వాసము.

జతుగృహపర్వము.



కృష్ణాసరిదావృత
లోకోత్తరముక్తినగర లోలుభభూపా
లాకల్పితస్తుతిప్రియ
లోకేశ్వర లోకపాల లోకాధారా. 1

ధృతరాష్ట్రుఁడు పాండవుల వారణావతంబునకుఁ బుచ్చుట.

వ. అవధరింపు మక్కడ భకుంభ శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు కొడుకు నంపిపు చ్చి ధృతరాష్ట్రుండు ధనమానపదానంబులఁ బ్రకృతిప్రధానవర్గంబు వశపఱుచుకొని తన మంత్రివర్గంబుచే వారణావతంబు సకలసంపత్కరం బనియు నివాసరమణీయం బనియుఁ బాండవులు వినం బొగడించి వారి కందుఁ దగులంబు పుట్టించి వెనుకఁ గొన్నాళ్లకు నాఁకు పాండవేయులం బిలిచి గారవించి యిట్లనియె. 2

మ. అమరక్రీపనతీతటంబున నరేంద్రావాసయోగ్యం బగున్
రమణీయం బగు వారణావతపురీగేహంబు నే వింటిఁజూ
డమరేంద్రప్రతిమానవైభవముతో నం దుండి కొన్నాళ్లు దా
నములున్ ధర్మములుం బొనర్చి మరల రా నెప్పు మీ రందఱున్. 3

వ. అని శాసించిన వానియభిప్రాయ మయ్యుధిష్ఠిరుం డసహాయుం డగుటంజేసి యట్లు యగుం గాత మని యంగీకరించి భీష్మ విదుర ద్రోణ బాహ్లీక సోమదత్త కృపాశ్వత్థామ భూరిశ్రవస్సుల కెఱింగించి మాన్యు లగుబ్రాహ్మణులకును హితు లగుపురోహితులకును బ్రియు లగుపౌరులకును గాంధారికిని మ్రొక్కి ధృతరాష్ట్రశాసనం బున మేము మాపరిజనంబుతో వారణావతంబునకుఁ బోవుచుంటిమి మీ రెల్ల రును ప్రసన్నమనస్కులై మమ్ము దీవించి యంపిపుచ్చుఁ డని వారియాశీర్వా దంబు లంది సానుజుం డై జననిం బురస్కరించుకొని కృతప్రయాణుం డయ్యె నంత

చుర్యోధనుండు కరంబు సంతసిల్లి పురోచనుం డనునిష్టసచివుం బిలిచి వానికేలు వట్టుకొని లాలించుచు రహస్యంబున నిట్లనియె. 4

—●●◆ దుర్యోధనుఁడు పురోచనునిచే లక్క-యిల్లు చేయింపఁ బుచ్చుట. ◆●●—

తే. ప్రాణమిత్రమ వసుపూర్ణ ♦ మైనయీ భ,రాతలము నాది యై యొప్పు♦రీతిగా నో
నర్వ దగు దీవు నీకన్న ♦ నాకు లే డొ,కండు విశ్వాసికతముండు ♦ క్ష్మాతలమున. 5

క. నామంత్రితుఁ రక్షింపుము, నామిత్రిసు నీవు నేర్పు♦న న్నరిపులఁ
భూమిం ద్రిళ్లఁగఁ జేయుము, నామన మంతయు నెఱింగి ♦ నడపఁ గడఁగుమా. 6

తే. వారణావతమునయందు ♦ వామదేవు,నుత్సవ మొకండు కల్పించి ♦ ప్రోత్సహించి
పాండవుల నంపిపుచ్చె భూ♦పాలుఁ డటకు, నరిగి వా రుత్సవంబున ♦ నటకు నుండ్రు. 7

న. అది కావున. 8

తే పాండవులకన్న నీవు ము ♦ న్వారణాన,తమునఁ జని లక్క-యిల్లొండు ♦ దనరఁ జేసి
వాని లందుఁ బ్రవేశింపఁ ♦ బంచి పనులు, కాన కుండఁగఁ ద్రిచ్చి ♦ కాల్చి రమ్మ.

వ. అని పంపిన బలిమవిశ్వాసపాత్రుం డగుపురోచనుండును వేడఁబుల్లు బూచిన రథం బెక్కి వేగంబ వారణావతంబున కరిగి నగరోపాంతంబున నాయుధాగారంబు దరి ననన్యభేద్యంబుగా శణసర్జకరసఘృతతైలప్రవ్యర్థిం బై సమ్యక్తి కావిశేషంబు నను జతుదారుపుంజంబునను బరిణీయంబుగా విశాలచతుశ్శాలంబు నిర్మించుచుండె నిరవ బాండవులును గొన్నిదినంబులు గడచిన నెనుక గంధవాహ శాంభవంబు లైన మహోత్పాతంబులు బూర్వనకనకరథంబు లెక్క- వినువాదికుపుంగవులు తమ్మనుసరింపఁ బరినగరంబు బయలు నెడలి నిప్పుడు సోపులు వారం జూచి దుఃఖించుచుండి రందుఁ గొందఱు బ్రాహ్మణులు నిర్భయంబున. 10

—●●◆ వారణావతంబున కరుగుపాండవులం జూచి పౌరులు దుఃఖించుట. ◆●●—

సీ. కృతరాష్ట్రుఁ డింతటి♦మతిశాత్త్వుఁడో కాఁ, బెఱిఁ బాండవులఁ బుట్టి ♦ నెడల నడఁచె
పితృధనం బగుకురు♦క్షితి యుష్టిసినగ, నగు నొకో యనుభయ ♦ మెత్తి కయ్యె
నిది యధర్మ్య మటంచు ♦ నెఱిఁగి శాశ్వధ్వజుం, డంపుచో నేల వా♦రింపఁ డొక్కో
ఖలుఁడు దుర్యోధనుం ♦ డలసపీనల కట్ట, నేచిచ్చు వెట్టి తా ♦ నేఁచు నెక్కో

అ. పాండురాజు వెనుక ♦ బ్రజల కీడ్యుఁ డెంతొ
యోలె మనుచు ననుచు ♦ గ్రాలుచుండ
నిట్లు వచ్చె మనము ♦ నితనితోఁ జొత్తిము
గృహము లేల మనకు ♦ గృహిణు లేల. 11

ఆ. మును విచిత్రవీర్యుఁ డనుఁ బాండుఁడును రాజు, లైరి మనకుఁ దండ్రిలట్టి రిపుడు
పాండుఁ డడుగ వాని బాలురఁ గని సైప, లేక యుండె నకట ♦ చీఁకునృపతి. 13

క. మన మందఱు మీదుమక్కతిఁ, గనుచుం గరినగరి నుండఁ ♦ గలమే యీయిం
ద్లను విడి ధర్మజుఁ డెచటికిఁ, జను నచటికి చనుట యొప్పె♦నఁగుఁ బరికింపఁ. 13

వ. అని పౌరులెల్లఁ దెరలి తన్ను వెంబడించుటయుం గని ధర్మరాజు వారి వారించుచు
ననునయపూర్వకంబుగా ని ట్లనియె. 14

ఆ. తండ్రిపుపుసేత ♦ తగవు గావునఁ బోయి, నత్తుమయ్య మేము ♦ పౌరులార
మీరు మాహితంబుఁ ♦ గోరిన దీవించి, మఱవ కిండ్ల కిపుడు ♦ మఱలుఁడయ్య. 15

క. మీవలన మాకుఁ గార్యము, గావలసినయట్టియదను ♦ గలిగినయేనిఁ
మీవలన వచ్చి ప్రియములు, గావింతురుగాక యిపుడు ♦ కరుణింపుఁ డెదఁ. 16

వ.*అనినం బౌరు లెల్లరు వల్లె యని వారి నాశీర్వదించుచు వలగొని పురంబున కె
ట్టకే మగిడి చని రపుడు సర్వభూపావిశారదుండును ధర్మజ్ఞుండును నగువిదురుండు
సర్వజ్ఞుం డగుయుధిష్ఠిరుం జూచి యిరులు వినినం దెలియ కుండునట్లు మైత్రీ
భూయిష్ఠవాక్యంబుల ని ట్లనియె. 17

— ♦●◆ విదురుండు పాండవులకు లాక్షాగృహవృత్తాంతం దెలియించుట. ◆●♦ —

తే. నీతిశాస్త్రానుసారిణి ♦ యై తనర్చు
పగఱప్రజ్ఞ యెఱింగి యి♦వ్వండు పొదలు
వాఁ డవలఁ గల్గ నైనయ♦పాయములకు
పాయములఁ జూచి చేయుఁగి ♦ వలయు నెపుడు. 18

సీ.† వీను మలోహంబును ♦ చనుపరిక్తాంబును నగుసితలోహ్ర♦మును నెఱింగి
వాఁడు దానికిఁ బ్రత్యు♦పాయ మాగసికొన్నఁ, బగవారిచేఁ జంపఁ♦బడఁడు నిజము
కాఱడవి దహింపఁ ♦ గలవహ్ని లాగఁగలోఁ, గల్లియుండినఁ నెల్కఁ ♦ గాల్పలేదు
వెసలును జెన్నును ♦ దెలియవు గుర్తింకి, ధృతి లేనివాఁడు భూ♦తికిఁ దొలంగు

* ఇట విదురుఁడు ధర్మజునితోఁ జెప్పినవాక్యములు సాంస్కృతికము లైనను లుప్తాధికవికృతవర్ణపద నిబద్ధంబు లై యుండుటం జేసి మ్లేచ్ఛోక్తి యని న్యవహరింపంబడియె.

† కల్గియుండిన — నీపియుండిన. 18, 19 పద్యములు:— ఈవిదురుగవాక్యములలో నసిహంసుఁడు పూర్వమునఁ దనియు నయోహంశస్త్రము లక్కయి ల్లనియు నేదు సారంగమునఁ దూతి యగ్నిఁ దప్పించుకొనునట్లనఁగా లక్కయింటశస్త్రములు చిచ్చువెట్ట నున్నపుడు మీకే చిచ్చు వెట్టి సారంగము తూతి వెలికిఁ బోవలె ననియు వెలుఁగు బోయినపుడు నక్షత్రములవలన మార్గములు తెలియు ననఁగా నితరమ్లేచ్ఛునఁ బోవుమును గాని హస్తినాపురమునుగూర్చి రాఁబోనియు నట్లు చేసిన శత్రువులచే మీరు పీడింపఁబడక యుండు ననియు మొదలైనసంకేతములు ధ్వనించుచున్నవి.

తే‡. సహితుఁ డిఁకడునలోహాజ ♦ మైనశస్త్ర
మొఱిసికొని తాను వానిపై ♦ నిడఁగ వలయు
నే దిల సారంగమునఁ దూఱి ♦ యేర్చు నగ్ని
వలనఁ దప్పించుకొనునట్లు ♦ వలయుఁ దొలఁగ. 19

ఆ.*బయలువెడలి నడచు♦వానికి మార్గముల్, తెలియు భములవలన ♦ దెసలు దెలియు
నాత్మచేసడంచి ♦ యెదిరింటిఁ బీడింపఁ,బడక యుండు నరుఁడు ♦ పుడమియందుఁగు. 20

వ. అని విద్వద్బ్రగణ్యుం డగువిదురుం డిట్లు చెప్పిన యుధిష్ఠిరుండు తెలిసినది నీచెప్పి నట్లు చేయుదు నని ప్రత్యుత్తరం బిచ్చె నంత సతండు వారి నాశీర్వదించుచు వీ డుకొని వీడునకుం జనియె నపుడు కుంతి కొడుకుదిక్కు మొగంబై. 21

క. విదురుం డేగుచు నీతో, విదితంబుగ నేమి చెప్పె ♦ వింటిమి మేముం
చుద మొదలు తెలియలే దే, నిదిసేయుదు నంటి నీవ ♦ దేమి ధనూరా. 22

వ. అనిన నజాతశత్రుండు తల్లి కిట్లనియె. 23

చ. విదురుఁ డొకండు మమ్ముఁ గని ♦ పెంచినపాండునిఁ బోనివాఁడు మా
కొదవెఱుగనాపదల్ దొలఁచ ♦ నుండినవాఁడు గదమ్మ తల్లి దు
ర్మదుఁ డగుధార్తరాష్ట్రుఁ డొక ♦ మాఱె పురోచనుచేత లక్కయిల్
పొదలిచి చిచ్చునన్ మనల ♦ బూది యొనర్చు నఁటమ్మ వింటివే. 24

పాండవులు లాక్షాగృహంబునం బ్రవేశించుట.

వ. మఱియు సతండు దానినుండి మనము వెడలునుపాయంబునుం జెప్పి రా గల యపాయమ్ములకుఁ బ్రతీకారమ్ము లగునుపాయమ్ములును జెప్పి పురోచనుఁడు పంచెద నని చెప్పి చనియె ననిన నివిధంబున విదురునిం గొనియాడె నంత వారు కతిపయ ప్రయాణంబుల వారణావతంబుఁ దలయం బొచ్చి త మ్మెదుర్కొనినపౌరుల నాదరించుచుఁ బురోచనపు రస్సరంబుగాఁ జని రోహిణీనక్షత్రయుక్తపాల్గుణశుక్లాష్టమీదినంబున సకలాలంకా రాలంకృతంబై నానాజనాకీర్ణం బైనపురంబునం గలరాజభవనంబునం బ్రవేశించి పురోచనపరికల్పితభోజనభాజనశయనాసనాదులం దనియుచుఁ బదిదినంబులు గడపి వెనుకిం బురోచసనివేదితంబును శివాఖ్యశివంబును నగుచతుశ్శాలం బనుగృహం బునఁ బ్రవేశించి దానినిర్మాణంబున నచ్చెరుపడి మెచ్చుచు నందు నివసించి యుండి రంతనొక్కసమయంబున సకలధర్మమర్మజ్ఞుం డగుధర్మజుం డేకాంతంబున భీమసే నున కిట్లనియె. 25

‡ పేరు = శరములు, ముంజ్లపంది. * భూములవలన – నక్షత్రములవలన; ఐదింటిచే = పంచేంద్రియములను.

తే. మూరుకొను మిందుఁ జతుర్వాజ్యములను గూడి
నట్టికొల్వువాసన గొట్టు ♦ నరయ నీమ
హాభవనరాజ మింతలో ♦ నగ్నిఁ గాల్ప
ననువు పడ గడ్డిగాదము ♦ లొనరుపఁబడె.

మ. ఇది మాయాగృహ మెల్లకుడ్యములునుఁ ♦ వీక్షింప లాక్షారసా
స్పదతైలావృతముల్ పురోచనునిశి♦ల్పం బొప్పు నాగ్నేయమై
విదురుం డగ్నిభయంబుఁ జెల్పె నిచటఁ ♦ విశ్వాసముం జేయ రా
దొదవుం గష్టము లీపురోచనునిచే ♦ నెక్కొంతకాలంబునఁ. 27

ఆ. ఈపురోచనుండు ♦ పాపి గాన సుయోధ,నునకు వశుఁడ యగుచు ♦ మనకుఁ గీము
సేయ వేచి యుండె ♦ నీయుదంతం బెల్లఁ, దెలిసికొంటి విదురు♦వలన మున్న. 28

క. అనినఁ వడముడి యి ట్లను, ఘనమతి యిది యగ్నిభయము ♦ గలయది యైనఁ
మన మిట నుండఁగ నేటికి, మును పుండినచోట నుండఁ ♦ బోలదె చెపుమా. 29

చ. అని యుధిష్ఠిరుండు మన ♦ మాత్రిపడం దగ ది ల్లతిం గియుఁ
మనపినతండ్రి సెప్పినకొ♦మ్మున నేమఱ కుంచ మిందుఁ బా
పునికృతి దేలునంతి కిటు ♦ పోవఁ బురోచనుఁ డీరహస్య మే
గె ననుచు నెట్టులే మసల ♦ గిట్టక బల్మిన పట్టి కాల్చెడున్. 30

ఆ. పీఁ డశర్మ్మకృతికి ♦ వెనుదీయఁ డిరులు,వలనినిందలకును ♦ దలఁకఁ డెడఁదఁ
గాన బుద్ధిహీనుఁ ♦ డైన యట్టిఁడు సుయో,ధనునివశమునంద ♦ తనరుచుండు. 31

ఉ. కౌరవు లిట్లు పాండవులఁ ♦ గాల్చిరి నా వినియు న్నదీసుతుం
డేరినిఁ గాదనం డని న♦రేంద్రునియల్కకుఁ దానకంబు కా
నేరఁడు వృద్ధు లేరయిన ♦ నేరము పల్కినఁ బల్క వచ్చు నిం
దే కలు లన్న నేమిఫల ♦ మిగ్గతి నంతయుఁ జన్నపిమ్మటన్. 32

ఆ. మనము దాహ్యశీ ♦ మతియొందు మోటికిఁ, జనుదుమేని చారు♦జనమువలన
నరసి రాజ్యలుబ్ధుఁ ♦ డైనదుర్యోధనుం, డెల్లరఁ వధించు ♦ నెగిచి పట్టి. 33

తే. పదవి గలయట్టిపురుషుఁడు♦పదవి లేని,వాని నసహాయుఁ డసహాయు♦వసుసహితుఁడు
వసురహితుని నిర్జించు ని♦ర్వ్యుధయందు,ధ్రువముగా నెట్టివెఱు వేని♦తొడరి పన్ని.

ఉ. లావు గలాఁడు గాన మన♦లం గొని వేఁచు సుయోధనుం డొగిఁ
గావున నమ్మిన ట్లిచటఁ ♦ గాలము వుచ్చుచు నిప్పురోచనుఁ

* వావిరి నంటి వేటలనె◆వంబున నిచ్చలు మోసపుచ్చుచుం
జేవమెయిన్ మెలంగుదము ◆ చీదఱి వోవఁగ నప్రమత్తతన్. 35

తే. వేఁటఁ దిరుగుటవలనను◆బాట లెఱుఁగ,నగుఁ బలాయితుల మగుచు◆నలరునపుడు
భూబిలము చేసికొందము ◆పురజనులకు, నెఱుఁగకుండ మనల నన్ని◆యేర్పుకండ.

క. అని పలుకుచు ననుజన్ములు, జననియుఁ దననుడిన నిలువ ◆ జతుగేహమునం
దనిశంబు జాగరూకత, గొని మెలఁగె యుధిష్ఠిరుండు ◆కుశలుం డగుచున్. 37

వ. ఇట్లు కొంతకాలంబు గడచిన వెనుక నొక్కనాఁడు విదురప్రేరితుండై కుశలుండను ఖనకుం డగునొక్కసుహృద్వరుండు వచ్చి పాండవులం గని విప్పక్షంబున. 38

క. ఖనకుఁ డనువిదురమిత్రుఁడ, గను మీకడ కనుప వచ్చి◆నాఁడ వడిఁ బురో
చనుఁ డీకృష్ణచతుర్దశి, దనరునిశీథమున నన్ని ◆దరికొల్పు నిటన్. 39

లాక్షాగృహదహనము.

వ. నాఁటివిదురప్రతిపాదితమ్లేచ్ఛోక్త లిత విశ్వాసకారణంబు లని సాభిజ్ఞానచనంబు లెఱింగించిన ధర్మసంభవనుండు నిన్ను మే మెఱుంగుదుము నీవు సుహృదుఁడ వనియు నాప్తుఁడ వనియు సమర్థుండ వనియు మావిదురుండు చెప్పియుండె నీయందు మా కొండువిధంబు లేదు మేము విదురునకుంబలె నీకునుం గావలసినవారము దుర్యోధనుశాసనంబునఁ బాపాత్ముఁడు పురోచనుండు మమ్ము నేఁచుటకు వేచి యున్న వాఁడు వహ్నిభయంబు గలుగ నీప్రాకారం బతిక్రమించుట శక్యంబు గాదు నీ వీ యపాయంబునకుం దగునుపాయంబు చేసి మమ్ముద్ధరింపఁ బ్రయత్నింపు మనిన నతండు పరిఘాదులఁ బక్కఁబెట్టువాఁడుంబోలెఁ బరివర్తించుచు నెరులు లెఱుంగకుండఁ బవలెల్లం గాఁ గృలు పురోచనునితోఁ వేఁటలాడ నేగియున్నప్పు డాజతుగృహమధ్యంబునుండి వెలువడుమన ట్లొక్కసొరంగంబు నిర్మించి భూసమంబుగా నున్న దానిముఖంబునఁ దెలియకుండుఁ ట్లొక్కకవాటంబుఁ గల్పి దానిపైఁ గంతయుఁ బాండవేయుల కెఱింగించిన వానిని భయంబు దీఱి పురోచనుని నమ్మించ్లు నటించుచు నొక్కపరివత్సరంబు నివసించి యుండిరి పురోచనుండును బాండవులు తన్ను నమ్మియుండి రని సంతసించుచుండె నది యెఱింగి యుధిష్ఠిరుండు తమ్ములం జూచి మన మిప్పుడ పీని వంచించి పోవుల మంచి దని తెలంచుచుంటి నని వచించె నంత నాచతుర్దశీదినంబురాత్రి కుంతీదేవి దానాపదేశంబున బ్రాహ్మణసమారాధనంబు గావించుటయు నట వారిణావతింబునం గలస్త్రీపురుషు లెల్లరును వచ్చి

* వావిరి = అనుగతి; చీదఱి = ఉపద్రవము.

యథేష్టంబుగ భుజించి చనిరప్పు డన్నార్థినియై యొక్కనిపాదవనిత తనయేవురు పుత్త్రులతో నట వచ్చి భుజించి కాలవశంబున మద్యపానపరవశయై జతుగృహబహిరంగణంబున నెడ లెఱుంగకుండఁ జచ్చెనో యనఁ బడి నిద్రవోయెఁ బురోచనుండు ను నయ్యర్ధరాత్రిం బునం జిచ్చు వెట్టువాఁడై యట నెక్కఁ చో నిద్రితుం డయ్యె న పుడు గాలి మిక్కిలిగఁ గొట్టుచుండ భీమసేనుండు లేచి యన్నదమ్ములం దల్లిని బిలంబులోని కనిచి నాయుధాగారం బగులాక్షాగారంబు నలుగడ నసలంబు దరికొనం జేసి తానును బిలమార్గంబునఁ బ్రవేశించి తనవారి నెల్లరఁ గ్రమంబున బిలంబు వెలువరించి నిద్రావశంబున నడువనేరకున్నం దల్లి నఱుకడ నిడుకొని ధర్మాత్మజుల భుజయుగంబునం జక్కించుకొని నకులసహదేవుల నుత్సంగంబుల నెత్తుకొని సాంకేతికస్థలమున ఖనకునకుం దమకుశలం బెఱిఁగించి పాదఘాతంబున నాలు మూర్ణంబుగా మహీనిలవేగంబున నారాత్రిశేషం బంతయు నడచి కిడుదూరం బతిక్రమించె నంత నిట వారణానగరంబున. 40

క. నలుగడ నసలము దరికొని, గులగుల జతుగృహము కుప్ప లగూలి వెలింగెఁ
గలవస్తులతోడ నిషా, దులతోడఁ బురోచనాఖ్యుఁ డుష్టునితోడన్. 41

ఉ. జాతుషగేహ మట్లనల సాత్కృత మయ్యెనునప్పు డప్పురీ
జాతులు వచ్చి చూచి కడు సంభ్రమ మందుచుఁ బొండవేయు లీ
రాతిరివేళ నియ్యనల రాశిఁ బడల్పడిరో యటంచు న
త్యాతతభీతి భస్మచయ మంతయు నెంతయుఁ బాయఁ దోయుచున్. 42

పాండవులు దుఃఖించుచుఁ దద్వృత్తాంతము ధృతరాష్ట్రునకుం జెప్పుట.

చ. కొమకులతోడ దగ్ధమయి కూలినచెంచెత బూదివామి లో
బడి కనిపించఁ గుంతియును బొండవులే యని దుఃఖితాత్ములై
కడుఁ బలవించుచున్ శిలలు కొరవు లిట్లొనరించి యుఁడు రె
ప్పడుఁ గలహింతు రిప్పరమ పూరుషపంచకమందు వారలో. 43

మ. అకటా సర్వసమర్థుఁడై నదిసుతుం డప్పాపులం బట్టి కో
యక వా రాడిన దాటగా నడచున ట్లాలించి ధర్మంబు గా
నక యుండెం ధృతరాష్ట్రుఁ డాత్మజులకన్నం గూరిమిఁడై పాండవాం
తకుఁ డయ్యెన్ విదురుం డొకండు గుణి యై నం దాన నే మయ్యెడిన్. 44

వ. అని దుఃఖించుచుండ వారిం గూడి దుఃఖించువాఁడపోలె ఖనకుం డాభస్మచయంబు వాయఁ దోయుచు నెవ్వరికిం దెలియనట్లు బిలముఖంబు పాంసుచ్ఛ

న్నంబు గావించి కరిపురంబున కేగి పాండవులకుశలగమనంబును బురోచనుపంచ త్వంబును విదురునకుం జెప్పె నంతఁ బ్రభాతంబున బయలువెడలి వారణావతపు రనివాసులు పోయి నీకొమకు చేయించినలక్క యింటిలోఁ బాండవులునుం గుంతియుం గాలి పంచత్వంబు నొందిరని ధృతరాష్ట్రునకుం జెప్పఁ. 45

క. నీకోరిక ఫలియించెను, వీరలు పాండవులఁ దగులఁ బెట్టితి వీఁక నీ
వే కురురాజ్యం బేలుము, చేకొని భోగములెల్లఁ జిరకాలంబున్. 46

వ. అని సంభ్రమంబునఁ దెగడి పోయిన నెల్లవారిని దుఃఖించి వారి క్రియలోకక్రియలు చేయించిరి మఱియధినాథులును బురోచనుపోకకు శోకించి పాఁటఁ బాండవులును ప్రభాతం బగునంతలో గంగానదీపరిసరంబునకుం జేరుటయు నట విదురుపంపిన పురుషుండు పాండవులం గని నన్ను విదురుండు పుచ్చె నేనిదె గంగం దాఁటించునావం దెచ్చితి మీరు నాటిమ్లేచ్ఛుల నన్ను నమ్మి నావపై నధిష్ఠింపుఁడు విదురుండు మిమ్ముఁ గాఁగిలించుకొని మీకు విజయ మగుఁ గాత మని చెప్పు మనియె ననిన వారు వానిమాటలు విశ్వసించి వానితో నా నావ నెక్కి గంగం దాఁటి నక్తంచరగణంబులంజేసి దారి తెలిసికొనుచు దక్షిణాభిముఖులై ఘోరారణ్యంబు వట్టి ప్రచ్ఛన్నవేషంబులం బోవుచు శ్రుత్వి పానాపరవశులై నడవనేర కున్న వారి నందఱ ముందరియట్ల భీముం డెత్తుకొని గమనవేగంబున వసుంధరం గలయంగంబులెల్ల జవజవలాడ షష్టివర్షమతంగజంబువలె నడచుచు సాయాహ్నంబునకు నల్పమూలఫలోదకంబుగ్రూరసత్త్వభయంకరంబునగు నొక్కవనంబుఁ జేరి యందు సంధ్యమిక్కుటంబై దిక్కులెలుంగ రాక చిక్కనగు వృక్షంబులం గప్పు వడి యంధకారబంధురంబై యుండినపుడు తృష్ణాపీడితులును నిద్రాపరవశులు నై యున్నతనవారి నొక్కమట్టికడ నునిచి మీరిటవి శ్రమింపుఁడు నే నెందేఁ జని పానీయంబులు వెదకి తెచ్చెద నని సారసనంచారారవంబులంబట్టి గవ్యూతిదూరంబునం గలజలాశయంబునకుం జని కృతావగాహుండై కమలపు నిండ నీళ్లు దావి యచ్చిదోత్తరీయంబునం గొన్నినీళ్లు మూటగట్టుకొని మరలి వచ్చునంతలో నొక లెఱుంగిక పడ నిద్ర పోవుచున్నతల్లినిఁ సహోదరులం జూచి యత్యంతదుఃఖాక్రాంతచిత్తుండై తనమనంబున. 47

భీముఁడు నిద్రితులైనజననీసోదరులం గని చింతిల్లుట.

చ. కటకట యేమి చెప్పెదను గాలవిపర్యయ మెట్టివారికిం
దిట చెడి కష్టము ల్వడక తీరదు సర్వనరేంద్రవందితో

తక్ట-కకురువంశభూషణు లుఁదారయశస్కు లు వీర లిట్లు సం
కటపడి నిద్ర వో వలసెఁ ♦గా మిడిసేలను గండ్లు లొత్తఁగఁ. 48

చ. అయముగ వారణావతము♦సందుఁ దలిర్చెమహాంసతూలికా
శేయనములందుఁ ఁంచుకొని ♦ చాల శ్రమంపడి నిద్రిం‌చో వు వీ
రయనెయొ మహీతలంబున మ♦హాశిలలందు శయించి యుండ నీ
నయసయుగింబుఁ‌ోడఁగన ♦ నాకయి వ్రాసె విధాత యేమనక. 49

చ. అలఘుఁడు కుంతిభోజసుత ♦ నాత్మజయై వసుదేవుచెల్లెలై
సలలితకీర్తి కాముఁ డగు♦శంతనుభూపతిసూతికోడలై
కులపతి పాండుభూవిభున♦కు స్నుషయై తగి మమ్ము వంటిబి
డ్డలఁ గని పాల్చుతల్లి కిక♦టా! యిటు కాలనుఁ బండె నయ్యెనే. 50

చ.* ఇతఁడు సమస్తలోకముల ♦ నేలఁగఁ జాలినవాఁడు ధర్మజుం
డితఁడు త్రిలోకనాథుఁ డగు♦నింద్రునియంతటివానిపట్టి వీ
రతులితతేజు లశ్వినుల♦యంశములం బ్రభవించి రిందఱి
ట్లతగులుపోలెఁ గాఁడవు♦లందుఁ బడం గనుఁగొందు సక్కటా. 51

క. పాపాత్ముఁడు కృతరాష్ట్రుఁడు,మా పోషక వెడల నడిచె ♦ సుతు లనక మముం
గావురుషా జేర్చుఁ బో నె,ట్లో పడి బ్రదికితిమి విదురు♦నుయుతరకరుణన్. 52

వ. అని కోపాటోపంబున దుర్యోధను నుద్దేశించి. 53

శా. ఓరీ దుష్టనరాధమా! బ్రదికి తో♦వో యీ నిన్ను రక్షించె ధ
ర్మారంభఁబు యుధిష్ఠిరాజ్ఞయును లే♦దా నీవు నాబాహుయు
గ్మారూఢోగ్రగదాభిఘాతమున నేఁ♦డా నాఁడె చూర్ణాయితా 54
కాఁ బ్రభవుఁడై నశింతు వీకనే ♦ గైలోలుగా నుండుమా.

వ. అని క్రోధసందీప్తమానసుండై కిరంబులు పిసికికొనుచు దుర్యోధనాదులం దూ
ఱుచు నిద్రితు లైనధార్తరాష్ట్రులం జూచి నిట్టూర్పు నిగిడించుచు దీనమనస్కుండై
వీరికి నిద్రాభంగంబు సేయ నేల తమంతఁ దార మేల్కొనిడప్పి తీర్చుకొందురు గాక
యని తాను గిమ్మాయక జాగరూకుండై యుండె నంత నచ్చటికసతిమారంబున.

— హిడింబవధపర్వము. —

సీ. కాలాంబుదశ్యామ♦కాయుండు దారుణాకారుండు క్రూరుండు ♦ ఘోరతరుఁడు
దంష్ట్రాకరాళవ♦దనుఁడు పింగాక్షుండు, మాంసాశనుఁడు దుష్ట♦మార్గవర్తి

---

* అతఁడు = దుర్బలులు.

లంబజంఘుఁడు లస॥ల్లంబోదరుఁడు దృఢ,దీర్ఘబాహుఁడు జగ॥ద్భీషణుండు
శంకుకర్ణుఁడు ఖర॥స్మశ్రుశిరోరుహుం, డుద్ధతస్కంధగ॥ర్వోచ్ఛ్రయుండు
తే. నాలభూజోన్నతుండు వి॥శాలవక్షుఁ, డజయూహానబలశౌర్య॥శిక్షితజన
సంఘుఁ డంతికప్రతిముండు॥ సర్వలోక, రూపణుండు హిడింబుఁడ॥రాక్షసుండు.

ఉ.*సాలమహీరుహం బనువి॥శాలమహోన్నతసాధనంబు నా
భీలతరాగ్నిఁ బోలుక్షుభ॥ వేఁడి బలాశను సూరుచుండి ని
ల్మాలలు సూచుచుం భరతి॥ముఖ్యుల నారసి మేను వెంచి కే
శాలి విదుర్చుచుఁ భుజము॥ లార్చుచుఁ బేర్చుచు నావులించుచున్. 57

క. మానుషగంధాఘ్రాణము, మానస నిగుర్వింపఁ జేయ॥ మాంసపిశితం
బీనాఁటి కబ్బె నని య, త్యానందంబునను బొంది॥ యనుజకు ననియెన్. 58

ఉ. వాఁడె మానవుల్ వెఱ్ఱి॥వంతయు లేక మదీయ ఘోరకా
తారముఁ జేర వచ్చి వట॥ధాత్రిరుహంబుకడ శేయించి రి
చ్చారతిఁ దంపి తే మ్మిటకు॥ సారెఁ గవ్రోష్ణపుఁబచ్చినెత్తు ర
వ్వారిగఁ ద్రావుచుం బొలసు॥ వాచవి చేసెదఁ బొట్ట నిండఁగన్. 59

వ. అనిన నల్లె యని మానుషాదినియు నతిత్వరితగతిం గొండ్రు లున్నచోటి కొక్కింత
యెడగా నరిగి శయనించినవారిం జూచి. 60

హిడింబ భీమునిఁ జూచి మోహించుట.

మ. త్రిదశాబ్దంబులవాని యూవనలస॥ద్దోర్దీప్యమానాంగసం
పదఁ బొల్పొందినవాని బాహుబలసా॥మర్థ్యంబుఁ గైకొన్నవా
ని దృఢాత్యున్నతవిగ్రహంబు గలవా॥నిం గోడగోవానినిన్
ద్రిదశశ్రేంబోనిభకోదరుం గని తమిన్॥ విభ్రాంతయై క్రాగుచున్. 61

తే. మరుఁడు న న్నెంపఁ గడఁగె నీ॥పురుషునరుని
గనినయటిగోలె నన్న యే॥కరణిఁ గాని
నీనిఁ గలయక మాన నే॥ వెఱపు పన్న
యైఁ గకి కింతకన్నఁ బ్రి॥భయంబు గలదె. 62

వ. అని చింతించి కామరూపిణి యగుహిడింబ యంబు మాటి మనుష్యస్త్రీరూపంబు
ధరించి మందహాససుందరవదనారవిందయై మందగమనంబున మరుస్నందిను డాయ
వచ్చి స్మితపూర్వంబుగా నిట్లనియె. 63

* పలాశ = మాంసాశ.

చ.*పురుషవరేణ్యా! మీ రెటకుఁ ♦ బోవుచు వచ్చితి రెవ్వరయ్య దు
స్తర మగునిమ్మహాటవి ని♦శాంతిమునం బలె విశ్రమింతు రిం
దరమరలేక కేలు గన ♦ నయ్యెడి రాక్షసులుం బిశాచముల్
దిరిగెడి నా నెఱుంగరొకొ ♦ తెంపున నింతిగ సాహసింతురే. 64

వ. అనిన భీమసేనుం డలఘ్వ్యము సేసి నీ వెందులదాన వింద్రు రా నేల తొలఁగి
పో మ్మనిన హిడింబ వెండియును. 65

ఆ. ఇది హిడింబుఁ డనఁగ ♦ నెవఁగు నక్క సిలెండి, నేను వానిచెలియ ♦ లైనదాన
నన్నఁ బిమ్ము మంప ♦ నంపిన వచ్చిని, న్నరసి మరులుకొంటి ♦ నడుగు చుంటి. 66

మ.‡రతిరాజాపహృతస్వభాననగుచుఁ ♦ బ్రార్థించితి న్ని న్నిటఁ
సతిగాఁ జేకొని నన్ను సాఁగ మటు లై ♦ నన్నీరు రక్షోభయం
బతుకం బోదు మదగ్రజుం డసుజాడు దే♦వాధీశు నైనఁ బలా
న్వితుఁ డబ్బారిని మన్కి పుట్టుటయె వెం♦డిఁ దండికొంఱంతకుఁ. 67

వ. నేను కామచారిణిని ని న్నెక్కి నిమేషంబున నెండుకడకుం దోడ్కొని పోవం గల
నన్ను నరసిపు మనిన భీముండును. 68

తరళము. ఒడ లెఱుంగక నిద్రవ్రాలుచు ♦ నున్నతల్లిని దోసులఁ
విడిచి రాక్షసభోజనంబుగ ♦ వెళ్ళఁ గామహితాత్ముఁడై
కడఁతి యైందగులంబుగ బడి ♦ పాసి యేగునె యెట్టిపా
పుఁడును నైనను బెక్కు లేటికిఁ ♦ బాప్మి చక్కటి రక్కసీ. 69

క. అనుడు హిడింబయు నీమన,మునయం దటులేని వీరి ♦ బోధింపుము దు
ష్టునిబారినుండి యండజ, ఘనజవమునఁ దొలఁగఁ జేయఁ ♦గల నన నతఁడున్. 70

మ. ఎవఁడో నిక్కినుఁ జేగుదెంచు నని లో ♦ నింతేనియుఁ జంకుచుఁ
భవదుక్తి ♦ గశియించి నోపఁ నవలా! ♦ వాఁ డొక్కఁ డే కాదు పో
భువనంబు ల్చనునాల్గు నొక్కఁ డడుగుచుం ♦ బోరాడఁగా వచ్చినఁ
జవసత్వంబులు చూపి పుచ్చెదను బె♦ల్చుం బంపు మజ్జల్మునిఁ. 71

వ. అని భీముండు విజృంభించి పలుకుచున్న సమయంబున. 72

భీమసేనహిడింబాసురులయుద్ధము.

సీ. కొఱవిఁ ద్రిప్పు గీతి ♦ గుండ్రనై మిఱిగ్రుడ్లు, చండ్రనిప్పుల నెప్ప ♦ వేండ్ర ముమియ
నెలవంక లిరువంక ♦ నెలపుల లంకెల, ట్లయి కఁఱుగ స్నులిం♦గార్చు లీన

---

* నిశాంతము = ఇల్లు. ‡ అబ్బారినిమన్కి యిట: అనఁగా వానిబారి బడి బ్రతుకుట కొండంతవాని కైన వెండియుం బుట్టుటయె యని తాత్పర్యము.

బ్రజ్వలజ్వలవే॥ల్లజ్వాలికను బోలి, ప్రేలునాలిక మృత్యు॥భీతిఁ జూపఁ
గడిఁదికాటుకకొండ ॥ నడకించుచుండుమేఁ, గాకికీఁకటిపిండుఁ ॥గనుచు నుండ

తే. గుమసుజుంజుమువెంప్రకల్ ॥ గడునువాఁజు
మొరసుదేరిన భ్రూకుటుల్ ॥ ముసలు వడఁగఁ
గ్రోధతామ్రాక్షుఁడై వచ్చి ॥ గుఱుగుఱు మని
పటపటం బంష్ట గొఱుకుచుఁ ॥ బలలభోజి. 73

వ. మానుషి యైనహిడింబం జూచి మండిపడి యిట్లనియె. 74

శా. ఏమే కామిని నాదుసంపు విడి నీ ॥ వీచక్కఁ బో లేన నీ
భూమిం జాలు పొనర్చుచుండఁగవె నిన్ను ॥ భోకార్తు ము న్నించు భీ
మామగ్నంబునఁ జేవుఱిల్లఁగ మొగం ॥ బాభామపై దాఁగి కా
స్వామిం చచ్చితిఁ బోరిపు మంచది నెఱ ॥ న్వాతాత్మజుం జేరుకున్. 75

ఉ. భీముఁడు భీమనిక్రముఁడు ॥ భీతిఁ దొఱంగును భామినీ నినుం
బ్రేమ భరింతు నంచ నెదిఁరించి సరాశను నిల్వు నిల్వు మీ
కామిని గిట్ట రాదు ననుఁ ॥ గాఁ గలవాఁడవయేని దాఁకి సా
ధీమస మెల్లఁ జూపు నినుఁ ॥ బ్రొద్దుగ నేసి జగంబుఁ గాచెదన్. 76

మ. అని జృంభించి కరాలరుమ్మరివిధం ॥ బై రాక్షసుం డాకృతిం
బునఁ బెల్లేచి జగం బెఱుంగ నరునా ॥ మోల్లం బ్రలాపంబులా
మనుజాక్షుద్ర పరాక్రమం బయిరా ॥ మాయించి ని స్వీనిం
దనియం దాఁ నెదఁ బచ్చినెత్తురులు చే ॥ తఃప్రీతి గా నిత్తఱిన్. 77

క. అని మల్లచఱచి భీముఁడు, గొని నులుమం బోవ వెత్తుఁ గొని రా సెఱఁగన్
దనవారినిద్ర చెఱుపు నని, ఏనుఱులిఁ దత్కరము వట్టి ॥ చప్పం గూల్చెన్. 78

ఉ. అష్టధనుఃప్రమాణ మెడ ॥ యై పడవానిని బట్టి మెల్లనిం
తక్కృష్టమృగేంద్రుఁ డల్పతర ॥ కృష్ణమృగంబును బోలె నీడ్చెఁ
దుష్టనిశాచరుం డలిగి ॥ దోర్బల మేర్పడ భీముఁ గాఁగిటం
బిష్టము సేయఁ బో యఁగి ॥ బి ట్టగలం బిగియించె నొంచుచున్. 79

క. భీముఁడు విదిర్చి పైఁ బడి, భీముఁడు భీముఁడో యనఁగ వానిఁ ॥ బిడికిటఁ బొడిచెన్
దీమసము చెడక రక్కసు, న్నామియునుం గంపమిగిలి ॥ సమసి మొనర్చెన్. 80

శా. హాహాకారము పుట్ట సయ్యిరువు రు॥గ్రాకారులై వీరులై
బాహాబాహిఁ గరాకచిం బెనఁగుచుం ॥ బాదాహతిం భూరుహా

* వ్యూహంబు ల్ధరఁ బెల్లు సాల్వడి పడఁ ♦ భూరీభయుగ్మంబు నా
సాహంకారత మల్లయుద్ధమును జే♦యుం బొచ్చి రత్యుద్ధతిఁ. 81

క. ఎడ యగుచు న్నడగొండలు, వడిఁ దాఁకినయట్లు పిడుగు ♦ పడినట్లు ఏపం
బడరంగ వార లొండొరుఁ, గమ నార్చుచుఁ దాఁకి రెల్ల♦కడ లద్రువంగన్. 82

వ. అమ్మహారావంబు విని కుంతియు సంతానంబును మేలుకొని హిడింబం జూచి నిన్నో
ఱుపడి నీ వెవ్వరిదాన వని యడిగిన నది యి ట్లనియె. 83

తే. ఇది హిడింబాసురునివన ♦ మేను వాని
చెలియలను మిమ్ముఁ జంపి తే♦సలుకఁ బంప
వచ్చి తడసితి మీవాని ♦వలచి యంత
నసుర తా వచ్చెఁ బో రగు ♦ నదిగొ కనుఁడు. 84

వ. అనిన విని యుధిష్ఠిరాదు లుదకిపడి లేచి పరస్పరజయాభికాంక్షులై కట్టుకొని
కర్షించుచు ఘోరయుద్ధంబు సేయుచున్న వారిం జూచి రప్పు డలసినవాఁడుం
బలెఁ గనుపట్టుగాలిపట్టి కుచ్చెస్వరంబున నర్జునుం డి ట్లనియె. 85

క. అన్నా యలసితి వేనిదె, నిన్నిం గలయంగ వత్తు ♦ నిమిషములో నా
మిన్నక కనుచుండుము నీ, విన్నీచుఁడు చిక్కె నాకిఁ ♦ కెక్కడ బదుకున్. 86

వ. అని భీముం డుత్తరం బిడిన నర్జునుండు. 87

మ. త్రొలిరాత్రిం దలపడ్డవాఁడ మనికిన్ ♦ దోస్సార మేపార నే
గల దొక్కించుకయంత యింతకును లో♦కంబుల్ ప్రశంసింప నీ
ఖలునిం దున్మఁగలేదు పోరు తుదిదై♦ కన్పట్ట దిం దుండి య
వ్వలఁ బో నౌ నిట నిల్వఁ గాదు మనకున్ ♦వాలాయ మాలింపుమా. 88

ఉ. ‡మో సగుదెంచు కౌర్ర మను♦మూరుత మెఱ్ఱలువాఱె నింగి వీం
డీసమయఁబునం దతిశో♦యింతురు చేయక కాలయాపనం
బీసురవైరి బీరమున ♦ నేసి వధింపుము వేగిరింపు మో
భాసురమూర్తి నా నతఁడు ♦ పావకుఁడో యనునట్లు మండుచున్. 89

చ. దురమున నేర్పు చెంపుసను ♦ దోర్బల మేర్పడ వీతసత్త్వఁ గా
సురరిపునిం బొనర్చి నగు♦చుం బిశితాశి మెసంగి మాంసముల్

---

* సాల్వడి=నిస్సారమై. ‡ మోను = మొలక; అగుదెంచు = అగు; (అనఁగా మొలక యెత్తు) కాదని మనుమూరుతము = రుద్రికేతాకమయిన ముహూర్తము. ఇది తెల్లవాఱునపుడు వచ్చును (రాదో) ముహూర్తేరకుండాని" యని చెప్పటచే రాక్షసుల కది బలవత్తర మైనకాలము.

సారెదిగఁ బియ్యపట్టి తనుఁచుం గడకాల్లొని నూఱుమా ర్లొగిఁ
గిరగిరఁ ద్రిప్పి కొట్టె నిల ♦ నెత్తురు ముక్కుల నోట నెల్కఁగఁ. 90

క. ఇలఁ బడిన నసుర వడిఁ గొని, తల చేతులు కాల్లు నుదర♦తల మంటుకొనం
జలుపుచు ముద్దగఁ గొలె, మ్మలుకఁ బెటి ల్లనఁగ విజీచె ♦నటఁ దునిసి పడఁ. 91

—●—◆ భీముఁడు హిడింబం బెండ్లియాడుట. ◆—●—

వ. అట్లు చచ్చినహిడింబుం జూచి యుధిష్ఠిరుండు సంతోషంబునం బ్రశంసించుచు భీమసేనుం గౌఁగిలించుకొనియెఁ దమ్ములు నతని నతిభక్తిం బూజించి రప్పుడు వారందఱుం గదలి చనుచుండఁ దన్ననుసరించిహిడింబం జూచి వ్యాసుండు నీవు మాయావిని వైనరక్కి సవ్వ మాతో రా వలవ దుడుగు మట్లు కాకున్న నీవును మాయన్నదారిం బోవుదు ననినం గటకటం బడి ధర్మరాజు తమ్ముని కిట్లనియె. 92

క.*అలఁగియు నెప్పు డబలపై, నలుగం దగ దలుగఁ దగును ♦ సహితుపయి నెడల్
దిలకించుకరంబె ధర్మ్మవు, దిలకించుట పాడి యిట్లు ♦ వెగఁ బడ నగునే. 93

వ. అనుచున్నతఱి హిడింబ క్రుంతికి నమస్కరించి యిట్లనియె. 94

సీ.†అలకుఁబోండ్లకుఁ దుంట ♦వలుకానివెత మెంతు,వారలు నాకదిమాకొ ♦మగునికతనఁ
బతిగానినాఁడ నే ♦నితనికై పడి చత్తు, నెలమి నాప్రాణముల్ ♦ నిలుపవమ్మ
కన నేను బొనరింపఁ ♦గానికార్యము లేదు, కరుణ నాసేవను ♦ గయికొనఁ దగు
నా కనాథత మెల్లఁ ♦ బ్రేకొనం దెలియును, గల దింక శాలిహోత్ర ♦శ్రీలనివాస

తే. మందు మీరున్న చో వ్యాసు ♦ లరుగుదెంచి
నలుపు మీకు హితోపదే♦శంబు మీరు
నవల సౌఖ్యంబు నందెద ♦ రనుచుఁ బలుక
నందఱును జాల సంతస ♦ మంది రప్పుడు. 95

వ. కుంతి దాని కంగీకరంగంబున సంతసిల్లుచు భీమునికిట్లనియె. 96

తే.‡అన్న! మీయన్నయును నేను ♦ నన్నమాట
పాటి సేయుము గరిత నీ♦పడఁతిమిన్న

---

* అలఁగు=శ్రమపడు. అలుగు—కోపముచేయు, క్రోమముతలఁచు. తెగఁబడు—తెగించు. (పురుషుఁడు శ్రమపడినను స్త్రీపైఁ గోపింపరాదు, శత్రువుపైఁ గోపింప నగు; తనశరీరముఁ జూచుకొనుటకంటె ధర్మ్మవు చూచుట న్యాయము, ఇట్లు సాహసించుట తగ దని ధర్మ్మనివాక్యము.)

† పొరలు=పొర్లు, ఇట హిడంబ శాలిహోత్రిలనివాస మున్న దనియు వ్యాసు లచటికిఁ వచ్చి మీకు హితోపదేశంబు చేయు ననియుఁ జెప్పినట్లును, శాలిహోత్రాశ్రమ మున్నట్లును గొన్ని ప్రతులలో లేదు. తత్సమీపమున నొకనగర మున్నట్లును వ్యాసుఁడట నున్నపాండవులకడకు వచ్చిన ట్లున్నది.

‡ ధర్మ్మరాజే భీము నొడంబఱిచి హిడింబను బెండ్లి చేసినట్లు కొన్నిప్రతులలో నున్నది.

నెండు దలఁపక పాండవాభ్యుదయ మెంచి
యగ్రనందనుఁ గనుము పరిగ్రహించి. 97

వ. అనిన నెండంబడి వడముడి మీవచనంబునంజేసి దీనిం బుత్త్రదర్శనం బగువఱకుం బరిగ్రహించి పవళ్లు దీనితో విహరించుచు నేలు మీకడన యుండెద ననియె నంత నెల్లరు శాలిహోత్రునాశ్రమంబునకుం జని రాత్రిశేషంబు పుచ్చి మఱునాఁ డరుణోదయంబున సచటినగోవరంబునం గృతస్నానులై మునిచేతం బూజితు లగుచు నట వనస్పతితలంబున విశ్రమించి సుఖంబుండి రాసమయంబున.

98

—●●◆ వ్యాసుండు ప్రత్యక్షంబై పాండవులకు హితోపదేశంబు చేయుట. ◆●●—

క.* కాలాంబుదమో యన నెఱఁ, గాలుచు సంతాపపెట్టఁగాత్రకు లగుచ
య్యేలులకడి నావ్యాసుఁడు, పోలక సాక్షాత్కరించెఁ బూర్ణప్రేమన్ 99

క. వచ్చినమునిఁ గని పాండవు, లిచ్చో విచ్చేయుఁ డనుచు నెఱఁగుచుఁ బీరం
బిచ్చి సపర్యలచేఁ బూ, జించిరి లేకుండఁ గొలిచి రొలిచిర భక్తిన్. 100

వ. అప్పుడు వ్యాసభట్టారకుండు పాండవేయులం జూచి యిట్లనియె. 101

చ. ఖలు లగుధార్తరాష్ట్రులు లలి కం బొనరించినపాపకృత్యమే
దలిసి హితోపదేశమునఁ దెల్పఁగ వచ్చితి మిమ్ము నగ్గమున్
గలుగుఁ బురాకృతంబున నొకానొకవేళ సవెల్ల సౌఖ్యదం
బులు యగు దేనికిన్ వ్యగినఁ బోలదు మీ కిఁక లగ్గ యయ్యెఁగిన్. 102

ఆ. ర్థిచటఁ శాలిహోత్రునిస్థిపంబున, నయ్యెఁ గొలఁది దీని యందలిజల
మానిచేని జనుల కాఁకలిదప్పులు, కలుగ విది నిలంగ నలరుఁ గోటి. 103

వ. ఇట మీ రొక్కమాసం బారు లెఱుంగకుండఁ గార్యార్థులై యుండి పిమ్మట నే కచక్రపురంబున భూసురవేషంబులం గొంతకాలంబు నివసించి వుదాగమనంబు ప్రతీక్షించునది యని చెప్పి మైత్రేయుకొనుగోడలిం జూచి.

104

క. కొఱఁ తీదు నీదుకొడుకులు, కొఱమాలినవారు గారు కోవిదవర్యల్
నెఱి మీతో రిపుల దురమునఁ, బొటివుచ్చి స్వరాజ్యమంకుఁ బొలిచెడి రతివా. 105

క. నీకొడుకు ధర్మసత్యుం, డికురుముఖ్యుండు తెమ్మ లేవురిబలిమిన్
జేకొని రాజ్యధురంబు స, నేకక్రతువులు బానర్చి యెసకం బెసఁగున్. 106

ఆ. ఇదుమ గుమచుచుంటి మిపుడు మే మని యుండఁ
బోకు మీకుమారు లాకఁ దొఱఁగి

---

* పిలుపు, పౌరవులు, భారతులు, తాపత్యులు, కౌరవులు, పాండవు లని, వీరువ్యవహరింపఁబడుదురు.

ఈ వ్యాసవాక్యము కొన్నిప్రతులందు లేదు, అట నగరమున నొక బ్రాహ్మణునింట నిలిపిన ట్లున్నది.

వైభవమునను బిత్తఁ♦పైతామహం బగు
రాజ్య మనుభవింతు♦రమణ మెఱియ. 107

వ. *అని హిడింబఁ జూపి యిది కమలపాలిక యనం దగి భీమసేనుఁడు మహోత్సవం
పున్నం డిగునెక్కకొమరుఁ గాఁచు నతఁడు మీ కాపత్సమయంబుల నుపక
రించు నని యంతర్హితుం డగుటయు వారిటఁ గిలమానులతో ధర్మశాస్త్రంబు
లెల్లం జదువుచు సుఖంబుండి రంత. 108

హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట.

చ. అనిలజుఁ డాహిడింబను యఁ♦ధాస్థావిధిం గ్రహించి దానితో
ననములఁ బర్వతంబుల న♦పారసరోవరతీరభూములఁ
ఘనతనినిమ్నగాపులిన♦ఖండముల న్విహరించి నప్పు డ
న్వనిత కుమారుసం గనియె♦న్మజనిభాంగుని శత్రుభంగునిఁ. 109

వ. సద్యోగర్భంబునం బుట్టి కామరూపచ్ఛందంబును బరాక్రమయంపొందు నైనవాఁడు
కచము లేనిఘటమువంటిశిరము గలవాఁడు గాఘన ఘటోత్కచుండను నాఁబడి
తండ్రులకు దండప్రణామంబు చేసి తెలంచినప్పుడ వత్తు నని వారియనుమతింబు
నడసి తల్లిం దోడ్కొని యుత్తరాభిముఖుం డయి చనియె నంతఁ బాండవులును
నటం గొంతకాలం బుండి వయసంబై కొన్ని దేశంబు లతిక్రమించి సదీనదవనం
బులు దాటి చని యేకచక్రాగ్రహారంబు లోచనగోచరం బగుటయు నట. 110

బకసంహారము.

చ. జడలును నల్కలాడులు నె♦సంగ ధరించి ప్రతుల్ పఠించుచుఁ
వమగులవృత్తిఁ జేకొనిన♦వా రయి పోయి పురంబు సొచ్చి స
ల్లడిఁ గలయంగఁ గ్రుమ్మరి యె♦కానొకవిప్రు యింట నిల్చి పె
ల్లడిఁ బెడునాఁకటం బ్రతిగృ♦హంబుల భిక్షము వెచ్చి యిచ్చినన్. 111

క. ఇంతియు నాభిక్షాన్నము, వంతులుగాఁ జేసి సాము♦వడముడి కిడి పై
వంతుం దానుం దక్కిన,సంతతియుం దినుచు నాళ్లు♦సాగించి రటన్. 112

తే. అఖలభూమండలాఖండ♦లాత్మజాతు, లైనపాండవు లేపుసి♦సంబతోడ
నచట భిక్షాశనము చేసి♦రక్కటకట, పలుక నేటికి విధి యెంతి♦ప్రబలమొక్కొ. 113

క. తమగుణములచే నన్నగ,రముఁ గలప్రజల కెల్ల♦రాగం బొదవన్
గ్రామమునఁ బ్రియదర్శనులై, విమలగతిం దవిలి పాండు♦వేయులు వేడ్కన్. 114

వ. ఇట్లు వా రందుఁ గొంతకాలం బున్నంత నొక్కనాఁడు. 115

* ఇదియును గొన్నిప్రతులలో లేదు.

చ. *కొడుకులు బిచ్చమెత్తఁ జన ♦ గొంతి వృకోదరుతోడఁ గూడి య
వ్విడిసినవిప్రగేహమున ♦ వెన్నడి యుండినయంతలోనఁ బె
న్నిడి నెకవెట్ట గొల్లుమని ♦ పట్టఁగ నార్తరవంబు పుట్టినం
గడు నెద దద్దరిల్లి పృథ ♦ గాదిలిపట్టిని జూచి యిట్లనున్. 116

మ. మనలం జుట్టలఁ బోలె నిన్నిదినముల్ ♦ మన్నించి ప్రేమించుచుం
దనయింటం బికిరంబు రానియెడలం ♦ దాఁ బెట్టి పోషించె నీ
మునితుల్యుండు మహీసురుం డితని కే♦మో కీడు వాటిల్లెనో
యన నార్తధ్వని యయ్యెఁ దనయ నీ ♦ వాల్పించితే దానిన్. 117

క. చేసినమే ల్మఱవనియుం, జేసినదానికిని బదులు♦సేతయు లేకున్
జేసి నెలఁగులయుఁ దనుజ,న్మా సామాన్యంబు మధ్య♦మం బుత్తమముల్. 118

క. ఉపకారికి నుపకారము, సుపరిష్కృతముగఁ బూనర్వఁ♦ జూచుట యుచితం
బిపు డీవిపుల్సకుం బ్రత్యుపకృతిగా నెగులు దీర్వ ♦ నూనవే తండ్రీ. 119

ఆ. అనిన భీముఁ డనియె♦నమ్మ యయ్యాపద, యేమొ తెలిసి తెలుపు♦మేను దాని
నెట్టి దైనఁ గాని ♦ పట్టి నాభుజశక్తి, దీర్చి పుత్తు నీకుఁ ♦ దేజఁ దెత్తు. 120

వ. అనిసం గుంతి యట్లగుం గాత మని వానితో నటఁ జని నితాంతశోకసంతమసం
బునం బడి కూఁతుం గొనుకుం గట్టికొని బెట్టు సంతాపించుపిప్రదంపతులం గని
పిలిచియుం బ్రతివచనఁబు గాన కున్నంత విపుల్రిం కు. 121

ఏకచక్రపురంబున బ్రాహ్మణనికుంబప్రకారము.

శా. ఈసంసార మసార మార్తికర మా♦హీనోగ్రఘోరక్రియా
వాసం బిందలిజీవితంబు చపలా♦పాయం బనర్థప్రదం
బీసంయోగవియోగదుఃఖము లిసీ ♦ యేప్రొద్దు సంసారినిం
గాసిల్లం బొనరించి నారకమహా♦కష్టంబులం గట్టుఁగ్. 122

క. జీవితమున దుఃఖం బగు, జీవితమున నగును జ్వరము ♦ జీవితమున నా
నావిధబాధలు గలిగెడు, జీవితమే చేటు వెతలు ♦ చేకుఱుకతినన్. 123

చ. ధనము సుఖప్రదం బనిన ♦ దాని గణించుట కొండుదుఃఖముక్
మనుచుట కొండుదుఃఖమును ♦ నాశనమందు మఱొండుదుఃఖముక్
జననమె సర్వదుఃఖముల♦సంగతికిం గుదు రందు సంస్కృతిక్
గన నగువానిదుఃఖము లిఁ♦కం దలపోసికొనంగ శక్యమే. 124

* పట్టఁగ=ప్రారంభింపఁగ; అనఁగా మొనట గొల్లుమని ప్రారంభ మయి యార్తధ్వని పుట్టె నని యభిప్రాయము.

తే. జనుల కగుదుఃఖములకును ♦ శాంతిగలుగు,నింతవైరాగ్య ముండిన ♦ యంతమాత్ర
నాలుబిడ్డలతో నున్న ♦ యట్టినాకు, నది లభించుట యెక్కడి ♦ దక్కటి కట. 125

మ.*అకటా! మృత్యుముఖోపమాన మగుని ♦ య్యాగంపుగ్రామంబునం
దిఁక నుండం దగ దొండు మోద మని ము ♦ న్నే నెంతబోధించిన్
వికలస్వాంతత నెన్నఁడు న్వినవు దే ♦ వీ! జన్మభూమిచ్చ మా
మకకర్మం బయి వచ్చె నాపద దొలం ♦ పం గాక యీనాఁటికిన్. 126

క.†కొమకును గూఁతును నేనుం, బడతియు నిబ్బారినుండి ♦ బ్రతికెడివెఱపుం
బొమవంగఁ జేయ నెవఁడగు, గమఁ గర్మవిపాక మిట్లు ♦ కడ ముట్టింపన్. 127

చ. అనలుఁడు సాక్షిగాఁ బరిణ ♦ యం బగుదాని మచర్ధకాయమై
తనరినదాని సాధ్వి యగు ♦ దానిఁ బ్రజావతి యైనదాని భూ
జనుతయాయజూకకుల ♦ సంభవయై తగుదాని దీనిన్
దనుజనివాతఁ దోర్యుటకుఁ ♦ దా నయి నే నెటు సాహసించెదన్. 128

క. వడుగున కీయం బున్నియ, మిమకన్నియఁ బెఱరు లెల్ల ♦ నెడఁద ముదంబుం
బడ దాహిత్రు నొసంగెను, బుమతిన్ రాక్షసుఁడు మెసఁగఁ ♦ బో విడఁ గలనే. 129

క. పున్నామంబిక మందలి, బన్నంబులఁ జివుక కుండఁ ♦ బడసినపుత్త్రిన్
న న్నుద్ధరించుపీనిని, గన్నడిగా నసురతిండి ♦ గా నిడ నగునే. 130

ఆ. కొమకుఁ గూఁతు నాతి ♦ విమవంగ నోప నే, బమగ నసురవాతఁ ♦ బమము నాకుఁ
బ్రీదుకునందు నాస ♦ వడలెను దీని పీ,రలను గామఫలము ♦ గలుగఁ గలదు. 131

వ. అని కృతనిశ్చయుండై యున్న బ్రాహ్మణునకు బ్రాహ్మణి యిట్లనియె. 132

చ.‡ఎఱిఁగి యెఱింగి యిట్లు వగ ♦ పేటికిఁ జేయఁగ భానుచేందవీ
యెఱుఁగనిధర్మ మేది.కల ♦ దెప్పటికే మృతి తప్ప నోటు నే
జిఱుతకుఁ గాను సంతతిని ♦ జెంది భజించితి నెల్లసౌఖ్యముల్
తఱిపడఁ జచ్చియుం బతిహి ♦ తం బొనరించుట లెస్స గావునన్. 133

క. పతి కన్న మున్న చచ్చిన, సతి కిహముం బరము గలదు ♦ దగితిం గానన్
మతిచేసి నే నరాశను,కితికం జూఱఁ బోవుదానఁ ♦ గుల మలరంగన్. 134

తే. ఆపదర్థము ధనరక్ష ♦ యగును ధనము, వలసి దారల రక్షింప ♦ వలయు ధనము
వలన దారిలవలనను ♦ సలుప వలయు, నాత్మరక్షను ధర్మజ్ఞ ♦ డగుజనుండు. 135

---

* ఆగము = పాపము. † పొడుసంగన్ = పుడయించుటగా. ‡ తఱిపడు = ఒత్తుడుపడు.

చ.*పురుషున కెందఁతే సతులఁ ♦ బొందఁగ వచ్చును ధర్మసంగతిఁ
గరిగ కొకండ పూరుషుఁడు ♦ గాదని యొజ్జను గట్టుకొన్నచో
దురిత మనంతమై నరక♦దుఃఖము లందెము నేను బోయినఁ
మరల నొకర్తుకం దడవి ♦ మంగళసూత్రిము గట్ట నొప్పుగ్. 136

ఉ.†కావున నన్నుఁ బుచ్చు టది ♦ కార్యము వెండియు ధర్మసత్తినిన్
నీవు గ్రహించి ధర్మములు ♦ నిల్పుము కావుత మీవు మోయుసం
దేవుదు వట్ట బిడ్డలును ♦ నేనుఁ దగాసిజలక్షయంబునం
జేవఁ దొఱంగి చైలుఁడు♦చేసిలఁ బోలుదు మెన్నిభంగులన్. 137

క. పసుపుం గుంకుమ కాటుక, తుసుమంబులు గలిగి కాంత ♦ కొడుకులఁ జెంతన్
వసుమతి విడిచిన దానికి, నెసఁ గెడు నుత్తమములైన♦బుభులోకంబుల్. 138

వ. అని మఱణవ్యవసాయంబుఁ నున్నతెల్లిం జూచి దుఃఖించుతండ్రిం జూచి కూఁతు రి
ట్లనినిఁ. 139

తే. ఒగులఁ గ్రేబడి వలవ నే ♦ నుంటిఁ గాన, నసురభోజుఁ ముగ నిచ్చి ♦ యస్వయంబు
నిలుపుఁ డీ రున్న చోహితుల్ ♦ లరర గలరు, గోడ కలిగినఁ జిత్రముల్ ♦ కోటి గలవు. 140

వ. అట్టిమెడ నొసఁ గొక్క తృణంబు చేతఁ బట్టుకొని వారి మూరార్చుచు. 141

క. అక్కా! తల్లీ! యెండకి, పొక్క రంగా వలదు నేను ♦ బోయిఁ దనుజునిం
జక్కాఁడి వత్తు వ్రేల్మిడి, నిక్కి త్తిం దీని కింత ♦ యేటికిఁ జెపుఁడా. 142

—●●◆ కుంతి శౌర్యమ్మా నూఱడించి బకునొద్దకు భీము నంపుట. ◆●●—

వ. అనిన వానియవ్యక్తవచనంబుల నేడ్పులో నింతి సంత్రసించుచు నెల్లకుం గట్టుకొని
యున్నసమయంబునఁ గుంతీదేవి చెంతకు జేఁ. 143

క.‡చచ్చి వారికిఁ బ్రాణము, వచ్చెనన ట్లమృతి మొలుకు♦వచనంబుల నీ
చిచ్చునకు మూల మెయ్యది, గ్రచ్చఱ వచియింపుఁ జేనుఁ ♦ గలఁ దీర్పంగన్. 144

వ. అనిన నామె కాగృహపతి యి ట్లనినిఁ. 145

సీ. అమ్మ! యే మందు మా♦యావడి మానుషం,బునఁ దీర్ప రాని దీ♦ప్రోలిచెంతఁ
గాఁదిగట్టునఁ ♦ గలఁడు బకుం డనుఁ,నిక్కి నుం డొక్కఁ డుఁ ♦ మక్కి మిగిలి
నఁరవాసుల నెల్ల ♦ నమలు చుండఁగ వాని, కొకసమయము చేసి ♦ యూరివార
లిసువదిరారువ్వ ♦ లెసఁగ బాల్యన్నంబు, దండెనుపోతుల ♦ నొండెనురుని

తే. దినదినం బిలువరున నీఁ ♦ దిని యుండు, తినిసి బాధించుఁ డిటఁ బెద్ద♦తడవు నుండి
నెగులు దీర్చుఁగ నిట రాఁ ♦ నోఁడయ్యె, జనులు జన్మభూమిని విడఁ ♦ జాల రైరి. 146

* తడవి = వెడఁకి. † దేవుదు = దైన్యము. ‡ చిచ్చు = శాపము.

క.*ఇలువరుస మాకు వచ్చెం, బ్రభియమువలె నేఁటి కొంటి♦ బాలుని వీనిన్
ఖలువాతఁ దోయ్యఁ జాలను, వెలలెద నిటు దేహయాత్ర ♦ విడి నే తల్లీ!. 147

వ. అని తలపోయునాతనికిఁ గుంతియు. 148

క. ఈ యాపదఁ దొల్గించుము, పాయుం జేఁ గంటి నీవఁ ♦ బరితప్పియుఁ బం
జేయకుఁము మీమనంబుల, నాయుఁము నుఃఖంబు నిజము ♦ పాలుపుమిఁకన్. 149

చ. బకుఁడొకఁ డాక్రకూతురుగ ♦ నుంటివి నీవు కుయుంబినై భవ
త్సుకరుణ నింతకాలము నిటఁ ♦ కుష్టిగ నుంటిమి నేము మీ మనోగతం
వికలత లేక తీర్పు నగు ♦ వింటిగదే యేపురు నాకుఁ బుత్త్రు లా
దొకరుఁడు సీకుఁ గా బలుని♦ మొద్దకు జేకొని పోవు నిబ్బలిన్. 150

వ. అనిన విని నోడి బ్రాహ్మణుండు చెప్పులు మూసికొని. 151

చ. హనహనా యెట్టి పాతకము ♦ గాడఁగ వింటిరి బ్రాహ్మణుండనై
మరణము వచ్చు నంచు మతి♦మాలి భయంబు బ్రాహ్మణోత్తముం
బరమువిశుద్ధినిన్ వసుధ♦ వారును దోయ్యఁగ సమ్మతించి మ
ర్భరమునఁ బెట్టఁబుచ్చ నిహ♦లంబులకుం జెడిపోవ నేర్తునే. 152

తే. అట్లైనఁ నాపత్కాలజు ♦ నైన బ్రాహ్మ, ణాధముఁ ద్యజించుట యంచు ♦ నార్యు లంచు
రాత్మహత్యాప్రతిపాతకా ♦ మైఁ గాని, బ్రహ్మహత్యకంటెను బెద్ద ♦ వడమ తల్లి. 153

నందిని. ధరణీసురుని భీతి ♦ దాఁగినవానిన్, బరమాతిథిని వేఁడ ♦ వచ్చినవానిన్
శరణార్థి వానిని ♦ జంపు నిహంబుం, బరముఁ జెడుఁ బంచుఁ ♦ బల్కి రధీరుల్. 154

వ. కావున బ్రాహ్మణహింస కే యుమతింపనోపఁ జనిపఁ గుంతియును. 155

క. నామము మిట్టిన యగుటన్, భూమిసురవధము సహింపఁ ♦ బోవక తెగ్రన
శ్యామతి నాసుతు విషునం, గా మతి చేసితిని జూవ్వె ♦ తొగ్గుము వార్తల్. 156

చ.‡ఇఁక నొకమాట మేటియు స♦హాయబలుండును మంత్రసిద్ధుఁడున్
సకలసురాశనాంతకుఁడు ♦ నాసుతుఁ డాతనిఁ గిట్ట నోపునే
బకుఁడు గికుంభు నే నెఱిఁగి ♦ పెంచెద నంచిని గాని కన్నత
ల్లికి శతపుత్త్రు లుండినను ♦ లెక్కకు నొక్కఁడు వీడు నుంపనే. 157

క. నాకొమకుఁ డాకి యింతకు, వ్రేఁకపుఁ దేజమున జగతి ♦ వెలయెదరఖిలో
లోకము లెక్కకు మిక్కిలి, యై కూలుటఁ గంటి నిది వి♦హస్యము తెలియన్. 158

వ. కావున నీ విందు సందియంపడ కుండు మని యొడంబఱిచి భీమసేనుం బిలిచి బ్రాహ్మ
ణకార్యం బెఱింగించి నీ వియ్యాపద దలఁగంబెట్టి నామప్రియంబు సేయు మనుము

---

* ఆఁకె:—నుఃఖమును దెలుపునన్యాయము. ‡ కొట్టు=సమీపించు.

నతం డట్లయగుం గాక మనిన నెల్లరు సంతసిల్లి రింతఁ గొంతసేపటికి ధర్మరాజార్జున నకులసహదేవులు వచ్చి యుత్సాహనిర్భరుం డగుభీము నుపలక్షించుచుండ విస్మి తుండయి యుధిష్ఠిరుండు తల్లి కేకాంతంబున నిట్లనియె. 159

ధర్మజుఁడు తల్లితో భీము నంప వలదనుట.

మ. జననీ! భీమునిసంతసంబు గన నా శ్చర్యం బగు న్నేఁడు వే
నికొ చక్కాఁజేసె నాఁగఁ దోఁచెడిని తా నే పూనెనో లేక నీ
వనుమానింపక పూన్చితో తెలియ నా దన్నం బ్రధాదేవి యి
ట్లను నేఁ బంచితి బ్రాహ్మణార్థ మసురా హారంబుఁ గొంపోవఁగన్. 160

వ. అనిన దుఃఖితుండై యుధిష్ఠిరుండు వెండియు. 161

సుగంధి. ఎంతసాహసంబు చేసి నెంతదుష్కృతంబు నీ
కింతవాని భీమసేను నిట్లు వమ్మ సేయఁగా
నంతసంగ మొప్పనో కి దమ్మ యొడ్లబిడ్డకై
చింత లేక కన్నబిడ్డఁ జీల్ప నెంతు నక్కటా. 162

వ. ఇది లోకాచారవిరుద్ధంబు గని మఱియును. 163

సీ. ఇతనిజన్మమ కాదె జతుగృహంబునఁ జాక, నడిచేయి మనము నెల్వడఁగఁ గంటి
మితనిచల్మిన కాదె చితి నెట్ట నున్నపు,రోచనుఁ ద్రుచ్చున నేచఁ గంటి
మితనితాల్మిన కాదె ప్రతిషుటించుహిడింబు,పెనువాతఁ బడ కిట్లు మనము మంటి
మితనికిల్మిన కాదె కితవుల ధార్తరా, ష్ట్రులఁ దోలి రాజ్యంబు నిలుపు నుంటి

తే. మిట్టి మాభీమసేనుని మట్టుపెట్ట, నెంచుచుంటివి పొరుగింటికించ వాప
తోకి భరమున నీబుద్ధి కాకఁ జెంది, మంద మయ్యెను గాక యే మందు నమ్మ. 164

చ. అనవుడుఁ గుంతి యిట్లనియె నాత్మజ నీ వనినట్లు వెట్టినే
పనిచినదానఁ గాను బకువాతఁ బడన్ మనభీమసేనునిన్
గనుకిలి దుర్దిపూర్వకము గా నుపకారము నెంచి పంచితిన్
మనల ననుగ్రహించి దయ మంచినవిప్రునిరక్షణార్థమై. 165

ఆ. ఒరులు తనకుఁ జేసి యున్నమే ల్మజవక, దానికన్న నధిక మెమము గాఁగఁ
దా నొరుల కెనయు మఁత గొనర్చునో వాఁడు, పొగడఁబడును సకల భువనములను.

ఆ. ఒకఁడ లక్క యింటి నుండి యిందఱ మోచి, తెచ్చెఁ గాఱుటడవిఁ హెచ్చి పెఱిగి
తిరుగునాహిడింబుఁ దెగలించె నాగాయు,తబలుఁ డితఁడు జంగఁ దగదు తమ్ముఁడి.

ఆ. వీనికన్న యెక్కఁగి మాసవాశనుఁ గూల్చి, విప్రవరులనేగి వీడఁ గలుగు
ననుచు నిట్లు చేసి తిని క్షత్రియుండగు, వాఁడు పరులబాధ వాప వలదె. 168

క. బుధులకు నుపకృతి చేసెన, నృధ వోవదు తత్ప్రసాద♦విధి మీ కెనఁగుం
బృథివీశ్వ రేశ్వరత్వము, సిద్ధికై శ్వర్యంబు నాయు♦రారోగ్యములుక్. 169

క. పుట్టినయప్పుడ క్రిందక్, మిట్టిపడెం జేతినుండి ♦ మీతమ్ముఁడు తా
గుట్టయు ను గ్గయ్యెను నా,పట్టీ బెగడకుము గాలి♦పట్టికి నింక్. 170

వ. అనిన ధర్మజుండు తల్లిధర్మబుద్ధికి నుల్లంబున సంతసిల్లి తానుం దమ్ముని నియోగించె
నంత భీమసేనుండునుం బ్రీతాతసమయంబున నాయింటిబ్రాహ్మణునిం బిలిచి
యి ట్లనియె. 171

భీమసేనుండు బలిం గానిపోయి బకుం జంపుట.

శా. భిక్షాన్నంబుం రాత్రి నాకమపు నా♦భీభాగమున్నిండ లే
దక్షీణాక్షుళఁ జేసి నిద్రయును లే♦కత్యంతముక్ డస్సితిక్
గుక్షి న్నింపఁగ నన్న మోపుమరయేఁ♦గూర్చుండు నా కట్టులే
రక్షోనాథుని గిట్టఁ జేసి ప్రబలక్♦రక్షింతు నే నీక్షితిక్. 172

సీ. అనిన బ్రాహ్మణుం♦డలరి పుట్లకొలంది, వండి సౌల్యన్న మా♦వడముడి కొనె
నిష్టమృష్టాన్న సం♦తృప్తుఁడై మారుతి, బకునికై బలి గల♦బండి నెక్కి
రక్కసుం డున్నెడ♦కొక్కి యంతయెడ గల్గి, నిలిచి యెలుం గెత్తి♦పిలిచి పేరు
నంతలో నాయన్న♦మంత్రయుఁ దినుచుండె, నరసి రాక్షసుఁడు తా♦క్రూరుఁడగుచుఁ

తే. గనలి యాఁకలఁ గనకనఁ♦గడుపు మండ
నోరు గఱచి మే న్వెంచి కొం♦డంత యగుచు
భీమరూపంబుతో నుగ్రుఁ♦డై మెలంగి
భీముఁ గదిసి యిట్లని పలెక్♦భీషణముగ. 173

ఉ. ఏమర నీవు నక్ సుకొ♦కంతయు సేయక పొద్దు పుచ్చి తీ
నాఁ డిటు లేల యెల్లిదము♦నాకడ రా కిట నెల్లు లిచ్చుచుం
గూమ మెసంగుచుంటి విది♦కూడునె నాకయి కాదె దుర్మతీ
చూడుము నీకుఁ గాలుపురిఁ♦జూపెద నే నని హుంకరించుచున్. 174

క. పెడమొగము వెట్టి కుడిచెవు,నడముడివీఁపును బొడిచె♦వడిఁ బిసికట నా
తఁడు వానినలు జూడక, కుడు పుడుగక నగన కున్నఁ♦గ్రుద్ధుం డగుచున్. 175

ఆ. రెండుచేతు లెత్తి♦కొండ మోదినయట్లు, పిండి యగున టంచుఁ♦బృష్ఠమందు
మోఁదె దాఁ భీముఁ♦డాదెసఁ జూడక, నగుచు కుమచు మంచ♦మిగులకుండ. 176

వ. అంత నారాక్షసుండు క్రన్నన్దండై యొక్కమహావృక్షంబు పెఱికి కొనివచ్చి తాఁకు
దెంచె నంతలో నంతికవాసుం దని జలోపస్పర్శనంబు చేసి భీమసేనుండును గండమిగిలి

తాను నొక్క మహావృక్షంబు దెచ్చి పెచ్చుపెరిగిన మచ్చరంబున మల్లచఱచి వేర్చి
యూర్చుచు. 177

ఉ. వీఁడు హిడింబముఖ్యులను ♦ వ్రేల్మిడిఁ ద్రుంచినవాఁడు భీముఁ డీ
జాడ యెఱుంగ నట్లు పెలుచం బెదరించుచు నుంటి యొంటి యు
ట్లాడఁగ నీఁడు మర్త్యపలలాశుల నొయ్యన బ్రియ్యవట్టి వీ
వూడనిఁ బోడవుండు మెట్లు ♦ లుందువొ చూతుపు రాక్షసాధమా. 178

న. అనిన నెండొరులు గడవం దాఁకి యొక్కింతమొక్కలంబుగా నొక్కవడి నృక్ష
యుద్ధంబు చేసి మల్లయుద్ధసన్నద్ధులై. 179

ఉ. ఒండొరు బాహుయుగ్మము ♦ నొయ్యన బట్టుచు నీడ్చి తోర్చియుచుఁ
గుండెలు వీర్చి గ్రుమ్మువను ♦ గొట్టుచుఁ బట్టుచు బిట్టగల్చుచుఁ
మెండుగ నోరుమండఁగనిచ ♦ మేదని గక్కునఁ దలె న్మహాజనుల్
విండిగ సయ్య హా హ్లుములు ♦ పెల్లగుఁ దెంచెను దప్పదాహితిఁ. 180

న. అప్పుడు. 181

క. మొఱ నట్టి వానిఁ గ్రీఁదిం, బడ వైచి న్యగ్రోధరుండు ♦ పదపుసఁ దాఁచెఁ
బడి లేచి వాఁడు గదతో, పొడిచెఁ వక్షమున భీము ♦ ముష్టిఘలమునఁ. 182

ఉ. పోటున హింససత్త్వనిధిఁ ♦ బోలిచి భీముఁడు రెండుచేతులఁ
బోటరిగొని గ్రిసంచి బసుఁ ♦ బొంపిరి మోఁ గటికండదేహముల్
మీటి పడంగ వైచి కడిమిం బొడిచె న్వెసఁ వీర్చి జానుఁ
బెటుస వాఁడు నెత్తురు ల♦వారిఁగ గ్రక్కుచుఁ దచ్చె నార్చుచున్. 183

అ. కొండ విఱిగి నేల ♦ మూలిఁ చందాన
బడుఁడు నేల మూల♦ బడి యపుడు
దెసలు బూచిపల్లఁ ♦ దేలిసివమున
నులికి వచ్చి యలసి ♦ పలలభుజులు. 184

క. గడగడ లాడుచు నప్పుడు, నడివడిఁ బరిజనముతోడఁ ♦ వచ్చి వడకుచుం
బడి తెలివి మాలి యుండిరి, మిడిసోఁకులమూఁక లెల్ల ♦ మేదనిమూఁదఁ. 185

వ. భీమపరాక్రముం డగుభీమసేనుండు వచ్చి భయంపడువారి కభయం బిచ్చి యిట్లనియెఁ.

తే. ఎప్పుడును మీర లిచ్చారి ♦ సంకమీఁద
మూఁకవ్రల జోలికిం బోక ♦ మాను నిలయు
నట్లు గాకున్న మీరిలు ♦ నిట్ల యగుదు
రనుచుఁ దెలియంగ వారల ♦ కాన తిచ్చె. 187

తే. బకునిచుట్టంబు లగునరభక్షు లెల్ల
రట్ల యగుఁ గాక మఱుఁ బ్రోవ మనుచు సమయ
మును బొంచి గమించిరి మ్రొక్కుచు నల
నాఁ మనుత సయ్యు పత్రన మూఁడ నదట. 188

వ. అంత భీమసేనుండును భీమబలంబుఁ బకాసురునికి శీఘ్రం బీక్షించుచు వచ్చి పుర
ద్వారంబుకడం బడనైచి యెన్నరు. నెఱుంగకుండ విడిచికుం జని యది యంతయుం స్త్రీ
హ్మణుండు వినం దనవారికిం జెప్పి యుండ నంత సమ్మఱునాఁడు. 189

ఉ. జేవ్రుఱుగొండవోలె బుఱసీమను నెత్తుట నొత్తి మిల్లుస
ర్వావయవంబులుం గలుగు నాసుఁ నైనఁ బొంబు భీ
తావహమై కనంబడి నప్పుడవాసులు గుంపుగుంపులై
పోవుమఁ జూచి వచ్చుచును నొందరి భీతియుఁ గొంతకంబునిఁ. 190

వ. ఆబకాసురసంహారం బెన్నరు చేసెనో యని వెఱంగుపడుచు నాఁగివింతు గ్రబ్రాహ్మణు
నెఱింగి వానియింటికిం జని యేమిన్నత్తాంతం బెయ్యతిమాత్రం బెన్నరు చేసి రని
యడిగిన సతండుపాండవులం గప్పపుచ్చుచు వారి కిట్లనియె. 191

ఉ. వం తనుచుం బలారి తెగుఁన నినిపించి చనంగ మేను మ
ద్గాంతదురంతదుఃఖమునఁ ఎద్దయు నేప్పుచు నుండునంత ఫా
యింతుఁ ఏ మంత్రసిద్ధుఁ డగు బ్రాహ్మణుఁ డొక్కఁడు వచ్చి విప్ర మ
ఖారణము ఁ మే బలి న లాకపుచెంతకుఁ గొంపఁ బోయెనఁ. 192

తే. నానిమిత్తభయంబును మాను మంచు
మమ్ము నూరార్చి బకుని కిన్నమ్ము గొనుమిం
బోయె నామహామునాఁ డిట్టి పురుషకార
మెనరుపఁగ బోలు మనయూరి వసట దీఱ. 193

వ. అని చెప్పిన వా నందఱును బరమానందకందళితహృదయులైవిందులై. 194

ఉ. *బ్రాహ్మణమాత్రుఁడే యతఁడు బ్రహ్మవిదుం డగుమంత్రసిద్ధుఁ డా
బ్రాహ్మణుకారణంబునను రాక్షసగాథ వొలంగె నం చొగిఁ
బ్రాహ్మణు లాదిగాఁ గలుగు వారలు మెచ్చుచు వానిపేరునఁ
బ్రబ్రహ్మమహంబు చేసిరట బ్రాహ్మణవర్యవిశాసనంబునఁ. 195

---

* బ్రబ్రహ్మమహంబు=బ్రహ్మోత్సవము; పూర్వకాలమునందును బ్రజలు తమకు మేలు గలిగినప్పు డుత్సవ
ములు చేసికొనునాచారము కల దని తెలియుం దగు.

క. పాండుకుమారులు నవ్వుచి, మెం డగుగౌరవముతోడ ♦ మిసిమిం గొని తా
రుండిరి బ్రాహ్మణునింటన్, నిండుమనంబులను నెమ్మి ♦ నివ్వటిలంగన్. 195

ఆశ్వాసాంతము.

ఉ. నీకరుణాకటాక్ష మది ♦ నిల్చినవారల కెంతి లాపదల్
పోకడఁ బెట్టఁగా గలిగి ♦ పూర్ణయశంబును సర్వసౌఖ్యముల్
చేకొనఁ గల్గెఁగా జగతి ♦ లే రెవరు న్నినుఁ బోలువారు లో
కైకగురూ భజించెదను ♦ గైకొని ప్రోవవె నాదుకావ్యమున్. 197

క. నిను భజియింపఁగ నాకున్, మనమున సుస్థైర్య మొసఁగి ♦ మాయేలిక మై
వినుతింపఁబడుమఁ బేర్మిం, బొనరెడు శ్రీచంద్రమౌళి ♦ బోధింపుము దేవా. 198

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవివితతి వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునం
దాదిపర్వంబునం దష్టమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీ

శ్రీ బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఆదిపర్వము—నవమాశ్వాసము.

వైత్తరథపర్వము.



కర సుగుణగణాకర
లోకావనదక్ష సర్వలోకాధ్యక్షా
ప్రాకామ్యాదివిభూతి
ప్రాకటపరమాన్నతిప్రభావా దేవా. 1

ధృష్టద్యుమ్నద్రౌపదులయుత్పత్తిప్రకారము.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు బకాసురసంహారంబు గావించినవెనుక పాండవేయులచరిత్రంబు చెప్పు మనిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 2

తే. బ్రహ్మవేషంబు లనువడఁ బాండవేయు
లచటివిప్రులతోడ వేదాధ్యయనము
సలుపుచుం గొన్నిదినములు నిలిచి యుండి
రంత నొకనాఁట నొకవిప్రుఁ డరుగుదెంచె. 3

వ. తమయున్న యింటి కతిథియై వచ్చి విశ్రమించి యున్నవానిం గాంచి కుంతీయు సంతానంబును వాని నుపాసించి సుఖ్యంబు వడసి. 4

క. ఏయేదేశంబులు గని, రాయాదేశములవింత లారయఁగ మదిఁ
బాయని కౌతూహల మది, యోయయ్యా తెలియఁ జెప్పు మనఁడో మా కనుఁడున్.

వ. బ్రాహ్మణుం డిట్లనియె. 6

సీ. ఆసేతుశీతాచలాంతరం బగుభూమి, నంతియుఁ జూచితి నాశ్చర్యలీల
యేదేశమున వింత లిపుడు చూడఁగ రావు, పాంచాల మనుదేశ మొకఁడ దగియె
నాదేశనాథున కగ్నికుండంబును, సుద్భవించెను గూఁతు రద్భుతముగ
నయ్యజోనిజకు స్వయంవరోత్సవ మిప్డు, ప్రస్తుతింపఁగఁబడు నిస్తులముగ

తే. నసిన నచ్చెరువడి వార ◆ లన్నిఱుండ
మందుఁ బుట్టుట మెట్టి ప◆య్యిందువదన
తత్స్వయంవర మెట్టి దం◆తియును మాకు
నాస తిం డని వేఁడ ని ◆ట్లనియె నతఁడు. 7

తరువోజ. అవని భారద్వాజుఁ ◆డాద్రుపదుండు ◆ ననుఁగు లవ్వాల నతం ◆డాతనిచేత
సనమానితుఁ డయి ◆ హాస్తినాపురికి ◆ నరిగి చాపాచార్యుఁ ◆డై గండుమిగిలి
నసనభుక్తిసూత్రుఁ ◆ జనఁ బుచ్చి స్రుపదు ◆ సంగరంబునఁ గెట్టి ◆ శాసించి విడువ
నవసూనసంపుత్రు ◆డై ◆యతఁడు సంపిన ◆ నయ్యె నా నిదియెల్ల ◆ రసినయదియ.

వ. అట్లు పరిభూతుం డైనపాంచాలుండు ద్రోణుం జంపునట్టిపుత్త్రికని నగ్నునకుం జేవి యగునట్టిపుత్త్రికనుం బడయం గోరి గంగాతీరంబునం దపంబు సేయుచుఁ దిరిగి తిరిగి యొక్క-బ్రాహ్మణాగ్రహారంబున యాజోపయాజు లనునాశ్వపుల నుపాసించి వా రి ట్లనిరి. 9

శా. పాంచాలేశుఁడు గౌరవాగ్రజుఁడు డై ◆ భాసిల్లు ద్రోణుండు న
న్నెంచ న్నెంచఁ బరీభవించి మిగులఁ ◆ హీనత్వముం జెందితిఁ
బ్రాంచద్బ్రహ్మబలం బనుత్తమము ద్రో◆ణాచార్యచాపంబు దీ
పించుం బో పడరత్నదీప్తి మగుచుఁ ◆ భీమంబు లౌ నస్త్రముల్. 10

ఆ. అతని సంహరింప ◆ నగుమహత్తేజంబు, గలకుమారు నొకనిఁ ◆ గవ్వడి కిడఁ
దగుకుమారి నొకతె ◆ జగతీసుపర్వుల,తిపమువలనఁ ◆ బడయఁ ◆దలఁచినాఁడ.

వ. బ్రాహ్మణాగ్రహారంబులునుం దపోవనంబులునుం దిరిగి తిరిగి యనురూపునిం బడయఁ జాలక విసికి వేసారి నాపురాకృతసుకృతంబునంజేసి మిమ్మునఁ బడయం గంటి నా నోము ఫలించెఁ గృతార్థుండనైతి మీకు నూఱుకోట్లగోవుల నెనంగెద నాకోర్కిం దీర్పనను గ్రహింపుఁ డని ప్రార్థించిన వారు వానిచే యజ్ఞోపకరణంబులు సమకూర్చఁ బుత్త్రికామేష్టిం జేయించి హోమాంతంబున రాజపత్ని యగుపృషతిం బిలిచి దేవీ నీకుఁ గవలు పుట్టఁగల రిది గ్రహింపు మనిన నామెయు. 12

ఆ. మోము గడుగ లేను ◆ మునుఁ గొన్నమైపూఁత
పోవ నాడ లేదు ◆ భూసురేంద్రు
లార వేఁచి యుండుఁ ◆ డాహవిస్సును శుచి
గలుగ వచ్చి కొండుఁ ◆ గవలఁ గందు. 13

వ. అనిన యాజోపయాజులును. 14

మ. అభిమంత్రించినయీహావిస్ఫు నిమిషం ♦ బైనఁ వృథా యుండ రా
దిభరాడ్డామిని రమ్మ రానియెడఁ బో ♦ నిమ్మెట్లు శా నున్నదో
శుభ మట్లయ్యెడు నంచు సంస్కృతహవి ♦స్సుక్ వేల్చి రయ్యగ్నిలో
విభవం బేర్పడ నంతలోన హుతభు ♦గ్విఖ్యాతకుండంబునన్. 15

క. వరకనచకిరీటంబులు, కరవాలధనుశ్శరాది ♦కమహాస్త్రములుఁ
బరఁగ రథారూఢుండై, వరతనయుం డుద్భవించె ♦ వహ్న్యంశమునన్. 16

న. అంత మఱియును 17

మ. అలరెఁ సుందరి యిందుబింబముఖి దీ ♦వ్యద్బింబతులోష్ఠి సు
ర్వలసల్లక్ష్మణలక్ష్మి తాసితగరీ ♦రద్రోక్త సుశ్రోణి ని
స్తులకేశాంత సురక్తపాణితల సం ♦స్తోత్రార్హరక్తాంఘ్రి న
ఖ్రీలలద్భూషయుగ రక్తనేత్ర సుదతీ ♦రత్నంబు రమ్యాకృతిన్. 18

తే. అట్లు పుట్టినవారల ♦యందుఁ గొడుకు, జనకశోకాపహుండయి ♦ చంపు గురునిఁ
గూఁతు జగదేకకీర్తిత ♦యై తలిర్చు, ననుచు నెల్లరు పినఁ బల్కి ♦ నభ్రవాణి19

తే. ధృష్ణ మనఁగను శౌర్యము ♦ తెలియ ద్యుమ్న
మన ధనాధిక్య మది గల్గి ♦ యయ్యో గానఁ
దనయుఁ డెసఁగె ధృష్టద్యుమ్నుఁ ♦ డనఁగఁ దనయ
కృష్ణవిగహ గావునఁ ♦ గృష్ణ యయ్యె. 20

వ. ఇట్లు లబ్ధసంతానుండై ద్రుపదుండు సంతసిల్లి యాగంబు పరిసమాప్తి నొందించె
నంత దినదినప్రవర్ధమానుండై ధృష్టద్యుమ్నుండు కృతసంస్కారుండై. 21

మ. ధనురాచార్యునిచెంతఁ జేరి విలువి ♦ద్యం గోరినం బన్నఁ జం
పన జన్మించినవాఁడ యైన జగతిం ♦ బ్రఖ్యాతికిఁ లోప మౌ
నని శంకించి యమోఘశీయ మగుచై ♦వారంభ మస్మిన్ ఛా
త్రునిఁగాఁ జేకొని వానికిం గఱపె నా ♦ద్రోణుండు శస్త్రాస్త్రముల్ 22

—●◆◆● ద్రుపదుఁడు ద్రౌపదికి స్వయంవరంబు పరిగఁచుట. ◆◆●—

వ. అనంతరం బార్తుపదుండు తనకన్య వివాహమహోపహన్న యగుట యెఱింగి.23

చ. జనుతు లైనపాండవులు ♦ జాతుషగేహమునందు దగ్ధు లై
రని వినుటం బరాకృమతి ♦ తాఖిలశాస్త్రవవర్షుఁ డింద్రసే
నునకు దేవి గా వగిసు ♦ సిం బూనరించెఁ బుభాగ్య మబ్బ ఛ
య్యెను మఖజాత నెడ్డ కెటు ♦ లీయఁగ నేర్తు నటంచు ఖిన్నుఁడై. 24

వ. హితపురోహితమంత్రిసామంతామలతో విచారించుచున్నసమయంబున నతనిపు
రోహితుం డి ట్లనియె. 25

మ. ధరణీశా! యిపు డే నుపశ్రుతినిమిత్తంబుల్ దగం జూచితిన్
గురువంశాధరణాయమానులకు లగ్గు ల్కాని లే వెగ్గు లా
వరసంజాతులు పాండవేయు లమరా వాసంబునం గా రిల
న్నరమాసందము నందు చుండి రిట కే నన్న స్వత్తు రెం దుండియున్. 26

వ. ఇయ్యుపశ్రుతిం జేసి చెప్పినమాట తప్ప నేరదు తొల్లి శచీదేవికి బృహస్పతి దేవేం
ద్రాగమసంబు దీనం జెప్పె నిప్పు డొక్కస్వయంవరం బిటఁ జాటం బంపు మనిన
నూఱుడి ద్రుపదుం డట్లు కావించె నాస్వయంవరంబు నేఁటికి రెండునెలలపదునే
నుదినంబుల కగుపౌషమాసశుక్లపక్షంబున రోహిణీనక్షత్రయుక్తాష్టమి నగు నని
మతీయును. 27

మ. గొనయుం బె క్కుడఁ దివ్వ నెవ్వరికిని గూడం దురాగోహమై
ఘనతేం జెందినవింట నేఁ శరములం గన్గోక ధన్వై దివిం
దనరం బంగరుమత్స్యయంత్రము మెఱ నై వ్వంగ నిర్మించె న
జ్జనినాథుం డట వచ్చుచుండి రఖిలక్ష్మాపాలురు న్వేడుకన్. 28

వ. అని చెప్పి యాబ్రాహ్మణుం డరుగుటయుం బాండవులును ద్రౌపదీనామంబు
విన్నదిమొద లెల్లరును శల్యవిద్ధు లైనట్లస్వస్థచిత్తు లై యుండి కాంపిల్యనగరంబు
నకుం బోవ నున్న వారియభిప్రాయం బెఱింగి కుంతి యి ట్లనియె. 29

మ.*ఒక చో నెప్పుడు వీడ కున్న సలు సా నెండొక్కచో నేగ మా
మకచిత్తం బగుఁ బెద్దకాల మిట దీనం బయ్యెఁ బొంచాలముల్
సుకముం గూర్చెడు నంచు వింటిని మహీశుండుం గడుం ధార్మికుం
డిఁక నిం చుండక పోద మందులకు మీ రే మందు రీమాటకున్. 30

వ. అనిన నెల్లరునుం దల్లీ మేము నీపంపునం బ్రవర్తిల్లువార మగాని యొండు
గా మని తమ నిశ్చయ మాగృహపతికిం జెప్పి యొప్పించి యున్నసమయంబునఁ
గృష్ణద్వైపాయనుండు ప్రత్యక్షంబై ప్రీతిపూర్వకంబుగా ని ట్లనియె. 31

పాండవులు ద్రుపదపురంబునకుఁ బ్రయాణమగుట.

క. రాజద్ధర్మము మీరు వి, రాజిల్లెడు మోట నడక రాజులు సయిరే
బూజార్హు లయినవిప్రులఁ, బూజింపుఁడు మీకు శ్రేయ మును యశము నగున్.

వ. అని మఱియును. 33

---

* దీనము = ఇల్లు.

చ.*ఒకమునికన్య ఘోరతప ♦ ముండి శివుం దనిమోవఁ జేయఁ గొం
తనును బ్రసన్నుఁడై వర మ♦తం డొనఁగం దయఁ జూడ నామెయుఁ
సుకలుని భర్త ని మ్మనుచుఁ ♦ జూచియుఁ జూడమి నేను మా ర్గిన
సకియనొ! నీకు నేఁగ రని ♦ శంకరుఁ డానతి యిచ్చె నామెకున్. 34

సీ. ఇపు డామె పాంచాలు♦నింటఁ గృష్ణ యసంగ, వెలసె మీ రటఁ బొండు♦ఫలముగలుగు
నని బాదరాయణుం ♦ డరిగినఁ బాండవు, లంబాపురస్కృతు ♦ లగుచుఁ గదలి
యెడతెగని ప్రయాణ ♦ మెపుడు సేయుచు నంగ, సర్ధరాత్రమున సో♦మాశ్రయమునఁ
దీర్థ మాడెడుబుద్ధి ♦ పార్థుండు మున్నయి, కొఱవిఁ దిర్పి చం నం♦తఱుమ నడచి

తే. రపుడు గంధర్వుఁ డొక్క ఁ డా♦యోగవంబు, విని సహింపక క్రుద్ధుఁడై ♦ వింటినారి
మ్రోఁగఁ జేయుచు హుంకార ♦ మేగుదేర, వారి కిట్లని పల్కె నం♦భీరఘనితి. 35

మ. ఎవ రో యిట్లు సరు లింత ప్రొ ద్దిచట రా ♦ నేలో జలక్రీడలం
దవ్వు గాంతాజన మీసమీపమున నే ♦ సంగారపర్ణుండఁ గాం
డవల న్నావనసీమ దాఁటుచు నెడం♦బై మర్త్యులా దేవదా
నవు లై నం జొచ్చి జూడ నోపదు రిఁక ♦ వాక్రుచ్చె వివ్వచ్చుఁడున్. 36

మ. నడుపనేయు న్నడ నోమువారు భయసం♦త్రస్తాత్మకుల్ దుర్బలుల్
పుడమిం బౌహుబలాఢ్యు లెప్పుడు వెలిం ♦ బొందంగఁ బో నేరికిఁ
గడువం జొచ్చితి మిప్పు డేము తగి యుం♦ట నేనిపా మిన్నమిన్
జడధు ల్కాసలు నెట్లు నీయదిగొయి యీ♦స్వర్గంగ దుర్గర్వగా. 37

గంగానదీమహత్వము.

మ. పరఁగం దొల్ల హిరణ్యగర్భునిశుభ♦వ్యాపారపాత్రంబున
స్వరపీరం బయి పిమ్మటఁ హరికి స♦త్పాదోదకం బై యసం
తర మీశానునిశీర్షి భూషణము నై ♦ తర్వాత శ్రీజహ్నున
ద్వరకన్యామణి యై ప్రవర్తి లెఁ నీ♦భాగీరథిగంగయే. 38

తే. పరమపావని యీగంగ ♦ వరసుమేరు,పృష్ఠమం దమరావతి ♦ యెట్లయెనటఁ
దేవతా స్త్రీపురుషసైన్య♦మై వెలుంగు, సరయ మందాకినీసమా♦ఖ్యను వహించి. 39

తే. మేరుపృష్ఠమువలన నీ♦సారతటిని, నలుదెఱఁగుల ననర్గళంచె ♦ నిలకు నుసిని
యలక సంద చతుర్భద్ర ♦ యమరగంగ, యనఁగ సర్వపాపాపహా ♦ యగుచుఁ దనరి.

సీ. ఇది భగీరథుఁడు పెం ♦ పొదన వేఁడిన శివుజడనుండి హిమవంతు♦కడను బడియెఁ
బడి నేలఁ బెకలించి ♦ పాతాళమున కేగి, నిలిచి ముజ్జగములు ♦ వెలయుచుండె

* మాచియుఁ జూడమి = ఆత్మాదరముచేత నైనయవిమర్శమున నని భావార్థము.

సాగరు లఱువది♦వేగు రీజాహ్నవీ,సంపర్కముస నాక♦సరణిఁ గనిరి
'శాపదగ్ధుల కెల్లఁ ♦ బాపము ల్వాపఁ నీ,నది తక్కఁ యొక్కటి ♦ పొదల దెందు
తే. నిందు నెన్నేనితీర్థము ♦ లెసకమెసఁగు, సర్వకలుషాపహంబు లై ♦ గర్వితాత్మ్ల
సర్వసామాన్యధన మయ్యె♦జాహ్నవి యిది, నాది యనుచుంటినే యెట్లు♦నీదిఁజెపుమం.
తే. అట్టిగంగాతరంగిణి♦యందు నాడ, వచ్చి మే మిూవు వల దన్న♦వాక్యములకు
జడిసి వెడలువారము కాము ♦ వెడలు మీన, వెడఁగ వెఱపింప నచ్చి తె♦వ్వఁడు నీవు.

అర్జునుం డంగారపర్ణునిం జయించుట.

వ. అనిన నంగారపర్ణుం డతికుపితుం డై నానావిధనిశితనాయకమ్ము లొక్కమ్మడిఁ గవ్వ
డిపై నేయుటయు సతండును సుగృహస్తి హస్తానుకారం బై సతిసదక్షిణహస్తంబుసందలి
కొఅవిం ద్రిప్పుచు వాని నెల్ల సమమనఁ వారించి వాఁడి కిట్లనియె. 43
క. నీవెఱపించుట లస్త్రము, లేవియునుం దెలియనట్టి♦గోపులకడ నా
మానంబుకృతాస్త్రులకడ, వే విరియుం జూవె మురువు ♦ విరిసినరీతిఁ. 44
మ. అసలాస్త్రం బిది యగ్ని దేవుఁ డిడె ము ♦ న్నా వేల్పునామొజ్జ కా
తని సేవించి గ్రహించె సంతట భరి♦ద్వాజుం డతం డగ్ని వే
శున కిచ్చెం గరుణించి ద్రోణులకుఁ జే♦జుం గూడ నాతం డొసం
గెను వా రిచ్చిరి నాకుఁ జూపు మని యు♦గ్ని న్వాఁపై నేయుమఁ. 45
క. ఆగ్నేయాస్త్రము సై ఁ బడ, భగ్నరథుం డై స వాఁడు ♦ బమ్మరిలుచు ను
ద్విగ్నుండై భరిఁ బడఁ ద,ల్లగ్నంబున వానిఁ బట్టి ♦ లాగి నరుండఁ. 46
వ. స్రాణావశిష్టుం డై నవానిశిరోరుహంబులం బట్టి యీడ్చుకొని వచ్చి ధర్మజునకు నివే
దించుటయు సంతలో వాని సహధర్మిణి కుంభీనస శోకార్తురాలై వచ్చి పతిదానంబు
సేయుం డని ప్రార్థించిన ధర్మజుం డర్జునుం దిలకించి యిట్లనియె. 47
ఉ. తమ్ముఁడ వీఁడు బమ్మరిలె ♦ దానికిఁ గా విమ వీని మానినీ
సమ్మతిలిఁ బ్రాణభిక్ష రు♦జం బమవాని యశోవిహీను వీ
ర్యమ్ముశఁ గానివానిఁ గొని ♦ రాజులు సంపఁగ రాదు నావుడుఁ
సమ్మతి సర్జునుం డతని♦వాడఁ గనుంగొని నవ్వి యిట్లనుఁ. 48
క. కరుణాసముద్రుఁ డిక్కుఁరు,వరుఁడు నినుం గాచి పుచ్చెఁ ♦ బరమప్రీతిఁ
బగనర్ణనిమూలమునఁ, ధరి బ్రదికితి వింక వెఱుకు ♦ నా సతఁ డనియెఁ. 49
ఆ. ఏఁ బరాచ్ఛతుండ ♦ నింక సంగారపర్ణతను దాల్పఁ జిత్ర♦రథుఁడ నగుదు
నీదుచెలిమిఁ గోరి ♦ నీకిత్తు చాక్షుష, యనెడువిద్య నోచి ♦ కొనుము దాని. 50

క. ఇది తొల్లి మనువులనక్, విదితంబుగ సోమఁ డెఱిఁగె ♦ విశ్వావసుఁ డా
సదయుని దయఁ గొని నా కిడె, ముదమున దీనం బ్రసంచ♦ములు సూడ సగున్.51

క. ఒకకాల నిలిచి నేల్, ప్రకటంబుగ నాఱునెలలు ♦ వ్రత మెఱిఁగింపన్
సుకలీనుఁ డెఱుఁగఁ గలఁ డీ,సుకృతం బగు విద్య నీకుఁ ♦ జూలక నెనఁగుమన్. 52

వ. మఱియు నింద్రవజ్రశకలసముద్భవంబు లగునాజానేయగంధర్వంబుల మీ కేపురకు
నేనూ ఱిచ్చెద నివి త్రిలోకరక్షణోపాయసాధనంబులలో నుత్తమసాధనంబు లనిన
సర్జునుం డిట్లనియె. 53

ఆ.*మిత్రకోటి నిన్ను ♦ మెలపితి మాయు లైన, శ్రుతము విద్య ధనము ♦ బ్రతి యుసఁగక
యొరులనలనఁ గొనఁగ ♦ నొప్ప మే మనుటయుఁ, జిత్రరథుఁడు నలికెఁ ♦ చిత్రగతిని. 54

ఆ. అనువు లిడితి కాన ♦ నశ్వము లిచ్చెద, నలబలోన్నతంబు ♦ నాసఁ జేసి
చాటిపుఁ నిడ నెంతు ♦ సఖ్యం బపేక్షింతు, నాఁగ సర్జునుండు ♦ నగుమొగమున. 55

వ. నీకు నాగ్నేయాస్త్రం బొసంగెద మాకు నలసినప్పు డశ్వంబులమాత్రము గొను
వార మిసఖ్యం బెప్పుడుఁ దిరం బుండుఁ గాత మని మఱియును. 56

ఆ. ఎఱిఁగి యెఱిఁగి మమ్ము ♦ నే లయ్య పరమధా,ర్మికుల బ్రహ్మవినుల ♦ నకుటిలులను
నుదరి నిలిక తట్టు ♦ లొసరింతు మే మేది, చెప్ప మనిన సతిఁడు ♦ నవ్వి నిట్లు. 57

ఉ. మీలు సాంమసందనులు ♦ మీసుగుణంబుల నేను వింటి నా
నారదముఖ్యసన్మును ల♦నాగతముం బ్రకటింప ధన్యసం
చారకులాఁ! మి మ్మెఱిఁగిఁ ♦ జాలనివారు జగత్త్రయంబునన్
లేరు పురోహితాగ్ను లవి ♦ లేమి మముం బగుసంబు లాడితిఱ్. 58

వ. అని మఱియును. 59

కి. కామాతురు లగుచుండియుఁ, గామినులం గూడి సరులు ♦ గానరు ధన్యం
బే మి మ్మెఱిఁగియుఁ బదపతి, సామాన్యమె కాముకత్వ ♦ చర్చింపంగన్. 60

మ. ద్విజుఁడు న్వేదము వేదియుం గలుగును♦ర్వీనాథుఁ డెవ్వానికే
సజితుం డాతని ధిక్కరించుటకు నిం♦ద్రాముల్ గనం జాల రీ
గజరు న్వేదవిదు న్సమస్తసుగుణ♦ప్రాంచద్యశఃకామునిన్
ద్విజవంశోత్తరునిం బురోహితునిఁ గా♦వింపంగ ల గ్గయ్యెడిన్. 61

తపతీసంవరణోపాఖ్యానము.

క. తాపత్యుఁడ వగుసి విట, నాపీచ మడంపఁ గలిగి ♦ నాఁడ వధిపుఁ డై
కాపురుషు లెవ్వ రేనియు, నోపుము రే నిన్నుఁ జూడ ♦ నో పృథివీశా. 62

* శ్రుతము = శాస్త్రము; విద్య = బ్రహ్మవిద్య (జ్ఞానము).

వ. అనినం గుంతీమధ్యముం డేము కాంతేయులము మమ్ముఁ దాపత్య్ అనుట యొ
ట్టిది చెప్పు మనిన గంభర్వుండు వెండియు. 63

చ. భరతకులంబునం బొడమి ♦ బాహుబలంబున నెప్పినట్టిసం
వరణుఁడు రాజ్య మేలుచు శి♦వంబుగ ము న్నొకనాఁడు వేఁటకై
యరిగి నగ్ర వనాంతరము♦నం దొకరుండ మెలంగుచుం గనెఁ
దరుణనిజాంగసౌష్ఠవజి♦తత్రిదశాంగన నొక్కకన్యకన్. 64

వ. ఇట్లు త్రిజగదేకసుందరి యగునించువదనం గని తనఁడెందంబున. 65

ఆ.*తపనుశిఖిను బోలుఁ ♦ దనువిలాసంబునఁ,గాంతిగరిమ చంద్ర♦కళను బోలు
గవియు నెలయు నేక♦రాశిఁ జేరి రటంచు, సకియకురులు నాకు ♦ సాక్ష్య మిచ్చు.66

సీ. పృథ్విపేపతికి నాకుఁ ♦ బెరిమఁ గూర్పఁగ నిట్లు, లలిమించు త్రిభువన♦లక్ష్మి యేమొ
వనవై భవము సూచు♦మనమునఁ బతిఁ బొసి, తిరుగుచుండెడిరతి♦దేవి యేమొ
సుడిగొట్టున న్మెగు ♦ల్వడి వడిఁ బడి నేల, దేఁకులాడుమెఱుంగు♦దీఁగ యేమొ
వసచరుల్ బంగరు♦ప్పనఁ జేసి నిల్పిన,వరవనదేవతా♦ప్రతిమ యేమొ

ఆ. యొడలికాంతి నెల్ల♦కడలు వెలింగించుఁ, బొసఁగఁ జెడిపూతఁ ♦ బూసినట్లు
కలిగి యిట్టిదానిఁ ♦ గని విని యెఱుఁగ నే, గలికిమిన్న దేవ♦కన్య యేమొ 67

వ. అని వితర్కించుచు నిశాంతకంతుసంతాపదోదూయమానమానసుం డై తదీయ
రూపలావణ్యగుణవిశేషంబులం జేసి కదల నేరక మోహపరవశుం డై తదంగసౌకు
మార్యంబునందఁ దృష్టి నిలిపి దాని కిట్లనియె. 68

మ.‡ వెలఁదీ! యెవ్వరిదాన వెవ్వఁడవు నీ♦వే రేమి యెందుండి యి
ప్పొలము జేరితి వొంటి నోట గొన క♦ప్పూఁదోఁటనుం బోలె న
వ్వలఁతేనిం గికురించి వచ్చురతిఖ్రీ ♦ వాఁ డంప నిం దున్న వా
రల నేఁచం జనుదెంచుపూములికినో ♦ రా రమ్ము వా కిమ్మొగిన్. 69

మ. సొగసుంగుల్కెడు నిన్నుఁ బోల రెవరుం ♦ జూడంగ నుర్వీంగనల్
దగుకీర్తిం గొని యున్న దేవవనితల్ ♦ నాగోత్తమాభ్రానన
జగదత్యద్భుతభూషణంబ వగునీ♦సౌందర్యవారాశిలో
మొగిఁ గానంబడరాక మున్గిరి గదే ♦ పూర్ణేందుబింబాననా. 70

వ. అని పలికినం బలుక గున్న ఘన్నుం డయి పరితపించుచు నించుక తత్కరుణాస్మిత
కటాక్షవీక్షణంబు తనమోమున దాకిన ట్లగుటం జేసి మతియును. 71

---

* ఇందుఁ గురు లమనసనాఁటిసీఁకటిగాలె నల్లగా నున్న వని యభిప్రాయము.

‡ ఓట = భయము, సంకోచము.

మ. తరుణీరత్నమ! నేను సంవరణుఁడఁ ♦ ధాత్రీతలాధీశుఁడఁ
ధరణిం బుట్టి యెఱుంగ నిట్టిది నినుం ♦ దర్శించి దైన్యంబునం
బరితాపంబును బొందితిఁ స్మరశరో♦త్పాతంబునం గీడు గా
కరతిం దేర్పవె కూర్పవే కరుణ నీ♦గాత్రానుషంగంబునన్. 72

వ. అని బహుప్రకారంబులం బలుకుచున్న సమయంబునం దపతియు మేఘుంబుచాటు మెఱుం
గుఁదీఁగియుం బోలె సవ్వసమధ్యమునం దంతర్ధానంబు నొందుటయు నిందుకులశే
ఖరుం డగుసంవరణుండును నున్మత్తునిచెఱంగున దాని నన్వేషించుచు వనం బెల్లం
గ్రమ్మఱి కానక నిశ్చేష్టుం డై యొక్కముహూర్తం బుండె నట్టి నామె మరలఁ
బ్రత్యక్షంబై తనకై పరిపరివిధంబులం బరితపించుననతనిం జూచి స్మితపూర్వకం
బుగా నిట్లనియె. 73

క. వల దిటులు రాజచంద్రమ, పలు తెఱఁగుల నన్నుఁ గూర్చి ♦ పలవించుచు మో
హలతాబద్ధుఁడవై వడి, నిలఁ బడ నేమిటికి లెమ్ము ♦ హితమెఱిఁగితిగా. 74

తే. కన్నియకు లేదు స్వాతంత్ర్య ♦ మెన్న నీవు
నన్నుఁ గామించు టిది తప్పు ♦ నిన్ను నేన
తగుదు నని పెండ్లియాడుట ♦ తప్పటంచు
సకలధర్మజ్ఞుఁడవు నీ కె♦ఱుక తలంప. 75

మ. తపనుం డై త్రిజగత్ప్రదీపకుఁడు నై ♦ తళ్కొత్తువేవెల్లు నా
కపమాతీతకృపారసం బొసఁగ నై ♦ యెప్పుం గిదే తండ్రి యై
తపతీనామము దాల్తు నే నవరజం ♦ దర్కింప సావిత్రికిఁ
నృపలోకాగ్రణి నాకుఁ గూరుతువయే♦ని న్వేఁడు మవ్వేలుపుల్. 76

తే. అతఁడు నీ కిచ్చు ననుఁ బెండ్లి♦యాడ వచ్చు
నీకు నాకును దాంపత్య ♦ మిమ్మహిన నగు
మనమనోరథ మిఁడేఱు ♦ ననుచుఁ దపతి
యెఱుపు మెఱసినచందాన ♦ మింటి కెగిసె. 77

సీ. *అంత నమ్మహిళాకాంతుఁ♦డత్యంతచింతాకులాత్ముఁ డై పడి మూర్ఛ♦యందు మునిఁగె
నపుడు ముఖ్యామాత్యుఁ ♦ డరయుచు నట వచ్చి, శీతలోదకములఁ ♦ జేదఁ దేర్చెఁ
బుడమిఱేఁ డగ్గిరి♦మూర్ఛనంబునం దిను, నిష్టమై గొల్చి వ♦సిష్ఠుఁ దలఁచె
నమ్మని ప్రత్యక్ష ♦ మై విని యంతయు, మింటి తెఱువరిఁ గన ♦ మీఁది కేగె

* మింటి తెఱువరి=సూర్యుఁడు; ఇనుఁడు=సూర్యుఁడు, కాబా.

తే. యేమి కీర్తించి తనరాక ♦ యెఱుఁగ విన్న
వించిన నిమిండు కడు సంతో♦షించి లోన
మూని మన్నించి తపతి నా♦థేని కీయ
నెంచి మేలంచుఁ బపసితో ♦ నిట్టు లనియె. 78

చ. ఇనుఁడను నేను మిన్నెస సు♦రేంద్రుఁడ నై వసుపూర్ణుఁడం గదా
యినుఁడు నతండ మన్నున ని♦కేందుఁడ వైవసుపూర్ణుఁ డయ్యె నా
కెన యగువాఁ డటంచు మును ♦ నీయఁగ నెంచితిఁ గన్నె వానికిఁ
. మునివర నీదుపం పెసఁగు♦పొంకెను దోడ్కొని పో మ్మొసంగెదన్. 79

వ. అని తపతి నొనంగ వీడ్కొలుపుటయు సతం డామెను దోడ్కొని సంవరణుఁ డున్న
దోఁటకిం జనుదెంచి, సకలసు మెఱుపుఁదీవమోలె దిక్కుల మెఱయించునాతపతిం
జూచి చిక్కి లి యుప్పొంగుచు దేవగంధర్వసేవితం బగుచిత్రరథంబున వసిష్ఠానుమతిం
జేసి విధివిధా ంబునఁ బాణిగ్రహణంబు గావించి యుం దామెతో నిచ్చావిహారసు
ఖంబు లనుభవించుచుఁ బంచమవత్సరంబు లుండె నంత మహీతలంబునం దనా
వృష్టి సోఁకుం బ్రజల్ముక్కొని పరిజాతీయం బయ్యె నప్పు డవ్వసిష్ఠుఁ డారాజేంద్రునిఁ
బురంబునకుం గోడిపెచ్చి సౌతికపౌష్టికవిధులు చేయించె నద్దాన మంచివానలు పడి
యాప్రసంచరంబు యథాపూర్వంబుగం బ్రవర్తించె నాసంవత్సరంబు తపతితో సకలసౌ
ఖ్యంబు లనుభవించుచు వంశవర్ధనుం డగుకురుం గనియెఁ గావున, దపతీపుత్త్ర వంశజు
లగుచిరాయునం చాంతర్యాల నిసఁ బ్రశ్రోత్రుఁడ నిమ్మహీపతిం డెఱిఁగియును. 80

వసిష్ఠమహిమానున్నతము.

క. తిలఁగి నస్మత్కు లక్ష్మీప,తిలకులకుఁ బురోహితుండు ♦ దేప్పఁడు ననఁగా
వెలసెం వసిష్ఠమునివరు,ఁబలుకుచరిత్రంబు వెలుపు ♦ మఁ నతఁ డనియెన్. 81

సీ.*అజునిసూనసపుత్త్రుఁ డై మహామహుఁడు నై,యెవ్వాఁడు జగములం♦దెనకమెసఁగెఁ
గామాదిషడ్వర్గ ♦ మెమహత్మునికిష్ట,కాలిక్రింద నడంగి ♦ డిలుపడియె
శక్తి మంతుండయ్యు ♦ శక్త్యాదిసుతులఁ గా,ల్చినగాధిపట్టికిఁ ♦ గినలఁ దెవ్వఁ
తే. డవ్వసిష్ఠుఁ డరుంధతీ♦పాణివిభుఁడు, దపసి బ్రాహ్మణుఁ బ్రసి♦ద్ధాత్మమహుఁడు
వాని మాహాత్మ్య మగ్గింప♦బ్రహ్మ కైన, వశముఁ గా దన్న నే నెంతి♦వాఁడఁ దెలుప.

తే. అనని నిక్ష్వాకుభూపతు ♦ లవ్వసిష్ఠ,మునిఁ బురోహితుఁగాఁ గొని ♦ మున్ను వాని
ఎలన నెన్నేని జన్నము♦ లలిపి సెమ్మి, నగునిఁ గీష్పతినలఁ గు♦మసులట్లు. 83

* మందర్శ = కైవసము.
83 వ పద్యమున 3 వ పాదము
మును సుధర్మఁ డిరోంకు♦తనయునికి శపదమొనరిఁ గెలిచె నే♦గతనూగి

క. మీరు వసిష్ఠుం బోలిన,ధీరుని ధర్మార్థవేత్త ♦ ధీమంతుని లో
కారాధ్యు బురోహితుఁ గాఁ, గోరి భజింపంగ వలయుఁ ♦ గురువంశమునీ. 84

వ. అనిన సర్దునుండు ననోకసు లగునావసిష్ఠవిశ్వామిత్రుల కైవసమైనమిత్ర బేరిమో
విన వలతుం జెప్పు మనిన నతం డతని కిట్లనియె. 85

విశ్వామిత్రుఁడు వసిష్ఠునిహోమధేనువుం బట్టుట.

మ. అలరుం దొల్లిటఁ గాన్యకుబ్జమున విశ్వామిత్రవిఖ్యాతభూ
తలనాథుం డలగాధిపుత్త్రుఁ డతిమే♦ధాశాలి పాలించె ని
స్తులశౌర్యంబున నేల నాకుశికపు♦త్త్రుం డొక్కనాఁ డన్నియే
బలముల్ గొల్వఁగ వేట కేఁగి మరుకాం♦తారప్రదేశంబునన్. 86

క. మృగముల వధియించుచుఁ గడు, దగ గొని గాధేయుఁ డలసి ♦ తనివోనములలో
మొగి మెట్టి మెట్టి చేరెన్, దెగువమెయిం దా వసిష్ఠు♦దివ్యాశ్రమమునిన్. 87

వ. వసిష్ఠుండు నతిథి యై వచ్చినకౌశికు నాదరించి యగ్న్యుపాద్యాదుల నర్చించి వానికి
వానిపరివారాంబుచకును నభిమతాహారంబు లొసంగు మని తన సందినిం బంచుటయు
నాహోమధేనువు చతుర్వేనామృతాన్నంబులును సామృతరసాయసంబులును నసుగ
ణాంబులుం గురిసి వారినెల్లఁ దృప్తులం జేసి యున్నసమయంబున విశ్వామిత్రుండును.

తే.*ఉన్నతము లాలు పృథుపు లై ♦ దెన్నఁడు గలిగి, కప్పకన్నులు నరశేఁకు♦కర్ణములును
బెద్దపొదుఁగును గొమ్ములు♦మొద్దిడికయును, గలిగి మెలఁగెడునందినిం ♦ గాంచె నిచ్చ.

చ. పొగుగుశిరంబు కంధరమును ♦ బుచ్ఛమునుం జనుకట్టు గంగలో
ల్లొడలును బెద్దకన్నులు ను♦ను న్నెమ్ములు గలలక్షణంబులం
బడసి మనోహరామలశు♦భ్రప్రకాంతిఁ దలిర్చుచున్న లే
దొసకును జూచి దానిఁ గొని ♦ చుట్టమతిం గొని పూని కట్టినిన్.

చ.‡యతిని! నీకు గోగణసు♦హాస్రము లొండెను రాజ్య మొండెను
న్నతమతి నిచ్చి పుచ్చెదను ♦ నా కిపు మీవరహోమధేనువుం
గుతుకము వుట్టె నాఁ డిటిపి♦నుట్టికి సంతసంబు రాజ్యమున్
మతి చెడి వీఁపుకో ఁగురొ ♦ మాసవనాయక నీవు వెఱ్ఱివో.

క.న్యయతులకు మా కోసికి నీ, విన్నాణ మే విధంబు నెట్లు ♦ నోలిమిపడ్డన్
పితృదేవాతిథిజనులకుఁ, బ్రతిసేఁ యుం దృప్తి గానిఁ♦పాలన కలుగున్.

వ. అదికావున నీనికి నొడంబడ నని పలిగి విశ్వామిత్రుండు.

* ఉన్నతములాలు – శ్లో. శిశోర్గ్రీవాస్కనీచ. సాస్నాపుచ్ఛమధస్తనా। కుభాస్యేతానిగోనామామాయతాని ప్రచక్షతే: పృథుపృథులైరు = శ్లో. లలాటంశ్రవణేవైతే।వయవద్వితయంతథా। పృథుగాస్యేతానిశస్యం లే। గోనాంపంచవసూరిభిః ‡ చిడిపికుట్ట – అల్ప గోనువు. § వేలిమిపడ్డ = హోమధేనువు.

క. విగ్రహము సనుగ్రహము స,మగ్రంబుగఁ జేయ నోపు,మనుజేంద్రుఁడ నే
నాగ్రహ మెఱుఁగనివిపుఁడ, విగ్రహమున బలిమిఁ గొందు , విడవే మొదవున్. 94

వ. అనిన వసిష్ఠుండును. 95

క. బ ండవు నీ నే, బలహీనుఁడ బ్రాహ్మణుండఁ , బ్రతిమురియింపం
ఁ విడ నా కిష్టము, గలుగదు నీతోఁచినట్లు,గాఁ జేయు మిఁకన్. 96

వ. అనిన నదరిపడి విశ్వామిత్రుం డాడగన్నిత్రు నిహంసచండపరితీకాశ మగుహోమ
ధేనువుం బట్టుకొన బలంబులం బంచిన నది పట్టిక నెట్టనం గశాదండతాడనంబులం
బడియుం దడఁబడి హంభా యని కుం బఱచుచు సర్వభూపావిద్వరిష్ఠుం డగువసిష్ఠుని
కడకుఁ బఱచి వచ్చి యి ట్లనియె. 97

స్రగ్ధర. తాతా నాప్రాస్తిహీన,త్వము తమకెలనం , దల్చుఁగో నేల సాయం
ప్రాశ్నహ్నోమాకినిత్య,వ్రతముల హుతిభు,గ్జ్వాలల న్నాదుపాలన్
నేతిన్ వేల్వంగఁ బుణ్యా,న్వితసయి సుగతి , న్నిల్తు నం చున్ననా కా
ప్రీతిం దక్కించవయ్యెన్ , విధిబలము కమున్ , వెక్కసం బెన్న నాహా. 98

చ. ఫలులు సనుం గశాభిహతిఁ , గాతియవెట్ట నుపేక్ష సేయుటల్
దలఁపఁగ ధర్మమే మునికు,లప్రవరా సను వీండ్ర కిచ్చితే
తెలుపు మసం గలంగక మ,ది న్మని నీ వనుసట్లు కాదు నే
బలియుఁడఁ గాను బ్రాహ్మణుఁడ , వాఁడు బలాఢ్యుఁడ యేమి సేయుదున్. 99

వ. అని చెప్పినం దా నదర్త యని యెఱింగి మునిహోమధేనువు తనవత్సం బట్టు
చున్న బలంబుల కలిగి నలిగేఁగి మోసియుం దోఁకయు నెత్తికొని సైన్యమధ్యం
బున మధ్యంబునమాత్తాండమూర్తి యుం బోలె నై చూడ నాక చిందిఱవందఱ
లాముమి సంగవిక్షేపంబుల నుప్పొంగి వాలధివలన సంగాదవృష్టిఁ గురియుచు నెల్లరం
దల్లడిల్లఁ జేయు చుండ నపుడు దానిపుచ్ఛంబువలనఁ బల్లపులుమిం బొదుఁగువలన
ద్రావిడులును శకులును మోనిదేశంబువలన యవనులును మూత్రపుగోష్ఠంబులవలన
శబరశబరులును బార్శ్వంబులవలనఁ గాండ్రి కిరాత కాంభోజ దరద సింహళ
బ్బర వశ చివ్వక పులింద చీన హూణ కేరళులును ఫేనంబువలన మఱియు
నానావిధమ్లేచ్ఛజాతులును గోటాఁగోటులు పుట్టి వివిధవిధాయుధంబులం ధరించి
విశ్వామిత్రుండు చూచుచుండ వానిబలంబులం జుట్టుముట్టిరంత. 100

ఆ.*అలబలంబు లెల్ల , నలి నేఁగి ప్రతిబల,ములకు నేమమఱఁగు , లలుకఁ బెరిఁగి
యలబలంబు గాఁగఁ , గలఁచి పాఱఁగ వాని,నాజిఁదోలె మూఁడు,యోజనములు.

* అలబలము = కలకలము.

ఆ. అలుకఁ గుశికతనయుఁ ♦ డాగ్నేయ మైనఁగింబు,వారుణంబుఁగోలె ♦ వఱలునస్త్ర
ములు వసిష్ఠుమీఁదఁ ♦ బూని వేయ నతండు,దండమునన వాని ♦ దాఁకి నడఁచెఁ.

వ. అంత. 103

చ. ఘన మగునాప్రభావమును ♦ గాధిజుఁ డాసి వెల్లనై యిసీ
యనుకొని బ్రాహ్మ మైనబల ♦ మక్కడ మించుఁ దలంచి రాజసం
బును మహిరాజ్యము న్విడిచి ♦ పోయి విరక్తిఁ దపోవసంబునం
దసమయము నిల్చి బ్రహ్మఋషి♦మై కొనియెఁ బహుదినవ్రతక్లేశకళల. 104

శక్తి కల్మాషపాదుని శపించుట.

వ. అట్టికౌశికుండు పూర్వవైరంబునఁ వసిష్ఠుతోడం గలహించియున్నవాఁ డగుటంజేసి రంధ్రాన్వేషణంబు సేయుచు నిక్ష్వాకువంశసంభవుండును సుదాసపుత్త్రుం డగుకల్మాష పాదు యాజ్యకారణంబున నాశ్రయించె నంత నతం డొక్కనాఁడు మృగయాస్థ మరణ్యమునఁ గరిగి నానావిధమృగంబుల నధించి నెచ్చుచు నయ్యేకమార్గమధ్యంబున దగనొని క్షుధార్తుండై యున్ననసిష్ఠపుత్త్రశతాగ్రజుం డగుశక్తిం గని రాజ్యమదాం ధ్యంబునం దొలంగు మనిన రాజు బ్రాహ్మణుఁడుం దొలంగ నగు నని తొలంగ కున్న వానిం గశాభిహతుం జేయుటయు నతండు మండిపడి నీ విదిమొదలు రాక్ష సుండవుగాలె మనుష్యపిశితం బశనంబుగా నుండు మని శపించె నంతఁ బుణ్య ప్రభావం డొక్కబ్రాహ్మణుఁడు మనుష్యమాంసాశనంబు వెట్టించిన నతం డతని రాక్షసుండవు కమ్మని శపించియుండె మఱియు విశ్వామిత్రుం డొక్క రాక్షసుం బిలిచి వానిపై నావేశింపఁ జేసె నంతఁ గల్మాషపాదుండు రాక్షసుండై యొం డుఱుం గక పరిభ్రమించుచు విశ్వామిత్రప్రేరణంబున శక్తిందొట్టివసిష్ఠపుత్త్రుల నూర్వురం జంపి పులి పెఱుఁపులం జంపి తినునట్లె తినిన నసిష్ఠుండు సమర్థుం డయ్యును విశ్వామిత్రున కలుగక పుత్త్రశోకంబు నొడ లెఱుంగ కాత్మీయత్వం బేర్పడఁ జెప్పి నెఁ. 105

సీ. మేరుకూటం బెక్కి ♦ ధారుణిం బడుచును, దూలరాశియుఁబోలెఁ ♦ దుల్లి మేను
ఘోరదావానల ♦ పూరంబు సొచ్చినఁ, జండనచర్చ నాఁ ♦ జల్ల నయ్యె
గళమునఁ బెనుతాయి ♦ గిలుగిఁ గడలి మూఁకఁ,దరఁగలు నురువు నా♦దరికిఁ జేర్చెఁ
గాలకూటముఁబోని♦గరళంబు మిగిన, నమృతపానముఁబోలె ♦ నలర నయ్యెఁ

తే. బాశములఁ గట్టుకొని నదిఁ ♦ బడిన నదియుఁ
బాశములు తెంచి తేర్చె వి♦పాశ యయ్యె

*హైమవతిఁ బడ నది మెట్ట ♦ యగుచు శతవి
థముల విదుషిత యయ్యె శ♦తదృ వనఁగ. 106

వ. ఇ ట్లున్నపాట్లు పడియు సపాత్నీప్రమరణం డయి విసిగి నిజోటజంబునకు వచ్చు వాఁడు శక్తిస్వరంబుపగ్రాలె సమృతోపమానంబై పడంగాలరకృతంబై స్వచ్ఛం బయిన వేదాధ్యయననిస్వనంబు విని వెనువెంట నంటి వచ్చుకోడలి శక్తిపత్ని సదృశ్యంతిం జూచి యి ట్లనియె. 107

తే. పుత్రి మును శక్తిముఖమునఁ ♦ బుట్టినట్టి
ఘ్రుతిరవముపోలె సాంగమై ♦ ఘ్రుతిహీరముగ
వినఁగ వచ్చెను వేదాధ్య♦యనరవంబు
వేని దిది చెప్ప మనుటయు ♦ వెలఁదియిన్న. 108

క. నీకొడుకు శక్తిగర్భము, నాకుక్షిం గలిగియుండె ♦ నవనవశక్తిన్
వాకొను వేదాధ్యయనం, బీకరణిం బదియు రెండు♦నేఁడులుసుతగన్. 109

వ. అని చెప్పిన వసిష్ఠుండు నేను బొంత్రీముఖంబు సూచి కృతార్థుండ నయ్యెద నని నివృత్తమరిణవ్యవసాయుం డయి యుండె నంత. 110

వసిష్ఠుండు కల్మాషపాదు ననుగ్రహించుట.

తరు.‡మనుజాశనుఁడు క♦ల్మాషపాదుండు♦ మలసి నచ్చుడుఁ జూచి ♦ మది నదృశ్యంతి కనుకనిం బడ మాని ♦ కనలుచు వాని ♦ ఘసమంత్రజలములఁ ♦ గడకఁ బ్రోక్షింప మునిశాపమును బాసి ♦ పొనరి వాఁ డపుడు ♦ మొక్కి సుదాసుని♦పుత్రుఁడ నేను మునివర మీచేత ♦ మును యాగకర్మ ♦ మును బడసినవాఁడఁ ♦ బోవుము కరుణ.

వ. అనిన వసిష్ఠుం డింక నైన బ్రాహ్మణావమానంబు సేయక పురంబున కరిగి సుఖం బుండు మనిన నతండును. 112

క. మునివరునినుడిన మెలఁగెద, మునుకొని బ్రాహ్మణులసేవ ♦ బొనరించెద నో
మునివర పితృఋణ మీఁగం, దనయునిఁ గరుణింప మిమ్ము ♦ దగ నర్థింతున్. 113

వ. అనిన నతం డట్లగుం గాత మనిస నతికుతుకంబునుం బొంది యతం డాతనితో నయోధ్యాపురంబునకుం జని పట్టభద్రుఁడై ప్రజల నలరించుచు సుఖం బుండె నంత. 114

క. పతియాజ్ఞ వడసి యాతని,సతి భక్తింజేసి మానిఁచంద్రునిఁ గూడెన్
మితి మీఱు కతఁడు దానికి, సుతునిం గరుణించి చనియె ♦ స్తుతిపాత్రుండై. 115

---

* హైమవతి:—ఇది యొకనది. ‡ కనుకని = సంభ్రమము. మలసి = ఉద్రేకించి.

ఎ. గర్భవతి యగునావాజపత్ని యెంతకు సర్భకుం బడయం జాల కొక్కయశ్మంబున
గర్భంబు మోఁచుకొనియె దానం జేసి పండ్రెండవయేఁట నశ్మకుండు నాఁ గొమరుండు
పుట్టి యూహ్యం బనుపురంబు నిర్మించి ప్రకాశించె నంత. 116

తే.*అట సదృశ్యంతి గనెఁ బుత్రు ♦ నమలగాత్రు, శక్తిఁ బోలినవాని సు♦వ్యక్తశక్తిఁ
దాత వానికిఁ బూనరించె ♦ జాతకర్మ,ముఖము లగుసత్క్రియల నెల్ల ♦ మునముఖోడ.

వ. గర్భస్థుండై తండ్రితండ్రిఁ బరాసువుఁ గాకుండఁ జేసిఁ గావున సతండు పరాశరుం డని
పేరుంది జగత్ప్రఖ్యాతిం గొనియె నంత. 118

వసిష్ఠుండు పరాశరుని కార్యనికథ చెప్పి శాంతచిత్తుం జేయుట.

ఆ. ఆపరాశరుండు ♦ నభివృద్ధిఁ గొని తండ్రి,చావు దెలిసి కోప♦భ్రాంతుఁ డగుచుఁ
దపము నీసి లోక♦హితి నేర్పు సని యున్నఁ, బౌత్రు నాఁగి తాత ♦ పలికె నిట్లు.

సీ. కృతవీర్యుఁ డనురాజు ♦ క్రతుపులభ్ధన మెల్ల, భృగువంశజుల కిచ్చి ♦ యేగె దివిక
సతనిదాయాదులు ♦ పతు లై నిజార్థముల్, భార్గవు ల్గొని రని ♦ పాఱి నిప్పు
గర్భస్థు లాదిగాఁ ♦ గలవారి నెల్లసి, వధియింపు సం దొక్క♦వాఁ డసత్ని
తనగర్భ మూరువుం ♦ జొనిపిన నెఱిఁగి వా, రది చీల్చ నేతెంచు♦నంతలోన

తే. నూరుపులనుండి యూర్వుఁ డ♦భూతతేజుఁ
డభ్యుదయ మంది చూపుల ♦ నడఁచి వారిఁ
బితృపితామహసుఖబంధు♦మృతికి నగచి
లోకములు గూల్పఁ దపియించె ♦ భీకరముగ. 120

వ. అట్టియవసరంబున బితృలోకంబునుండి పితృపితామహాదులు వచ్చి వాని కిట్లనిరి.121

శా.‡మా కై యిట్లు జగత్ప్రయంబుఁ బాలియిం♦పం బోలునే నీకు మే
మే కాలంబు నిట నెల్లంగుమది లే ♦ కేగం దిలం పూని పై
లోకంబుల్ గన సంతి నాత్మహితిఁ గ♦ల్గుం గల్మషం బంచు నీ
సాకుం బన్ని వధింపఁగాఁ బడితి మి♦చ్చం దీని కిం తేటికిఁ. 122

క. మాకుం గూర్తువ యేనిఁ, లోకానుగ్రహకరముగ ♦ లో నిట్టిపగం
గైకొనక తపము వీమము, నీకుం బుణ్యమును గీర్తి ♦ నెగడు ధరిత్రిఁ. 123

వ. అనిన నౌర్వుండు వారల కిట్లనియె. 124

ఉ. పాపులపాపవర్తన మ♦పారము గా విని తత్పరాభవం
బోపి సహింపలేక యిటు ♦ లుండియుఁ గోపమహాసలంబు మే

---

* పరాసువు = చచ్చినవాఁడు. ‡ ఏకాలంబును = ఎల్లకాలమును.

నాపదమస్తకంబుగ సహార్నిశమున్ దహియింప శాంతి కే
నీవగిదిం దపం బొగి వహించితి దానికి నేమి సేయుదున్. 125

క. పట్టినపట్టును విడి వడిఁ, జెట్ట యగుచు మించుపనిని ♦ జేయఁ జనని వాఁ
డెట్టిఁడ యయినను వానికిఁ, బుట్టునె ధర్మార్థకామ♦ములు గురులారా. 126

క. తెలిసిచ్చుఁ దీరుచుశక్తిం, గలిగియు ఖలు లొరులఁ బెట్టఁ ♦ గలహింసలు దాఁ
దొలఁగింపఁ బూనఁడేనియు, ఖలుఁ డై జనుఁ డఘముపాలు ♦ గాఁడే తెలియన్. 127

ఉ. కావున నాతొడంగుపని ♦ కాఁ గలయట్లు తపోనలంబు లో
కానళి నేర్చు మాను మనుఁ♦నట్టిభవద్వచసంబు మీఱకే నే
బోవనియట్లు చూచి పితృ♦పుంగవపూజలు పొనర్పుఁడి దయన్
నావుడు వారలిట్లనిరి ♦ నవ్వచు లోకహితంబుఁ బెంపుగన్. 128

ఆ. జలములందు లోక♦జాలమ్ము లగుఁ గాన, జలధి నీదుకోప♦జాతవహ్ని
ప్రభసకిమము నాఁగ♦సతఁ డట్లు కావించె, నదియు నార్వ మనఁగ♦ సచొటనిలిచె.

వ. నీవు నోర్చినట్ల శాంతుండవై లోకహితుండవగు మనిసఁ బరాశరుం డుపసంహృత
క్రోధుం డై తపఃప్రియత్వంబు మాని సర్వరాక్షససంహారంబుగా నొక్కసత్రయాగం
బొనర్పం గడంగి బాలవృద్ధసమేతంబుగా సర్వరాక్షసులం దహించుసంత నదియును
ప్రతిపులహాపులస్త్యాదిసంప్రార్థనం జేసి యుపసంహరించి తన్నియోగంబున నయ్యగ్ని
హిమవచ్ఛిరస్తటోత్తరపార్శ్వంబునందలిమహానలంబునఁ బడవైచె నది నేటివఱకుఁ
బ్రతిపర్వంబుఁ దనుఁ జేఁగి పాషాణవృక్షరాక్షసాదుల భక్షించుచుండు నని చెప్పిన
విని యర్జునుం డంగారపర్ణునిదిక్కు మొగంబై. 130

తే. పడతిఁ గల్మాషపాదుండు ♦ బ్రహ్మవిదుఁడు
గురువసిష్ఠుఁ కేగికిఁ ♦ బూన్చె సతిఁడు
కారణము లేక యాకొమ్మఁ ♦ గలసె నెట్లు
తెలియఁ జెప్పుము నాకు సం♦దియము దీఱ. 131

వ. అనిన గంధర్వుం డతనికిట్లనియె. 132

మ. ఘనుఁ డాశక్తి నిపింప నట్లసురుఁ డై ♦ కల్మాషపాదుండు తా
వనులఁ బెట్టుచు నాఁకట న్వెదకుచుఁ ♦ భక్ష్యంబు నొండొక్కచో
టను గ్రీడించెడువిప్రదంపతులఁ బ♦ట్టఁ రాఁగ వా రాతనిం
గని భీతిం గొని పాతి రార్చుచును లో♦కం బెల్ల దద్దిర్ఘగన్. 133

ఆ. అట్లు పాఱుమిథున♦మందుఁ బూరుషుఁ బట్టి, వలదు విషు మటంచు ♦ వానిభార్య
యేడ్చుచుండ వాని ♦ మృగమును బులియోలె, జంపి తినియె నంత ♦ సాధ్వి పోగిలి.

వ.*కామార్తులమై క్రీడించుమమ్మిట్లు చేసి నాభర్తం జంపి భక్షించితివి కావున నీవు నీభార్యం గూడునప్పు డిట్లు కూలుదు వని శపించి యాయాంగిరసి వాఁడు చూచుచుండ వహ్నిప్రవేశంబు గావించె నక్కాంతాణంబునం గల్మాషపాదుండు వసిష్ఠుం బ్రార్థించి వానివలన వంశవిచ్ఛేదంబు గాకుండఁ బుత్త్రోం గలిగింపుగొనియె నని చెప్పిన సర్జునుండు వెండియును. 135

ఉ.†చూచితి వెల్ల దోఁపులను ♦ సోదరతుల్యుఁడ వీవు మాకు వే
దోచితకర్మకాండమున ♦ కొజ్జన నేర్పిన జవర్యుఁ డొప్పనో
చూచి యచింపవే యనుఁచు ♦ జొత్తిలి చిత్తరిపుండు వల్కఁ ను
త్రోక్షకతీర్థమందు మెలఁగు న్మని ధౌమ్యుఁ డతం డెసంగెఁగన్. 136

తే. అనుచు వచియింప సర్జునుం ♦ డలరి వాని
కిచ్చ నిచ్చి యాగ్నేయాస్త్ర ♦ మేము వెనుక
వలనుసప్పుము గొందు మశ్వముల సంత
దనుక నీకడ నుండని ♦ మ్మనఘచరిత. 137

పాండవులు ధౌమ్యునిఁ బురోహితునిఁగా వరించుట.

సీ. అనుచు నాచిత్రర♦థునితోడ సఖ్యంబు, వాటించి వానికి ♦ స్వస్తి వలికి
వీడ్కొని పాండవుల్ ♦ వేడ్క భాగీరథీ,తీరమార్గంబునఁ ♦ దివిరి పోయి
యుత్రోక్షకముసందు ♦ నొగిఁ దపించుమునీంద్రు, దేవలభ్రాతను ♦ దివ్యమూర్తి
ధౌమ్యునిఁ గని మ్రొక్కి ♦ తమపురోహితునిఁగా,వరియించి వేడ ♦ వ్వరియనుండు

తే. వారి శిష్యులఁగాఁ గొని ♦ వన్యకంద,మూలఫలములఁ బూజించెఁ ♦ బూరువంశ
భవులు సర్వ మెఱింగించి♦పడసి వానిఁ, దారు కృతకృత్యు లైనట్లు ♦తలఁచి రాత్మ.

వ. అంత నప్పాండవు లప్పురోహితుం బురస్కరించుకొని. 139

స్వయంవరపర్వము.

తే. కదలి కాంపిల్యపురమును ♦ గనఁగఁ బోవు,వారు ముందుఁ గొందఱ ♦ బ్రాహ్మణప్ర
వరులఁ గని మీరి లెంకుల ♦ కరుగుచుంటి, రనిన వారికి వా రిట్టు ♦ లనిరి తెలియ.140

మ. వరపాంచాలవిభుండు కన్యకకు నుద్వాహంబు సేయఁ స్వయం
వరముం బ్రస్తుతి సేసె నేఁ డచటికిఁ ♦ వాంఛ స్సమస్తావనీ
శ్వరులు స్వత్తురు భూరివైభవముతో ♦ వర్తించు నం దెల్లభూ
సురులుం దృప్తిగ సాపడంగ నగు నం♦చుం బోదు మే మాడకుఁ. 141

* అంగిరసి = అంగిరస్సుతుఁడు. † త్రోత్తి = రంజిలి.

క. మీరును వత్తురయేనిం, గోరిక దీఱంగ శుభము◆నుం జూడ నగున్
నారిజముఖి దైవకృపం, గోరి వరించిన వరించి◆కొను మెమ్మెకనిన్. 142

వ. అని ప్రశంసించునాసలతో వారునుం గూడి చనుచు నమ్మార్గంబునఁ గృష్ణద్వైపా
యనుం దర్శించి నమస్కరించి తదనుజ్ఞాతులై కదలి రమణీయంబు లగువనంబులును
సరోవనంబులును జూచుచుఁ గతిపయప్రయాణంబులఁ గాంపిల్యంబు సాచ్చి యొక్క-
కుంభకారశాలయందుఁ దమ మెమ్మెరు లెఱుంగకుండ బ్రాహ్మణవృత్తి నాశ్రయించి
భైక్ష్యవృత్తులఁ గొని నివసించి యుండి రట ద్రుపదసుతను. 143

మ. అనిఁ దన నెల్చిచపాండవేయులకు నీయఁ గస్మకన్నెఁ మఖా
గ్నిని జన్మించినదాని నొడ్డ కిడఁగ ◆ నేమిం దవన్వేషణం
బుఁ గై యంత్రము నాకసంబునను బో ◆ ల్పుం బొంద నిర్మించి దీ
నిని నేయం గలవాఁడు పార్థుఁ డనిరుఁడే◆నిం జాల డం చెంచుచున్. 144

క. వి ల్లెక్కిడి యంత్రమ్మిల, ద్రుల్లసడ నేయుసట్టి◆చోర్చలయుతుఁడే
యల్లుఁ డగు నాకుఁ గృష్ణా,వల్లభుఁ డై యనుచుఁ జాటఁ ◆ బంచె నృపులన్. 145

క. అది విని భూపతులెల్లన్, మదమున యంత్రమ్ము నేసి ◆ మదవతిఁ గొనుస
మ్మెరము నొండొరుఁ గడవఁగ, నది సనిచని రాస్వయంవ◆రాంగణమునకున్. 146

వ. మఱియు నాస్వయంవరోత్సవదిదృక్షు లై సపౌరజానపదులును బ్రాహ్మణులును ఋషు
లును దక్కినవారునుం జని పురంబునిశోభ్యదిగ్భాగంబున సమస్థలంబునఁ జతుర
శ్రంబును జందనచర్చితంబును రత్నపుష్పాదిసమలంకృతంబును నగరుధూపవాసితం
బును సుధారోహణవిశాలశిలాసోపానవిరాజితంబును మణికట్టిమవిభూషితంబును
సంబోధశతద్వారంబును ద్వారతోరణమండితంబును మహాసనపరిచ్ఛదంబును సకల
జనమనోహరంబు నగుమంచాలీస్వయంవరరంగంబున యథోచితస్థానంబుల విశ్రా
మించి గప్పు డప్పాండవులును బ్రహ్మణసమూహంబుతో నం దొక్కచోటఁ గూరు
చుండి పాంచాలనృపభవనంబు ప్రతీక్షించుచుండి రాసమయంబున. 147

మ. మెఱుఁగుగీఁగ లెఱుంగునఁ మెఱయుచుఁ ◆ మే లాడ నాకృష్ణ యే
డ్తెఱ దీపించుమనోజసాయకము నా ◆ దేదీప్యమానప్రభం
దెఱవ ల్గొల్వఁగ బుష్పమాలఁ గొని రా ◆ దీవించి మంత్రంబులం
గొఱ లేకుండఁ బురోహితుం డొసరిచెం ◆ గ్రొం బెండ్లిసంస్కారముల్. 148

వ. అంత వాదిత్రంబుల వారించి నిస్తరంగసాగరంబువలె నిశ్శబ్ద మ్మగుసంగమధ్యంబున
నిలిచి ధృష్టద్యుమ్నుం డెల్లరు వీన నుచ్చస్వరంబున నిట్లనియె. 149

చ. నరవరులార యీధనువు◗నం గొనయం బమరించి లక్ష్య మి
య్యరపదితూపుల న్వివర ◗ మారయ కిందుల నుండి యేయుచుఁ
ధరణిఁ బడంగఁ జేసినయు◗దారుఁడె నాసహజాత కృష్ణకుఁ
వరుఁ డగు లెంఘ చేవ గల◗వారలు పూనుఁ డొకం డొకండుగఁ. 150

వ. అని తనచెలియలిదిక్కు మొగంబై తల్లీ ధరణీతలంబునం గలరాజు లెల్లరు నీస్వయం
వరంబున కిదె వచ్చి యున్నవారు వీరిం జూపు మని కులగోత్రనామంబులు నిరూ
పించుచు దుర్యోధనదుశ్శాసనాదికురుకుమారశతంబును గర్ణాశ్వత్థామసోమదత్తాదు
లను శకుని విరాట శల్య జయద్రథ బృహద్రథ శిశుపాల జరాసంధ గాంధారాదిదేశాధీ
శులను రామ కృష్ణాక్రూర సాత్యకి సాంబ ప్రద్యు మ్నాద్ధ వానిరుద్ధాదియదువృష్ణి
భోజాంధకప్రవరులను వేఱువేఱం జూపి. 151

రాజు లెల్లరు విల్లు మోపెట్ట నోడుట.

క. ఇం దెవ్వం డీలక్ష్యము, బొందుగఁ దెగ నేయు వాఁడ◗పో నీవు వరిం
పం దగిసయట్టివాఁ డిపు, డిందఱు జూడంగ నఱుత◗ నిడి పూదండన్. 152

మత్తకోకిలము. అంత రాజకుమారు లెల్లరు ◗ నాయితం బయి లేచి వే
వంతు లాముచు నేను నే నని ◗ వాసి కెక్కినవాఁడ సా
మంతుఁడ న్మును నైతు లక్ష్యము ◗ మ్రొగ్గఁ డంచు నొక ళ్లొక
ళ్లింతికై మరు లంది మిత్రము◗లేని పూనిరి నైరముల్. 153

మత్తకోకిలము. *అమ్మహోత్సవదర్శనాగతు◗లై విమానము లెక్కి సో
మమ్మునన్ వసుసిద్ధసాధ్య ల◗మర్త్యులుఁ ఖచరుల్ సురల్
సమ్మదంబునఁ జూచుచుండి ర◗జస్రముఁ సురదుందుభుల్
మిమ్మరమ్ముగ మ్రోఁగె సోమసు◗ప్రోలిపై బయి నత్తఱిన్. 154

మ. నివుఱుల్ గప్పిననిప్పలుం బలె ద్విజా◗నీకంబుమధ్యంబునం
దవులం గాత్రముల న్విభూతి దగ మై ◗ తళ్కొత్తి బ్రహ్మర్షిపుం
గవులో నాఁగ నభాస్థలంబునను వే◗డ్కం గూరుచున్నట్టి పాం
డవులం గృష్ణుఁ డెఱింగి తద్దయిక లో◗నం బొందె నానందమున్. 155

వ. రాజసందను లందఱును సుందరీసందర్శనంబునం గందర్పబాణపాతావేశజ్ఞానులై తమ్ముఁ
దా మెఱుంగ నేరక కోరికం జేసి క్రమక్రమంబున. 156

మ. విలు మోపెట్టఁగఁ బోయి డగ్గఱుచు దో◗ర్వీర్యం బవార్యంబుగా
బలిమి న్మీఱ్లఁగ లేక హుమ్మనుచు నా◗ర్వం జొచ్చి బిట్టూర్చుచున్

* సోమకుడు = ద్రుపదుఁడు. సోమకుప్రోలు = పాంచాలరాజధాని యగుకాంపిల్యము.

దళమై చెమ్మట లూర హారములు విత్రస్తంబులై రాల బెం
పులమై మేనులు దూలఁ గూలఁబడి రం♦దుం గొంద ఱిం దందుగ్ర. 157

మ. ఇది మాయాధను వేరికేని గొనయం ♦ బెక్కింప రా దేయ రా
దది వై హాయసయంత్ర మేటికి వృథా♦యాసంబు వేరాస సి
గ్గొదవం జేయు నటంచు డాయకయ మే ♦ లూహిం పుచుం గొంద ఱి
చ్చదురుగ్ర వేగమ వీడి పోయిరి నిరా♦శాపాశులై వీండ్లకున్. 158

తే. కృష్ణబోధితులై యదు♦వృష్ణిభోజ,ముఖ్యు లెల్లరు విముఖులై ♦ మొనయ రై రి
సజ్యకార్ముంబులకు సాల్వ♦చైద్యపాండ్య, ముఖులు మోపెట్ట నోడి య♦ప్పుడమిఁ బడిరి. 159

ఉ. అందఱు నట్లుగాఁ దెలియ ♦ నారసి సూతసుతుండు కర్ణుఁ డా
నందము నొందుచుం జని ఘ♦నం బగుశౌర్య మవార్యమై చనన్
ముందట నున్న విల్లుఁ గొని ♦ మోపిడి తూపులఁ గూర్చి నున్న చో
నందిలివాని లచ్చెరువు ♦ నందిరి లక్ష్యము నేసె నర్జునున్. 160

తే. ఆపుడు ద్రౌపది స్మరద్గు♦ ణైకకర్ణు, సరసి యుచ్చైస్స్వనంబున ♦ ననియె నిట్లు
సూతు నీతని నరియింప♦ నీతఁ డిపుడు, యంత్రమత్స్యంబు నేసిన♦యట్టిఁ డైన. 161

వ. అని పలికిన విని కర్ణుం డేమియుం బలుకఁ జాలక హేళిం జూచుచు ధనువు విడిచి చనియె నంత. 162

సీ.*చేదనాఢుం డగు♦శిశుపాలుఁ డరిగి విల్, కయి నంటఁ బోయి మో♦కతిలఁ బడియె
మదోద్ధతుఁ డగుశల్య♦మహిపతి వి ల్లెక్కఁ,డఁగఁ బోయి కాళ్లు వి♦ఱుగఁగఁ బడియె
ఘనుఁడు జరాసంధ♦మునిజేశ్వరుఁడు విల్లు,కడ కేగి గిరిగోలె ♦ గదలఁడయ్యె
ధరఁ జేంద్ర లెల్ల రా♦ధనువుఁ గన్గొనిసంత, నోడ లెల్ల జవజవ ♦ వడకిఁ బడిరి

తే. మతీయు సంగమునం గల♦మనుజు లెల్ల, సంభ్రమంపడుచుండిస♦మయమందు
బ్రహ్మమండలి నుండిన♦ఫాల్గుణుండు, విల్లు మోపెట్టఁ దలపెట్టె ♦ నుల్లమందు. 163

వ. అప్పుడు ధృష్టద్యుమ్నుం డెలుం గెత్తి యి ట్లనియె. 164

క. విలు మోపెట్టఁగఁ జాలిన, బలయుతు లీకొలువుసందుఁ ♦ బరికించిసచోఁ
గలరే కలిగిన వారలు, నిల నేటికి రండు దీని♦నిం బూనుఁ డొగిన్. 165

అర్జునుండు విల్లు మోపెట్టి మత్స్యయంత్రము డెగఁకేయుట.

వ. అనిన రాజు లెల్లరు ధనుస్సజ్యకర్మంబున వినివృత్తు లై యున్న నర్జునుం డగ్రజానుమతంబున సంభ్రమించి లేచి విప్రసంఘంబులనుండి వెలువడి విజృంభించి మల్ల

* మోఁకతీఁబడు = మోఁకాళ్లు నేల కాన ముందఱికొఱగఁబడు.

చుచుటయును నచటిబ్రాహ్మణు లెల్ల సంప్రస్థితుం డగుపార్థుం జూచి కృష్ణాజినంబు లెగురవేసికొనుచు నార్చుచు ముదాన్వితులు విమనస్కులు నై వార లొండొరుం దమలోన. 166

సీ. శల్యప్రముఖు లైనఁ ♦ జాలనికానికీ,నటు వక్రతాస్త్రిఁ డి♦వ్వరుసఁ గడఁగి
నితనిమూలమ్మున ♦ నీవిప్రజాతికి, నపహాస్యము ఘట్టిల్లు ♦ ననవరతము
సింహసంహననుఁ డీ♦క్షితిసురుం డెంతయు, సజ్యకర్ముంబున ♦ శక్తి గలఁడు
తొత్రబలం బెంత ♦ ధాత్రిఁ దపశ్శక్తి, కలభార్గవుని పెంపు ♦ దలఁప వలదె

ఆ. మనకుఁ బోలె శక్తి ♦ దనరనినాఁ డేల, యిట్టిపనికిఁ బూను ♦ నేనటంచు
నితఁడు మత్స్యయంత్ర ♦ మేసి విజయ మంది, బ్రహ్మజాతి కెల్లఁ ♦ బ్రతిభఁ దెచ్చు. 167

శా.*బాపం డంచును వీనినిం బరిహసిం♦పఁ రాదు జుం డింతలో
బాపం డాజమదగ్ని సంభవుఁడు జం♦పఁ లేదె మున్నాజులఁ
భూపవ్రాత మగస్త్యుఁ డంబుధిజలం♦బుఁ ర్వముం ద్రావఁడే
లోపంబే ద్విజశక్తి కెం దయిన నీ♦లోలుండు మే.లొందెడుఁ. 163

చ. అనుచు ద్విజు ల్వచించుతఱి ♦ నర్జునుఁ డాధనువుం బ్రదక్షిణం
బునఁ జని పట్టి లో గురుల ♦ మ్రొక్కి మహేశ్వరునిం దలంచుచుఁ
గానయము నెక్కు వెట్టి చిఱు♦గోలల నేనిట నక్షమంబునఁ
జన మది నివ్వెఱంపడి ప్ర♦శంస యొనర్పఁగ నేసె యంత్రమున్. 169

క. నిమిషాంతరమున నాఁచి, ద్రమునుండియ నేలఁ బడియెఁ ♦ దగ మొరయుచు యం
త్రము జయజయశబ్దముతో, నమరులు పుష్పములు గురిసి ♦ రాసమయమునన్.

క. కొలు వెల్లఁ గలకలధ్వను, లలరెం దుందుభులు మోసె ♦ నవనీసురులుం
బలుపోకడలం బోవుచుఁ, జెలగాటము లాడి రపుడు ♦ చేలలు గదలన్. 171

వ.†శతాంగాదివాదిత్రంబులు మొరసె వందిమాగధస్తుతిశబ్దం బబ్దద్వారంబు నిండు
కొన నపుడు ధర్మనందనుం డానందంబు నెందుచు సకులసహదేవులతో విజిత
కరిగ నిట ద్రుపదుండును సకలసేనలతో నర్జునసహాయుఁడై యుండె నంత. 172

ఉ.‡ద్రోవది యంత్రమత్స్య మొక♦తూకునఁ గూలుటఁ జూచి సంతసం
బావహిలంగఁ బొంగి నడ♦యూడెడుబంగరుబొమ్మవ్రాలె నై
పూవులదండఁ జేకొనుచుఁ ♦ బోయి నరు న్వరియించె నాతఁ డ
ద్దేవిని గొంచు విప్రులు ను♦తింపఁగ రంగము వీడె వేడుకన్. 173

వ. అది చూచి సైఁపం జాలక భూపాలు లెల్లరును గోపావిలచిత్తులై. 174

---

* లోలుఁడు = మిక్కిలి యిచ్ఛగలవాఁడు. † అబ్దద్వారము = ఆకాశము. ‡ తూకు = పూనిక.

స్వయంవరాగతు లగురాజు లెల్లరును సంతోషించుట.

చ. కలయఁగ నేచి రేఁగి యలు ♦ గంబడి వెంబడి వార లెల్లరుం
బిలుచుట లేల రాజులను ♦ బ్రీతి భజించుట లేల మున్నటఁ
ఖలుఁ డగుసోమకుండు సుతఁ ♦ గానక విప్రున కీయ నుండి తాఁ
బలువురఁ జిన్నపుచ్చె ననిఁ ♦ బట్టి వధింతము వీనిఁ బుత్త్రతోఁ. 175

చ. సురసభఁ బోలునీసభను ♦ జూడఁగ నీమెకు రాజు లెవ్వరుఁ
దారకకపోయిరో యిటులు ♦ తొట్రిలి చేసె స్వయంవరంబు భూ
సురులకుఁ జెల్ల ది ప్డయిన ♦ సుందరి తా మనలోన నేరినే
నరసి వరింప కుండిన ర ♦ యంబున దీనిని వేల్ప మన్నిలోఁ. 176

తే. బ్రాహ్మణుఁడు పార్థివులకు లో ♦ భమునఁ గాని
చాపలంబునఁ గాని యీ ♦ సరణి విపి
యముఁ బొనర్చినయేని వా ♦ రతనిఁ జంపఁ
దగదు సర్వస్వ మర్పింపఁ ♦ దగును భక్తి. 177

వ. ఇంక నైన నిట్టిపరాభవంబు స్వయంవరంబుల రాకుండ స్వధర్మంబు గాపాడుట మనకుఁ బొడి యని కుపితు లై నానావిధాయుధంబులు ధరించి ద్రుపదునిపైఁ బడి రతండును విత్రస్తుండై విప్రులమఱుపు సొచ్చెఁ బొచ్చిన రారును వాని నోడ కుండు మని తమతమదండాజినంబు లెత్తుకొని ప్రతిఘటించినం జూచి విజయుండు నగుచు మీ రోసరిల్లి చూచుచుండుం డని వారి వారించి ప్రతిబలంబులపై ఘోరనారాచంబు లడరించుచున్నంతఁ బ్రభంజననందనుం డొక్కమహావృక్షంబు వెతికికొని వచ్చి తమ్మునకు సహాయుం డయ్యె నయ్యవసరంబున వాసుదేవుండు బలదేవునిం జూచి యి ట్లనియె. 178

శా. శాలప్రాంశుశరాసనప్రథితుఁడై ♦ తళ్కొత్తువాఁ డర్జునుం
డాలంబుం బొసరింపఁ జెట్టు గొని యు ♦ న్నాతండు వాతాత్మజుం
డాలో నేగినగౌరవర్ణుఁడును దో ♦ డైనట్టిరుం బొందుభూ
పాలాగ్రేయకుమారుఁడుం గవలు దే ♦ వా నీవు పోలించితే. 179

క. జతువేశ్మానలమున నా, వలతికిం గా కిట్లు నిజసుతులను బృథ యనుచు వింటిఁ ♦ జుమ్మీ మహాత్మా.

క. అనవుడు నివ్వెఱపడి తన, మనమున హర్షించి ముసలి ♦ మనపుణ్యమునఁ
గనుఁగొంటిమి నేఁ డనలం, బునఁ ద్రెళ్లిర యన్న వారి ♦ మొగి మనవారిఁ. 181

శ. ఆహవయంబున. 182

ఆ. అనిఁ బొనర్పవచ్చు ♦ నట్టివిప్రులఁ మన్మ, వచ్చు నిందు శేంక ♦ వల దటంచు
రాజు లెల్లఁ గలఁగి ♦ తేజు మీఱఁగ విప్ర, వరులమీఁదఁ బడిరి ♦ వడిగ వడిగ.183

కర్ణార్జునశల్యభీములద్వంద్వయుద్ధము.

ఆ. జనులు సూచుచుండ ♦ శర వేగమున వచ్చి, బలిమి సూతజుండు ♦ పార్థుఁ దాఁకె
హృదయశల్య మట్టు ♦ లెదిరి శల్యుండును, వాతసూతిఁ దాఁకె ♦ వాఁడి మెఱయ.

మ. ఘనశస్త్రంబుల ముంచి మించి నరునిం ♦ గర్ణుండు నెప్పింప నె
య్యనఁ గోపంబున నర్జునుండు వడిఁ బ్రబ ♦ త్యస్త్రంబుల న్నించి క
ర్ణుని సర్వావయవంబుల న్శరములన్ ♦ జొప్పించి కాలాగ్నిరు
ద్రునిరౌద్రంబున నుగ్రమూర్తి యగుచుం ♦ దోఁపన్ భయభ్రాంతుఁ జేసె. 185

చ. రవిజుఁడు మెచ్చి పల్కఁ సుర ♦ రాజతనూభవుఁ జూచి భూసురి
ప్రవర భవత్ప్రభావ మని ♦ వార్యము శౌర్యధురంధరుండు నా
డవిననన్ రణంబునను ♦ దాఁక సమర్థులు లేరు వేఱె వా
సవుఁడును గేశవుండు భృగు ♦ సత్కులజుండు నరుండు దక్కఁగన్. 186

వ. బ్రాహ్మణవేషధరుండ వైనసీ వెవ్వండ వని యడిగిన వాని కర్జునుం డిట్లనియె.

క. నే నీచెప్పినవారల, లో నెవ్వఁడఁ గాను వీర ♦ లోకస్తుతవి
ద్యానిపుణుండ ద్విజుండను, గాన నిసుఁ వడి జయింపఁ ♦ గలవాఁడ ననిన్.188

వ. అనిన నతండు బ్రహ్మతేజం బజేయం బని తలంచి రణవిముఖుం డయ్యె నంత.

శా. మద్దోషుండును భీమసేనుఁడు నెగిన్ ♦ మత్తేభయుగ్మంబు నా
కౌద్రం బేర్పడ మల్లయుద్ధము నొన ♦ ర్పం బొచ్చి రప్పట్టునన్
నాగ్రీంద్రంబుగ దద్దఱిల్లె విపులా ♦ చక్రంబు హాహాకృతిన్
ముద్రింపంబడె రంగ మెల్ల నచటం ♦ బుట్టెన్ భయోత్పాతముల్. 190

తే. అపుడు జగజెట్టి యగుగాడ్పు ♦ టనుఁగుబట్టి
పట్టి శల్యుని నిలఁ ద్రెళ్లఁ ♦ వైచెఁ ద్రెళ్లి
చాపునకుఁ దిప్పి శల్యుండు ♦ సనియెఁ దొలఁగి
నుర్వీసురు లెల్లఁ గని నవ్వి ♦ రొక్క పెట్ట. 191

మ. కలనం గర్ణుని మ్రడనాఁపు నెమరం ♦ గా రాముఁడుం గృష్ణుఁడున్
బలుఁడున్ భీముఁడు ఫాల్గుణుండు గురుఁడుం ♦ గా కేఁపు శక్తుండు భూ
తలమం దీద్విజు లేరొ కాని త్రిజగ ♦ త్ఖ్యాతిమై నెప్పుడో
ధుల నెల్లన్ బెగడించుచుండి రిచటన్ ♦ దోర్దర్ప మేపారఁగన్. 192

వ. అని ప్రశంసించుచు. 193

చ.*అలిగి మహీంద్రు లెల్లరు మహాహవదోహలమత్తచిత్తు లై
కలఁగి మహీసురుల్ బలెను ♦ గన్నడి పీ రతిమానుషక్రియల్
నలిపి రలంతులం బడరు ♦ చంపుదమొండెను జత్తుమొండె లెం
డొలుకుఁడు వీరిపై శరము ♦ లొక్కట నోసరిలంగ నేటికిఁ. 194

తే. అనుచు సన్నద్ధులగువారి ♦ నరసి కృష్ణుఁ, డితరదుష్కరమగుకార్య ♦ మిచటఁజేసి
కడిఁది ధర్మమునం గొనం♦బడియెఁ గృష్ణ, వీరి త ప్పేమి మీ కిటఁ ♦ బోరు లేమి.

వ. అని బోధించి వారిసంరంభం బుడిగిన వారును ధర్మపాశబద్ధులై చేయున దెద్దియును లేక నిజదేశంబులకు నిర్గమించి రంత భీమార్జునులు ద్రౌపదీసహితులై బ్రాహ్మణులతో జనసంచారంబునుండి తొలఁగి వచ్చి యున్నంత నట. 196

భీమార్జునులు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట.

క.‡తడసిరి భిక్షాకాలము, గడచెను బుత్త్రికులు రాని♦కాంత మేమో
జడు లెఱిఁగి ధార్తరాష్ట్రులు, విడిఁ బడిరో మునులనుడులు ♦ విపరీతములో. 197

వ. అని కుంతి సంతాపించుచుండ సుప్తజనప్రాయంబై మేఘసంప్లుతం బగుటఁజేసి దుర్దినం బైనయాఁటియపరాహ్ణసమయంబున. 198

తే. కవలతో ధర్మజుఁడు వచ్చె ♦ నవల భీమ, పార్థులును భూజ్ఞసేనితో ♦ వచ్చి భిక్ష
వెచ్చితి మటంచుఁ దల్లికిఁ♦దెలుప నామె, చూడకే వేవు రనుభవిం♦చునది యనియె.

మత్తకోకిల. అంత లోచనగోచరం బగు♦నాసతీమణి నెంచి లో
గొంతి సంభ్రమ మంది ధర్మజుఁ ♦ గూర్చి పల్కెఁ గుమార నే
నింతయుఁ గన కిట్లు వల్కితి ♦ నేమి సేయుము లోకమం
దింత కెన్నఁడు లేని దియ్యది ♦ యెట్లు ధర్మము సెప్పుమా. 200

వ. అనినం గొండొక విచారించి యుధిష్ఠిరుండు తల్లి నాశ్వాసించి తమ్మున కిట్లనియె.

తే. విజయ నీవు జయించి తి♦వ్వెలఁది మిన్న, నగ్ని సాక్షిగ నుద్వాహ ♦ మగుము నీవు
పృథివీ గలవార లెన్నఁగ♦విధివిధమున, నన్నుఁడు నగ్నజుం డన్న కి♦ట్లనియె నపుడు.

మ. ఇది ధర్మంబునకు న్విరుద్ధ మగుఁ గా♦దే స న్నధర్మంబునం
దుఁ దగులో♦ నెనరించుటల్ దగునె మా♦న్య ల్మెత్తురో దీనినిఁ
బొదల న్నీ వవలఁ♦ వృకోదరుఁడు నే♦ను న్వెనక♦ మాద్రేయులుఁ
బూదలం బెండిలియాడ నగ్నులము నా♦బుద్ధి న్వివాహించినఁ. 203

వ. మతియు మే మెల్లరము నీయాజ్ఞానువర్తులము నీవు ధర్మజ్ఞుండవు ధర్మంబు దప్పకుండ నరసి మనకును బొంచాలాదులకు యశస్కరం బగునట్లు గట్టడ సేయుము. 204

* ఒలుకుఁడు = చల్లుఁడు. ‡ విడి — కోరిదము లేక పరాక్రమము. పడిరో = పైఁబడిరో.

చ. అని వచియించు చున్నసమ•యంబున నేవురిదృష్టి ద్రౌపదీ
వనజదళాక్షియందు నిలు•వంబడి చిత్తము లుత్పలంపడ
మనసిజతాపమున్ను లయి • మా నఱీ యుండిరి వారు తప్ప ద
వ్వనితకు భర్త లేవు రని • వాసినదేవునిశాసనం బిలన్. 205

వ. అ ట్లందఱు నిందువదనయందు బద్ధానురాగులై యుంట యుధిష్ఠిరుం డెఱింగి
వ్యాసవచనంబులు సంస్మరించుచు నన్యోన్యభేదంబు గలుగకుండం జేయ నెంచి
తమ్ములదిక్కు మొగంబై. 206

క. పరమేష్ఠివినిర్మితియుం, గురువులశాసనము గల ద•గుటచే మన మే
పుర మిత్తరుశీమణినిం, బరిణయవిధిఁ బడఁతిఁ గాఁగఁ • బడయుద మనియెన్.

వ. ఆవచనంబున కెల్లరును వల్లె యని సంతసిల్లి యుండి రయ్యవసరంబున. 208

మ.*బలభద్రుండును గృష్ణుఁడు న్విడనిసం•బంధంబునం జేసి లో
మొలవం ద్రెబ్బుడి చూడ వచ్చి ప్రవరం•బు ల్వల్కుచుం గుంతికిన్
దెలియ న్నెయ్య మజాతశత్రునకు భ•క్తిన్ ద్రొక్కియుం దక్కినుం
గలవా ర్మొక్కినఁ గాఁగిలించుకొని వే•డ్కన్ నేమ మాలించుచున్. 209

వ. సుఖోపవిష్టులై యున్న వారిం జూచి యుధిష్ఠిరుండు. 210

ఉ.†గిట్టనిధార్తరాష్ట్రులకుఁ • గేవలపాపుల కింతదవ్వుగా
నిట్టుల యుంట లగ్గనుచు • నెవ్వ రెఱుంగనిభంగి నుంటి మే
మిట్టిదెడన్ మముం దెలియ • నెట్టులు చాలితి రీరు నాపుడున్
నెట్టన నవ్వి కృష్ణుఁ డను • నెయ్యము వియ్యము తియ్య మేర్పడన్. 211

ఉ. దాఁచిన నగ్ని తేజ మది • దాఁగనియట్టులు మీరు దాఁగ మీ
రాచరికంపుఁదేవలు పరాక్రమము న్వెలి గాక చాఁగునే
చూచితి మన్యాయంత్ర మొక•శూరుఁడ యే నటు లేయ శక్తుఁడే
నీచకృతాగ్ని దాహమున • నెంజిలి నీఁగితి రింక మే లగున్. 212

క. మీ రిపుఁడు గుహాంతరమునఁ, జేరినవహ్నులను బోలి • చె న్నతి యున్నం
దీరి వెలిం గెద రింకం, గోరికలు ఫలించు మీకుఁ • గురువరులారా. 213

---

* ప్రవరము = కులగోత్రాదికము. పెద్దలకు గురువులకు నభివాదనముచేయునప్పుడు గోత్రనామాదికం బెఱిఁగించుట శిష్టాచారము, శాస్త్రము.

† గిట్టని = అనుకూలింపని. నెట్టన = అనివార్యముగ. నెయ్యము = స్నేహము, ఇంపు. వియ్యము = చుట్ట రికము. తియ్యము = ప్రియవచనము. పిర్రికము.

వ. *అని ముచ్చటించి మేము పోయివచ్చెద మని సెలవు పుచ్చుకొని వారు విచ్చేసి రంత నట దుర్వాసుండు చన కల్లుం డయినవాఁ డెట్టివాఁడో యని విచారించి రు క్మిణి పనిచిన ధృష్టద్యుమ్నుం డొరు లెఱుంగకుండ వారివెనువెంట నాభార్గవ నివేశనంబునకుం బోయి యట నెక్కడో నక్కియుండి తత్ప్రదేశాంశంబు లెల్ల నరసి తండ్రికడకుం జనిన నతం డతని కిట్లనియె. 214

సీ. §అన్న మీచెలియ లెం♦ దరిగె నెవ్వఁడు దానిఁ, గొనిపోయె నెగ్గతిఁ ♦ దనరియుండెఁ
గడజాతినేత్రుండు ♦ గాని కరదుఁ డైన, కోమటి గాని కై ♦కొనరు గదవె
యమునుకాల్ నానెత్తిఁ ♦ బడదుగదా చిన్ని, మల్లెపూ విడముగా ♦ వల్లకాట
వాఁడు సవర్ణుఁడై ♦ వఅలువాఁడా లేక, యుద్రిక్తవర్ణుఁడై ♦ యొప్పువాఁడ

ఆ. పురుషసింహుఁ డైన ♦నరునితో సంబంధ, మంద నేను బేర్మిఁ ♦ గందు నెక్కొ
పాండురాజసుతులు♦బ్రతికియుండిరో కన్నె, గొన్న వాఁ డెవండొ♦కొమ్మకెపుమ.

వైవాహికపర్వము.

వ. అని యడిగినఁ గొడుకు తండ్రి కిట్లనియె. 216

సీ. ‡నరనాథ వినుము వా ♦ రిరువురుఁ గృష్ణతో, నిర వేగి యొకయవ్వ♦ కెఱుఁగఁ జేసి
రామె వారిజనేత్రి ♦యని తోఁచె నట మతిఁ, గలరు మూవురు సోద♦రులునుబోలె
నవల నెల్లరు భిక్ష ♦ కరిగి తెచ్చినచాని, నవ్వపంపునఁ గృష్ణ ♦ యతిథుల కిడె
సాఁబా లొకఁడు కడ♦సా మెల్లరును దిని, శేయనించి రిల దర్భ♦శేయనములను

ఆ. కథలు సెప్పుకొనిరి ♦ రథగజాశ్వాదులఁ, గూర్చి యస్త్రశస్త్ర♦ఘోరయుద్ధ
ములనుగూర్చి దానఁ ♦ దెలియు నత్యుత్తమ, క్షత్రియాన్వయాయ♦జాతు లనుచు.

ఉ. ఆయతలోహితాక్షుఁ డొకఁ ♦ డర్మిలిఁ గార్ముక మెక్కు♦ వెట్టి యం
త్రాయితమత్స్య మేసి భుజ♦దర్పము వేర్పడఁ గర్ణ నోర్చె నా
పై యముఁడో యనంగఁ దగు♦వాఁ డొకఁ డుర్విజ మూని శల్యునిఁ
బాయఁగఁ జేసి గెల్చె ననిఁ ♦ వారల నీవు నెఱుంగుదే కదా. 218

మ. మనకోర్కుల్ ఫలియించెఁ బాండవులు భీ♦మం బైనదావానలం
బునకుం దప్పి మెలంగుచుండి రనుచుఁ ♦ భూభాగమం దెందునే
వినుటంబట్టియు యంత్రి మేసి కడిమి ♦ న్వాల్గొందుటంబట్టియుఁ
ఘనవాగ్జాలముఁబట్టియుం దెలియ నోఁ ♦ గాంతేయు లంచు న్మదిఁ. 219

---

* నక్కి = నిదిగి. §అన్నకరదుఁడు = కప్పమిచ్చువాఁడు. అమునుకాల్ నానెత్తిఁబడదుగదా = అనఁగా హీనుఁడు నా కల్లుఁడై యపఖ్యాతిరాలేరుగదా యని యభిప్రాయము. శ్లో. కచ్చిన్న కూద్రేణ నహీన జేన, వైశ్యేనవా కర్మదేనోపపన్నా। కచ్చిత్పదంమూర్ధ్నిశపంకదిష్టం, క్వచ్చిన్నమా లా పతితా శ్మకాశే. నవర్ణుఁడు = కులీనుఁడు. ఉద్రిక్తము = ఉద్రేకించినది. ‡ జనిత్రి = తల్లి.

వ. అనినం బరమానందభరితాంతరంగుం డై ద్రుపదుండు మఱియు వారి నెఱుంగఁ గోరి తనపురోహితుని రావించి పంచుటయు నతం డటఁ జని వారిం గాంచి త న్నెఱిఁగించి యి ట్లనియె. 220

ద్రుపదుండు పాండవులం దనయింటికిఁ బిలిపించుకొనుట.

మ. *కులగోత్రంబు లెఱుంగ వేఁడి మిముఁ గన్గో నెంచి నఁ బుచ్చె భూ
తలనాథుం డెవరయ్య మీరు జతుసం స్థ్యాయంబునం బాండవే
యులు ఘోరాగ్నికిఁ దప్పి రంచు వినిన ట్లూహింతు మే మింతియుం
దెలియం జెప్పి కుతూహలార్ణవమునం దేలింపుఁడీ సోమకున్. 221

తే. ద్రుపదునకుఁ బాంచభూపతి దొడ్డసఖుఁడు
వానికోడలిఁ గాఁ దన కైనకూఁతు
నరుని కిడుకోరి కయ్యు నది జరగెనేని
హితము పుణ్యము సుకృత మం చెంచు నతఁడు. 222

మ. అని వారిచ్చుచు నిచ్చి యున్నయతనిఁ హర్షంబునం ధర్మనం
దనుఁ డీక్షించి సమీపవర్తి యగువా తిప్రోష్ఠవుం బిల్చి యీ
యనఘుం డాద్రుపదప్రియుం డితని కర్ఘ్యం బిచ్చి పూజింపు మ
న్న నతం డా సని పూజ చేసె మిగులఁ భక్తి బ్రవర్తింపుచున్. 223

వ. అట్లు పూజితుం డై సుఖాసీనుం డైయున్నద్రుపదపురోహితుఁ జూచి యుధిష్ఠిరుం డి ట్లనియె. 224

క. మ మ్మెఱిఁగి యేమి సేసెదు, నమ్మనుజేశ్వరుఁడు మత్స్యయంత్ర మ్మేయన్
సమ్మతి సుత నిచ్చెన నని, సా మ్మయ్యెను మాకు చాన సుమతి యిఁ కేలో.

క. కులగోత్రంబు లెఱింగెదు, తలఁ పేటికిఁ బుట్టె ద్రుపద ఫణీంద్రునకున్
ఫల మేమి దాన నింతయు, దెలియఁడు పో తనదుప్రతిన తె న్నెఱుఁగఁ డొకో.

వ. అని మఱియును. 227

ఆ. కులము గుణము లేని బలహీనుఁ డకృతాస్త్రుఁ, డట్టివిల్లు దివిచి యంత్రి మేయఁ
గలఁడె యెఱుఁడు నరుఁడు గాన మీరాజు స, ఫలమనోరథుండు తెలియ నేల.

వ. అనిన విని పురోహితుం డరిగి ద్రుపదున కెఱిఁగించిన నతండును. 229

సీ. పలువిధంబులరథం బుల నిచ్చి తనసుతుఁ, బాండవులం దేర ం బంచుటయును
వారు రాజోచిత భూరిరత్నరథంబు, లెక్కి ద్రుపదునింటి కేగుదెంచి

* జతుసంస్థ్యాయము = లక్కయిల్లు.

*కానుక ల్పట్టిన కలవస్తువులలోన, సాంగ్రామికంబులు సంతరించి
చదురునఁ దమజాతి కొదవునాసములు, నాసీను లైరి విలాస మొప్పఁ
తే. గప్పడంబులుఁ గోలలుఁ గడవసములుఁ, గలుగువారిని ద్రుపదుండు గాంచి వారి
రాజలక్షణముల నెంచి రాజపుత్త్రులనుచుఁ గడు సంతసించుచు ననియె నిట్లు.
చ. నరవరులార మీరు సుగుణప్రధితప్రబలప్రభావు లు
త్తరులరు మీప్రవర్తనవిధం బరయ న్మరి సందియం బగుఁ
ధరణిసుపర్వులట్లు వసుధం దిరుగాడెడు దేవముఖ్యులో
నరపతినంశజాతులరొ నాకు నెఱుంగ వచింపుఁడీ దయఁ. 231
ఆ. నిజము వలుకరయ్య ద్విజకులోత్తములార, మీరు కృష్ణకొఱకుఁ గోరి యిట్లు
ధరణిఁ బొడమినట్టిదైవతంబుల యేమొ, విని వివాహకరణమును బొనర్తు.232
క. నాభాగధేయ మెంతయు, శోభనహా మయ్యె నిపుడు చూడం జూడం
బ్రాభవ మెచ్చెను మీరు మహాభాగులు నాదుభావ మలరింపుఁ డిటఁ. 233
మ అని ప్రార్థించిన ధర్మరాజు కరుణాయత్తైకచిత్తంబునఁ
జననాథాగ్రణి వైమనస్యమునకుం జర్చింప నీ కింతయేఁ
బని లే దేటికిఁ దాఁప కీ ప్రియుల మాపాండుక్షమాజానికి
న్నెనరుం మూర్ఛమునట్టిపుత్త్రుల మిట నిక్కంబు వాక్రుచ్చితిఁ. 234
ఆ. ఏ యుధిష్ఠిరుండ నితఁడు భీముఁ డితఁడు, నరుఁడు వీరు కవలు నగరిలోని
కరిగినట్టిపిల్లి యగును గుంతీదేవి, యనుచుఁ ద మ్మెఱుంగ నానతిచ్చె. 235
క. మాకుం గురుఁడవు నీ విఁక, నీ కల్లుర మైతి మే మనిఁద్యచరిత్రా
నీకోరిక సిద్ధించెను, బోకార్పుము చింత లెల్లఁ బూర్ణప్రజ్ఞ. 236
న. అని తెలియం జెప్పుటయు. 237
చ.‡ద్రుపదుఁడు హృష్టబాష్పములు దొప్పలుదోరలు రాలఁ గౌతుక
వ్యపగతసంజ్ఞుఁడై తగి రభంతన తెప్పిలి వారిఁ గౌగిటం
గృహగతియించి గాఢదిక మెచ్చఁగ నిట్టటు మాటలాడుచుఁ
దపనునిదిక్కు మొక్కుచును దట్టుచు చేతులు నెట్టకేలకుఁ. 238
వ. నాభాగ్యవశంబునంజేసి లక్కయింటఁ జిచ్చునం జొచ్చి వచ్చినమిమ్ముఁ జూడఁ
గంటిఁ గృతార్థుఁడ నైతి నని సంతసించి కుంతికి నమస్కరించి వచ్చి సర్వవృత్తాం

* కలవస్తువులు = ఉన్నవస్తువులు. సాంగ్రామికంబులు = యుద్ధసంబంధమైనవి. సంతరించి = సంగ్రహించి. కప్పడంబులు = చినిఁగినవస్త్రములు. కోలలు = దండములు. కడవసములు = తోళ్లు.
‡ అత్యంతసంతోషముసం దిట్లు పిచ్చిచేష్టలు చేయుట స్వభావసిద్ధము.

తఁబును విని వారి నాదరించి బంధుజనసమక్షంబున నిట్లనియె. 239

క. శుభలగ్నంబున నర్జునుఁ, డభినవమన్మథుఁడు దా స్వయంవరలబ్ధ
శుభచరితఁ ద్రౌపది సతి,విభవంబునఁ బెండ్లియాడు ♦ విధివిహితముగ్గ. 240

వ. అనుడు ధర్మరా జేను బెండ్లియాడినవెనుక భీమసేనుండు నవల నర్జునుండు నంత నకులసహదేవులునుం బెండ్లియాడ వలయుం గాని తొలుత నర్జునుం డెట్లు పెండ్లి యాడు ననిన ద్రుపదుండును. 241

క.*ఇది లెస్స ధర్మమార్గం, బది పోకడపెట్టవలయు ♦ నన నాదుహృ
న్ముదముఁ నీవ గ్రహింపుము, సదయులు మీ రెవ్వ రైన ♦ సమ్మత మగుటఁ. 242

వ. అనిన నతం డల్లుని నే నొక్కరుండ కాదిక్కన్య మే మేవురముం బెండ్లియాడుము మిది మాపరదేవతానియోగం బలంఘ్యం బనిన నివ్వెఱంపడి ద్రుపదుండు నెండియును. 243

చ. ఒకనికి నెందఱేని సతు ♦ లుండుట గల్గును శాస్త్రవృష్ట మీ
నొక తెఱుఁ బెక్కు రైనసతు ♦ లుండుట గల్గదు నీవు లోకజ్ఞై
దికవరధర్మగూఢుఁడవు ♦ దీన నధర్మము నేఁత పాడియే
సకల మెఱింగియు స్మృతి వి♦ చారము సేయుము లోక మెప్పఁగ్గ. 244

వ. ఇది యశోభితపూర్వంబు దీని మనమందఱమును గలసి నేఁ డెల్లి విచారించి నిర్ణయింత మనుసంతలోన. 245

—●●◆ ద్రుపదునికడకు వ్యాసమహాముని వచ్చుట. ◆●●—

మ. తతమధ్యంది తీక్ష్ణభానుకిరణం♦తప్తోష్ణకాలార్ధగో
న్నతసంతాపనివారకం బగుచుఁ గా♦నం బొల్చుకాలార్ద్ర మో
ప్రతిభం జెందెను నాఁగ సంశయసరి♦శ్రాంతాత్ములన్ వ్యాధి దే
ర్చుచమి న్వచ్చెను బాదరాయణుఁడు సం♦శుద్ధాత్ముఁ డవ్యోటికిన్. 246

వ. ఇట్లు వచ్చిన సమ్మునికి నెల్లరునుం బ్రత్యుత్థానాభివందనాదు లొనరించి సుఖాస నాసీనుం జేసి యుష్మప్ప డుపాంచాలుండు కృతాంజలి యై యిట్లనియె. 247

చ. తననుఁడి యెల్లలోకముల ♦ ధర్మపు శాస్త్రము నట్టిసూక్ష్మసం
దనుఁ డిరఁ డిప్పు డాయొమరి♦ంగం దమ కేవురుఁ బెండ్లియాడఁగాఁ
జనుఁ గను నెందునే నొకత♦సాధ్వికిఁ బెక్కురుభ ర్తృ లుండుటల్
గన మిది శాస్త్రమూఢ్యమటు ♦ గన్పడు మీ రిది తీర్చి చూడఁ. 248

వ. అనినం గృష్ణద్వైపాయనుం డిందు మీమీయభిప్రాయంబు లెఱుంగ నభిలషించుచున్న వాఁడం జెప్పఁ డగిన ద్రుపదుండు నెండియు. 249

* పోకడపెట్టనాలయు నన్న—పోఁగొట్టు మని నేను జెప్పను.

తే. ఇది యధర్మము లోకమం ♦ దెవ్వ రాచరించినది గాదు శాస్త్రమం ♦ దెంచి యున్న
యదియుఁ గాదు విరుద్ధ మం ♦చంతరాత్మ, నెంచుచుంటి నే నిటు సంశ్ర♦యించుచుంటి.

వ. ధృష్టద్యుమ్నుం డి ట్లనియె. 251

తే. అన్న తమ్మునిభార్యను ♦ సంటు టరయ, సత్ప్రవర్తిను మన రాదు ♦ జగతి ధర్మ
సూక్ష్మగతి యెట్లగునొ కాని♦చూడఁ గృష్ణ, యైనఁగురిభార్య కాఁ గూడ♦దని తలంతు.

చ. అవుడు ధర్మజుం డనియె ♦ నాద్య మదుక్త మధర్మ మై విసం
దనరునె తొల్లిటం జటిల ♦ నాఁబడుగౌతమి కోరి యేమ్యర్థ
మునులను బెండ్లియాడె నటు ♦ పొందఁ బ్రచేతసులం బందుండ్రను
న్మ్మనిసుత వార్క్షి యగ్ర్యసతి య♦పూర్వము గాదు పురాణ మిట్లగున్. 253

వ. ఇదియునుం గాక. 254

ఆ. ధరణి గురులవాక్యా- ♦ ధర్మశాస్త్రము గాదె, గురుల కెల్ల నేటి♦గురువు తల్లి
తల్లి యనినమాట ♦ దాట నోపము దీని, భిక్షు వోలె ననుభ♦వింపుఁ డనియె. 255

వ. అది యట్టిద కావున నే నిది పరమధర్మం బని తలఁచియున్నవాఁడ నినఁ గుంతి
యి ట్లనియె. 256

క. కనుఁగొని ధర్మంపుఁదెఱం,గునఁ జెప్పె యుధిష్ఠిరుండు ♦ గురుమతి నటు లౌ
నన్నృతముగ నాకు భయ మగు, ఘన మై నే దానియుండి ♦ కడవర్ నలఁదే. 257

వ. అనిన వ్యాసభట్టారికుండు ద్రుపదుం జూచి యి ట్లనియె. 258

తే. ఎది సనాతనధర్మ మె♦య్యది హితంబొ, దానినే కాని పలుకఁ డీ♦ధర్మతనయుఁ
డితఁడు నీయమ వలికిన♦యిట్టిపలుకు, లెన్నఁడు నసత్యమును బొంద ♦ విది నిజంబు.

వ. రాజా దీ వీనికిం గలసందియంబుఁ దీర్చెద నిమ్మని యెల్లరు నంద నిరీక్షించు
చుండఁ డని నియమించి ద్రుపదునితో లేచి యొండొక్కచోటికిం బోయి నీకుఁ దాతు
పూర్వజన్మవృత్తాంతంబు వినుమని యి ట్లనియె. 260

వేదవ్యాసుఁడు పంచేంద్రోపాఖ్యానము చెప్పుట.

సీ. ఇందర్నిసేన యనంగ ♦ నెనఁగెసతి తొల్లి, మూర్ధన్యుఁ డనుమానిఁ♦బగువ యగుచు
ఘనకర్మవశమునఁ ♦ బుంభర్తృ కుష్ఠియో,గావృతుం డై వికృ♦తాంగుఁ డైన
నేవగింపక వాని♦యెంగిలిఁ గుడుచుచు, సేవించు చుండిన ♦ జీవితేశుఁ
డలరి నీకిష్ట మే ♦ మడుగు మిచ్చెద నన, నామె యి ట్లను నాకుఁ ♦ గామభోగ

తే. తృప్తి దీఱదు నీ వేను♦తీరు లగుచు, సుందరాకృతి ననుఁ బొందఁ ♦ జూడు మనుచు
నతఁడు దనతపశ్శక్తి న ♦ ట్లగుచుఁ బెద్ద,తడవు రమియించె దానితో♦ దనివి గలుగ.

వ. అంత మహాద్దల్యుండు నత్యంతవైరాగ్యమ్ముసం జేసి యమ్మించుబోడిం బరిత్యజించి మహోగ్రతపోవ్రతంబుఁ బూని తపింపం బోయె నంత. 262

సీ. ఇంద్రసేనయు భోగతృప్తి గాసమిఁ గుంది, పరమేశ్వరుని లోన భక్తి నిలిపి
నిత్యసత్యవ్రత నిష్ఠాగరిష్ఠ మై, జీవితేశ్వరుఁ గోరి చేసెఁ దపము
ప్రత్యక్ష మగుసేసుఁ బతిదాన మి మ్మని, యేనుమాఱులు గోర నీశ్వరుండు
కాంతరో నీకు జన్మాంతరంబునయందు, నగుచురు పతు లేగు రధికబలులు
తే. వారు దేవాగశేభవ్రులు నీకోరికలను, నీరుపం జాలువారును భూరితేజు
లనుచు నాతి యిచ్చిసి వజ్రముఖియు, నబ్బుపం బంది హరుసము ననియె నిట్లు. 263
క. సతి కేవురు పతు లగు టది, కతలం చెట లే దె కైసఁ గలిగెను గానం
బతిభక్తియు ధర్మమునుం, గతి దప్పనియట్లు నాకుఁ గరుణింపఁ గదే. 642
వ. అనిన నట్ల యగుం గాత మని వాం బాసంగి హరుం డేపు పోయి సుగంగతీరంబున నున్నపుండరుం దోడితె మ్మని చెప్పు జెప్పిన నప్పడఁతి మృదుపదం బ్రయత్నాబు చేసి యలఁ జని వాని నన్వేషించుచుండె నంత నై మిశారణ్యంబున. 265
మ. శమనుం డుగ్రతరదీక్షితుం డయి మహాశాంతిం బ్రజాకోటిఁ జం
పమి నీమర్త్య లమర్త్య లైనఁ గని సైఁపఁ లేక దేవత్లు దా
రమరజ్యేష్ఠునిపాలి కేగి మొఱ సేయంగా నతం డయ్యువం
తము నాలించి మఖాంతమందు యముఁడే తిత్కాల్యముం దీర్చెడున్. 266
క. యమవాయువాసవాశ్విను,లమహాంశములఁ భరాత్రలంబునఁ బురుషో
త్తము లేపు రై పరిగ్రహి, శమియింపఁ నెసర్తు రడలఁ జన దీకి మిాఱన్. 267
వ. అనిన నూఱుపిల్లి వా రెల్లరును యమసత్రసదనంబునకుం జని రప్పు డింద్రుండు మందాకినీసమీపంబున మాదగమంబు సేయుచుండి జలమధ్యంబున నిజాశ్రమబిందు సాతంబునం గాంచుకమలంబులం బుట్టించుచు నేప్పుచున్నవాలాయని యెనయింద్ర సేనం జూచి సమీపించి నివ్వెఱంపడి నీ వెవ్వరిదాన వేల యేడ్చెద వే నిందుండ నిన్నుఁ గామించితి ననిన సమ్మించుబోడి వాని కిట్లనియె. 268
క. నామొఱ్ఱ వినుము నన్నుం, గామించి భరించుబుద్ధి గలదేని సుధీ
శా! మా తాడక నాతో, రా మతి సేయుము యనఁ సుధిప్రభుఁ డంతన్. 269
వ. వల్లె యని దానిపాణింపం జనువాఁడు ముందఱ సుందరగిరిరాడకాందరముఖంబునం దరుణీమణితోఁ బాచిక లాడునొక్కతెరుణుం గని కనలుచు. 270
మ. త్రిజగన్నాథుఁడ నేను సర్వమును నా దీవ్యత్ప్రభావంబుఁ
వృజినంబుం బెడఁబాసి భాసిలెదు దే వేంద్రుండ న న్గాన కీ

ధరజతాద్రీంద్రిముసందు గద్దెపయి గ♦ర్వం బంది మోరీ యనఁ
గజచర్మాంబరుఁ డట్లు సాఁచి కనియెం ♦ గన్నెఱ్ఱ గా సంతటఁ. 271

సీ.* తెగకంటిచూపుఁ ♦ దెరలంగఁ బఱనింద్రుఁ, దెగి కన్యచేఁ బట్టి ♦ తేరఁ బంచి
హరుఁ డను నోరి యీ♦గిరిగహ్వరము తెర్చి, చొరి రమ్ము నా హరి ♦ చొచ్చి యందుఁ
దనచూపు గలకాంతి♦ఘనుల నల్వురఁ గాంచి, నివ్వెఱపడియున్న ♦ నవ్వి భవుఁడు
వీరు నీకోయము♦వానె పో నినుఁబోలె, గర్వింప నీగుహఁ ♦ గట్టినాఁడ

తే. వీర్యగస్వలు మీ రెల్ల ♦ వెడలి మనుజ, యోనిఁ బుట్టి సపత్నులఁ ♦ బూని చంపి
రండు మీ కేవురకు నిది♦రమణి యగుత, మనుచుఁ బంచెను దేవకా♦ర్యంబుపొంకు.

వ. అని శపించిన విశ్వభుక్కు భూతధాముఁడు శిబి శాంతి తేజస్వి యనునయ్యేవు రిందుఁబిలును మేము ధర్మానిలశక్రాశ్వినుల ప్రేజంబు లనధరించి భూతలంబునం బుట్టెద మ ట్లనుగ్రహింపు మనిన నతం డట్లపుం గాత మని పలికి తాను వారలం గూడి పురాణపూరుషుం డనంతుం డజరుం డగునారాయణుని కడకుం బోయె నతండును వారి నందఱ నట్లుగా నిర్దేశించి తనశిరంబునుండి సితాసితరంబు లగురెండు కేశంబులఁ దీసి యిచ్చె వానివలన రోహిణీదేవకులకు రామకృష్ణులనం బుట్టి రింత నిద్రులును యుధిష్ఠిరభీమార్జుననకులసహదేవు లనం బుట్టిరి శ్రీదేవి యయిననాలాయని యాజ్ఞసేని యై నీయజ్ఞవేదియందు వారి భార్య యై తనమేనివాసన కోసిసుదూరంబు వ్యాపింపం బుట్టె నిదె పూర్వదివ్య దేహంబులతో నున్నవీరిం జూడు మని దివ్యర్షిపల్లజుండు దివ్యదృష్టి నొసంగిన ద్రుపదుండును. 273

ఉ. భూషణభూషితాంగములు ♦ భూరితరోన్నతదివ్యదేహముల్
రోషపరీవృతేక్షణము♦లుం గలవేల్పుల నేవురఁ ♦ బ్రమా
వేషముఁ దాల్చి వారికడ ♦ వెల్లుసతిం గని విస్మయంబు సం
తోషము సంభ్రమంబు గొని ♦ త్రుళ్లి పడెఁ ♦ మునిపాదపీఠికన్. 274

వ. కృష్ణద్వైపాయనుండును వాని లేవ నెత్తి కూరుచుండఁ బెట్టి పాంచాలా యిది యిట్టిద కానఁ బొంచాలిం బొండవేయుల కిచ్చి పాణిగ్రహణంబు సేయింపు మిది దైవాధిష్ఠితం బని చెప్పి యొప్పించి వానితో నెప్పటిచోటికి వచ్చి ధర్మజున కిట్లనియె. 275

ఉ. పుణ్యదినము నేఁడు ♦ పూర్ణచంద్రుఁడు పౌష్య
యోగయుక్తుఁ డయ్యె ♦ నుచితవిధుల

---

* తెరలంగఁబఱు=కలఁగఁబఱు. తెర్చు=తెరవఁజేయు.

యాజ్ఞసేనిఁ బెండ్లి ♦ యగుఁడు మీ రేపుకుఁ
గ్రమ మెసంగఁ గౌతు♦కము పొసంగ. 276

వ. అంతఁ బాంచాలాధీశ్వరుండును గరం బనురాగంబునఁ బురిం బలంకరింపం జాటు టయును. 277

ద్రౌపదీవివాహమహోత్సవము.

సీ.*అంతరాంతరముల ♦ నారాజమార్గంబు, నలువుగా సమ్మార్జి♦నంబు సేసి
సలుకెలంకులయందుఁ ♦ జలువ లీనఁగఁ జాలు,పన్నీటఁ గలయంపి ♦ పరఁగఁ జల్లి
యాచతుష్పథముల ♦ నరుఁగులు కస్తూరి, సిస్తుగా గోముఖ♦శ్రీ నెనర్చి
కనులపండువు గాఁగఁ ♦ గనఁబడఁగాఁ బండు,ముత్యాలపోఁపుల ♦ ముగ్గు వెట్టి
తే.‡మేలురత్నాలతోరణా ♦ లోలిఁ గట్టి, పట్టపవలుగ రే యెల్ల ♦ నట్టి మాఅ
నన్ని దిక్కుల యంత్రదీ♦పాళిఁ గట్టి, పురముఁ గైసేసి రెల్లెడ ♦ ముదము గదుర. 278

తే. పల్లకీ లందలంబులు ♦ భద్రకరులు, తేరు లశ్వంబు లుష్ట్రములు ♦ వీరభటులు
దారులఁ జందడింపఁగఁ ♦ దేరిపురము, పట్టఁ బగ్గము లేకుండఁ ♦ బరిఁగె నపుడు.

వ. పదంపడి ముదంపడి ద్రుపదవసుంధరాధురంధరుండు హితపురోహితమంత్రిసామంతా దులమంతసంబుసఁ దోరణస్తంభాయమానశాతకుంభరంభాకుంభినీరుహసంభృతంబును నిఖలమణిగణఖచితకనకకలశాదివ్యప్రభాభాసమానంబును బాణిపీడనక్రియారంభసం భారసంభ్రమత్పురోహితప్రముఖసకలజనకలకలరవాలంకృతంబును నగునొక్కరమణీ యభద్రోదవసితాభ్యంతరంబుసఁ మాణిక్యకలితస్వర్ణపరిణయమంటపంబున నుచితవస్తు పరికరపరిపూర్ణంబు గావించి పుంభానుపుంఖగంభమృదంగభేరీపటహకాహళిక్కాద్య ఖలతూర్యనిక్వాణంబులు రాణ లెసంగఁ గల్పితానల్పసంతోషకలితరాజలోకంబుల కోలాహలంబులు పొసంగ నభూవరులకు మంగళాభిషేకంబు లొనరించి భూసురా శీర్వాదనాదంబుతో రోదసీసుహారంబు నిండ సాలంకృతు లగువారి మణిగణఖచితకా తుకపీఠికాతలంబున నాసీనులం జేసి బ్రహ్మసదృశుం డగుధౌమ్యుండు పురోహితుండై పుణ్యాహవాచనాదిసంస్కారప్రముఖవిధ్యుక్తక్రమక్రియాప్రయోగంబు సలుపు చుండ శుభముహూర్తంబునం గ్రమక్రమంబున యథావిభవవిస్తంబుగా నర్చించి మధు పర్కంబొసంగి పితృదేవతాప్రీతికరంబుగా ధారవోసి సాలంకృత కన్యాదానంబు చేయు టయును బాండవేయులు ననుక్రమంబుగాఁ ద్రౌపదీపాణిగ్రహణం బొనరించి రనంతరంబ.

తే. వరులు పాణిగ్రహణవిధి♦జరపునపుడు, మరుఁడు మున్నేయ గోఁ దూతి♦సరఁగుచున్న
ములుకు లెల్లను వెలికి రా♦దలలు సూపె, ననఁగఁ బులకాంకురంబులు♦దనరెఁ జెలికి.

* గోముఖము = అలుకుట. ‡ దినయంత్రదీపములు పూర్వకాలమునందు నుండె నని తేలుచున్నది.

క. తెరచీర లెత్త నైదువ, లిరువురు మోములను జూచి ♦ రింపుగఁ దలఁబ్రాల్
శిరముల నిడికొని రంతట, వరు లామెకుఁ దాలి బొట్లు ♦ వగఁ గట్టి రొగిన్. 282

క. సతిపతు లప్పుడు దగ నా,హుతులన్ వేల్చి రరుణార్చి♦హుతభుజ్ముఖమం
దతులితపలాశశాఖా,తతులన్ దధిలాజలన్ ఘృ♦తంబున నంతన్. 283

క. జారూపతులకు బంధువు, లాయూదేశాధినాథు ♦ లధికాంబరభూ
షామోషాదికవస్తువు, లాయూపేళ్లఁ జదివించి ♦ రటఁ గిట్నముగన్. 284

క. కృతదాస లైనపాండు,క్షితినాథాత్మజుల కనిచెఁ ♦ గృష్ణుండు మహో
న్నతమణిమయభూషాతతు, లతులితవస్త్రాశ్వముఖము ♦ లగువస్తువులన్. 285

వ. ఇట్లు గుహ్యోక్తక్రమంబున వేఱువేఱ నేవురకు వివాహంబులు నిర్వర్తించి పాంచాలుం డల్లురకుం గూఁతునకు ననేకమణిభూషణంబులును జీనిచీనాంబరంబులును బురిమ్ములు వాహనమ్ములు రథమ్ములు లోనగునానావిధవస్తుసముదయంబరణంబుగా నిచ్చి భూసురోదులకు సంపూర్ణదక్షిణ లొసంగి పాండవసంబంధంబునంజేసి భయంబు దక్కి సంతోషార్ణవంబునం దేలుచుండె నప్పుడు. 286

చ. కొడుకులుఁ గోడలుం దన కఁకుంఠితభక్తిని ♦ మ్రొక్కినం గడుం
గడుముద మంది కంతి చిగి♦కోఁగిట నెల్లర ♦ గుచ్చి యెత్తి నా
కొడుకులు శత్రులం గెలిచి ♦ కోడలితోఁ గురుజాంగలంబునన్
గడుకొని పట్టభద్రు లయి ♦ కౌతుక మందుచు నుండు గావృతన్. 287

వ. అని కోడలిదిక్కు మొగంబై. 288

ఉ. పూవులఁ దావిపోలె నిజ♦పూరుషపంచకమందు భక్తిమై
నీవు మెలంగుచున్ విడక ♦ నిచ్చలు మచ్చిక మీఱ రాజసూ
యావభృథాతిపూతతను♦వై ఘనవైభవ మంది పొందుగన్
భావనమూర్తులన్ సుతులఁ ♦ బల్వురఁ గాంచి తలిర్చు మమ్మరో. 289

తే. అఖలభూమండలాధిపుఁ ♦ డైనమగని,తోడ రాజ్యాభిషేక మీ ♦ వాడి వాజి
మేధమున ధర్మపత్నివై ♦ సాధుజనులఁ, బ్రోచుచు సుఖంపు నూఁయేండ్లు♦రాచకేవ. 290

వ. అని మఱియు ననేకవిధంబుల నాశీర్వదించె నంత. 291

మత్తకోకిలము.*అల్లనం జగ మేలుపాండవ ♦ లల్లుఁ డై తనయింటిలో
నల్లటంబుగ నుంటఁజేసి మ♦హీశ్వరుం డగుసోమకుం
డల్లభూపతికోట్ల కైన సు♦రేశ్వరాదుల కైనఁ దా
నెల్లఁబోవక రాజ్యవైభవ ♦ మెప్ప నెం పెసఁగెం గడున్. 292

* సోమకుండు = సోమకి యని కొన్నిప్రతులయం దున్నది.

ఆ.*ఇట్లు పాండవేయు ♦ లెంతయు ముదమున, వెలఁదిమిన్న ఁ గృష్ణఁ ♦ బెండ్లియాడి
శ్వశురగృహమునంద ♦ విశదవైభవమున, మెలఁగుచుండి రెల్ల ♦ రెలమి నొంది.

వ. అనిన విని నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు సెప్పు మని సూతు నడుగు టయును. 294

ఆశ్వాసాంతము.

మ. ననుసృష్టించిన బ్రహ్మ కైనఁ దలఁకక ♦ నల్కంతయు న్నెమ్మన
మ్మున నాచేసినకర్మలోపమున శే♦ష్పుఁ జంకుదుం గాని స
న్మునిలోకస్తుత నీవు తద్గతులకు ♦ న్మూలంబ వౌట స్భయం
బున భక్తి భజియింతు నిన్ను సతతం♦బు న్నన్న రక్షింపవే.

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీ కృష్ణభారతంబునం
దాదిపర్వంబున నవమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.



* విశదము = స్పష్టమైనది.

శ్రీ బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

ఆదిపర్వము—దశమాశ్వాసము.

విదురాగమనపర్వము.



పారాశర్యవచో
వ్యాపకవాఙ్భారతేతిహాసస్తుతి ని
ర్వ్యాపాదనాదికేష్ట
వ్యాపారసమేత మోక వాచాతీతా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు మహావైభవంబున వైవా
హితు లయినపాండవేయు లాస్రుపదునింట నున్నసమయంబున కోశాధీశ్వరు
లెల్లరు నాప్త లగుచారులవలన సవ్యవృత్తాంతం బంతయు నెఱింగి పరమాశ్చర్య
భరితాంతరంగు లై. 2

మ.* విలుమోపెట్టి విసారయంత్రిముఁ దెగఁ ♦ వేయంగఁ బూంచాలినిఁ
లలిఁ జేపట్టినవాఁడు పార్థుఁ డఁట కేలఁ వృషముం బూని రా
మ్రులు నోషించినవాఁడు భీముఁ డఁట మేల్ ♦ సూపఁ జైడిం బొండుపు
త్రులు లాక్షాగృహమందుఁ జచ్చి రన నై ♦ భోగీంద్రోడ నిట్లూప్పటఁ. 3

ఉ. శీచిచ్చునఁ దెగ్గిన నేయుటకుఁ ♦ జేసినచేఁతలు మెచ్చెఁ జీఁకురా
జిచ్చ నతండు పుత్రునకు ♦ హెచ్చినక్రూరుఁ డెఱింగి యింతయుఁ
నొచ్చుకొనంగఁ బోక కృపణుం డన నైనసదీసుతుండునుఁ
నిచ్చలు నింద కర్హు లని ♦ నీతివిదుల్ తెలపోయు కుందుఁ జే. 4

పాండవులు బ్రదికియుండిరని విని కౌరవులు చింతింపుట.

వ. అని ప్రశేంసించుకొనుచు నిండ్లకుం జని రంత దుర్యోధనుండును విమనస్కుం డై
కర్ణాశ్వత్థామశకునికృపాదులతో మరలి వచ్చుచుం బొండవులు బ్రదికియుండిరనుట

---

* విసారయంత్రము = మత్స్యయంత్రము.

ఫీ చీఁకురాజు = గ్రుడ్డిరాజు, ధృతరాష్ట్రుఁడు. నొచ్చుకొను = పశ్చాత్తాపపడు.

కత్యంతదుఃఖంబు నొంది కుందుచుఁ బురోచను నిందించుచు హస్తినాపురంబుఁ
జేరి నంత విదురుండును బాండవులద్రౌపదీకళ్యాణాభ్యుదయంబు విని కరంబు
సంతసించుచు ధృతరాష్ట్రునికడకుం జని. 5

చ.*కురుకులనాథ నీసుతులు ♦ కోరిక లీరిక లెత్త నిత్తఱిఁ
గగ మభివృద్ధి నొంది కుతు♦కంబున నుండిరి నాఁగ నంబికా
వరసుతుఁ డుత్సుకుం డగుచు ♦ వారిజలోచన కృష్ణ దా స్వయం
వరమున నాత్మనందనుని ♦ వాసి వరించె నటంచు నెంచుచున్. 6

క. మేలిమిబంగరుసామ్మ, ల్వేలకు వే లెట్టి లోక♦విఖ్యాతయశుం
డై లలిఁ జనుపతితోఁ బొం, చాలిం దోలెమ్మి నాదు♦సముఖమ్మునకున్. 7

వ. అని యాజ్ఞాపించిన విదురుండు వెండియు. 8

చ. సుతులు సుయోధనాదు లని ♦ చూచుచు నుంటివయేమొ కాము స
న్నుతమతు లైనపాండవు ల♦నూనమహత్వముతోఁ స్వయంవర
క్షితిఁ బొలుపొంది సర్వజన♦సేవితు లై ద్రుపదాత్మజాసమ
న్వితు లయి చూడ నెప్పి రిని ♦ వింటి సరేశ్వర నేఁడు వేడుకన్. 9

వ. అని చెప్పిన నతం డంతరంగంబున సంతాపించుచు నతని కిట్లనియె. 10

ఆ. నాదుపుత్త్రు లెట్లొ ♦ నాదుతమ్ముని పుత్త్రు, లట్ల నాకు బుద్ధి ♦ యగును గానఁ
బలికినాఁడ నిట్లు ♦ తెలియక కా దని, మతీయు నిట్టు లనియె ♦ మాసిధనుఁడు. 11

క. †చచ్చినకొడుకులు వెండియు, వచ్చెద రని ద్రుపదునింట ♦ వైభవ మెసఁగన్
విచ్చలవిడి మెలఁగెద రని, ముచ్చట వినసంతి సయ్యె ♦ ముద మెదఁ బొదలన్. 12

క. అనుచును సంభాషించెడు, జనపతిఁ గని విదురుఁ డనియె ♦ సతతము నీ కో
జనవర యిట్లు సమత్వము, పొనరుచు నుండంగ వలయుఁ ♦ బుత్త్రులయందున్. 13

వ. అని చెప్పి చనియె నంతఁ గర్ణదుర్యోధనాదు లతనిపాలికిం జని యిట్లనిరి. 14

—●●◆ కర్ణదుర్యోధనులు ధృతరాష్ట్రునితో నాలోచించుట. ◆●●—

మ.‡ఎడ లే కెప్పుడు నీకడ న్విదురుఁ డెం♦తే పట్టి పాలార్చుచుం
డుఁడు నే మేమియుఁ జెప్పకొంట కద నెం♦దుం గామిఁ జింతింతు మా
తఁడు దాయాదులపక్షపాతి యని చి♦త్తంబందు గుర్తించియున్
నుడులే మంత్రము లంచు వానిచెలిమిన్ ♦ మా కైతయు న్వింతగన్. 15

క.§అద నిది సపత్ను లెంతయుఁ, బాదలిరి తత్తద్విధాన♦ముల నెల్లఁ దగన్
మది నెంచి చేయఁగాఁ దగు, నిది తెలుపఁగ వచ్చినార ♦ మిభపురనాథా. 16

---

* వాసి=ప్రసిద్ధి. † ముచ్చట=పృత్తాంతము. ‡ ఎడలేకు=కూడఁబెట్టు. § పొసఁగు=వర్ధిల్లు.

వ. అనిన ధృతరాష్ట్రుండును. 17

మ. ఇది యే నెల్ల నెఱింగి యే ట్లనుచు లో ♦ నెంతుఁ ముఖప్రీతి గా
విదురుం బల్కుఁడు గాని కూర్చి పలుకఁ ♦ వే యేల నాచిత్త మె
ప్పదమందు న్మనదాయలం గలఁచి వా♦పం జూపుమార్గంబునం
దొదవుం దీని కుపాయ మెద్ది తెలుపుం♦డో మీరు తెల్లంబుగఁ. 18

వ. అనిన దుర్యోధనుం డిట్లనియె. 19

సీ. పాండవుల్ పాంచాలుఁ♦ బట్టియున్నఁ యదు,వృష్ణిముఖ్యులు వారి ♦ కిష్టు లగుదు
రది గాన వారల ♦ కినోన్యవైర మె,క్కించుచుఁ బొరలు పు♦ట్టించియొండె
తెగువఁ గొంతేయమా♦త్రదేయుల కొండొండ, భేదంబు మిగులఁ గ♦ల్పించియొండె
సతికిఁ బతులయందుఁ ♦ బతులకు సతియందుఁ, దెగనిద్వేషమును సం♦ధించియొండె

తే. పొంచి భీమసేనుని వధ♦యించి యొండె
ద్రుపదపురమున నెడలించి ♦ దుర్బలులుగ
సలిపి వారి జయింత మిం ♦ దలరు నెద్ది
దాని నెనరించునది యనఁ ♦ దవసనుతుఁడు. 20

చ. వ్యసనవశంబునం గలుగు♦వ్యగ్రతఁ బల్కితి వడ్డుకోలుగా
నసదృశ లమ్మహీపతుల ♦ కన్నటు భేదము వెట్టఁ బోలునే
నిసువులె వారు సోదరు ల♦నిం గలహింతురె వింత వుట్టునే
పస చెడి యాజ్ఞసేని పెడఁ♦బాయునె భర్తల నీకృతంబునఁ. 21

మ. ధనధాన్యంబుల కాదు రాజ్య మిడినం ♦ దా నొండవేయానుర
క్తిని బొంచాలుఁడు వీడఁ డెట్టికపటో♦క్తిఁ వారి భేదింప లే
మనిలపోద్భవు నేమి చేసె జడివే ♦ ట్లాయన్నియుం దొల్లిట
న్వీను మెల్ల న్వితి విక్రమం బొకఁడు గా♦వింపంగ మే లెన్నఁగఁ. 22

చ. భరితుఁడు పిక్రిమంబున ♦పారధరాతలమెల్ల నేలె నా
సురపతి విక్రమంబునన ♦ సూవె జయించె జగత్త్రయంబు భూ
వరు లగువారు విక్రమ మ♦వారిగ మెత్తురు నుత్తమంబు నా
నరవర విక్రమంబును బొ♦సర్చి మనోరథసిద్ధి నొందుమా. 23

వ. ఇందు దండం బొక్కండ తెక్క తెక్కినసామదానభేదంబులు కార్యసాధకంబులు
గావు గావునఁ బొండవేయులు ధనధాన్యవస్తువాహనసేనానివహంబులు మిక్కు
టంబై వారు వే రూని పాముకొనకమునుపే వారిపై దాడి వెడలి నుక్కడంచు
టయె మనకుఁ గర్తవ్యము దీనికి మీ రనుమతింపుఁడు దీనం జేసి మనకు రాజ్యం

బంతయుం దక్కు నని కర్ణునివచనంబు లాకర్ణించి ధృతరాష్ట్రుం డిది లెస్స యయిన బుద్ధిమంతు లగుకురువృద్ధుల విచారించి చేయుదు మని భీష్మద్రోణకృప విదురుల రావించి కార్యం బెఱింగించి మీ రేమి చెప్పెద రనిన భీష్ముం డిట్లనియె.

భీష్మద్రోణులు దుర్యోధనాదులకు బుద్ధిచెప్పుట.

సీ. విక్రమక్రమమున విగ్రహంబున శత్రు,నిగ్రహం బొనరింప నీతిపథమ
పాండవుల్ శత్రులే పరికింప వారితో, నని సేసి గెలుచుట మనకుఁ దగునె
ధృతరాష్ట్రు పాండుని సుతులును నీసుతుల్, దెలియంగ నా కొక్క తెఱఁగుకాదె
పితృధనం బగుకురు క్షితి మీకు నెట్లొ వారి, కటు స్వత్వమై యొప్పు నరసిచూడ

తే. నీవు జాత్యంధుఁడవు గాన నీకు రాక
వారితండ్రికి వచ్చుట వారు రాజ్య
ముసకు నర్హులు తండ్రిసొమ్మునకుఁ బెద్ద
వీవ యర్హుఁడ వది గాన నిట్లు వినుము. 25

చ. జనకునిఁ బాసి రాజ్యముస సౌఖ్యము నందనిపాండవేయులఁ
దనుపుచుఁ గాచిపుచ్చు టది నాకును నీకును నీకొమాళ్లకుఁ
గనుఁగొన ధర్మమార్గ మగుఁ గాని విరోధముసేఁత పాడి గా
దనువున సంధి చేసి ధర యందున సామిడఁ బాడి వారికిఁ. 26

వ. ఈకురురాజ్యంబు వారలకుఁ బితృపితామహప్రపితామహసులమూలమున వచ్చినది కాని వేఱు కాదని దుర్యోధనుం జూచి మఱియును. 27

మ. ఇది నాతండ్రిది యంచు నీ వెటు తలఁ తిల్లే తెలం త్రెప్పుడుఁ
మదిలో వారును వారిదే తలఁప నీ సొమ్మండలం బెల్ల నీ
వెద ధర్మంబు గణింప కొంది తని నే నే కాదు లోకం బెఱుం
గుఁ దగఁ వారలఁ బిల్చి నేల సగపాల్ కొమ్మంచు నీ మేలగుఁ. 28

తే. శాస్త్ర మెటు లుండినం గాని సదమలాత్మ, వాడు మీరును సమముగా భూరిరాజ్య
మనుభవించుటపాడియు య్యదియ మాకు,హితమునపకీర్తి వోఁగీర్తి యెసఁగుదీన.

చ. తనయశ మెంతదాఁక వసుధ న్వినుతింప బగు నంతదాఁక న
జ్జనుఁ డలనాకమం దలరి సౌఖ్యములం దులఁ దూఁగు చుండు నం
చును నపకీర్తి వానిఁ జెడఁ జూచి తుద న్నిరయంబు గట్టు నం
చును మనశాస్త్రము ల్దెలుపు, జు మ్మిది నె వెఱుఁగం దలంపుమా. 30

ఉ. *సకిది మంచికాల మని నేను దలంచెదఁ గుంతి పాండవుల్
నీకతనన్ మహాగ్నిఁ బడి నీల్గి రటంచు దలంచి నిన్ను నీ

---

* నీల్గు — ఈలుగు, చచ్చు.

లోకము బ్రయ్యఁ దిట్టెడిని ♦ లో నది వాయఁగ వాపు మిత్తికిం
గాక మెలంగుచుండి కని ♦ కాఁ గలవాఁడవయోఁ దలంపుమా. 31

ఉ. ప్రాణముతోడ వారి లీల ♦ వర్తిలు చుండఁగ వారిపైఁ బ్రతి
ద్వైసధరిత్రి వజ్రధరుఁ ♦ డైనను నెక్కుడు గాఁడు చేకొనన్
గానక నీవు పాండవులఁ ♦ గా దనుచుంటివి నాదుబోధలన్
జూనుగుఁ జొచ్చిచేనియును ♦ సాఖ్యము నీ కగు నోసుయోధనా. 32

వ. అనిన సంతసిల్లి ద్రోణుండు ధృతరాష్ట్రున కిట్లనియె. 33

చ. శ్రుతిహితవాక్యముం బలికెఁ ♦ జూవె నదీసుతుఁ డిట్లు నాకు స
మ్మత మది గాఁ బ్రాణమునికుఁ♦మారులపాలికిఁ బుచ్చి నెయ్యుర్వఁ
హితవచనంబులం దనియ ♦ నిచ్చుచుఁ దోడ్కొని వచ్చి వారికిఁ
సత మగురాజ్యభాగము నొ♦సంగు మెసంగుము పేర్మిపెంపునన్. 34

అ. సేనలోడ దున్న♦సేఁగు విష్ణుని, ద్రుపదపురము పుచ్చి ♦ కృప దలిర్పఁ
దోడుఁ బాండుసుతులఁ♦ దొక్కిపెచ్చి వారల, నాదరింప వలయు ♦ నవనినాథ. 35

వ. ఇగిదియే నీవు పాండవులపట్ల సమపవలసినవిధానం బని సమర్థించి కర్ణుం డిట్లనియె.

కర్ణుఁడు భీష్మద్రోణులఁ దిరస్కరించి పలుకుట.

చ. కౌరవరాజ మిమ్మడను ♦ గౌరవ మందుచు మంత్రులట్టి వై
చేసవీరు శ్రేయమును ♦ జెప్పక యుండిన సంతకన్న ని
ద్ధారుణి విస్మయం బగువి♦గాన మొకం డెది యుండు నద్దిరా
వైరికిఁ గూర్చువీరసిన♦వాక్య మవిశ్వాసనీయ మారయన్. 37

ఆ.*మూఁపుకాళ్లమునుపు ♦ లోడి కలను సేయ, వాఁడు చెడినఁగాని ♦ వీడు చెడినఁ
గాని తమకుఁ దగిన ♦కరణి వల్కుదు గీళ్కు,హితపుఁ గోర పలుక ♦ రిది నిజంబు. 38

సీ. రాజగృహం బను♦రాజధానిం దొల్లి, సగు సంబువీఁడఁ ♦జగధరాజు
తన కూర్పు పుచ్చుట ♦ దక్కఁ బనులు లేక, ప్రొగడపై సర్వము ♦ బెట్టి యుండె
నపుడు మహోక్షిణి ♦ యనెడు నాప్రొగడ, తానె రాజై వాని♦ధనము నొడిచి
ఘనుఁడై విభుత్వంబు ♦ గొని తవంగులతో, నైశ్వర్య మంతయు ♦ నపహరించి

తే. పూజ్యసామ్రాజ్యమును గొని ♦ బుద్ధి నెంచెఁ, గాని విధివిహితం బగుఁ ♦ గాన సందు
నేఁడయ్యెను వాఁ డట్లు ♦ నీకు విహితి, మయిఁ రాజ్య మెనఁ జెట్టు ♦ లయినఁ జెడదు.

వ. అహితుం బిలిచి రాజ్యంబు పంచిపెట్టు మనునిట్టివా రహితులం బోలుహితు లనిన
నలిగి కుంభసంభవుండు కిర్ణు నులలఁకించి. 40

* కలను = యుద్ధము.

ఉ. సూతజ! నీవు మాయెడలఁ ♦ జూపినదోష మెఱుంగ వచ్చె నే
మీతత్కౌండవేష్టత వ♦హించి వచించితి మంచు నెంచి తో
హో తగ వాడినన్ విఁగ ♦ నొల్లక కా దనుచుంటి విట్టు లే
దీ తమ కెల్లవారికిని ♦ దిన్నఁగ సూర్చెపు తెమ్మఁ డెప్పుమా. 41

క.*హితెవుం బలికెడుహితుఁడవు, పతి కే వహితెంబు పలుకుఁ♦బడుగులమా మే
మితికర్తవ్యవిమూఢుఁడ, వితరులు నీహితము వినిన ♦ నిఁ బాసి చెడకే. 42

క. నేనును భీష్ముఁడుఁ జెప్పిన, దానిని గా దనుచు సీవు♦దారిని మెలఁగం
గా నెద చేసిరి యేనియు, మానరు కౌరవులు చెడక ♦ మహి నింతిట్లో. 43

వ. అపుడు విదురుండు ధృతరాష్ట్రున కి ట్లనియె. 44

విదురుండు ధృతరాష్ట్రునకు హితవు చెప్పుట.

మ. మనుశాస్త్రంబులఁ బాండవేయులకె సా♦మాజ్యంబు సిద్ధించు నై
సను లోకోత్తరుఁ డై నశాంతసవుఁడుఁ ♦ ధర్మజ్ఞుఁ డిర్రోఁడుఁ
మసకుఁ జేయమముఁ గోరి చెప్పి రిటు మం♦దసుధీజులుం గుట్టి లో
మనికర్ణాదులమాట నమ్మి చెఱ కా♦మంత్రింపు మప్పార్థుల. 45

తే. హితము చెప్పెడువారు లే ♦ రెవరు సీకు, ద్రోణభీష్మాలకన్న నీ♦ప్రోవ నీవు
గన్నకొమరులు తమ్ముఁడుఁ♦గన్నకొమకు, లొకటిగా నెంచి పిలిపించి ♦ యెమ్ము వారి. 46

క. పెద్దలు వయసుఁ బ్రజ్ఞం, బెద్దలు విద్దెలను గాన ♦ భీష్మద్రోణుల్
బుద్ధులు సెప్పిరి మన కా, సుద్ధులు వేదములు నాఁగఁ ♦ జూడఁగ వలయున్. 47

వ. అని మఱియును. 48

సీ.‡సవ్యసాచికి మాఱు ♦ సంగరంబున నిల్వ, శక్రాదులకునేని♦ శిక్ష మగునె
నాగాయుతబలుండు ♦ నాఁబడుభీముండు, పెల్లు వేగిన భూమి ♦ పెల్లగిలదె
యశ్వినేయాంతకుఁ♦ డాయము లనిమొఁగ,బడ శత్రుసేనలు ♦ బడలుపడవె
ధర్మస్వరూపుఁ డా♦ధర్మజుం డలిగిన, మూర్ఖోక్తములు భస్మ♦ముసకు రావె

ఆ. యట్టివారితోడ ♦ నని నేసి నీసుతుల్, బ్రమునసంమ నాస♦పడుపువారి
కానఁ గానిమాటఁ ♦ గలఁగోసఁ దలఁపక, వారితోడ మైత్రి ♦ వడయు మనఘ. 49

మ. బలదేవాద్యుతసాత్యకిప్రభృతులుం ♦ బొంచాలుఁడుం బుత్రులుఁ
దలఁపం బాండవసంచవహ్నులకు ను♦న్యద్గంధవాహాభు లై

---

* బడుగులు = అశక్తులు. ఇతికర్తవ్యవిమూఢుఁడు = ఎట్లు చేయవలెనో తెలియనివాఁడు.

‡ యములు = కవలలు, నకులసహదేవులు.

చెలు లై చుట్టము లై యమాత్యవరు లై ♦ సేవించి ప్రేమించుచుం
గలయ్ శాత్రవలోకదాహమును వే♦డ్క్ వారు గావింపనే. 50

వ. ఆశక్తి దుర్జనత్వంబునం ద్రుల్లిపడునీదుష్టాత్ముల దుర్బోధసంబులం దగిలి పాండవుల తోడం గలహించం బూనునీకొమకు వారించి పిలువం బంచి వారిపాలు వారి కిచ్చి లక్క యింటఁ జిచ్చు వెట్టించి తనుదుర్యశంబు పాండవుల కిచ్చు డనుగ్రహంబు సూపి తనుజలఁబునం గడిగికో మ్మనిన సమ్మతించి ధృతరాష్ట్రుం డి ట్లనియె. 51

మ. కురునృద్ధుల్ గుణవృద్ధు లె ట్లనెదకో♦క్కో చూత మం చంటఁ గా
కరయం గౌరవులందుఁ బాండవులయం ♦ దావంతభేదంబు నా
కరుణాంతఃకరణంబునం గలుగునే ♦ కానిండు మీ రెల్లరుఁ
గురువుల్ మీవచనంబు వింటి ననిన ♦ దోషంబు లే దింతయున్. 52

క. ఏ సంతబుద్ధిహీనుఁడు, గా నప్పాండవులఁ ద్రోయఁ ♦ గడఁగను మీప
లూనితిఁ జేకొని వారికిఁ, గా నిచ్చెద నర్ధరాజ్య♦ఖండముఁ బ్రీతిన్. 53

ధృతరాష్ట్రనికుంపున విదురుండు పాండవులకడకు వచ్చుట.

వ. అని పలికి పాండవులం దోడితేర విదురుం బుచ్చుటయు సతం డతనిశాసనంబునఁ గతిపయజనంబుతో నటఁ జని పాంచాల బలదేవ వాసుదేవ పరివృతు లై యున్నపాండవులం గని పాదాక్రాంతు లై పూజించిన వారిం గాఁగిలించుకొని ప్రణయంబున ని ట్లనియె. 54

ఆ. కొమకులాఁ! మీకుఁ ♦ గుశలమే విగతామ,యులుగ మెలఁగుచుండ్రె ♦ జ్వలసరాశి
వలన ముక్త లై స♦వలఁతుల ముమూ గంటి, బ్రదికి కనులు గలుగు♦ఫలముఁ గొంటి. 55

వ. అని పునఃపునరాలింగనములు సేయుచున్నసమయంబున యుధిష్ఠిరుండు కృతాంజలి పుటుండై వినయంబున ని ట్లనియె. 56

క. తండ్రీ నీదయవలనన్, వేండ్రం బిసుమంత పడక ♦ వెడలితి మట నే
వాండ్రం గోలరు నిన్నుం, దండ్రియుఁ దల్లియును నీవ ♦ తలఁపఁగ మాకున్. 57

వ. అంత విదురుండు సర్వజననమస్కృంబున ద్రుపదునిం జూచి ధృతరాష్ట్రప్రభృతులు సీకుశలం బడిగి రని చెప్పి మఱియు. 58

మ. ధరణీంద్రా విను నీదుబాంధవము పొం♦దం గల్గుట హా స్తినా
పురమందుం గలవార లందఱును స♦మ్మోదమ్మునం బొంది ర
క్కుఁదునాథుంజను గోడలిం గొనుకులం ♦ గుంతీమహాదేవినిం
బరికింప స్మది నెంచి తేరఁ బనిచెం ♦ దా నన్ను నీపాలికిన్. 59

క. పుర మెల్ల వీరిఁ జూడం, బరితపియించెడిని గాసఁ ♦ బరమోత్సుకతన్
నవవర పుత్తెంచుత నీ,వనఁ పుత్త్రికఁ గోడఁ బాంచు♦వరపుత్త్రకులన్. 60

చ. అనవుడు యజ్ఞసేనుఁ డహా♦హా సమవర్తివి ధర్మమూర్తి వీ
వనిశేముఁ బాండవేయులప్రి♦యంబుఁ నుందువు నీదురాక ని
య్యనఘుల కిష్టసిద్ధి యగు ♦ సంటకు సందియమాఁ? ప్రయాణముఁ
మనమున నాకు నిష్ట మిఁక ♦ మాధవనిష్టము నెట్టు లుండునో. 61

క. నావుడు వసుదేవాత్మజుఁ, డీవిదురుఁడు ద్రుపదుఁ డిట్టు ♦ లిష్టత వలుకన్
భావమున నెంచు దలఁపక, పోవ్రుటయే నాకు నిష్ట♦మును శుభకరముల్. 62

వ. అనిన యుధిష్ఠిరుం డిట్లనియె. 63

క. గురువులు మాకున్ విదురుఁడు, మురహరుఁడును ద్రుపదభూవి♦భుండును మే మీ
గురువులశుభానుమతమునఁ, గరిపురి కరిగెదము బంధు♦కలనావేఁడన్. 64

వ. అంత విదురుండు కుంతీమందిరంబుసకుం జని వందనం బొనరించి తనరాక నివేదించిన దీవించుచు సద్దేవియును. 65

చ. కనుఁగవ హృష్టిభాష్పములు ♦ కాలువగట్ట మఱందిఁ జూచి యి
ట్లనియె మహాత్మ నీ దగుద♦యన్ గొమకుల్ జతుగేహకీర్తిహో
త్రునివలన న్విముక్తు లయి ♦ ద్రోవదిఁ బెండిలియాడ నై రిక
ర్ణునరఁగఁ జేయుభాగ్యమును ♦ బూనితి వీవని చెప్ప నేటికిన్. 66

తే. అనిన విదురుండు వల్కఁ నో♦యమ్మ నీమ
హత్త్వమునఁజేసి పాండవు ♦ లధికహర్ష
మంది పైతృక మగురాజ్య♦మంచుఁ బొదలఁ
గలరు బందుగులం గూడి ♦ కలఁత వీడి. 67

విదురుండు పాండవుల హస్తిపురికిం దోడ్తెచ్చుట.

వ. అంత ద్రుపదుం డల్లురకుం గూఁతునకు సనేకమణికనకవస్తువాహనాదు లరణంబు వెట్టి తక్కినవారికినిం గట్టఁ బెట్టి యంపిపుచ్చుటయు నప్పాండవులు పైనంబై ద్రుపదు వీడ్కొని తల్లిని ద్రౌపదిని దోడ్కొని కతిపయసేనాసమేతుం డై ధృష్టద్యుమ్నుండు వెంట నంట బలరామకృష్ణవిదురసహాయు లై సుఖప్రయాణంబుల హస్తిపురికిం జేర వచ్చుటయు విని ధృతరాష్ట్రుండు కృపద్రోణవికర్ణచిత్రసేనుల నెదుర్కోలు సేయం బుచ్చిన వచ్చినవారు చేయునుత్సవాదుల కలరి మహోత్సాహంబునఁ బురప్రవే శంబు సేసి రాసమయంబున. 68

మ. మనకావించినపుణ్యలేశమున నీ♦యొమ్మామండలాధీశనం
దను లేలెంచిరి వెండి పాంసుధరణీ♦నాథుండు జీవించి వ
చ్చినయట్లయ్యెడి సంతసంబు మదికిన్ ♦ జీవించి పే రేమ్లు నూ
అనయం బీకురురాజ్య మేలుచు నిటన్ ♦ హాళిం బ్రివర్తించుతన్. 69

వ. అని పౌరు లెల్లరుం బ్రశంసించుచుండఁ బాండవులు ధృతరాష్ట్రశాసనంబున రాజ
భవనంబునకు వచ్చి భీష్మాదికురువృద్ధులకు మ్రొక్కి వారు దీవించినం బ్రీతిగ్రహిం
చి దుర్యోధనాదికురుసమారులం గలసి సుఖంబుండి రంత నొంతకాలంబు
నకు నొక్కనాఁడు ధృతరాష్ట్రుండు పాండవులం బిలిచి కృష్ణభీష్మద్రోణవిదురకృపా
దులసమక్షంబున ని ట్లనియె. 73

రాజ్యలాభపర్వము.

ఉ. ఈకురురాజ్యమందు సగ ♦ మిచ్చితి మీకుఁ గుమారులార మీ
రీకడ నున్నఁ బో రగునొ ♦ యేమొ వివేకవిహీను లాత్మజుల్
కాఁక వహింప కెందులకుఁ ♦ గాని మనంబున నైభవంబునుం
జేకొని యొండుచోట నివ♦సింపుఁడు పెంపుఁము రాజ్యసంపదన్. 71

తే. రాజధానిగ ఖాండవ♦ప్రస్థపురము
సలుపుకొని సర్వజనులకు ♦ సమ్మతముగఁ
బూజ్యసామ్రాజ్య మేలుఁము ♦ సొం డని యమ
తనయు నభిషిక్తుఁ జేసి తాఁ ♦ బనుచుటయును. 72

వ. వారును విదురభీష్మాదులయనుమతంబునఁ గుంతీకృష్ణాసహితులై రామకృష్ణపురస్స
రంబుగా ఖాండవప్రస్థంబునకుం జని యట వైస్రోపాయనప్రతిష్ఠితంబును బవిత్రీకృతంబు
నగునొక్కవిశాలారణ్యప్రదేశంబున విశ్వకర్మచే నింద్రవరుణకుబేరాదులపురంబులకన్నఁ
గరంబు మిగి నై నపురం బొంపు నిర్మింపం జేసి దాని కింద్రప్రస్థ మనుపేరు వెట్టి రది
యును. 73

ఇంద్రప్రస్థపురవర్ణనము.

మ. బయ లంటం జనుచున్నతం బయినవ♦ప్రంబుల్ సముద్రోపమం
బయి భీమం బగుఖేయముల్ సగసదృ♦క్షానూనసౌధంబులుల్
వియదాలింగితరత్నగోపురములుల్ ♦ విఖ్యాతవాపీసర
శ్చయము ల్దివ్యవనంబులుం గలిగి మె♦చ్చ న్వచ్చె స్వర్గం బనన్. 74

తే. అలరుఁ బురి సోమసూర్యవీ♦థుల నటునిటు, దురగరథహ స్తిపత్తులు ♦ దిరుగ నెపుడు
నిలిచి శ్రీపురుషో త్తము ♦ ల్నిజబలమున, లీల నాడెమచతురంగ♦పాళి యనఁగ. 75

తే. గోపురము నాఁపునాపుర♦గోపురములఁ, జెలఁగుసౌవర్ణసాలభం♦జికలు ప్రోలి
మేలుసింగారమును జూచి ♦ మేను మఱచి, మ్రానుపడి యున్నయచ్చర♦చాన లనఁగ.

చ. మగఁ డగుసయ్యపాంపతి క్ర♦మంబున గ్లో యువయించు నెప్పుఁ
గగనతరంగిణీమణి ప్ర♦కాశిలి తఱ్ఱుసాధకుట్టిమ
స్థగితవిశూపలక్షవద♦దభ్రసయస్తన మై పతివ్రతా
త్వగరిమ నెల్లవారలును ♦ వర్ణన మూసఁగ మూన కుండెఁజుఁ. 77

చ. పొనరఁ రాజనముల్ పయస్సులను నె♦ప్పుం బెంచు నయ్యోషలం
దనిశక్రీడలు సల్పుస్త్రీలకు నెఁడ♦ స్లం దాసుగంధంబు వీ
డి నదీతోయములందుఁ గల్వలను మా♦డెం గాఁ సాగంధికా
ఖ్యను బెం పొందెను గల్వ లట్లు లగు స♦త్సాంగత్య మెవ్వారికిఁ. 78

వ. ఇట్లు మహోత్తరం బగునింద్రప్రస్థపురంబున మహేంద్రవైభవంబుతోఁ వ్యాసవాసు
దేవానుమతుం డై సానుజుం డగుధర్మతనూజుండు ఛాయ్యపురస్సరభూసురాశీర్వాద
నాదంబునుం దూర్యనినాదంబునుం బోరుకలుగ నొక్కసుముహూర్తంబునం బ్రవేశించి
యథావిభవవిస్తంబున రామకృష్ణాదిబంధువర్గంబు సంపిపుచ్చి. 79

చ. సలువురుతమ్ములుం దనకు ♦ నాలుగుచేతులు గా మహీజనుల్
గొలుచుసురల్ల వీ డది వి♦కుంఠము గా నిజపత్ని లక్ష్మి గా
సలలితరాజ్యపాలనము ♦ సర్వజగత్పరిపాలనంబు గా
నలరె యుధిష్ఠిరాచ్యుతుఁ డ♦నంతయశంబునఁ బట్టభద్రుఁ డై. 80

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి ♦ బల్సిరులం దులఁదూఁగుమంచనా
తోఁడు సభార్యుఁ డై తగుత♦తిం గురియ న్నెల మూఁడువాసలే
గోడును లేక భూప్రజకుఁ ♦ గోరుసుఖంబులు దొప్పఁదోఁగఁ గాఁ
బాడిగ రాజ్య మేలుచును ♦ భాసిలుచుండె మహీతలంబునన్. 81

ఉ. ఆసగరీలలామముస ♦ సద్దమఁ జేఁ జని యాలకించిన
జానుగఁ దోఁచు శాస్త్రములచర్చయు సర్చితవేదసారముల్
గానినివస్తువుం గనెడు♦గాధలబోధలు సాధుసంస్తుతుల్
జ్ఞానకథాప్రసంగములు ♦ సంతతముల్ ద్విజరాజవీథులన్. 82

తే. పరఁగఁ బెమూఁడుజాతుల♦వారియిండ్లఁ
నాలకింపఁగ నగు ధర్మ ♦ మరయ నలయు
క్షితిఁ బసులఁ గాచి న్యాయ మా♦ర్జింప వలయు
బ్రాహ్మణులఁ గొల్వ వలయు నఁ♦పలుకు లచట. 83

వ. ఇట్లింద్రప్రస్థపురంబున యుధిష్ఠిరుండు ప్రకృతిప్రధానజనానురంజనంబుగా సామ్రాజ్యం బేలుచు సుఖం బున్నసమయంబున. 84

క. పారిదశారదనారివ, హీరవరసమూంగకాంతు ♦ లెసఁగి వెలుంగ్
భూరిదయామయుఁ డగునా, నారదుఁ డరుదెంచె ధర్మ్మ♦నందనుసభకున్. 85

క. అరుదెంచినమునివరునకుఁ, గురుకులవల్లభుఁడు తమ్ము♦గుజ్జలు దానున్
జరణయుగంబులఁ జూఁగిలి, పరిచర్య లొనర్చి వినయ♦పరుఁడై కొలిచెన్. 86

వ. అమ్మునియుఁ బ్రణతుఁ లై యున్నవాఁ బ్రియమ్మునఁ గూరుచుండ నియోగించి స్వాగతంబు నిడివిన గుశలం బడిగి సద్గోష్ఠీవిశేషంబులం బ్రొద్దుపుచ్చుచుం దనకు మ్రొక్కి వచ్చినద్రౌపదిం గీవించి లోనికిం బోవం బంచి పాండవులతో నేకాంతంబున నిట్లనియె. 87

మ. కురునంతోత్తరులారి యేప్రకు మీ♦కుం బత్ని యొక్కర్త యై
పరిఁగం ద్రోవది గీనికారణమునన్ ♦ వైషమ్య మై లోఁ బర
స్పరవిద్వేషము పుట్టసీకుఁ దెపుకున్ ♦ వాల్గంటికిం బోరి ముం
సురవిద్వేషులు మిథ్యవాతఁ బడి రా♦సుందోపసుందుల్ పగన్. 88

వ. అనిన విని ధర్మ్మనందనుం డాసుందోపసుందులవృత్తాంతంబు నెప్పు మనుటయు నారదుం డనియె. 89

నారదుఁడు సుందోపసుందోపాఖ్యానము చెప్పుట.

సీ. కిలరు తొల్లి హిరణ్యా♦కశిపువంశమున నికుంభునిపుత్త్రులు ♦ డంభనిభులు
సుందోపసుందు లన్ ♦ మందభాగ్యులు పర,స్పరబద్ధసఖ్యులు ♦ భ్రాతృనరులు
కుపచుసప్పుడు చాలి ♦ నపుడునప్పుడు నొకఁ, డొకఁడుగా నెప్పుడు ♦ నుండఁ బోరు
తలఁపు నొక్క డడే లేమని♦తినివులుగాఁ జేయఁ, బడినట్టు లూహింపఁ♦బడుచునుండు
తే. వారు త్రైలోక్యవిజయంబు♦వడయ నెంచి,ప్రథిత మగుదీక్ష వింధ్యప♦ర్వతమునందుఁ
దపము గావించి రొగిఁ బెద్ద♦తడవు గాఁగ, ఊర్ధ్వబాహుల కింతయు ♦ నోలకుండ. 90

ఆ. కాలిబొటనవ్రేల ♦ నేల నిలంబడి, చేతు లెత్తి పయికిఁ ♦ జక్షు నిశ్చ
లత్వ మొప్ప వేయ ♦ కతులితనిష్ఠమై, వారు స్థాణువు లసఁ ♦ బరఁగి రచట. 91

తే. మేనిమాంసము గోసి య♦మ్మేటిమగలు,హోమ మొనరించుడును గడు♦భీమముగను
ధూమమును గ్రక్కి వింధ్యాద్రి♦తోడఁదోడ, సకలజగదుపప్లవ మయ్యె♦సంతతముగ.

వ. అత్తపంబున నగునుగ్రతాపంబున జగంబు లెల్లఁ దల్లడిల్లుచుండం గని వాణీవల్లభుం డయ్యసురతల్లజులకడం బొడసూపి వరంబు వేఁడుం డనిన వారును. 93

ఉ. వారిజసూతికిం గమున♦వారిగ మ్రొక్కు లొసర్చి మేము నీ
వారము నీకు మాపయిఁ గృ♦పారస ముండిన యేని పూర్ణమై
గోరిన మూపుల న్మెలఁగి♦రొంచు బలాఢ్యుల మై మహాప్రముల్
చేరఁగఁ జాలు లేనిగతిఁ♦ జెల్లెమునట్లు మన్నింపవే. 94

వ. అంత సప్తితామహుండు వారి కిట్లనియె. 95

ఉ. లోకములక్ జయింపుటకు♦ లోనఁ దలంచితి నీరు గాపురక్
మీ కమరత్వ మొక్కఁ డది♦ నే నిడి నెంచను గాని మీరు న
న్నీ కడఁ గోరుకొన్నయవి♦ యెల్ల నొసంగితి మీ కజేయు లై
లోకములక్ మెలంగుఁ డని♦ లోకపితామహుఁ డాజ్ఞ యిచ్చినన్. 96

తే. వార లిట్లని రిట్లన♦ వారిజభవ, మిసిమిఁ గొనియున్నచూలోన♦ మేము కాక
లోకముల నేరికిని జం♦ పరాక యుండ, వరి మొసఁగ నిచ్చగింపవే♦ కరుణఁ జేసి. 97

వ. అని ప్రార్థించినం బగమేఘ్ని యట్ల యగుఁగాత మని పలుకుచు సత్యలోకంబునకుం
బోయె నంత వారును వారిజాసనదత్తవరంబులం జేసి గర్వించుచు నిజపురంబున కరిగి
నానావిధసేనాసమూహంబులం గూర్చుకొని కవలి పోయి ముల్లోకంబులం జయించి
యిందాదిగ్ గుంద్రు లై గింపుమిగిలి యుండి దానవులయంబున దేవత లెల్లరును
దల్లడంపడి బ్రహ్మకడకుం జని మొఱ్ఱపెట్టిన నతం డిది యంతయు నంతరంగమునం
దెఱింగి విశ్వకర్మం బిలిచి జగంబుల కెల్ల వలఁపు గొలుపఁ జాలునొక్కచక్కని
చక్కెరబోడిం జేయు మని యాజ్ఞాపించె నతండును దనయేర్పుఁ బెంపున నెల్లగిత్నంబులం
గలసారంబు తిలప్రమాణంబుగ నేకరించి పరమోత్తమాంగనం జేసి చెచ్చె బ్రహ్మ
యును దానిం జూచి విశ్వకర్మశిల్పంబున కచ్చెరుపడి మెచ్చుకొని దానికిఁ దిలోత్తమ
యని పేరుపెట్టి నీవు సుందోపసుందులకడకుం బోయి వారి నించించి రమ్మని పంపుము
సకాలమ్మ నల్లెయని పలుకుచుఁ బోవ నెంచి వారి కందఱకుం బ్రదక్షిణంబు గావించె
నప్పుడు. 98

చ. కొలువునఁ గల్గినట్టిసురి♦కోటులమోములు దానివంకకున్
గలకలలాడుచుం దిరిగెఁ♦ గాతుక మెంతయు నయ్యె నెమ్మదిన్
వలగొనునప్డు శంభునకు♦ నాలుగుమోములు నాల్గుదిక్కులన్
గలిగెను వజ్రికిన్ మొలచెఁ♦ గన్నులు కాయముఁ బొందు నెందునన్. 99

వ. అట్లా దేవనభకుఁ బ్రదక్షిణంబు గావించి తిలోత్తమ బ్రహ్మయనుజ్ఞ వడసి భూలో
కంబునకుం బయనం బయ్యె నంత నట సుందోపసుందులును వింధ్యాచలపార్శ్వవనం

బున నిచ్చావిహారంబులం జేయుచుండి రపు డచ్చటికిఁ దిలోత్తమ వచ్చి సమీపప్రదే
శంబునఁ బుష్పావచయంబు గావించుచుండె నాసమయంబునం గని వా రిరువురును
గామమోహితులై నన్ను వరియింపుము నన్ను వరియింపు మని దానిసవ్యదక్షిణ
కరంబులు పట్టుకొని ప్రార్థించుచు నిది నాసతి నీకుఁ బూజ్యురా లని సుందుఁడు
నిది నాసతి నీకు మఱంద లని యససుందుఁడునుం బలుకుకొనుచున్నం దిలోత్తమ
వా రి ట్లనిరి. 100

క. ఇరువురు నొకకతి నన్నన్, వరియించితి రాసఁ జేసి ♦ నదలక మీలో
వగబలుఁ డెవఁడో వానిం, బరికించి వరింతు శౌర్య♦బలనిధులారా. 101

వ. అనిన వా రిరువురు పూర్వస్నేహానుబంధం బంతయుం దెగఁ జేసికొనుచు నహామహా
మికం గలయంబఱి పోరి పోరి పరస్పరగదాభిహతంబుల నేలం గూలి క్షితలోకాతిథు
లై రని నెఱిఁగింపుము. 102

క. కాంతాకాంక్షలకొఱకు, కెంతలు నెంతలును మిత్రు♦లేరియుఁ జెడి లో
కాంతరగతులై పోయిరి, యింతలె నానుషులు మోహా♦విభ్రమ మనదే. 103

వ. పుర్వస్నిం దావియుం బోలె సవినాభావసంబంధబంధురం బై నమీసహోదరస్నేహాను
బంధంబున కవిప్రియభయంబు లీద్రౌపదికతనం గా కుండ నొక్కఁ డంబు చేసికొం
డనిఁ వారు వల్లె యని యమ్మునితల్లజుసమక్షంబున. 104

ఉ.*ఏవురు నొక్కొక్కదబముగ ♦ నీసతిఁ బొందను బొంది యుండ నా
తావున కేఁగు గాని పెఱ ♦ దప్పియునుం బ్రొది కుండునుం బ్రమా
దావృతచిత్తుఁ డై చొరిన ♦యట్టిఁడు ద్వాదశవర్ష తీర్థచ
ర్యావహితాత్ముఁ డై తిరుగు ♦నట్లును మాసమయంబు సెల్లెడిన్. 105

వ. ఇట్లు పాండవులచే సమయంబు చేయించి నారదుం డత్తర్షితుండగుటయు వా రది
తమకు హితోపదేశంబుగాఁ దలంచి సంతసించి రంతఁ గొంతకాలంబునకు.

ఆర్జునవనవాసపర్వము.

మ. అకటా! నావరిహామధేయుల మో♦హావేశచిత్తంబునఁ
సుకులీను ల్గనుచుండ కోఁచిపోని ద♦స్యు ల్వోతి రోదుష్టశి
క్షకులారా! కరుణాపరాఁ! కరుణఁ ♦ గావింపరే ప్రోవరే
సుకవీంద్రు స్నను గావరే సుకృతిముఁ ♦ శోధింపరే పాపముఁ. 107

క. అని యాక్రోశధ్వానము, తనచెవులం బడిన నింద్ర♦తనయుండు గడుఁ
వసరుచు సుభ్రమముస సటఁ, జని విప్రుని గాంచి వినియె ♦ సర్వము తెలియఁ. 108

* అర్జునుఁడు పండ్రెండుమాసములు తీర్థయాత్ర చేసినట్లు కొన్నిప్రతులయందుఁ జెప్పఁబడియున్నది.

వ. అర్జునుం డావిప్రున కిట్లనియె. 109

చ. అడలకు మయ్య నే నిదె ఈ♦ణార్థములోపలి నీమహోమపుం
దొమకులఁ దెచ్చి యిచ్చెదను ♦ దుచ్చులు మ్రుచ్చుల మచ్చమాపి నా
కడిమిని జూపు శిష్టులను ♦ గాచి నికృష్టుల రాచి లోకమం
దడరుకురుప్రవీరులవ♦రాస్వయసంభవు న న్నెఱుంగవే. 110

వ. అనిపలుకుచు నార్త్రత్రాణపరాయణుం డగునారాయణప్రియుం డాయుధాగారం
బున ద్రౌపదితో ధర్మజుం డుంట యెఱింగియు నటఁ దనకుం బోవ్రుటంజేసి ధర్మ
హాని యై తనకు వనవాసంబు వచ్చినను జచ్చినను సమ్మతంబ బ్రాహ్మణదుఃఖంబు
వాపుటయె పరమధర్మం బని తలంచి లోనికిం జని ధర్మజున కెఱిఁగించి ధను
ర్బాణంబులు పుచ్చుకొని బ్రాహ్మణుని వెంటం జని మ్రుచ్చుల సంహరించి గోధనం
బాయన కిచ్చి మరలి వచ్చి యుధిష్ఠిరుం గని నమస్కరించి నాచేసినమర్యాదాతి
క్రమణంబునకుఁ బ్రాయశ్చిత్తంబు సేసికొన ననుఁగహింపు మనిన నతఁ డిట్లనియె.

చ. ఎఱుఁగక బ్రాహ్మణార్థమున ♦ ని ట్లొనరించితి ధర్మలోప మిం
దిఱుకదు భారతాన్వయుల ♦ కెప్పుడుఁ జెప్పఁగ దుష్టశిష్టయే
నెఱి గలధర్మ మిందున న♦నేకవిధాఘము లేఁగుఁ గావునఁ
మఱలుపు మాప్రయత్నము కు♦మార పునీతుఁడ వైతి వెన్నఁగన్. 112

తరువోజ. అనిన ధనంజయుం ♦ డటు లైనఁ గాని♦యపవాదభీతిఁ బ్రా♦యశ్చిత్తముగను
ఘనతీర్థసేవకై ♦ కదలుట ధర్మ♦కార్యమ్మ న న్నను♦గ్రహదృష్టిఁ జూడు
మనుచుఁ బ్రార్థించి త♦దనుమతి వడసి♦యార్యుల కెల్ల న♦య్యుది యెఱింగించి
వనవాసవరదీక్ష ♦ ఎడసి సద్విజులు ♦ వడిఁ ద న్ననుసరింపఁ ♦ బయనమై నడచి.

వ. నానావిధనదీనదంబులందలిసకలతీర్థంబులు సేవించుచుం బోయి పోయి. 114

ఉలూపి యర్జునుం జూచి మోహించుట.

క. గంగాద్వారంబున వర,గంగానదిఁ దీర్థమాడి ♦ కడుభక్తి మహో
త్తుంగతరంగములం బిత్ర,పుంగవులకుఁ దర్పణములు ♦ పొనరించి యటన్. 115

ఆ. గంగ వెడలి యగ్ని ♦కార్యంబు దీర్పంగ, సంతరించి యున్న ♦సమయమందు
నాగకన్య యోర్తు ♦ నరుఁ గాంచి మరుబారి, కగ్గ మగుచు నెంచె ♦ నాత్మ నిట్లు.

శా. అవురా! కన్నులు తిమ్మి తేకులకు మా♦తై శ్రీనివాసంబు లా
నవు నూనూఁ గగుమీసము ల్నాగసు కిం♦జ్లై పౌరుషం బందు మే

లచ్చవులుఁ శ్రీలకు నుద్దు లై కనులతోఁ ♦ జెల్మిం బొసర్చుం బళీ
కవు నాకాశమ యై మృగేంద్రముల వే♦డ్కఁ బ్రోవఁ జా ల్చాపురే. 117

చ. పరిమళ మొల్కుచుండు తెగ♦బారెడు నల్లనిసోగ వెండ్రుకల్
వరుసలుదీరుఁ బేటిపరిఁ ♦ బమ్మెగఁ బోవఁగఁ బాఱు ద్రోలు బం
గరుజిగినెమ్మొగంబు నెఱిఁ ♦ గ్రాలెడువెన్నెలఁ దేని దూఱు భా
స్వర మయి చేరలం గొలువ ♦ వచ్చును హెచ్చును వీనినేర్మిమల్. 118

మత్త కోకిలము. కొండపిల్లలు వీనిమూఁపులు ♦ కోటతల్పు వెడంద యై
యుండువక్షము బాహుయుగ్మ మ♦దోమయార్గళ మై మహాభూ
ద్రండసంగరశక్తి సాధ్వస♦మంబు లై కనుపట్టిన
విందుగాఁ గుతుకంబు గూర్చెడు ♦ నీలవేణుల కెత్తఱిన్. 119

వ. అని తమకంబున నభివర్ణించుచు మోహపరవశ యై తనతిరస్కరిణీవిద్యఁ జేసి
వానిం బట్టి తిరిచి నాగలోకంబునకుం గొనిపోయిన నరండల నెప్పటివలె నగ్ని
కార్యంబు దీర్చి యెదుట నున్ననాగకన్యఁ జూచి నీ వెవ్వరిదాన వి ట్లేల సాహ
సించితి వనిన నది వినయమ్మున ని ట్లనియె. 120

క.*ఐరావతకులజుం డగు, కౌరవ్యునికన్య నేను ♦ గామవివశ నై
కోరికఁ దెచ్చితి నిను నెన, రాఁ గను మే నులూపి ♦ యనియెదుదానన్. 121

వ. అనిన నర్జునుం డి ట్లనియె. 122

ఉ.‡ద్వాదశవార్షిక వ్రతము ♦ ధర్మిజుపఁ బూని నా
నాదిశలందుఁ బొందుపడి ♦ న ల్వగుతీర్థము లెల్ల మెట్టి ని
ష్పాదయతి నున్న న న్నిటు క♦టా చెడు మంటివి నీమనోరథం
బీడిసమంద తీర్చుటకు ♦ నే నెటు నేరుతుఁ జెప్పవే చెలీ. 123

క. నావ్రతు నానతిఁ దామణి, భావమునన్ మెచ్చి నీదు♦పతమవ్రతమున్
నే విని యెఱుఁగుదు సమయము, ద్రోవదికారణమువలనఁ ♦ దొడఁగితి కాదే. 124

ఆ. దాన నై నవ్రతము ♦ గాని మానవనాథ, బ్రహ్మచర్య మనుట ♦ పాడి గాదు
సకలధర్మములును ♦ జర్చింపఁ బ్రాణదా, సముఁ డసదు లన వి♦నమె నరేంద్ర. 125

చ. కరుణఁ దొఱంగి నన్ గలయఁ♦గా మదిసేయవయేని జూచు-చో
మరణము నొంది నీపెఱల♦మార్గము వట్టెదఁ బ్రత్యగుప్తుఁ డన్

---

* నన్నయాదులతెలుఁగులం దులూచి యని యున్నది. కారణము మృగ్యము.

‡ ఆదృతి = ఆదరము.

గరణము వాఁకు నీ కేవలఁ ♦ గల్మష మంటఁగ నట్లు గాకు మీ
శరణము వేఁడెద నన్నుఁ బ్రో♦సన్న మతిం గరుణించి బ్రోవవే. 126

వ.*అని ప్రార్థించిన బ్రసన్నుండై ధనంజయుఁకు దానిమనోరథంబు దీర్చి సద్యస్కా-
లంబున నిగావంతుం డనుకొనుచఁ గని యట రాతిశేషంబు నుచ్చి మఱునాఁ డరు
ణోదయకాలంబున నెప్పటియట్లు నంగాద్వారంబున నులూపీప్రతిష్ఠితుం డయ్యె
నులూపియు వానికి జలచరజంబులనల భయంబు లేకుండ వరం బొసంగి చనియె
నంతఁ దద్వృత్తాంతం బతియు నెల్లరకుం దెలియఁ జెప్పి. 127

సీ. నరుఁ డంతఁ బ్రౌఢోష్ణ♦కరవిసృమ్రుం డయి హేమ,నగాగ్రపర్వమున కేఁగి ♦ నత్సిద్ధతను
ఘటసంభవుని మహా♦సటము సంస్థితుని,పర్వతంబును గరు ♦ భక్తి గాంచి
భృగుతుంగముసయంచుఁ♦బృథ్వీసురులఁ గొల్చి,వేయిగోదానములఁ ♦ వేఱఁ జేసి
వేర్మిఁ గోడ హిరణ్వ♦బిందుతీర్థంబుఁ, నాఁడి సేవించి పు♦ణ్యస్థలములు
తే. ప్రాగ్దిశాభిముఖుం డయి ♦ పార్థుఁ డొల్లఁ,తీర్థములు దాఁగి నై మిశ♦రిన్యవనము
నందు సనఁ నవలఁ బంచ ♦ పరిసి కొనఁ,కని మహాఋషి యెంగను ♦ గని భజించి. 128

వ. గవాప్రయాగాదిపుణ్యస్థలంబులుఁ గోలెసకలక్షేత్రంబులును దీర్థంబులును దిరం
చుచు నంగవంగాదిదేశంబు లతిక్రమించి మహేంద్రపర్వతంబుఁ దన్ను నెసరించినతాప
సోత్తములఁ బూజించి యంపుపుచ్చి సముద్రతీరమూర్ధంబు మణిపూరపురం బరిగి
తత్ప్రభుశ్వరుం డగుచిత్రవాహనుం గని వానిచే నభ్యర్చితుం డయి యున్నసమ
యంబునఁ. 129

— ఆర్జునుఁడు చిత్రాంగదను వివాహం బగుట. —

సీ. ‡బెరసుబేడిసపునీలాలఁ♦తెరుకు మీనెఱనాలుఁ,జూపుల సిరిఁ జూప ♦ నోపు దానిఁ
బలుకుఁబలుఁ దనఁ దేనె ♦ లొలుకుపలుకు నెన్నెలల్, వెనఁచల్లుఁగుమోము♦బెడఁగుదానిఁ
బది నూఱువన్నెమే♦ల్బసిఁడిబొమ్మకు బొమ్మ,గల్పఁ బనెయిదోయ♦గమ్ముదానిఁ
గమ్మవిల్తునిపూవు♦టమ్ము నా నిమగమ, నలుపంఁ గలతేఁటి ♦ గలుగుదాని
తే. భువనమోహిని యఁ నై ♦ పొలుపుదానిఁ, దండ్రిఁ గొలువంగ నచ్చిన ♦ దానిఁ జిత్ర
వాహనునిపుత్త్రికామణి ♦ నా హనుమతుఁ, డుసేఁ బ్రధానాంగదాభిధ్య ♦ గలుగుదాని.

వ. ఇట్లు మెయుంగుఁదీగ తెఱంగున మెఱసిపోవ నున్నచిత్రాంగదం గని మోహించి చిత్రాం
గదానుజపౌత్రుండు చిత్రవాహనుఁ డిట్లనియె. 131

* ఈలూపి యర్జునునకు సరి మిన్నుట అన్నయతెలుఁగులో లేదు. ఇరావంతుఁడు పుట్టినట్లును గొన్ని ప్రతులలో లేదు. ‡ బొమ్మ = అనామానచిహ్నము. "కట్టఁ డిమరునకు నట్టగా బొమ్మ గట్టితివేని" (భిక్షు). హరినుతుఁడు = ఇంద్రపుత్రుఁడు అనునర్థము.

చ. *కురువృషభుఁడు పాండవకుఁ ♦ గూర్చుకొమారుఁడ సర్వధర్మవి
ద్వరుఁ డగుధర్మపుత్రునకుఁ ♦ దమ్ముఁడ శస్త్రకలావిదుండ నో
నరవర నేధసంజయుఁడ ♦ నాఁబడువాఁడ భవత్కుమారి నీ
తరుణిని గోరితిం గరుణఁ ♦ దారొకఁ జేయవె నాకు నాప్తుఁడా. 132

మత్తకోకిలము. † ఆతఁడిట్లని పల్కఁ ధన్యుఁడ ♦ నైతి నోకురుపీర నా
కూఁతు నిచ్చెదఁ గాని నిన్నొక ♦ యోర్కఁ గోరుదు దాని కీ
వీతఁ డన్మది సమ్మతించితి ♦ వేని మాకులమం దను
స్యూతమై యరుదెంచుధర్మము ♦ లొప్పఁ దప్పక నిల్చెఁగా. 133

వ. అది యెట్టి యంటివేని వినుము. 134

తే. ‡పరఁగ మాకులమంచుఁ బ్ర ♦ భంజనుఁడు, నాఁగ నొక్కఁ డుదయం సం ♦ తానకాంక్ష
సభవునిం గూర్చి తపియింప ♦ నతఁడు మొల్చి, జనన మందు నొకొక్కఁ ప్ర ♦ సవ మొసంగె.

వ. దానంజేసి మానంగసంభువారి కొకొక్కప్రసవంబు గలుగుచుండె నా కీపుత్త్రిక యొక్క తయుఁ గుఁ గోత్పాదిని యై జన్మించుటంజేసి దీని నేను బుత్త్రినిఁగా భావించుచుంటి నిది యిట్టిద కావున. 136

తే. §దీనియందు నీకొదవిన ♦ సూను సన్మ, నస్వీయవివృద్ధి కొసఁగు మి ♦ య్యదియ శుల్క
మిచట నీ కిచ్చ గిలదేని ♦ యిట్లు చేయ, బొసయిఁ కిన్నెమిన్నను ♦ బడయు మనఘ.

చ. ¶అనవుడు సమ్మతిల్లి సరుఁ ♦ డత్తరుణీమణిని న్వివాహ మై
మనసిజరాజ్యసైభవము ♦ మానినితోఁ గడు నంది పొంది పెం
పున నట మూఁడుమర్షములు ♦ పుచ్చి సతీమణీ నీరు మోయుటల్
గనుఁగొని మామకుం డెలిసి ♦ క్రన్నన నేగెను దీర్థసేవకా. 138

వ. ఇట్లు చని ధరంజయుండు నఖిలసముద్రతీర్థంబు లెల్ల నాడుచు సౌభద్రతీర్థంబున న్నానంబు సేయ సమకట్టి యున్నసమయంబున నచటిమును లతని కిట్లనిరి. 139

పంచతీర్థస్మృత్తాంతము.

చ వలనదు నీటిలో దిగఁగ ♦ వాసవనందన కొల్లొకొన్ని లీ
జలముల సంచరించు నిట ♦ స్నాన మొనర్పఁగ నెంతవారునుం
దలఁకి త్యజింతు రీసుమహి ♦ తం బగుతీర్థము గానఁ బైర్థిపల్
వెలుపలనుండి మ్రొక్కి కొని ♦ వేఱొకచోటికిఁ బోదు రెప్పుడా. 140

---

* తారొక్కనుఁ = కీర్తియు. † ధర్మము = ఆచారము. ‡ జననము = కులము. § ధర్మశాస్త్ర మె ట్లున్నను దాహిత్త్రినిఁ బుత్త్రినిఁగా స్వీకరించునాచారము తొల్లియుం గల దని దీనం దెలియఁబడుచున్నది.

¶ మూఁడుమాసము లని నన్నయభారతమం దున్నది.

వ. మఱియు నిట్టిభయంబుఁ దగిలి యీదక్షిణసముద్రతీరంబున నగస్త్య పౌలోమ కారంధమ భారద్వాజంబు లనునాలుగుతీర్థంబులు గలవు జగత్ప్రసిద్ధంబు లగునిప్పించ తీర్థంబులును నూఱేండ్లనుండి యుగ్రగ్రాహగృహీతంబు లై జనవర్జితంబు లయ్యెఁ గావున నీవు సాహసింపకు మనిన సవ్యసాచియు. 141

క. పౌరికుఁడ నైనఁ గాని తీర్థంబు నాడఁ గునికిఁ దలియ నుచితమే
తీర్థపదులార వెఱఁగొని, వ్యర్థుఁడనై పోవఁ జూతుఁ దగు నెగ్గయ్యెఁ. 142

క. దిగి నీట మునిఁగి విమలం, బగుచిత్తముతోడ స్నానమాచమనంబుల్
దనరి మహోగ్రగ్రాహము, నగఁ జని భీభత్సుకాన్గ పట్టుకొనుటయుఁ. 143

తే. బలపరాక్రమవంతుఁ డాపార్థుఁ డంత, బాహుబలమున దానిని బట్టి తిరిచి
గట్టునం బడనై చె నప్పట్టఁ దందు, మొసలి పడు చమ్మ్యె సబ్బుగ మెసక మెసఁగ.

వ. అర్జునుండును దివ్యాప్సరోరూపంబుఁ గన్నదానిం జూచి నివ్వెఱపడి నీ వెవ్వరిదాన వి ట్లై యున్నదాన వనిన నది యిట్లనియె. 145

సీ. వాసవాత్మజ నేను ; వర్ణనాఁ బఱగుచ్చరను నాచెలులు సలువ్ ; రనుపమాంగు లై మెల్లలోకముల్ ; గానించి తిరుగుచు, నీలోకమున నొక్క-బ్రుష్టిని గాంచి తత్తపోవిఘ్నత ; త్పరతనై మెలఁగిన, నలిగి యమ్మునిమమ్ము ; నడలఁ దిట్టి దాన నేము మొసల్గ ; మై నీట నిట్లుంటి, మెంతవన్నయ్యెనో ; యెఱుఁగ రాదు

తే. అమరమునిసెప్పె శాపమో ; క్షమును మాకుఁ, బొకశాపనివ్వులో ; నొకవినుత
నన్నుఁ బోలెను నాసఖు ; లన్నలుప్రొద, గాచి రక్షించి పుణ్యంబు ; గాంచనయ్య.

వ. అనిన సతం డట్ల కాక యని వర్ణ చెప్పినట్లు సారథిఁ గమించి బుద్ధివలతయను వారిసలుపురకుం గ్రమంబున శాపమోక్షంబు సరిసాదించి స్తోత్రిపాత్రుం డై చిత్రాం గదకుఁ బుత్త్రుండు పుట్టుట విని వానిం గని పోన మణిపూరపురంబునకు మరలి వచ్చి బభ్రువాహనుం డనువానిం దనమామ కిచ్చి వెనుక వారి వీడ్కొని గోకర్ణాదిపుణ్య తీర్థంబులం జూచుచుఁ జని పశ్చిమసముద్రతీర్థంబులు సేవించుచు ప్రభాసతీర్థంబునకుం జనుటయును. 147

చ. నరుఁ డిలఁ దీర్థయాత్రలఁ బొ ; సర్చుచు వచ్చి ప్రభాసతీర్థభూ
పరిసరమందు మెట్టు వని ; వాఁ డనిశస్తులు సెప్ప ద్వారకా
పురి విని తత్పురత్వమును ; బొందఁ దనాప్తిని ; వాఁడుఁ బోయి భూ
సురవృతుఁ డై సహాల్గనుఁ ; జూచి మురంపడి వాని కిట్లనున్. 143

ద్విపదము. తడ వయ్యె నిటుఁ జూచి ; భర్మావతారి
కమదేశములు చూడఁ ; గిలిగి వచ్చితివె

యెడఁద బ్రియం బయ్యె ♦ నిట రాక వించుఁ
దొడికొని పో నిచ్చ♦తో వచ్చినాఁడ. 149

సుభద్రాహరణపర్వము.

వ.*అని యభినందించి పూజితుం డై వానిం దోడ్కొని రైవతకాచలమ్మునకుం జని నాటిరాత్రి యట శేషనించి మఱునాఁ డరుణోదయంబున సత్రనిచే యతివేషంబు వేయించి తనరథం బెక్కించుకొని ద్వారకాపురంబునకు నిగ్గమించి తనయింటం బెట్టుకొని యుండె నంతఁ గొంతకాలంబునకు రైవతకోత్సవంబు ఘోషింపంబడుటయును.

భుజంగప్రయాతము. మృదంగాదితూర్యాళి ♦ మిన్నంది మ్రోయ
విదేశీయు లాబాల♦వృద్ధంబుగా న
ప్పదస్థు ల్మహోత్సాహ♦వర్ధిష్ణు లై స
మ్మోదం బొప్పఁ గం దేగి ♦ పూజించి రద్రిన్. 151

వ. అతీయు శైనేయుఁడును నుగ్రసేనుండును సత్యకుండును సాత్యకియు హార్దిక్యుండును నుద్ధవుండు నక్రూరుండును బ్రద్యుమ్నుండును సాంబుండును సారణుండును గదుండును విమూర్ఛుండును జారుదేష్ణుండును లోనగుయదువృష్ణిభోజాంధకప్రవరులెల్ల నవలాలం గూడి పోయి రైవతకోత్సవంబు ప్రవర్తింపుచుండి రిప్పుడు. 152

క. సరినానారాయఁగు లిర్దఱు, పరివారము గొలిచి నడుప ♦ బహుపురత్నమణీ
పరికలితకాంచనశిక్ష,నరము నధిష్ఠించి చనిరి ♦ వైభవమరయన్. 153

వ. అట్లు చని నలుగడిం గలయఁ గ్రుమ్మరుచున్నసమయంబున. 154

మ. జన మెల్లన్ గిరిపూజ సేయునెడలం ♦ దంద్రాస్యలం గూడి తా
నును భక్తిన్ భజియించుదానిని జగ♦న్మోహాతిసౌందర్య సం
పదసాన్ రతిఁబోనికన్య నమరీ♦స్త్రీమాన్యధన్యాకృతిన్
ధనశ్రేష్ఠోన్నతసుభద్రను సుభ♦ద్రం గాంచెఁ బార్థుం డటన్. 155

వ. ఇట్లు కాంచి పంచబాణబాణపరంపరాపవిద్ధుం డై తిదేకాగ్రబద్ధచిత్తుం డై తొప్పవేయక చూచుచున్నయుడాకేశునిం గని నవ్వుచు హృషీకేశుం డిట్లనియె. 156

చ. అడవుల నా కలంబు దిను♦సట్టివనేచర నీకు నిట్టిచో
బడుచులఁ జూచి మోహపడు♦భావము వచ్చెను జాలుఁ జాలు నీ
నడవడి మాకునుం దెలిసె ♦ నవ్వుదు రెవ్వరు విన్న ని న్నటం
చుడురసమందహాసమున ♦ హాస్యము సేయుచు నంత వెండియున్. 157

* యతివేషము కొన్నిప్రతులయందు లేదు.

ఆ. ఇది సుభద్ర యనఁగ ♦ నెసఁగు సారణునకు, సహజ యగును నాకు ♦ సవతిచెల్లె
లగును నీకు దీని♦యం దనురాగమే, నయ్య కెఱుఁగఁ జెప్పి ♦ యది ఘటింతు. 158

వ. అనిన సంతసిల్లి విజయుం డి ట్లనియె. 159

క. గోవిందునకుం జెలియలు, వావికి నామేనమామ♦వరసుత విలస
ద్భావనవతి సుందరవతి, భావంబునఁ గోరఁ జనదె ♦ బావా! దీనిఁ. 160

మ. అనినం గృష్ణుఁడు వల్కు నీవలపు నే ♦ నధ్యాత్మ మూహించితిఁ
మును ము న్నించుఁ బ్రయత్నముం బూనరుతుం♦బో కావదేని స్వయం
బుగ రాజన్యులకుఁ స్వయంవరు మదో♦ష్పఁ బల్మిఁ గై కొంటయుం
జనుఁ గాన హరియింతు కాని యెటులే ♦ జూడఁ సుఖం బుంచుమా. 161

వ. అని పురందరనందనునకు హృదయానందంబు గావించి తనుదంతింబు గహస్యంబున
నింద్రప్రస్థంబున నున్నయుధిష్ఠిరున కెఱుఁగం బుచ్చి యున్నయప్పుడు. 162

అర్జునుఁడు ద్వారకానగరంబున సుభద్రకడ నుండుట.

మ.*బలదేవాదులు వచ్చి కొన్నిదినముల్ ♦ ద్వారావతి న్నిల్చి పో
వలయుఁ మీ రని శాంబరీమునివరుం ♦ బ్రార్థించి తోకొంచుఁ బో
యి లలిం గృష్ణునిసమ్మతి న్నగరిలో♦ శృంగాటధామంబునఁ
నిలువం జేసిరి భద్ర నేన లిడఁగా ♦ నేమించి ప్రేమించుచున్. 163

మ. పరమాన్నంబులు భక్ష్యభోజ్యఫలపు♦ష్పంబుల్ సమర్పించుచున్
బరిచర్య ల్మిగులఁ సుభద్రి పొసరిం♦పఁ గామముఖ్యుల్ నిరం
తరమున్ భక్తి భజింప సర్వజనమి♦త్రీభవ్యంబు సేకూర న
న్నరుఁ డాద్వారవతీపురంబునను గో♦న్నా ళ్లుండె నెయ్యంబునఁ. 164

ఉ. తీఁగమొఱుంగుఁబోలె సుద♦తీనివహంబులతోడ నెప్పుడున్
వీఁగక కూడిమూడి తన♦వెంట మెలంగుచు సేవ సేయుచున్
రాగము రాఁగఁ బల్కు చల♦రారుసుభద్రను జూడఁ జూడ భో
మూఁగినకోర్మి సన్నరుఁడు ♦ మోహము వెంచెను నాఁడునాఁటికిఁ. 165

వ. మఱియు నతండు తనమనంబున. 166

క. పదియార్వన్నెపసిండికి, బదు లీమదిరాక్షి మేను ♦ పరికింపఁగ నె
మ్మది దీనిఁ బొందఁ గోరని,ముది వేఁదుఱు గలఁడె యొక్కఁ డమూఁడుజగములన్.

* సుభద్రకు భద్ర యనియు వ్యవహారము కలదు. కొన్నిప్రతులయందు వైవతకమునుండియే సుభద్ర నర్జునుఁడు హరించిన ట్లున్నది.

ఉ. ఈనడ లీయెయూరములు ♦ నీసొగ సీబలునీటు లీబెడం
గీనెఱిచూపు లీవగలు ♦ నీపస లీతగునేర్పు లీసొరం
బీనగుమోము నీతళుకు ♦ లీపెనువన్నెలు చిన్నె లెన్నఁగా
నీనవలాక చెల్లు నిది ♦ యే మరు నేలెడుబోటి కాఁ దగున్. 168

సీ.* ఈకీరవాణితో ♦ నేకతంబున మాట, లాడువాఁ డాసకు ♦ నట్టివాఁడ
యీహరిణాక్షిచూ ♦ పెవనిపైఁ బడు వాఁడు, సారంగధరునట్టి ♦ సారువాఁడ
యీకోకవక్షోజ ♦ నిజితయుఁ గాఁగిటఁ జేర్చు, వాఁడు విభాకరు ♦ వంటివాఁడ
యీచక్రకుశ్రోణి ♦ నేలువాఁ డలసార్వ, భౌమునంతటిమహా ♦ ప్రతిభవాఁడ

తే. యీనెలియఁ బెట్టఁబట్టి హృ ♦ దీప్సితమ్ము, లన్ని యును దీఱ ♦ మధురాక్ష ♦ రామృతంబు
రూప మాఱుంగ నానెడు ♦ తాపసునకు, నీవి మోక్షమె మోక్షమై ♦ నెగడుఁ గాదె.

వ. అని యువ్విళ్లూరుమానసంబున నతండు తనమనోరథం బీడేర్చుకొన నంతరం బన్వే
షించుచుండ నంత నాసుభద్రయు. 170

సీ. కాలాంబుదశ్యాముఁ ♦ గాంతిచ్ఛటాధాము, నాజానుబాహు ♦ మహాద్రిదేహు
సంపూర్ణపూర్ణిమా ♦ చంద్రవదను గళా, సదను మహోవక్షు ♦ సారసాక్షు
నీలవక్త్రాలకు ♦ లీలావిశాలకు, వనితాహృదయలోలుఁ ♦ గనకచేలు
మందహాసమనోహా ♦ గుఁ దులసీధరు, స్థిరవీక్షణాసాధ్యు ♦ సింహమధ్యు

తే. గృతకయతిఁ గాంచి వినుకలి ♦ కతన విజయు
నందుఁ గలహావభావము ♦ లతనియందుఁ
బొంది యుండుట సంది య ♦ మందుచుండి
మునిక నొకనాఁడు దా నిట్టు ♦ లనియెఁ బ్రీతి. 171

ఉ. దేవర మీరు చూడనివి ♦ దేశములుం బురముల్ సరంబులున్
లేవు ధరాతలంబున ని ♦ లింపులప్రో లనఁ బోలి పాండవ
శ్రీ వెలయింపఁ జేయునగ ♦ రిం గనుఁగొంటిరె పాండవేయులుం
ద్రౌవదియుం బృథాసతియు ♦ ను న్సుఖముండిరె నిండుచేడుకన్. 172

సీ. నీలంపుఁజూలడా ♦ ల్లీలింపఁగాఁ జాలి, మిసిమిసిగ్గులఁ జేలు ♦ మేనివాఁడు
కందమ్ములం దమ్ము ♦ లం దమ్ము లనిపించు, నందమ్ము లగుకన్ను ♦ లమరువాఁడు
పున్నమజాబిల్లి ♦ పోలిక విలసిల్లి, ముద్దు లొలికెడునగు ♦ మోమువాఁడు
మేటిమారునికొల్పు ♦ కూటంబు నా నెప్పి, డం బైన వెడదయు ♦ రంబువాఁడు

*ఇందుఁ గీరవాణిప్రభృతిశబ్దములు శుకాదిసంబంధవ్యాతిరేకములు. చక్రము = రాష్ట్రము.

తే. సవురుఁ గనునూఁగునూఁగుమీ♦సములవాఁడు
పిడికిటను బట్ట నిమిడెడు♦నడుమువాఁడు
మేనయత్తకు వరపుత్త్రుఁ♦డైనవాఁడు
నిర్జితాఖలదుర్జనుఁ♦డర్జునుండు. 173

చ. కటకట తీర్థయాత్రలకుఁ♦గా నిల యెల్లను మెట్టఁ బోయి నాఁ
డటవిని యుంటి వాని నెట♦నైనను గంటిరే వింటిరే ప్రభో
తటగతి నింతలో మరలి♦తాఁ జనుదెంచునె మేనబావ ప్ర
స్ఫుటముగఁ దొంటిసౌఖ్యమునఁ♦బొందునె నా కితఁగింపుఁడీ దయన్. 174

వ. అనిన విని సవ్వమొగంబుతోఁ గవ్వడి పువ్వుఁబోఁడిం జూచి యిట్లనియె. 175

క. దేశముల నెల్ల జూచితి, నాశాష్టకమందుఁ గలుగు♦నఖిలపురములుం
గాశియుఁ బ్రయాగ మొదలుగ, నోశశివదనా యెఱుంగి♦యుంటినిగదవే. 176

క. నీమేనత్తయు సుతులుం, దా మిఁద్రప్రస్థపురము♦నం గుశలుల సు
త్రామసుతుఁ డరిగి రాలే, దామహి నొకవార్తనాత్ర♦మది వినఁబడియెన్. 177

మ. అతఁ డీలోపలఁ బశ్చిమాంబునిధిచా♦యన్ ద్వారకామాగ్మముక్
యతివేషంబునఁ బట్టి వచ్చె ననియుం♦దా నొక్క యిక్కట్టునన్
మతి లే కార్తుఁడ వైభ్రఖించు ననియున్♦మా నేది తచ్చింతచే
సతతంబున్ సగ మై కృశించె ననియున్♦సత్యోక్తి నచ్చెం జెలీ. 178

వ. అనుటయు నమ్మాట విని మాట లేక విషణ్ణవదనయై నిట్టూర్పు నిగిడించుచున
దాని కతండు వెండియును. 179

క. ఏ మిది నీ కాతనిపైఁ, బ్రేమము ఘన మైనయట్లు♦ విఖ్యాత మగున్
గామిని కౌతుకమేనిఁ, న్మాహితురం జూప రాదె♦నరుఁ డేఁ గానే. 180

మ. *అన నాకోపన గన్ను లెఱ్ఱబడ మాఁ♦మూహూనినిం గూర్చిదృ
ష్టిని బొమ్మ ల్ముడి వెట్టి చూచుచు మదిం♦జిట్టాడుమోహంబునన్
వనితారత్నమ డాఁప నేల విజయుఁ♦డ న్నేన చూవే నినుం
గనునాసం జనుదెంచినాఁడ నిటు న♦న్గానించి ప్రేమింపవే. 181

వ. అని పలికి విజయుండు విరాళిం బడి చెనకం జూచిన సుభద్రయు మొగంబు
వాంచి మానసముద్రం గాంచి కొంచెంబు గానిసిగ్గున దిగ్గునం దొలంగి కలంగుచు
గన్యాంతఃపురంబునకుం బఱచి మదనవేదనాభరంబునం బరితపించుచుండె నీ
నర్జునుండును నితాంతకంతుసంతాపసంతప్తచిత్తుండై తత్తఱంబడుచుండె నత్తఱి

* కోపన = కోపముగలది.

అర్జునుఁ డింద్రప్రస్థమునకు సుభద్రాం దోడ్కొని పోవుట.

శా. అంతర్ద్వీపమునందు నుత్సవము సేయం బూని ద్వారావతిన్
సంతోషంబుగ నున్న యెల్లప్రజలున్ ♦ సంకర్షణాదుల్ సనం
గాంతుం డంతకు మున్న చెప్పుట నెఱుంగన్ రుక్మిణీసత్య లా
వంతం గొంకక తెచ్చి యిచ్చిరి సుభద్రాభద్రాక్షి సమ్మానికిన్. 183

వ. వాసవాత్మజుండును వాసుదేవాభ్యనుజ్ఞాతుండు గావున సుభద్ర గాంధర్వవిధిం బరిగ్రహించి యతివేషంబు విసర్జించి సర్వసన్నద్ధుండై రుక్మిణీసత్యభామలయను మంత్రంబు వడసి సుభద్రాసహితంబుగా భద్రరథాధిరూఢుం డై యింద్రప్రస్థంబు నకుం బ్రయాణం బై కదలి చనియె నప్పు డప్పురద్వారంబున. 184

తరళము. నగరరక్షకు లజ్ఞునుం గని ♦ నాతిఁ దొంగిలి పోవు నీ
నగవిభేదిసుతుండు దా నిది ♦ న్యాయమే కనుచుండుటల్
నగధరుండును రాముఁడు న్వినిఁ ♦ బ్రమాదము నచ్చు నం
చగణితంబుగ మూఁగి మూఁకగ ♦ నాఁగి రార్చుచు నేయుచున్. 185

పురందరనందనుండును వారి నందఱ నెక్కి యిచ్ఛీకంబుసం దఱలించి పాఱం దఱిమి వాయువేగంబున రథంబుఁ దోలుకొని పురంబు వెడలి చనియె నంత యథాయథ లగువారు పోయి సభాపాలుర కెఱింగించిన వారు దుందుభిధ్వానంబున యతివేషధరుం డయినధనంజయుండు సుభద్రం జెఱగొని పోయె నని యంతర్ద్వీపంబున నున్న వారి కందఱకు నెఱుంగ శబ్దంబులు వలికించుటయు నక్కడ. 186

తే. జలకమాడెడువారు ♦ జలకమాడెడునట్లె, కలివిలిపడి లేచి ♦ కదలి చనిరి
నిదురపోయెడువారు ♦ నిదురపోయెడునట్లె, గజబిజపడి చూచి ♦ కదలి చనిరి
కూడు గుడుచువారు ♦ కూడు గుడుచునట్లె, కళవళపడి త్రోచి ♦ కదలి చనిరి
నిలిచి యుండినవారు ♦ నిలిచి యుండెడునట్లె, గలిబిలిపడి యేచి ♦ కదలి చనిరి

తే. సృష్టియదుభోజకులమహా♦వీరు లెల్లఁ, బెల్లు సేఁగినరణభేరి ♦ విన్నమాత్ర
సర్వసాధనముల నల్ల ♦ సంతరించి, యుద్ధతిని గూడి యుద్ధస♦న్నద్ధు లైరి. 187

హరణాహరణపర్వము.

క. అపుడు బలదేవుండు వాసుదేవుం జూచి యిట్లనియె. 188

ఉ.* ముసివలె వచ్చి క్రమ్మచ్చగుచు ♦ నెవ్వరు లేనియెడం బ్రగాహించి తా
భసకము హవ్యముం బలె సు♦భద్రను దొంగిలె దొంగకోడి క

* దొంగకోడి = ఇటఁ గోడియై గాతమని సంచించినయిద్రుఁ డని తెలియం దగు.

ల్మషమున నైన వాఁడొకఁడు ♦ మాధవ నీవిది యే మెఱుంగవో
హృషితుఁడ వయ్యె దేమిటి కుఁపేక్షకుఁ గాలమె నాఁగఁ బోలునే. 189

ఉత్సాహము. నిన్నుఁ జూచి మేము వాని ♦ నిక్కువంపుయతినిగా
నెన్ని పూజ సేసినార ♦ మింతవింత గలుగునే
తిన్నయింటివాసములను ♦ దీసినట్లు కన్నియం
గొన్నవాఁడు కులవిహీనఁ♦కుండు వాఁడు చూడఁగన్. 190

చ. కురుకులపాంసనుం డయిన♦క్రూరుఁడు వాఁడటు నిన్ను నన్ను నీ
గురులఁ దృణీకరించి మన♦గోడి దొలంచి బలాత్కరింపుచున్
దరుణి గ్రహించి పోయె నిది ♦ తాఁపరసాఁ తలంచి చూడ నా
శిరమునఁ దన్నినట్లె వగఁ ♦ జేసెను రోసము రాక యుండునే. 191

క. అని బలదేవుఁడు క్రోధిం,చిన విని కృష్ణుండు లోనఁ ♦ జిఱునగ వడరం
గని యన్న కిట్లు వలికెను, దనియం ధర్మార్థసంయు♦తము లగునుడులన్. 192

సీ. భరతవంశాగ్రణి ♦ పార్థుఁడు తనమేన,మఱఁదలిఁ గొం టవ♦మాన మగునె
రాజులకు స్వయంవ♦రము సెప్పినది కాదె, కన్నె నమ్మికొనంగఁ♦గలమె మనము
నాక కా దిది సర్వ♦లోకమ్ములకును స,మ్మత మగుఁ గాని దు♦ర్మతము గాదు
శక్రాదిసుర లైన ♦ సంగ్రామమున నోర్వఁ, జాలఁ బో రాసవ్య♦సాచి నేఁచి

తే. యతనితోఁ బోరి యోడింతు ♦ మెనెడునిట్టి
దురభినూనము మీ కెల్లఁ ♦ దొఱఁగుఁ డింక
మంచిచుట్టతీకము వచ్చె ♦ మన కటంచు
సంతసించుచు నటఁ జూడఁ ♦ జనఁగ నెప్పు. 193

వ. అని బోధించి వారి నెల్ల వారించె నంత నటఁ గొంతేయుండును సంతతప్రయాణం
బుల నింద్రప్రస్థపురంబునకుం జని ధౌమ్యధర్మజభీమార్జునులకు ప్రొక్కి కవలం
గొఁగిలించుకొని సుభద్రచేఁ గుంతీదేవీపదులకు ప్రొక్కించి పరమానురాగం
బున సుఖంబుండె నంత. 194

మ. చెలియల్ మేనమఱంది యుం గలసి వా♦ర్షిక్ ఖాండనప్రీష్ఠమం
డలమిం బొందుచు నుండి రంచు విని సం♦హృష్టాత్మలస్వాంతు లై
బలరాముండును గృష్ణసాత్యకులునున్ ♦ బంధుప్రజంబుం భటుల్
గొలువన్ వచ్చి రిటన్ ♦ నతాంగములతో ♦ సోరత్న భూపాలతోన్. 195

వ. యుధిష్ఠిరుండును వారికాక విని నిజానుజవర్గంబుతోఁ నెనురుగొని వారి నెల్ల సంభా
వించి విడిదల నుంచి పూజించి నగరం బలంకరింపం బంచి పంచకరహితశుభముహూ

ర్తంబున ధౌమ్యయాజకంబుగా సుభద్రార్జునులకుఁ బాణిగ్రహణోత్సవంబు నిర్వర్తించె నంత బలభద్రుండు సుభద్రకును నర్జునునకుం దక్కినుంగలవారికిని నానావిధచీనచీనాంబరాభరణాదులును రథహస్తిపత్తితురగశతసహస్రంబులును దాసదాసీజనశతంబులును మఱియు ననేకచిత్రవస్తుసముదాయంబులును నరణం బొసంగి పాండవులచేఁ బ్రతిసత్కారంబు వడసి విదువనికూరిమిం గొన్నిదినంబు లుండి కృష్ణసట మఱికొన్నినా ళ్లుండ నియమించి వారి వీడ్కొని సపరివారుం డై ద్వారావతీపురంబునకు నిర్గమించె నంతఁ గొంతకాలంబునకు. 196

మ.*తగ నీ రోసి సుభద్ర గాంచె సుతరత్నంబుం బ్రభారత్నము
జగదేకప్రథితోన్నతామలయశఃస్ఫారున్ మహావీరు నా
భుగసంధానవిమోక్షణాద్యధికదక్షున్ సారసాక్షున్ లస
న్మృగరాణ్మధ్యు మహారథాతిశయదాసీకాహితాసాధ్యునిన్. 197

క.†జన్యముల నభీతియు సతి,మన్యువునుం గలుగుకతిసఁ ♦ మాన్యుం డగునా
ధన్యుం డభిమన్యుం డను,సనాథ్యసాధ్యాభిధాన ♦ మంది తలిర్చెన్. 198

చ. అరణికిఁ గన్నివోలె సతి ♦ కట్లు సుతుం బదయించి మించినం
గురుకులరాజశేఖరుఁడు ♦ గొంతిసుతుండు యుధిష్ఠిరుండు భూ
సురులకు వేనవేల్ధనముఁ ♦ జూడఁగ నొప్పినగోసహస్రముల్
వరిమతి నిచ్చి ధౌమ్యులకృపం బొరిఁబొరిఁ జెను జాతకర్మముల్. 199

క. మేల్మిఁగనుం గృష్ణుఁడు, సూనునకుం బలెను సకల♦శుభకర్మములన్
మానుగఁ బొనరించి దయా,స్థానం బై గానవించెఁ ♦ బద్దయుఁ బోర్మిన్. 200

మ. ఎలజాబిల్లికొలంగునన్ నెరిసుతుం ♦ డింపొంది నానాఁటికిన్
వలుకన్ నేర్చి ముద్దుబిడ్డఁ డగుచు ♦ న్యాస్త్రంబులు స్వేచ్ఛమల్
వెలయన్ ధౌమ్యులు దివ్య నేర్చి ధను♦ర్వేదంబు నాంతంబుగాఁ
దెలియం దండ్రికడం గ్రహించి ఘనుఁ డై ♦ తేఁటన్ జగం బెన్నఁగన్. 201

తే.ర్వదనవిధంబు చతుష్పాద♦విశేష మమల
మగుధనుర్వేద మంతయు ♦ సర్జునుండు

---

* భావ్యర్థంబు నిట్లు చెప్పుట కవిసమయము గాని యసాచిన్యము కాదు. † మన్యువు=కోపము.

‡ చతుష్పాదములు:—శ్లో. మంత్రోముక్తం పాణిముక్తం ముక్తాముక్తం తథైవ చ
అముక్తంచ ధనుర్వేదే చతుష్పాదాః పరికీర్తితాః.

దశవిధములు:— శ్లో. ఆదాన మథ సంధానం మోక్షణం వినివర్తనం
స్థానం ముష్టిః ప్రయోగశ్చ ప్రాయశ్చిత్తాని మండలం
రహస్యం చేతి దశధా ధనుర్వేదాంగ మిష్యతే.

వాని కెఱిఁగించి తనయంత వానిఁ జేయ
నతఁడు జగదేకవీరుఁ డై యతిశయిల్లె. 202

వ. అనంతరం బాదాఁపదికిని ధర్మరాజభీమార్జునసకులసహదేవులవలన సంవత్సరంబున
కొక్కరుండుగం గ్రమంబునఁ బ్రతివింధ్య శ్రుతసోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేను
లనుపంచపాండవు లుదయించి ఛాయాకృతజాతకర్మాదిసత్క్రియాకలాపులై యభి
మన్యుం బోలి వేదంబులును ధనుర్వేదంబును సభ్యసించుచున్నంత. 203

క. అల్లారుముద్దుబిడ్డలు, నిల్లాండ్రును దల్లి దారు, నిద్ధవిభూతిం
దెల్ల మగురాజ్యసంపద, నుల్లసిలుచుఁ బొండవేయు లుండిరి నెమ్మిన్. 204

ఖాండవదాహపర్వము.

క. ధరణిం దోఁచె నిదాఘము, తరుశాఖాకర్షణజాత దవదగ్ధధరా
ధరకందరసుప్తోత్థిత, పరమమృగాక్రందసంబు పరికింపంగన్. 205

మ. రవిశుష్కీకృతభూతలోద్ధతరజో రాశిప్రకర్షంబు వృ
త్తవిశేషాధికచంక్రమత్ప్రబలవాతప్రాపితం బై వడిన్
దివికిం బాఱుచు నెల్లెడం గసఁ దగన్ దీవ్యత్సహస్రాకృతా
ధ్వరం బొగ్గుట కెంచి తజ్జడిమయం బ్రత్యంభపుంజంబునాన్. 206

చ. పెటపెట ధ్వనిఁ గేలఁ గమ్ము వేఁడిమి నెండలు గాచె నగ్నులుం
జటచట లాడ నేర్చె వసుసీమలఁ బుట్టిమవాతములు మహో
త్కటమయి నిప్పులుప్పతిలఁగా వడగొట్టఁగ వీచెఁ గాన్పు ప్ర
స్ఫుటముగఁ గాలుధూళి ధరఁ బుట్టెను బెట్టుగ నట్టివేసఁగన్. 207

వ. అట్టినిదాఘసమయంబున సరనారాయణు లిద్దఱును శీతలచ్ఛాయాతలం బనేకీంచి
యమసంభవానుమతంబున యమునాతీరంబునకుం జని ఖాండవనవనసమీపంబున
నందనోపవనసుందరం బగుచొక్కిచంకనసంబున నిచ్ఛావిహారంబులం దేలుచు నొక్క-
చంద్రకాంతశిలాతలంబున మందమలయానిలం బనుభవించుచు నిష్టకథావినోదం
బులం దగిలి యున్నసమయంబున.

208

సీ. కరఁగెనుబంగారు కరణి నెలింగెను, పండఁబొత్తిపెద్ద బసుగుగొండలు
మత్తియూడలతీరు మంచిందనెల్లని, వడివెట్టఁబడిపట్టి జడలమోపు
పసిరికిరంగునఁ గసిమసంగి పొసంగు,విజృంభమరలఁ బోలి విరియుమీస
లెగువపూవాపులతోడ బిగువు వేగి తిరుగుమ, వమచు నెత్తురు గ్రక్కు వెడఁదకనులు

తే.*నారచీరలు పులితోలు♦నలత గలిగి
మేకపై నెక్కి నడయాడ ♦ లేక మూఁడు
ముడుతలం బడి ముక్కాలి♦ముదుకబోవఁ
డొక్కఁ డరుదెంచె నాకృష్ణు ♦ లుస్సకడకు. 209

వ. ఇట్లరుదెంచి సరనారాయణపూజితుం డయి విప్రుండు వారి కిట్లనియె. 210

క. అన్నింటికిఁదండ్రికొడుకును, నన్నగ్నింబోనిబ్రాహ్మ♦ణప్రవరునిఁ గా
నెన్నుఁడు బహుభోక్తను నా, కన్నం బిట్టముసఁ బెట్టుఁ♦డా తనియంగన్. 211

వ. అనిన నీ కెట్టిభోజనం బిష్టంబు పెట్టం బ్రయత్నింతుము చెప్పు మనిన వారి కతం
డిట్లనియె. 212

చ. అనలుఁడ నాకు నిష్ట మగు♦నన్నము భూండవ మింద్రుఁ డెప్పుడుం
దనచెలి తప్పకుం డఁచటఁ ♦ దా నివసించుటఁజేసి దానినిన్
మనిచెము దావదాహమున ♦ మబ్బులఁ ద్రోలుచు దాన నోడితిన్
జనసటు సన్త్రవే స్తలరు ♦ నా కది మీరు లనుగ్రహింపఁగా. 213

వ. అని స్థాపించిన బార్థుం డచ్చెరుపడి చిచ్చున కిట్లనియె. 214

తే. అగ్నిభట్టారకా నీకు ♦ సట్టిదివ్య,భూండవమనంబు గులిసి ♦ నుండె నెద్ది
కారణము దాని వివరింపఁ ♦ గలవె యనుము, నగ్నిదేవుఁడు వానికి ♦ ననియె నిట్లు. 215

శ్వేతకి యనురాజర్షి వృత్తాంతము.

సీ. శ్వేతకి యనురాజు ♦ చేసె మున్నధ్వరిం, బేఁడలు ప్రాఁడు లై ♦ యొసక మెసఁగ
నందు నింతింత ♦ బొజ్యంపునసుధా, లపు డెన్నుతోండంబు♦లంత లయ్యె
నాకారణంబుఁ ♦ నాకు వికారంబు, తేజోవిహీనత ♦ తేటపడియె
దాను గ్లానిఁ గృశించి ♦ నే నేగి పనిమేఁప్ఠి,పాలికిఁ గుయిలెట్లఁ ♦ జాలి పుట్టి

తే. విధియు దివ్యౌషధంబులు ♦ వివిధసత్వ
సముదయంబులు గలభూండ♦వము భుజింపు
మనిన నే నేడుమాఱు లా♦పనికిఁ గడఁగి
యోటమిని జెందితి మహేంద్ర♦పాటవమున. 216

వ. అంత నేనయ్యింతం బంతయుం జని మరల విన్నవించిన విరించియు నించుక విచా
రించి నెండిగు. 217

---

* నలత=అస్వస్థత. కృష్ణులు=వానుదేవార్జునులు.

ఈ పద్యమందు ఎగువుచూపులు, తిరుగుడు కన్నులు, మేకనెక్కుట, మూఁడుముడుతలు పడుట లోనగునవి యగ్నికిని సరిపడుచున్నవి.

క. నరనారాయణు లనుమును, లిరువురు మర్త్యమున సమర◆హిత మొనగూడం
బరఁగి విహరింప వత్తురు, పరబాధం బాపి నిన్నుఁ ◆ బాలింతు రనెన్. 218

వ. నాటంగోలె నేను మీకై పెద్దకాలం బిటఁ బ్రతీక్షించు చుంటి నని కృష్ణార్జునుల కగ్నిభట్టారకుండు చెప్పె నని చెప్పిన విని జనమేజయుండు శ్వేతకివృత్తాంతంబు సవిస్తరంబుగం జెప్పు మనిన నై పెంపాయనుం డిట్లనియె. 219

తే. హరిహయోపముఁ డై తొల్లి ◆ ధరణియందు, శ్వేతకి యనంగఁ జనురాజ◆శేఖరుండు
యజ్వయును దానశీలుఁడు ◆ నై వెలిచ్చె, చేసె జన్నము లెన్నిని ◆ చెన్ను మీఱ. 220

వ. ప్రతిదినాధ్వరక్రియాసమారంభసంభృతంబుఁ బ్రయుక్తయాగనానాతం డొక్కకాలంబున ఋత్విజులం గూర్చుకొని యెడతెగ కధ్వరం బొనరించు చుండ నొనూనుగామవ్యాకులులో చను లై వా రార్త్విజ్యంబుల నిర్వహింపం జాల మని విడిచి పోయి నిపు డతండు వెండియుం గొండొకయూజకుల నతిప్రయత్నంబునం దోడితెచ్చి యెట్లకేల కాసత్రంబు పరిసమాప్తి నొందించి మఱియును. 221

మ. శతవర్షోచితదీక్షఁ గైకొని మహా◆సత్రం బొకం డన్నతి
స్థితిఁ గావింపఁగ నెంచి ఋత్విజులఁ బ్రా◆ర్థింపంగ వా రేము స
తతముం గర్మభరంబుఁ దాలిచి భవ◆ద్యజ్ఞంబులం దుండి నో
లితి మే మిచ్చిన నింకఁ జాల మనుచున్ ◆ లీలాపహాస్యంబునన్. 222

వ. నీకు రుద్రుండు యాజకుం డగుతఁ బో మ్మనిన సతం డాసాధిక్షేపవాక్యంబులం గృద్ధుం డై కై లాసభూధరంబుసకుం జని నిష్ఠాగరిష్ఠుం డై నీ ల్గుకాలం బాహవమహాదేవు నారాధించిన నతం డంతఁ బ్రత్యక్షుం డై వరంబు వేఁడు మనుటయు శ్వేతకియును. 223

ఉ. చాఁగిలి మ్రొక్కి దేవ నను ◆ సాకఁ దలంచితివేని నీవు నా
యాగమునందు యాజ్యపద ◆ మంది కృతార్థునిఁ జేయు మన్న నా
యోగివరేణ్యుఁ డై నశివుఁ ◆ డోమనుచేశ్వర ద్వాదశాబ్దముల్
వీఁగక సంతతంబుగను ◆ వేల్చుము నీ వధికాజ్యధారలన్. 224

వ. దానంజేసి నీ కిష్టార్థసిద్ధి యగు నన్నవుల మదింశేసుజాతుం డగుదుర్వాసుండు నీకు యాజకుం డగుం బో మ్మనిన సతం డత్యంత సంతోషితస్వాంతుం డై తదనుమతంబు వడసి నిజపురంబునకు వచ్చి దేవదేవుండు చెప్పినట్లొప్పనం బ్రవర్తించి దుర్వాసునియాజకత్వంబునఁ బవిత్రం బగుమహాసత్రంబు గావించి కృతార్థుం డయ్యె నగ్నిహోత్రుండును ద్వాదశవర్షసంతతాజ్యధారాప్లుతుం డగుటం జేసి తెం కగ్నిమాంద్యంబు గలుగఁ దేజోహీనుం డయ్యె నాకర్ణింపు మట్లు ప్రార్థించుచున్నవాఁడుం జూచి పార్థుం డిట్లనియె. 225

సీ. ఉత్తమాస్త్రములు నా ♦ కున్న వెన్నేనియు, వజ్రపాణిని నోర్వ ♦ వశమ కాని
బాహువీర్యమునకుఁ ♦ బరికింపఁ జాలిన,కోదండ మది లేని♦కొఱత గలదు
నీకోర్కి కిందగ ♦ నా కొక్కమేటివి, ల్లక్షయతూణీర ♦ మధికశక్తి
వాయువేగామలా♦శ్వయుగంబు గలదివ్య,రథము కృష్ణునకు నా♦యుధచయంబు

తే. నొసఁగఁ జూచితివేని యో♦యసితవర్ష్మ
నాగులు పిశాచములు మూఁగ ♦ నలువు మీఱు
ఖాండవంబును నీతిండి ♦ గా నొసర్తు
మిందు రంతటివాఁ డాఁగె♦నేని మేము. 226

—●—◆ అగ్నిదేవుఁడు కృష్ణార్జునులకుఁ గార్ముకాదు లొసంగుట. ◆—●—

వ. అనిన నగ్నిదేవుండు వల్లె యని వరుణుం దలంచిన నతండు ప్రత్యక్షుం బై తదను మతంబునఁ గర్జునునకు బ్రహ్మనిష్ఠితం బగునుత్తమకార్ముకంబును నక్షయబాణ తూణీరంబులును వివిధాయుధభరితంబును రణశిరమశోభయమానకింకిణీసమలంకృతంబును గపికేతనవిరాజమానంబును శ్వేతవాహనవాహ్యమానంబును సకలదిగ్విజయాధిష్ఠా నంబు నగునొక్క దివ్యరథంబును గృష్ణునకు సురాసురయక్ష రాక్షస పిశాచోరగ ప్రశేషుం బయి సహస్రభానుప్రభాభాసమానం బగునుదర్శనచక్రంబునుం గౌమోద కియు నిచ్చి పోయినం బుచ్చుకొని సర్వసన్నద్ధు లై యున్నవారిం జూచి వైశ్వానరుం డిట్లనియె. 227

మ. ఇది గాండీవము నాఁ బ్రసిద్ధి జను ము ♦ న్నీవిల్లు మోపెట్టి దు
ర్మదుఁ డై సోముఁడు గెల్చె నెల్లజగముల్ ♦ మా త్రోగ దంభోళియే
నది దీనిం దగఁ దాఁకి భగ్న మగు జ♦స్యంబందు నేర్దుర్జనా
భ్యుదితధ్వానము విన్న శత్రులహనం ♦ బుల్లూతి లూఁగుం జుఁడీ. 228

శా. ఈచక్రిం బభియాతిచక్రములపై ♦ నేయం గపుల్ మంచుచ్
భూచక్రంబునఁ బండఁ బెట్టి నుసి యై ♦ పో జేసి వారిం బల
ప్రాచుర్యంబున జోచుచేతికి మఱిన్ ♦ భాసిల్లఁగా వచ్చు ని
ర్వ్యాచాపంబుగ దీని కోస వెట నే♦యస్త్రంబులున్ శస్త్రముల్. 229

తరువోజ.*అని చెప్పి విని కృష్ణుఁ ♦ డర్జునుఁ డంత ♦ నంతరంగంబుల ♦ హర్షించి మిగుల
నసలునిఁ గని మ్రొక్కి ♦ యమరేంద్రు డింక ♦ నమరాగ్నితో ♦ నరుదెంచె నేని
గొని చయింతుము నీవు ♦ కుదిరి ఖాండవము ♦ గొదకొని కాల్పుమీ ♦ గొద దీఱిపోవ
ననుచు రథాయుధు♦ లై యుండ మండి ♦ యనలుఁ డావస మేచ్చి ♦ నపుడు దొడంగె.

* గొదకొని—ఆతిశయించి; గొద=ఆకలి.

—●●◆ కృష్ణార్జును లగ్నిచే ఖాండవమును దహింపఁ జేయుట. ◆●●—

క. కావలివారలు నగ్నిం, గావరమున నార్వఁ గడఁగఁ ◆ గని కవ్వడి కో
పావిలనయనుం డై కమఁ, జేవమెయిం ద్రోచె వారి ◆ శితభల్లములన్. 231

చ.*రవిలి రవంత యై మొదట ◆ రాజ కృశానువు ఖాండవంబునం
దవిలి తదేకదేశగతిఁ ◆ దాఁ గ్రాని పేఁ గ్రాని కొంతకొంత యై
జివఁ గొని యంత కంత యయి ◆ చేకొని ప్రాకి క్రమక్రమంబునన్
దవ మయి కల్పమంచుబలె ◆ దారుణ మై విగతప్రమాణ మై. 232

ఉ. ఖాండవ మెల్లఁ దాన యయి ◆ క్రాలుచు నింగియు నేల నిండియున్
మండుచు నర్చిజాలములఁ ◆ నాల్కలు గ్రోయుచుఁ బ్రజ్వరిల్లుచున్
మెండుగ నార్చుచుం జగము ◆ మించఁగఁ బేర్చుచు బొబ్బలించుచున్
జండతరప్రచారమునఁ ◆ జాగె వెలుంగుచు నాశ్రయాశు వై. 233

చ. చిటచిటలాడుశబ్దమును ◆ జి మ్మని క్రమ్మెడునిస్వనంబునుం
బెటపెట వేఁగునాదమును ◆ పెల్లు గుబెల్లని కూలుగావమున్
పెటిలుపెటిల్లునం బగిలి ◆ ప్రేలెడునారవము స్వసంబునం
బటుతరి మై జగద్భయద◆భాజకి మై విరిసి స్ఫుభంబునన్. 234

తరువోజ.†అటు లంటరానివే ◆ ల్పతిశేయించుటయు ◆ నపు డగ్నితాఁకుచే ◆ నగుప్రాణభీతి
నటు నిటు పాఱంగ ◆ నై నమెకములు ◆ నాశీవిషంబుల ◆ సండిజములను
బటుజవంబున బొణ◆పఱ్ఱుల నేసి ◆ పావకజ్వాలల◆పాలు గాఁ జేసి
కటకటఁ బడి కంతి ◆ కట్టీయు హరియుఁ ◆ గాల్పించి రగ్నిచే ◆ ఖాండవం బెల్ల. 235

ఉ. అప్పుడు తెల్లివండ్రిలను ◆ సన్నలఁ దమ్ముల నాలుబిడ్డలన్
ముప్పరి గాఁగఁ గట్టుకొని ◆ మోహము పెల్లున నగ్గిమంటలోఁ
గుప్పలు తిప్ప లై యులివు ◆ ఘోరపరిం బయి మిన్ను ముట్ట నా
ర్భుప్పతిలంగఁ గూలి మృతి ◆ నొందె నటం గలప్రాణిసంఘముల్. 236

వ. అట్టిమహోపద్రవంబుసకు దేవ ళ్ళెల్లరుఁ బిల్లడంపడి పోయి సహస్రాక్షుని కెఱిఁగించుటయు నతం డుపరిపడి లోకపాలాదిసకలామరులలోకపరివృతుం డై పుష్కరావర్తకాది మేఘబృందంబులతో నతిత్వరితగతి ఖాండవంబునకు వచ్చి హుతాశనోపశమనంబు గోరి వారిధారాపూరంబుగా మహావర్షంబు గురియించుటయును. 237

---

* జివ = దార్ఢ్యము. ఇట్లు గోదావరిమండలమున వాడుకురు. (వాని కింకను జివ చేరలేదు.)

† కటకటఁబడు = బాధపడు.

మహాప్రళయ. పురుధారాపూరవర్షంబుగ జలసమితిం ♦ బుష్కరావర్తకంబుల్
గురియం దావంబుపై రా ♦ గురుకులవిభుఁ డుగ్రుండ యై గాండివంబున్
గరిమ సారించి పై న ♦ క్షయశేరధులతోఁ ♦ గాండము ల్లుప్పి కప్పన్
సురవర్ష్మ బిందుపాత ♦ స్ఫురణము ధరణిం ♦ జూడ రా దయ్యె నొయ్యన్. 238

తే. కిత్తి చెదరక వన మేర్చు ♦ సత్తఱి సట
సశ్వసేనుఁడు వెఱచిన న ♦ య్యహిజనిత్రి
గఱచుకొని వానితోఁకనుఁ ♦ బఱచుదాని
శిరముఁ దెగ నేసె నరుఁ డది ♦ దొరఁగె నగ్గి. 239

వ. అశ్వసేనునిం గూడ నేయ నున్నసుతుని శతమన్యుండు మాయామోహితుం జేసి తక్షకసుతుం డగుట సశ్వసేనుని విడిపించి. 240

ఇంద్రుఁడు కృష్ణార్జునులతోఁ బోరుట.

మ. జలదాస్త్రం బమరేంద్రుఁ డవ్విజయుపై ♦ సంధించి యేయ న్మహా
జలదంబుల్ హరిదంతరాళమును జం ♦ ఝూవాతసంపత్తితో
దరి యై మూఁగి మునుంగు వెట్టి పడ నా ♦ తం డెయ్ది వాయవ్యమున్
బలిమి న్వేసి మరల్చె మేఘసమితిన్ ♦ భాకారి కీర్తింపఁగన్. 241

వ. అయ్యవసరంబున. 242

చ. సురగరుడోరగాదులును ♦ శూరులు వీరులు వేర్చి యార్చుచున్
బరువడి దాఁకి కాఁక హరి ♦ పై నరుపై వివిధాస్త్రశస్త్రముల్
బరపిన వానిని న్నమమఁ ♦ భార్థుఁడు త్రుంచెను నొంచె వారి నా
హవయు సుదగ్ధనంబున న ♦ హా యని మెచ్చె బలారి వాగినిన్. 243

క. అని సురలు భయత్రస్తులు, నగ మొఱపుర్ జొరిన వజ్ర ♦ తతి వా ల్గురియిం
చెను బెల్లు వాని నన్నిటి, దునిమె శితాస్త్రముల నరుఁడు ♦ దుత్తునియలుగన్. 244

వ. కొడుకుసంహారమం బెఱింగియు నెఱుంగ వేఁడి దేవేంద్రుండును. 245

చ. కరిముఖ మందరాద్రితల ♦ గ్రస్థుఁడ నై కొని వచ్చి సద్రుమో
త్కరమగుదానిఁ బూని కినుక ♦ న్నిజనందనుమీఁద నేయుము
న్నరుఁడును దొడ్డవాయి గల ♦ నారసము ల్వరిగించి దానినిం
దెరలఁగ నింతి లింతి లయి ♦ తేలఁగ రాలఁగ నేసె నీసునన్. 245

వ. ఆకాలంబున నాకాశవాణి పాకశాసనుండు విన నిట్లనియె. 247

మ. సరనారాయణు లర్జపురాణమును లా ♦ నాఁ డెల్లఁ డై త్యావళిం
బరిమర్దించిరి వారు వీ రెఱుఁగవే ♦ పాకారి నీ కోర్వఁగాఁ

దరమే వీరలఁ బోరు మానుమను వొందఁ దక్షకుం డొండె న
క్కురుభూమి న్విధివోదితంబు వన మిం♦ఘోరాగ్నిపా లౌటయ్యెఁ. 248

తే. అనిసఁ గ్రోధము విడివడి ♦ యమరవిభుఁడు, దేవపరివృతుఁ డయి పోమె ♦ దివికి సంత
సరుఁడు నారాయణుఁడు సిం♦హనాదములను, బెల్లు చేసిరి దిక్కులు ♦ పిక్కటిల్ల .249

ఆ. అడ్డ మాఁక లేక ♦ యసలుఁ జేర్చెనవ్వు, ఖాండవమున నుండి ♦ కదలుచనుచు
గోటిఁ జక్రధారఁ ♦ గూల్చుచు హరి మయు, నముచిసనుజు నేయు♦సమయమందు.

మయదర్శనపర్వము.

క. మయుఁడును శరణంచు ధరం,జయుమఱువుం జొరిన నతనిఁ ♦ జడియకు మనుచున్
మయు శరణాగతవత్సలుఁ, డయి కాచెం జూపుసుండి ♦ హరి నేఁడి దయన్. 251

క. శరణన్నవారిఁ గాచుట, కరుణానిధు లైనయట్టి♦ఘనులకు ధర్మం
బరయంగ దాని మించిన,నరభర్మం బొకఁడు కలఁడె ♦ వసుధాస్థలిలోనన్. 252

తరువోజ.*పదియేనుదినము ల♦ప్పావకుం డట్లు ♦ పార్థదాశార్హుల♦ప్రాపునందేసి
త్రిదశేంద్రువన మెల్ల ♦ దిగఁబడ కుండఁ ♦ దెగి దగ్ధముగఁ జేసి ♦ దివి కేగ నండుఁ
గదల లే కీల్గెను ♦ గల ప్రాణికోట్లు ♦ ఘనుఁ డశ్వసేనోర♦గపతియు మయుఁడు
నదటుఁ మందపా♦లాత్మజుల్ నల్వు ♦ రగుశార్ఙ్గకు లనున♦య్యార్వురుఁ దక్క. 253

వ. అని విని జనమేజయుం డాశార్ఙ్గకు లెవ్వ రెట్లు బ్రదికి రనిన వైశంపాయనుం
డి ట్లనియె. 254

మందపాలోపాఖ్యానము.

సీ. మందపాలుం డను♦మాన్యశీలుఁడు తొల్లి, లపిత యగ♦నెలఁతతోఁ ♦ జనపు నేసి
పిత్రులోకమునను సం♦తతి లేనివారిఁ, గతులు లే వని విని ♦ సుతులఁ గోరి
పతగంబులకు శీఘ్ర♦గతి బనుప్రసవంబు, లభియించు నని తాను ♦ లకుముకి యయి
జనిత యగ♦వేరెలఁ ♦ బరఁగులావుక పుట్టిఁ, గలసి నల్వురఁ బుత్ర♦కులను గాంచి

తే. వారి ఖాండవవనమందు ♦ నడలిపెట్టి
పక్షిరూపము విడి పూర్వ♦భార్య యయిన
లపితతోఁ గూడి విహరించు♦నపుడు ఖాండ
వము దహింపఁగఁ జనుబృహ♦ద్భానుఁ గాంచి. 255

వ. అట్టిమెడ నిట్ట ట్టనవానియట్లు లగ్నిభట్టారకు నగ్నిసూక్తంబులం బ్రస్తుతించి యి
ట్లనియె. 256

* అదటున = భయమున.

మ. *తెగువం జేయుముఖంబులన్ ముఖము వై ♦ దేవళ్లకున్ హవ్య మీ
యఁగ మర్త్యాళికి నన్న మీయఁ గము ముఖ్యం బైసభూతంబ వై
తగి లోకంబుల నుద్ధరించెమమహా♦త్మా నీవు నాపుత్త్రులన్
దగురీతిం గరుణించి బ్రోవఁ గదవే ♦ దాహంబు గా కుండఁగన్. 257

వ. అని ప్రార్థించిన నగ్నిదేవుండు జరిత్తారి సారిస్యకివ్ స్తంబమిత్ర ద్రోణు లనునాశా
గకుల నలుప్రగం గాచువాఁ డయి మందపాలునకు నరం బొసంగి యిట ఖాండవవన
దహనంబునకుం గడంగి యున్నసమయంబున. 258

చ. ‡జరిత్తయు నెత్తుగుడ్డ లసఁ ♦ జాలినపిల్లలఁ బెట్టి పెంచుచున్
గురుతరదావపావకము ♦ గూఁటఁ గనుగొని దుఃఖచిత్త యై
దురపిలి వంది యంది యెటు ♦ తోఁపక బిడ్డలదిక్కు సూచుచున్
దొరఁగఁగ బాష్పబిందువులు ♦ దొప్పలు దోరలు నెక్కి పొక్కుచున్. 259

తరళము. తఱియ వచ్చెమునగ్గి పెచ్చుస ♦ దద్దఱిల్లుచుఁ జిత్తమం
దెఱుక చేఁజ్జడ నప్పడంతుక ♦ యెంతయేనియుఁ జింతతో
గఱులు రావు కొమార్లు మాంసపు♦గడ్డ లట్టిరు వీరి నె
త్తెఱఁగునఁ నెవ్వలలింప నేరుతు ♦ దీన నెట్టులొ దైవమా. 260

చ. కొని చను శక్తి లేమ దగ♦గొన్నకొమార్లను బెట్టి పోవఁ గా
మససుమి రా దిఁ కేమి గతి ♦ మంచుచు వచ్చెను గారుచి చ్చయో
తనయులచావుకంటెఁ దొలు♦తం బడి చచ్చుట నాకుఁ బోలుఁ జ
చ్చినపయి నిట్టిదుఃఖములు ♦ జెందఁగఁ బోలు శరీరి కెందునున్. 261

వ. అని మరింతోద్యమంబునం గృతనిశ్చయ యై కొమకులం జూచి యిట్లనియె. 262

ఆ. కన్నకొమకులారా ♦ కరుణ యింతయు లేక, మిమ్ముఁ గన్నతండ్రి ♦ మిము భరింప
కెచటనేని బోయె ♦ నిదె ముట్టు నసలంబు, మీరు లాఁగ సారుఁడు ♦ మెల్ల మెల్ల. 263

వ. నేను దానిముఖంబు పాసుపటలచ్ఛన్నంబు గావించెద మీ కన్నభయంబు వొరియ
కుండు ననిన నారును. 264

చ. బిలమున నెల్క. చంపి తిను♦బీ తది నిశ్చయ మింద యుండిన
జ్వలనము గాల్చి పుచ్చు నిది ♦ సందియ మాతిన నాఁకు నగ్గి య
య్యెలుకకుఁ జచ్చుకంటె నిది ♦ యెంతయుఁ బుణ్యద మమ్మ పొమ్ము నీ
నలరిన మమ్ముమంటిసుతు ♦ లయ్యెద రెయ్యెడ వంశవృద్ధికిన్. 265

---

* తెగువ = దాతృత్వము. ‡ దురపిలి = కలఁగి; నంది = సంతాపించి; నెక్కి = నెక్కి-లివిడిచి; పొక్కు-చున్ = దుఃఖించుచు.

వ. అనిన నాశార్ఙ్గియుం జేయుస డెద్దియును లేక బాష్పపూరితనయనయుగళ మై ప్రాణ భయంబునం బాసి చనియె నంత నాశార్ఙ్గకులును వేదబుక్కులం బోనివాక్కుల నాశ్ర యాశు నాశ్రయించుచుం బ్రస్తుతించి. 266

ఆ.*విడిచెఁ దండ్రి మొదల ♦ విడిఁ దల్లి యప్పల, దిక్కు లేనిమాకు ♦ దిక్కు నీవ
కదలఁ గఱులు లేవు ♦ కసుగందులము మమ్ము, గరుణఁ గావవయ్య ♦ కనలుసయ్య.

తరలము. అనుచు వేడిన నగ్ని దేవుఁడు ♦ నాత్మ మెచ్చుచు నెంతయుం
గనికరంబున వారి నల్వురఁ ♦ గాల్ప నోపక శాంతుఁ డై
చనిన దల్లియుఁ దండ్రి వచ్చి ని♦జప్రజం గని సుతసం
బునను బొందినడెందముం గొని ♦ పొంగి రెంతయు వింత గ్.

269

వ. అంత మందపాలుం డాభార్యాపుత్త్రులం దోడ్కొని యచటనుండి మఱియొక వోకిం బోయె.

ఇంద్రుఁడు కృష్ణార్జునుల మెచ్చి వరంబు లిచ్చుట.

మానిని. ఆసమయంబున నంబురుహాసను♦నాసతి వేలుపుమూఁకలతో
వాసవుఁ డచ్చటి కెచ్చెసముచ్చట ♦ వచ్చి హరి స్మరు మెచ్చి కమల్
మోసము లెవ్వరు లేరు జగంబున ♦ మీకు వలంబుల నీయఁగ సం
తోసముతో నిట నచ్చితి నిచ్చుఁ బ్ర♦తుష్టిగ నిష్టము నేఁడు డాగ్.

270

ఆ.†అనిన విజయుఁ డతని♦యమఁగుఁదామరలకు, నెఱుఁగ వనము లీయ ♦ నెంతువేని
శరము లిమ్ము నాకు ♦ వరములు నావుము, నింద్రుఁ డాత్మజునకు ♦ నిట్లు లనియె. 271

క. వాయవ్యాగ్నేయాది మ,హాయుధములు నీకు నిత్తు ♦ నవ్వల నని నా
రాయణు సరు దీవించుచు, నాయమఁ జేంద్రుండు చనియె ♦ నాకంబునకున్.

272

అలసవృత్తము.‡అసలుఁడమను ఖాండవనవ♦నౌషధము కృష్ణా
ర్జునులనుభిషగ్వరుల ♦ జోగమునఁ బథ్యం
బనువడ భజించి విగ♦తాయముఁ డజుం డై
చనియె దయ వారి కిడి ♦ సంతసముతోడన్.

273

వ. కృష్ణార్జునులును మగిడి మయునితో నింద్రప్రస్థపురంబున కరిగి ఖాండవదహనవృత్తాంతం బది యంతయు సవిస్తరంబుగా ధర్మరాజాదులకుం జెప్పి సుఖం బుండి రని జన మేజయునకు నైశంపాయనుం డాదిపర్వంబునం గలకథాప్రపంచం బంతయుం జెప్పె నని చెప్పుటయును.

274

---

* కనలునయ్య = మండునయ్య (అగ్ని.) † వరములు = శ్రేష్ఠులు. ‡ ఈపద్యమున వైద్యసాంప్రదాయము వర్ణింపఁబడినది. జోగము = (ఔషధాది) యోగము.

క.*విని సంతసించి నై మిశ,వనవాసులు సూతుఁ జూచి ♦ వాత్సల్యమునఁ
బిన నిచ్చ గలము మా కో,యనఁ బై పర్వంబు తెలుపు ♦ మని యనుగుటయుఁ.275

ఆశ్వాసాంతము.

చ. తెలిసినయట్లు నే నెరుఁగఁ ♦ దీర్చి కథాక్రమ మెల్లఁ గూర్చి లో
పలఁ బదునెన్మి పై నయుప♦పర్వములం దగునాదిపర్వ మి
ట్లలవునఁ జేసి నీపదము♦లందు సమర్పణ మొప్పఁ జేసితిఁ
బొలుపుగ స్వీకరించి ననుఁ ♦ బ్రోవవె మ్రొక్కెద సర్వరక్షకా. 276

మాలి. నిరుపమగుణకోశా ♦ నిత్యసత్యప్రకాశా
వరసురకలనాశా ♦ వాసుదేవాద్యధీశా
పరిహృతభవపాశా ♦ పాలితాశేషదేశా
సరసహృదయవేశా ♦ సర్వలోకేశ్వరేశా. 277

గద్యము.

ఇది శ్రీమదఘునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీ కృష్ణభారతమునందలి
యాదిపర్వము సమాప్తము.

శ్రీ. శ్రీ. శ్రీ.

ఉ. పంచమవేద మై పరఁగు♦భారతమం దిటు లాదిపర్వముం
బెంచెడివో విలాసమునఁ ♦ బెంచి కుదించెడివోఁ గుదించియుఁ
మంచికిఁ జెడ్డకుం గలరు ♦ మాన్యు లటంచును బారకాఁ క
ర్పించెను కృష్ణమూర్తికవి ♦ విన్నపు వొప్పఁగఁ జేసి క్రన్నన.



* ఓయను = ఒయ్యన.

శ్రీ

శ్రీ బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

సభాపర్వము—ప్రథమాశ్వాసము.

సభాక్రియాపర్వము.



సవిత్రమండలాంత
ర్వాసుం డై జగము లరసి ♦ రక్షించుమహీనా
ల్గానుని సర్వేశుని నే
దోసిలి ఘటియించి మ్రొక్క ♦ దుం గమలభక్తిన్. 1

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె న
ట్లింద్రప్రస్థపురంబునఁ బాండవులం గూడి సుఖం బున్నమయుం జూక్కనాఁడు వానుదేవ
సహితుం డగునగ్గునుం బూజించి కృతాంజలిపుటుం డై యిట్లనియె. 2

చ.*అసువు లొసంగి సన్ను దయ ♦ నారసినట్టిమహానుభావు లీ
రసదృశకీర్తినాంద్రులు బ♦లాఢ్యులు మీ కెది సేయ నేర్తు నే
నసదు నటై నఁ గాని ప్రియ ♦ మైన దొకించుక సేయ నుంటి నే
నసురులవిశ్వకర్మునఁ బ♦ల్వసుశిల్పకళావిధిజ్ఞుఁడన్. 3

ఉ. కారుచిచ్చునుండి ♦ కాచి రక్షించిన,వారు మీకు నేను ♦ గోరి ప్రీతి
శిల్ప మేదియేనిఁ ♦ జేసి యీ నెంచితిఁ, గాన నాజ్ఞ యిండు ♦ కాదు నాక. 4

చ. అనవుడు సర్జునుం డను మ♦హాసురతల్లజ నీ వొనర్తు నం
చనునది మాకు వచ్చె మది ♦ కయ్యెను సంతస మీవు నేము నె
ప్పునుం దగ నెయ్యముఁ గలిపి ♦ పొల్చుచు నుంటయ చాలు నట్లు లై
నను ననుఁ బెద్దఁ జేసి యిటు ♦ నాటఁగఁ జెప్పుచు నుంటి కావునన్. 5

తే. నా కొకింతయు నిష్టము ♦ లేక యున్న
నీదుసంకల్ప మది రిత్త ♦ గాఁ దలంప

---

* అసువు = నిక్కృష్టము, నికృష్టుఁడు.

నాకుఁ గాఁ జేయుము నటంచు ♦ వాఁ డొనరది
ఘనుఁడు శ్రీకృష్ణునకుఁ జేయఁ ♦ గడఁగు మయ్య. 6

వ. అనిన మయుండు కృష్ణునిం జూచి సమస్కరించి భవదభీష్టం బానతి మ్మని ప్రార్థించుటయు సతం డించుక విచారించి కార్యంబు నిశ్చయించి యతని కిట్లనియె. 7

క. మయ నీకుఁ బ్రియమ యేనిఁ, జయవిమఁ డగుధర్మరాజు♦నకు శిల్పకళో
దయముసఁ జేయుము త్రిజగ,త్త్రియము నపూర్వంబు గాఁగ ♦ వెస నొక్కసభన్.

క. అది చూచి యెల్లమర్త్యులు, నిది దివ్యవిమాన మనుచు ♦ నెంతయు వేడ్కన్
మదిఁ గొంచు బ్రమసి యాడఁగఁ, బాదలింపుము దాని నీవు♦పోడిమి మెఱయన్.9

వ. అని నియోగించిన మయుం డంతరంగంబున నెంతియు సంతసించుచుం దనకళాకౌశ
లంబున విమానపరీతిమానం బగునొక్క సభాప్రతిమం బ్రతించి చూపిన వారు నతనిం
దోడ్కొ ని చని ధర్మజునకు నివేదించుటయు నతం డతని గొనియించి మించినవేడ్క
సత్కరించి నంత సమ్మయుండు నాచితప్రవిశేషంబు లెఱింగించియుఁ దదభిప్రాయాను
సరణంబుగ నపూర్వసభాభవననిర్మాణకుతూహలాయత్తచిత్తుం డై. 10

మయుండు సభాభవనమును నిర్మించుట.

ఉ. ఆహరిపంపునన్ బ్రభువు♦నాజ్ఞను గైకొని వీఁక నొక్కపు
ణ్యాహమునందు స్వస్తివచ♦నాదు లెసంగఁ గడు స్మనోహరం
బై హరువొందునొక్క తల♦మందు సభాగ్రము నిల్పి శంకు పు
త్సాహముతోడ నుత్సవము ♦ సల్పెను భూసురభోజనాదులన్. 11

క. సలుగడఁ బదివేల్చేతులు, గలతేం గలదియు సమస్త ♦గుణసంపన్న
స్థల మది సమచతురస్రం, బలవతిచె మయుండు సభకు ♦ ననువుపడంగన్. 12

వ. అంత నట వాసుదేవుండును గొన్నినా ళ్లుండి పాండవుల వీడ్కొ ని సపరివారుం డై
కనకరథం బధిష్ఠించి ద్వారకాపురంబునకుం జనియె నన్వల మయుం డర్జునుం జూచి
యి ట్లనియె. 13

తరువోజ.*వినవిని వచ్చెదం ♦ బార్థ త్రోల్లి వృష♦పర్వునిసభఁ బూన♦ర్వ జిరత్నరత్న
కనకాదిదివ్యోప♦కరణముల్ గూర్చి ♦ గరిమ బిందుసరంబు♦కడ దాఁచి యుంటిఁ
గొని తెచ్చి వానిత్రో♦గురువృషభునకుఁ♦గోర్కిదీఱఁగ గొల్వు♦కూటం బొనర్తు
గనుఁగొన్నజను లెల్లఁ ♦ గడుఁజోద్య మంది♦ఖచరవిమానంబ♦కా యంచు మెచ్చ.

వ. మఱియును. 15

* వినవిను = ఆజ్ఞావశవర్తియగు; పోఫు.

ఉ. అవృషపర్వుఁ డాసరము♦నం దొకపెన్నిధి నొక్కశంఖముఁ
భూవిజయంబు చేసి మును ♦ పొల్పుగ నిల్పఁ బసిండిపూలకుఁ
దావల మై దృఢం బగుచ♦దఁ మనపావని కుగ్రఘోషమున్
భావనదేవదత్త మగు♦వారుణశంఖము నీకుఁ దెచ్చెదఁ. 16

తే. గాండివం బెట్లు నీచేత ♦ ఘనతఁ గాంచు,చున్న దియొ భీముచేత నా♦యున్నతగద
యుండెనే నట్లు పేరంది ♦ భండనములఁ, బూని చక్కాడు వ్రేల్మిడి ♦ వేనవేల.

వ. అని చెప్పి యొప్పించి మయుం డుత్తరపూర్వదిగ్భాగంబు వట్టిచని కైలాసోత్తరం
బున మైనాకపర్వతంబుకడ మణిమయం బగుహిరణ్యశృంగంబునందు. 18

సీ. ఎండే భగీరథుం ♦ డేండ్లపూండ్లగఁ దపం, బుండె గంగానది ♦ నెండుకోఅకు
నెండే వసించి భూ♦తేశ్వరుం డీరేడు,జగముల సృజియించెఁ ♦ దగినకీర్తి
నెండేఁ గడుంగడు ♦ నేండ్లు నిష్ఠను నర,నారాయణులు తపం ♦ బారఁ జేసి
రెండే యమాజేశ్వ♦రేంద్రార్కముఖ్యులు, కడుదీర్ఘసత్రముల్ ♦ కడఁకఁ జేసి

తే. రెందు బంగరుయూపంబు ♦ లెసకమెసఁగు, వేనవే లెందు శ్రీమహా♦విష్ణుఁ డిచ్చ
ధర్మసంప్రతిపత్తికై ♦ తపము చేసె, నట్టిబిందుసరోవర ♦ మలరుచుండు. 19

ఉ. కోరిక విశ్వకర్మ యట♦కుం జని చెప్పినయట్టిదివ్యసం
భారము లెల్లఁ గూర్చుకొని ♦ భవ్యవినిర్మితి నారయఁ సభా
కారము గాఁగ నేర్పఱచి ♦ కట్టడ మష్టసహస్రరాక్షసుల్
వీరులు మోయఁ దెచ్చి నిలి♦పెఁ గురురాజపరిష్కృతక్షితిన్. 20

వ. అదియును. 21

మయసభావర్ణనము.

సీ. తగుపచ్చతాకట్టు♦మగతాలగోడలు, నీలాలపనినెల♦తాలమెట్లు
నపరంజితో నెప్పు♦నద్దాలకిటికీలు, బటికంపునునుద్వార♦బంధములును
దమ్మికెంపులఁగ్రాలు♦తలుపులు వైడూర్య,ములజిల్లుపని గల♦నలభితలు
పసి గలపనడంపు♦వట్రునకఁబముల్, మేలిమిజాళువా♦దూలములును

తే. రతనములదివ్వెలును యం♦త్రరచితచక్ర,వీజనంబులు మూ క్తిక♦భాజనములు
మఱియు నచ్చెరు విడుచి♦తి♦మండలములు,గలిగి కన్నులపండు వై♦ఖరి వెలుంగు.

శా. నానారత్నసమూత్కరస్థగితనూ♦తన్నవ్యవస్త్రిభాజితా
నూనానేకసువర్ణకుడ్యవిలస♦న్మోదావహాకారకీ
రానుస్యూతలతావితానములు హం♦సాకీర్ణపద్మాకర
స్థానంబుల్ గన నాసభాస్థలము చి♦త్రిభాంతిఁ గల్పించెడున్. 23

క. వరుణసభ వహ్నిసభయును, సురరాట్సభ బ్రహ్మసభయు ♦ సోమునిసభయుఁ
సరి వచ్చు ననఁగ నాసభ, విరచించెను విశ్వకర్మ ♦ విన్నాణమునన్. 24

చ. అలరెడునాసభాస్థలము♦నందుఁ బొనర్చె మయుండు రత్నసం
కలితసువర్ణపద్మములు ♦ కాంచనకచ్ఛపమత్స్యచిత్రముల్
లలితమణీనిబద్ధసుత♦లంబులు గల్గి వినిర్మలాంబుల
వెలయుసరోవరం బొకఁడు ♦ వింత జనింపఁగ నెంతవారికిన్. 25

చ. సలలితరత్నకాంచనల♦సత్సువిశాలసభాస్థలంబునన్
జలములు లేనిచోట్లు జల♦సంఘము లంచని యున్నచోట్లు భూ
ముల యని రత్నకాంతులు ప్ర♦భూతము లై మిఱుమిట్లు గొల్పుచోఁ
బలుమరు చూచినన్ జనులు ♦ భావములన్ భ్రమయింతు రెప్పుడున్. 26

చ.*చలువల నీనునీడలును ♦ సౌరభము న్వెదచల్లుపూలుఁ దీ
గలును మనోహరంబు లయి ♦ క్రాలెడురంగుల నొప్పునాకులుం
గలిగి నిరంతరంబుఁ గడఁ ♦ గన్నులపండువు గాఁ దలిర్చుచున్
దా మగుతోఁట లాసభకు ♦ నల్లడ నిల్వె మయుండు మెంతుగన్. 27

వ. ఇట్లపూర్వు లై నసభాభవనంబు సకలవిభవాభిశోభితంబును ద్రిజగన్మోహనంబుగాఁ
బదునాలుగునెలలు నిర్మించి దాని నాదానవవిశ్వకర్మ ధర్మరాజునకు నివేదించి వెనుక
సకలశాస్త్రవభీచీవం బగుగదను భీమసేనునకును నిజనినాదశ్రవణమాత్రంబునఁ ద్రిజ
గంబు వడఁకింపం జాలిసశంఖంబు భీభత్సునకును నొసంగె నంత యుధిష్ఠిరుండును. 28

ధర్మరాజు సభాప్రవేశము చేయుట.

మ. సుముహూర్తంబున స్వస్తివాచకవిధుల్ ♦ శోభిల్లఁ బుణ్యాహఘో
షములన్ మంగళవాద్యముల్ సెలఁగ నా♦సక్తిన్ సభాంతఃప్రవే
శము గావించి ధరామరోత్తముల నిచ్చం గొల్చుచున్ గోసహా
స్రములన్ రత్నసువర్ణకోటులఁ గడున్ ♦ సంతృప్తులం జేయుచున్. 29

క. సోదర్యుతుఁ డై ధర్మజుఁ, డాదివమున నిర్జరేంద్రుఁ ♦ డన మెఱయుచు ధౌ
మ్యాదిమహీదేవాళి, ర్వాదము లందుచు మెలంగె ♦ వైభవ మడరన్. 30

తే. వివిధమాంసములన్ భక్ష్య♦పేయలోహ్యంబులన్ బాయ♦సాద్యనేక
భోజ్యములతోడ బదివేల♦భూసురులకుఁ, దృప్తి గావించెఁ బాండవ♦వృషభుఁ డపుడు. 31

వ. అయ్యవసరంబున. 32

* ఇట్లు గృహములందుఁ దోఁటలు (తోటన్ను) పెట్టునాచారము తొల్లియుం గల దని దీనఁ దెల్ల
ముసుచున్నది; ఇవి యట్టితోఁటలే యని తెలియం దగు.

మ. చతురంభోధిపరీతభూతలపతుల్ ♦ సద్రాజ్యపూజ్యోన్నతుల్
చతురంగధ్వజినీసహస్రములతో ♦ సాన్నిధ్యముం గాంచి స
న్నుతముల్ నిస్తులవస్తుసంగతుల వె♦న్నో గానుక ల్వెట్టి హృ
ద్గతభక్తిం భజియించి రాగుణమణిన్ ♦ గౌరవ్యచూడామణిన్. 33

తే. సాత్యకియును సుధర్ముఁడు♦శైబ్యసాంబ,ముఖ్యులగుయాకుమారులప్పుడు మహాంబు
సరయ నచ్చి ధరించియు ♦ నాశ్రమంబుచి,మించి శస్త్రాస్త్రవిద్యల ♦ మిసిమిఁ గనిరి. 34

తే. గరుడగంధర్వకిన్నరోచ్చనరులు, నీవాదితిక్రీనుశేలులు ♦ చిత్రితి నచ్చి
తొంబురుచ్ఛాస్త్రాస్త్ర ♦ తొక్షణ ధర్మ,వేయుఁ బొగడి పాఁడి దివ్య♦ధామములను. 35

వ. మఱియు నూర్ధ్వరేతులయిన మూఁడుపుర్ల శాండిల్య కాండిన్య మైత్రేయ మౌద్గల్య కౌశిక బక దాల్భ్య వైభ్య బలీవాక సిక్తీవాక గౌతమ కణ్వ కుత్స హరిత్ప్రభృతి మహర్షి సమూహ
ల్కన్ ప్రముఖమహాముని లెల్లకడలనుండి వచ్చి పూజితు వై ధర్మరాజసభాభవ
నంబున నానేకధర్మకథ లుపన్యసించి బోధించుచుండి రాసమయంబున. 36

నారదుఁడు పాండవులయొద్దకు వచ్చి రాజనీతులు చెప్పుట.

సీ.* వేదోపబృంహితదగ్ధ♦వేత్త పురాణేతి,హాసకల్పన్యాయ♦భాసుమతి
ధర్మతత్త్వజ్ఞుండు ♦ ధర్మార్థకామమో,క్షవినిశ్చయజ్ఞాన♦కలితచిత్తుఁ
డంగషట్కవిధిజ్ఞుఁ ♦ డైక్యసంయోగనా, నాత్వాతిసమవాయ♦సయవిదుండు
పంచాగ్నియనయుక్త♦వాక్యదోషగుణజ్ఞుఁ, డుత్తరోత్తరనక్త ♦ సంకల్పిస్వి
తే. కవి ప్రగల్భుండు మేధావి ♦ భువనవర్ణి, సర్వశాస్త్రప్రవీణుండు ♦ సంధివిగ్ర
హాదిషాడ్గుణ్యతత్త్వజ్ఞుఁ ♦ డమనుమూర్తి, నారదుం డుషులకలావి♦శారదుండు. 37

తే. మెఱుపు మెఱసినచందాన ♦ మింగిసుండి, పుంటనలతొమ్మెగం బయి ♦ నచ్చె నిచ్చ
ధర్మజునికొలువుకూటంబు♦దాఁ బ్రళ్ళి, పరికితాపము లెన్నఁటి ♦ పగిది రాఁగ. 38

వ. ఇట్లు మహర్షిసమేతుం డై నమస్కరించినవాఁడుం గాఁ ధర్మతనయుండు తమ్ములుం
దానుఁ దనకిం బ్రత్యుత్థానంబు చేసి నియతనిమితోన్మగుఁ డయి మొక్కి
తోడితెచ్చి యుచితాసనాసీనుం జేసి యర్ఘ్యపాద్యంబు లిచ్చి మధుపర్కం బొసంగి
యర్చించుటయు నమ్మహాసమ్మతుం డగుచు యాశీర్వదించుచు ధర్మనందనుని మోచి ప్రీతి
పూర్వకంబు గా నిట్లనియె. 39

---

* అంగషట్కము – శిక్ష, వ్యాకరణము, ఛందము, నిరుక్తము, జ్యోతిషము, కల్పము. ఐక్యము = పృథగ్వ్యాదిరూపైక్యాభావము. సంయోగనానాత్వము – అపాదానసంబంధము గలపృథక్సిద్ధిలక్షణోపరూపభేదము. సమవాయము – భూమిసాధర్మ్యవైధర్మ్యసాంకర్యము. పంచాగ్నియసములు = ప్రతిరూపాహేతూపమానోపనయనిగమనములు. షాడ్గుణ్యము = సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయములు.

చ. నరవర నీకుఁ దమ్ముల కనారతముం గుశలంబె నీమనం
బరమర లేక ధర్మ్మవున యం దగునే ధన మొప్పఁ గూర్చువే
వెరవరి నై సుఖం బనుభవింతె భవత్పితృదేవు లట్లు దో
షరహిత మార్యశ స్త మగుచక్కని వృత్తి మెలంగుచుంటివే. 40

తే.* ఒనర ధర్మార్థకామము లొంటికంటిఁ, గెడపు కుండఁ గాలముల భాగించికొంచె
షట్ప్రభుగుణంబులు నుపాయసప్తకంబు, గలిగి పదునాల్గుదోషముల్ లెలిసికొంచె.

క.‡ ఎనిమిదికర్మ్మంబుల నెపు, డనుసంధింపుచును బ్రకృతు లయ్యెమహితం
బుఁ బదునెనిమిదితీర్థము, లను గృతకృత్యతను బొంది లలి మెలఁగుదువే. 42

ఉ. ఆత్రము లేక భక్తు లగునాప్తుల దూతలఁ బుచ్చి నేర్పునఁ
శత్రుల మిత్రులం దెలిసి సంధియొ విగ్రహమో పొనర్చియుఁ
మైత్రిని జూపియుం దఱుల మ్రాప్పడి యుండక జాగరూకుఁ డై
ధాత్రి ననేశ్వరుం డెనఁగుఁ గద్విధి నీవు గడంగు మంటివే. 43

ఉ. మంత్రిమె మూల మహా విజయమార్గము నందుట కట్లు గావునఁ
దంత్రవిధిజ్ఞులుం బితృపితామహముఖ్యకులక్రమాగతుల్
మంత్రులు వృద్ధవిపు్రలు సమంచితశాస్త్రవిదుల్ కులీను లై
యంత్రములట్లు రాష్ట్రకృతు లన్నియుఁ దీర్చుచు నిన్నుఁ గొల్తురే. 44

ఆ. మంత్రివలనఁ గాని మఱి నీవలన గాని, మంత్రితార్థమింత మాత్ర మైన
భిన్న మగుచు శత్రుభీతి గల్గదు గదా, దూత లెల్ల నీకుఁ బ్రీతులె కద. 45

---

* షట్ప్రభుగుణములు = శ్లో. ఉత్సాహప్రభుశక్తయో మేధావీ, స్మృతిమాన్నయోపి తక్షితిః.
ఉపాయసప్తకంబు = సామ దాన భేద దండ మంత్ర ప్రేంద్రజాలములు.
పదునాల్గుదోషములు = శ్లో. నాస్తిక్య మనృతం క్రోధ, ప్రమాదో దీర్ఘసూత్రితా
అదర్శనం జ్ఞానవతా, మాలస్యం పంచవృత్తితా। ఏకచింతన మర్థానా, మనర్థజ్ఞైశ్చ చింతనం
నిశ్చితానా మనారంభో, మంత్రరక్ష్యావిరక్షణం। మంగళాద్యప్రయోగశ్చ, ప్రత్యుత్థానం చ సర్వశః.

‡ ఎనిమిదికర్మ్మంబులు = శ్లో. కృషి శ్చాణిక్పథో మార్గం శ్చేతుః కుంజరబంధనం
ఖన్యాకరకరాదానం తూన్యానాంచ నివేశనం। అష్టకర్మ్మాణిసంధాయ ప్రయుక్తాని మనీషిభిః.
ప్రకృతు లేడు = శ్లో. స్వామ్యమాత్యానుహృత్కోశ రాష్ట్రదుర్గబలానిచ.
పదునెనిమిదితీర్థములు = శ్లో. మంత్రీ పురోహితశ్చైవ యుః రాజ్ఞశ్చ భూపతిః।
పంచమో ద్వారపాలశ్చ షష్ఠాంతర్వంశిక స్తథా। కారాగారాధికారీచ ద్రవ్యసంచయకృత్తథా
కృత్యాకృత్యేమ చార్థానా మవమో వినియోజకః। ప్రదేష్టా నగరాధ్యక్ష, కార్యనిర్మ్మాణకృత్తథా
దర్మ్మాధ్యక్షశ్చ సభ్యశ్చ దండపాలస్త్రిపంచమః। పోడశోదుర్గపాలశ్చ తథా రాష్ట్రాంతపాలకః
అటవీపాలకాంతాని తీర్థా న్యామంత్ర్యనీషిణాం.

సీ. ఒక్కఁడవును గాక ♦ పెక్కురతోఁ గాక, మంత్రింబు నడుపుదే ♦ మానవేంద్ర
నిద్రావశుండ వై ♦ నీరాజ్యరక్షణ, మెమఱి యుండవు ♦ గా మహీశ
యల్పసూలమహోద♦ర్యాస్థముల్ నిర్విఘ్న,ముగఁ జేయదొరకొంఁకె♦పూరువంశ్య
ప్రారంభితార్థముల్ ♦ ఫలియింప కుండ న,డుమ శంక విడవు గా ♦ విమలకీర్తి

ఆ. రిపుల కెపుడు నీదు♦రీతి దెలియనీక, వారిరీతు లెల్ల ♦ వరుసతోడ
నెఱుఁగఁ జాలి రాప్తు♦ల్ ♦ మెపుడు సురక్షితం,బుగఁ బూనర్చు చుండు♦ భూతలేశ.

క. నిదురించియు నిదురింపక, సడమలగతి నపరరాత్రి♦సమయములందుఁ
మది రాజకీయతంత్రం, బిడమిడ్డం బనుచు నిశ్చ♦యింతె నరేంద్రా. 47

క. కోశాధీశుల సైన్యా, ధీశుల నీకొలువుకూటట్టి♦ధీరులఁ గులవృ
ద్ధాశయులఁ గాక క్రొత్తల, నీశా యేనమయమందు♦నే నిలుపవు గా. 48

క. అనవరతము దుర్గంబులు, ధనధాన్యయుతంబు లాయు♦ధసుభరితంబుల్
వినుతోదకాన్వితంబులు,గ నెనర్చితె రిపుల నదిమి ♦ కప్పముఁ గొనుదే. 49

తే.*మూర్ఖులగువారి వేగుర♦బోనడంచి,పండితోత్తము నెక్కనిఁ ♦బడయవలయుఁ
బండితుం డగ్ధకృచ్ఛ్రము ♦ వచ్చినపుడు, కాచిపుచ్చును జేని నె♦క్కరణి నైన. 50

ఆ. అదియు నిదియుఁ జూచి ♦ యట్టిట్టు నల్లెడు, వానిఁ గాక లోక♦వారవృత్త
ముల నెఱింగి యద్ద♦ముగఁ బోలెఁ గృతిఁ జూపు,కవిమహర్షి నీవు ♦ గలసికొంఁకె.

సీ. వినయవంతుఁడు జగ♦ద్విశ్రుతశ్రుతుఁడు నీ, కగుపురోహితుఁడు స♦మర్చితుండె
నియమితుం డయినవ♦నీయనహ్నుల యాజ,కుఁడు వేల్చునే తఱు ♦ లెడల కుండ
జ్యోతిష్టానచ♦క్షుష్మంతుఁ డై భన, ద్దైవజ్ఞుఁ డొప్పునే ♦ దేవునట్లు
ధన్వంతరికిఁ బోల్పఁ ♦ దగినవైద్య♦శిఖామ,ణికి ననురాగమే ♦ నీదుపట్ల

తే. నుక్కుతునుకలఁ బోలునీ♦యోధవరులు,కలనఁ దెనుదీయ కుందురే♦చలముకలిమిఁ
జెప్పఁగలరీతి సేనకుఁ ♦ జెప్పి నడపఁ, జాలి సేనాని మిత్రుఁడై ♦ చనునె నీకు. 52

ఉ. కాలములందు వేతనము ♦ గల్గఁగ జేసి దయార్ద్రదృష్టినిఁ
బోలఁగఁ జూడ కున్న బల♦ముల్ మది రోసి యనర్థకార్య మ
య్యేలికకే పొనర్చుటకు ♦ నెంచు నెకింతప్రియంబు సూపెనే
నాలమునందు వాని కయి ♦ ప్రాణము లిచ్చును దీని నెంచితే. 53

మ. పగఱ న్మెచ్చెడువారి మ్రిచ్చులను లో♦భస్వాంతులఁ రాజకా
ర్యగతిం గూర్చక నీకుఁ గాఁ దెగినవా♦రన్నం దదీయప్రజఁ

* ఆగ్ధకృచ్ఛ్రము = ఇక్కట్టు, పాపము.

* ఏగ మొనరించుమని సేనలకు నెగ్గడనుడిన ♦ మన్నించి మంత్ర భూమ్యీశ్వర
వగ గన్న ట్లలరించుచు వ్యాసుమతిం ♦ బాలించె నంతిసుతుఁడా. 54

తే. జ్ఞానసంపన్నులు గుణవంతు ♦ లైనయట్టి, వార లెవ్వ రనఁ గాని రాఁ ♦ బనిచి తగిన
దానములఁ జేసి వారిని ♦ నయ దలిర్ప, నరయుచుంటివె సతతంబు ♦ నమలచరిత్ర,

క. అనదల వికలాంగుల వయ, మగని పోతె భయాస్పదుఁడగుచుఁ ♦ గలనఁ శరణం
బని వచ్చుకడిందిరిపు నై, నను గనికరమునను గాతె ♦ నయశాస్త్రనిధీ. 56

చ. † వ్యసనములందుఁ జిక్కుకొని ♦ వ్యగ్రత దోఁపఁగ నెల్లవేళలఁ
వసుమతి సంచరించుతన ♦ వైరి నెఱింగి త్రిభంగులం దగం
బూసఁగుబలంబులం దగిలి ♦ పోయి సమీహితకాలమం దనిం
బస గలవాఁడ వై జయము ♦ పర్వఁగఁ జేయుచు నుంటివే నృపా. 57

చ. సమయము మీఱి క్రూరు లగు ♦ శత్రులనిం బొనరింప నుండినఁ
సము లగువారినిం బనిచి ♦ సామము దానము భేదదండముల్
క్రమమున సాఁగఁ జేయుచుఁ బ ♦ రాక్రమ మేర్పడ నెట్టులేనిఁ ద
ద్విమతుల నుక్కడంచెడువి ♦ ధిం జెలియం దలఁతే కురూద్వహా. 58

తే. ‡ అనిశ మష్టాంగసంయుక్త ♦ మై చతుర్విధాంచితం బైన సైన్యంబు ♦ నుంచి కొంట
భూమిఁ బాలించువారికి ♦ ముఖ్యధర్మ, మనుచు నీవు గ్రహించితే ♦ మనమునందు.

తే. వ్యసనములయందు మన మెప్పు ♦ డాన నీయ
కాయ మెఱిఁగి న్యాయంబు సే ♦ యంగఁ దలఁతె
గురుల విప్రుల వృద్ధులఁ ♦ గొలుమువారి
నాదరింపుచు నార్జవ ♦ మంది యుండె. 60

సీ. ఆయవ్యయము లెల్ల ♦ ననిశము పూర్వాహ్ణ, మున గణకులకెక్కఁ ♦ గనఁగఁ దలఁతె
గురువృద్ధులను జాతి ♦ వరులను ధనధాన్య, ము లొసంగి ప్రోవంగ ♦ బుద్ధి నెంతె
మహి నుత్తమాధమ ♦ మధ్యముల నెఱింగి, నీకార్యములయందుఁ ♦ నిలుపుకొంటె
వ్యసనహార మెఱుఁగని ♦ వారలు చోరులు, జారులు నీకడ ♦ లేరు గాదె

తే. ప్రజల కెల్లను నీవయిఁ ♦ బ్రియము మగుని
క్షోణిపతు లెల్లఁ గర మిడి ♦ కొలుచుచుండ
నీతిశాస్త్రము నెప్పుడు ♦ నీవు గఱతె
తనయులకు నైనఁ జన వీక ♦ తనరుచుండె. 61

---

* ఏగ = విలాసము. † త్రిభంగులు = మంత్రకోశభృత్యములు. ‡ అష్టాంగములు = శ్లో. రథా నాగా హయా యోధా పత్తయః కర్ణకారకాః, రథి దైశికముఖ్యాశ్చ హ్యష్టాంగాని ప్రచక్షతే.

తే. సర్వసూత్రంబు మంత్రములో ♦ శాస్త్రములును
బహ్మాండంబు విధియోగ♦స్థితులును
దెలిసి సకలభయంబులఁ ♦ దొలఁగఁ జేసె
రాష్ట్రి మేలుచు నుంటినే ♦ రాజవర్య. 62

సీ.*దేవమాతృకము ♦ దేవమాత్కకము గాఁగ, క్షేత్రతలం బేలుదే ♦ సంతతంబు
కర్షకాళికి లేమి ♦ గలిగి వేఁడ శతైకద్ధి గా ఋణములు ♦ నిమ్ముసుండె
బాటలు నిర్మించి ♦ పట్టణంబులుఁ బోలె, నీసడ్డ పెంచితే గ్రామ♦సముదయంబు
జారిచోరాగంబు ♦ జనపదంబులయందు, నామశిష్ట మై ♦ నవసి చనునె

తే. దండ్యులగువారఁ దెలియక ♦ దండ్యులుగ సు
దండ్యులఁ దండ్యులుగఁ జేయఁ ♦ దలఁపవు గద
ధర్మ మెడలక యుండంగ ♦ ధరణిపాల
నంబు నేయుదు గద సర♦నాథచంద్ర. 63

క. వార్త లోకు బెల్లఁ బ్రవృత్తిల్లును వార్త లేక ♦ ప్రజ లంధులు నా
నార్థం బమరు గావున, వార్తాహరులం గ్రహింప ♦ వలతె మహీశా. 64

తే.†ధనము వేదము శ్రుతమును ♦ దార గలుగ, సుకిలులై యజ్ఞములు సేసి ♦ శుద్ధశీల
వృత్తముల నొప్పి పుత్త్రుల ♦ నెత్తు టదియ, ఫల మనుభవించు టని పార్థ ♦ తెలిసికొంఁకు.

ఆ ‡అనఘ! వాజపేయ ♦ మశ్వమేధము సర్వ, తోముఖంబుగోలె ♦ స్తోమములను
సలుప మనమునందుఁ ♦ దలఁతె దాన నిహంబు, పరము నీకుఁ గలదు ♦ పార్థివేంద్ర.

—●—◆ ధర్మరాజు నారదునకు సభార్థనంబుఁ జూపుట. ◆—●—

వ. అని మఱియు నెన్నియోధర్మంబు లుపన్యసించి యుధిష్ఠిరుండు కృతాంజలి యై దేవ
రూపుం జూచునాసమున కిట్లనియె. 67

క. మీచెప్పినయొప్పున వినఁ, నాచేయఁ గలంతనట్టు ♦ సట్టు నడపనియ
ట్లే చేయుదుఁ బెద్దలనుమ, తే చర్చింపంగ నాకు ♦ వేదం బగుఁగా. 68

వ. అని మఱియును. 69

---

* దేవమాతృకము = వాననీళ్లచేఁ బండెడుపైరుగలదేశము. నదీమాతృకము = ఏటినీళ్లఁబండెడుపైరుగల దేశము. శతైకవృద్ధి = నూటి కొకరూప్యము వడ్డి. ఆగము = అపరాధము.

† ఇందుఁ గ్రమాలంకారము. శ్రుతము = శాస్త్రము.

‡ వాజపేయము = పదునెనిమిదిపశువుల నేకకాలమున విధిసించి వేల్చుయజ్ఞము. అశ్వమేధము = అశ్వమును విధిసించి వేల్చుయజ్ఞము. సర్వతోముఖము = ఏకకాలమున నాలుగుదిక్కులను నాలు గుత్తర వేదులు నిర్మించి నాలుగుయజ్ఞములు కలిపి చేయుయజ్ఞము. స్తోమము = యజ్ఞము.

చ. భరతుఁముఁదొట్టి పాండుజస్థపాలుఁడు దన్ను మహీకళత్రు లై
పెరిమెఁనెసంగు మాకొలము పెద్దలు నోయినధర్మపద్ధతిఁ
దొరకొని నేను బోవఁ దలఁతుఁ మునిలోకవరేణ్య దాని కే
లెరు వెటు తప్పనో యని మఁదిం బెగడొందుచు నుందు నెప్పుఁడుఁ. 70

తే. దేన మిముఁవంటిమానులఁదివ్యదృష్టి, మాపయిం బ్రసరించి యి ట్లోపి యుంట
నెట్టిఘనతరకార్యము లేనిఁ జేసి, వాసిఁ గాంతు మటంచు మా కాన కలదు. 71

వ. అని పలికి సుఖాసీనుం డై యున్నవారదుం జూచి యుధిష్ఠిరుండు వెండియును. 72

చ. సురముని చంద్ర మీతెరిగి చూడనిలోకము లెన్న సృష్టిలోఁ
బరఁగవు దివ్యమూర్తులరు బ్రహ్మసమానులఁ దెందునేనియుఁ
గురుతరకౌతుకంబు నెడఁగూర్చెమనిట్టిది గాని దీనికిం
గరిమను మించునట్టియది గాని సభం గనిరేని జెప్పరే. 73

వ. అని సభం జూపుటయు నారదుండు మందస్మితసుందరవదనారవిందుం డై పాండు
నందనునిదిక్కఁ మొగంబు వెట్టి యి ట్లనియె. 74

తే. కనకరత్నమయంబును గామచర మపూర్వ మిట్టిసభాస్థల ముర్వియందు
నెందునుం గని వినియు ము న్నే నెఱుంగ, నిందుకులవర్య యిట దీని కిదియ సాటి.

మ. కల విం దాంతకజీవనీయవిభుయఁ క్షబ్రహ్మముఖ్యప్రభా
విలసద్దివ్యసభాస్థలంబులు జగఁ దివ్ఖ్యాతమాహాత్మ్యనిస్
స్తులముల్ దేవమహర్షిసేవ్యములు సం తోషావహంబుల్ మహీ
వలయాధీశ వినస్మయం బగునయే వర్ణింతుఁ దద్వృత్తమున్. 76

వ. అని పలికిన నివ్వెఱంపడి సానుజుండును బ్రాహ్మణపరివృతుండు నగుయుధిష్ఠిరుండు
ప్రాంజలి యై నారదున కి ట్లనియె. 77

చ. *యతివర లోకపాలురమ హాసభ లెల్ల వినం దలంతు నా
యతియును విస్తరంబు మఱి యయ్యయినస్తువిశేషముం దదం
చితపురుషక్రమంబును బ్రసిద్ధగుణంబును సిద్ధియుఁ యథా
స్థితిగ ననుక్రమంబున వఁచింపఁ గదే యిదె నీకు ప్రేమకెఁ దఁ. 78

వ. అని యడిగిన పాండవజ్యేష్ఠునకు మునిశ్రేష్ఠుం డి ట్లనియె. 79

ఇంద్రసభావర్ణనము.

క. నరనాథ వినుము చెప్పెద, సురనాథసభాస్థలంబు శుభశిల్పకలా
విరచితము దివ్యమణిగుణ, భరితము భాస్కరసమప్రభాభాస్వరముఁ. 80

* ఆయతి = నిడుపు. విస్తరము = విరివి.

చ. ముదిమియు రోగమున్ శ్రమయుఁ ♦ బుట్టఁగ నీయనియట్టితేజునన్
ద్రిదశవిభుండు తాన పొన♦రించుట మించి మహాప్రభావమున్
విదితయశంబునుం గలిగి ♦ వింతల కెంతయు నాలవాల మై
పొదలెడు నాసభాస్థల మ♦పూర్వసుపర్వరమాధివాస మై. 81

వ. మఱియు నది నూటయేఁబదియోజనంబులనిడుపును నూఱుయోజనంబులవెడల్పు
ను నైదుయోజనంబులమెత్తును గలిగి వైహాయసంబునుం గామగంబు నై దివ్య
పానపశోభితం బై కరంబు డంబు మీఱు నాసభాభవనంబున. 82

చ. సురుచిరరత్నజాలపరి♦శోభితభూషణభూమితాఁగుఁ డై
వరము లొసంగుమానికము ♦ వాడనిమాల్యము లొప్ప నప్పురం
దరుఁడు మహావిభూతి భువ♦నంబులు నిండ శచీసమేతుఁ డై
సురలు మునీంద్రులుం గొలువ ♦ శోభిలుచుం గొలువుండు నిచ్చలున్. 83

కవిరాజవిరాజితము. సురుచిరకీర్తులు ♦ సుందరమూర్తులు♦శుద్ధులు సిద్ధులు సాధ్యులుకి
న్నరులును రుద్రులు ♦ నాటకభద్రులు ♦ నాకనిశాంతులు శాంతులున్మ
వరమునిచంద్రులు ♦ వైభవసాంద్రులు ♦ వ్యాప్తమహీంద్రు లతీంద్రులు నా
సురపతికొల్వునఁ ♦ జొప్పగునల్వున ♦ జొత్తిలు చుందురు చిత్తములన్. 84

క. గరుడులు గంధర్వులు కి,న్నరులును ఋతిసుఖము గాఁగ ♦ నవనవగతులన్
బరఁగించి పాడ నచ్చర, లరుదారఁగ నాడి మఘవ్ర ♦ నర్చింతు రటన్. 85

మ. అని వెన్నీయక పోరి యీలిగినవీ♦రాగ్రేసరుల్ భక్తిపెం
పున జన్నంబులు సేసినట్టిపురుషుల్ ♦ పుణ్యక్రియాదక్షు లై
ఘనకీర్తిం గొని యున్నసజ్జనులు లో♦కం బెన్న నేతెంచి యిం
ద్రునితోడన్ సుఖియింతురచ్చట నమ♦ర్త్యశ్లోలేఁ గీర్తింప నై. 86

వ. మఱియు నాసుధర్మామధ్యమ్మున శుక్రిబృహస్పతులును బ్రిచేతసులును మరుత్వం
తులును నగ్నీషోములును నిందాగ్నులును యజ్ఞవాహు లైనసప్తవింశతిపావకు
లును లోకపాలురును వసురుద్రాదిత్యులును నశ్వినీదేవతలును విష్వక్సేనుండును
విశ్వేదేవతలును ధాతయు విధాతయు హరిశ్చంద్రుండును మరుత్తుండును మరీ
చియు వామదేవవాలఖిల్యులును సంవర్తుండును శ్రద్ధామేధాసరస్వతులును రాజర్షు
లునుబ్రహ్మర్షులును దేవర్షులును లోనుగాఁ గలవారనేకు లింద్రుని సేవించుచు
నివసించి రయందు రిందుఁ గొందఱును భృగ్వాదులు మఱియుం గొందఱును నిరం
తరంబు వచ్చి పోవుచుందు రని వెండియు. 87

క. వీతాదృశ్వీధవిభవ,ఖ్యాతం బై సకలలోక ◗గణపూతం బై
వీతజరాశోకభయం, బై తనరెడునాసుధర్మ ◗ నరయుము నధిపా. 88

వ. మఱియు నింక నవ్వైవస్వతునిసభాభవనం బెట్టి దంటివేని. 89

—●—◆ య మ స భా వ ర్ణ న ము. ◆—●—

చ. వినుము నరేంద్ర! యామ్యము ◗వీసగుచోగయుగ్మగమ్యముఁ
ఘనపరిధి వై భవాంచితము ◗ కాంచనకుడ్యవిరాజితంబు స
న్మునిజనసేవితం బనఘ◗ముఁ శతయోజనవిస్తృతస్థలం
బును శతయోజనాయత మ◗భూతవిభాపరిపూర్ణ మొప్పుగన్. 90

క. కామగతం బై మజ్జన,భీమం బై విశ్వకర్మ◗విరచిత మై ఘో
రామయహార మై త్రిజగ,త్క్షేమంకర మై తలిర్చు ◗ దివి నది తెలియన్. 91

ఉ.*సౌమగ ధర్మదేవతకు ◗ భూషణమై విభవాభిరామ మా
నందము నించువారలకు ◗ నాకలిడప్పులునుఁ జరామృతుల్
చెందవు శీత ముష్ణమును ◗ సిల్లును సీదరు మెందు లేమి నా
నందము దివ్యమానుష మ◗నాతముం దగుఁ బ్రార్థితోత్తమా. 92

తే. జముఁ డచటఁ గొలు వయి జీవ◗జాలములకు
సుకృతదుష్కృతములఁ గల◗సొంపు దెలిసి
పుణ్యపాపఫలమ్ముల ◗ పొంత నోవ
నలుపు సమవర్తి యై శాస్త్ర◗సమ్మతముగ. 93

క. ఘనకృతులు చేసి వచ్చిన,జనులకు నట సర్వసౌఖ్య◗సంధాయక మై
చనుపదము పాపగతులకుఁ, గనఁ దగు నరకములఁ గూర్చు◗ఘనపద మచటన్. 94

వ. మఱియు బ్రహ్మర్షిదేవర్షిగణంబులును సగ్నిష్వాత్తాదిపితృదేవగణంబులును దివోదా
సాంబరీషుఁడుపాఖ్యనిషధాదిరాజర్షిగణంబులును మఱియు ననేకప్రఖ్యాతపురుషులును
శేంతనుండును భవజ్జనకుం డయినపాండురాజు నోనుగాఁ గలవార లనేకకృతసహస్రంబు
లసంఖ్యాకంబులు గాఁ గామగం బగుసందు మిక్కిలి కిక్కిఱిసి యుండి వైవస్వతుని
సేవించుచుండు నంత వరుణసభావృత్తాంతంబు వెప్పెద వినుము. 95

—●—◆ వ రు ణ స భా వ ర్ణ న ము . ◆—●—

చ. ఘనుఁ డలవిశ్వకర్మ జల◗గర్భమునందు మహాసమగ్రత
బొసరిచె దాని దివ్యమణి◗సుశ్లక్ష్ణసునస్తసమున్నతార్కగంబునన్

* సిల్లు = ఉపద్రవము. సీదరము = దారిద్ర్యము.

ఘనతరశోరణాదులఁబ్రకాశిలి యామ్యసభాప్రమాణమున్
గొని వెలుఁగొందుఁ సందుఁ బరఁగు న్వీరుణుండు సతీసమేతుఁ డై. 96

తే. లలితవేశ్మాసనంబులు ♦ గలిగి మిగులఁ, బొంపురద్యుతి నొప్పు నా ♦ భవనమునకుఁ
జుట్టి సలుగడఁ బిక్క నై ♦ శుకసారికాకపోతశకునిమృగనాకకలికేర్న ♦ కములు పొదలు. 97

సీ. దివ్యరత్నాంబర ♦ దేహప్రమాను లా,దిత్యులు బలిముఖ ♦ దైత్యవరులు
వాసుకిప్రముఖసర్పాధీశ్వరులును జతురంభోనిధులును గిం ♦ గాదినదులు
దేహవంతంబు లై ♦ దిక్కులు మహాయును, గులమహీధరములు ♦ జలచరములు
గాంధర్వవిద్యాధు ♦ రంధరుల్ గంధర్వ,ముఖ్యు లప్సరసలు ♦ మునులు మనులు

తే. నిచ్చలును వచ్చి సేవింతు ♦ రిచ్చలోలఁడి, నైభవంబున నొప్పు సు ♦ నాభమంత్రి
మంత్రసంబున నాసభా ♦ మండితమునఁ, గొలువుదీరి వెలుంగుఁ బెం ♦ పలరఁ బాశి. 98

ఆ. వల్లెత్రాముదాల్పు ♦ వరసభ యిట్టిది, ధర్మరాజ యింక ♦ ధనదుసభను
దెలిసినంచవట్టు ♦ దెలిపెదఁ దదైశ్వ,ర్యంబు వినుము శ్రోత ♦ సత్వమునను. 99

కుబేరసభావర్ణనము.

ఉ. కామగతంబు దివ్యమణి ♦ కల్పితసౌధవిరాజితంబు చం
ద్రామలకాంతివిస్ఫురిత ♦ హేమవిమానంబు దివాకరాభముఁ
గోమలకంబళాస్తరణ ♦ గుంఫితవేశ్మము రత్నదీపికా
స్తోమవిరాజితంబు సభ ♦ సోమసగాంచితి నై తలిర్చెదన్. 100

క. ధనపతి తనచేసినతప,మునఁ బడసినమహిమఁ జేసి ♦ మును చేసె వెడ
ల్పున డెబ్బదియోజనములు, నొనరినయిపుపునను నూఱు ♦ యోజనములు గఁ. 101

క. మెఱపులతోఁ బ్రకాశించి,యెఱుఁగుచ భాసిల్లుశిఖర ♦ దివ్యప్రభలఁ
మెఱుఁగునాసభ లోలుపున, వఱలుచుఁ గై లాసశిఖరి ♦ నైఖరిఁ గొనియెన్. 102

తే. శంఖపద్మాదినవనిధుల్ ♦ సై త్రిధాము, పుష్పకంబును గలిగి సం ♦ పూర్ణనైభ
వమునఁ దేలెడుకీర్తి ♦ శ్వరుఁడు కోసకుఁ,గుబ్జు వలకూబరునిఁ గూడి ♦ కొలువుదీరు.

సీ. నందనవనసన్నందానసుమగంధ, మెలయ గంధవహుండు ♦ మెలఁగుచుండ
దేవగాయకు లెల్ల ♦ దివ్యతానంబులు, విమలగాంధర్వంబు ♦ నిలుచుచుండ
మేనకాప్రభృతులు ♦ వేనవే లచ్చరల్, నృత్యగీతంబులు ♦ నెలపుచుండ
గరుడగంధర్వకి ♦ న్నరయక్షముఖ్యులు, కొలఁది మీఱి నుతించి ♦ కొలుచుచుండఁ

తే. బరఁగ బ్రహ్మర్షివర్యులు ♦ బలసి యుండ, స్త్రీసహస్రావృతుఁ డయి ♦ శ్రీదుఁ డందు
సఖులభూషణభూషితుఁ ♦ డై వెలిఁగి, నింపునై భవముఁ గొలు ♦ వుండు నధిప. 104

ఉ. నాకు మనోరథం బయిన♦నాఁ డెపుడు స్వర్గమూను లంటి రా
నాకమునుండి పోయి యట ♦ నాఁడులు వుత్తు సమస్త దేవతా
సైకముతో విభూషణమ♦ణీరమణీయసురాంగనాననా
బ్జాకలితార్థరాడ్వరస♦భాంగణదివ్యసరోదివృక్షమై. 105

మ. ప్రమథు ల్వారిషదుల్ మునుల్ గొలువ దీ♦వ్యత్వాభవం బేర్పడ
బ్రమదారత్న పరిష్కృతార్థతనుఁ డై ♦ బాలేందు రేఖాంచితో
త్తమమాణిక్యకిరీటబద్ధశిరుఁ డై ♦ దర్వీకరేమ్భాషణ
ప్రమనుం డై హరుఁ డుండు నం డెపుమఁ ద♦త్పాల స్థ్యసఖ్యంబునన్. 106

వ. మఱియుం జిత్రసేన చిత్రరథ విశ్వావసు ప్రభృతు లైనగంధర్వులును విద్యాధ
రాధీశ్వరుం డగుచక్రధర్ముండును గింపురుషాధీశుం డగుద్రుముండును రాజ్యా
ధిపది యగుగంధమాదనుండును గుణవిభూషణుం డగువిభీషణుండును బర్వత
తుంబురుప్రముఖగాయకరత్నంబులును హిమవత్పారియాత్రాదిపర్వతవరంబులును
నందీశ్వర భృంగీశ్వర మహాకాళాది ప్రమథగణంబులును నందు మహానందంబునం
బ్రవర్తింపుచుండు ననివెండియును. 107

బ్రహ్మసభావర్ణనము.

చ. పలికితి లోకపాలురస♦భాభవనంబులపెంపుసొంపు నా
తెలిసినయంతవట్టు జగ♦తీవర యింక విధాతనోలగం
బలరు జగత్త్రయప్రథిత ♦ మై మఱి దానియథాస్వరూపముం
దెలుపఁగ నేండ్లు పూండ్లయిన ♦ దివ్యుల కైన నశక్య మెన్నఁగన్. 108

వ. అయిన నాయెఱింగినతెఱంగున నించుక వక్కాణించెద నాలకింపు మని
యిట్లనియె. 109

మ. ఎపుడో దేవయుగంబునందు మును నే ♦ నిందుండ నిచ్ఛాగతిన్
దపనుం డెల్లజగంబులం దిరుగుచుం ♦ దా మర్త్యరూపంబునన్
గృపతో దర్శన మిచ్చి నా కజసభా♦వృత్తాంతముం జెప్ప నే
నపురూపంబు సమానుషం బనఘ మా ♦ నించుం బ్రహర్షించుచున్. 110

వ. తద్దర్శనకుతూహలాయత్తచిత్తుండ నై తపను నర్చింప. 111

మ. భగవంతుండవు సర్వసాక్షి వధిక♦ప్రజ్ఞాసమగ్రుండ వో
జగదీశా! నిను మొక్కుచుంటి ననుని♦చ్చం బ్రోతువే నాకు న
ట్లగువాగీశసభాస్థలం బరయ నిం ♦ పయ్యెం దపం బేది యో
తగుమం దేదియొ మంత్ర మేదియొ యగుం ♦ దత్పద్ధతిం జెప్పవే. 112

వ. అని ప్రార్థించినం బ్రసన్నుండై ప్రభాకరుండును. 113

క. వినుఁ డారద తత్సిద్ధికిఁ, బ్రణుతంబుగ వేయియేండ్లు ◆ బ్రహ్మవ్రతముఁ
బూనరింపఁ జెల్లు నవ్వలఁ, గొనిపోయెద నటకు నిన్నుఁ ◆ గుతుకం బెసఁగన్. 114

వ. అని యుపదేశించి భాస్వంతుం డంతర్ధానంబు నొందుటయు నంత నేను హిమవ
త్పృష్ఠంబున సమారబ్ధవ్రతుండ నై తపం బొనరించితి నంత ననంతకాలంబున
నాదిత్యుండు వచ్చి నన్నుం దోడ్కొనిపోయి నా కాబ్రహ్మసభం జూపె నదియును.

ఉ. కానఁగ వచ్చు నొక్కగతిఁ ◆ గన్నెన మాఱు మఱొక్కలా గవా
జ్మానసగోచరం బది వి◆మానము నాఁ జనుఁ గామచార మై
దానిప్రమాణముఁ స్థితియు ◆ స్థాన మెఱుంగ నశక్య మట్టిసం
ధాన మదృష్టపూర్వ మొక◆నాఁటికినేని బ్రపంచకంబులఁ. 116

తే. శీతవాతాతపంబులు ◆ సిలుగు క్షుత్పిపాసలును లేక సుఖద మై ◆ పరఁగునాస
భాభవనరాజ మధికర◆త్నాభరణవి,భాసమితిభాసమానది◆గ్వ్యాస మధిప. 117

ఉ. కంబ మొకండు నేనియును ◆ గానఁగ రాక తినంబు నశ్వరం
బుం బహుశ్రుప్రభాకలిత◆ముఁ ఘన మై నిజకాంతి నాకపృ
ష్ఠంబున నుండి భాస్కరు న◆డంచుచు మించినదాననుండి లో
కంబులు సృష్టి చేయుచు బ్ర◆కాశిలు ధాత సతీసమేతుఁ డై. 118

మ. సురసంఘంబులతో మునీశ్వరులతో ◆ సుగ్రామముఖ్యాప్తది
గ్వరులుఁ శైవగణంబులతో సుతులతో ◆ గాత్యాయనీదేవితో
హరుఁడుఁ గింకరకోటితో గరుడితో ◆ నంచన్మహాలక్ష్మ్రితో
హరియుఁ వచ్చి భజించుచుండు రజనిఁ ◆ బ్రాంచన్మహాతేజునిఁ. 119

వ. మఱియు దక్షకశ్యపాదిప్రజాపతులును వామదేవవాలఖిల్యాదిమహాముసీంద్రు
లును సనకసనత్కుమారాదియోగాచార్యులును నదితిసురసాదిదేవమాతృక
లును వేదవేదాంగోపనిషదాదిమహావిద్యలును జంద్రసూర్యాదిగ్రహంబులును
నింద్రాదిదిక్పాలకులును వసురుద్రాదిదేవతలును ధర్మార్థాదులును శమదమాదు
లును ధృతిమేధాస్మృతిప్రజ్ఞాబుద్ధులును రథంతరాదిసామంబులును వివిధశాస్త్ర
పురాణేతిహాసాదులును సాంగవేదాయుర్వేదంబులును క్షణ లవ ముహూర్తదివా
రాత్ర పక్ష మాస ఋతుసంవత్సర యుగాత్మకం బైనకాలచక్రంబును ధర్మచక్రంబును
మఱియు స్థావరజంగమాత్మకం బైనమహాభూతంబులును మూర్తిమంతంబు లై
సత్యలోకనభామధ్యంబునఁ జన్న సేవింపఁ బరమేష్ఠి పరమానందంబునం

బొందుచు దయామయాంతఃకరణుం డై సకలజంతుజాలంబులకును దత్తత్కర్మాను
సరణంబున ఫలంబు లనుభవింపఁ జేయుచుండు నని వెండియును. 120

క. జననాథ మనుజలోకం, బున నీసభ యెట్టిదో వి॥బుధలోకములఁ
ఘనుఁ డగుపితామహునిసభ, యును నట్టిద వింటి దాని॥యున్నతి తెలియన్.

చ. అనవుడు ధర్మజుం డనియె ॥ నార్య వినంబడె దేవతాసభల్
మనము ముదంపఁ జేఁ మఱియు ॥ మాట యొకం డగుఁ బుణ్యమూర్తు లై
పొసరినపాండుభూమిపతి॥ముఖ్యులు యూమ్యసభ న్మెలఁగ నిం
ద్రునిసభ నాత్రిశంకునిసు॥తుం డొకఁ డొప్పుట వింటి వింతగన్. 122

ఆ. వారికిన్న నతఁ డ॥వారిగా నేపుణ్యకర్మ మాచరింపఁ ॥ గలిగి ధన్య
తముఁడ యయ్యె నింద్రు॥దండ నుండుట కిది, యింత యెఱుఁగ నాన॥తీయవయ్య.

వ. అనిన నారదుం డి ట్లనియె. 124

హరిశ్చంద్రుమాహాత్మ్యము.

మ. పరమోదారగభీరసారసుగుణ॥ప్రజ్ఞాసమగ్రుండు స
త్కరుణాంచన్మతి సత్యవాక్యనిరతా॥ఖ్యాతప్రభావుండు భా
స్వరతేజోనిధి పుణ్యసాంద్రుఁడు హరి॥శ్చంద్రుండు నా భూవరుం
డిరవైందున్ సుకృతాన్వితాదియుగమం ॥ దిక్ష్వాకువంశంబునన్. 125

మ. తను బొంకింప వసిష్ఠుతోఁ బ్రబలిన సు॥త్రామాత్మకమం దూని వ
చ్చినగాధేయున కుర్వి యెల్ల నిడి దు॥శ్శీలంబునన్ దోఁగున
మ్మనిరారాపుల కెల్ల నోర్చి సతితో ॥ మున్నెన్ని యే బన్నము
ల్లొనిసత్యం బిల నిల్పికొన్నఘనుఁ డా॥లోకోత్తరుం డౌఁ జుమీ. 126

శా. సప్తాశ్వాన్వయసింధుచంద్రుఁడు హరి॥శ్చంద్రుండు ధీసాంద్రుఁ డై
ప్రాప్తానంతిబలంబునన్ సకలభూ॥భాగంబులుం గెల్చి యా
సప్తద్వీపసముద్రమేదినిధరా॥చక్రం బవక్రక్రమా
వాప్తానంతపరాక్రమంబునను రా ॥ జై యేలెఁ గీర్తింపఁగన్. 127

చ. అడిద మొకండు సాయముగ ॥ నన్నికేలంకుల నున్నరాజులం
గడిమి జయించి కప్పములు ॥ గైకొని వేలును గోటు లాధనం
బుడుగర గాఁగ యూజకుల ॥ కొయ్యన నిచ్చుచు రాజసూయమ
క్కడిఁదిసవం బొనర్చెఁ గడఁక॥ విధిదృష్టవిధాన మేర్పడన్. 128

ఉ. ఎల్లకడలనుండి ॥ యే తెంచు బ్రాహ్మణ, పవరు లమ్మహాధ్వ॥ర్పసర్ప
కాలమందుఁ గొనిన॥కనకంబు భోజనం, బింత యనుచుఁ దెలుప ॥ నేరితరము.

శా.దానం జేసి యతండు పూజ్యుఁడగుచున్ ♦ దళ్కొత్తి తేజస్వి యై
తా నారాజులకన్న మిన్న యగుచుం ♦ దర్కింప నై యింద్రునా
స్థానంబందు మహానుభావుఁడయి భా♦స్వద్వైభవం బంది ని
ర్వానందంబునఁ బొందుచుండె నమరుం ♦ డై పించె రాజోత్తమా. 130

అ. రాజసూయ మెవరు ♦ రాజుల నెల్లర, గెలిచి తేజ మలర ♦ సలుపఁ గలరొ
వారు నింద్రునెద్ద ♦ వైభవం బలరార, మెలఁగుచుండఁ గలరు ♦ మేదినీశ. 131

క. ఘనతపము చేసి విగ్రహ,మును విడిచినమునులు జన్య♦మున శత్రులతో
వెనుదీక పోరి చచ్చిన,మనుజులు నటఁ జేరికొండ్రు ♦ మనుజాధీశా. 132

వ. అని మఱియును. 133

పాండురాజసందేశము.

ఉ.*ఇంద్రునికొల్వుకూటమున ♦ నిద్ధయశుం డయి యుండునాహరి
శ్చంద్రుని నాలకించి యమ♦సంయమనీసభ నష్టకాదిపృ
థ్వీంద్రులఁ గూడి యున్నభవ♦దీయగురుం డలపాండురాజు ని
స్తంద్రుఁడ నై దివిన్ విడిచి ♦ చాగెడునన్ను నెఱింగి యిట్లనెన్. 134

చ.†మునివర భూతలంబునకుఁ ♦ బోవఁ దలంచితిరే మదగ్రినం
దనునకు ధర్మరాజునకు ♦ దర్శన మిచ్చి దయారసంబు పెం
పునుడ రాజసూయమఖ ♦ మాసినవారు మహేంద్రలోకమం
దునికియు నస్మదాదు లిటు ♦ లున్కియుఁ దెల్ప ననుగ్రహింపవే. 135

ఉ. పుత్త్రులకుం బితృప్రియము ♦ పోలిచి తీర్చుట పాడి గావునన్
బాత్త్రుఁడ వీవు దమ్ములు న♦పారపరాక్రమనిర్జితాఖిల
ఋత్త్రియు లెంత చాలరు ప్ర♦శస్తికి నెక్కఁగ రాజసూయముం
ధాత్రి నొనర్పు మట్టిసుకృ♦తంబున నింద్రపదంబు నొందెదన్. 136

మ. †అని నేఁ జెప్పినయట్లు చెప్పి యతిన♦శ్యా వాని కయ్యాగబు
ద్ధిని బుట్టింపుఁడు నావు డే నిలకుఁ బో♦ దె న్న యెన్నే నట్ల పొ
మ్మని నీకు న్వచియింప వచ్చితిఁ గుమా♦రా! రాజసూయంబు తం
డ్రినియోగంబునఁ జేసి దేవపదము ♦ న్నీ వారికిం గూర్పుమా. 137

---

* సంయమని = యమపురము. ‡ ఆను = ధరించు, అనఁగాఁ జేసినవారని లక్ష్యార్థము.

† తెన్న = దీనికి మార్గార్థము కోశవృష్టి యైనను దీనుబడి యనునర్థ మిటఁ జెప్పుకొనవలయు. 'నాశా చని చేయుటకుఁ దెన్న లేదు" అని గోదానికిమండలమున వ్యవహరించుదురు.'

తే. అమ్మహాధ్వర మతిదుష్క రమ్ము బహుళ
విఘ్ననంయుత మెన్న య జ్ఞఘ్ను లైన
బ్రహ్మరాక్షసు లెల్ల రం ధ్రిమ్ము రోయ
నుండు రవలికాలము ఘోర యుద్ధ మొదవు. 139

వ. అయుర్ధంబున నఖలప్రజాప్రశమనం బగు నిది యంతయుం జింతించి చాతుర్వర్ణ్య రక్షణంబునం దప్రిమత్తుం డనై క్షేమం బెట్లగు నట్లు చేయు మిది యంతయు నీవు నన్నడిగితివి గావున జెప్పితి నే నింక ద్వారకానగరంబునకుం బోయి వచ్చెద నని నారదుండు ఋష్యింద్రసమేతుం డై కదలి చనియె నంత ధర్మనందనుండును.

రాజసూయారంభపర్వము.

ఉ. తమ్ములుఁ దానుఁ దత్ప్రతు పుదారతఁ జేయుఁగఁ జింత సేయుచున్
బమ్మినవేడ్క తో నిజస భాభవనమ్మునఁ గూడి యున్నమి
త్రమ్మ్రుల సత్పురోహితుల రాజుల మంత్రుల బంధులోకవ
ర్గమ్ముల సాదరక్షణప రంపరలం బొదలించి యిట్లనున్. 140

ఉ. వింటిరె సభ్యులార ముని విశ్వజనీనవచ ప్రకార మే
మంటిరి కన్నతండ్రికిఁ బ్రియం బొనరించుట పాడి బిడ్డ కీ
వెంటన తన్ని యోగ మది విన్నను వొప్పఁగఁ జేత దుర్ఘటం
బంటును సొంటు నెంటఁ బడు నట్లగు దెంచెను నాకుఁ జూడఁగన్. 141

మ. అమరావాసము తల్పడి కబ్బు నని తా నంట న్మనీంద్రుండు జ
న్నము సేయం దలపోసి చేకొనిన నా నావిఘ్నముల్ పిమ్మటన్
సమకూరుం గడుఘోరయుద్ధ మవనీ చక్రంబునందుం బ్రజా
శమనం బౌ గద యేమి సేయుదు నిఁకం జర్చించి వా కీయుఁడీ. 142

వ. అని డోలాయమానమానసుం డగుయుధిష్ఠిరునకు ధౌమ్యద్వైపాయనప్రభృతిప్ర
కృతిప్రధానవర్గం బిట్లనియె. 143

మ. జడియం బోయెద వేల భూపతిలకా సామ్రాజ్యపట్టాభిషి
క్తుఁడు దేవుం డగు నిట్టిసి వలఁతివై కో రాజసూయాధ్వరం
బెడ సేయన్ బని లేదు చేయుము జగం బెన్నంగఁ దోఁబుట్లు నా
బడు నల్వేతుల నాల్గుదిక్కులను నిల్పం బోల్ జయస్తంభముల్. 144

శ. కొడుకుల కెన్నఁ బిత్ర్యాణము, గడవనియది తండ్రిపంపు గావింపని చో
గొడుకగునె వాఁడు జన్నము, గడుకొని చేయుము ప్రియమ్ము గా జనకునకున్.

తే. రాజసూయావభృథమున ♦ రాజవంశ,జనితుఁ డభిషిక్తుఁ డగునేసి ♦ జగతి వారు
ణగుణమును బొంది సమ్రాట్టు ♦నాఁగఁ జెర,నలరి రా సర్వజిద్యశం ♦బందు ననఘ.

క. సమయము మంచిది ఋత్రియ, సముదాయం బెల్ల నీకు ♦ స్వాధీన.మగున్
సుమనస్సన్నుత నీ వచి,రములోనం బూను మధ్వ♦రము సేయంగన్. 147

వ. అని యెల్లరు నైకకంఠ్యంబుగాఁ జెప్పిన నతండు మతియు నవ్విషయంబ తమ్ములు
మంత్రులు ధౌమ్యులు ద్వైపాయనులు లోనగువారితోఁ మాటిమాటికిం జర్చించుచు
ననిశ్చితమనస్కుఁ డయి కొంతవడికి విజ్ఞానం బభినయించి. 148

మ. అమరేంద్రాదులతోఁ ప్రపంచముల ని♦ష్టావాప్తి రక్షించును
త్తమమై వంబు నిజప్రభావ మనువొం♦దన్ ధర్మసంస్థాపనా
ర్థము మర్త్యంబున నుద్భవిల్లినజగ♦న్నాథుం డజుం డవ్యయుం
డమలుం డచ్యుతుఁ డప్రమేయుఁ డనఘుం ♦ డాతండు కృష్ణుం డగున్. 149

శా. లోకాతీతుఁడు వాసుదేవునకు నే♦లోకంబునం గానఁగా
రా కున్నట్టివి లేవు నిక్కముగ నా♦రాజీవనేత్రుం డెదన్
మాకుం గూర్చి గురుండువోలె నెపుడున్ ♦ మాపాల వర్తించు నం
చాకృష్ణ్ణ ప్రభవిష్ణు నాత్మ దలఁచెన్ ♦ హర్షాతిరేకంబునన్. 150

వ. అంత నకొ్కంతేయాగ్రజుం డొక్కదూతం బిలిచి శ్రీకృష్ణుం డోడితేఁ బుచ్చు
టయు నాతండును. 151

తే. గంధవాహాబాంధవమహా♦సైంధవములఁ
బరఁగురథ మెక్కి ద్వారకా♦పురము నోయి
కృష్ణునకుఁ బార్థుసందేశ ♦ మెఱుఁగ విన్న
వించెఁ దనసేర్పునకు జనం ♦ బెంచి పొగడ. 152

కృష్ణుం డింద్రప్రస్థమునకు వచ్చుట.

వ. ఇంద్రావరజుండు నిందఱిసేననహితుం డయి కదలి యతిత్వరితప్రయాణంబుల నింద్ర
పస్థపురంబునకు వచ్చి ధర్మజునకు దర్శనం బిచ్చుటయు నంత. 153

చ. అనుజులతో నెదుర్కొని ప్రి♦యంబునఁ దెచ్చి సుఖాసనంబునం
దొనరఁగ నిల్పి ధర్మసుతుఁ ♦ డొప్పగఁ గృష్ణున కర్ఘ్యపాద్యముల్
పొసరిచి సేమ మారసి స♦ముత్సుకుఁ డై ప్రియ మాడె నాతఁడున్
దనిసి యథోచితంబుగ ము♦దం బిడె నందఱి కన్నిరీతులన్. 154

వ. అంతఁ గొంతవడికిఁ గౌంతేయాగ్రజుండు గదాగ్రజుం దటిసి వినయం బభినయించుచు
ని ట్లనియె. 155

చ. పనిచెను రాజసూయ మది ♦ పాండుమహీపతిపంపు సేయ మం
చును సురమాని దీనికి వి♦శుద్ధచరిత్రుఁడు సర్వపూజ్యుఁడున్
ఘనుఁ డగురాజచంద్రుఁ డగుఁ ♦ గాని నను బురికొల్పి రిందఱున్
వనరుహనాభ నీపలు క♦వ్యవినిర్ణయ మిందుఁ గావుతన్. 156

ఆ. చెలిమి నొకఁడు తప్ప ♦ దలపోయ నొల్లఁడు
బలిమి నొకఁడు మెప్ప ♦ వలుకుచుండుఁ
గలిమి నొకఁడు ప్రియము ♦ గలుగ భాషించెడుఁ
బనులు వడిన జనుల♦పలుకు లిట్లు. 157

క. నీ వట్లు కాక విజ్ఞా,నావధి వై కాన్య మిట్టి ♦ దని పలుకు దెలన్
గావున నిదమిద్ధ మ్మగు, గా వలయు మహాత్మ! నన్నుఁ ♦ గరుణించి యిటన్. 158

వ. అనిన వాసుదేవుం డి ట్లనియె. 159

క. దేవ సమస్తవిధంబుల, నీవర్ష్ణుఁడ వామఖంబు ♦ నెఱవేర్చులకున్
భావమునఁ దెలియు డైనన్, నే వివరించెద నొకింత♦నిర్ణయవిధమున్. 160

జరాసంధపరాక్రమవర్ణనము.

వ. పరశురాముం డవగతక్షత్రంబుగా నిలం జేసిన నాఁటఁగాలె నై లేహ్యాకువంశంబులు గొన్నితక్కఁ దక్కిన వన్నియు నెన్నె నెడి కృత్రిమంబు లయ్యె నయ్యైలేహ్యాకువంశం బులవలన నేనూత్తరశతవంశంబులును యయాతిభోజవంశంబులవలనఁ జతుర్దశవంశం బులు నుత్పన్నంబు లయ్యె ని ట్లున్నసకలక్షత్రియకులంబుల నెల్ల నొడిచి మూర్ధాభి షిక్తుం డై జరాసంధుం డొక్కరుం డిపు డు క్కొక్కఁ గర్వాంధుం డయి గంపమిగిలి యున్నవాఁడు వినుము. 161

సీ. నేనాని యై వాని ♦ సేవించు సనయంబు, శిశుపాలుఁ డాగ్రహా♦గ్నిష్టుఁ డగుచు
నికత మాతనిచక్కఁ ♦ నిలుచుఁ గరూపాధిపతి వక్రుఁడు ప్రధాన♦భటుఁడువోలె
నాశ్రయించి వాని ♦ హంసడిభకదంతవక్త్రులు విక్రమా♦వక్రతేజు
లరయ నీవఁ తులుం ♦ డగుకుంతివర్ధనుం, డతనికి నెయ్యుఁ డై ♦ హితముఁ గూర్చు

తే. నీదుతండ్రి సఖుఁడు గాన ♦ నీకు మదినిఁ, గూర్చువాఁ డై సభగదత్తుఁ ♦ డోర్చి మగధ
పతికి హితుఁ డయ్యె వాక్కఁ న్మ♦గతుల నెపుడు, సతులబలశాలి భీష్మకుం♦డతనిప్రాపు.

వ. మఱియుం జేదిపతి యై పురుషోత్తమనామాముండును వంగపుండ్రకిరాతపతి యైనపౌండ్రక వాసుదేవుండును గూఢాగ్నికగధ నరక ముపురజిత్ప్రముఖయవనాధిపతులును నన్ను ద్వేషించి వానిమిత్రు లై సేవించుచుండి రుదీచ్య లగునష్టాదశభోజకులంబులవారును శూరసేన సాళ్వ పాంచాల పులింద కళింగ కుంతి కోసల మత్స్యాదిదేశంబులరాజు లె

ల్లరు సమ్మోగధునిభయంబునం బుత్ర మిత్రకళత్రాదులలో ననిపిట్టులం బెడఁబాసి
నానాదిక్కులకుం జెదరి యున్నవా రని వెండియు. 163

ఉ.*మాగధుఁడల్లుఁ డై కుటిల మార్గమునం బడి కంసుఁ డెంతయే
వీఁగక భోజసంతతికిఁ బీడ యొసర్చుచుఁ జూచి చూచి నే
నాగడకాని వాని ఋణ మందు వధించుటఁ జేసి మాగధుం
డీగతి నాఁగ రానియటు లేచి మముం బగ సేఁచె వింటివే. 164

తే.‡హంసడిభకులు వాఁడఁ దే తాగ్నుల్లు, ముజ్జగంబుల నేర్చెపుఁ పొమువు దోఁప
మధురపై బడి మూఁడేండ్లు మమ్ము వేఁచి, వేఁచి చంపిరి బహుబలా నీ స్వీతు లగుచు.

వ. అమ్మహాయుద్ధంబున శస్త్రనిహతులు గాని హంసడిభకులదాడికిం దాళఁ జాలక యదు
వృష్ణిభోజాంధకపతివరు లెల్లరు నొక్కయుపాయంబు వన్ని హంసుండు సమరంబున
రాముని చే నిహతుం డయ్యె నని డిభకునకుం జెప్పి పుచ్చుదు సతండును. 166

చ. అది మది నమ్మి బమ్మరిలి హంసుఁడు లేనిజగంబుసం దిరిక్
బ్రిదుకుట వ్యర్థ మంచు యము నాజలమందు మునింగి చచ్చె దుఃఖ
మగుసట్టివార్త విని క్రాఁగుచు హంసుఁడు నట్లు దేహముఁ
బదలె బృహద్రథాత్మజుఁడు వాలుచు చచ్చుట నొచ్చి క్రచ్చుఱ. 167

వ. ముట్టడి విడి మగిడి మగధకుం జనియు నిజసుహిత యగుకంసభార్య ప్రేరేవ మాపై
గోపంబు సూపుచుండె నంత మేమును మధురాపురంబునం గొంతకాలం బుండి
దినదినవర్ధమానం బగువారిసైరంబునకుఁ దాళఁ జాలక సహపుత్రమిత్రకళత్ర
బాంధవంబుగా మధుర విడిచి ప్రతీచిం బట్టి వచ్చి కుశస్థలంబున రైవతకాద్రిం
బున దుర్గంబు నిర్మించుకొంటి మవియును. 168

తే. మూఁడుయోజనములనిమ పును దదంత రమున నేమత్రిస్కంధము లమరి నూఱు
ద్వారములు వీరవిక్రమ ఘోరణములు, గలిగి దుర్భేద్య మై దుర్గ మలరుచుండు.

క. ద్వారావతి యనుపేరం, గీర్తించెను సందు నాంధ్ర దెగి పతితురకుఁ
బీనము సూపుదు నిఁక, వీపులు జెప్పంగ నలయు నే నరనాథా. 170

వ. మఱియు సంవత్సావసహస్రసంఖ్యాకు లగుయదువృష్ణిభోజాంధకప్రవరులు నేకైక
త్రిసప్తసంఖ్యాకాహుకపుత్రశతంబును వారుధ్నేష్ణుండును జక్రదేవుండును సాత్యకియు
నేనును కౌశికేయుండును సాంబుండును గృతవర్మయు లోనుగాఁ గలమహారథు
లెల్లరు శత్రుసంక్షోభోపాయంబుఁ బ్రవర్తింపి యుండ నే మెల్లరమును జరాసంధ
భయంబుఁ బడక సుఖ మున్నవారము మనము. 171

*ఆగడకాఁడు=అకార్యముచేయువాఁడు. ఏచు=అతిశయించు; ఏచు=బాధించు. ‡పాడుపు=ఉన్నతి.

మ. అతిసీచుం డగునాబృహద్రథసుతుం ♦ డత్యంతదర్పంబునఁ
బ్రతి లే కాలముల న్మృగేంద్రము మృగ♦వ్రాతంబులం బోలె ను
ద్ధతుఁ డై రాజుల నెల్లఁ బట్టి చెఱ లోఁ♦దం గట్టి వేధించు నీ
క్రతుమూలంబున వానిఁ దున్మి సృజతి♦వ్రాతంబులం బ్రోవుమా. 172

చ. పశుపతికిం బ్రియంబుగ స♦వం బొసరింపఁ గడంగి రాజుల
సశువులు గాఁగఁ జేసికొన ♦ భావమునం దలపోసి పట్టి నా
సశుసముఁ డై సమాగధునిఁ ♦ బట్టి వధించినఁ గాని రాజసూ
యశుభసవం బొసర్చుటకు ♦ నై తి యొకింతయు లేదు కావునఁ. 173

చ. అనుజులు భీమసేనవిజ♦యాదులబాహుబలంబు పెంపునఁ
మనుజవరేణ్య నీ కిపుడు ♦ మాగధు నొంచుట సాధ్య మొఁ న సం
దునఁ జెఱ నున్నపార్థివుల♦నుఖము వాపిసయట్టిపుణ్యముఁ
ఘనసవనం బొసర్చి పితృ♦కార్యము దీర్చిసపుణ్య మయ్యెడిఁ. 174

వ. ఇది నాయభిప్రాయ మింక దేవరచిత్త ం బెట్టిదియో విన నలతు మనిన యుధిష్ఠిరుం
డి ట్లనియె. 175

సీ. తెలియఁ బల్కితి వీవు ♦ తెలియుము వన్నియు, నవని నీకన్న స♦మర్థు లెవరు
తెలిసి యున్నను స్వార్థ♦కలనఁ బ్రశంసింప, నసమర్థుఁ డగు నరుం ♦ డన్నికడల
శమ మెంతుఁ బరి మని ♦ జడజరాసంధభ,యమ్ము శంకించు నా♦యంతరాత్మ
వీ రెల్ల నీభుజ♦వీర్యాగ్రయులు నీవు, వానికి జంకు దఁ♦వాదు పడియె

ఆ. దేవ నీవును బల♦దేవభీమార్జునుల్, ఖలుని వానిఁ ద్రుంపఁ ♦ గలరొ లేరొ
యనుచు మాటిమాటి ♦ కాత్మ దలంకుదు, నిశ్చయించి పలుక ♦ నేర నేను. 175

ఆ. సంశయంబుఁ దీర్పఁ ♦ జాలుము నీ విట్టి, తఱులు నడిసయపుము ♦ తగినయట్లు
సారిసాహ్ల నిపు ♦ స్వకార్యములందుఁ, బోల్చికొనఁ బ్రమాణ♦భూతుఁ డైతి. 177

వ. అన విని భీమసేనుం డున్నదిక్కు మొగంబు వెట్టి యి ట్లనియె. 178

భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గలిగింపుట.

మ.*సృపుఁ డారంభవిహీనుఁ డై నడిఁ జెనుఁ ♦ నిం పేద వల్మీకమ
ల్లెపుఁ దుర్బలుఁడే సతేంద్రితుఁ మపా♦యోద్ధప్రయోగంబునఁ
రిపులఁ మేరుపు లంతలం జిదిమి కీ♦ర్తి గాంచు నొక్కింతలో
నిపు డిం తేటికి మాగధుం డనఁగ వాఁ ♦ డెం తయ్య చింతింపఁగఁ. 179

* నింపు = సమృద్ధి; ఏచు = నశించు.

తే. నాబలంబును గృష్ణుని ♦నయము విజయము,జయ మెఱుంగవె నీవు పూ♦జ్యప్రతాప
మేము మూఁడగ్గు ల ట్లయి ♦ యామగధజ,నాధినాథుని సాధింతు ♦ మాధి విభుము.

వ. అని పలుకుచున్నసమయంబున శ్రీకృష్ణుండు వెండియు. 181

క. భరతుఁడును గా ర్తవీర్యుఁడు, మరుతుఁడును భగీరథుండు ♦ మాంధాతయు నా
బరఁగినస మ్రాట్టులు ము, న్నరియ భుజాబలముకలిమి ♦ నధికులు గారే. 182

ఉ.*వారికి నన్నిటం బురుషు ♦ వచ్చినసీ వసఁగా నలంతివే
క్రూరుఁడు మాగధుండు నృప♦కోటుల మేటుల బండిఁ బెట్టి ని
ష్కారణ మట్లు వేఁచు నని ♦ జానుగులం బడ మానసంబునం
దీరినవాఁ డెనండు తన♦దేహముసం బ్రియ మంది యుండునే. 183

తే. శస్త్రమరణంబు క్షత్రియ♦జాతి కుత్త
మోత్తమము గాన మమ్ముంపు ♦ మువ్వినాథ
ఖలు జరాసంధు దునిమి ని♦ష్కంటకముగ
నన మిలం గందు మొండె యొం ♦ డొదు మొండె. 184

వ. అనిన యుధిష్ఠిరుండు కృష్ణున కి ట్లనియె. 185

ఉ. స్వార్థపరాయణుండ నయి ♦ సాహసవృత్తి వహించి మి మ్మిలో
వ్యర్థము గాఁగఁ బోన నెటు ♦ లంపఁగ నేరుతు నయ్య సర్వలో
కాశ్రయీర! నీవు మన ♦ మఱులు తమ్ములు నాకు నిట్టి మి
మ్మార్థమునందు నాసమెయి ♦ నక్కట వీడి మెలంగ నేర్తునే. 186

చ. ఖలుఁడు బృహద్రథాత్మజుని♦గం డడఁగింపఁగ భీమవిక్రమం
బలతి యము ల్కి నూరు లస♦మర్థుఁడు పార్థుఁడు నిక్క మిట్టిదో
దలపడిరే నగర్థ మగుఁ ♦ దానుఁ నేక్షణ రాజసూయమున్
నిలుపుద మూరకే కొఱవి ♦ నెత్తిని గోకొనంగ నేటికిఁ. 187

వ. అనిన హుంకరించి ధనుష్టంకారంబు సేయుచు సర్జునుం డన్న కి ట్లనియె. 188

మ. భయకృద్దాండివ మస్త్ర శస్త్రచయము ♦ భాస్వద్రథాశ్వంబు ల
క్షయతూణీరములు ♦ గపిధ్వజము లో♦కఖ్యాతవీర్యంబు క్ష
త్రియజన్మంబు నసహ్యలభ్యములు వొం♦దె న్నన్నఁ జర్చింప ని
న్నియునుఁ ♦ వ్యర్థము లై చనఁ ♦ స్వలయునే ♦ నీ విట్లు వాక్రుచ్చుటఁ. 189

మ. కులవీర్యంబుల వీర్యమే ఘనము వీ♦డ్కో వీర్య మెట్టింటు నే
ములు మో సంతయుఁ జేయఁ జాలఁడు గుణీ♦భూతంబు లై సద్గుణం

* తీరినవాఁడు = చక్కఁబడినవాఁడు.

బు ల వెల్లఁ బలవంతునందఁ నిలుచుఁ । బో వాఁడె ధన్యుండు నేఁ
గులవీర్యంబులు గల్గి యుండియు విప॥క్షుం జూచి సైఁతుం గటా. 190

క. ధైర్యము మోహము జనునకు, హైర్యం బొదవించి చెఱుచు । సఖులంబును రా
జన్యుఁ డగువాఁడు వానికి, సన్యాస మొసంగి విజయ॥సౌఖ్యము లందున్. 191

చ. వెగ టయిసం గపాయ మది । వెక్క గుణం బిడునట్లు మాగధుం
దగులుట కష్టసాధ్య మయి॥న నీవిజయం బగు సిద్ధ మందుఁ బ్ర
బగతునికట్లఁ బట్టఁగర॥పాలుర నేలుఫలంబు నుత్తమం
బగుమఖముం బొనర్చుఫల । మబ్బ సుఖించుఫలంబు సబ్బెడిన్. 192

అ. ఒకట నిన్నిఫలము । లొనగూడు నని నిశ్చ,యించి సంశయంబు । డించి ముదల
యొసఁగు మేము వాని । నుక్కడఁగించి వ,త్తుము శుభమ్ము దెత్తు । మమల కీర్తి.

చ. అని విజయుండు వల్కు-సమ॥యంబున వెండియు వాసుదేవుఁ డి
ట్లనియె సనేందశ్చంద్ర భర॥తాన్వయజాతుల కిట్లు వోలు నీ
యనుజులు చెప్పినట్లులు స॥యంబున మే మరివేము సాచ్చి నే
ర్పున వధియించి వత్తు మటఁ । బోరున రంధ్ర మెఱింగి పొంగుచున్. 194

ఆ. తనకు నెదురు లేమిఁ । దగనిగర్వంబున, నెగిరిపడుచుఁ దన్ను । నెదిరి నెఱుఁగ
కాతఁ డిపుడు మత్తుఁ॥డై యుండెఁ గాన న,య్యుధము మొత్తి కూల్చు॥నదను నిదియ.

క. కూలుతు మది కాదేనిం, గూలి జరామరణరహిత॥గుణసహితం బై
పోలినవేలుపులొంకిన్, శ్రీ లంది సుఖంతు మింకఁ । జెప్పఁగ నేలా. 196

వ. అని కృతనిశ్చయుం డై సలికిన వాసుదేవుం జూచి ధర్మరా జి ట్లనియె. 197

ఉ. దానవఘస్మరా విన॥దం బరమాద్భుత మావహిల్లె దా
వాసల మంటిసన్ శలభ । మ ట్లిల నెట్టిఁడు నిన్నుఁ దాఁకిసన్
మా నటి పోవు నిట్టియెడ । మాగధు మేటిగఁ జెప్పుచుంటి వా
మానిని బాహుపిక్రిమ మ॥మానుషమా వచియింపు మంతియున్. 198

వ. అని యడిగిన కృష్ణుం డాజరాసంధునివృత్తాంతంబు వినుమని యి ట్లనియె. 199

జరాసంధునిజన్మప్రకారాదికము.

చ. కలఁడు బృహద్రథుం డను నో॥కము పరాక్రమసాహసన్నిధా
ఖిలసరనాథుఁ డాతఁడు మొ॥గి స్మగధాధిపుఁ డై సమస్తభూ
తల మినుఁడో యనం దటిసి । తా వెలుఁగొందుచుఁ గాశిరాజకి
న్యల మృదులాంగులం గవల । నాదటఁ బెండిలియాడి వేడుకన్. 200

క. అయ్యిరువురందు నెయ్యం, బెయ్యెడలఁ సమత నొంద ♦ నిచ్చాగతులఁ
సయ్యాటములం దేలుచు, నొయ్యనఁ బ్రాయంబు వచ్చె ♦ నొకవేల్మిడిఁగఁ. 201

క. పుత్రులఁ బడయం జాల క,పుత్రకులకు గతులు లేమిఁ ♦ బోలించి యతం
డాత్రిము నొందుచుఁ గ్రతువుల్, ధాత్రీసురపూజ లపుడు ♦ పగ నొసరించెఁ. 202

వ. అ ట్లొసరించియు సలబ్ధమనోరథుం డగునాబృహద్రథుండు కుమారుని నిశేద్వించి
పెట్టి ద్వితయసహితుం డయి యొక్కనాఁడు. 203

చ.*అమరసతుల్యవై భవ మ ♦ దంతయు మంత్రులయందుఁ బెట్టి తా
నమలతపోవనంబుఁ జని ♦ యం దొకబాలరసాలసాలమూ
లముకడ నున్నగౌతమకు♦లప్రవరుఁ మునిఁ గాంక్షివత్సలుఁ
వినులనిఁ జండకౌశికుని ♦ వేడ్కఁ బెయిం గని భక్తి మ్రొక్కుచున్. 204

క.†వరివస్యల భజియించినఁ, బరితుష్టుం డగుచు సతఁడు ♦ సలికె నరేంద్రా
వరియింపు మిష్ట మెయ్యది, వరి మొనఁగొద ననిన మగిధ♦పతి ప్రణతుం డై. 205

చ.† కుమువఁగఁ గట్ట గల్గినను ♦ గొల్లగ సొమ్ములు దాల్చి పాల్చిసిఁ
మడతులపిండు గొల్చి కడు ♦ మన్ననఁ జేయుచు నంటి యుండినఁ
గడఁ గొన విద్దెలం జదివి ♦ క్రాలెడువా రయినం దలంపఁగాఁ
గొమకులులేనిమానినుల♦కుం గుమ రింతియుఁ గాదు నెమ్మదిఁ. 206

మ. పృథివీరాజ్యసుఖంబుల న్విడి తపో♦వృత్తిం బ్రవర్తింప నీ
పృథులశ్రోణులతోడ వచ్చితి నిటఁ ♦ బె క్కేల తండ్రీ సుత
ప్రథితానందము గామి నిట్లయిన నే♦భాగ్యంబు లభ్దించుటల్
వృథ గాదే వరి మన్య మేటికి దయ ♦ న్వీక్షించి రక్షింపవే. 207

తే. ఆనిన విని వాఁడాహృదయాగ్ని ♦ మరసి మాని, స్వాసనిశ్చలచిత్తుఁ డై ♦ తిరువు నీడఁ
గూరుచుండిన యంత నా♦కుమునుండి, పం పొకఁడు రాలె మునియంక♦భాగమందు.

వ. అతం డాచూతఫలాబు పుచ్చుకొని యభిమంత్రించి రాజున కిచ్చి యిట్లనియె. 209

చ. ఫలములు లేనికాలమునఁ ♦ బండు సమీరిమఁ గీర మంటకే
యిలఁ బడఁ జెట్టునుండి యిది ♦ యెన్న సుతోదయకారణంబు సా
మ్మిలరి కృతార్థుఁ డైతి వన ♦ నాతఁడు నాతనికాన్లు నోదల
నిలిపి సతీయుతంబుగఁ జ♦నె న్మృప మందుచు రాజధానికిఁ. 210

---

* చని = పొంది. ‡ వరిసస్య = సేన.
† కడ = అంతము.

వ. ఇట్లు చని తనయిరువురుభార్యలకు నప్పంము నిచ్చుటయు వారు దాని రెండుసమభా
గంబులుగా విభజించి భుజించి రాఫలప్రాశేసంబుసం జేసి వారికి గర్భం బై సమయ
కాలంబున. 211

క. ఒకక న్నొకకా లొకచే, యొకచెవి యొకచె క్కొకకురు ♦ వొకచ న్నొకమూఁ
పొకప్రక్క గలుగ మానిసి,శేకలము లుదయించె రెండు ♦ సాఁబాలు పడ్డ. 212

చ. బ్రబికిసయట్లు లై మెదల ♦ వ్రయ్యలు గన్గొని దుఃఖితాత్మ లై
సుదతులు సిగ్గుపెంపుసను ♦ జూప తెఱుంగక యుండ వాని స
ప్పవముసఁ బాప దాదులసుఁ ♦ బల్కుఁము వారును బ్రోలిచెంగట్ట
జదుకముసందు న్గైచి నొక ♦చక్కిన చిక్కనిచిమ్మచీఁకటిన్. 213

జర యనురాక్షసి సంధించినవిధము.

తే. ఆసమయమందు జర యను♦ఘసుర యొకత, మాంసఖండప్రతీకాశ ♦మనుజశేకల
ములను గన్గొని భుజియించు♦బుద్ధి వానిఁ, గదిసి గ్రహియించె మిక్కిలి ♦కౌతుకముఁ.

వ. వాని నొండొక్కవోటికి మోచికొని పోవ నెంచి వహససాకార్యార్థ మారెండుఖండం
బులును విధిబలప్రేరణంబుసం గూర్చి పట్టి సట్టిసంయోగవిధానంబున. 215

ఉ.* వ్రయ్యలు రెండు నొక్కఁడుగ ♦ వంటుస నంటి కుమారమూర్తి యై
చయ్యస దిగ్గజం బద్రువ ♦ సాగెకు ఘోరము గాఁగ నేడ్చె న
వ్వయ్యలి వాలకించి నృపు ♦ డంతిపురప్రజఁ గూడి తోత్రుమై
నయ్యెడ కేగె రిక్కసయు ♦ నాతని మోయఁగ లేక నివ్వెఱ్ఱి. 216

ఉ. ధీరుఁడు వజ్రనాగమయ♦దేహుఁడు బాలుఁడు చంపి వీనినిం
భారణ సేయు రా దిచటఁ ♦ బాడిగ నుండెడికాస సంచు మే
లాగసి మర్త్యరూపధర ♦ మై వరుణార్కుని మేఘలేఖ నా
వారక వాని మోచికొని ♦ వచ్చి సరేంద్రుస కిచ్చి యిట్లనుఁ. 217

క. సరవర వీఁడు భవత్సుతు, లిరువురకును బుట్టి చాదు ♦ లిట విడిచి చనం
బరికించినినాచేత్రం, బరిరక్షితుఁ డయ్యెఁ గొనుము ♦ వరసుతు నితనిఁ. 218

ఉ. నా విని నేలఁజేఁతు తన♦నారులతోఁ గమసంతసించుచుఁ
వావిరి నజ్జరం దడవేసి ♦ ప్రస్తుత సేయుచు నిట్లు వల్కె నో
పావనగాత్రి నీ వెవ ర♦పారకృపారస మొప్పఁ బుత్రునిం
బ్రోవఁగ నై యెసంగితివి ♦ పోల్పఁగ దేవతవో వచింపుమా. 219

వ. అని ప్రార్థించినం బ్రసన్నవదన యై చె యిట్లనియె. 220

* పెంటు — ఆసుకూల్యము.

సీ. నరనాథ వినుజరా♦నామరాక్షసిని నే, గామరూపిణి నయి ♦ క్రాలుచుండుఁ
బూజింపఁబడుచు నీ♦పురమునం దెప్పుడు, నొప్పగా నివసించి ♦ యుండుదానఁ
బ్రతిగృహంబున బ్రహ్మ♦రక్షస్సులను ద్రోలి, గృహదేవత యనంగఁ ♦ గీర్తి వడసి
కొమకులతో♦ నన్ను ♦ గోడపై వ్రాసిన, వారికి నభివృద్ధి ♦ వడి నొనర్తు

తే. నేను నీయింటిగోడపై ♦ నిలిచి భూప,దీపనై వేద్యములఁ బూజఁ ♦ బ్రీతి నొంది
యున్నదానను నీకు మే♦ లెన్నుదానఁ, గాన నీసుతుఁ జేసి యీఁ ♦ గలిగె నేఁడు. 221

క. నీసుతశోకలంబులు నా,చే సంధింపంగఁబడుచు ♦ శిశు వై తగె నా
చేసినది హేతుమాత్రము, నీసముదయభాగ్య మిట్లు ♦ నెగడుం జూవే. 222

తే. మేరుగిరి నొక్కతూరున ♦ మ్రింగఁ గలుగు,నాకు నీనిను వసి నెంతి ♦ నీకు మెచ్చి
యిచ్చితిని వీఁడు జగమునఁ♦ బెచ్చుపెరుగు,ననిపలుకుచు జరయవృద్ధ♦యయ్యెనచట. 223

వ. బృహద్రథుండును గొమకు నెత్తుకొని వచ్చి గృహంబున జారకునకుం జేయఁ గలకృ
త్యంబు లన్నియుం జేసి జరచే సంధింపం బడియెఁ గావున జరాసంధుం డని నామ
కరణంబు వ్రాసి తచ్ఛదేశంబున నాజరాదేవతకు మహోత్సవంబు సేయుచుండున
ట్లాజ్ఞాపించి సుఖంబుండె సంత నక్కమారుండును. 224

క. మాతాపితృపోషణసం,పాదనమున హితహితాశ♦పగిదిం జగద
ప్రీతికరుం డై భీకరుఁ, డై తనరెఁ నాఁడునాఁట ♦ నతిబలుఁ డగుచున్. 225

గిరివ్రజంబునకుఁ జండకౌశికుండు వచ్చుట.

వ. అంతఁ గొంతకాలంబున కొక్కనాఁడు చండకౌశికుండు గిరివ్రజంబునకు వచ్చిన
న్నెచ్చి బృహద్రథుండు పుత్రమిత్రకళత్రామాత్యాదులతో నతని నెదుర్కొని
తోడితెచ్చి యర్ఘ్యపాద్యాదివిధుల నర్చించి మించినవేడ్క నినసర్వస్వంబుతోఁ
గొమకు నివేదించుటయు నతం డంతరంగంబున నెంతయు సంతసించుచు నతని
కి ట్లనియె. 226

క. నరవర తెలిసితి నంతయు, వరదివ్యజ్ఞానమహిమ♦వలనఁ గుమారో
త్తరుఁ డితఁ డెట్టిం డై యె, క్కరణిం దేజమున మించుఁ ♦ గలఁడో వినుమా.

సీ. వరసంభవుం డగు♦వాఁ డిక్కమారుండు, సార్వభౌముఁ డయి ♦ సారు మీఱు
వీనివిక్రమమున ♦ వివశభూపతు లెల్లఁ, గన నగ్ని మిడుతలె♦గతి నశింతు
రిల వీఁడు ఘనులలో ♦ నెల్ల వెలుంగుల, వెలుఁగులయెకిమీని♦వలె వెలుంగు
దివ్యాస్త్రములు వీని♦దెస నదీరయములు, గిరిరాజమునబలెఁ ♦ గెరలి పోవు

తే. నదిజలంబు లపాన్నిధి ♦ నెదిగినట్లు
వీనివశవర్తు లై నృప♦వీరు లెల్లఁ

బడుము రంతకాంతకుఁ డుమానరుఁడు మెచ్చి
ఘనుఁ డయినవీని కొకట సాహాత్కరించు. 228

వ. అని చెప్పి చండకౌశికుం డరిగిన బృహద్రథుండును గొండొకకాలంబున సంబంధి బంధుజనసమక్షంబున నతిదిక్షుం డగునాజరాసంధునకు సామ్రాజ్యపట్టాభిషేకంబు చేసి పత్నీద్వయసహితుం డై తపోవనంబున కరిగె నంత వాఁడును.

ఆ. శివునిఁగూర్చి తపము । చేసి యుగ్రంబుగా, వానివలన వరము । నడసి యెందు
మాఱు లేనిపగిది । మత్తిల్లి మెలఁగుచు, జగతి నెల్ల గెలిచి । జయము గాంచె.

ఉ. చెల్లఁగ శాసనం బఖిల।సీమలభూముల రాజ్య మేలుచున్
బ్రిల్లము లై సమస్తజన।బాధకుఁ డై పరశస్త్రసంహతిన్
దెల్లనిహాసునిన్ డిభకు।నిన్ దనమంత్రులుగా గ్రహించి నే
నల్లునిఁ గంసునిం దునిమి।నందున నన్ బగవట్టి నెట్టనన్. 231

పంచచామరము. గిరివ్రజంబు నందు నుండి । కిందు మీఁదుఁ గాన కా
దురాత్ముఁ డొక్కనాఁడు తుర్గిల్లి । దోర్బలంబునం గదన్
గరంబు త్రిప్పి నూఱుయోజ।నంబులండు నున్నమా
పురంబుమీఁద వైచె నద్ది । భోరనం బడెం గడన్, 232

ఉ. గట్టిపరాక్రమంబు గల।కట్టిడి యయ్యను వాఁడు తేజపుం
గుట్టలుమోని హంసడిభ।కుల్ గడతేఱినసేఁజేసి యి
ప్పట్టున వెక్కదోయి తెగు।పక్షి యెఅంగున నుండె నిట్టిచో
గిట్టఁగఁ జాలి నీతిఁ బరి।కింపుచు నుండి రుచేఱు మాప్రజల్. 233

మ. అలబార్హద్రథు నస్త్రయుద్ధమున డా।యఁజాల రెవ్వారు ముఁ
జెలిమిన్ శంకరుఁ డవ్వరంబు కరుణం।చె న్వాని కల్లెన దో
ర్బలదర్పంబున భీము ఘోర్చు ద్రుటిమా।త్రన్ మల్లయుద్ధంబునన్
బలభిన్నుండనురక్తిఁ బాలము । న్నానీతియుం దోడ్పడన్. 234

చ. ముగురము మాత్రి మేగి బల।ముం దలపోయక ముట్టడించి య
మ్మగధపతి న్వధింతు మొక।మానిసి కొక్కొండ చాలుఁ గాసఁ బో
నొగి నగు భీముతోఁ బతని । కోపు నితం డెడ నమ్మఁదేని నా
దగునుడిఁ దేఱి నావశము।నం దెడు మిల్లడ గాఁగఁ దమ్ములన్. 235

వ. అని కృతనిశ్చయుం డయి పలికినపలుకు లాలకించి మఱలుకచున్నతమ్ములం జూచి ధర్మతనయుండు సామసమన్వితంబు విడిచి భగవంతుం డగువాసుదేవునిదిక్కు మొగిం బై వినయంబు దోఁప నిట్లనియె. 236

చ.*అతులితబాహువిక్రమవిహారజితాహితలోక మేము నీ
శ్రితులము నీవు మాప్రభువ రేణ్యుఁడ వెన్నఁగ నీప్రసాద మే
యతగున కైన వానికి జయం బగు మాగధుఁ డీల్గె నింక మో
క్షితులు మహీక్షితుల్ క్రతువు చేసి కృతార్థుఁడ నైతి నే నిలన్. 237

మ. నరనారాయణు లిట్లు కృష్ణ లగుచున్ సల్వొంద మీప్రాపునన్
మరుదంశప్రభవుండు మాగధునితో మార్కొంటకు న్వీఁగ డిం
పిరవొందున్ నిజమైనఁ గార్యము ఘనం బీ వప్రమత్తుండ వై
దురమందున్ జలముల్ బలంబు గలుగం డోలై ప్రవర్తింపుమా. 238

వ. అని వినయంబు దోఁపఁ బలికి రాజసూయంబు సేయం గృతనిశ్చయుం డై జరా
సంధ సంహారంబునకు శ్రీకృష్ణునితో భీమార్జునులం బంచుట కంగీకరించి మతీయు
ని ట్లనియె. 239

క. మిముఁ బాసి యేను మెయిఁ బ్రాణములం దాల్పంగ నోప నలినాక్ష జయం
బమరం గయికొని సంతో,షమున నిటం బొదలునట్ల చనుదే వలయున్. 240

క. భగవంతుఁడు శ్రీకృష్ణుఁడు, దగిలి నిరంతరము మమ్ము దయఁ గను చుండన్
దగుమాకు నెందు విజయం, బగుటకు నందియపడంగ నవసర మగునే 241

వ. అని పలికి మీకుఁ గార్యసిద్ధి యగుం బోయిరం డని యంపిపుచ్చె నని చెప్పిన విని
నై మిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు సెప్ప మని సూతు నడుగుటయును. 242

ఆశ్వాసాంతము.

మ. భువనశ్రోణిసభోచలానిలములన్ భూతంబులం జేసి యీ
భువనంబు ల్పమనాలుగు న్నలిసి సంపూర్ణప్రభావంబునన్
సవిమర్శంబుగ నేలుచుట్టిదొగ సాక్షీవ సర్వజ్ఞ నే
నవినీతుండ నవజ్ఞ సైఁపఁ గదె నీ స్మరించి సేవించెదన్. 243

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీ కృష్ణభారతంబునందు
సభాపర్వంబునఁ బంచమాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

* అతనుఁడు = దుర్బలుఁడు.

శ్రీ

శ్రీబాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

సభాపర్వము—ద్వితీయాశ్వాసము.

జరాసంధవధపర్వము.



శ్రీకృష్ణవినుత నతభ
క్తాకలనై కాత్తచిత్త ♦ హరిహారముఖదే
వాకార హంస కరుణా
లోకావితలోకవార ♦ లోకాధారా. 1

శ్రీకృష్ణభీమపార్థులు జరాసంధుఁ జంపఁ బోవుట.

వ. అక్కధకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు ధర్మజుం డంపివుచ్చిన శ్రీకృష్ణ భీమార్జునులు బ్రాహ్మణారాధనంబు గావించి కృతస్వస్త్యయను లై గిరివ్రజపురంబు సకుం బయనం బయి రంత. 2

తే. పయన మేగెడువా రైయ పాండవేయు
లను గనుంగొని ధర్మనం♦దనుఁడు వారి
ముఖవికాసము పోలించి ♦ ముదము నొంది
మాగధుం డీల్గెఁ గా యని ♦ మదిఁ దలంచె. 3

వ. అట్లు పయనం బై వారు ధర్మనందనునియాశీర్వచనంబు నొంది వీడ్కొని కురు భూము లతిక్రమించి కురుజాంగలంబునం బద్మసరోవరంబు గడచి కాలకూటశోణ గండకీసదానీరంబు లనునేఱులు దాటి సరయూనదిమీఁదుగాఁ బూర్వకోసలమిథిలా దేశంబులం దిరిగి మాలాచర్మణ్వతీగంగాదినదుల నుత్తరించి పూర్వాభిముఖు లై కుశచీరచ్ఛదు లై మగధదేశంబు సొచ్చి గోధనాకీర్ణంబును సంబుమంతంబును శుభద్రుమంబు నగుగోరథపర్వతం బధిరోహించి. 4

చ. కనిరి గిరివ్రజంబు సుమ♦కాండసమంచితకామినీజన
ప్రణుతనిరంతరప్రథిత♦బంధురలోధ్రవనావృతంబు కాం
చనశిఖరాగ్రిభాగరుచి♦చర్చితరాజగృహాంచితంబు సం
జనితమృదంగవాద్యపరి♦శబ్దితదిగ్వలయంబు వా ఁటల్. 5

వ. ఇట్లు కని దాని యుచ్చస్థితి కచ్చెరుపడుచున్న భీమార్జునుల కచ్యుతుం డి ట్లనియె.

సీ. *ఇది గిరివ్రజపుర ♦ మియ్యేనుగిరు లిటం, బెట్టనిలోట లై ♦ పేరు దెచ్చె
నిట గౌతమర్షి తో♦ల్లిట శృంగాద్రియందుఁ గాం,క్షీవాములం గని ♦ చెన్నుమీఱె
నంగవంగాదిరా♦జాస్వయంభ్వులు గౌ,తమునాశ్రమంబునఁ ♦ దనరిరి మును
తత్సమీపమున లో♦ధ్రవనాళి స్వస్తిక,మణినాగముఖ్యులు♦మహిమఁ గనిరి

తే. ఋషులసదనుగ్రహమున గి♦రివ్రజము,మాగధులు చాల ప్రబలు లై ♦మహితలమున
నేరి కవిజేయు లై పేర్మి ♦ నెనఁగుచుండి, రాజరాసంధుఁ డందఱి ♦ కధికుఁ డయ్యె. 7

క. మగము దురాధర్షము పుర, మని తలఁకక సూచి వాని ♦ నరసి నయమునన్
వినయంబు సూపి దర్పం,బునఁ దునిమి జగత్ప్రసిద్ధిఁ ♦ బొందఁగ వలయున్. 8

వ. అని చెప్పఁగొనుచు నయ్యన్నదమ్ములు చాతుర్వర్ణ్యసమాకులంబును మహోత్సవసమాగతజనాకీర్ణంబు నగుగిరివ్రజపురద్వారంబునుండి బాహ్యప్రభపూజ్యమానం బగు చైత్యకాంతరంబునకుం జని. 9

ఉ. కాదన కెల్లలోకములఁ ♦ గాతియవెట్టుచుఁ గ్రొవ్వి యున్నమాం
సాదవృషంబుఁ గూలిచి బృ♦హద్రథుఁ డార్దృఢచర్మనిర్మితిన్
భేదము గానిభేరు లట ♦ నిల్పెను ము న్నవి వింతవారు రా
మోదక మ్రోఁగు వానిఁ గని ♦ మూవురు మూఁటిని వ్రచ్చి రెచ్చుగన్. 10

కృష్ణభీమార్జునులు గిరివ్రజంబు సొచ్చుట.

సీ. వారు బాహాబల♦ప్రస్థితు లై చైత్య,కుంజరశృంగంబును ♦ గూలఁ ద్రోచి
యాద్వారమున లోని ♦ కరిగి తత్పాలురఁ, బలుకుల బెదరించి ♦ పాఱఁ దోలి
నడివీథి నడచుచు ♦ నొడిసి మాలాకారు,వలన మాల్యంబులు ♦ వడసి తాల్చి
వరచందనాగురు♦పరిలిప్తకాయు లై, త్రోతాళ్ళలకుఁ బోలి ♦ తేజరిల్లి

తే. గోమ్మున కేగుసింగంపుఁ ♦ గొదమలట్లు, కొలని కరుదెంచునేనుంగు♦గున్నలట్లు
కనఁ దలిర్చి జరాసంధుఁ ♦ గనఁగఁ గోరి, వాఁడు నివసించునిలుదారి ♦ నట్టి చనిరి. 11

క. ద్విరదప్రఖ్యుల వృషభే,శ్వరసుస్కంధుల విశాల♦సాలోన్నతులన్
బురుషుల వ్యూఢోరస్కుల, వరభుజులన్ గనిరి వారిఁ ♦ బ్రజ లబ్రమునన్. 12

తే. స్నాతకవ్రతులును బౌసు♦శస్త్రుబు నధికులును సింహసంహననులు ♦ లలితగమను
లై నవారలఁ గని వారి♦లోన వారు, పౌరు లెవ్వఁడో వీరని ♦ పలికి రొనిరి. 13

క. భయదములు దుర్నిమిత్తము, లయుతము లట మున్న తోఁప ♦ నాశాంతికి నై
నియమస్థుఁడును దీక్షితుఁ, డయి మాగధుఁ డుపవసించె ♦ నాసమయమునన్. 14

---

* ఏనుగిరులు = వైహారము వృషభము వరాహము ఋషిగిరి చైత్యకము ననునవి.

చ. అటు చని వారుమూవురు జనావళిఁ గూడినమూఁడుకక్ష్యలఁ
దటుకున దాఁటి మాగధుని♦దండ గతవ్యథు లై మెలఁగుచుఁ
గుటిలత లేనిదృష్టిఁ గనుఁ♦గొంచు నతండును లేచి వారి క
స్పటి కగునట్లు నర్చ లిడు♦వాఁ డయి స్వాగత మాఁడె వేడుకన్. 15

క. దానికిఁ బార్థుఁడు భీముఁడు, మానముఁ గొని యుండ హరి స♦మంజసబుద్ధిన్
దా ననియె పీరు నియమము, నూనిరి నడుఁ రేయిదాఁక ♦ నెల్లరు పలుకన్. 16

వ. అనిన వల్లె యని జరాసంధుండు బ్రాహ్మణవేషధారు లగువారి నల్లన యజ్ఞాగా
రంబున నుండఁ బుచ్చి తా నంతఃపురంబునకుం జనియె నంత నిశీథం బగుటయు. 17

తే. నడికిరే యైన స్నాతకుల్ ♦ పుడమివేల్పు
లేగుదెంచుట విని వారి ♦ కెదురు పోయి
తోడుకొని వచ్చి పూజించు♦దొడ్డవ్రతము
గలజరాసంధుఁ డప్పుడు ♦ కలవరపడి 18

వ. వా రున్న చోటికిం జని సేవించియు వారియపూర్వవేషంబులం గని విస్మితుం
డై యున్నంతఁ దారు మువ్వురును స్వస్తి వలికి కుశలం బడిగిన నతండు వారి
కి ట్లనియె. 19

ఉ. స్నాతకుఁ డైనవిప్రునకుఁ ♦ జందనచర్చయుఁ బుష్పదామముల్
భూతలమందుఁ జెల్ల వనఁ ♦ బోలునె మీకు విరాగివస్త్రముల్
జాతిని గప్పఁ బూనుటలు ♦ శస్త్రకిణాంకితబాహుదండముల్
చేతము విశ్వసించునటు ♦ చేయఁగ వె మీ రెవరయ్య చెప్పుఁడీ. 20

మ. వినియుంటి న్మతి చ్ఛైత్యకాదితటముల్ ♦ భేదించి నిస్సాణముల్
తునియల్ సేసి పథంబు గానిపథమం♦దు న్వచ్చి నిర్భీకు లై
నను నర్థించియు సర్వథా గొనక మా♦నం బంచు భాషింతు రే
పనికల్మిం జనుదెంచిరో యిటకు మీ♦ప్రారంభముం దెల్పుఁడీ. 21

వ. అనిన జనార్దనుం డి ట్లనియె. 22

మ. స్తుతవర్ణత్రితయంబునందు వెలుఁగొం♦దున్ స్నాతకిం బేము నా
వ్రతముం గొన్న ద్విజాప్రభూతులము పో♦ల్పం దద్వ్రతానంబునన్
గతిభేదంబులు పెక్కు లిట్టిసగలం♦కారాదులుం దద్వ్రతే
షతటస్థంబులె కాని కావు విధిదు♦ష్టంబుల్ సికృష్టంబులున్. 23

క. వ్రతి యైనద్విజాతికి నం,చితవీర్యము భుజము నంద ♦ చెన్నలరారున్
సతతము నీ కావిధి గన, మతి యైనం దెలియు మిపుడ ♦ మాకడ నుండన్. 24

శా. ఆద్వారంబున రాక చెల్లదని మా ♦ కాగంబుగా నాడి తీ
వద్వారంబున శత్రునిల్లు మఱి సు♦ద్వారంబుగా నిమ్రొక్కునిల్
విద్వాంసుండు వొరంగ ధర్మ మనుట్ల ♦ విద్వేషి వీ విందు మా
కద్వంద్వం బగుకార్య మొండు కలిమిన్ ♦ హర్షింప మీ రయ్యర్చకుల్. 25

వ. అని పలికిన జరాసంధుండు నివ్వెఱఁబడి. 26

ఉ. *అక్కట మీకు నేను గల ♦ నైన విరోధ మెదం దలంప మీ
మక్కువ మాను మేము నే నెఱుఁగ ♦ మున్నొకనాఁటికి నెట్లు చాయనో
చక్కనిరాజధర్మమున ♦ సాగెడువాఁడ ననాగసుండ మీ
రిక్కరణి స్వచించుటకు ♦ హేతువు లేదిది మీప్రభావమే. 27

వ. అనుటయు శ్రీకృష్ణుండు. 28

శ్రీకృష్ణుండు జరాసంధునకుఁ దన మ్మెఱిఁగించుట.

మ. కులకార్యంబు కులోద్వహుం డొకమహా♦క్షోణీశ్వరుం మానె నా
బలభిత్తుల్యునిసన్ని యోగమున సీ♦పాల స్వీజ్యంభింప మే
మెలమి స్వచ్ఛితి మీ వనాగసుఁడవే ♦ నీ మే లయ్య భూపాలుర
బలిమిం బట్టితి బండె బెట్టితి నధిం♦పం గట్టి తేమందుఁ బో. 29

క. రా జై సవాఁడు రాజుల, నాజి వధించెడును విజయ ♦ మందెడుఁ గాకే
యోజం బనువులుగాఁ గొని, తేజమునకు రుద్రబలులఁ ♦ బ్రేరింపం జనునే. 30

ఆ. వృజిన మునకు కష్ట♦హృదయు లై సాధుస,జ్జనుల కెగ్గు సేయ ♦ సాహసించి
హింస సేయుకుజను ♦ లెల్లలోకములకు, సహితు లంతకన్న ♦ సహిత మున్నె. 31

ఉ. నీకుబలె్ల సవర్ణుల గ♦ణింపక భూతబలిం బొనర్చుము
న్లోనుని గ్రిందు నీ వయిన ♦ లోకములం దెటనేని విందుమే
మా కిది నైరహేతు వను♦మాట ధ్రువంబు బలాఢ్య లుత్తమ
శ్లోకులు ధర్మచారు లిలు ♦ చూచి సహింతురే పాపకృత్యముల్. 32

క. ఎపు డెపు డేయేకర్మము, లపగతధర్మముగఁ జేయ ♦ నగు నెన్నఁడు వాఁ
డపు డపు డాయాకర్మము,లపరిష్కృతఫలము లందు ♦ లక్ష్యంబు నిలన్. 33

సీ. అర్థానుసారుల ♦ మగుమేము ధ్మరి,ఱకు వచ్చితిమి నిన్నుఁ ♦ జంపి నిటకు
జగతి నాపురు డైన♦క్షత్రియుం డెవఁడు లే,డనుకొనుసిగర్వ ♦ మడఁగు నిపుడు
రణయజ్ఞదీక్షితుల్ ♦ రణరంగమున నైరి, సణఁచి స్వర్గిసుఖంబు ♦ లందఁ గలరు
పురుహూతుఁ డిట్లని ♦ సుర లెరులం దున్మి, ముల్లోకముల నేల ♦ ముఖ్యుఁ డయ్యె

* అనాగసుఁడు = అనపరాధుఁడు.

తే. మానగర్వంబుసఁ గహాఁమాత్యపుత్ర
బలుఁడ నై పోకు మంతకఁనిలయముసకు
మును బృహద్రథముఖులు మీఁపూర్వు లెల్ల
నితరులం దూఱి చెఱట లో ఁ నెఱిఁగికొనుము. 34

ఉ. ఓపిక నెవ్వ రే మనిన ఁ నో యన కుండెడునట్టినిక్కపుం
బాప లటంచు మ మ్మెడఁద ఁ భానన సేయుచు నుండు వేమెకో
దాఁపఁగ నేల నే హరి నిఁతండు నితంపును బొండునందనుల్
నీపని పట్ట వచ్చితిమి ఁ నిక్కము చెప్పితి విశ్వసింపుమీ. 35

చ. పొలియకు నానుడు ల్వినుము ఁ బోటరు లీముగు రెల్లరాజులఁ
బాలుపుగ వేఁడుచు న్వీడిచి ఁ పుచ్చుము నీకిది బుద్ధి కాదయ్యే
జలము బలంబును న్మెఱయ ఁ సంగరముం బొనరింప లెమ్ము వే
వలసలు దీసి సంయమనిఁవాకిలిఁ గాయఁగఁ బొమ్ము సమ్మతిఁ. 36

చ. అనవుడుఁ దోఁకఁ ద్రొక్కి నమఁహాభుజశేంద్రమునోజ రోఁజుచుఁ
గనలి బృహద్రథాత్మజుఁడు ఁ కన్నుల నిప్పులు రాల నాతనిఁ
గనుఁగొని పల్కు- నీపలుకుఁనఁ విదితం బగు నంతయుఁ జనా
ర్దన భుజవిక్రమంబు గలఁరాజు లరాతులఁ బట్టఁ బోలదే. 37

ఉ. క్షత్రియుఁ డైనవాఁడు తనఁశౌర్యము ధైర్యము వీర్య మేర్పడఁ
శాత్రవులం జయించు టది ఁ సన్మతధర్మము కాన నెల్లసు
క్షత్రియులం గ్రసించి విలఁసద్వ్రతము న్నెఱవేర్చుచుంటి నీ
మాత్రపుమీకు నే జడిసి ఁ మాయురె వీడుదునే నరేంద్రులఁ. 38

ఆ. తగరు కొండఁ దాఁక ఁ దఱిసిన ట్లో విష్ణుకములఁ బోవువీరిఁ ఁ గలసి మెలసి
వెడఁగ వగుచు నన్ను ఁ బెదరింప వచ్చితే, నిన్ను నీబలంబు ఁ నే నెఱుఁగనె. 39

మ. మును నీవారును నీవు నాకడిమికిఁ ఁ ముయ్యేమమూ గ్లోడి జీ
వనముం దక్కఁగఁ గొంచుఁ బాఱుట లెదం ఁ భావింపుమో యట్టిసీ
వ ననుం బిల్లను గ్రుడ్డనోలె బెదరిం ఁపం జూచి తౌ కాక మీ
ఘనతేజం బెది చూపు డిప్డె మిము నాఁఖడ్గంబుపా ల్సేసెదఁ. 40

తే. నేసలం గూడి నేనతో ఁ నేసఁ గాని, మొనసి యిద్దఱితోఁ గాని ఁ ముగురతోడఁ
గాని వడి నొక్కొకనితోడఁ ఁ గాని పూని, కలసఁ బోరి జయింప నేఁ ఁ గడఁగినాఁడ.

వ. ఇంక మీ కిష్టం బెద్ది చెప్పుఁ డని గర్వించి పలికిన విని మందహాససుందరవదనార
విందుం డై గోవిందుండు. 42

ఉ. ఇమ్మహి నెందు శౌర్యనిధు ♦ లిద్దఱు ముగ్గురుఁ గూడి యొక్కనిఁ
గ్రుమ్ముట పాడి గా దొకనిఁ ♦ గోరుము మాముగురందు మల్లయు
ద్ధమ్మున నోర్చు ని స్నితఁడు ♦ తప్పదు నావుడు వాఁడు నాకు వీ
ర్యమ్మున నింత కైన నగు♦నట్టిఁడు భీముఁడ తానుఁదెంచుతఁ. 43

వ. అని విజృంభించి మాగధుండు మరుస్పందనునిఁ బో మల్లయుద్ధం బొనర్పఁ నెంచి తన కొమరుకు సహదేవునకు రాజ్యంబుఁ దభిషేకింప నాజ్ఞాపించి పురోహితకృతస్వస్త్య యనుం డై.

44

భీమసేనజరాసంధులమల్లయుద్ధము.

చ. కనకకిరీటముఁ విడిచి ♦ క్రాలునెఱు ల్ముడి వెట్టి మేలిమిం
గనఁ దగువస్త్రము న్వితఱిచి♦కట్టి దళంబుగ మేను రిక్తచం
దనమును రోచనం బలఁది ♦ తాలిచి పూవులదండ లెంతయో
నసలుచు సింహగర్జన మొ♦నర్చె వడిఁ భుజ మప్పళించుచుఁ. 45

ఉ. భీమపరాక్రముం డయిన♦భీమునిఁ బిల్చుచు హుంకరించుచుఁ
భూమితలంబు దద్దఱిల ♦ గొబ్బలునెట్టుచు బిట్టు మెట్టుచుఁ
సామజవైరిఁ జేరుకొను♦సామజమట్టులు చేరి వచ్చినఁ
భీముఁడు వాని కక్కజము ♦ సేర్చెనుమచ్చున హెచ్చి క్రచ్చుఱఁ. 46

వ. కృష్ణకృతస్వస్త్యయనుం డయి ప్రతిముంచి మల్లచఱచి నిలిచె నంత. 47

మ. బలదర్పాతిశయప్రకాశవిలస♦త్ప్రౌఢోత్కటాంగుల్ సము
జ్జ్వలతేజోలలితుల్ వృకోదరజరా♦సంధుల్ ప్రతాపాంధు లై
తొలుతం జేయియుఁ జేయియుం గలపి తో♦డ్తో నొండొరుల్దాఁకి కే
వలబాహాయుధబోధ్యు లై పెనఁగి రా♦ర్వం దిక్కు లొక్కమ్మడిఁ. 48

చ. ఒడలు విదిర్చి మూఁపులు మ♦హోగ్రగతిం దళిపించి బీరి మే
ర్వడ భుజ మప్పళించి తొడ♦పట్టుఁ దట్టి కనుంబు వేరెముల్
నడచి కడంక నొండొరులు ♦ నాగగతి న్వడి మొమ్మ్ర మోమ్మునం
బడఁ దగిలించి మించి పడిఁ♦బాయుము డాయుచుఁ బోరి రిర్వురుఁ. 49

సీ. చిత్రహస్తాదులు ♦ చేసి కక్షాబంధ,మొనరించి యెంతయు ♦ మొనసి మొనసి
విస్ఫులింగంబులు ♦ వెడలుంగ గళిండ,హతి నశేనిభ్రమ ♦ నతికి యతికి
బాహుసాహాదులు ♦ పచరించి పాదాహ,తశిరస్కు లై నగఁ ♦ దగిలి తగిలి
కటికరములు వట్టి ♦ కదలించి పటుముష్టి,తలములఁ బార్శ్వముల్ ♦ తట్టి తట్టి

అ. పొడిచి కొట్టి విసరి ♦ పడ వైచి మర్దించి, మదగజంబుల్లు ♦ పొదలి మెదలి
కదనరంగమందుఁ ♦ గన్నట్టి రాజెట్టి, మల్లు లొక్క– నొకని ♦ మలఁగి కొనుచు. 50

శా. వాయుపోతోద్భవుఁడున్ బృహద్రథజుఁడున్ ♦ ప్రఖ్యాతరోషంబునన్
వ్యాయామాతిదృఢప్రభూతనిభ బా♦హాఘాతపాతంబులన్
గాయాకర్షణసంప్రకర్షణములన్ ♦ గావించుఘోరారవం
బాయుగ్వీస్థలి నిండి భీమ మయి బ్ర♦హ్మాండంబు భేదించెఁ బో. 51

క. రణకర్కశు లగువారిల, రణరంగమునందుఁ బొడము♦నిజ మప్పుమ ధా
రుణి మెల్లఁ గప్పి యుప్పర, మణుమాత్రము దోఁప నీని♦యు ట్లై విరిసెన్. 52

క. వారలఘోరసమీకం, బారయఁగ గిరివ్రజంబు♦నందలివారల్
చేరరి వేలనువే లట, నారులు పురుషులును నాక ♦ నాలుగుజాతుల్. 53

ఉ. దారుణశబ్దపాతమున ♦ ధాత్రిధరంబులు నుగ్గునూచ మై
ధారుణిఁ గూలునో యనువి♦ధంబునఁ జూపఱు తల్లడిల్ల వృ
త్రారియు వృత్రుఁడుం దొడరి♦నప్పుడు ఘోరత లై భయంకరంబుగా
వారలసాంపరాయిక మ♦పారము ఘోరము నయ్యె నయ్యెడన్. 54

శా. హాహా పుట్టఁగ నిట్లు కార్తకిమా♦సారంభముం దొట్టి ని
ర్దాహారంబులు నాక సంతతముగా ♦ నయ్యిద్ధమున్ గ్రుద్ధు లై
బాహాబాహిఁ జతుర్దశాహములు చే♦వం బోరి రానాఁటి రే
మోహక్లాంతుని మాగధుం దెలిపి భీ♦ముం జీరి కృష్ణుం డనున్. 55

చ. అలసె నరాతి వీనిఁ దెగ♦టార్చుట కింతి ప్రయత్న మేల నా
యుధు సనె నిట్టిసే కలఁతు♦లు న్మాను నిచ్చెపువార లట్లె సీ
చలము బలంబు నేర్పడ భు♦జంబులఁ బట్టి హెచ్చంగి వీనిఁ
బెలుచనఁ జంపి మాకు నెల♦మిం గలిగింపు ప్రభంజనాత్మజా. 56

వ. అనిన విని వ్యాసోదరుం డాజరాసంధునిస్థితి నెఱింగి యజితుండ యని తలంచుచుం
గృష్ణుఁ గిట్లనియె. 57

క.*ఆఁకలి డస్సియు నెఱుఁగక, తేఁపువ చెడ కింతయేని ♦ తెరలక బలిమిన్
జేకొని పోరుదు నైనన్, నా కనుకోధింప రాక ♦ నను నరి హరీ. 58

వ. అనిన నతనిం బురికొల్పువాఁ డై కృష్ణుండు వెండియు. 59

---

* ననుము = అలిశోయించు.

భీముండు జరాసంధుం జంపుట.

చ. త్వరపడు మిత్రనిం దునిమి, వైవఁగ నీప్రవిదారణంబునఁ
దిగ మగు నీదుసత్వమును, నీజనకుం డగుగాలినత్వముఁ
బరఁగ నెఱుంగఁ జేయు మనఁ, బావని వానిని బట్టి యెత్తి పై
దిరదిగ నూఁకువారముఁ, ద్రిప్పి ధరం బడఁ గొట్టి బెట్టుగఁ. 60

ఆ. పడిన వానిపృష్ఠభాగంబు మోఁకాళ్లఁ, బాడిచి పాడిచి నలిపి, ముద్దఁ జేసి
విసరి వైచి యార్చెఁ, బృథివీత్రలం బెల్ల, నద్రువ వితిగి పడఁగ, నద్రు లెల్ల. 61

తే. భీమునార్పు జరాసంధభీమపాత, శబ్ద మొక్కఁడుగాఁ గూడి, జగతిఁ బర్వఁ
గొండ గూలెనొకో యని, నుయ్యి వెట్టి, పఱచి రందున్నవారలు, భయముకొలఁది.

వ. అట్లు చంపి వృకోదరుం డామాగధునికళేబరంబు రాజకులద్వారంబుకడం బడనైచి
కృష్ణార్జునసహితుం డై గిరివ్రజపురం బెల్లెడం గలయం గ్రుమ్మరియె నంతఁ బ్రభాతం
బగుటయుఁ గృష్ణుండును. 63

తరువోజ. చెఱసాలలం బడి, చెఱ లందురాజసింహుల విడిపించి, చెలిమియు నించి
వెఱచఱిచినవారి, వెఱపు మో మంచి, వివిధసపర్యల, వేముకం గాంచి
నెఱి మీఱుమాగధు, నిచిరత్నగర్భ, నిర్మిత మగుతేరు, నెమ్మిఁ దే బించి
వఱలుసారథ్యంబు, వడయ లోఁ దలఁప, వచ్చినఁగరుణుని, వడి నిల్పి నొగల. 64

వ. భీమార్జునసమేతుం డై తద్దివ్యరథారోహణంబు చేసి కవలి. 65

క. ముస్నీరథమును దాఁకుఁ, డున్నరభోజనునిఁ గూల్చు, నదిమ్ము చిష్ణుం
డెన్ని యధిక్షించి జయా, భ్యున్నతిఁ దనుకొంటె జగము, లోహో యనఁగ. 66

వ. అట్టిదీని నయ్యింద్రుండు వసు వనుచేదిరాజున కిచ్చె నతనివలనఁ బృహద్రథుండు వడసె
నని తద్దివ్యప్రభావం బగ్గించుచు వడచి పురోపకంఠంబు సమప్రదేశంబు విశ్ర
మించుటయును. 67

చ. పురమునఁ గల్గువాగులును, మోక్షితు లైనమహీక్షితుల్ మహో
త్తరవిభవాభిరాముఁ డగు, దైత్యనిషూదను సర్కరింప న
త్వరితముగ వచ్చి మ్రొక్కు లిడ, వారల నెంతయు నాదరించె నా
హరి కరుణాకటాక్షముల, సంభ్రమపూర్వక బ్రసాదసం జేయుచున్. 68

శా. కాంతాగారవిముక్తు లైనధరణీకాంతుల్ గమాకాంతునిఁ
జారుప్రక్రియలఁ భజింపుచు జరాసంధప్రబంధంబులఁ
బారీణత్వము నొందఁ జేసి మనుఁ గావం జాలి తీపాంపువు
త్తారంభం బది కారణంబుగ మహాత్మా! దేవకీనందనా. 69

వ. అని ప్రశంసించుచున్నసమయంబున. 70

ఉ.*పైగ్గడలుం బ్రధానులుఁ బురం గలయెల్లరు నేగుదేరఁ గా
దిగ్గనఁ జేర వచ్చి సహదేవుఁడు మ్రొక్కిన వానుదేవుఁడున్
బిగ్గఁ గవుంగిలించుకొని ప్రీతి నరాతికి నైన వానిలో
దగ్గనిభీతి వాపి తనదండ వసింపఁగఁ జేసి వాసిమై. 71

లే. అతఁడు తెచ్చినకానుక లంది పార్థసహితుఁ డాకృష్ణభగవానుఁ డహితుఁ డనక
వాని కభయ మొసంగి కృపాళుఁ డగుచు,మగధరాజ్యాభిషేకంబుఁ దగ నొనర్చె. 73

వ. అంత సహదేవాధిష్ఠితం బగురాజమండలిం దిలకించి కృష్ణుండు వెండియు. 73

చ. కురువృషభుండు ధర్మజుఁ డపరిమితతేజుఁడు రాజసూయమున్
వరమతిఁ జేయు మీ కటకు వచ్చి తదధ్వరవైభవాదికం
బరసి చనంగ నౌ ననిన నౌ నని భక్తిపురస్సరంబుగా
నరవరు లిష్టతం బలికిన ట్లని మెచ్చుచు వీనుకొల్పుచున్. 74

క. వీనుకొని బంధమోక్షితు, లాడం గలబంధుమిత్రులం దందఱుఁ దన్నుం
గూడఁగ నింద్రప్రస్థము, వేడుకఁ జనె శౌరి భీమవిజయయుతుం డై. 75

వ. అంత నయ్యింద్రప్రస్థంబున. 76

ఉ. నాగరు లెల్లరున్ శమనసందనుతోఁ నెమ రేగి మూఁగి లో
నాఁగనిసంతసంబున బృహద్రథపుత్రుని లోకశత్రునిన్
వీఁగక చంపె భీముఁ డని వేయివిధంబుల విన్నవించుచున్
జాఁగిలి మ్రొక్కి ప్రస్తుతు లొనర్చిరి భీమునిఁ గృష్ణపార్థులన్. 77

మ.† సరనారాయణ భీమసేను లపుడిందద్రప్రఖ్యు ధర్మాఖ్యు భ
క్తిరతి న్మ్రొక్కిన నాతఁ డందఱఁ బ్రియోక్తిం దేర్చి లాలించుచున్
బరిరంభం బొనరించె నంత హరి దేవా భీముఁ డమ్మాగధుం
బరిమార్చెం గడతేర్చె రాజులచెఱల్ బాహాబలప్రౌఢిమన్. 78

వ. అని మఱియును. 79

ఉ. నమ్మవు నానుమల్ ముసు మనరంబున నెంతకుఁ గాని యిల్లడం
బి మ్మని వేఁడి తోమకొని యేగితిఁ బుణ్యము మంచి దయ్యె నీ
తమ్ములు వీరె వెండియును దైవబలం బది యుంటఁజేసి సౌ
ఖ్యమ్మున వచ్చి రిచ్చటికిఁ గాంచుము చెక్కు చెమర్పఁ దిర్వుచున్. 80

---

* సహదేవుఁడు = జరాసంధునికొడుకు. † ప్రఖ్యుఁడు = తుల్యుఁడు.

క. నావును ధర్మజుఁడు మహో,భావా నీకృపకు మేము ♦ పాత్రుల మగుటఁ
మావలన నెట్టు లైనఁ, భూవిదితఫలంబు లెల్లఁ ♦ బొసఁగుట కరుదే. 81

వ. అని సంభావించి ధర్మతనయుండు తమ్ములం గూడి జరాసంధబంధవిముక్తు లై తన్నరయ వచ్చినరాజలోకంబు నెల్ల సత్కరించి యంపివుచ్చుటయు వారునుం బ్రహ్మహత్య చేతస్కు లై యుధిష్ఠిరాదులయనుజ్ఞ వడసి తమతమదేశంబులకుం జని రంత వాసుదేవుండును ధామ్యాదుల నామంత్రణంబు చేసి పాండవుల వీడ్కొని గిరివ్రజంబు నుండి తెచ్చినదివ్యరథం బెక్కి మనోవేగంబున ద్వారవతీపురంబునకు నిర్గమించె నంత సంతోషంబునఁ బ్రజాపాలసతత్పరుండును సంవర్ధితయశుండు నై యుష్మధర్మరాజుం జూచి తమ్ము లిట్లనిరి. 82

దిగ్విజయపర్వము. 5వ

మ. మన కస్త్రంబులు శస్త్రములో బల మసా♦మాన్యప్రభావంబునఁ
ఘనతేజంబును గల్గి యుండె జగ మెం♦తన్న రాజసూయంబు నే
యను రారాజుల నెల్ల గెల్చి కర మొ♦ య్యారంబుగం దేర నీ
యనుజన్ములో తెలియఁ సమర్థు లని ని ♦ న్నర్థించుచున్నా రెదఁ. 83

మ. అనుచుం దిగ్విజయంబు సేయఁ జనువా ♦ రై కోరినఁ ధర్మనం
దనుఁడుం దమ్ములఁ బుచ్చె దిక్తటుల కం♦తఁ ఫాల్గుణుఁ డుత్తరం
బును వాతప్రభవుండు తూర్పు సహదే♦వుం డంతకాశాంతరం
బును బేర్మి న్నకులుండు పశ్చిమము నే♦పుం జూపఁ బో నై రొగిఁ. 84

అర్జునుం డుత్తరదిగ్విజయంబు సేయుట.

వ. అందు ముందు విజయునిదిగ్విజయప్రకారంబు చెప్పెద నట్లంత డస్సనీ ననుజ్ఞాతుం డై యొక్కసుముహూర్తంబున స్వస్తిపుణ్యాహవాచనపురస్సరంబుగా మహోనేసం గూర్చుకొని పయనం బై. 85

చ. తెలియఁగ నగ్నిదత్త మగు♦దివ్యరథంబును గాండివంబు ను
జ్జ్వలవివిధాస్త్రశస్త్రములు ♦ పర్వఁగ నుత్తరదిఙ్ముఖంబుగా
వెలలి ధనంజయుండు భుజ♦విక్రమ మేర్పడఁగం గుళిందభూ
ములు చని తన్మహీపతుల ♦ ముఁ స్వవశంబున నిల్వఁ జేయుచుఁ. 86

ఆ. అంతఁ గాలకూటు ♦ లాసర్తులును బోర, వారి నోర్చి ప్రబల♦వాహినీస
మేతుఁ డగుచు నెదురు♦భూతలేంద్ర సుమండ,లుని జయించి కప్ప♦ముం గ్రహించి.

సీ. శాకలద్వీపంబుఁ ♦ జని ప్రతివింధ్యుఁ డఁ,బార్థివు నిర్జించి ♦ భండనమున
నెదిరి సప్తద్వీప♦నృపతుల నెల్లఁ గ,రము లంది ప్రాగ్జ్యోతి♦షమున కరిగి

విడిసినప్పుడు రాజవృషభుడు భగదత్తుఁడనువాఁడు విజయున ◆ కలిగి కలఁగి
వరసాగరానూవ◆వాసకీరాతచీనాదియోధులతోడ ◆ సనికి మొనసి
తే. పిఱుతివియ కొడ్డి రోషంబు ◆ పెచ్చుపెరుగ, నెనిమిదినంబు లింద్రనం◆దనుని తోడ
నాల మొనరించి యెంతయుఁసలసి సొలసి,చిఱుతగవ్వ దోఁప నరున కిచ్చుగననియె.
మ.బలభిన్నందన నీపరాక్రమము సం◆భావ్యంబు భవ్యంబు నీ
కెలనం బోర నెదిర్చి నిల్చుటకు నా◆కే కాక లోకాళికిఁ
దలమే నేను మహేంద్రమిత్రుఁడను మి◆త్రత్వంబు నిఁ గోరితిఁ
జెలిమిం జెప్పము నీ కభీష్ట మెదియో ◆ చేయుంగ నేఁ బూనితిఁ. 89
ఉ. నావుము నర్జునుం డనియె ◆ నాపితృమిత్రుఁడ వీవు మైత్రికిఁ
దా వగు దాతురూద్వహుఁడు◆దారుఁడు ధీరుఁడు రాజసూయయా
గావభృధంబు సేయుటకు ◆ నయ్యెఁ దదీయమహేశ్వరత్వమం
దీ వెద సమ్మతించితివ◆యేమి నరి వెట్టుము రమ్ము కొల్వఁగఁ. 90
తే. అనిన భగదత్తుఁ డేను మీ ◆ కాత్మసఖుఁడ, నీవు చెప్పినచొప్పున ◆ నెగడఁ జేయు
వాఁడఁ గాని మఱొం డేమి◆ వలయు ననుము,నంతయును దీన నయ్యెను◆ననియెనతఁడు.
వ.*అని ధనంజయుం డతనితో సఖ్యంబు వాటించి మఱియు నుత్తరంబు వట్టి పోయి యుం
తర్గిరిబహిర్గిర్యుపగిరులు లోనగుగిరివరంబులం గలరాజులం గెలిచి వారిచేఁ బన్ను
గట్టించుకొని వారిం గూడి చని యులూకదేశాధీశ్వరుం డగుబృహంతునితో ఘోర
యుద్ధంబు చేసి గెలిచి వారివలన ధనకనకవస్తువాహనాదులం గొని యుత్తరో
కంబుల మోదాపురవామదేవసుదామసుసంకులాదిదేశంబులవారిం జయించి దేవప్రస్థం
బునకుం జని. 92
నీ. అచట సేనాచిందుఁ ◆ డనువాని నోడించి, విష్వగశ్వనితేజు ◆ వెడల నడఁచి
పార్వతీయుల గర్వ◆భంగంబు గా నొంచి, రిణకర్కశులను బౌ◆రవుల గెలిచి
సగవాసదస్యగ◆ణముల నేడిటిఁ దోలి, బర్బరాదుల వశం◆వదులఁ జేసి
కాశ్మీరముల కేగి ◆ కలన వీరుల నోర్చి, శతమండలముల లో◆హితునిఁ గూల్చి
తే. కొని త్రిగర్తల దార్వులఁ ◆ గోకనదుల, దరదకాంభోజలోహశే◆బరపుళింద
పౌండ్రమాళవగాంధార◆పతుల గెలిచి, ప్రబలధన మంది ప్రాగుత్త◆రంబు వట్టి. 93
వ. చని యట నున్నబుష్కికులతో మహాయుద్ధంబు చేసి వారివలన శుక్లోదరసమంబు
లగునెనిమిదియుత్తమాశ్వంబులును మయూరసదృశంబు లగుననేకాజానేయాశ్వంబు
లును గరంబు గాఁ బడసి యభిసారిపురంబున నురిగావాసిని రోచమానునిం దునిమి

* బృహంతునకు బృహద్బలుఁ డని నన్నయభారతములో నున్నది.

సింహపురంబునఁ బ్రతాయుధసురక్షితంబు లగుసేనలం దోలి సహ్యసుమాలులం
దూలించి బాహ్లీకుల నేలి వసేచరు లగుదస్యులం జయించి హిమవంతంబును శ్వేత
పర్వతంబును దాఁటి ద్రుమపుత్రరక్షితం బగుకింపురుష దేశంబును గుహ్యకరక్షితం
బగుహాటకదేశంబును జయించి ఋషికుల్యలం జూచుచు మానససరోవరంబునకుం
జని గంధర్వరక్షితంబు లగుసచటిదేశంబులం గెలిచి వారివలన సపరిమితధనంబులును
దిత్తిరికల్మాషమండూకాఖ్యహయోత్తమంబులం గరంబు గాఁ బడసి హరివర్షంబున
కరిగెనట మహాకాయులును మహావీర్యసంపన్ను లగుద్వారపాలురు ప్రహృష్టమనస్కు-
లై సవ్యసాచిం జూచి. 94

చ. నరుల కిటం బ్రవేశము నాఁ♦డర్భఁగ లే దధికార మో నుఁ జే
శ్వరసుత నీసమర్థిత పరి♦శంసకు నెక్కె- జయించికో నిట-
దొరక దొకింత నీ కెది మ♦నోరథమో వచియింపు మిత్తు ము
త్తరకురుభూము లివ్వి ప్రవి♦దారణ మిం దగు టొప్ప దారయ-. 95

ఉ. నావుము నర్జునుండు చిఱు♦నవ్వున వారలఁ జూచి యి ట్లనుఁ-
దేవతలార మర్త్యులకు ♦ దేశము గా దనసిం జొరంగఁ బో
నావసుధేశ్వరుండు భర♦తాన్వయుఁ డధ్వర మాచరించు సం
భావన చేసి మీరు కర♦పణ్య మొసంగుఁ డొకింత దానికి-. 96

ఆ. అనిన వారు పరమ♦హర్షంబునం బొంది, దివ్యవస్తువితతిఁ ♦ దెచ్చి యిచ్చి
ర్జునుండు వాని ♦ నన్నిటిఁ గైకొని, సంతసించె మిగుల ♦ స్వాంతమందు. 97

వ. ఇట్లర్జునుం డుత్తరదిగ్విజయంబు చేసి ధనకనకవస్తువాహనుల నెల్ల సంగ్రహించుకొని
మఱిఁడి చతురంగబలసమేతుం డై యింద్రప్రస్థపురంబునకు వచ్చి తనచెచ్చిన వన్నియ
నివేదించె నంత భీమసేనుండును. 98

భీమసేనుండు పూర్వదిగ్విజయంబు చేయుట.

మ. చతురంగధ్వజినీసమేతుఁ డయి పాం♦చాలంబులం జేరి త
త్పతిచేఁ బూజితుఁ డై విదేహపురమున్ ♦ బాలించునాగండక
క్షితిపాలాదుల వ్రేల్మిడిం గెలిచి స♦త్కర్తిం దశార్ణంబులం
బతి యై పించుసుధర్మునిం గలన సో♦ర్వం జాలి గర్వంబునన్-. 99

వ. సుధర్మునిపరాక్రమంబునకు మెచ్చి వానిం దనసేనాపతిఁగా నిలుపుకొని చని యశ్వ
మేధేశ్వరుం డగుసోచమానుం డనువాని సామజంబు గా నిర్జించి కించి ద్దక్షిణంబునం
బగుపుఁబిందనగరంబున సుకుమారసుమిత్రుల వసంవదులఁగాఁ జేసికొని చేదివిష
యంబునకుం జనుటయును. 100

చ. కురుపతిరాజసూయమున కు న్నరనాథుల గెల్చి వారిచే
గరము గ్రహింప భీముఁ డధిక్రధ్వజనీసహితుంఁ వచ్చె దు
ర్భరము తదీయతేజ మని భక్తి భజింపఁ బురాంతికోర్వికిఁ
ద్వర శిశుపాలుఁ డప్పగర పాలుఁడు వచ్చె నయంబు హెచ్చఁగఁ. 101

వ. ఇట్లు వచ్చిన వానివలన సత్కృతుం డై పురంబున కరిగి వృకోదరుం డందు ముప్పది దినంబు లుండి పయనం బై కదలి. 102

సీ. చని కుమారం బను జనపదంబున శ్రేణి, మంతుని నిర్జించి మహిమ మించి
కోసలాధిపుఁ డై విలాసవంతుం డైన, వాని బృహద్బలుఁ బూని గెలిచి
సాకేతమున దీర్ఘయజ్ఞభూపాలుని, భుజవిక్రమంబునఁ బొడిచి గెలిచి
కాశిరా జై యతో రాశి మైనసుబాహు, బాహాబలంబునఁ బాఱఁ ద్రోలి

తే. ఘనుని మల్లేశు గోపాలకక్షు నోర్చి, రాజపతినిఁ సుపార్శ్వుని నాజి నోర్చి
మత్స్యమలదాధిపతులను మహిమ నోర్చి, విక్రమైకవిహారంబు వేడ్క సలిపె. 103

వ. మఱియు హిమవత్పార్శ్వంబున జలోద్భవంబును భట్టాటంబును శుక్తిమంతంబును మదధారంబును జయించి సోమధేయులం గెలిచి కించిదుత్తరాభిముఖుం డై పశువ ర్తానీభూములం బరాక్రమించి భర్గాధిపనిషధాధిపతుల నోడించి మణిమత్ప్రముఖ లగునిఖిలభూపతులం దోలి భోగవత్పర్వతంబునందలి దక్షిణమల్లుల నొల్లఁబో నేసి శర్మకవర్మకాదుల సామంబున సాధించి విదేహాధినాథుం డగుజనకజగతీపతిమైత్రి వడసి యింద్రపర్వతసమీపంబునందలి శకబర్బరాదులతోడం గూడఁ గిరాతేశ్వరుల నేశ్వర నుక్కడంచి యంత సుహ్మప్రసుహ్మదండవండధారాదులం గెలిచి వారితో గిరివ్రజం బున కరిగి సహదేవసహితుం డయి చని కర్ణవత్స చంద్రసేన సముద్రసేనాదివీరులం బోర జయించి పౌండ్రకవాసుదేవునిసఖ్యంబు వడసి కౌశికీకచ్ఛనిలయుం డగుమహాజసు నితో ఘోరరణమ్ము చేసి విజయంబు వడసి వంగరాజుం భంగించి కర్వటాధిపతామ్ర లిప్తులగర్వం బుడిపి సాగరానూపవాసు లగునెల్లమ్లేచ్ఛరాజగణంబుల రణంబునం గూల్చి మఱియుం గలదేశంబుల నిట్లు పరాక్రమించి దిగ్విజయంబు చేసి. 104

మ. అతిబాహాబలదర్పితుం డగుసుతం డాయాయమహీనాథు లం
చితభక్తిం గర మందు నిచ్చిన మణీచిత్రాంబరాలంకృతుల్
వితతాశ్వంబులు నూఱుకోట్లు గొని దీవిం గోత్రభిత్ప్రస్థమున్
గృతకృత్యుం డయి చేరి ధర్మజుఁ కర్పించెఁ సమస్తార్థముల్. 105

సహదేవుండు దక్షిణదిగ్విజయంబు సేయుట.

మ. సహదేవుండు చమూసమేతుఁ డయి తోఁజం బేర్పడఁ ధర్మజే
వహరిన్మార్గము వట్టి పోయి బలదర్పం బొప్ప నాశూరసే

నుహాసద్వక్త్రమునఁ జయించి తొలుతం ♦ దోడ్తో సుమిత్రు స్నృపో
ద్వహునిఁ మత్స్యపతిఁ వశంవదులఁ గాఁ ♦ బాలించె లీలాగతిఁ. 106

తే. దంతవక్త్రు మహాబలుఁ ♦ గుంతిభోజు, గెలిచి కర మిచ్చునట్లు గా ♦ నలిపి పిదప
నపరమత్స్యనివాసుల ♦ నధికబలులఁ, గలన నిర్జించి యరి వెట్టఁ ♦ జెలిమి నిలిపి. 107

వ. మతియు గోశృంగపర్వతంబునం గలనిషాదుల నిర్జించి శ్రేణిమంతంబును నవరాష్ట్రం
బును గెలిచి కుంతిభోజునిమైత్రి వడసి చర్మణ్వతీకూలంబున వాసుదేవహతశేషుం
డగుదంభకాత్మజు సహదేవునిం గలన జయించి దక్షిణాభిముఖుం డై చని నేకాపర
నేకులవలన వివిధరత్నోపాయనంబుల నంది వారిం గూడి నర్మదానదీసమీపంబున
నవంతిదేశాధీశ్వరు లగువిందానువిందులం బొంది వారివిందు వడసి భోజకటపురంబున
భీష్మకునితోఁ రెండుదివసంబులు ఘోరయుద్ధంబు చేసి విజయం బంది కోసలప్రాక్కో స
లాధిపతులం ధిక్కరించి కాంతారకనాటకేయ హేరంబకాదులతోఁ బోరి కూరిమిం బడసి
ముంజగ్రామంబున మారుధునితో శౌర్యగర్వదుర్వీదగ్ధు లగునాచీనార్వాకు లనునాట
వికుల నెల్ల గీ టడఁచి వాతాధిపుని వశంబునం గొని పౌండ్రరాజులతో నొక్కఁ ది
నంబు పోరి జయించి దక్షిణాపథంబు వట్టి చని కిష్కింధాపురంబున వానరేశ్వరు
లగుమైందద్వివిదులతోఁ నేడుదినంబులు పోరిన వారును. 108

ఆ. వికృతి నొంది వాని ♦ ప్రకృతి కచ్చెరుపడి, మెచ్చికొనుచుఁ బ్రీతి ♦ నిచ్చుఁ గనుచుఁ
బాండవేయ రత్న ♦ భాండంబు లియ్యవి, పుచ్చుకొనుము చనుము ♦ పురము వెడలి.

వ. అని వారు తనకుఁ గరం బర్పించినవివిధరత్నాదులం గొని సకలసేనాపరివృతుం డయి
చని మాహిష్మతీపురంబు ముట్టడించుటయును. 110

చ. పగతునిరాక నీలుఁ డను ♦ వాఁ డలపోలికి తేఁకు వించుఁ దా
నగణితసైన్యసంపదల ♦ నారయ నై చనుదెంచి తాఁకినం
దగి సహదేవుఁ డీగక మ ♦ దంబున వానిని దాఁకుదెంచె న
మ్మగలకు ఘోరయుద్ధము క్ర ♦ మంబున నయ్యె భయంకరంబుగ. 111

శా. ఆయుద్ధంబునఁ గీలి నీలునకు సా ♦ హాయ్యంబు గావించె మా
ద్రేయుం డోజ నెదిర్చి పోరునెడ నా ♦ స్త్రం దవ్వలం బెల్ల నా
గ్నేయం బై రథహస్తిపత్తతతు ల ♦ గ్నిజ్వాలలం ద్రెళ్లుమం
జేయం జాలక యెద్దియుం బ్రతిమ నాఁ ♦ జె ల్వొగి నాతం డటఁ. 112

వ. అనిన విని విస్మితుం డై జనమేజయుండు వైశంపాయనుని కిట్లనియె. 113

తే. జాతవేదుఁ డిట్లు ♦ సహదేవునేనపై, గనలినట్లు శిఖలఁ ♦ గప్ప నేల
కారణంబు దీనఁ ♦ గలుగునేని వినంగ, నిచ్చ వచ్చుఁ దెలుప ♦ వే మహాత్మ. 114

వ. అనిన వైశంపాయనుం డతని కిట్లనియె. 115

క. వినుమా హిష్మతి యనుపురి, మును జరిగినయట్టికథను ♦ ముద మెదఁ బొదలన్
వినిపింతు వింతకారణ, మని మన మచ్చెరువుపడఁగ ♦ సనినాఁడా. 116

తే. తొల్లి మాహిష్మతీపురీ♦వల్లభుండు, నీలుఁ డధ్వరి గావున ♦ నిత్య మగ్ని
పర్యుపాసన చేయుచుఁ ♦ బ్రస్తుతింప, నలరుఁ దనకన్నకూఁతురు ♦ కొలుచుచుండ. 117

ఉ. ఆయమ తండ్రికన్న మును ♦ నగ్నిగృహంబున కేగి కృత్యముల్
చేయుచు నుండు నెప్పుడు ప్ర♦సిద్ధిగఁ జేతులు గట్టుకొంచు ని
ట్లోయఁ గొన్నినాళ్లు సన ♦ నొక్కదినంబున హవ్యవాహనుం
డాయెలనాఁగసుందరత ♦ నారసి కామశరాభితప్తుఁ డై. 118

ఆ. కనఁగఁ గనఁగ సతిఁదు ♦ క్రాఁగి కృశాంగుఁ డై
వలపు దెలుపఁ దనకు ♦ వలను పడమి
వనిత తన్నుఁ గొలువ ♦ వచ్చి జ్వలింపుచో
వెలుఁగఁ డయ్యె విసరి ♦ విసరి విసువ. 119

తే. వ్యజనముఁ ధమనియుఁ గొని ♦ వారిజాక్షి, విసరెనెప్పుడు వెలుఁగక వీతిహోత్రుఁ
డోష్ఠపుటమున నుహ్వని♦యుఁ దెనేని, నెలఁత జెనకఁగ నోయన♦వెలుఁగుచుండు. 120

వ. అట్లు కామమోహితుం డయిసకృష్ణవర్త్మ. 121

మ. తన కాపూపు డానినిం గలయుటల్ ♦ దక్కించి సాధ్యంబు గా
దని వేదాధ్యయనం బొనర్చుచు ద్విజుం ♦ డై వేడఁ గైసేయ వ
చ్చిన నాకన్నియ నట్లె పట్టి యలరిం♦చెఁ జాతవేదుం డటం
గని నీలుం డిపు డెంతయే సతిని శి♦క్షాపాత్రునిం జేయుఁగా. 122

క.*కోపారుణితాక్షుం డై, చూపఱు బెగ డ్రొందఁ జూడఁ జూడఁ ♦ జూడ న్యాయా
కూపుఁడు వైశ్వానరుఁ డా,భూపతినికటమునను నుండి ♦ పొమ్మవుఁ జూచెన్. 123

శా. నీలుండుఁ భయసంభ్రమాద్భుతములఁ ♦ వీక్షించి రక్షింపు మీ
లోలాక్షిం గరుణించి చేకొనుము నా♦లోఁ దప్పగుఁ నైవు మో
లీలామానుషవేష యంచుఁ దన నా♦ల్మిం బొందుమక్కన్నె నీ
భోలం గైకొని హవ్యవాహుఁడు నరిం♦బుల్ నాని కచ్చెం దయన్. 124

సహదేవు నగ్ని ముట్టడించుట.

చ. అలవిప్రసాదమున ♦ నప్పనుఁగాడియు నప్పరింబు గై
ల్వను బరిరాజు లే రియిఁ ♦ వచ్చి వానిని వాఁడినేసలఁ

* పాడువు = ఉన్నది.

మునుకొని కాల్చి పుచ్చు వాంఛభోజనుఁడట్టి భయంబుపెంపునన్
జనరని సేయ నప్పరము ♦ శాత్రవు లెవ్వరుఁ గాని వింటివే. 125

వ. మఱియును. 126

తరళము. సాగసుకత్తెల కప్పురంబునఁ ♦ జూడ సైన్యవిహారముల్
దగును దోషము గా దటంచు ధ♦నంజయుండు వరంబు వే
డ్కగ నొసంగుము నాఁకుఁగోలె స♦ట న్నెలంత లొకింతయుఁ
బెగడఁ బోక యథేష్టవృత్తులఁ ♦ బేర్మి నొప్పెద రెప్పుడున్. 127

—●—◆ సహదేవుఁడు దగ్గిరం బ్రస్తుతించి ప్రసన్నునిఁ జేసికొనుట. ◆—●—

వ. ఇది యిట్లుండ ని మ్మట్లు జాతవేదఃపరీక్షంబు లై నతనసేనలం జూచి భయార్దితుం
డగుసహదేవుండు జలోపస్పర్శనంబు చేసి శుచి యై. 128

క. మ్రొక్కెదను హవ్యవాహన, మ్రొక్కెద నోచిత్రభాను ♦ మ్రొక్కెద ననలా
మ్రొక్కెదను లోకరక్షక, మ్రొక్కెద నోదేవదేవ ♦ మ్రొక్కెద నగఘా. 129

ఉ. పావనమూర్తి నే నిటకు ♦ వచ్చుట దిగ్విజయంబు గోరుటల్
నీవరపాదసేవనము ♦ నెమ్మి నొనర్పఁ గాదె యజ్ఞముల్
నీవు సమస్తదేవతలు ♦ నీముఖ మింద్రుఁడు చిత్రభానుఁడున్
నీవు జగత్త్రయంబునకు ♦ నేతవు త్రాతవు సంవిధాతవున్. 130

క. నీముఖమునందు వేల్చిన, సోమాసికి స్వర్గిముఖము ♦ జూపింతు గదే
నీమహిమ మెన్నఁ గలమే, స్వామీ పానీయసంభ♦వ కుమారగురూ. 131

తే. పావనము సేయుకతనఁ శా♦వకుఁడ వై తి, వహనమునఁ జేసి మతి హవ్య♦వహుఁడ వైతి
వేదములు నీకుఁ గా జా♦వేదుఁ డైతి, నీవ సర్వేశ్వరుఁడవు సికు ♦ నీశుఁ డెవఁడు. 132

తే. అనలుఁ డై తేజ మనిలుఁ డై ♦ ప్రాణ ముర్వి, వై బలంబును సలిలమ ♦ వై శివంబు
నెలయ నొసఁగుచు మముఁ బ్రోవు ♦ వీతిహోత్ర, నీమసంసేవఁ బిదె ♦ నే నొసర్తు.

తరళము. సలిలగర్భ సురేశ్వరేశ్వర ♦ సర్వభక్షక రిక్షకా
జలజనాభునిపేర్మి ధర్మజు ♦ సల్పుసట్టిమహాధ్వరం
బెలమిఁ బ్రోతువు గాని విఘ్నము ♦ లిట్టు సూతువె కూర్మి నన్
దెలిచి తుష్టిని బుష్టినిం గరు♦ణింపవే కరుణాకరా. 134

వ. అని వినుతించి ప్రార్థించుచు సహదేవుండు ధాత్రీతలంబున దర్భలం బఱచి భయో
న్ముఖం బగుసేనాముఖంబునఁ గృశానున కభిముఖంబుగాఁ బ్రాణాచారంబు వడిమె
నంత. 135

తే. ఆశ్రయాశుఁడు నటు వడ్డ♦యతని దాఁటి
రాక వేలానివారితా♦ర్ణవముఁ బోలె
నిలిచి చెంత దయూరస ♦ మొలుకఁ బలికెఁ
బ్రణయ మిగురొత్త సాంత్వపూ♦ర్వముగ నిట్లు. 136

చ. నృపవర లెమ్ము లెమ్ము నిను ♦ నీ న్నిటఁ బుచ్చినధర్మనందనుఁ
గృప గలనే నెఱుంగుదుఁ బ♦రీక్ష యొనర్చుట కిట్లు చేసితిఁ
గపటము లేదు సుంతయును ♦ గాచితి నీ న్నిఁక నాకు నిప్పరీ
నృపతులు రక్షణీయు లని ♦ యెప్పుడు వీరలఁ గాచుచుండెదఁ. 137

వ. అని పలికిన విని సహదేవుండు సంతుష్టాంతరంగుం డై లేచి సాష్టాంగనమస్కారంబు
గావించి ప్రార్థించుచుండ నగ్నిభట్టారకుం డాశీర్వదించుచు నంతర్ధానంబు నొందె నంత.

క. పావకునాజ్ఞం గొని సహ, దేవుని వీక్షింప వచ్చి ♦ దివ్యస్మృతి నా
దేనప్రభావుఁ డగునీ,లావనినాథుండు కప్ప ♦ మర్పించెఁ గడుఁ. 139

వ. అట్లు విజయుం బంది సహదేవుం డమందానందంబునఁ దరలి దక్షిణంబునందలి తెఱ
పురంబునం బొరవేశ్వరుం దోలి స్వవశంబు చేసికొని సురాష్ట్రాధిపతిం గౌశికార్యుం
దత్తెమి యటనుండి భోజకటకంబునం దున్నరుక్మిణీజనకుం డగుభీష్మకునకు శాసనంబు
వ్రాసి కరంబు గొని ద్వారకాపురంబున వాసుదేవుని సమారాధనంబు గావించి నానా
విధరత్నరాసులం బడసి కదలి శూర్పాకరతాలాకటదండకాదుల నోడించి సాగరద్వీప
వాసు లగునిషాదపురుషాదకర్ణప్రావరణాదిమ్లేచ్ఛజాతిభూపతులం దూలించి కాల
ముఖాదినరరాక్షసయోనుల దీనులంజేసి కోలగిరిరామగిరిసురభీపదతిమింగిలతామ్రద్వీప
నృపతుల వశగతులం జేసి సంజయంతీపాషండకరహాటకంబుల నేకపాదకేరకవనవాసుల
వలన దూతలం బుచ్చి కరంబు పుచ్చుకొని యోఢ్రకేరళపౌండ్రద్రవిడాంధ్రతాలవన
కళింగోష్ట్రికర్ణికయవనభూపాలుర భటుల ననిచి గెలిచి దక్షిణసముద్రతీరంబున విశ్ర
మించి. 140

ఉ. దూతలఁ బుచ్చి లంక కటఁ ♦ దోరువులచ్చిఁ దలిర్చురావణ
భ్రాత విభీషణాఖ్యునకుఁ ♦ బార్థునియజ్ఞ మెఱుంగఁ జేయఁ గా
నాతఁడు ప్రీతిపూర్వముగ ♦ నంచితకాంచనరత్నభూషణ
వ్రాతము నంపిపుచ్చె నమ♦రఁ సహదేవునిశాసనంబునఁ. 141

ఉ. మాద్రవతీసుతుం డటు క్ర♦మంబున దక్షిణదిఙ్మహీంద్రులఁ
మాద్రికి మీఱుతేజమున ♦ మానక బల్మిని శ్రేల్మి నోర్చి ని

న్నిద్రయశోధనంబును మణినివహాతిధనంబు నొంది సం
పద్రమణీయుఁ డై మగిడి ♦ వచ్చె వడి న్నిజరాజధానికిన్. 142

వ. ఇట్లు బలంబులం గూడి వచ్చి. 143

క. ధనకనకవస్తువాహన, ఘనమణిమయస్త్రీంబరాది♦కము లెల్ల జగ
జ్జనుతుఁ డజాతశత్రున, కు నివేదించి సుఖముండెఁ ♦ గుతుకం బెసఁగన్. 144

నకులుండు పశ్చిమదిగ్విజయంబు సేయుట.

చ. నకులుఁడు పశ్చిమంబున క♦నారతనాదవిదారితాంతరి
క్షక మగునేనతోఁ గదలి ♦ గహ్వరి గ్రక్కదలంగ నేగుచున్
బ్రకటధనప్రపూర్ణమయి ♦ భాసిలురోహితకంబునన్ రణో
ద్భటుకు లగువారలం గెలిచె ♦ శూరుల మత్తమయూరకాదులన్. 145

వ. మఱియు మరుశైరీషక మాళవ మహేష్ఠ దశార్ణ త్రిగర్తాంబష్ఠ పంచ కర్పట మధ్య
మకేయ వాటధాన దేశాధీశులం బోర జయించి వశగతులం జేసికొని పరిక్రమించి. 146

క. ఆరోశరాజచంద్రుఁడు, విక్రమమున నెదుర సతని ♦ వినిహతశత్రు
ప్రక్రముఁడు నకులుఁ డని నిర్వక్రవరాక్రమమునం బ♦రాజితుఁ జేసెన్. 147

తే. పుష్కరారణ్యవాసులు ♦ భూధరేంద్ర
వాసులును సింధుకూలని♦వాసు లైన
గ్రామణీయులు శూద్రులు ♦ గణము లగుచుఁ
బోర నెదిరింప విజయుఁ డై ♦ పోలిచె సతతము. 148

వ. మఱియుం బంచన దామపర్వ తోత్తరజ్యోతిష దివ్యకట ద్వారపాలవాసుల నెల్ల వశ
గతులం జేసికొని రామఠ హూణాదిపాశ్చాత్యరాజుల నెల్లం బరాజితులం జేసి
వాసుదేవాదులకు ధర్మజుశాసనం బెఱిఁగించి పుచ్చి యదునృష్ణిభోజాంధక ప్రవరుల
పారితోషికంబులం బరితుష్టుం డై. 149

ఉ. శాకల మేగి మాతులుని ♦ శల్యుని గన్గొని ప్రీతిపూర్వక
శ్లోకములన్ స్వకీయుని గఁ ♦ జూచి తదర్పితనిష్కకాంచనా
నేకసహస్రముల్ వడసి ♦ నెమ్మి నటన్ స్వసియించి కొన్నినా
ళ్లాకురువీరుఁ డేగి కనె ♦ సంబుధిచుంబితభూమిభాగముల్. 150

వ. ఇ ట్లేగి సాగరకుక్షిస్థు లై న్లమ్లేచ్ఛపల్లవబర్బరకిరాతయవనశక ప్రముఖుల నెల్ల నోడించి
వారివలనఁ బదివేలు లొట్టియలు వేనవేలు ధనంబులుం గొని యిట్లు పశ్చిమదిగ్విజ

యుంబు చేసి సకులుండు సకలవాహినీసమేతుండై మగడి యింద్రప్రస్థంబునకు వచ్చి
తనతెచ్చినధనాదికం బంతయు ధర్మజునకు నివేదించి సుఖంబుండె నంత. 151

రాజసూయపర్వము.

చ. సలువురుతమ్ము లట్లవి నాలుగుదిక్కుల నున్నరాజులం
బలిమిని జెల్మినిం గెలిచి బల్వగ దెచ్చినద్రవ్యరాసులన్
గలిగి యుధిష్ఠిరుండవని గాపుర మున్నమనుష్యధర్మ్ముడై
పొలిచి మహేంద్రనై భవము పొంపిరివో ధర యేలె లీలమై. 152

చ. వృజినసపత్నరాజ్యుఖుండు కురుపీరునిసత్పరిపాలసంబున
నిజకులధర్మతత్పరత నిల్చి ద్విజప్రభృతుల్ మహీప్రజల్
గజబిజి లేక పాడియుఁ దొలంగినపంటయుఁ గల్గి వెల్గుచున్
బ్రజలను గాంచి సంపద లవారిగ మించి సుఖించి రెంచగన్. 153

తే. గోరిచల్లను వానలు కురిసి సర్వసస్యసంపూర్ణమై ధర సారు మీఱి
యాలిభాషలు పోయి పాలెల్లసగి రెల్ల, ప్రజలు ధర్మాత్ముడగుపార్థు పాలనమున.

క. ధర్మానుశాసనంబున, ధర్మజురాజ్యమునఁ బోయె దస్యుభయంబుల్
దుర్మరణభయంబుల్ దుష్కర్మాచరణకైకవంచకజనభయంబుల్. 155

మ. అరిషడ్వర్గముతోఁ సరాతిధరణీంద్రానేకవర్గంబులన్
వరశాస్త్రోజ్జ్వలశస్త్రసంతతులు పర్వం గెల్చుటం గర్వముల్
జిరవైరం బనుమాట లేక వసుధం జెన్నారుతేం డ్లిల్లరుల్
గరమున్ లలి భజింప నత్తు రెపుడున్ గాదవ్యచూడామణిన్. 156

వ. అప్పుడు. 157

తే. ధనకనకవస్తునిస్తుల సనితెగడె, కోష్ఠములపరిమాణము కొలఁది మీఱి
పొదలుచుండుటఁ గని పాండుపుత్రుఁడె యజ్ఞ మొనరింపఁగాదగునని తలంచె.

చ. హితులు పురోహితుల్ సచివు లేకముఖంబున ధర్మరాజుతోఁ
గ్రతు వొనరింప యుక్త మగుకాలము చేకుఁదె యేయు మోడగ
న్నుత వినుతుల్ వశంబదు లనూనధనంబును గూడె నేఁడివే
ల్పతఁ డిపు డుత్తరాయణము సందె సటంచును బల్కి రందఱున్. 159

వ. అని వారందఱును బ్రసఁగించుకొను చున్నసమయంబున. 160

మ. అట వేంచేసెఁ బురాణపూరుషుఁడు వి శ్వాత్మ్యుండు వేదాంత వి
స్ఫుటరూపుండు మునీంద్రమానసనివాసుం డవ్యయుం డాద్యుఁడు

లక్ఁటతేజోనిలయుం డనంతుఁ డజుఁ డమఁద్యద్బానుబింబప్రభా
పటలాంతర్గతుఁ డచ్యుతుం డమలుఁ డాఁపద్బాంధవుం డర్మిలిన్. 161

ఉ. ఆసకదుంచుభిన్ నిజబఁలాధిపతిత్వముసందు నిల్పి పో
వైసధనోఘు మాబలఁగ మంతయు మోయఁగఁ దెచ్చి ముచ్చట
మానుషవిగ్రహుం డయిన మాధవుఁ డాతఁడు ధర్మసూతికిం
గానుక వెట్ట నాతఁడును గన్గొని భక్తి భజించె నాతనిన్. 162

క. ఆకమలాక్షునిరాకం, బాకారిప్రస్థపుము భాసిలె సంతో
షాకర మై కోకప్రియు, రాక లోకమును బోలి ప్రస్ఫుటదీప్తిన్. 163

వ. అంత భీష్మార్జునసహదేవసహితుం డగుపాండవాగ్రజుండు ధౌమ్యద్వైపాయన
ప్రముఖబుత్విక్పరివృతుం డై సమాగతుం డయి సుభాసీనుం డగుకృష్ణునిం జూచి
యి ట్లనియె. 164

చ. జలరుహనాభ నీదగుప్రసాదము బృద్ధవీతలంబుసఁ
గలిగిఁదెల్లరాజులను గైవసమందము నిలఁగఁ జేసి ని
న్నిల మగుభూరికీర్తియు సమగ్రధనంబును సందఁ గల్గి భూ
తలమున నాటి నా రెవరు ధాత్రతనూజున కందమించితిన్. 165

తే. అసఘు సముపార్జితం బగుఁసట్టివిత్త, మంతయును నగ్నిముఖమునఁయందు బ్రాహ్మ
ణాగ్రియముఖంబుఁ జేయును సలరి వేయ, నఖిలమించితి నయ్యు నీయాజ్ఞ వడసి. 166

చ. అనుజులు నీవు నాఁబదుగ నంతమహోధను మంది యున్ననన్
దనరఁగ రాజసూయము నొనర్పఁగఁ బుత్తో మఱొండెఁ బ్రార్థనం
బూనరుపఁ బుత్తో కాని పురుషోత్తమ నీ దగునాజ్ఞ కేను నా
యనుజులు వేచియుండి మిము దయ మనుఁ బ్రోవ ననుగ్రహించవే. 167

వ. అనిన శ్రీకృష్ణుం డతని నభివర్ణించుచు ని ట్లనియె. 168

శా. నమ్రుల్ నీకు ధరాధిపుల్ భయము ధాన్యం బేమ్రులుల్ లోట్టియల్
సామ్రాజ్యంబులు సిద్ధములు భటుల్ పరిబల నై శ్వర్యం బవార్యంబుగా
సామ్రాడ్యంబు వహింతు వీ వనుజులన్ ధౌర్యాఢ్యులం గల్గియున్
సమాధిష్ణ్యసవం బొనర్పవి ప్రశస్తపార్థివంబే ప్రభూ. 169

క. ఏమెల్లం గృతకృత్యుల, మామహితాధ్వరము సేయ నగుదేనియు సం
దే మేమి పనులు గూర్పిం, గా మదిఁ దలఁచెదవో నాకుఁ గిట్టపు మొనరన్. 170

వ. అనిన నప్పాండవాగ్రజుండు పుండరీకాక్షునిదిక్కు మొగం బై వినయం బభిన
యించుచు. 171

ఉ. ప్రాజ్ఞుఁడ వీవు సర్వవిష◆యజ్ఞుఁడ విట్లు ప్రసన్నచిత్తుఁ డై
యజ్ఞ మొనర్పు మేను గల ◆ నంతకు సంచు ననుగ్రహించుటన్
బ్రీజ్ఞ గలాఁడ నై తి నిఁక ◆ నాకు మనోరథసిద్ధి యయ్యె నీ
యాజ్ఞకు నేను బద్ధుఁడ ని◆రంతరముఁ వరయజ్ఞపూరుషా. 172

వ. అని యిట్లు వాసుదేవానుజ్ఞాతుం డై తమ్ములయనుమతంబున ధర్మరాజు రాజసూ
యంబు చేయ సమకట్టి సహదేవుం బిలిచి నీవు మంత్రులం గూడి ధౌమ్యోప
దిష్టంబు లగుయజ్ఞాంగోపకరణంబులు సమకూర్చి యింద్రసేనవిశోకాదుల ననూనాద్యా
హరణంబున నిల్పి దూతలం బుచ్చి ధరణిం గలబ్రహ్మక్షత్రియాదుల నెల్ల రావింపు
మని నియోగించిన నిదె సర్వంబు సంసిద్ధంబ యని యతండును. 173

సహదేవాదులు రాజసూయసంభారంబులు సమకట్టుట.

చ. అధిసవనాంచితోపకర◆ణాదులతో భరితాంతరంబు నై
విధివిహితక్రమంబున సు◆విస్తృతమై నుతమై మహోన్నతిఁ
బ్రబ్ధితగుణంబు నై తగు◆షక్కి- మఖాయతనం బొనర్చె స
ద్బుధులయు శిల్పకారులయు ◆ బుద్ధిబలంబులతోఁ బటుస్ఫూర్తిఁ. 174

క. ఇంద్రప్రస్థముచుట్టును, సాంద్రము లగునునికియిల్లు ◆ చలిపందిళ్లుఁ
జంద్రశిలావేదులు ని, స్తంద్రప్రతిభుం డతండు ◆ తగఁ జేయించెన్. 175

సీ. సకలోపవనవృక్ష◆సంశోభితంబులు, దీర్ఘికామలసరో◆దీపితములు
వివిధవాతాయనా◆విష్కృతమలయాని,కోపసేవితము ల◆త్యున్నతములు
చిత్రనిర్మాణప◆రిసిద్ధాంతరంబులు, శయనాసనాదిని◆ర్ణయతలములు
పరిచితాగురుధూప◆సురభిళంబులు దివ్య,మణికుట్టిమాదిస◆మంచితములు

గీ. పుష్పదామపరిచ్ఛన్న ◆ భూతలములు,భక్ష్యభోజ్యాన్వితంబు ల◆బాధకములు
భూతలేంద్రుల విడియింపఁ ◆ బొసఁగునింట్లు,కేవ నొసరించె నాసహ◆దేవుఁ డపుడు.

తే. ఋత్విజుల విప్రులం దొట్టి◆పృథ్విజనులఁ
దేర లేఖ లంచిన సహ◆దేవు నచట
పనుల కెద మెచ్చి ధర్మజుం ◆ డనిచె హాస్తి
నగరికిని బంధువులఁ బిల్వ ◆ నకులు నపుడు. 177

వ. అనంతరంబ. 178

క. సహదేవామంత్రితు లై, సహశిష్యులు వ్యాసముఖ్య◆సంయమిచంద్రుల్
మహిదేవేంద్రులు వే లై, బహుగతుల న్వచ్చి రటకుఁ ◆ బరమప్రీతిన్. 179

ఆ. నకులుఁ డన్నశాస♦నమ్మున హస్తినా,పురము వోయి భీష్మ♦ముఖుల నెల్లఁ
బేరువరుస వేఱు ♦ వేఱ నామంతి్రంచి, వచ్చె యజ్ఞకార్య♦పరత మరలి. 180

వ. అంతం గాంతేయాగ్రజరాజసూయమహాధ్వరదర్శనలాలసు లై హిత పురోహిత బంధు మిత్ర పుత్ర భ్రాతృ సహితంబుగా భీష్మ ధృతరాష్ట్ర విదుర ద్రోణ కృ పాశ్వత్థామ సోమదత్త కర్ణ భూరిశ్రవ శ్శకుని సైంధవ దుర్యోధన దుశ్శాసన వికర్ణా దులును విరాట ద్రుపద శల్య శిశుపాల గాంధారరాజ భగదత్త శక సాల్వ బృహద్బల చంద్రసేన సముద్ర సేన పౌండ్రకవాసుదేవాదిరాజన్యులు నంగ వంగ కళింగ కాంభోజ కాశ్మీర సౌరాష్ట్ర మహారాష్ట్ర మగధ మాళ వాంధ్ర గౌడ ద్రావిడ సింహళ ప్రముఖనానాదేశాధీశ్వరు లును వసుదేవ బలదేవ సాత్యకి గద సాంబ చారుధేష్ణ ప్రద్యుమ్న శౌరసేనాదియదు వృష్ణిభోజాంధకప్రవరులును మఱియు మరు యవన పార్వతేయ సాగరానూపవాసులు నాది గా సర్వసర్వంసహాచక్రమ్మునం గలరాజచక్రంబును వేదవేదాంగవేత్త లగుబ్రాహ్మ ణోత్తములును మహైశ్వర్యనశ్యు లగువై శ్యులును శ్రోత్రియబ్రాహ్మణారాధనతత్పరోన్నత గుణసముకు లగుశూద్రులును నానావిధమణిభూషణాంబరాద్యుపాయనంబులం గొని వచ్చినవారి నెల్ల ధర్మనందనుం డెదు రేగి తోడితెచ్చి యథాపరికల్పితసన్నివే శంబుల నుంచి ప్రియసత్కారంబులం బూజించి మించినవేడ్క వారితో నయంబు దోఁప నిట్లనియె. 181

చ. నరవరులార! సంపదభి♦నందితులార! మహాత్ములార! నే
నరుదుగ రాజసూయపర♦మాధ్వర మిట్లానరింపఁ బూనితిఁ
బరమదయాసముద్రలరు ♦ వచ్చితి రెల్ల రనుగ్రహంబునఁ
గురువులు వారు పేరుపడఁ ♦ గూరిమి మీ రిది నిర్వహింపుఁడీ. 182

వ. అని యి క్కైలవారల వేఱువేఱుం బ్రార్థించి భక్ష్యభోజ్యాధికారంబున దుశ్శాసనుని బ్రాహ్మణపరిగ్రహంబున నశ్వత్థామను రాజప్రతిపూజనంబున సంజయునిఁ గృతాకృత పరిజ్ఞానంబున భీష్మద్రోణులను సువర్ణరత్నాన్వేక్షణదక్షిణాదానంబులం గృపాచార్యుని సమస్తవస్తువ్యయంబున విదురుని దేశాధీశ్వరులు నిట్టునుపాయనంబులు గ్రహింప దుర్యోధనుని మఱియుఁ దక్కినుం గలయుచితోద్యోగంబుల ధృతరాష్ట్రబాహ్లీక సోమదత్తజయద్రథాదులను బ్రార్థించి నియోగించె నంత. 183

క. నానాదేశాగతు లగుమానుల బ్రాహ్మణులపదక♦మలవిసరంబుల్
మానుగఁ గడిగి భజించుట, పూనెఁ హరి తెనకుఁ దాన ♦ ముద మెదఁ బొదలన్. 184

చ. అరుదుగ నాసభాస్థలము ♦ నధ్వరముం గనువేడ్క నుర్వీలో
బరఁగినసర్వవర్ణము ♦వారును దెచ్చి మణిగణంబులఁ

గురువృషభుఁ యుధిష్ఠిరునిఁ ♦ గొల్వఁగ వచ్చిరి మెచ్చ నత్తఱిఁ
వరుణుని ధిక్కరించువిభ♦వంబున నిం బలరారె నాతఁడుఁ. 185

వ. అనంతరంబ. 186

ఉ. సత్యవతీసతీసుతుని♦సమ్మతి ధౌమ్యులు శాస్త్రకల్పితో
న్నత్యము నొందుదేవయజ♦నంబునఁ బుణ్యమహం బెసంగ సం
పత్యధికప్రభావమున ♦ భాసిలుపాండుకుమారశేఖరుఁ
నిత్యవిభూతికై క్రతువు ♦ నిల్పఁగ దీక్షితుఁ జేసె వాసిగఁ. 187

ఉ. ఆమెడ యజ్ఞదీక్షితుఁడ♦హస్కరతేజుఁడు ధర్మసూతియ
జ్ఞాయతసంబుఁ జేరె ననుఁ♦జన్మలు జ్ఞాతులు విప్రులంటిరా
నాయతనైభవంబుఁ స♦మాగతులై నమహీంద్రు లెల్లరుఁ
బాయనిపెన్మిఁ జూప నయి ♦ ప్రక్కలఁ గ్రిక్కిఱియంగ నొక్కటఁ. 188

క. ధర్మజుఁడు దీక్షితుండయి, కర్మారంభంబుఁ జేయఁ ♦ గడఁగి యపుడటఁ
నిర్మలమతి నొప్పారెను, ధర్మము మూర్తీభవించి ♦ దనరువిధమునఁ. 189

మ. వితతాంతిగ్బహిరంగణం బగునటఁ ♦ వీణాదివాద్యత్రయుల్
శ్రుతివేయంబుగ మ్రోఁగ విప్రనిగమ♦స్తోమస్వనం బొప్పె నా
నతమై నర్తకు లాడి రెల్లకడలఁ ♦ సంగీతసాహిత్యముల్
స్తుతిపాత్రంబుగ నుప్పతిల్లె త్రిజగ♦న్మోదావహం బై కనుఁ. 190

క. దివి దేవేంద్రునకుం బలె, భువి భువనత్రయైకవీర♦పురుషుం డగునా
ప్రవిమలకీర్తికి నున్నత♦సవము ప్రవర్తిల్లె నపుడు ♦ సన్మును లెన్నఁ. 191

వ. అట్టి మహారాజసూయాధ్వరంబున బ్రహ్మాఖ్యుం డగుకృష్ణద్వైపాయనుండు బ్రహ్మ
త్వంబును యాజ్ఞవల్క్యుం డాధ్వర్యంబును ధౌమ్యసహితుండును వసుపుత్త్రుం డగు
పైలుండు హోత్రంబును ధనంజయబుష్పభుం డగునుసాముం డౌద్గాత్రంబును వహింప
వారిష్యగణంబు ప్రతిప్రస్థాతయుఁ బ్రస్తోతయు మైత్రావరుణుండు నాగ్నీంధ్రుండు
నేష్టయు నున్నేతయు బ్రాహ్మణాచ్ఛంసియు గ్రావస్తుతయు నచ్ఛావాకుండునుం
బోతయుఁ బ్రతిహర్తయు నై నారదాదిమహర్షులును భీష్మాదిరాజన్యులును సదస్య
లై యుండ షడగ్నిసంయుతంబును సదక్షిణం బగునాసప్తతంతుక్రియాతంత్రం బధో
క్షజరక్షితంబు గా సకలజనానందకరంబు గా నుపక్రమింపంబడియె నప్పుడు. 192

సీ. ప్రాగ్వంశమున వహ్ని ♦ ప్రజ్వరిల్లఁగ వేల్చి, యుత్తరవేద్యగ్ని ♦ నొప్పు జేసి
వరుణేంద్రసోమాది♦సురల కాహుతు లిచ్చి, సంపూర్ణదక్షిణల్ ♦ సాగఁ జేసి

ధరణీసురుల నన్న◆దానంబునం దన్ని, ధనధాన్యదానముల్ ◆దనరఁ జేసి
గోభూశతసహస్ర◆కోటులు ప్రజ కిచ్చి, యెల్లధనంబులు ◆కొల్లఁ జేసి
తే. వేల్పుల న్నేలవేల్పులఁ ◆బొల్పు మీఱఁ, దృప్తులం జేసి ధర్మజుఁ ◆డాప్తవర్గ
మనుచు నెల్లర మన్నించె ◆నవని జనులు, నలరి రి ట్లధ్వరం బొప్ప ◆నయ్యె నంత.

ఆర్ఘాభిహరణ పర్వము.

చ. అవభృథ మైనవాసరము◆నందు మునీంద్రులు రాజచంద్రులుఁ
సువనసదంబునం బొదల ◆నారదముఖ్యులఁ గూడి ధర్మసం
భవుఁడు సమస్తఋత్విజుల ◆మన్నన సేయుచు నిష్టగోష్ఠుల
దవిలి యథోచితక్రియలఁ ◆దత్పరుఁ డై పొనరించె నెంచఁగ. 193

వ. అయ్యవసరంబున. 194

మ. అగుఁ గా దంచును సర్వభాష్యవిదు లన్యోన్యంబు శాస్త్రార్థముల్
దగ వాదింపుచు నుండ నింతలోనునం◆తశ్వేది సంపూర్ణబు
ద్ధిగతి న్నాకముఁ బోలె నందు యదువం◆శేశస్వామి చంద్రుండు నా
మొగి వెల్లం గని నారదుం డధికన◆మ్మోదమ్మునం బొందుచున్. 195

వ. తొల్లి బ్రహ్మలోకంబున వినియంశావతరణవృత్తాంతం బంతయు స్మరియించుచుం
దనమనంబున. 196

మ. విదితం బయ్యె నితండు కృష్ణుఁడు మహా◆విష్ణుండు భూభారమ్
బిదులం జేయుఁగ మత్స్యరూపమున నా◆విర్భూతుఁ డై పూతుఁ డై
యదువంశంబున వాసుదేవుఁ డగుచున్ ◆హర్షోన్నతు న్నాఁడు దు
ర్మదదై త్యాంశభవాళిలోర్వి ధరవ◆న్నక్షేపనాధ్యక్షుఁ డై. 197

వ. అని సాక్షాద్భగవంతుం డగువుండరీకాక్షునియందు దృష్టి నిగిడించి మగుడక భక్తిభరి
తాంతరంగంబున నెంతయుం బ్రస్తుతించుచుండె నయ్యవసరంబునఁ గురుపితామ
హుండు ధర్మరాజున కి ట్లనియె. 198

చ.* యజన మొనర్చి వంశజుల ◆కందఱకున్ సుకృతంబుఁ గూర్చి తీ
వ్రజితుఁడ వైన నిట్టిసమ◆యంబున నొక్కని కర్ఘ్య మీఁ దగున్
వ్యజనవిదూరి తత్కృతికి ◆ఋత్విజుఁడున్న వృథుఁడు గురుండు సం
యుజుఁడును స్నాతకుండును బ్రి◆యుం డనునార్వురు సర్వ్య లుర్వరన్. 199

క. వీఁ గొకవత్సరకాలం, బౌరయ వ్రతి యంచి యున్న◆యట్టిరి వలయున్
గౌరవవర నీసభ నగు,పూరుషులం దొకనిఁ జూచి ◆పూజింపఁ దగున్. 200

* కొన్నిప్రతులయందు సహదేవుఁడే కృష్ణునకర్ఘ్యమిచ్చినట్లున్నది.

వ. అనిన నజాతశత్రుండు దేవవ్రతున కిట్లనియె. 201

క. ఈయున్నసదస్యులలో, నాయొకఁ డెవ్వండు వేని ♦ కర్ఘ్యం బిడ నా
నీయెడ వివరింపుము తా, తా! యస శాంతనవుఁ డిట్టు ♦ లనియెం బ్రీతిన్. 202

శా. జ్యోతిర్మధ్యమునం దినేంద్రుఁ డనఁ దే♦జోదీవ్యదోజోబల
ఖ్యాతిన్ సభ్యులమధ్యమందు వెలుఁగుం ♦ గన్గొ మ్మహీకేశుఁ డే
పూతుం డీవసుదేవనందనుఁడె పో ♦ పూజ్యుండు లోకత్రయిన్
జేతశ్శుద్ధిగ నర్ఘ్య మి మ్మితనికిన్ ♦ శీతాంశువంశోద్భవా. 203

వ. అని దేవవ్రతుండు బోధించిన ధర్మతనయుండు కరంబు సంతసించి సహదేవోపనీతం
బగుసర్ఘ్యంబు విధిదృష్టవిధానంబున నర్చనీయుం డగుసత్యుతున కిచ్చిన నతండు ను
మతించి దానిం బరిగ్రహించె నంత నది యంతయుం జూచి సహింప నోపక చేదిదే
శాధీశ్వరుం డగుశిశుపాలుం డహంకరింపుచు శాంతనవుఁ బదరి వాసుదేవు నధిక్షేపిం
చుచు నుపాలంభనపూర్వకంబుగా ధర్మరాజున కిట్లనియె. 204

శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట.

ఉ. ఇంచు మహాత్ము లెందఱు మ♦హీపతు లెందఱు వందనీయు లై
యుండురు పార్థివాగ్రణుల ♦ నొప్పి ధరాభరణాయమాన నీ
కిందఱిలోన నెన్నఁబడ♦యిం గుఱి నిల్వక పోయె నిన్ను నే
మందును నందనందనుని ♦ కర్ఘ్య మెసంగితి వీతఁ డర్హుఁడే. 205

క. వృష్ణికులోద్భవుఁ డగునీ, కృష్ణున కర్ఘ్యము సేయఁ ♦ గేవలదూష్యం
బున్లాంఛనతేజ గుణవ, ర్ధిష్ణులు పాండవుల కిట్టి♦కృత్యము తగునే. 206

చ.* ముది మది లేనివీఱిడుల♦బుద్దులు నుద్దులు విశ్వసింపఁగాఁ
బాదలునె మీరు కొండికలు ♦ ఎో తలపోయరె ధర్మమార్గ మి
య్యాది కసు శాస్త్రదూషిత మ♦సత్యము ధర్మసుతుండ వీవె యి
ట్లదుమునఁ దప్ప చేసిన స♦హా! పెదవారలఁ జెప్ప నేటికిన్. 207

ఉ. చుట్ట మటంచు నెయ్యముసఁ ♦ జూతురయేనియు గోపసూతికిన్
బెట్టుఁడు పోయుఁ డాదరముఁ ♦ జెందుఁడు నించుఁడు సంచితార్థ మె
వ్వట్టున నెవ్వ రేమి యన ♦ వత్తురు మెత్తురు గాక యిట్టిదో
నిట్టి యసర్హుఁ డర్హుఁ డగు♦నే కొన సర్హుఁ ధర్మసందనా. 208

సీ. గుణవృద్ధు వృద్ధని ♦ కొలువంగ నెంచితే, వసుదేవుఁ డుండ నీ♦వాసుదేవుఁ
బ్రియతరుం డని వీరిఁ ♦ బిలిచి సేవించితే, మద్రరా జుండ నీ♦మాయకాని

* ఆదటు = మదము, గర్వము.

నాచార్యుఁడని భక్తి ♦ జూచి పూజించితే, ఘటజన్ముఁడుండ నీ♦కటిలచిత్తు
ఋత్విజుఁడని మెచ్చి ♦ మెడఁద హర్షించితే, వ్యాసు లిందుండ నీ♦దోసకారి
తే. స్నాతకుఁడని కొల్చితే ♦ శాస్త్రవిద్వ్సరుండు సనఘుఁడశ్వత్థామ ♦ యుండ వీని
రా జని తలంచి కొల్చితే ♦ రాజరాజు, ఘనుఁడు దుర్యోధనుండుండ ♦ ఖలుని వీని.

వ. మఱియుం గురుపితామహుం డగుశాంతనవుండును భరద్వాంశాచార్యుం డగుకృపుం డును గింపురుషాచార్యుం డగుద్రుముండును బాంధురాజతుల్యుం డగుభీష్మకుండును మద్రాధినాథుం డగుశల్యుండును జామదగ్న్యప్రియశిష్యుండును బలపరాక్రమనిర్జి తావనీశ్వరుం డగుకర్ణుండును లోనుగాఁ గలమహానుభావు లెందఱో నీయజ్ఞాయత్తసం బుధు బూజసేయు లుండ వారి నెల్లం గా దని వీని నే మని పూజించితివో యిదె మముబోంట్ల నవమానించుటయ కా యని వెండియును. 210

చ. కురువృషభుండు ధర్మజుఁ డ♦నుంజెఱ తేజుఁడు రాజసూయమున్
బురిగ నొనర్చు నంచు నరి♦వట్టి కనుంగొన వచ్చినార యీ
నరవరు లెల్లఁ గొల్ల యని♦నన్ భయ మందుచుఁ గాదొ యీయుధి
ష్ఠిరు యిట్టు వీరి కఁదలుకు ♦ నేగి దలంచుట నీకుఁ బాడియే. 211

క. జన్నంబునేఁ రాజుల, మన్నింపక యిట్లు సేయ ♦ మదిఁ దలఁచియ నీ
విన్నరనాథులఁ దెచ్చితి, వెన్నఁగ నీతప్ప గాదె ♦ యిందుకులేశా. 212

మ. విమలాగ్నిప్రవిభాగ్రహార్హలక్షణులనా♦నీవ్రతుండు గానట్టిచ
ప్లమతిం గృష్ణునిఁ బెద్ద చేసి యిటు య♦జ్ఞస్థాంగణంబందు సు
ర్ఘ్యముఁ గల్పించుటఁ జేసి నీ దయిత ధ♦ర్మిష్ఠత్వ మొక్కింతలో
సమసెం దప్ప ఘటిల్లె నింక నిను నిం♦ద్యాపాత్రు నా నొప్పనే. 213

వ. అని కృష్ణు నుద్దేశించి మఱియును. 214

శిశుపాలుండు కృష్ణు నుపాలంభించుట.

చ. బలము గలాఁడవుం గుమతు♦వా ల్లలవాఁడవు నీ వనుంగు నై
కలిగిన నెప్పఁజేసి యుప♦కారము గిల్పక పోవ నంచు నిఁ
దెలియక పూజ చేసెను యు♦ధిష్ఠిరుఁ డేఁ దగ నీని కంచు నా
కలరి గ్రహింతె సిగ్గటి జ♦నార్దన శ్వాసము హవ్యముం బలెఁ. 215

తే. మేటివిలుకాఁడ నని మిట్టి♦మిట్టి నడుమ, నలజరాసంధుని మహోత్సా♦హము మోస
చేసి చంపించి దోసంబు ♦ చేయఁగలి, నైతి నినుఁ జూచి యంతనే ♦ యనుము వచ్చు.

క. వేడికి చాలఁ గాసంగి, పోడిమిఁ గీడునకు నద్ద♦ముం జూపుగతిఁ
జూడ నతనిపు గీకుం, గూడిం యీరాజపూజ ♦ కువిధిం బడియెఁ. 217

చ. ముదుసలి సెప్పటల్ తనకుఁ ♦ బోలఁగఁ దోఁపనిభీరు విచ్చటల్
సుదతులపింపున న్మెలఁగు♦చుఁ మతిమాలిననీవు వట్టుటల్
పదుగురకు న్వినంబడఁగ ♦ వచ్చె నిహీ ముగురుఁ దురాసదుల్
చదురున నిందు మాద్యశుల♦సంగతియుం బరికింప దూష్యమే. 218

వ. అని శిశుపాలుండు రోఁజుచుఁ దనతోడిరాజులం గూడి సదంబు వీడి చనియె నంత వానిపిఱుందన చని మృదుమధురవచనరచనల ననునయించుచు ధర్మరా జిట్లనియె.

చ. పరుసము లాడరాదు శిశు♦పాల భవాదృశు లైనరాజు లి
వ్వీరుసను బెద్దలం దెగడి ♦ పల్కుట పాపము నా నెఱుంగుమో
విరస మి కేల నీకు గుణ♦వృద్ధులు వృద్ధులు వీర లెల్ల నీ
వరసినధర్మ మారయని♦యట్టిరె యిట్టులు నీకుఁ బోలునే. 220

చ. తగ దిది నీవు కొండికవు ♦ ధర్మ మధర్మము నేర్పరించి ప
ల్కఁగ నిసుమంతఁ జాల వధి♦కప్రతిభాన్వితుఁ డైనభీష్మునిఁ డి
ట్లగు సని వ్యాసముఖ్యులసు♦మఖ్యమునఁ హరిఁ బ్రస్తుతింపఁ గాఁ
దెగఁటఁ నీకుఁ జెల్లదు మ♦దిం గలహింపక శాంతినొందుమా. 221

వ. అని చేదిపతిం బట్టువఱుచుచున్నయజాతశత్రునిం జూచి శాంతనవుం డి ట్లనియె. 222

చ. పతితుఁడు వీఁడు వీని నిటు ♦ పట్టువడం బతిమాలు దేల భూ
పతికులభూషణా భువన♦వారసమర్చితుఁ డైనకృష్ణునిఁ
గత మరయంగఁ జాలక ని♦కారవికారవచోవిగుంభనన్
వితగఁ దిరస్కరించి కమ ♦ విప్రియుఁ డయ్యెఁ దొలంప నర్హుఁ డై. 223

భీష్ముండు శిశుపాలునకు బుద్ధి చెప్పుట

వ. అని శిశుపాలుదిక్కు మొగంబై. 224

తే. ఓరి శిశుపాల కృష్ణుఁ డ♦యోగ్యుఁ డర్హ
ణాసు కంగవి మూర్ఖు వై ♦ క్రమ మెఱుఁగక
మాక కాదు విను సమస్త♦లోకములకు
వందనీయుఁ డితఁడు భగ♦వంతుఁ డగుట. 225

తే. ఇట్లు త్రైలోక్యతులువ వీ ♦ వేమి లెక్క, వాఁడ వీకృష్ణుసంది భూ♦భార ముండె
నిటవయోవృద్ధు లుండిన ♦ నిత్తఁడె వృద్ధతముఁడ యంచును బూజించి♦తిమిర మూర్ఖ.

చ. ఖలుని బృహద్రథాత్మజుని ♦ గండడఁగించుట శౌరిత ప్పటం
చాలికితి ధర్మశాస్త్ర మది ♦ యుండఁగ నిమ్మెటు లట్టిదుష్టునిఁ

గలసిననిన్ను నట్టియెడఁ ♦ గాలునిప్రోలికి నంపకుంటయే
బల మగుత ప్పటంచుఁ దులు♦వా తెలివిం దెలియంగఁ జాలుఁో. 227

ఆ. గెలిచి పగఁజి గెలువఁ ♦ గలిగి తదీయుల, విడిచి పుచ్చె నెవఁడు ♦ విగ్రహమునఁ
గరుణఁ జేసి వాని ♦ కరయ నాతఁడు గురుం, డెఱుఁగు మోరి కృష్ణుఁ ♦ డెవఁడొ నీకు.

చ. అజితుఁ డొకండు లేఁడు హరి ♦ కారయ నిం దగురాజు లీగదా
గ్రజుకరుణఁ విముక్తిఁ గనఁ ♦ గల్గినవారె జగత్త్రయంబునఁ
భుజబల మోయఁ జాలినప్ర♦భూతపరాక్రమశాలి వీనిఁ
వృజినము లాడ నోరి యవి♦వేకమతీ యెటు సోరు వచ్చెరా. 229

ఆ. ద్విజులలోన జ్ఞాని ♦ వృద్ధు పార్థివులలో, వీర్యవంతుఁడైన్న ♦ వృద్ధు వణిజు
లంచువృద్ధు విత్త ♦ మధికంబు గలవాఁడు జన్మవృద్ధు నాల్వ♦జాతి వృద్ధు. 230

క. దానము దాక్ష్యము శ్రుతమున్, మానము శౌర్యంబు కీర్తి ♦ మహిమోన్నతియున్
జ్ఞానముఁ దుష్టియు బుష్టియుఁ, గానంబమఁ గృష్ణనంద ♦ ఘనుఁ డతఁ డొకఁడే. 231

ఉ. *ఉరుబలవిద్యలం గలిగి ♦ యుండినవాఁడు వివాహ్యుఁడు న్నరే
శ్వరుఁడు గురుండు ఋత్విజుఁడు ♦ స్నాతకుఁడుం బ్రియుఁడు స్మహేశ్వరే
శ్వరుఁ డని వీని కర్ణ మొ♦సంగితి మింతియ కాని బంధుతా
దరము పురస్కరించుకొని ♦ తచ్చనఁగా దని నీ వెఱుంగుమా. 232

క. ఒరుఁ డొక్కఁ డర్చితుఁ డయి, పరితృప్తిం బొందు నొకఁడ ♦ పరమేశ్వరుఁ డీ
హరి యొకఁ డర్చితుఁ డయినం, బరితృప్తిం బొందు విష్ట♦పత్రయ మెల్లన్. 233

క. ఇది యింతఁ యెఱిఁగి చేసిన, యది కాని యెఱుఁగక చేసి♦నదికాదుర దు
ర్మదచిత్త మాకొలంబునఁ, బొదలం డవిమర్శకుండు ♦ బుధుతం డయినన్. 234

వ. మతీయు నిమ్మహాత్మునిప్రభావసామర్థ్యంబు లెట్టి వంటివేని వినుము. 235

చ. సకలచరాచరంబులను ♦ జంపఁగఁ బెంప సృజింపఁ గ్గ్గయై
ప్రకటితసన్మహత్త్వమున ♦ భాసిలుచుండియుఁ దాఁజగద్విధా
యకుఁ డయి తుష్టి పుష్టి విజ♦యశ్రుతశౌర్యయశోబలాదులన్
సుకలతయుఁ మహత్త్వమును ♦ బొప్పడ నచ్యుతుఁ డొప్ప నెప్పుఁడున్. 236

తే. పంచభూతంబులును సదుల్ ♦ పర్వతములు
పురుషుఁడు మనంబు బుద్ధియు ♦ భువనములును
భువనస్థ ర్లు శశిగ్రహం♦బులు నినుండు
చుక్కలును దిక్కులును గాల ♦ మొక్కఁ డితఁడె. 237

* తచ్చన=కపటము.

సీ. అఖలవేదంబులు ♦ నగ్నిహోత్రముఖంబు, లరయ ఛందముల గాయత్రి ముఖము
మనుజకోటికి రాజమార్తాండుఁడు ముఖంబు, నదులకెల్లను మహార్ణవము ముఖము
సకలతేజములకు ♦ సప్తాశ్వుఁడు ముఖంబు, నక్షత్రములకుఁ జంద్రుఁడు ముఖము
పర్వతంబుల కెల్ల ♦ వరమేరువు ముఖంబు, ఖగముల కెల్లను ♦ గరుడి ముఖము

తే. క్రింద మీఁ దై మహాఖ్యాతిఁ ♦ బొందుపడిన, దేవలోకములకు నెల్ల ♦ దేవదేవుఁ
డచ్యుతుఁ డనాదినిధనుఁ డ♦వ్యయుఁడు సకల,నాథుఁ డీవసుదేవసం♦భవనుఁడె ముఖము.

చ. ఎఱిఁగి యెఱిఁగి యిట్టు లని ♦ యెల్లజగంబులవారు నోరిని
నెఱి భజియించుచుండ నవి♦నీతుఁడ వోశిశుపాల బేల వై
యెఱుఁగక బాలభావమున ♦ నిట్టులు ప్రేలితి గాక యెవ్వరున్
జూఱుకొన నిన్నుఁ బోలె మధు♦సూదను నాడఁగ సాహసింతురే. 239

వ. అని పలుకుచున్నసమయంబున. 240

చ. అరసి త్రిలోకపూజ్యుఁ డగు♦నచ్యుతు నర్చితుఁ జేసినాఁ మీ
వరకృతి కిం దొడంబడని♦వారిశిరంబుసయంబు నే నిదే
చరణముఁ బెట్టెదఁ బలుకఁ ♦ జాలినవారలు పల్కుఁ డంచు నే
డ్తొఱఁ గడకాలి నెత్తె సహ♦దేవుఁడు కోపసరీతభావుఁ డై. 241

ఉ. అత్తఱి నాసభాస్థలము♦నం దగుసందఱు బొమ్మలట్లు నో
రెత్తక చూచుచుండి రొక♦యింతటిలో సహదేవుశీర్ష మం
దొత్తుగఁ బుష్పవృష్టి పడె ♦ నుప్పరమందునునుండి మేలు మే
లుత్తమ మేలు మే లనుచు ♦ నుప్పతిలెం గమ దేవవాక్యముల్. 242

వ. అంత సర్వసంశేయనిరోక్త యుగునారదమునిచంద్రుం డాసదస్యమధ్యంబున నిలిచి
యి ట్లనియె. 243

క. ఏవాఁడు వాసుదేవుని, దేవానాం ప్రియవిహారుఁ ♦ దేజోమూర్తి
భావించి భజింపండో, జీవన్మృతుఁ డతఁడు వానిఁ ♦ జెల్లదు పలుకన్. 244

వ. అంత నాసహదేవుండు తక్కినుం గలబుత్విక్పృథుపూజార్హులం బూజించుచుండె
నాసమయంబున నేదిరాజసేనాధినాథుండు సునీథుం డనువాఁడు శిశుపాలప్రేరణం
బునం జేసి గోపారుణితాక్షుం డై లేచి. 245

క. సేనాపతి నే నుండఁగ, మాఁ యము చెడి యిట్టు లుంట ♦ మా నగునే యో
మానవనాయకులారా, ప్రాణము లివి యేల లెమ్ము ♦ ప్రశ్నం బెసర్వన్. 246

వ. అని పురికొల్పినం దగీయ లై క్షత్రియు లెల్లం గ్రుద్ధు లై చెలరేఁగి శిశుపాలుని
పక్షంబునఁ బడి సదంబు వీగి చని. 247

ఉ. కాదన కంఖితాడితమృగప్రభవర్యములట్లు క్రోల్చుచున్
యాదవపాండవాన్వయబలౌఘముతో నెదిరించి యజ్ఞభూ
తాదికముం బొనర్చుటకు నై గడకట్టి పెనంగ మొగ్గరం
బై దతిఁ జేరనున్న హరి యంతయుఁ జూచుచు నుండె నవ్వుచున్. 248

శిశుపాలవధపర్వము.

వ. యుధిష్ఠిరుండు నట్టిసంక్షోభంబు సూచి భీష్మున కిట్లనియె. 249

చ. అడరి వడిన్ మహేశ్వరమహాగ్నవ మిప్పుడు మేర మీఱి దుం
దుమురుగ సంచలించెడి నదూరమునం దదె చూడు మధ్వరం
బడజడి నంతరాయముల నందక యుండఁ బ్రజాపకారముల్
బొడమక యుండ నెట్లు చనుఁ బోలునొ చెప్పుఁ గదే పితామహా. 250

వ. అనినం గురుపితామహుండు పాండవాగ్రజున కిట్లనియె. 251

క. జడియకుమయ్య కురూద్వహ, జడు లెవ్వరు నెగ్గు సేయఁ జాలరు నీకున్
గడుమొనిఁ కుక్కలు సింగము, నడకింపం గలవె లోక మగ దెటనేనిన్. 252

తే. వృష్ణికులసంభవం బగు కృష్ణసింహ, మిట్లు నిదురించునట్లుండ నెఱుక లేక
మొఱుఁగు నీశిశుపాలాది భూమిపాలు, రెల్లఁ గుక్కలు కవియ ని మ్మేమి భయము. 253

మ. ఖలుఁ డీచైద్యుఁడు వీనికై వడిన యీకప్రాత్మ్యులుం గిత్తినిన్
శలభంబుల్ బలె వాసుదేవునెదురన్ సంధించుచున్నారు వీ
రల నెల్ల న్మురదానవాంతకుఁడు హై ర్యస్థైర్యహేమాద్రి న
వ్వలఁ గాలక్షయ మంకఁ జేయు నిమిషం బన్వచ్చు వీక్షింపుమా. 254

వ. అను నట్టిబెట్టిదంబు లగువచనంబులు విని దమఘోషనందనుండు మండిపడి యెల్లరు విన భీష్మున కిట్లనియె. 255

శిశుపాలుండు భీష్మునధిక్షేపించుట.

చ. ముదుసలివగ్గ వయ్య చలముం బలముం గలవాఁడ నోలె నై
వదరుచు నెల్లపార్థివుల వమ్ముగ నిట్టి బిభీషికోక్తులన్
బెదరుపడం బొనర్చి జడిపింపఁగఁ జొచ్చితె వంశపాసనా
బెదరుదురే సుధీరు లగు వీరులు నీ వనునింతమాత్రకున్. 256

శా. ఈడంబోవక పాండవేయు లెద నీహీనోక్తుల న్నమ్మి తా
రోడం గట్టినయోడ లట్లు కృతులం దోటాతెయుం జీకుతోఁ
గూడం బోయిన చీఁకుల ట్లురలి పెన్కుల్ చిక్కులం గూడ నీ
తోడం గూడిరి పెద్దచేసి తమసాధుత్వంబు నోకాలఁగన్. 257

మ.అగము లెక్కిన మెట్టుచుం బసుల నొ॥య్యం గాచుగోపాలునిఁ
భగవంతుం డని వెట్టిమొత్తినుమలఁ ॥ వర్ణించి కీర్తింపఁగా
నగు నీనాలిక వేయిచీలికలుగా ॥ నై పోవ రాదే యిట్ల
దగునే నీ కిటు ధర్మపుత్ర విడినచేఁ॥త లేసి చేయించుటల్. 258

వ. మతియు నీగోపాలుండు. 259

సీ. తనకుఁ బా లీవచ్చు॥దానిఁ బూతనఁ జంపె, బక్కయెద్దును గూల్చె ॥ బండి విఱిచెఁ
జివికినముదిమద్ది॥చెట్లఁ బడం గొట్టె, గాలిసోఁకుని నేలఁ ॥ గూల వైచె
నో రెఱుంగనిగోవు॥నుం జించిచెండాడె, గాడిదతోఁ బోరి ॥ గండడంచెఁ
దల్లితోఁబుట్టువు ॥ నల్లనఁ దెగటార్చెఁ, గొండముచ్చును గొట్టెఁ ॥ గొలఁకు మెట్టెఁ

ఆ. బుట్టపాటిగట్టు ॥ బూని తా॥ బై కెత్తి, పట్టి నేఁడునాళ్లు ॥ లట్టి యీతఁ
డిట్టిపనులు జోడు ॥ లెంచెఁడుపాటివే, యేటికొమ్మక వీని ॥ కేటి కింత. 260

ఉ. కొండల నాలఁ గాయుచును ॥ గుత్తుకబంటిగ మెక్కి మాంసముల్
మిండఁడు వీఁడు వెన్నలును ॥ మీఁగడ పాలును దొంగిలించుచుఁ
మెండుగఁ బియ్యఁబట్టి బలి॥మిం గలవేతల నంటి శూరుఁ డై
యుండుట విందుఁ గాని మతి॥యొక్కవిశేషము కల్మి విందుమే. 261

చ. మతియును గోద్విజాన్నదుల ॥ మానినులఁ శర ణన్నవారి మై
మఱచినవారి నమ్మి తన॥మాట మెలంగెడువారిఁ జంపినఁ
దఱి చగుపాప మంత్ర విబు॥ధప్రవరుల్ భవదుక్తి నార్ష్యముం
దొఱసినయాతఁ డన్నిట ఘ॥నుండె కదా యిది నీ వెఱుంగవే. 262

తే. కురువృషభునిచేత నకార్య॥కరణ మీవు, పట్టి చేయించితివి దానఁ ॥ బా త్రత చెడి
పూర్ణతను బాసి వితథ మై॥ పోయె మఖము, బళిర యెంతయధర్మత॥త్పరుఁడ వైతి. 263

తే. ఒరుని వలచినకన్నె నీ ॥ వొడిసి తెచ్చి, తిది యధర్మ్య మటంచు నీ ॥ వెఱుఁగ వైతి
విడిచె నీతమ్ముఁ డెఱుఁగుట ॥ వెడఁగ యిట్ల,వాఁడ వీవు ధర్మ్యపు సెప్ప॥వాఁడ వోటు. 264

తే. ఆలుబిడ్డలు లేక ని॥త్యము తృతీయ,మగు ప్రకృతియందు మెలఁగు చి॥హ్నంబు బరముఁ
గూడఁ జెడ నున్న ముదుసలి॥గొడ్డు వీవు, నీక తగు నెట్లు చేసిన ॥ లోకమందు. 265

చ. స్తుత మగు బ్రహ్మచర్య మను॥దొడ్డవ్రతంబును బట్టి తంట నీ
వ్రత మది యెట్టిపాటిది ధ్రు॥వంబుగ నీకు సపుంసకల్పమో
స్థితి చెడి యుంటయో కలుగఁ ॥ జెల్లెను గాని మఱొండు గా దిలన్
వ్రత మెదియుఁ ఫలింప దన॥పత్యున కియ్యది నీ వెఱుంగవో. 266

ఉ. సంతతయజ్ఞముల్ శ్రుతులు ♦ సజ్జనపూజలు సర్వకర్మముల్
సంతతిలోనిపోడశక♦ళం బురుణింపఁగ లేవు గావునన్
సంతతి సత్క్రియోత్తమము ♦ సంతతి లేనిజనుండు పాపి యీ
నింతటిపాపి వీవు నిను ♦ నేరు ప్రదర్శకుఁ డంచ్రు చెప్పవే. 267

వ. హోహో! దంభవ్రతనిష్ఠాగరిష్ఠుండ వగునీప్రసంగంబు వలన నొక్కవృద్ధరాజహంస వృత్తాంతం బుద్బోధకం బగుచున్న దది చెప్పెద వినుము. 268

సీ. కలదు తొల్లిట నొక్క♦కలహంస ప్రబలి సా,గరసమీపమునందుఁ ♦ గాఁపురముగ
ధర్మవేత్తనుబోలి ♦ ధర్మోపదేశ మా,వృద్ధానర్చను బఱి♦వితతి కెల్ల
జలపక్షు లవి దాని♦శాసనంబున నిల్చి, సేవించు నిచ్చలు ♦ సేమ మరసి
జంతుహింస యొసర్పి ♦ జంకెదుదాని కా,హారంబు ముఖ్యోద్దు ♦ నవి యొసంగు

తే. నెరల కేగెదుతత్తీ బక్షు ♦ లెల్లను దమ
యండముల దానికడఁ బెట్టు♦చుండు నెపుడు
నంచయును బక్షు లెడ యీట ♦ నెంచి గ్రుడ్డు
లెల్ల భక్షించి మొఱఁగు నే ♦ మేమొ యనుచు. 269

వ. ఇట్లు కొంతకాలంబు జరిగినవెనుక నొక్కనాఁ డక్కపటవృత్తం బెఱింగి యొక్కపక్కతక్కినవాని కావృత్తాంతం బంతయుం జెప్పిన నవి దానిమాట ప్రత్యక్షంబుచేసికొని రోసంబునం జేసి మాయావృత్తప్రవృత్తి మగునావృద్ధుం బట్టి వధించె న ట్లధర్మపరుండ వై ధర్మోపదేశంబు చేయునిన్ను నెప్పుడో పట్టి యీవసుంధరాధిపతులు వధియింపక మాన రని వెండియును. 270

చ. పొగడితి బట్టునోలె యదు♦పుంగవవీరము నే నెఱుంగనే
పగఅ జయించె నెందుఁ దలఁ♦ప న్వలెనే మగధేశ్వరుండు ముఁ
తగిలి జయింపఁడే యతనిఁ♦దాడికి వీఁడును వీనిచుట్టముల్
పొగరుతి పాఱరే నగర♦ముఁ విడి పోరున మాఱు లెన్నియో. 271

మ. తనచేఁ గామి నెఱింగి భీము విజయుం ♦ దాఁ గొంచు మాయావి యై
జని వంచించి వధించెఁ గృష్ణుఁడు దయా♦సాంద్రుం జరాసంధు న
ప్పని మే లెంతువె లోకకర్త యనుచున్ ♦ వర్ణింతువే వృద్ధు వై
వనితాధర్మముఁ జ్ఞాతి వే మనుచు ని ♦ న్వాక్కుత్తు నే నిం కిటన్. 272

ఉ. అచ్చము గానివృత్తి నిటు ♦ లైనసికృష్ణుని నిన్ను దుష్టునిన్
నిచ్చలు నమ్మి నీయుపుల♦నే శ్రుతులంచుఁ దలంచి పాండవుల్

నిచ్చల మైనసచ్చరిత ♦ లేశము నెంచక కించుమార్గమం
దుచ్చగతు లెచ్చడం బడి ర♦యో తలపోయ విచార మయ్యెడిఁ. 273

చ. మఱి నీవు వందివలెం బరులఁ బొగడి జీవించువాఁడవయేని చెప్పెద నాకర్ణింపుము.

సీ. స్తుతియింపు మంగనా♦ధునిఁ గర్ణు సహజకుం,డలకవచుని దాన♦కలితకరునిఁ
బొగడు మాహిష్మతీ♦పురవల్లభుని నాగ♦ధుని జెట్టిమల్లుని ♦ మనుజవిభునిఁ
గొనియాడుము జయద్ర♦ధుని దృఢవిక్రముఁ, గలితశస్త్రాస్త్రుని ♦ సలలితాత్మఁ
గొండాడు మఖిలభూ♦మండలాఖండలు, దుర్యోధనుని శౌర్య♦ధైర్యనిధిని

తే. మఱియు భగదత్తు భీష్మక♦మత్స్యరాజ,దంతవక్త్ర♦శకునిముఖ్య♦ధరణిపతులు
విపులకీర్తి♦ప్రతాపు లై ♦ వెలుఁగుచుండ, వారిఁ గా దని యాదవుఁ ♦ బాడ నేల.275

క. ముదుసలివగ్గవు గానఁ, మది చెడి పెడతలను బల్కె ♦ మహిం నెవ్వరు నీ
ముదిమాట ప్రకృతి యనుచుఁ, మది సమ్మిసవారు చెడక ♦ మానరు సుమ్మీ.276

వ. నీవు భూలింగశకుని బోలి పరులకుం జెప్పచుందు వది వినుము. 277

తే. కలదు భూలింగశకుని నా ♦ సలరుసల్ప, జీవి హింసవంతమునఁ దొల్లి ♦ చెప్ప వింటి
నది వలదు సాహసం బంచు♦ననిశ మొరులఁ,బలికికొంచును దిరుగు న♦ప్పాలమునందు.

చ. తనపౌరుషంచుసాహస మెం♦దం దలపోయదు పక్షి మాఁసముఁ
దిని మృగరాజు నో ర్తెఱువఁ ♦ దీరిసయప్పము దాని పన్నులం
గనఁబడుమాంసలేశమును ♦ గై కొని మెక్కుచు నుండు నట్లు నీ
వును బెరవారికి న్వినుతు ♦ బుద్ధులు బుద్ధి నెఱుంగ వింతయున్. 279

వ. అని శిశుపాలుండు రూక్షాక్షరవచసంబుల సధోక్షజాదుల సధిక్షేపించు చున్నసమ
యంబున. 280

మ. అలుకం బాదముఁదొట్టి మేను చలనం ♦ బందం గనుందోయియున్
జ్వలదగ్నిప్రతిమాన మై వెలుఁగ భూ♦తభూ♦కుటిం బెట్టి దం
డలు పొంగం బగసంబులు గొఱుకుచు ♦ న్గల్పాంతకాలుండు నా
దిలకింపం దగి భీముఁ డార్చెఁ ద్రిజగ♦ద్భీమంబుగా నయ్యెడన్. 281

మ. జగ మల్లాడఁగ సట్టు లార్చి త్రుటిలోఁ ♦ జై ద్యుం గ్రసింపంగ వే
గగతిం జూపుచునున్నభీముఁ గని గం♦గానందనుం డంతలో
నాగిఁ గే ల్వట్టి తెరల్చి యాఁగిన సతం ♦ సుప్యాంగువారాశి శీ
ఘ్రుగ మై వేలను దాఁటన ట్లతనిప్ర♦క్కం జిక్కి యుండె న్వగన్. 282

వ. ఇట్లు కృష్ణుం డయ్యును గురువృద్ధవాక్యబద్ధుం డగుభీమసేనుం జూచి చలింపక శిశు
పాలుండు నుశ్శీలుం డై నవ్వుచు నాపగాతనూజున కిట్లనియె. 283

ఆ. విసుము భీష్మ వీనిఁ♦విక్రమంబును నాప,రాక్రమంబు నిచటి♦రాజు లెల్లఁ
గని యెఱుంగఁ గలరు ♦ కనలెనునాప్రతా,పాగ్ని కీతఁడు శలభ ♦ మగును జువ్వే.

భీష్ముండు భీమునకు శిశుపాలునివృత్తాంతము సెప్పుట.

వ. అమ్మాటలు విని యుమ్మలించువడముడి నపశేమింపం జేయుచుఁ బితామహుం డతనికి ట్లనియె. 285

ఆ. తెలియు వినుము చేది♦కులమున దమఘోషు,నకును సాత్వతికిని ♦ నలుకరముల
తోడ మూఁడుకనుల♦తోడ వీఁడు జనించి,నప్పు డేడ్చె రాస♦భారవమున. 285

వ. అట్టి వీనివైకృతం బుపలక్షించి వీనితల్లిదండ్రులు చింతిల్లుచుం ద్యజింపం దలంచి యున్నసమయంబున నశరీరవాణి యి ట్లనియె. 287

మ. బలవంతుం డగు వీని కెవ్వరును నో♦పఁ లే రసాధారణో
జ్జ్వలతేజంబున నొప్పుఁ గావునఁ ద్యజిం♦పం బోక రక్షింపుఁ డ
వ్వల నెడ్డో యొకఁ డౌను మృత్యు వనుచుఁ ♦ వాక్రుచ్చినం బుత్త్రునం
దలివాత్సల్యమునఁ జనిత్రి మిగుల♦ సంతప్త మై యి ట్లనున్. 288

ఉ. మ్రొక్కెద భూతమా తెలియఁ ♦ బుచ్చుము వీని కెవండు మృత్యు వై
యెక్కడ నుండు నా బయ ల ♦ ది ట్లను నెవ్వఁడు వీని నెత్తుకో
మిక్కిలికన్నుఁ జేతులును ♦ మేదినిపైఁ బఱు వాఁడె వీనికిఁ
దక్కక మృత్యు వై యెసఁగుఁ ♦ దప్పదు నానుడి నిక్క మింతయున్. 289

వ. అని యశరీరవాణి పలికి మిన్న కుండె నసంతరంబ. 290

చ. వికృతపుబిడ్డ పుట్టె నని ♦ వీనిఁ జూడఁగ నెల్లరాజులున్
బ్రకటితబంధుతత్పరత ♦ వచ్చిన నద్దమఘోషుఁ డెల్లవా
రికిని గుమారు నెత్తికొనఁ ♦ బ్రీతి నొసంగును గాని మింటివా
కొకసమయంబునం దయిన ♦ కొందఁగఁ బోదు నిదర్శనంబునన్. 291

వ. ఇట్లు కొంతకాలం బతిక్రమించె నంతట. 292

క. తమమేనయత్త సాత్వతి, కొమరునిఁ గనె ననుచుఁ జూడఁ ♦ గుతుకముతోడన్
సుముఖు లగురామకృష్ణులు, సమయమునం జనిరి చేది♦జనపదమునకున్. 293

వ. అట్లు వచ్చినఁ గుశలం బడిగి వారి నాదరించి సాత్వతి తనకొమరుం బలరామున కెత్తుకొన నిచ్చినవెనుకం బుచ్చుకొని జనార్దనునుత్సంగంబునం బెట్టుటయును. 294

ఉ. మిక్కిలికన్నుఁ జేతులున ♦ మేను స్పృశించిరయంతమాత్ర న
మ్మక్క యనంగఁ బోమె మటు♦మాయముగా నది చూచి త్రస్త మై

పొక్కుచు వచ్చి సాత్వతి ప్రభూతభయమ్మున వేఁడుకొంచు నో
చక్కనితండ్రి నాకుఁ గల సాధ్వసముం దొలఁగించి ప్రోవవే. 295

వ. అని భయార్తయై ప్రార్థించినం బ్రసన్నుండయి జనార్దనుండు కరుణించి భయం
బుడిగి వరం బడుగు మది శక్యమైన సశక్యమైనం గాని యిచ్చెద ననుటయు
నామెయును. 296

ఆ. నీమఱంది వీఁడు నీ కనిష్టుం డయి, తప్పు చేసెనేని దయ దలిర్ప
సైఁచిపుత్తు ననుచు సద్వరం బొసఁగుము; గుణవరిష్ఠ నాకుఁ గూర్తువేని. 297

వ. అని ప్రార్థించుటయును. 298

క. అపరాధశతము సైఁచెదఁ, గృప గదుర న్నేనయుత్త కిష్టముగా నే
గృపణుఁ డయి వీడు నాకు, న్నిపరీత మొనర్చెనేని వినుమిటు తల్లీ. 299

వ. అని తొల్లి వీనితల్లికి యదువల్లభుండు వరం బొసంగె గావున వీఁ డన్యులచే నిహ
తుండు గాఁడు నూఱుతప్పులును నిండినవెనుకఁ బుండరీకాక్షుండె వీని గండడంచు
నని వెండియును. 300

మ. వరిగర్వంబునఁ జేసి యీకుటిలుఁ డాపంతేని చింతింప కీ
శ్వరులం బోనిమహానుభావులకు నాపద్వం బల్కి యెగ్గుల్ నిరం
తరముం జేయుచుఁ బోటుమానిసిబలెఁ దా విజ్ఞవీఁగుం జుమీ
హరితేజోంశ మిఁకం దాని నతఁడే హర్షంబుఁ బొందెడుఁ. 301

వ. అని పలికి భీష్ముండు శిశుపాలాద్యహితభూపాలు లెల్లరు విన నిట్లనియె. 302

చ. ఖలుఁ డయి చేదిరాజు మముఁ గా దనుచుండెను వానిపక్షమం
దలరెడువారినిం ద్రుణములట్లులు చూతుము మేము నావుడుఁ
గలఁగి తదీయ లీమునలి కష్టుఁడు దుష్టుఁడు వీని సైఁప రా
దలుక నహీంపుచుం బశుపు పట్టి వధింపుఁ డెల్లరుఁ. 303

వ. అని చెలరేఁగి పలుకుచున్న సమయంబునం జే యెత్తి భీష్ముండు వెండియు. 304

మ. హరిఁ బూజించితి ముత్తమోత్తముఁ డటం చద్దానికిఁ సైఁప కే
వ్వరు మాఱాడఁ గను లెఱ్ఱజేయ సగుచుఁ వర్తింతురో నార లు
ర్వర నుండం దలపోయ కున్న హరి నాహ్వానంబు గావింపుచుఁ
దురమున్ జేయ నుపక్రమింపుఁ డిఁక మాతో వాదు మీ కేటికిఁ. 305

వ. అనినం గర్వించుచు గర్వాంధుం డగుశిశుపాలుం డాలంబు సేయ నెంచి వాసుదేవుని
దిక్కు మొగం బయి యిట్లనియె. 306

చ. అరయ ననర్హుఁ డైనను ♦ సర్వునిఁగాఁ దలపోసి పాండవుల్
వరసభ సర్వ్యు మిచ్చి తమ♦వాసి దొలంచిరి వారితోఁ నిను
దురమున సోర్వ నుంటి నిదె ♦ దొడ్డగలాఁడ పరాక్రమంబునఁ
బరఁగుదువేని రమ్ము సను ♦ బాహుబలాఢ్యునిఁ దాఁకుదెంచఁగఁ. 307

ఆ. తగనివాని కిమట ♦ త ప్పది వారిది, తగనివాఁము కొంట ♦ తప్ప నీది
వారు నీవు తప్ప♦దారిని బడితిరి, గాన వధ్యు లైరి ♦ గాఁ దె తలఁప. 308

వ. అని గర్వించి పలికిన నలుక వొడమియుం దమకుపడక శ్రీకృష్ణుం డెల్లవారు విన
నల్లన ని ట్లనియె. 309

చక్రాయుధముచే శిశుపాలుండు చచ్చుట.

సీ. వినుఁము పార్థివులార ♦ వీఁడు ప్రత్యర్థి గాఁ, డరయంగ నామేన♦యత్తకొమకు
కాని నాతోఁ వైర ♦ మూనెఁ బ్రాగ్జ్యోతిష,మున కేము దాడిపో♦యిన నెఱిఁగి
ఘాతుకుఁ డై వీఁడు ♦ కాల్చె ద్వారావతి, స్త్రీబాలవృద్ధులు ♦ సిలుగు పడఁగఁ
దరుణులతోఁ రైవ♦తకమున భోజరా,జన్యులు విహరింప ♦ జంపె వారి

తే. ఘనుఁడు మాతండ్రి వసుదేవు♦ కూనరఁ జేయు,సర్వమేధమునకు విఘ్ను ♦ మానహిల్ల
నశ్వము హరించె సావీరి ♦ మందు బభ్రు,భార్యను హరించెఁ బాపస్వ♦భావుఁ డగుచు.

వ. మఱియు నాపరోక్షంబున సనేకాపకారంబు లొనరించి సన్నుఁ గారించె నేనును
సాత్వతి కిచ్చినభాసం ♦జేసి యపరాధశతంబు నింపువఱకు వీనిపై నలుగ కుంటి
నిపుడు మీసమక్షంబున వీఁ డాడినదురాలాపంబు లెల్ల వింటిరి కదా వీని నింక నెట్లు
సైఁప వచ్చు రుక్మిణి తన్ను వరింపక సన్ను వరించుటంజేసి నాపైఁ బగవట్టి వీఁ డిట్లు
ప్రవర్తించుచున్నవాఁ డని పలికిన నందుఁ గలవా రందఱు శిశుపాలు నిందించి రపు
డట్టహాసంబు సేయుచు శిశుపాలుండు గోపాలున కి ట్లనియె. 311

తే. స్త్రీసమపరాక్రమా నీదు♦భాసురోక్తు,లెల్లఁ దెల్లంబ యిది నీదు♦ప్రల్లదంబు
నిగ్రహానుగ్రహములకు ♦ నీ వెవఁడివు, చొంగనె ననుఁ సైఁచి కాచితె♦తొడరి మున్ను.

క.*నీవు ప్రసన్నుఁడ వైనం, గేవలకృద్ధుండ వైన ♦ గృష్ణా నాకుఁ
నీవలన నేమి యయ్యెను,నో విరికను దెమువ మాయు ♦ నొక్కఁడు గాదే. 313

క. నా కీయ నున్నకన్నియఁ, జోద్యాసి గ్గింత లేక ♦ క్షితిలమందుఁ
నాకంటె ఘనుఁడు లేఁ డని, వాఁకొందువు పంద ని న్నె♦వఁడు గనియించుఁ. 314

వ. ఇది యిట్లు కాక నీకు పరాక్రమంబ యున్నయెడల నీరాజన్యులసమక్షంబున
దొక్కమాఱు సూపుము చూత మని శిశుపాలుం డత్యంతదురాగ్రహగ్రసుం

* విరికను = పుష్పంగన్ను

డయి ప్రలపించుచుండె నాసమయంబున. 315

మ. *తలఁచెం గృష్ణుఁడు నెమ్మనమ్మున జగద్రక్షాతిదక్షప్రధా
వలితావక్రము విక్రమాపహృతభవ్యద్వేషకృన్నక్రిముఖ్
బలదాంతాసురచక్రముఖ్ వరమునీంద్రాపాటవీశుక్రముఖ్
విలసద్వైభవబద్ధశక్ర మవితోర్వీచక్రముఖ్ జక్రిముఖ్. 316

తే. తలఁచునంత నిజప్రభావలి దిగంత,రములు నిండ భయంకరారవము పర్వ
నరుణబింబము పూర్వాద్రి నవతరించు,నట్లు చక్రము కైసేసె హరికరంబు. 317

ఉ. అప్పుడు చక్రహస్తుఁడగు,నచ్యుతుఁ డిట్లను నోమహీక్షితుల్
చెప్పెద నాలకింపుఁడు ను,లీమసుఁ డీశిశుపాలుఁ డెన్నియేఁ
దప్పు లొనర్చె నే నితని,తల్లి కొసంగినబాస పూర్ణ మై
యొప్పె సహింప నింకఁ గను,చుండుఁడు మీ రని చూచెఁ జక్రముఖ్. 318

అ. అదియు భూనభోంత రావకాశము నిండ, మంట లెగయ వచ్చి మానవేంద్రు
లెల్ల నరయుచుండఁ, బ్రల్లదుఁ డగుశిశు,పాలుశిరము దునియెఁ గూలి పడఁగ.

వ. అంత నాశిశుపాలునిశరీరంబునుండి మహాతేజం బొంకు వెడలి వచ్చి యెల్లరును వెఱఁగంది చూచుచుండ సకలజగద్రక్షకుం డగువుండరీకాక్షునిశరీరంబునం బ్రవే శించె నాసమయంబున. 320

క. జడదములు లేక గగనము, పిడుగుల వర్షించె మిగులఁ బృథివీస్థలియుఁ
జడపులతో నద్రులతో, వడఁకెం జైద్యుండు కృష్ణు వడిఁ గలయంగఁ. 321

తే. అందుఁ గలయట్టిరాజులు కొంద ఱపుడు, పలుదెఱంగులఁ బడియును బలుక రైరి
పలుకఁ గలవారు మెచ్చుచుఁ బలికిరి హరి, జయజయధ్వని రోదసీస్థలము నిండె. 322

తే. అంత హరి శిశుపాలభూకాంతవరుని,మృతకళేబరమును సంస్కరింపఁ బంచి
యతనిపుత్రుని చేదిరాజ్యమునకు ననుఁ,రక్తమెయి రాజు గా నభిషిక్తుఁ జేసె. 323

రాజసూయపరిసమాప్తి.

వ. అట్లు శాంతవిఘ్నంబును సుఖారంభంబును జక్రాయుధసంరక్షితంబు నై రాజసూయ
మహాధ్వరవిధానంబు సమాప్తసంవిధానం బయి యున్నసమయంబున. 324

తే. అవభృథస్నాతుఁ డై సుమహావిభూతిఁ, బొంది పౌసఁగుచు నానందమున నెసంగు
పాండవాగ్రజుఁ గని రాజమండలి కను, సంతసించుచు నిట్లనె సంతరమున. 325

మ. జగ మగ్గింపఁగ రాజసూయమును శశ్వద్వైభవం బేర్పడఁ
దగ సాధించి లసద్విశాలయశముం దళ్కొత్త సమ్రాట్టు వై

* వక్రము = కుటిలము, క్రూరము. శుక్రము = అగ్ని.

జగతిఁ రాజులు నాజమీఢకుల మెచ్చం జేసి తీ వన్నిటఁ
సుగుణప్రాంచిత నీ ప్రభావగరిమఁ ♦ సూచింప సామాన్యమే. 326

క. ఏ మాహూతుల మై యిట, సీమహితాధ్వరముఁ జూచు♦నెఱి వచ్చి భవ
త్ప్రేమకుఁ బాత్రుల మైతిమి, మా మా రాష్ట్రీముల కరుగ ♦ మన్నింపు మిఁకఁ. 327

వ. అనిన ధర్మనందనుండు వారి నందఱ వేఱువేఱ గౌరవించి పూజించి వీరి విషయాంతంబు
వఱకు నంపివుచ్చుఁ డని తనవారి కాజ్ఞాపించుటయు నంత భీమ్మధృతరాష్ట్రుల భీమ
సేనుండును యజ్ఞసేను సర్జునుండును సపుత్రకుం డగునబలుని మద్రనాథుని నకు
లుండును గృపద్రోణాశ్వత్థామల సహదేవుండును విరాటభగదత్తుల ధృష్టద్యుమ్నుం
డును భార్యతేయుల ద్రౌపదేయసౌభద్రేయులును దక్కినవారిం దక్కునుం గలవారు
ననిచివుచ్చి రంత. 328

క. పూజితు లై తగువిప్రులు, యాజకులు స్నానులుఁ గొర♦వాస్వయతిలకుఁ
రాజాధిరాజు వీడ్కొని, నై జగృహంబులకుఁ జనిరి ♦ నయ మలరారఁ. 329

వ. బ్రహ్మక్షత్రియాదు లెల్లరునుం గదలి పోయినవెనుక వాసుదేవుండును ద్వారవతికిం
బయనంబయి ధర్మరాజున కిట్లనియె. 330

చ. మతిగలవాఁడ మైన నొక♦మాత్రపువాని కసాధ్య మై మహో
న్నత మగురాజసూయమునఁ బూ♦నర్చితి ధన్యుఁడ వై తి వెల్లభూ
పతులును నీవశంవదు ల♦పారయశంబున సార్వభౌముఁ డై
ప్రతి యిసుమంత లేక ధర ♦ భాసిలుచుందువు ధర్మనందనా. 331

ఆ. నేను పోయివత్తు ♦ నీ వస్రమత్తుండ, వగుచు రాజ్య మేలు ♦ ముఖులజనుల
కరయ సరయ ననిశ ♦ మనురంజకుండ వై, మెలఁగు చుండు మరిని ♦ మిత్రోఁ దెలిసి. 332

వ. భూతంబుల నెల్లఁ బర్జన్యుఁడుం బోలె బంధుమిత్రవర్గంబుల నెల్ల నీవు పోషించి రక్షిం
చుచుండు మనిన ధర్మజుం డతనికిట్లనియె. 333

ఉ. నీకరుణాకటాక్షమున ♦ నే క్రొవ్వగించితి రాజసూయముఁ
నాకు వశంవదుల్ సృపు ల♦నారతముఁ ధర నేన మేటి నై
కైకొని సర్వసౌఖ్య ము ల♦ఖండయశంబుసఁ బొంది పర్వితిఁ
నాకులముం బవిత్ర మయి ♦ న ల్వగు నోజగదేకవల్లభా. 334

క. నీవిరహము దుస్సహ మీ,నీవారికి నచటు వోక ♦ నిలు మనుటయుఁ గా
దేవలసు నున్నఁ గానీ, మావలనం జూచుచుండు♦మా మానాథా. 335

వ. అనిన విని మనంబునం దసురకృష్ణుం డతనిం గూడి కుంతీదేవికడకుం జని నీకొడుకు
లిప్పుడు సామ్రాజ్యంబు నొంది రేను బోయివచ్చెద నని యనుజ్ఞ పుచ్చుకొని సుభద్రా

ద్రౌపదులతోడం జెప్పి యంతఃపురంబునుండి వచ్చి స్నానసంధ్యాద్యనుష్ఠానంబు లొనరించి బ్రాహ్మణాశీర్వాదంబు లంది యంత. 335

ఉ. దారకసారథిత్వవినుతం బమలాశ్వనమేత మున్నత
శ్రీరమణీయ మంబుదవదిష్మరవాహ్యము తార్క్ష్యకేతన
స్ఫారము దేవయానసదృశం బగుదివ్యరథంబు నెక్కి తా
ద్వారవతీపురంబున కుదారగతిం జనె సాప్తబంధుఁ డై. 337

తే. ధర్మజుఁడు తమ్ములఁగుజ్జలుఁ ♦ దాను బాద,చారి యై పోయి కమదవ్వ ♦ సాత్వతప్ర
వరు ఁనిపి వచ్చి యిచ్చమై ♦ వాని కథలె, చదువుకొనుచు సుఖంబుండె ♦ సంతతంబు.

తే.*యాగదర్శనలాలసు ♦ లగుచు వచ్చి, యున్నవారలలోన దు♦ర్యోధనుండు
సొబలుండును మయసభా♦స్థలముఁజూది,మోహముఁ జేసి పో కుండి ♦ రీహ నచట.

వ. అని చెప్పిన విని నైమిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు చెప్ప మని సూతు నడుగుటయును. 340

ఆశ్వాసాంతము.

శా. †ఆధివ్యాధుల కాకరంబు తను వత్యల్పంబు కాలంబు సం
బోధించుఁ జముఁ డింతలోఁ జపలతం ♦ బొంగారి నే భారతా
గాధాబ్ధిం దరియింపఁ బూనితిని నీ♦కారుణ్య మంతేప నా
కాధారంబుగ నిచ్చి ప్రోవఁగఁ దే♦వా నిన్ను సేవించెదఁ. 341

గద్యము.

ఇది శ్రీమదభినవనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్నిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీ కృష్ణభారతంబునందు
సభాపర్వంబున ద్వితీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

* ఈచా=కోరిక. † పొంగారు=ఆతిశయించు.

శ్రీ

శ్రీబాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

సభాపర్వము—తృతీయాశ్వాసము.



మద్వేదోపనిషత్
సోమస్తుత ధృతసమస్త సుస్థిరమూర్తీ
సోమార్కానలతేజో
ధామ లసన్నామ సర్వధా సర్వేశా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు రాజసూయమహాధ్వరంబు నిర్విఘ్నపరిసమాప్తి నొంది యున్నసమయంబున. 2

మూకతపర్వము.

చ. ఘనుఁడు పరాశరాత్మజుఁ డఖండతపోధనుఁ డేగుచుం బ్రభా
తసమయునిఁ జూచి యిట్లనియె ధర్మసుతూభవ నీకుఁ బుణ్యమం
దనఁగను భారతాన్వయము ధన్యుఁడ వై తివి రాజసూయముం
బొనరిచి సర్వసంపదలఁ బొందితి సుఖపుము సార్వభౌముఁ డై. 3

క. చనియెదము మేము శిష్యులు, నవుఁగ ధర్మజుఁడు తాత కనియె మునీంద్రా
మనమును నందియ మొందొకఁ, డొరలిటు దానిఁ దీర్చ నొప్పును మీకున్. 4

వ. నాగమంబు నాను నివ్వాంతరిక్షపార్థివంబు లనుత్రివిధోత్పాతంబులం జెప్పి సుదుం
దొన్ని శిశుపాలుండు వసుసప్తకసంగతి నొప్పి వీనిఫలం బెప్పు డెప్పాటి సగునో
యనిన సతం డిట్లని కిట్లనియె. 5

మ. పదమూఁడేఁటిపొలుచక్కఁ దత్పలము నెఱ్ఱం జెల్లు నోరాజ నీ
కదు రెచ్చ న్మది ధార్తరాష్ట్రజనితా శ్యంతాపరాధంబుఁ ద
ద్రిదశద్వీపవతీసుతార్జున బలో ద్రేకప్రతాపంబుఁ గ
ద్దనుఁ బై మిగులఁ ధరిత్రి సకలక్షత్రక్షయం బయ్యెడిఁ. 6

మ.*ఒకస్వప్నం బగు నందుఁ జూచెదవు నీ ♦ వొండొక్కఁ డాకేకడ్
సకలేశుఁ భవుఁ గృత్తివాసు నభవుఁ ♦ స్థాణుం గపాలిం బినా
కకరుఁ దక్షిణదిక్నిరీక్షకు సజుం ♦ గైలాసకూటోపమాం
గకు నుగ్రుం ద్రిపురాంతకుం ద్రినయనుఁ ♦ గంగాధరుఁ ధూర్జటిఁ. 7

క. కాలము దురతిక్రమ మెఱ, నేలా చింతింప దాని ♦ కీ వీపృథివిం
బాలింపు మప్రమత్తుఁడ, వై లలి నీ కగుత సంత ♦ తాభ్యుదయంబుల్. 8

వ. అని పలికి కృష్ణద్వైపాయనుండు శిష్యసమేతుం డై కైలాసపర్వతంబునకు నిర్గమించె నంతఁ జింతాశోకసమస్వితుం డై ధర్మతనయుండు వేడినిట్టూర్పు నిగిడించుచు. 9

క. పౌరుషముఁ జేసియు నై, వారంభం బుడుగఁ జేయు ♦ టది వశ మగునే
పారాశర్యులు చెప్పిరి, తీరుగ సంతయును గాక ♦ తీరదు తెలియఁ. 10

వ. అని తదర్థంబు చింతించుచుఁ దమ్ములం బిలిచి దాని నెఱిఁగించి యిట్లనియె. 11

ఆ. తమ్ములార యిట్లు ♦ ద్వైపాయనుఁడు సెప్పి, చనిన దాఁ మదికిఁ ♦ శాంతి చెడియె
నేమి సేయువాఁడ ♦ నెటు వొత్తు నింకయుఁ, దోఁప దెల్లప్రజకుఁ ♦ దోఁచుఁ జేటు.

క. అని సర్వోత్కృవినా, శసముం గన నున్ననేము ♦ సన్నుతమతినే
మిని డిట్టినికృతిజీవన, ముస నేమిప్రయోజనంబు ♦ పొడమెఁబు చెపుఁడా. 13

వ. అని పలుకుచున్న పార్థివతల్లజునకు ఫాల్గునుం డి ట్లనియె. 14

క. మదిఁ జెఱుచునిట్టికశ్మల, ముదయింపఁగఁ జేసికొనుట ♦ యొప్పనె దేవా
యెది చేసిన నేమం బగు, నది చేయుం గడఁగు మిటుల ♦ యగు టేమిటికిఁ. 15

వ. అనిన ధర్మతనయుండు వెండియును. 16

మ.ఇది నామూలము నా విఁంబడితి నే ♦ నీనాఁటనుంగొలె నీ
పదుమూఁడేఁటలు నేరిచోఁ బరుసముల్ ♦ వల్కంగిఁబో నెట్టివో
ముదమున్ జూపెన నట్లు లున్నఁ గలుగం♦బో దేరికిం భేద మ
య్యుది లేకుండిన లేదుపో దురమ ఘ్నత్రోహప్రకాశంబునిఁ. 17

వ.‡అని తమ్ములయంగీకారంబున సమయంబు చేసి పాండవాగ్రజుండు పితృదేవసంతర్పణాదికం బొనరించి కృష్ణమంగళకార్యుం డై గృహప్రవేశంబు చేసి కొంతశాంతి వహించి యుండె నంత నట దుర్యోధనుండును సభాదర్శనలాలసుం డయి శకుని తోడం గొన్నినా ళ్లుండి దానిదివ్యాభిప్రాయంబుల కచ్చెరుపడి మెచ్చుచు నొక్కనాఁడు తా నొక్కరుండ సభాభవనమధ్యంబునకుం జని దుర్మనుం డై సంచరించుచు. 18

---

* రేకడ = రాత్రివిఱ. ‡ దుర్మనుఁడు = చెడ్డమనస్సు కలవాఁడు.

పాండవసభయందు దుర్యోధనుండు పరాభవంబు నొందుట.

సీ. స్ఫటికసంఘట్టిత స్థలము జలాశయ, మని వస్త్ర మెగఁద్రోచి కొని గమించె
స్ఫటికాంబుజములఁ బ్రస్ఫుటవాపి గని స్థలం, బని దొచ్చి నీటిలో నార మునిఁగె
సంవృతద్వారదే శము వివృతం బని, పొరఁ దలఁ గొట్టుపోఁ తొక్కి పడియె
వివృతంబు సంవృతం బవు ప్రదేశం బని, పడిఁ జని తలక్రిందు వడి వగర్చె

తే. సమతలం బున్నతం బని చక్క సడచి, యొకని మణిదీప్తి బెక్కుర బ్లూహా చేసి
లే న్నెఱుంగక ఖిన్నుఁ డై యున్నఁ గాంచి, నలుగురును నాల్గు తెఱఁగుల నగరి తగిలి.

వ. ఇట్లున్నతన్నుఁ బరిహసించువారిం జూచి చూడనియట్లు కోసంబుఁ గప్పిపుచ్చి నటించుచు సుయోధనుండు విష్ణుహృదయుం డై శబ్బిబ్బుపడం గని ధర్మతనయుండు వానికిం గట్టుపుట్టంబు లిచ్చి యంపిపుచ్చుటయు శతంబు నప్రహృష్టమనస్కుం డై పాండవుల వీక్షించి హస్తినాపురంబునకుం బోయి ధర్మరాజరాజసూయంబునకును వారి యపూర్వసభాభవనంబునకును సమృద్ధికిని సహింప నోపక నితాంతచింతాజ్వరసంతప్తచిత్తుం డై. 20

ఆ. కుసువఁ గునుక నొల్ల, కెడ లేనితాప మం,గకము లెల్ల నుడికి కమలఁ జేయ
ఖలుఁడు తా వివర్ణకాయుఁ డై కృశియించె, నాఁకనాఁట సుకము వీడి మాఁడి.

వ. ఇట్లు సకలోపభోగవిముఖుం డై దుర్యోధనుండు పాపవ్యవసాయపరాయణుం డై పరులతోడం బలుక కున్నం గని శకుని వానికి ట్లనియె. 22

ఆ. వత్స యేల నీకు వదనంబు కమ వాడి, వత్త లయ్యె నూర్పు నడయ నయ్యెఁ
బలుక వేల మాఱు పలికిన్ననీయేనియుఁ, గతి మ దేమి తెలుపఁ గదవె నాకు. 23

క. నే నీకు ముఖ్యతముఁడను, గాన న్నీలోనితాప కారణ మెదియే
గాసి నాకు వచింపుము, దానికిఁ దగునట్లు ప్రతివిధాన మొసర్తు. 24

వ. అనిన నెట్టకేలకు దుర్యోధనుం డతని కి ట్లనియె. 25

దుర్యోధనునిదుర్విచారము.

మ. అకటా యే మని చెప్పనాఁడనొకో మా మామ నాపుదాయాదికిఁ
సకలోర్వీతలముఁ వశానుగమ మై సమ్రాట్పదం బబ్బె ని
ష్ప్రకళాశోభిమ లైనతమ్ములమహా శౌర్యం బవార్యంబు లై
ప్రకటించెంగద పార్థివత్వము మహీం ద్రస్వింబు నిత్యంబుగ. 26

మ. సురగోత్రంబులయందునేఁ గలుగ దం చుం జెప్ప నొప్పట్టిరి
వ్యరహస్యాంచితశస్త్రకాంచనసభ ♦ వాస్తోష్పతిం బోల నై

చిరకీర్తిం గొని రాజసూయమును జే◆సెం ధర్మజుం డెల్లభూ
వరులుం గప్పము వెట్టి రర్థము లటఁ ◆ వైశ్యుల్బలెఁ బశ్యు లై. 27

చ. పరమపవిత్రుఁ డైనశిశు◆పాలుని సాత్వతముఖ్యుఁ డేయు మో
బురుషుఁ డొకండు లేఁ డచట ◆ భూపతు లెల్లరుఁ గోపతప్తు లై
పరఁగియు నార్మ్రమోలె నుసు◆వం దగి శాంతి వహించి మెచ్చి రొ
క్కరుఁడు నెదుర్వఁ జాలినటు ◆ గన్గొనఁ బోలఁడు గాఁ డె మాతులా. 28

చ. అరులకుఁ గల్గునట్టిసుమ◆హత్వమునుం బృథివీశ్వరత్వమున్
సిరియును బుద్ధియుం బలముఁ ◆ జెల్వనుఁ గన్గొని లోఁ సహించుచే
సరవరుఁ డైనవాఁ డరయ ◆ నాకిరి వారివిపాసలంబులే
శరణము లేమి సేయుదు సు◆శిక్షుఁడ నక్తిగలారు శాత్రవుల్. 29

తే. అరులబుద్ధియు నిజహైన్య ◆ మరసి యరసి, నేను స్త్రీఁ గాను స్త్రీఁ గాక◆పోను దెలిసి
పోల్పఁ బూరుషుఁడను గాను ◆ బూరుషుండఁ,గాకవో నిట్టు లుంటి లో ◆ శోక మంది.

క. నే నసహాయుఁడ నొకఁడం, గానం జాండవులసిరులు ◆ గనియు హరింపం
గానని వాఁడను బౌరుష,హీనుఁడ నై కుంద నైతి ◆ నిటు సుబలసుతా. 31

తే. పౌరుషము రిత్త దైవమే ◆ పరము తొల్లి, పాండవులపట్ల నే జేయు◆పను ల వెల్ల
వమ్ము లై వారు ప్రబలు లై◆వఱలి యకట, వ్యర్థభాషను వచ్చెఁ బో ◆ నాసు చటల.

వ. దానంజేసి యిట్లు క్రోధానలదహ్యమానాంతఃకరణుండ నై పరితపించుచుం బరంబు
నొంద నున్నవాఁడ ననిమాత్రంబ్రికం దెలియం జెప్ప మనిన నెకుని యిట్లనియె. 33

సీ. పాండుపుత్రులకు తమ◆భాగధేయంబుఁ, బడయుచుండిరి దాన ◆ వగిన నేల
ద్రౌపది వారికి ◆ దేవేరి లభియించె, ద్రుపదుండుఁ గొమకులుఁ ◆ దోడ గలరు
వాసుదేవుఁడు వారి◆వశవర్తి సరుఁ డన్ని,వలనను గాండివా◆దులను బడసె
మయుఁడు వారికి రత్న◆మయసభాభవనంబు, నంచితభక్తి ని◆ర్మించి యిచ్చె

తే. నధికసామర్థ్యము వారి ◆ చరులఁ గలిచి, రాజసూయముఁ జేసిరి ◆ రాజు లెల్ల
మెచ్చ రారాజసి కిట్టి◆మచ్చనంబు, పుట్టి పరిదేవనము సేయఁ ◆ బోలునె కట. 34

వ. అని మఱియును. 35

శకుని దుర్యోధనను నూఱడించుట.

మ. అసహాయుండను నే నటంచు నది స◆త్యం బగాని రాజేంద్ర స
ర్వసమర్థుండవు నీవు భ్రాతృ◆సమూహ◆ రాధేయుఁడుఁ గూడి యుం
డఁ సపుత్రుం డగుధర్మరాజు నృజియు◆ నే◆ సోమదత్తాత్మజుం
డసురు ల్నీ కిఁక నెంచి యుండ రిఁక లే◆ వో లోకసంహారకా. 36

వ. అనిన దుర్యోధనుండు శకునికిట్లనియె. 37

తే. నీవు నీయున్నవారట్లు ♦ నిలుతుఁగాని, పగఁ బోడింతు సకలభూ♦భార మేన
తాల్తుఁ బృథివీపతులు నన్నె ♦ కొల్తురమ్మహాసభాభవనమ్మునా ♦ కగును సామ్ము. 38

వ. అనిన విని శకుని సుయోధనుం జూచి వత్సా వాసుదేవద్రుపదాద్యతిరథమహారథ
సహాయసంపన్నులగునప్పాండవేయుల భండనంబునఁ జెండాడుట దేవగణంబులకైన
నశక్యంబట్లయిన యుధిష్ఠిరు నెట్లు జయింప వచ్చునో యది నే నెఱుంగుదు ననిన
దుర్యోధనుండనియె. 39

క. ఏరీతి సప్రమాదము, లోరిపులం గెలిచి జయము ♦ ధ్రువముగఁ బడయ్
నేరుతువో నీవు దానిం, గోరితి నెఱిఁగింపు నాకుఁ ♦ గుదురుగ మాతూ. 40

వ. అనిన శకుని వెండియు. 41

ఉ. అక్షము లాడఁ బ్రీతిగలఁ ♦ పాతఁ డెఱుంగఁడు దాన యెక్కువం
బేక్షణమందునుం బిలుతు♦మేఁ జనుదెంచెదఁ జూదమాడ నే
దక్షుఁడ ముజ్జగంబుల ను♦దారిత నాతని గెల్చి నీకుఁ గా
నక్షయ మైనతద్విభవ ♦ మంతయు నింతటిలోనఁ దెచ్చెదన్. 42

క. ఇది యంతయు నీతండ్రికి, మది కెక్కఁగఁ జేసి యాజ్ఞ ♦ మఱి మందితిమే
నిదె యింతలోన ధర్మజుఁ, జదురున నోడించి కొందు ♦ సంపద లెల్లన్. 43

వ. అనుటయు దుర్యోధనుండనియె. 44

తే. నే నివేదింప శక్తుఁడఁ ♦ గాను నీవు, పోయి కురుముఖ్యులకు యథా♦న్యాయముగను
నిది నివేదించి యొప్పించి ♦ హృదయతాప, మాఱఁ గరుణింపవే మా♦యల్లు నితని. 45

వ. అని ప్రార్థించిన సౌబలుండు దుర్యోధనుం దోడ్కొని ధృతరాష్ట్రునొద్దకుం జని క
మ్మెఱిఁగించి యిట్లనియె. 46

మ. మనదుర్యోధనుఁ డెంతయేనియు మదిన్ ♦ మా నేది చింతాపరుం
డనుదీనుండయి వాడి వత్తి లయి యుండ♦ నీవు నీ వెప్పుడున్
విని రప్పించి పరీక్ష సేయవుగదా ♦ వృత్తాంత మెట్లానతో
యని యైనం గనుఁగొమ్ము గా యనుచు డా♦యం ద్రోచె దుర్యోధనున్. 47

ధృతరాష్ట్రుఁడు కొడుకువిచారం బెఱుంగుట.

వ. అంత ధృతరాష్ట్రుండు నాతనిం బడవి చూచి యుదరిపడి యిట్లనియె. 48

మ. ఇది యేమయ్య మహామహేశ్వరుఁడ వీ♦వే చూడ నీయందె సం
పద లెల్ల న్నిలువంబడెన్ హితులు నీ♦భ్రాతల్ నినుం గొల్తు రె

ప్పదమందుం దినఁ గట్ట నుండెఁ గము లోఁపం బెందునుఁ లేదు నీ
హృదయం బిట్లు తపింప నేమిటికిఁ దం ♦ డ్రీ! నాకు వాఁకయవే. 49

వ. అనుటయు దుర్యోధనుండును. 50

మ. తినఁ గట్టం గల దంచు సంతసపడుఁ ♦ దీనుండు మాఁ ంబుసం
జనుఁ తేఁ డెప్పుడు నొడ్డ మించినమహై ♦ శ్వర్యంబు శౌర్యంబునుఁ
గొన నెంచుం గుతుకంబె పుట్టి కయి మే ♦ ల్గూర్చు స్నహారాజ నా
మ ుమందుం గలచింతె యింత యనుచుం ♦ భాషింపఁగా శక్యమే. 51

తే. చిత మృతునిఁ గాల్చిపుచ్చును ♦ జింత బ్రదికి
యున్నవానిని దహియించు ♦ నెన్న నట్టి
చింత నాహృదయంబుసఁ ♦ జేరెఁ బెద్ద
వ్యాధి యై మానుపం గాక ♦ వసుమతీశ. 52

క. మనచేతఁ బ్రతిష్ఠితుఁ డై, పొనరినధర్మజుఁడు నేఁడు ♦ పురుహూతుని మిం
చినవై భవంబు బుద్ధియుఁ, గొని ఘనుఁ డై యున్నవాఁడు ♦ కురుభూనాథా. 53

పంచచామరము. చతుస్సముద్ర ముద్రితోర్వి ♦ చక్రమందు విక్రమాం
చితు లదీయసోదరు ల్ప ♦ సిద్ధు లై ప్రవృద్ధమై
ప్రతిష్ఠఁ గొన్నరాజలోక ♦ రాజి నొంచి కప్ప ము
న్నతిఁ గ్రహించి తెచ్చి యిచ్చి ♦ నారు వైభవంబునఁ. 54

అ. మనసపత్నె ల్లఁ ♦ ఘనతరవై భవం,బునుఁ బొనర్చుచుండఁ ♦ గనియు వినియు
నలఁతులల్ల మేము ♦ పొలు పేది కృశియింప, వలసి వచ్చెఁ జువ్వె ♦ వసుమతీశ. 55

తే. వెలయ నెనుబదియెనిమిది ♦ వేలవిప్ర,వరుల కొక్కొ-కనికిని ము ♦ప్పండ్రు దాను
లుగ నొసంగి భరించు నో ♦ప్పగ యుధిష్ఠి,రాఖ్యుఁడు మహోగ్రహారము ♦ లందు నిలిపి.

తే. మఱియుఁ బదివేలగేస్తు లా ♦ మానవేంద్రు
సదనమునఁ బ్రత్యహంబును ♦ సాఖ్య మెసఁగఁ
బేర్మి భుజియింతు ష డ్రస ♦ పేతముగను
బంక్తులను నీరి బంగారు ♦ పాత్రములను. 57

ఉ. రాజకులప్రసిద్ధుఁ డయి ♦ రాజుల నెల్లర గెల్చి కప్పముల్
తేజుఁడఁ గొన్నధర్మజుని ♦ దివ్యసవం బగువేఁడ బుచ్చెఁ గాం
భోజుఁడు నిత్తకంబసన ♦ ముర్వరముఁ గజవాజిసంఘముఁ
రాజితరత్నకాంచనవ ♦ రార్థ్యరథప్రకరంబు డంబునఁ. 58

చ. వినుమతీయుం గలట్టిపృథ్వీపతులెల్లరు రత్నరాసులం
గొని బలి వెట్ట వచ్చి యట కుఱ్ఱ యమనందనుకొల్వుకూటమున్
జనుటకుఁ జోటు లే కవలిచక్కిని నిల్చిరి మూఁగి బాపురే
కని విని నే నెఱుఁగ నొక కాలమునాఁటికి నంతవిత్తమున్. 59

ఉ.*ఆకరణిం బ్రవర్తిలెడు సట్టిమహావిభవాంతమందు లో
కైకమనోహరం బగుమహాసభఁ గృష్ణుఁడు శంఖనర్వముం
జొక్కొని చేసె ధర్మజుని శీర్షమునం దభిషేక మారయన్
వేఁకి జనించిన ట్లయి తపించెను నాబహిరంతరంగముల్. 60

ఆ. లక్ష్మణంది గుఱువ లక్ష్మముగా మ్రొ్రాయ, నున్నశంఖ మధ్వకోత్సవదివ
సముల నెడము లేక నిమిషమునకు నూఱు,పరులు మెచ్చి వెఱఁగుపాటు దోప. 61

ఆ. అట్టివైభవంబు సట్టిసంపదయును, సట్టిసిరియు ధర్మ సమరనాథు
నొద్దఁ గాని వరుణునొద్దఁ గాని ధనపు,నొద్దఁ గాని చూడ మున్పెనాథ. 62

వ. అట్టివారిసిరిసంపదలం జూచి యెట్టు సైచి యుండు నని పెట్టు వాపోవుచున్న శకుని
వాని కిట్లనియె. 63

జూద మాడింపు మని దుర్యోధనుఁడు తండ్రిం గోరుట.

తే. †వగవకుము వత్స మీతండ్రి వల్లె యనిన, సశ్రేమంబున ధర్మజు నంతసిరియు
నొడిచి తెచ్చెద జూదంపుటుదుటు వన్ని, నానిఁ బిలిపింపు మిచటి కెవ్వలనఁ గాని. 64

క. అనవుడు దుర్యోధనుఁ డా,మనుజేంద్రుని కిట్టు లనియె మామామ కుర్వ
ఘనుఁ డందుఁ జూద మాడఁగ, ననుమతి నీ వలయు మాకు నవనీనాథా. 65

వ. అనుటయు నాంబికేయుం డొక్కం తచింతించి కొమకుని కిట్లనియె. 66

చ. తనయుఁడ నాకు మంత్రియును ధర్మవిదుండును దీర్ఘదర్శియున్
ఘనుఁడు వివేకియున్ ధిషణకల్పుఁడు నౌ విదురుండు వానికిన్
వినిచెద ధర్మమార్గమున వీడక మీకును వానికిన్ హితం
బనువడ నింతయుం దెలుపు నాతఁడు కార్యము నిశ్చయింపుచున్. 67

వ. అనిన దుర్యోధనుండు. 68

తే. విదురుఁ డేతెంచెనే నీకు బెదరు పుట్టఁ, జెప్పి జూదంబు వారించు సప్పఁ డేను
విడిచెదను మేను నీవును విదురుఁ డెపుడు, సుఖముగా భూతలం బేలుచును మనుండు. 69

క. నే నేమైనను గాని, మాసమున నింతచింత మసలదు నీకున్
మానుగ రాజ్యసుఖంబుల, నానుచు మీరిత్తఁ గూడి యలరెద వెపుడున్. 70

* వేఁకి=వ్యగ్రము. † ఉదుటు=ఉన్నతి.

వ. అని పలికిన ధృతరాష్ట్రునిమనుం బ్రణామోక్తంబు లయినదురోధనునయ్యార్తవచ
నంబులు విని తనమనంబున నతనిం గనికరించి తక్షణంబ యసల్పశిల్పకళాదక్షు లగు
శిల్పికులాధ్యక్షులం బిలిపించి వారి కి ట్లనియె. 71

చ. అడరెడువేయికంబములు ♦ నద్దపుఁదల్పులు నూఱుగుమ్మముల్
కడు సొగ సైనగోడలును ♦ గ్రాలఁగ నొప్పుచుఁ గ్రోశమాత్రపుం
బొడుగు వెడల్పునుం గలిగి ♦ పొ ల్పగునొక్కసభాస్థలంబు వే
గ్గడ నిట మా కొనర్చుఁడు సు♦పర్వులు మెచ్చఁగ సత్వరంబుగన్. 72

వ. అని నియోగించిన శిల్పులును శతసహస్రసంఖ్యాకు లగుజనంబులం గూర్చుకొని సర్వ
ద్రవ్యంబులును సంతరించి యత్యల్పకాలంబున నానావిధరత్నకాంచనసమంచితం బగు
నట్టిసభాభవనంబు నిర్మించి ధృతరాష్ట్రునకు నివేదించిన నతండు ద్యూతం బనర్థదా
యకం బని యెఱింగియుం గొనుకువలనిప్రేముడిం జేసి విదురుం బిలువఁ బంచి కార్యం
బెఱింగించుటయు. 73

విదురుండు జూదంబు తగ దని చెప్పుట.

చ. విదురుఁడు నంతయుం దెలియ ♦ విన్న యనంతర మన్నపావముల్
పాదలఁగ మస్తకంబునను ♦ మ్రొక్కి నయంబున నిట్లు వల్కెఁ నో
సదసదభిజ్ఞ జూడ మది ♦ సంతస మీయదు దాన భేదముం
గదిరెడు మైత్రిమై సుతులు ♦ గ్రాల నొనర్చుట పాడి నీ కిటన్. 74

క. భూతలనాథ వినుము సు♦హృద్ద్యూతం బని తలఁచి యాడ ♦ నొప్పదు దానన్
ప్రీతి చెడుఁ గలహ మొదవెడు, ఖ్యాతి చెడుం గులవినాశ ♦ మగుఁ బరికింపన్. 75

వ అనిన ధృతరాష్ట్రుండు. 76

ఉ. వారును వీరు నాసుతులు ♦ వారికి వీరికి రాదు భేద మే
కారణ మైనఁ గాని కుతు♦కం బగు నా కెద జూద మూరయం
గోరితి నాపగాసుతుఁడు ♦ కుంభజుఁ డేనును నీవునుం సభం
దీరుచ నుండ నేర్కు మెయి ♦ దీనిఁ బ్రవర్తిలఁ జేయు టొప్పుగన్. 77

వ. అని చెప్పుచున్న విదురుండు చేయునది లేక మిగుల నగలం బొగులుచు నాపగాతనూ
జునికడకుం జనియె నంత నిట నాంబికేయుండు దురోధనున కి ట్లనియె. 78

ఉ. ఉత్త బృహస్పతిప్రతిమ♦శాస్త్ర మెఱింగి హితంబు సెప్పవా
సుత్తముఁడుం గురుప్రవరుఁ ♦ డొప్పదు జూదము దాన భేద మూ
ర్ధత్తతి రాజ్యనాశ మగు♦నంతకు వచ్చును గాన దానినిం
జిత్తమునందు నిల్పకుము ♦ చెప్పినమాటలు విశ్వసింపుమా. 79

క. పితృపైతామహరాజ్యము, సగమై నీకయ్యె నీవు చదివితి శాస్త్రం
బతిమానుష్యవై భవమున, సతికితి నీ కించెచింత కవసర మగునే. 80

వ. అనిన దుర్యోధనుండును. 81

దుర్యోధనుండు తండ్రికడఁ బాండవులసిరికి దుఃఖించుట.

సీ. అతిలోక మగుపృథాసుతులసంపదచెంత, నారాజ్యసంపద నలును గాదె
సర్వసర్వంసహాసర్వస్వ మాయుధి,స్థిరునంద తిర మయి పరఁగె సూవె
హిమవంతమున సాగరమున నుండెమరత్న,రాసు లాతనియింటఁ గ్రాలు వించె
వైశ్యులుబలె నృపుల్ నశ్యులై వానికి, వివిధాగ్ర్యములు నరి వెట్ట లేదె

తే. వింటివే తండ్రి యిట్టియవిరళభాగ్య,వైభవంబున నింద్రుఁడై వసుధ నాదు
దాయ దసరారుచుండ నే రాయఁడ నని,చెప్పకొనుచు బ్రదికి యుంట సిగ్గుగాదె. 83

క. మును నేఁ గని విని యెఱుఁగను, జనవిభుఁ డగుధర్మరాజు సవనముసకుఁ జె
క్కొనరతనంబులపేళ్లివి, యని చెప్పం గలఁడె శేషుఁ డైనం దండ్రీ. 83

చ. మతియు విసం దగుమయుఁ డమానుషశిల్పకళాప్రవీణత
బఱి పగుమానికంబులను బన్ని యొసంగెను వారికిన్నభ
వెఱఁగగు దానివైభవము వీక్షణముం బొసరింప వేల్పులే
నెఱుఁగరు నాఁగ వచ్చుఁ దమ రెప్పము సట్టివిమానరాజముల్. 84

చ. జలము లటంచు నాసభ లసన్నిధికాంతులు సూచి పుట్టముల్
మొల కెగఁద్రోసికొంచుఁ జనఁ బోఁ గని భీముఁడు నవ్వె నట్టిచో
బలము గలాఁడఁ గామి శిఖపాలుని కొగతి పట్టు నంచు నే
వెలలితి నద్ది నాహృదయవీథి దహింపదె మక్కటక్కటా. 85

ఆ. మతి జలాశయంబు మణిదీప్తి గలస్థలం, బనుచు నడచి పడితి నందు నగిరి
ద్రోవదియును విజయుఁ డావలం దడి విడఁ, దాల్ప నిచ్చె నాకు ధర్మజుండు. 86

ఉ. గుమ్మము లేక గుమ్మ మనుకొంచు నడిన్ మొగమంచు డక్కనం
చిమ్మట గాఁగఁ దాఁకి మణిభిత్తి కనుంగొని దవ్వులం గవల్
నెమ్మది నూఁదిఁచుగతి నిల్చిరి నవ్వుచు భీమసేనుఁడుం
రమ్మిది మూర్ఖ మోనృపవరాయని కేకిన గొబ్బి బొట్టుగన్. 87

వ. ఇదియునుం గాక మతియు సయజ్ఞంబుఁ విరాటుండు సెండువే లేనుంగు లొసంగె
వసుదాసుండు పర్వతోపమాసంబు లగునిరువదియూఁగజంబులును రెండువే లాజానే
యాశ్వంబు లర్పించె ద్రుపదుండు పదునాలుగువేలదాసదాసీజనంబులును నూఁబదేలు

గజాశ్వరథంబులును గొంతరాజ్యంబు నొసంగె వానుదేవుండు పదివేలదాసజనంబును బదునాలుగువేలగజంబులును మహాగజయుక్తంబు లగునిరువదియాఱుమహారథంబులును వేనవేలు మహారత్నంబులును చిత్రరథుండు నన్నూఱు వాయువేగాశ్వంబులును మఱియు నంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ కామ్బోష బర్బర సౌవీర గాంధార పాళ మాళవ చోళ పాండ్య మగధ మద్ర కేకయ పుండ్ర ప్రముఖదేశాధీశ్వరులును బాహ్లీక తాళ్వ ప్రహ్లవ వశాతి మూలేయకుర్కుర వశేక తామ్ర లిప్తదౌవాలిక కృత కాల సుబల పారద కుణింద శిబి త్రిగర్త యూధేయ శక ఖర కంక రోమశ కాళియ కైరాత బర్బర యవన యమ కౌదుంబర చీన తాంబష్ఠ కోడ్ర హార హూణ మ్లేచ్ఛాదులును హైమవంతులును నీపానూపవాసులును వంకూతీరనివాసులును బార్వతీయులును సాగరకులును లోనుగాఁ గలవా రెల్లరును గజాశ్వరథరత్నకాంచనకంబళాదినానావిధోపాయశతసహస్రంబులు కరం బర్పించి రాజసూయదీక్షితుం డగుయుధిష్ఠిరుని సేవించిరి మఱియును. 88

క. అత్తత్తి దేశములం గల, మొత్త మటం జేరె ననుచుఁ ♦ బొగడఁగ నేలా
యుత్తరకురుపద్మకిలా, సోత్తరభాగములనుండి ♦ యుం ధన మబ్బెన్. 89

ఆ. మాధవుండు పార్థ ♦ మధ్యముఁడకు ధ, మనఁగ నేల ప్రాణ ♦ మైన నొసఁగు
మాధవాత్మ నరుఁడు ♦ మాధవుండును నరు, నాత్మ యనుచుఁ దెల్ల ♦ మయ్యె నధిప. 90

తే. అవనినాథ గలయాదిమ ♦ధ్యాంతజు లగు, నెల్లజాతులవారుఁ దా ♦ ర్ల్ల నల్ల
ధర్మజునిరాజసూయసం ♦దర్శనేచ్ఛ, వచ్చి రిచ్చటి కెంతయు ♦ వైభవమున. 91

ఉ. ఆవసుధాతలేంద్రునిల ♦యమ్మున నమ్మహువాసరమ్ములన్
భావ మెలర్పఁగాఁ దినని ♦వాఁడును ద్రావనివాఁ డలంకృతిం
బోవనివాఁడు సత్కృతులఁ ♦ బొందనివాఁడు నొకండు నేనియున్
భావనసేయ లేఁ డఖిల ♦వర్ణములందు నిజంబు వల్కితిన్. 92

తే. ఊర్ధ్వరేతస్కు లగుమహా ♦మోగులు పది, వేలు బంగారుపాత్రల ♦ వేలం ద
పుఁడు యుధిష్ఠిరుమఖవేదిఁ ♦ గుడిచి కర్ణి, నిష్టమృష్టాన్న మెంతయుఁ ♦ దుష్టిగాను. 93

క. స్నాతకులుం గృహమేధులు, ప్రీతిమెయిం బంధుమిత్ర ♦భృత్యులు సప్తా
శీతిసహస్రంబులు యమ, సూతిమఖాంగణమునందుఁ ♦ జూపట్టి రొగిన్. 94

క. కనవచ్చి యజ్ఞశాలం, దిను కుండిరయలఁతిదొట్టి ♦ తెలియఁగ నగుభూ
జనులం దా నాయుచుం, దినిపించుఁ యూజ్ఞసేని ♦ తిరుగుచు నెపుడున్. 95

సీ. అవభృథార్థము గంగ ♦ కరుగునప్పుడు కుంతి, పట్టిరథముఁ దోలె ♦ బాహ్లీకుండు
తెల్లనికాంభోజ ♦దేశరథ్యంబుల, లక్షించి కూర్చెసు ♦దక్షిణుండు

రథకూబరము వట్టి ♦ ప్రమనుఁ డై యడచె ని,ర్నిద్రతేజుండు సు♦ధీధనంజయుఁ
తనచేతధ్వజ మెత్తు♦కొని నెనువెంటఁ జె,చ్చెరఁ గాలినడ నేగఁ ♦ జేదిరాజు

తే. వీకఁ బావలఁ గైకొనె ♦ నేకలవ్యుఁ, డరయుచుం జనె నక్షముల్ ♦ విసటరాజు
మతియు సన్నహనోష్ణీష♦మాల్యములను, మసయుధిష్ఠిరునకుఁ బెట్టె ♦ మాగధుండు.

వ. అంతఁ గృష్ణద్వైపాయనుండును ధౌమ్యుండును జామదగ్నిసహితులగుదేవలాసితనార
దాదిదివ్యమునులం గలసి వేదమంత్రంబులు చెప్పుచుండ విశ్వకర్మనిర్మితంబును
నిష్కసహస్రసమంచితం బగువారుణశంఖంబుఁ శ్రీకృష్ణుండు ధర్మరాజు నభిషే
కించె నంత. 97

ఉ. అత్తఱి మంగళార్థము స♦హస్రశతంబులు డంబుమీఱఁగా
నొత్తిరి శంఖవర్యములు ♦ హొయారుగ దిక్కులు చిక్కటిల్ల న
య్యొత్తిడికిన్ నిశంజ్ఞు లయి ♦ యుండిరి పార్థివ లెల్ల నాకునుం
జిత్తము తత్తఱించె నది ♦ చెప్పెడుపాటిది గాదు భూవరా. 98

తే. తెగువ మూర్ధాభిషిక్తులు ♦ తెచ్చి పట్టి,చరిత్యనాసులు బహుసహ♦స్రములు విప్ర
వర్యులకు ధర్మ మందనుఁ ♦ డార్యవినుతుఁ, డోలి నర్పించె దక్షిణా♦కాలమందు. 99

క. అంచితగతి విప్రవరుల, కెంచి సువర్ణంబుఁ గూర్చి ♦ శృంగంబులపైఁ
బంచశతగోవృషము ల,ర్పించెం గాండీవధరుఁడు ♦ ప్రీతి దలిర్పన్. 100

శా. శ్వేతచ్ఛత్రము వట్టె నాత్యకి యముల్ ♦ వింజామరల్ నైచి రా
వాతప్రోద్భవుఁడు స్వరుండు వ్యజన♦ద్వంద్వంబు చేఁ బూని రు
ర్వీతిప్పల్ తగఁ గొల్చి రప్పుడు కురు♦శ్రేష్ఠుండు లోకత్రయ
ఖ్యాతుఁ డైనమహేంద్రుఁ డో యనఁగ నొ♦ప్పారెఁ యశఃకాముఁ డై. 101

మ. నహుషుండుఁ బృథుండు భగీరథుఁడును ♦ న్నాభాగుఁడుఁ నైన్యుఁడుఁ
బహుళాశ్వుండును యౌవనాశ్వుఁడును భా♦స్వద్రంతిదేవుండుఁ
మహిమం గొన్నయయాతియుఁ మనువును ♦ న్మాన్యాత్ము లెవ్వారునుఁ
బహి నాపాండవు ఓలి డన్న మొఱలం♦పం బోరు నిక్కంబుగ. 102

క. ఏవారు సాటి రా రను,కేవ హరిశ్చంద్రు డిల క♦డిందియశమునుం
గావించె రాజసూయము, భావింపఁగ నదియుఁ గొఱఁత♦పడు దీసి కలుక్. 103

క. ఏతాదృశైశ్వర్యము, ఖ్యాతియునుం బొంది దాయ ♦ నిరోష్ఠ్యమై
భూతలముఁ దనరం గని, చేతము దరికొంక యున్నె ♦ చెప్పుము తండ్రీ. 104

వ. అని వాపోవ్రకొమకుసకుం దండ్రి యి ట్లనియె. 105

ధృతరాష్ట్రుడు కొడుకును మందలించుట.

చ. విమలము కుమార నీహృదయవీధి విచారము పాండవేయులఁ
దొడరుము వారితోడిపగ తోఁ నిటు లుండుట పాడి గాదు వా
రొడఁబడ రాజి కట్టిసుగుణోత్తరులం గలఁగింప నెగ్గుఁ
గనుసరి వీవు దుందుమకుఁ బడ నెంచుట నీకుఁ బోలునే. 106

క. కనకమణిమయసభాస్థల,మునఁ బొనరుచుఁ గొలువుసేర బుద్ధియ యేనిఁ
బొసరింపించితి నట్టిస,భను గని మదిఁ గుదిరి నీవు పరఁగుము తండ్రీ. 107

ఉ. ఆతతయాగవైభవము నందుట కెంచితివేని యాజక
వ్రాతము నీమనోరథ మువశ్యము దీర్చెదు నీకునుం ధరి
త్రీతలనాథు లెల్లరును దెచ్చి యొసంగుదు రర్థజాల మో
తాత సుఖంబుఁ బొందు మను మెఁదం దలపోయకు ద్రోహ మెప్పుడున్. 108

క. న్యాయార్జితవిత్తం బది, యేమెడి సౌఖ్యంబు లెంచు నెల్లరికిను స
న్యాయార్జితవిత్తము వం,శీయులకుం దనకు హానిఁ జేయుం దలఁపన్. 109

తే. పరులదెస వోకెపుమఁ దన,పనులయందఁ, గడఁక నుద్యోగ మొనరించి చెనుగు విడిచి
యప్రమత్తతఁ గొని వినీ,తాత్ముఁ డై స,నాఁడు భద్రంబు లందెదు వసుధయందు. 110

వ. కావున నీవు నీభ్రాతృనరు లగుపాండవుల ధనార్థంబ వైరంబు వూని మిత్రద్రోహంబు
నేయక వారితో మైత్రి నెఱపి సర్వకామంబులుం దీఱి భద్రంబు లనుభవింపు
చుండు మనిన దుర్యోధనుండును. 111

దుర్యోధనుండు కొండొకరాజనీతిం జెప్పుట.

క. తనకుం బ్రజ్ఞ యొకించుక, తనరక కేవలము శ్రుతులధారులు పెక్కుల్
గనువారికి శాస్త్రస్థితము, పొనరదు దర్వీకిని సూప మున రుచిఁ దోఁచెన్. 112

క. స్వార్థము తిలకింప వెదఁ బ,రార్థమె తిలకింతు నీవహార్శమునఁ సన్
వ్యర్థమునఁ ద్వేషింతువ,పార్థము గల్గించి యేమి యుసవలయు నినున్. 113

చ. ఎఱిఁగి యెఱింగి యిట్లు నను నీవు భ్రమింపఁగఁ జేయుచుంటి వి
త్తజి నిది పోలుసయ్య వసుధాతలనాథ కుమారు నిశ్చయం
బెఱుఁగఁగనోటు లోకమున వృత్తము కంటెను రాజవృత్తపుం
దెఱఁగు విశేష మంచు గణుతించె బృహస్పతిధర్మశాస్త్రముల్. 114

చ. అరుల జయించి వారిసిరు లందెడువృత్తిమె ధర్మ మంచు సు
స్థిరమతి నున్నరా జరులఁ జెండుటకుం దలపోయఁ గాని త

ద్విరచసమం దధర్మ మని ♦ తెల్పినమాత్రస వారిమాటలన్
సరకుగొనం డెదన్ గుణవి♦చారణకుం బని లే దొకింతయున్. 115

ఉ. శత్రుఁడు మిత్రుఁ డన్ననుడి ♦ సత్కృతులం బ్రభవించు నెవ్వఁ డే
మాత్రముగాని తాప మెరు♦మానస మంటఁ జరించువాఁడెపో
శత్రుఁడు పుత్రుఁ డైనఁ దొలఁ♦చం జను నిం పొసరించువాఁడెపో
మిత్రుఁడు లాఁతి యైనఁ జెలి♦మిం గని చేకొన నొప్పు నెప్పుడున్. 116

అ. అరయ రాజధర్మ ♦ మైశ్వర్యములపట్ల, స్వపరబుద్ధి పట్టు♦వడఁగ నీవు
ద్రోహచింత యచటఁ ♦ దొడరనిచ్చుటయును, ధర్మహాని యనుచుఁ ♦ దలఁతు నెడఁద. 117

క. అద్రోహసమయ మొసఁగియు, భద్రంబిం బుచ్చ్ము ముచిఁ ♦ బరికింపక ని
ర్నిద్రాసిఁ గోసి చంపెఁ, రుద్రప్రియుఁ డైనవజ్రి ♦ హుతభుం డగుచున్. 118

చ. అలఁతి యటంచు వృద్ధి గొను♦నట్టిరిపుం దలపోయ కుండినన్
బలసి జగంబుసం గలుగు♦వారల నెల్ల నతిక్రమించి మెం
పులర నసాధ్యుఁ డయ్యెఁ బ♦రసంజ్ఞ మహీరుహమూలమం దిలన్
మొలచినపుట్ట చెట్టు తుద ♦ ముట్టి నశింపఁగఁ జేయు దానినిన్. 119

క. పగతురవృద్ధి యుపేక్షిం,పఁగ నెప్పటి కైన ముప్ప ♦ వచ్చెడు రోగం
బగు నల్ప మనుచు నుండిన, దిగ్ర్యంగుం గాఁ దెనరుని ♦ దివిదవృద్ధిన్. 120

ఉ. పాండవరాజ్యవైభవము ♦ ప్రస్తుతి కెక్కెఁ గా నసూనాటికిన్
మెండయి దాని నెట్లయిన ♦ నేఁ గొన నెంచితి నట్లు గానినాఁ
డుండిన నేమి నాయసురు ♦ లూడిన నేమి భరింపఁ జాల నీ
మండెడుతాపవహ్ని కని ♦ మ్రాన్పడి యుండిన సౌబలుం డనున్. 121

చ. కలఁకయి డేల నీమడికిఁ ♦ గారవరాజకుమార పాండుపు
త్రుల నొకవేల్మిడిన్ గెలిచి ♦ తోకొని వచ్చెద వారిసంపదల్
ఫలకము విల్లు పాచికలు ♦ బాణము లాట రణంబు గాఁగ నే
నిలిచెద రంగమధ్యమున ♦ నీబల మేటికిఁ గార్యసిద్ధికిన్. 122

వ. అని దుర్యోధనుండు వెండియు. 123

క. ఇతఁడు మదుత్సాహించుచుండెం, గృతి గావున జూచి మాడ ♦ నిపు డాజ్ఞ యొసం
గితివేని వారిసిరులన్, క్షితి లేకి హరించు ననిన ♦ గారవవిభుఁడున్. 124

వ. నేను విదురుననుమతంబున నుంకువాఁడ నతండు దుర్యోధనుండు కలహకారణం బని
వాక్రుచ్చి నాకును దానంజేసి బలవద్విరోధం బగు నని తోఁచినది కావున నీవు

నీయనర్థదాయకం బగునర్థంబునఁ బుద్ధి చొనసీయక సుఖంబుండు మనిన సతంబు
వెండియును. 125

చ. ఒరునిమతంబుసం దనమహోన్నతకార్య మొనర్చఁ బోలునే
యొరునిమతంబు స్వీయమగ మొక్కఁడు వ్రాఁ వినురుండు పాండుభూ
వరసుతపక్షపాతము, బల్మి భవన్మతి తాఁకుమాఱుగా
నరుగ నొకర్చి వాఁడు హితుఁ డంచుఁ దలంచుట నెట్టి కాదొకో. 126

తే. జూదము పురాణములయందుఁ, జూడఁబడను
దాని దోషంబు విడుము గాధ్వగనము
దివ్యపద మగుఁ గావున, దేవ పాండ
వేయు నిందుల కీవు రావింప వలయు. 127

తే. అట్టినిపుణుండు మామామ, యక్షములను, శ్వాలుచుండొక్క వెలుచు వాఁరలసమస్త
వైభవంబును నీ విందు, నవలి శంక, జూదమున కాహ్వ యొసఁగుము, కాదు నాక. 128

వ. అని పలికిన బుత్ర మోహంబునం జేసి యవివేకి యైనధృతరాష్ట్రుండు దైవంబు
నిందఁ భాంబు వైచి విదురుం బిలిచి యిట్లనియె. 129

ఉ. ఎమ్మెలు మిన్న రన్నియుల, నెంతయు వింతగ నొప్పసీసభన్
దమ్ములలోన ధర్మజుఁడు, తా నరుదెంచి కనుంగొనంగ నా
నెమ్మది సంతసం బగు ననింద్యముగా నిట జూద మయ్యెడిన్
దమ్ముఁడ వాని నిందులకుఁ, దప్పక పోక్కాని రమ్ము పో మ్మిఁకన్. 130

విదురుండు జూదమాడ ధర్మజుం దోడ్కొని వచ్చుట.

క. వడి నిలవారువములఁ బ్రాపుసుఱదం బెక్కి ఖండవప్రస్థము ని
ష్పుడ సనాడఁ బొమ్మని ధర్మజుఁ, దొడికొని గ మ్మొనరుపు వలకిఁ దొడరికు మింకన్. 131

వ. అని నిజసాగించిన విదురుండు దుర్యోధనుండు సురత్రిక్రమం బగుదుర్థం బని యెఱింగి
చేయునది యెద్దియును లేక పయనం బై యింద్రప్రస్థపురంబునకుం జని ధర్మజునకుం
బొడసూపుటయు సతం డతని సతిభక్తిం బూజించి యిట్లనియె. 132

తే. అనఘ నీరాక రాక యై, తనరు మాకు, నికు నివారికిని సౌఖ్యమే కదియ్య
కొడుకులును దాను గుశలియే, కురువిభుండు, పెద్దవాఁడనుఁడి నుండ్రి, పిన్నవారు.

వ. అని యడిగిన విదురుం డిట్లనియె. 134

మ. పురుహూతప్రతిమానుఁ డై నుతశతాంభుం దాను సౌఖ్యంబునం
గురునాథుం డెసఁగు న్మనంబునను నిశ్చలఁ లెస్స మేలాను ని

ప్రారిమం ద్వత్సభఁ బోలుతత్సభ సుహృద్భ్రాతంబు వర్ణించు ని
న్నాదియం దమ్ములతోడ రాఁ బిలువ ని న్నంచెం బ్రియం బేర్పడన్. 135

క. ధృతరాష్ట్రుఁడు సుతు నానుమతిఁ, బ్రతి లేనివిధంబునఁ సంభరం బొసరించెం
గితవులతోఁ బట జూదము, సుతు లందఱుఁ గూడి యాడఁ జూడఁ దలంచెన్. 136

చ. అనిన యుధిష్ఠిరుం డనియె నార్య మనోదర మెన్న విగ్రహం
బున కగుఁ గాఁ నెవ్వరును భోలు దలందురు నీవు దానిఁ బో
లుము యని యెంచితే మనము లోవివరింపుము మేము నిముడి
వినయము న్మెలంగెదము నీనె గురుండవు మాకు సన్నిటన్. 137

వ. అనిన విదురుండు వెండియు. 138

ఉ. ద్యూత మనర్థమూల మని పోఁపక పోవదు నాకు దానిపైఁ
బ్రీతిఁ దొఱంగుఁ డం చుమహిఁ బెక్కులు చేసితి నేఁ బ్రయత్న ముల్
నాతరి మయ్యె నాఁబడమ నన్నిటఁ బుచ్చెను చోడితేఱ ని
న్నాఁటిమ వచ్చితిం దెలియు మంతియు వింతగ నంతకాత్మజా. 139

వ. మఱియు నాకర్ణింపు మట నీతో జూదమాడుటకు నక్షవిద్యావిశారదులు శకుని
వివింశతి చిత్రసేన సత్యవ్రత పురుమిత్రాదులు గల రందఁ బ్రధానకితవుండు శకుని
యనిన విని యుధిష్ఠిరుండును. 140

చ. అధికభయావహాల్ కితవ లచ్చట నుండిరి పెచ్చు పేగి వా
రథములు మాయ వన్నఁ గల రక్కట సర్వమునుం బ్రవర్తిలు
న్నిధివశ మై స్వతంత్రత జనింపదు మానిసి కెట్టివాని కే
విధమున నైన వచ్చెదను బిల్చిరి కావున జూద మాడఁగన్. 141

తే. శకునితోఁ జూదమాడ నే సమ్మతింప, వాఁడు క్రూరుఁడు మెంతకే నోడఁ డకట
పిలువఁబడి ద్యూతసభ కేఁగ వలయు నట్టివ్రతిము శాశ్వతి మైనాకు వచ్చుచుండె.

వ. అని కృతనిశ్చయుం డయి తనతోఁ గాఁ దగినవారి నెల్ల రా నియమించి నాఁడు గడపి
మఱునాఁ డరుణోదయంబున ధర్మాతిశయుండు తమ్ములుం బరివారముల్ నంటి కొలువ
బ్రాహ్మణుం బురస్కరించుకొని బ్రహ్మపురస్సరంబుగాఁ బయనం బై పవమానపరిసిద్ధ
మహాహ్యాయత్తం బగురథోత్తమం బధిష్ఠించి విదురునితో హాస్తినపురంబున కరిగి
భీష్మ ద్రోణ కృప శాశ్వత్థామ సోమదత్త కర్ణ శల్య శకుని సైంధవాదినమేతం బయి
దుర్యోధన దుశ్శాసనాదికురుకుమారశతపరివృతం బయి యున్న ధృతరాష్ట్రగృహం
బునం బ్రవేశించి తమ్ములుం దానునుం దల్లిదండ్రులకుం దక్కఁ దెద్దలకుం దద్దయు
నభివందనం బొసరించి దీవెనలం బడసి తదనుమతి వేఱువేఱ విడిదల నిడిసి రంత.

ఆ. స్త్రీశతంబుతోడ ♦ దీపించుద్రౌపది, నరసి కురుకులమార♦తరుణు లెల్ల
సంతరంగమందు ♦ నామెసమృద్ధికి, నోర్వఁ జాల రయిరి ♦ గర్వ ముడుగ. 144

వ. పాండవులు నట వ్యాయామపూర్వకంబు లగునాహ్నికకర్మంబు లెల్లం దీర్చి దివ్యచం
దన చర్చితాంగు లై సుఖభోజనంబు గావించి వేణువీణాదిమంగళవాద్యంబు లాలకిం
చుచు హంసతూలికాతల్పంబుల శయనించి నిద్రించి రంత బ్రభాతంబునఁ గాల్యకృ
త్యంబు లొనరించిసయసంతరంబ. 145

చ. సురుచిరచిత్రరత్నపరిశోభిత మైనసభాస్థలంబు పెం
పొయ యుధిష్ఠిరప్రభృతు ♦ లందఱునుం గితవాభిహూతు లై
పరువడి నేగి నల్లడల ♦ భాసిలుగద్దియలందు నిల్చి త
ద్వరకృతి కిచ్చ మెచ్చుచుఁ బ్రవర్తిలి రెల్లరు నిష్టగోష్ఠులన్. 146

వ. అయ్యవసరంబు శకుని యుధిష్ఠిరుం జూచి యి ట్లనియె. 147

శకుని ధర్మజుని జూదమాడు మని కోరుట.

చ. నృపవర యీసభాస్థలిని ♦ నిండిరి రాజులు జూదమందు నీ
నిపుణతఁ జూచునిచ్చమెయి ♦ నిల్చిరి వీరిమనోరథంబు దీ
రుపు మివె సాచికల్గొనుము ♦ రో యిము మెద్దియునేని వేడ్క మై
నిపుము దుర్యోధనంబు వెల♦యింపుము నింపుము సొంపుఁ బెంపునున్. 148

వ. అనిన వాని కయ్యజాతశత్రుం డి ట్లనియె. 149

ఉ. క్షాత్రము పౌరుషంబుఁ గల♦జాతికి నీకిత వేష్ట మక్షవి
ద్యాత్రయి నీచ మందున ని♦హంబుఁ బరంబుఁ జెడు స్మహాఘ మై
పాత్ర మటంచు నీ విపుము ♦ ప్రస్తుతి చేసెదు దాని నిస్పిరో
శత్రుకవిద్ధనం బది ప్ర♦శంసకు సర్వమటోయి సాబలా. 150

తే. ద్యూతము సధర్మముగఁ జేయ ♦ దోష మగును
ధర్మముగఁ జెయ ధర్మయు♦ద్ధంబు నోజ
రాజులకుఁ బుణ్య మనుచు శా♦స్త్రంబునందుఁ
దెలియ వచియించె నసితుండు ♦ దేవలుండు. 151

వ. అనిన సాబలుం డతని కి ట్లనియె. 152

తే. అతిహృదయుం బెజీంగిసు♦యత్రుఁడు లోక, మెఱిఁగి పట్టిడ యని వాని♦నెఱిఁగి కొంద్రు
జనులు కొంతేయ నీ కిట్లు ♦ చనునె దాసిఁ, గడవ నాడితి నీబుద్ధి ♦ పెడతలఁ బడి. 153

మ. బలసీసుండు బలాఢ్యులం గెలిచి వి♦శ్వప్రస్తుతుం డై యశం
బలనార న్వెలుఁగొందు సందు నికృతిఁ ♦ భావింపఁగా నొప్పనే

విలసద్ధర్మము కాదె జూద మెనఁగ ♦ విజ్ఞుఁడు మర్మజ్ఞుఁ డై
తెలివిం జూపును దాఁ మోస మని వాఁ♦దింపంగఁ బో రెవ్వరున్. 154

క. ద్యూతము నికృతిభయ మిటు, నీతలఁపున నుండెనేని ♦ నృపవర భీరుం
డైతివి పో మ్లుగుము నా, నాతఁడు సొబలున కిట్టు ♦ లనియెఁ గడంకన్. 155

శా. ఆసూతుండును ద్యూతకర్మమున కే♦ సం దోడి పో నోపఁ డి
ట్లూహాపోహము సల్పించితిని గా ♦ కో పైపైఁ దప్పైన సం
దేహింపన్ బలనగ్నరంబు విధి వ్రే♦దీయంగఁ గా దిప్పు డిం
దేహంవీరునిఁ జోడ నాడెదఁ బణం♦ బేమో వచింపం దగున్. 156

క. నాపుత్రు దుర్యోధను డను, నే మిత్తము వెట్టువాఁడ ♦ నీతోఁ నాకై
దేవసము నేయు సొబలుఁ, డేనల్ల రు జాలి నాకు ♦ నిష్టుం డగుటన్. 157

వ. అని యుఁ బ్రమాణమిగఁ బొడ్డిం గని యుచ్చిరుం గొకనికై మతియొకరుఁ జూడ
మాఁటల విషమం బై వ నే నిదె సన్నద్ధుండ నై యున్నవాఁడ నని సాగరావర్తసంభ
వంబు లగుమణిహారోత్తరోత్తమభూషణంబు లొడ్డి యున్నసమయంబున సటకు నాం
బికేయపురస్సరంబుగా భీష్మద్రోణాదివిమరులు వచ్చి యుచితాసనాసీను లై సువ్యా
ద్యూతంబు ప్రవర్తిల్లం జూచుచుండి రంత. 158

ధర్మరాజు శకునితో జూదమాడుట.

ఆ. అక్షతత్త్వవేత్త ♦ యగుసొబలుం డుప్పు,ములు గ్రహించి దోలిచి ♦ గెలిచితి నని
పెద్దకేక వైచెఁ ♦ బృథపెద్దకొన కంత, మొత్తంబు నెరుఁగ ♦ మతియుఁ దొడరె. 159

సీ. వరనిష్కదశశత ♦ భరితశబహుశతుండ, యుతనసుశోశంబు ♦ లొడ్డి యోడెఁ
బంచసంచద్రోణ ♦ కాంచనసంచితా, యుతశతుశ్శతనిధు ♦ లొడ్డి యోడె
సకలకలాలంకృ ♦ తకమనీయాంగక, మోక్షిత్సహస్రంబు ♦ లొడ్డి యోడె
ననుదినాతిథిభోజ ♦ నాదిక్రియార్థని, యుక్తదాసశతమ్ము ♦ లొడ్డి యోడెఁ

తే. దుంగగిరితుల్యమత్తమా ♦ తంగకోటు, లుష్ట్రగోదాసభవ్యషభా ♦ యుతము లున్న
తోన్నతస్యందనశకట ♦ ప్రస్థానశతము, లుత్తమాశ్వసహస్రంబు ♦ లొడ్డి యోడె.

మ. సుమనస్సంప్రణుతిం బు కాంచనమణీ ♦ స్తోమాఢ్య మాకింకిణీ
సముదాయాంచిత మంబుదాంబుధిసమ ♦ నాదం బు గత్యుల్లస
త్కుముదాభాష్టతురంగ మోహ్యము జగ ♦ న్మోదావహం బైనరా
జమహాస్యందన మొడ్డి యోటుపడఁ వి ♦ శ్వప్రస్తుతుం డయ్యెడన్. 161

మ. అరయం బ్రత్రఘుసంసు గాండివికము ♦ న్నర్పించె యుద్ధంబునం
బరిభూతుం డయి ప్రీతిపూర్వకముగా ♦ భవ్యాశ్వముల్ వానిఁ ది

త్తిరికల్మాషములం బృథాతనయుఁ డుద్రేకంబుమై నొడ్డి యో
డి రుషన్ మాయలు వన్ని యాడుశకునిన్ ♦ డీలింప లే కార్తుఁ డై. 162

తే. శాలితండులాన్నము దిని ♦ పాలు ద్రావి, యుక్కుతునుకలవలె నుండ్రు♦యోధవరులు
వార లలువదివేగు రీ♦సారి గెలుపు,మనుచు నొడ్డి యోడెను వారి ♦ ననఘుఁ డతఁడు.

వ. ఇట్లు ధర్మతనయుం డధర్మదుర్వ్యాతంబున నొక్కొకయొడ్డున నెల్లధనంబు లోటు వడి
యున్నసమయంబున సర్వసంశయనిర్మోక్ష యగువిదురుండు ధృతరాష్ట్రునిన కిట్లనియె.

—●●◆ కాకమాతనప్పుడు విదురుఁడు గర్హించుట. ◆●●—

చ. ఖలుఁడు సుయోధనుం డితఁడు ♦ గల్లిసవేళ శివారవంబునన్
బొలు పఱి వేడ్చె దుశ్శకున♦ముల్ గన నమ్మెను బెక్కు లప్పు డే
దెలిపితి నీకు వీఁడు కుల♦తిక్తము వీఁడు మటంచు నీవు నా
పలుకు ముమూర్ష వౌషధము♦భంగి గ్రహింప ననిష్టవృత్తి మై. 165

క. నక్క సుయోధనరూపము, నక్కట కొని నీగృహంబు♦నందు మెలంగున్
మిక్కిలి కష్టం బగు నీ, కెక్కడిమోహంబొ కాని ♦ యెఱుఁగవు దీనిన్. 166

క. కలు ప్రేమించినవాఁడవ్వలఁ బతనం బెఱుఁగనట్లు ♦ పడి పాచికలన్
బలవ దై ర్వరముఁ గొని చెడుఁ, దలఁచె సుయోధనుఁడు సుబల♦తసయునికతనన్. 167

చ. ఒకనికతంబునం గులము♦హొరాన్నతి కెగ్గగుచుండెనేని వా
నికి నిధనంబు నెట్టు టది ♦ నే ర్పని శుక్రుఁడు సెప్పెఁ దొల్లి దా
నికిఁ దగ భోజసంతతి జ♦నించినవాఁ డసమంజసుండు పు
త్రకుఁ డతనిం ద్యజించె మును ♦ తండ్రి స్వరాజ్యహితంబుఁ గోరుచున్. 168

ఉ. కృష్ణునిఁ బుచ్చి యాదవులుఁ ♦ గేకయులుం గుకురాంధకాదులున్
వృష్ణులుఁ గూడి కంసు నడ♦పించి సుఖించిరి యట్లు నీవునున్
జిష్ణుని బుచ్చి సేమ ముడు♦గన్నీ వాతని నిర్ధరించి ధర్మవ
ర్ధిష్ణుపు భారతాస్వయముఁ ♦ దెర్పుము కూర్పుము నేర్పు పెర్పునన్. 169

ఉ. కాకిని వీడి కేకులను ♦ గైకొనినట్లును సక్క వీడి శా
ర్ఙ్గాకరకేసరీంద్రములఁ ♦ బట్టుట యట్లును దుష్టవర్తిను
న్నీకొమరుం ద్యజించియు స♦నింద్యచరిత్రులఁ బాండవేయులన్
జేకొని శోకము న్విడిచి ♦ చెన్నలరారుము కాగవేశ్వరా. 170

చ. అడవులఁ బెట్టి నిన్నెపుడు♦హంగములం గని రా జొకండు వే
ర్పడి ధనలోభ మాశకుని♦పంక్తులఁ బట్టి గృహంబునందుఁ గ

ట్టుము నవిరిత్తనోయెను గటముంగము నాస వెలార్చి తద్గతిఁ
జెడకుము పాండవేయులకుఁ ♦ జెడ్డఁ దలంచి తపింతు వవ్వలఁ. 171

ఉ. ఒక్కొకపుప్పొ గా నరసి ♦ యొప్పగ దండను గూర్చువాఁడు నా
మిక్కిలి కూర్చి పాండవుల♦మేలు దలంపుము బొగ్గు లేఱువాఁ
డక్కట మూలముం జెడఁగఁ ♦ నంతయుఁ గాల్చెడునట్లు గాకు మీ
చక్కనివంశముం గొనలు♦సాఁగ నొనర్పును నేర్పుపెంపునఁ. 172

తే. మదట దుర్యోధనుఁడు మన♦పదమునందు, క్షేమ మవలికిఁ బోవంగఁ ♦ జేయుచుండె
బాలనేతలు గలనాఁప ♦ లీల నెక్కి,ముసుఁగ నుండెను వ్యాసుఁడ♦ముదమందు. 173

వ. మతీయు మదించి బలీవర్దంబు గొమ్ములం గొండ విదారింపఁ గాలుద్రవ్వునట్లు
కన్నును మిన్ననుం గానక నీకొడుకు దుర్యోధనుండు బలవద్విరోధంబు గా దుష్టదు
రోదరంబు వన్నె దీనఁజేసి పరమపవిత్రం బయిసభరత ప్రతీప శంతను భీమసేన పాండు
కులకులంబు పాపభూయిష్ఠం బై బడల్పఁడ నున్నయది నీవు దీని వారింపక కొడుకు
జూదంబున గెలిచి పాండవులసిరులు హరింపఁ గలుగునో యనియె చూచుచుంటి
వవల వచ్చునది చూడకుంటి వాపృథారాజ్ఞులు దేవదానవదుర్జయు లని దుర్యో
ధను నుపలక్షించి. 174

తే. పుత్ర మోహంబునం జేసి ♦ బుద్ధిచెడి,తండ్రి వారింపఁ డయ్యె నిఁ ♦ ధర్మవిముఖ
మాయజూదంబునం బొండ♦వేయలక్ష్మ్మఁగొనిసరాభవించుచునుంటి♦గుణమెచెపుమ. 175

శా. నీచేతల్ గని కర్ణుఁడుఁ ♦ శకునియు ♦ స్నేహమ్ముఁ గాక యీ
భూచక్రంబున మెచ్చువాఁ డెవఁడు నో ♦ మూర్ఖుండ నోరాజపు
త్తా చాలుఁ నికృతిం బొనర్చుటలు నీ ♦ యం చున్నవా రెల్లరుఁ
నీచం బీపని మాని పాండుసుతులఁ ♦ మే లెంచి చేర్చుమా. 176

వ. అనినం గటకటం బడి దుర్యోధనుం డతని కిట్లనియె. 177

దుర్యోధనుండు విదురుం దూలనాడుట.

చ. పరులయశంబ చెప్పెదవు ♦ పల్మరుఁ బాండవపక్షపాతి వై
నిరతము ధార్తరాష్ట్రులను ♦ నింద యొనర్తువు బాలురం బలెఁ
బొరి నవమానవాక్యములు ♦ మున్నిముకొంచు ముమ్ముఁ దృణీకరిం
తరమగ లేక మాకు జము♦నట్టిఁడ వై తివి చెప్ప నేటికిఁ. 178

తే. పిల్లి పెనుచునాతని గుడ్లు♦పెఱికినట్లు, కుడిచినింటికె కసుఁ దప్పఁ ♦ గూర్తు నీదు
పొత్తు కాలాహిపొత్తును ♦ బోలెనుం గృతఘ్నుఁడవు నీవు నీ కాడఁ♦దగదు పొమ్ము.

వ. సులభోపాయంబున శత్రులం గెలిచి ఫలం బందుట రాజధర్మంబు గా దని ధర్మవే
త్తయుం బలె వృద్ధరాజుకిడ మమ్ముం బరిభవించి పరుషంబులు వలుకుచుంటి విట్లు
తగ దని వెండియును. 180

తే. అడిగిసం జెప్పదువుగాని ♦ యముగ నేము, విదుర సీనీతిశతకంబు ♦ విందు రెవరు
వితగ శ్రమపడె దేటికి ♦ విభువు మింక, మాకు బుద్ధులు సెప్పెడి♦మార్గ మీవు. 181

వ. అనిన విమరుం డి ట్లనియె. 182

క. బాలుఁడను గాను నే ని, సిలో గర్వింతు నేమొ ♦ నృపసుత నీకుం
బోలం జెప్పుఁ దిక్కెదు, బాలుఁడవుం బాలిశుఁడవు ♦ పరికింపంగ్. 183

క. మే లాపఁ నట్టిమిత్రుని, బోల దటం చనఁడు చెప్పుఁగు♦పోకలఁ బ్రభుఁడం
డూలఁగ నాపునొ వాఁడే, బాలుఁడుమం బాలిశుండు ♦ బశువును దలఁపన్. 184

క. తులువపు సీకుం దగదెయ్, తులువలు బోధించుసద్ధ♦తులె ప్రియతమముల్
తెలిసి వచించెదువారల, పలుకులు సులుకులుగఁ దోఁచుఁ ♦ బలువా సీకున్. 185

మ. ప్రియముల్ నల్కెడువాని మెత్తురు జనుల్ ♦ పెన్నిద్ది గాపున్న ని
ప్రియముం బథ్యము వల్కువాని ఘనునేఁ ♦ బ్రేమింప రర్జుల్ కుమా
ర యెఱుంగిం దగు నప్రియంబువలె నై ♦ ప్రారంభము దవ్వలం
బ్రియ మా నానుడి నమ్ము మేను హితుఁడన్ ♦ మీ కిందుసం బల్కితిన్. 186

తే. కోపమును ద్రుంగి శాంతించి ♦ పాపమతివి, గాక యిరువంశములకు♦ఖ్యాతి లేక
విష్ణు లగువారివాక్యముల్ ♦ వినవైసించి, పాండవేయులన్మి త్రిమై ♦ బ్రదుకు మిర్వి.

చ. అనియెవయంగ సాబలుఁ డ♦హంకృతి మీఁ ద సజాతశత్రుని
న్గని నచియించఁ బాండవప♦సం బది యంతయు నొడ్డి యోర్చి తో
డనువర యుంక నొడ్డుటకుఁ ♦ జాలి మళోంకుధసంబు గల్గునే
యం సభిమాని యుక్కడ డగు♦నాతఁడు సాబలుఁ జూచి యి ట్లనున్. 188

మ. శకుని యే మిం సీవదిం బలుకు ముచ్చ్ జూతమూహంగ సీ
కీక సమం బెవ్వ యంచుఁ బల్కితివి కాఁపి యంచుఁ గోఁ దగో
ట్లను హా చ్చ్ధసంబు విప్రసనగు ♦ ల్లా కెల్లభూభాగముల్
సకలార్థంబులు నొడ్డి యాడువడియెన్ ♦ ధర్మాత్మజుం డిట్లన్. 189

తే. మతియునుం గలగోపులు ♦ మావులు మహిం
షములు లొట్టియ లేను ల♦జనులు కంచ
గనులు లోనగునెన్నియో ♦ గ్రమముతోడ
నొడ్డి యోడెను ధర్మజుం ♦ డొక టొకటిగ. 190

క. షణ మిడి యాటకుఁ దొడఁగిన,క్షణమునఁ బౌచికలు దొలిచి ♦ శకుని మనములో
నణుమాత్ర మైనఁ గొంకక, రణమునబలె విజయ మంది ♦ రవరివఁ జూపున్. 191

ధర్మరాజు తమతో ద్రౌపది నొడ్డి యోడుట.

చ. తిమతిమరాజభూషలను ♦ దమ్ములుఁ దానును గీసి యొడ్డి పం
దెము గెలు మంచు ధర్మజుఁడు ♦ తెంపున నామము సౌబలుండు స
క్షములను నేర్పుమీఱ గదిసి ♦ శాంబరిఁ జోనిఁ వాని నోర్చి భూ
రమణ జయించితిఁ ధనప♦రంపరల స్మృతి యొడ్డ మండనే. 192

వ. అనిన నంత ధర్మాత్మజయుఁడును. 193

ఆ. నాకుఁ గూర్చునాఁడు ♦ లోకి మెఱుంగిఁ బ,శ్చిమదిశావిజయ ము ♦ చేసినతఁడు
నకులుఁ డిపుడు ధనము ♦ నా కని యాడఁగా, గెలిచి సౌబలుండు ♦ లలిగ వాని.

క. గొంతికి ముద్దులబిడ్డఁడు, సంతానమునందు ఘనుఁడు ♦ సహదేవుఁడు నా
కెంతయు ధన మని యొడ్డిన, నంతటిలో గెలిచి శకుని ♦ యిట్లని పలికెఁ. 195

చ. గెలిచితి మాద్రిపుత్రకులఁ ♦ గీండుల నెంచఁగ ధర్మరాజ నీ
సలిపినయం దధర్మ మగు ♦ సర్వసమర్థులు తెమ్ము లుండ నీ
యలఁతుల నొడ్డి యోటు నడి ♦ తింపఁగ నీ కయశంబు వచ్చు నీ
మ్మలసితి వీవు పాచికల ♦ నాడఁగ లే వన ధర్మజుండనెన్. 196

చ. దొరకొని మత్స్యరాజు తొక♦తూసున నేసినబల్లిదుండు నీ
గురపతి నోర్చి ఖాండవము ♦ సర్వము నగ్ని కొసంగినట్టిపో
టరి గిపుడోకభీకరుఁ డెఁటఁ♦ విజయంబునె కాంచుమోరి మా
భరణకులప్రదీపకుఁడు ♦ ఫాల్గుణుఁ డిప్పుడు నాకు గో యగున్. 197

వ. అని యొడ్డి యోటువడి నెండియును. 198

మ. బకుని ద్రుంచి హిడింబమర్దనుఁడ♦నై వారణాపురం బ్దించి కొం
చక చానూబల మ్మడఁచి ♦ ఘలు జరా♦సంధు నొసర్జించి భూ
మికి సౌఖ్యంబు లభించఁ జేసినవరా♦మేయ ప్రభావుండు మా
మకభాగ్యోదయ మైనభీము నిట నీ♦మా టాడఁ జాలుఁ దలఁపుమా. 199

వ. అని యాడిన శకునియు నతని నతిశీఘ్రంబునం గెలిచికొని. 200

తే. ధనము ధాన్యంబు పశువులు ♦ దాసగణము,వాయగజాదులు నమిచమ్ము ♦ లఖిలధరణి
యోడి తిం కట నొడ్డఁ గా ♦ నుండె నద్ది, చెప్పి యాపిమ్ము లేకున్న ♦ జితుఁడ ననుము.

వ. అనిన యుధిష్ఠిరుండనియె. 202

తే. తమ్ముఁగుఱ్ఱులతో నోడఁ ♦ దలఁచి నేన, మిగిలి యుండితి సాబల ♦ మగుడ నేల
నన్ను నే నొడ్డికొంటిని ♦ నాఁగ నాతఁ, డడుములు డొల్చి యోడితి ♦ వనుచుఁ బలికి.

తే. ఒంపుధన ముండఁ దన్నుఁ దా♦నొడ్డుకొనిన, దోష మందురు మఱచితే ♦ ద్రుపదపుత్రి
కృష్ణ నీకు ధనంబు గా ♦ కేమి దానిఁ, బణముగా నొడ్డి గెలు మనఁ ♦ బార్థివుండు. 204

చ. ద్రుపదునివహ్నికుండమున ♦ దొడ్డతపోమహిమఁ జనించి తా
నపగతదోష యై జగము♦నందుఁ బ్రశస్తికి నెక్కొ సాధ్వి యై
యపరిమితప్రభావనిధి ♦ యై తగు పాండవధర్మపత్ని నే
నిపుడు పణంబు గా నిడితి ♦ నిందఱుఁ జూడఁగ నాము సాబలా. 205

వ. అని పండెము వెట్టుటయును. 206

క. కని ధర్మసూతిపలుకులు, విని సీ సీ యనుచు నచటి♦వృద్ధులు యమసం
దనుఁ గా దని సాబలునిఁ, మనమున నిందించి రంత ♦ మాత్సర్యమునఁ. 207

క. గలుగల్లు మనుచుఁ బొచిక, లలఘుధ్యానంబుతోడ ♦ నట మొరయఁగ నా
ఖలుఁ డొగి నాముచు గెలిచితి, గెలిచితిఁ బాంచాలి నను మఁ ♦ గేకలు వైచెఁ. 208

సీ. అపుడు సభాస్థల♦మందు హాహాకార, ముప్పతిల్లెను భయం ♦ బుత్కటముగఁ
గురుపితామహుఁడును ♦ గురుఁడును గృపుఁడును, నిలువెల్ల నీఱు గాఁ ♦ గలఁతపడిరి
విదురుఁ డధోముఖ ♦ మొదవఁ జేతులఁ దలఁ, బట్టి నిట్టూర్చుచు ♦ బడలుపడియె
నితరసభాసదు ♦ లెల్లరుఁ గన్నీళ్లు, విడిచిరి కాల్వ లై ♦ వెల్లివిరియఁ

తే. గర్ణదుశ్శాసనాదులు ♦ కౌతుకమున, నెండ్రారులఁ జూచి నవ్వుచు ♦ నుండిరి ధృత
రాష్ట్రుఁ డానందమునఁ బొంది ♦ రాజపుత్త్రులార యేమేమి గెలిచితి ♦ రనుచు నడిగె.

వ. అనిన విని నై మిశారణ్యవాసు లవ్వలివృత్తాంతంబు సెప్ప మని సూతు నడుగుటయును.

ఆశ్వాసాంతము.

శా. ఏ నీజేనఁగపొట్టకై తెలివి లే ♦ కెన్నెన్నో పాట్లందితిఁ
నానాభూముల కేగి భూమిపతుల ♦ న్లాంఛించి కీర్తించితిఁ
గానం జాలక రిత్తనోయితిని నీ♦కై వారము ల్మానితిఁ
నానేరంబులు సైచి నన్నుఁ గరుణఁ ♦ బోషింపు సర్వేశ్వరా. 211

గద్యము.

ఇది శ్రీమదఘనాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతం బయిన శ్రీకృష్ణభారతంబునందు
సభాపర్వంబునఁ దృతీయాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీ

శ్రీ బాలాత్రిపురసుందర్యైనమః.

శ్రీకృష్ణభారతము

సభాపర్వము—చతుర్థాశ్వాసము.



సకలచరాచరభూ
తాసాదితవిష్టపత్ర◆యాంతర్వాసా
వ్యాసాదివినుత పరమో
ల్లాస మహోన్యాస ముగ్ధ◆లాసవికాసా! 1

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు దురోదరంబునఁ బాంచాలిం గెలిచినవెనుక దుర్యోధనుండు గర్వించుచు విదురున కిట్లనియె. 2

విదురుండు దుర్యోధనుని నిందించుట.

క. లెమ్మోయి విదుర వేగమ, తెమ్మిట కీపాండుసుతుల◆దేవేరిని దా
నెమ్మోయి పెరదాసులతో, సమ్మతిపడి నాగృహమ్ము ◆ చక్కఁగ దువ్వన్. 3

వ. అని పలికినం గనలి విదురుం డతని కిట్లనియె. 4

క. ఎగ్గాడితి నీ విప్పుడు, పగ్గెకుబలె నగ్గి కెసయు◆పాంచాలిని దే
దగ్గక పనిచెదు నను నీ, కిగ్గతి పరికింపఁ బాప◆హేతువు గాదే. 5

ఆ. నీచతరుఁడ వీవు ◆ నిర్భాగ్యుఁడవు సిసుఁ, బోల్పఁ దగిన వారు ◆ భూతలమున
లేరు సచతరులు ◆ లేరు పాపాత్ములు, లేరు కితవు లేరు ◆ లెరు లెరు. 6

క. వల దన్న జూదమాడితి, వలకేలం దాఁకఁబడిన◆వాల్మికములకుఁ
గలికితిని శోకఁ ద్రొక్కిన,బలుత్రాచులు నీశిరంబు◆నఁయి కక్కఁ బగన్. 7

క. వరపుడమునకుం దగ దా,వరవర్ణిని కృష్ణ ద్యూత◆పణముగ నిచటన్
దొరనము లేనిదొరచే, నరయక నొడ్డంగఁ బడియె ◆ నని తెలియఁ దగున్. 8

ఆ. వెదురుబంపుపోలె ◆ విషమంపుజూపంబు, వల దటన్న నాడి ◆ ఫలము నంద
నుంటి వే మనంగ ◆ నొప్పఁ గాలాసన్న, మగుము నోరులపలుకు ◆ లమడి వినుచె. 9

ఆ. ఒరుల నిక్కృతి నేసి ♦ యొసిసి తెచ్చిన సొమ్ము, తొంటితనదు సొమ్ము♦తో సమూల
మెగిరిపోవు నట్లె ♦ యెఱుకలు వచ్చిన, ట్లెఱిగి యిట్లు సేయ ♦ నెగ్గు గాదె. 10

చ. తనతలఁ ద్రెవ్వ నేయుటకు ♦ దారుణశస్త్రము కంరసీమపై
నొనరుప దానిఁ గోసమున ♦ నొండొక మేఁక కడంగి త్రెంప నాఁ
గొని కొఱుకుం దలంప నటు ♦ కొంచె మెఱుంగవు నీవు పాండురా
ట్ట్రసయులతోడ నైరమును ♦ దాల్చితి వెంచఁగ దాన ముప్పగున్. 11

క. శకునికృతద్యూతం బను,వికృతిపుటాతెప్ప నెక్కి ♦ వెడలినమిాగల్
పగికటితగుణ మనెనుభయా,నకపారావారమందు♦నం బమదు గొనిన్. 12

వ. అని గర్హించుచున్న విదురుం దిరస్కరించి దుర్యోధనుండు ప్రాతికామి యనుసూత
పుత్త్రుం జూచి యి ట్లనియె. 13

దుర్యోధనుండు ద్రౌపదిం దోడితే ప్రాతికామిం బుచ్చుట.

తే. భయముడుగ లోనఁ జాంచవ♦పక్షపాతి, విదురుఁ డెప్పుడుఁ గోరఁడు ♦ వృద్ధి మాకు
నీకు వెఱ్ఱి లేదు గావుఁ ♦ నీవు పోయి, ద్రౌపదిని దోడికొని రమ్ము ♦ తడయ కిటకు. 14

వ. అని యాజ్ఞాపించుటయు సతిం డాశాసనం బాదలం గొని పాంచాలికడకుం జని
తన్నెత్రొంగించి యి ట్లనియె. 15

క. ద్యూతమునమత్తుఁ డగుచును, జేతోమోదమున నాడి ♦ చేడియ నిన్నున్
ద్యూతపణంబుగ నోడెన్, భూతలనాథుండు ధర్మ♦పుత్త్రుండు సభన్. 16

వ. దాని జేసి నీవు దుర్యోధనునిదాసి వైతి వతనిశాసనంబున నిన్ను నే నటకుం దోడికొని
పో వచ్చితి ననుపు సెచ్చోరాఖీయును. 17

ఆ. ఏమి యిట్లు వలికి ♦ తెవ్వఁడై నను భార్య, నొడ్డి యోటువమట ♦ యుర్వీ గలదె
రాజు మత్తుఁ డనఁగ ♦ రాదు లోకొండొక, కైతవంబు దీనఁ ♦ గలదు తెలియ. 18

వ. అనినం బ్రాతికామి యి ట్లనియె. 19

క. కైతవము నొండు లేదిట, ద్యూతమునం ధర్మసూతి ♦ తోరిపుసిరులన్
భ్రాతలఁ దన్నును నిన్నున్, వీతనయుం డగుచు నొడ్డి ♦ వెలఁదుక యోడెన్. 20

చ.*అనవుడు ధర్మజాసేని యను ♦ నక్కట భర్తి దుర్యోదరంబునన్
గనుకనిఁ దన్ను నోడి వెను♦క న్నను నోడెనొ నన్ను నోడి తన్
వెనుకొని యోడెనో తెలుప♦వే తెలియంబడకున్న జూదరిం
గనుఁగొని రమ్ము నిక్క మెఱుఁ♦గం బడ రాఁ దగునేని వచ్చెదన్. 21

* కనుకని = సంధ్రిమము.

వ. అనినఁ బ్రాతికామి మగిడి వచ్చి యుధిష్ఠిరు నది యడిగిన నతఁడు దుర్యోధనుఁడు ప్రాతికామిం జూచి యిట వచ్చి పాంచాలి సభ్యులన్నిధిం దనసందేహంబు దీర్చుకొనుం గాని తోడ్కొనిరమ్మనిన వాఁడు మరల నటఁ జని సభాసదులు నీయడిగినయర్థంబు నిర్ణయించువారై నిన్ను రాఁ బనిచి రనిన ప్రాతికామికి ద్రౌపది యిట్లనియె. 22

మ. ఘనులాసభ్యులు ధర్మనిర్ణయము వేఁడ్కఁ జేయ రాఁ బంచినా
రనుటఁ జింతస మయ్యె నే నటకు రా ♦ నావశ్యకం బైనచో
జనుదెంతుఁ మునుముస్న యేమిటికి నా ♦ స్థానంబు సేరంగ నా
మనము న్వారికిఁ జెప్పి ధర్మ మెసఁగిం ♦ పం జేయవే సూతజా. 23

సీ. అనవుడు నొం డాడ ♦ కతఁడు సభకుఁ బోయి, పాంచాలివాక్యముల్ ♦ పలికెఁ దెలియ
వా రధోముఖు లయి ♦ పలుక రించుక ధార్తరాష్ట్రనిర్బంధంబు ♦ ప్రబలుకతన
ధర్మజుం డది గని ♦ ద్రౌపది రా నగు, నని యిట్లుఁ డగుదూత ♦ ననిచె నన్న
నతఁ డతిత్వరిత మా ♦ సతిచెంత కరిగి పా, ర్థునినిశ్చితం బౌమె ♦ కొనరఁ జెప్పెఁ

తే. భాండవులు దీను లై దుఃఖ ♦ భావ మెచ్చ, నున్నఁ గని సంతసించి సు ♦ యోధనుండు
ప్రాతికామిని గని నీవు ♦ పఱుపు ద్రుపదతనయ నిటఁ దోడి తె మ్మని ♦ పనిచె నంత. 24

వ. దుర్యోధనవశానుగామి యగు ప్రాతికామి పాంచాలి కోపించునో యని భీతచిత్తుం డయి మఱియు సభ్యులం జూచి కృష్ణావాక్యంబుల కేమియుత్తరం బిచ్చితి రామె కే మని చెప్పవాఁడ నని యపుగుటయు సంతి దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి యిట్లనియె.

తే. ప్రాతికామి వృకోదరు ♦ బలమునకును, వెఱచు నల్పచేతస్కుఁడు ♦ వెడఁగు గాన
నీవు చని పట్టుకొని తెమ్ము ♦ నెలఁతమిన్న, నేమి చేయుదురో చూత ♦ మిపుడు వీరు.

వ. అని నియోగించుటయు దుశ్శాసనుండు వడివడిం జని ద్రుపదరాజపుత్రిం గని యిట్లనియె. 27

తే. లెమ్ము లెమ్ము తలోదరి ♦ రమ్ము సభకు, ద్యూతమున గెల్చికొనె నిన్ను ♦ భూతలపతి
మాసుయోధనుఁ డతని సం♦న్యాసమునను, జేరి భజియింపు మింక నీ♦సిగ్గు విడిచి. 28

దుశ్శాసనుండు ద్రౌపదికొప్పు పట్టి సభ కీడ్చుకొనివచ్చుట.

ఉ. నా విని సంభ్రమించి సయ♦సంబున నశ్రులు జాలువాఱ నా
ద్రోవది సాధ్వసంబునను ♦ దోరము మేను వడంక నార్త యై
బావురుగానిఁ జూచి వెఱ ♦ పాత్రెడుకీరమువోలె వానికిఁ
డావుగఁ బాఱె వృద్ధనని ♦ తల్ గలవోటికి మాటి కేమ్చుచున్.

చ. *వడివడి దుస్ససేనుఁడును ♦ వారిజనేత్రపిఱుంద మందుఁ డై
తొడికిల సింహగర్జనము ♦ తోడ నహంకృతి మీఱఁ బాఱి యో
పడఁతి యిఁ కెందుఁ బోయెదవు ♦ పాండవపత్నివి గావు నీవు మా
తడవినదాసి వుంపు మని ♦ తర్జనభర్జనముల్ పొనర్చుచున్. 30

మ. అభయుం డై కురువంశపాంసనుఁడు వాఁ ♦ డారాజసూయాధ్వరా
వభృథంబందు సుమంత్రపూతసలిల ♦ వ్యక్తాభిషిక్తంబు లై
సుభగస్నిగ్ధము లై మహోయతము లై ♦ శోభిల్లుకేఁబులం
బ్రభుగర్వంబునఁ బట్టి యీడ్చె నరితం ♦ బొంచాలరాజాత్మజన్. 31

క. నాథులు గలిగియు నామె యు, నాథవలెఁ నీచుఁ డీడ్వ ♦ నలఁగుచు వడి లో
బోధ చెఱి యెట్టకేలకు, నాథృతరాష్ట్రీజుఁ గిట్టు ♦ లనె మందగతిన్. 32

మ. తగ దోరీ తగ దే రజస్వలను వ ♦ స్త్రం బొక్కఁడే తాల్చితిం
దగుపెద్ద ల్గలకొల్వుకూటముసకున్ ♦ రా నొప్ప దన్నన్ ఖలుం
డగువాఁ డాయమకొప్ప నట్టి తిగిచెన్ ♦ హాకృష్ణ హాశౌరి హా
జగదారాధ్య భరింపు మంచును మొఱం ♦ జాగించు చున్నంతటన్. 33

వ. అట్లు తిగిచి వాఁ డాపతివ్రతాశిరోమణితో ని ట్లనియె. 34

తే. అతివ నీవు రజస్వల ♦ వైన నేమి, యేకవస్త్రవును వివస్త్ర ♦ వేని యేమి
ద్యూతజితదాసి వగుట మా ♦ కూడిగములు,కలసి వరవుల్లతోఁ బాటు♦ సలుపవలయు.

వ. అని దుస్సహమానుం డగుదుస్ససేనుం డయ్యాజ్ఞ సేనికొప్ప నట్టి వధకుం వధ్యస్థానం
బునకు ధేనువుం దిగిచికొని వచ్చునట్లు సభాస్థలంబున కీడ్చుకొని వచ్చిన వివర్ణయు
విక్లిన్నశిరోరుహయు విచలితార్ధవస్త్రయు నై ప్రభంజనవ్యవధూతయమాన మగుకదళి
వలెం గంపించుచు మఁ గంటికిం గడవెఱుఁగనీక్షు గా వలవల విలపించుచు నో రెండి నా
లుక తొట్రుపడ నవనమితాంగయష్టి యై కోపలజ్జాపరవశ యై సభాసదు లెల్లరు విన
నట్లన ని ట్లనియె. 36

మ. గురువుల్ వృద్ధులు బుద్ధిమంతులు నృపుల్ ♦ గుర్వీర్థశాస్త్రజ్ఞులున్
బురుషాకారప్రతిమాను లీసభ దగం ♦ బొల్పొందు చున్నారు పె
క్కురు పూతాత్మకు లీసమక్షమున నా♦కు న్నిల్వరా దిప్పు డి
క్కురువంశాపశదుండు నెచ్చెలి మీ♦రుం జెల్లుఁ గా దాడఁగన్. 37

చ. అనఘుఁడు ధర్మపుత్రుఁడు మ♦హాత్ముఁడు ధర్మవు తప్పఁ డెప్పుడున్
గన దగుధర్మసూక్ష్మ మది ♦ కా దని నేఁ బరమాణుమాత్ర మా

* తొడికిలు = తిగియు.

జనపతిఁ జెందనామటకుఁ ♦ జాలను జాలితినే సహస్రధా
తునియలు గాఁ దె నారసన ♦ దోషపథంబునఁ ద్రుంగి పోవనే. 38

మ. కురుపీరుల్ గురుఛీరు లీరును గనుం♦గో వీఁ డకార్యంబు చే
కురఁ జేసెఁ సభకుఁ రజస్వలను నఁ ♦ గ్రూరుండ ఁ లై లెచ్చి తాఁ
బరిభావించె నొకండునేని యిది పా♦పం బంచు నాడంగ నీ
పరిషన్మధ్యమునందు లేడఁ భయ♦భ్రాంతాత్ములే యెల్లరుఁ. 39

మ. అకటా! యే మనుదాన నే నిచట మ♦ర్యాదం బెడంబాపుక
ష్టకృతిం గన్గొని బొమ్మలో యనఁగ నీ♦సభ్యుల్ ప్రతీక్షింతు రీ
సకలక్షత్రియలోకధర్మమును నఁ♦ష్టం బయ్యెఁ గష్టం బయో
యకలంకం బగుభారతాన్వయము పా♦పావిష్ట మై పోయెఁడిఁ. 40

ఆ. కురుపితామహుండు ♦ గురుఁడును విదురుండు, సత్యహీనులట్లు ♦ చాల రైరి
వృద్ధభాజు లైన ♦ విని దీని వారింప, రై రధర్మ ముగ్రి ♦ మనుచు నాడి. 41

వ. అని సకరుణంబుగం బలికె పాంచాలరాజపుత్రి త్రపాకోపసమీరితంబు లగునిజకటాక్ష పాతంబులఁ గోపపరీతచేతస్కులగుభర్తలం దిలకించుచు వారికి నపారం బగుదుఃఖం బినుమడింపం జేయుచుండె నపుడు దుశ్శాసనుం డూడలు మఱిచి పట్టున్నకృష్ణం జూచి యోసీ ధార్తరాష్ట్రిదాసీ యని సంబోధించుచు నట్టహాసంబు గావించె నంగ రాజు నామాట కంగ ముప్పొంగ హర్షించి మేలు మే లని మెచ్చుకొనియె శకునియు నభినందించె నన్యు లగునసభాస్తారు లాయమం జూచి దుఃఖించి రంత శాంతనవుండు కాంతేయధర్మపత్నిదిక్కు మొగం బై యి ట్లనియె. 42

తరువోజ. సుదతిగో విను ధర్మ♦సూక్ష్మగతికరన ♦ సారిది నీప్రశ్నంబు ♦ చూచియు లోన
నిదమిద్ధ మని నిర్ణ♦యింపఁగ లేక ♦ యిటు లూరకుంటి నే ♦ నెవ్వఁడు దన
యది గాని పణ మిడఁ ♦ డతివలు పతికి ♦ సగుధను మది కాన ♦ సతఁ డొడ్డి యోడె
నది జూడమంచు నే♦ర్వరి గెల్చికొనియె ♦ నట నిక్కృతియు లేక ♦ యను ధర్మజుఁడును.

వ. అనిన విని ద్రౌపది యతని కి ట్లనియె. 44

తరువోజ. అకట నీ కి ట్లాడ ♦ సగునె ధర్మజ్ఞ ♦ యకృతప్రయత్నం బీ♦యమసూతిఁ బిలిచి
నిక్కృతి నేయుచుఁ గాఁక ♦ నేర్పరు లెల్ల ♦ నిలిచి యొక్కటిగ వీ♦నిం గలఁగించి
సకలధనంబులు ♦ నసనన్న గొనిరి ♦ జగతిలో ధర్మంబు ♦ చను కొంచజనుఁడు
ప్రకటంబుగాఁ దన్నుఁ ♦ బణమిడియోడి♦పై నొడ్డ నొడ్డఁ దాఁ♦బ్రభువు గాఁ డరయ.

వ. ఈయర్థంబు నిర్ణయించి పలుక నిందలికురువృద్ధు లెల్లరు నర్హు లని పలుకుచుం బలవించు చున్నంత దుస్సనేనుండు విరసుం డై పరుసంబులు వలికె నాసమయంబున విస్రస్త

చేలాంచల యగుపాంచాలిం బ్రతీక్షించి వృకోదరుండు శోకవ్యాకులితచిత్తుం డై
తత్తఱంపడి ధర్మతనయున కిట్లనియె. 46

తే. ఇంట నుండినతొత్తుల♦నేనిఁ గరుణ, సరసి కితవులు జూదమ్ము♦లందు వారి
రోయిడఁగ నెంచ రెప్పుడు ♦ద్రుపదపుత్త్రి, వాండ్రకన్న సలంతి గా♦వలసి వచ్చె. 47

మ. ధనధాన్యంబులు వస్తువాహనములుం ♦ దత్తస్మహోగేహముల్
ఘనరాజ్యమ్మును మమ్ము నిఁ బణముగాఁ ♦గల్పించి కోల్పోతి వై
న సశేషకుండ వొనర్పఁ జెల్లు నిటు మా♦సం బింతయే లేక మా
నిని దాయాదులదాసిగా నొసఁగుటల్ ♦ నీబోంట్లకుం ధర్మమే. 48

చ. కటకట భూతలేశ్వరుని♦కన్నియ యై జగ మేలఁ జాలును
తటయశు ♦లైనవారలకుఁ ♦గామిని యై మహిమం దలిర్చునీ
చటులవృశం దలోదరిని ♦సాధ్విని కృష్ణను జేతులార స
కుటిలులపౌరఁ ద్రోచితివి ♦ క్రూరకిరాతుఁడ వీవు చూడఁగఁ. 49

క. ఈచేతకు నాచేతము, నేఁచెడికోపంబు సైఁప ♦ నేఁ జాల నిఁకఁ
నీచేతులు గాల్చెద ననిఁ, ద్రేచుచు సహదేవు నగ్నిఁ ♦ దెమ్మని పిలిచెఁ. 50

వ. అట్లు క్రోధపరవశుం డయి యున్నవడముడికెం గవ్వడి యి ట్లనియె. 51

ఉ. ఎన్నఁడు నిట్లు వల్క విటు ♦ లేటికిఁ బెద్దల నొవ్వఁ బల్క నీ
కున్నది ధర్మగౌరవ మ♦యో పెఱసంగతి వెచ్చపెట్టి దో
యన్న మనంబునం గినుక ♦ సందఁగనీయక ధర్మమార్గమం
దున్నటు లుండు మట్లయిన ♦ నొ ప్పగు నీకును మాకు నెప్పుడుఁ. 52

ఉ. ధర్మతనూజుఁ డెప్పుడును ♦ ధర్మపు తప్పఁడు తప్పెనే జగ
త్కర్మము తప్ప నట్టిబహు♦ధార్మికుఁ డీతఁడు వీరు పిల్వఁగా
నిర్మలరాజధర్మమున ♦ నిల్చుట వచ్చెను జూదమాడ దు
ష్కర్మ మదిట్లు తెచ్చె నిలు♦కం గొన కేతనితప్పు చెప్పుమా. 53

వ. అని చెప్పిన నప్పుడు భీమసేనుండు తనతప్పు తెలిసికొని పశ్చాత్తాపతప్తుం డయ్యె
నట్లు మిగుల నగలఁ బొగులుపాండవులను గ్లిన్యహాస యగుపాంచాలిం జూచి
వగచుచు ధృతరాష్ట్రపుత్త్రి డగువికర్ణుం డిట్లవారు విన ని ట్లనియె. 54

--●●◆ విక్రర్ణుండు ద్రౌపదీప్రశ్నంబునకు సదుత్తరం బిచ్చుట. ◆●●—

చ. అడిగెను సభ్యులార మిము ♦ సందఱి ముందఱి ధర్మనిర్ణయం
బడరఁగఁ జేయుఁ డంచు ద్రుప♦దాత్మజ దానికి నుత్తరంబు మీ

రిడఁ దగు నీయకుండిన నొకించుకయేనియుఁ దప్పనిచ్చినఁ
బడుదురు నారకవ్యధలఁ ♦ బండితులైనను బాపభీతులై. 55

వ. అని పలికి యంతన పోక కృద్ధుండై కురువృద్ధులైనభీష్మధృతరాష్ట్రవిదురులును నాచార్యులై నకృపద్రోణులును నానాదేశాగతులైనమహీపతులును దక్కినవారునుం బ్రత్యుత్తర మీయకున్నం దెగడి మొగంబు బిగియఁబట్టి హస్తనిష్పీడనంబు చేయుచు మీరు సవిమర్శంబుగ ధర్మనిర్ణయంబు చేసి చెప్పరయేని నే నిదె చెప్పెద వినుం డని మతియును. 56

తే. త్రాగుమును వేఁట జూదంబు, గ్రామ్యరక్తి యనఁగ నాలుగువ్యసనముల్ ♦ గొని జనుండు
ధర్మ్మవుం దప్పి మెలఁగెడు ♦ ధరణి వాని, కృత్యముల్ చేకొనం దగ ♦ దెవరికైన. 57

చ. వ్యసనరతుండు ధర్మసుతుఁ ♦ డందము సమగ్రులు వీరు జూదరుల్
వెసఁ బిలువంగ వచ్చి కమ ♦ వీఁగియు నేగురకున్ సమాస మై
నసతి జితుండు దా సయి ప ♦ ణం బిడె గెల్చితి నంచు సౌబలుం
డెసఁగెఁ గనం జయింపఁబడ ♦ దీయమ యుంచు మదిం దలంచెదన్. 58

వ. మతియు రజస్వలయు నేకవస్త్రయు నగుచేస్తురాలి నిట్లు సభాగేహంబులకుం దెచ్చుట యు సన్యాయం బని పలుకుమన్నసమయంబున. 59

మత్తకోకిలము. మేలుమేలు వికర్ణ మిత్రుఁ డ ♦ మిత్రు నొక్కఁ డెఱుంగు గాఁ
బోలఁ జెప్పితి ధర్మనిశ్చయ ♦ ముం దలంపఁగ నిందు నిఁ
బోలువాఁ డొకరుండు లేఁ డతి ♦ మూర్ఖుఁ డీసుబలాత్మజుం
డేల యెఱ్ఱఁ డటంచు నాసభ ♦ నెంతయేఁ గొద వుట్టెఁబో. 60

వ. అంతఁ గొంతవడి కక్కలకలం బుడిగిసవెనుక వికర్ణునిం జూచి కర్ణుండు క్రోధమూ
ర్ఛితుం డై యిట్లనియె. 61

తే. చాలుఁ జాలు వికర్ణ నీ ♦ సాహసంబు, పొడమె నీకడఁ బెక్కులు ♦ బూమె లకట
పుట్టినింటికిఁ గొమ్మను ♦ గట్ట నుంటి, వరిసినిం బుట్ట కాల్చెదు ♦ పగ్నియట్లు. 62

తే. బం డెఱుంగనికొండిక ♦ వో వికర్ణ, నింకుకొని యున్న యీనాఁటి ♦ నీవు ధర్మ
శాస్త్ర మెలికెతి చోష్మజ్ఞ ♦ సార్వభౌము, నట్లు నీ కింత యేమిటి ♦ కొట్లు చెప్ప. 63

ఆ. యాజ్ఞసేని కోరి ♦ యడిగిన నిం దున్న, వారు పెద్ద లెల్లు ♦ పలుక రారు
ధర్మవిజిత యనుచుఁ ♦ దారు కృష్ణ నెఱిఁగి, యున్నవార కాన ♦ నోనెడంగ. 64

సీ. విజిత నీకృష్ణ నఁ ♦ విజిత యం టది యట్టి, దైన విజిత యంచు ♦ నను మతింతు
రెట్లు పాండవులు దా ♦ రట్లు తదగ్రజుం, డోలి సర్వస్వమ్ము ♦ నొడ్డి యోడి

సం డీమె చేరిన♦యదియ కావున నిప్డు, ధర్మవిజిత యుంచుఁ ♦ దలఁపఁ దగదె
యెంటిపుట్టముదాని ♦ నోలగంబునకుఁ దెచ్చుట పాడి గా దంటి ♦ వినులు వినుము
తే. సతికి నొకభర్త దైవవి♦హితుఁ డనేక,వశగ కాన బంధకి యున♦వచ్చు దీని
నేకవ్రత్రు యుఁగ నేల ♦ నిటకు విగత,వస్త్రుఁగాఁ జేసి తెచ్చినఁ ♦ బరము చెడదము. 65

దుశ్శాసనుండు ద్రౌపది కట్టినపుట్టం బొలుచుట.

వ. అని వికర్ణుం బదరి కర్ణుంచు దుశ్శాసనుం జూచి మన కీబాలభావునితోడ నేమి నీ
వీపాండవేయులయు ద్రౌపదియుఁ బుట్టంబు లొలిచికొను మనిన విని పాండవులు తమ
తమపై పుట్టంబులు దీసి మునుముున్న దుశ్శాసనునెదుటం బెట్టి రంత నంతకసన్నిభుం
డగుదుస్సనేనుంచు పాంచాలిపాలికిం జని యామె కట్టినపుట్టంబు వట్టి బలాత్కారం
బున నూడ లాగుచున్నతఱిఁ జేయునది లే కప్పరమపవిత్రకాశిరోవతంసంబు తనపరి
శుద్ధాంతరంగంబున శ్రీకృష్ణదేవు నిడికొని యి ట్లని ప్రార్థింపం దొడంగె. 66

శ్లో. హా కృష్ణ! హా కృష్ణ! హా కృష్ణ! కృష్ణ!, హా నాథ! హా నాథ! హా మాసనాథ !
హా ద్వారకావాస! హా లోకవాస!, హా దేవ! హా దేవ! హా దేవదేవ! 67

శా. ఓకారుణ్యపయోబ్ధి యోవరద యో♦యోగీంద్రహృద్వాస యో
లోకైకస్తుత యోరమారమణ యో♦లోకత్రయాధీశ్వరా
యోకంసాంతక యోసురేంద్రవరదా ♦ యోదైవచూడామణీ
యోకృష్ణా మధుసూదనా యదుపతీ ♦ యోవాసుదేవా హరీ! 68

ఉ. ఎక్కడ నుంటి వోయి జగ♦దీశ్వర నీ విటు రాగదోయి వీఁ
డెక్కడివాఁడొ కాని యొక♦హీనకిరాతుఁడు సన్నుఁ బట్టె నా
కిక్కడ దిక్కు లేదు ఖలుఁ ♦ డిందఱు సూడఁగ మానభంగముఁ
దక్కక సేయుచుండె నిటు ♦ తాళఁగఁ జాల సనుగ్రహింపవే. 69

చ. ఖలులు సుయోధనాదు లగు♦కౌరవు లెల్లరుఁ గావరిమ్మునఁ
బలసి సనుఁ రజస్వలను ♦ బట్టి సభాస్థలి మానభంగముఁ
సలుపఁగ నున్నవా రిదె వె♦సం జనుదెంచి మదీయదుఃఖముఁ
వెలలఁగఁ జేసి ప్రోవఁగవ♦వే మురమర్దన యోజనార్దనా! 70

మ. అని పాంచాలి యదూద్వహు స్మరముచం ♦ బ్రార్థింప లోకేశ్వరుం
డును లోకజ్ఞుఁడు లోకరక్షకుఁ డుపేం♦ద్రుం డింద్రముఖ్యామర
ప్రణతుం డాగ్ధజనావనప్రియుఁడు త♦ద్వాక్యంబు లాద్వారకఁ
విని శయ్య నిడి వచ్చె నచ్చటికి సా♦ధ్వీశుద్ధహృద్వీధికిఁ. 71

మ.అతఁ డంతర్హితుఁ డై సభాస్థలమునం ♦ దాకాశరూపంబునఁ
స్థితిఁ గైకొంచు సతీవతంసమున కీ♦క్షింపంగ నై యుష్మయాం
చితవస్త్రంబు లనుగ్రహించి వర మి♦చ్చెం గాచి రక్షింప నీ
క్షీతి ధర్మంబున దేవుఁ డుండు ననుచుం ♦ జెప్పంగ నాలింపమే. 72

చ. పరిధానంబును బట్టి యట్టు లపు డ♦ప్రాజ్ఞుండు దుశ్శాసనుం
డురుశక్తిఁ సడలించుసంత మెయి వే♦ఱొక్కండు వస్త్రంబు త
ద్వరరూపంబున నొప్ప వాఁడు వెఱఁ ద♦ద్వస్త్రంబును స్వీకృ ముం
దరియ ట్లామె మఱొక్కచేల మరిఁ ♦ దల్కొ త్తె నబ్రంబుగఁ. 73

శా.ఆనీచుం డటు కన్నఁగాస కెదలో ♦ నామానినీమానభం
గానూనేప్సితమై మఱి న్మఱియుఁ జే♦లాకర్ష ముం జేయుఁ గా
నానారాగవిరాగవస్త్రచయ మె♦న్నం బర్వెత్తి ప్రాయ మై
కానం బొల్చె నటం బడెఁ హలహలా♦క్రాంతాహవం బెంతయుఁ. 74

వ. అంత దుశ్శాసనుండును గొండపొడుగుగం బడిపవస్త్రాశిం జూచి సిగ్గుపడి మఱియు
నోలువంగ నోపక శ్రాంతుండై యుక్కు-దక్కి- దిక్కులు సూచుచుండె నయ్యవస
రంబున. 75

చ. ఇది పరమాద్భుతంబు గన ♦ నీద్రుపదాత్మజ లోక మేల ని
ట్లాదవిషయాదిశక్తి పర♦మోత్తమురాలు భజించువారి కా
పదలు దొలంగు నీచుఁ డిటు ♦ సాపము చేసెను దీనిమూలమై
పదుగురు పాము గావలసి♦వచ్చు నటంచు వచించి రెల్లరుఁ. 76

వ. అసమయంబుఁ భీముండు భీముఁడో యనం గ్రోధతామ్రాక్షుండును విస్ఫురమాణో
ష్ఠుండును దంతసందష్టదారుణముఖుండును నై సకలరాజలోకమధ్యంబున లేచి కర
నిష్పీడనంబు సేయుచు సంరంభించి బృహద్భీషణస్వరంబున నెల్లరు వినునట్లుగా
ని ట్లనియె. 77

భీముండు ప్రతిజ్ఞపట్టుట.

మ. వినుఁ డోక్షత్రియులార మీ రిపు డిటు ♦ స్వీక్షించుచుండంగ మా
నినిఁ బుట్టి పరాభవించి ఖలుఁ డి♦పాపాత్మునిం బట్టి నే
సనిలో నెల్లరుఁ జూచుచుండ నురమున్ ♦ హా హా యనం జీల్చి త
జ్జనితాసంతకవోష్ణరక్తమును నా♦స్వాదింతు నుగ్రుండ నై. 78

వ. అట్లు సేయనినాఁడు పితృదేవతలగతికిం గానివాఁడ నగుదు నని రోమహర్షణంబు
లగువానికౌద్రవాక్యంబులు విని పరమాద్భుతభరితాంతరంగులు ధిక్కృతముఖరిత

ముఖులునై సభాస్తారులెల్లరు భీమసేనుం బ్రశంసించి ధృతరాష్ట్రాదులం దూఱి ద్రౌప
దీప్రశ్నంబున కుత్తరంబు సెప్పనికురువృద్ధులం గా దనుచుండి రవుడు లేచి చేతు లెత్తి
సభాసదులకలకలంబు వారించి ధర్మస్వరూపుం డగువిదురుం డెల్లరు వినఁ నిట్లనియె.79

— విదురుండు కళ్యపుండు చెప్పినధర్మసూక్ష్మంబు చెప్పుట. —

తే. ఆర్తయై ద్రౌపదీదేవి ♦ యడిగెఁ బ్రశ్న, మెవరు దానికిఁ నుత్తర ♦ మిడరు సభల
ధర్మమును దెల్పకుండుట ♦ తగవు కాదు, గానఁ బ్రత్యుత్తరం బిడ ♦ నైను మీకు.80

క. చదురునకు వచ్చి మండెడు,హృదయంబున నగ్నివోలె ♦ నెవఁ డార్తిపడ్డ
సదయులు సభ్యులు వానికిఁ, బొదివింపం దగును ధర్మ♦ముఁ బ్రశమనముల్. 81

తరళము. మనవిగొన్నఁడు ప్రశ్నకుం దగ ♦ మాటలాడి యధావిధిన్
మనకుఁ దెల్పెను ధర్మసూక్ష్మము♦మార్గ మిట్టిది యంచు మీ
రును యథామతి నేర్పరింపుఁడు ♦ ద్రోవదిం గరుణించి క
ల్గును సభాసదులార మీ కతి♦లోకకీర్తి ధ్రువంబుగన్. 82

ఆ. ఎఱిఁగి ధర్మ మడుగ ♦ నిదమిద్ధ మనకున్న, నసత్యఫలమునందు ♦ నగ్ధ మందు
ధర్మ మెఱిఁగి వేఱు♦దారిఁ జెప్పిన సభ, నసత్యఫలము సర్వ ♦ మందు నరుఁడు. 83

వ. ఈయర్థంబు తేటపడ నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుఁడు తొల్లి ప్రహ్లాదపుత్త్రుం
డగువిరోచనుండు నంగిరఃపుత్త్రుం డగుసుధన్వుండు నొక్కకన్యకాపరిగ్రహకారణం
బున వర్ధిష్ణుండ నేను నేనని తమతమ ప్రాణంబులు పణంబులు చేసికొని పలుకుచుం
బెద్దవాదు పెట్టుకొని వా రిరువురును బ్రహ్మదునికడకు వచ్చి తమవాదం బెఱింగించి
ధర్మవిదుండవు నీవు పక్షపాతంబు విడిచి మాతారతమ్యంబు నిర్ణయింపు మట్లు నిర్ణ
యింపనినాఁడు నీశిరోవ్యంబు శతధాభిన్నం బగు ననుసుధన్వనిమాట కతఁ డశ్వత్థపర్ణ
బువలె వ్యథితుండై కశ్యపునికడకుం బోయి ధర్మప్రశ్నంబు వచ్చినప్పు డెఱిఁగి చెప్ప
నివానికిని దప్పు చెప్పినవానికిని నెట్టిలోకంబులు గలుగు నని యడుగుటయుఁ గశ్యపుం
డును. 84

సీ.*ఎఱిఁగి చెప్పక యున్న ♦ మఱియొకలాగునఁ, జెప్పిన ధర్మజ్ఞ ♦ శేఖరుఁడను
వినుకలిం గనుకలిం ♦ గనినయర్థము కూట,సాక్ష్యంబు సెప్పిన ♦సాక్షియు నొగి
వరుణపాశసహస్ర♦బద్ధు లై యేఁచోట, నొక్కొక్కపాశంబ ♦ యొత్తిగిల్లఁ
జెవులుఁ గన్నులుఁ జెడఁ ♦ జెన్నఱి వేయేండ్లు, నారకవ్యథ లంది ♦ నవయుదు రది

తే. తలఁప ధర్మ మధర్మవి♦ద్ధం బయి సభఁ, దనరఁ దీర్పనిసభ్యు ల♦ధర్మవిద్ధు
లగుదు రయ్యిమమందు ♦ఱేఁ డర్ధముఁ గొనుఁ,గ ర్త పాదము సభ్యులు♦కడమ గొందు.

* కను = తెలియు.

క. తప్పెఱిగి చెప్పికొనియు, నప్పుడు తత్పాప మెల్ల ♦ నగుఁ గర్తకు నా
చెప్పినవారికి తేనికిఁ, దప్పక పుణ్యంబ యగును ♦ దానవనాథా. 86

వ. మఱియు నధర్మంబు ధర్మం బని చెప్పినవారు పరావరంబు లగునేఁడేఁబుతరంబులవారి యిష్టాపూర్తులం గొట్టుటయ కాక సకలధనంబుం గోలుపోయినవారును గొమకు చచ్చినవారును ఋణంబు చేసినవారును నుద్యోగం బూడినవారును విధవ లగువారును బందిం బడినవారును నపుత్రకు లగువారును వాల్మొకంబు మూర్ఖన్నవారును నవతి పోరు గలవారును సాక్షినిహతు లగువారును లోనగువా రెట్టిదుఃఖంబు లనుభవింతు రట్టిదుఃఖంబు లనుభవింతు రని త్రిదివేశ్వరులు చెప్పుదురు గావున సర్వవిధంబుల సత్యంబు చెప్పవలయు నని కశ్యపుండు చెప్పిన విని ప్రహ్లాదుండు విచారించి వివేచనునికన్నం బెద్దఁ జేసి సుధన్వుం జెప్పె సుధన్వుండును బుత్త్రస్నేహంబు పరిత్యజించి చెప్పితివి గావున నీకుం గరుణించితి నీకొమకు నూఱేండ్లు జీవించుఁ గాక యని వరంబు వీడుకొని ప్రహ్లాదుం బ్రశంసించె నట్లు మీరును ద్రౌపదీప్రయత్నంబున ధర్మనిర్ణయంబు సేయుం డనినఁ బార్థివు లెల్లరు దుర్యోధనునివలనిభయంబునం బలుక కుండి రంత కర్ణుండు దుశ్శాసనుం జూచి దాసి యగుద్రౌపది సీసభామధ్యంబునకుం దొడికొని రమ్మన సమ్మతించి వాఁ డామెం బట్టి కర్షించి ధర్షించినం బడి దుఃఖించుచు ద్రౌపది యిట్లనియె. 87

ద్రౌపది తనపరాభవంబునకు దుఃఖించుట.

మ. అవు డారీతి స్వయంవరంబునను దివ్యప్రాభవం బేర్పడ్డ
సుపరిష్కారపరిష్కృతాంగ నగుచుఁ, శోభించి రంగస్థలిఁ
గృప దళ్కొత్తఁగ రాజమండలము వీక్షింపంగ నై యున్ననే
నివు డీరీతిని వీరికంటఁ బడ నై యిట్లుంటిఁ గా దైవమా. 88

తే. ఎవ్వుఁడు వరవు ల్లుడిగముల ♦ నెఱఁగుచుండ, నెండకన్నును వానక ♦ న్నెఱుఁగకుండ
నంతిపురముల విహరించు ♦ నట్టినాకుఁ, బరులయిండ్లలఁ బడి కుంద ♦ వలసె నకట. 89

చ. మలయభవంబు గానియొక ♦ మాత్రపుగాలియుఁ దాఁకెనేని నా
కెలమి సహింపనట్టిదొర ♦ లీబలవంతులు పాండవుల్ ననుం
దులువ స్పృశించి యీడ్చినఁ గ ♦ నుంగొను చుండిరి సైచి వృద్ధరా
జులు నిది కా దటం చలుఁగఁ ♦ జూడరు కాలవిపర్యయం బయో. 90

తే. ఆఁడుదాననుఁ న న్నిట్లు ♦ లడల నడల, నీడ్చికొనివచ్చి పుట్టముల్ ♦ విడ్చి వీఁడు
త్రోఁడు లెల్లరు నిట మూఁగి ♦ చూడఁజూడఁ, గౌరవులయందు ధర్మంబు ♦ కాలె నకట.

చ. అలఘుఁడు యజ్ఞసేనునిమఖాయతసంబునఁ బుట్టి శౌరికిఁ
జెలియలియట్టిదాన నయి ♦ చెన్నలరారెడు పాండురాజపు
త్రులవరధర్మపత్ని నయి ♦ తోరపుఁగీర్తి నెసంగునట్టినే
నలఁతిబలెఁ సభాస్థలము♦సం టిటు కూడఁగ నైతి నక్కటా. 92

చ. కురుకులపాంసనుండు ననుఁ ♦ గోసెసిగోతకుఁ దాఁగఁజాల నో
నరవరులార ధర్మము వి♦నంబడ వేఁడితి నెవ్వరే నదు
త్తర మిడ రేను ద్యూతజిత♦దాసినొ కానొ యెఱుంగఁ జెప్పుఁడి
కరుణ దలిర్ప మీనుడిప్ర♦కారమునఁ మెలఁగం దలంచితిఁ. 93

ఆ. అట్లు కురిసినోలె ♦ నార్తస్వరంబున, నడలుచున్నదాని ♦ నరసి యరసి
పలుక నెవరుఁ గాని ♦ పార్థివుల్ ధార్తరాష్ట్రనిభయంబుకతన ♦ సొంపు దక్కఁ. 94

ఆ. అపుడు భీష్ముఁ డనియె ♦ నమ్మ నేఁ జెప్పితి, ధర్మసూక్ష్మ మిది య♦ధావిధమున
నెఱుఁగ నోటువమము ♦ లెట్టిరు దీని కు, త్తరము ధర్మజుండ ♦ తగును జెప్ప. 95

వ. సూక్ష్మంబును గహనంబు నగునీప్రశ్నంబునకు నుత్తరం బిడఁ జాలక ధర్మవిదులగుద్రో
ణపరిభృతు లిట్లు తలలు వాంచి చచ్చినట్లున్నవారు చూడు మెట్లయిన నిట్లు చేసిన
దానఫలం బీకారవు లచిరకాలంబున ననుభవింతురు గాక యని పలుకుచున్నంత
నవ్వుచు ధృతరాష్ట్రాగ్రపుత్త్రుండు పాంచాలరాజపుత్త్రుం జూచి యిట్లనియె. 96

చ. అడిగితి ప్రశ్న మీమనుకు♦లాధిపు లెవ్వరు నేమి సెప్ప నో
పడఁతికొ నీకతంబునను ♦ పాండుకుమారులు సల్వ నెవ్వరే
నొడయఁడు గాఁడు ధర్మసుతుఁ ♦ డుగ్గలి కన్న సతం డధర్మ మిం
దడ లెడు సన్న దాస్యమున ♦ నప్పుడ పాసితి వంచు నెంచుమా. 97

వ. అప్పు డప్పేరోలగంబున మేము మే లనుశబ్దంబును హూహూకారరవంబు నుప్పతిల్లె నం
దున్నవా రందఱు నెవ రేమి చెప్పుదురో యని పాండవులం జూచుచుండె రంత నకో
లాహలం బుడుగ లేచి భీమసేనుండు లోకరక్షాదక్షుం బగుతనదక్షిణాహస్తం బెత్తి
యి ట్లనియె. 98

సీ. ధర్మావతార మీ♦ధర్మరా జీశుండు, గాఁడని పలుకంగఁ ♦ గలఁ డెవండు
మా ప్రాణములకును ♦ మాపసు మాకులం,బున కీశుఁ డీపుణ్య♦మూర్తి తలఁప
నతఁడు మేమును ద్రుప♦దాత్మజయును దీస, విజితుల మని చెప్ప ♦ నెనుకఁబడము
మన్యధర్మము వీడి ♦ మాదేవి నొరు లంటి, పరిభవించినరీతి ♦ పాడి యసమ

తే. యిదిగొ చూడుము కౌరవు♦లెత్తినాఁడ, నాయఁబంటులు వృత్తము♦లతిదృఢములు
పరిఘ లివి వీనిలోఁ బడి ♦ బడలి పిండి, గాఁడ నగ్గోదియంతటి♦ఘనుఁడు నైన. 99

వ. ధర్మపాశబద్ధం బై ధర్మజనిరుద్ధం బగుటంజేసి యి ట్లుండెఁ గానినాఁడు ధర్మరాజవిసృష్టం బగునీభీమసింహంబు గాంధారేయశుద్రమృగంబులం గరతలంబులం బిండివెట్ట నుండునే యని విజృంభించి కౌద్రాకారంబు సూపుటయుం జూచి భీష్మద్రోణవిదురు లాతనిఁ బ్రశాంతచిత్తుం జేసి రయ్యవసరంబుఁ గర్ణుండు ద్రౌపదిదిక్కు మొగం బై.

కర్ణుండు ద్రౌపదిని బరిహసించుట.

ఆ. దాసి వై తి నీవు ♦ తరళాక్షి పతు లిట్లు, పదుగు రైన నేమి ♦ ఫలము గలదె
జూదమందు నోడఁ♦జూడనిమతియొక్క,పతిని గోరుకొనుము ♦ ఫలము దక్క. 101

క. నీ కింక ధార్తరాష్ట్రులు, గా కీశులు పాండుసుతులు ♦ గా రిటఁ దడయం
బో కరుగుము నగరున కట, నీకార్యము లివి యటంచు ♦ నే ర్చెద రతివా. 102

క. అని యుల్లస మాడిన విని, కను లెఱ్ఱం బడఁగ నలుకఁ ♦ గని భీముఁడు క
ర్ణుని నొంపు వలుక కూరక, తను వెరియఁగ రోఁజుచుండె ♦ దాసుం డగుటన్. 103

వ. అయ్యవసరంబున. 104

పంచచామరము. సుయోధనుండు ధర్మరాజుఁ ♦ జూచి యూరకుంటి వే
మి యయ్య తమ్ము లెల్ల నీకు ♦ మించి యుండ రంట నీ
వ యీశుఁ డంట వారి కీవు ♦ వారిజాక్షి నోడవో
జయింప లేదొ మేము ధర్మ ♦ సంశయంబు దీర్పుమా. 105

వ. అని యంతన పోక నవ్వుచు నైశ్వర్యమదగర్వంబునం బాంచాలిం జూచి తనకుఱువు మీఁదివస్త్రంబుఁ దొలఁగించి చూపుచు. 106

మ. కదళీదండసదృక్ష మక్షయకళాక్రాంతంబు దంతీంద్రహ
స్తదృఢంబు విభవాభిరామ మగునా♦నవ్యోరుదేశంబు దో
వది సూడం గర మప్పళించి యట ని♦ల్వ్ర సన్నఁ గావించె ను
న్మదలీలం దమవారు కౌతుకము నొం♦దం బాండవుల్ కుందఁగన్. 107

క. భీముఁడు దానిం గనుఁగొని, భీముం డు దష్టదశన♦భీమాసనుఁ డై
భూమీశు లెల్ల విస్మయ,భూమిక లై విసఁగఁ బలికె ♦ భూరిరవమునన్. 108

మ. ఇచటన్ రాజ్యమదాంధతన్ గరిత ని ♦ ట్లీక్షించి త ప్పించుటన్
విచలచ్చండభుజద్వయంబున గదం ♦ బే రెమ్ములుం బాఁ ద్రి
ప్పుచుఁ దాఁటించి సుయోధనోరుయుగళం♦బుం బిండిగాఁ జేసెదన్
బ్రచురోగ్రాహవమందు నెల్లరు భయ♦భ్రాంతి న్విలోకింపఁగన్. 109

క. అని కృద్ధుం డగునాశుగ,తనయుని స్తోత్రములనుండి ♦ దహనార్చులు ప
ర్వెను వహ్నిపర్వతంబున, బూనరా రెవుకందరౌఘ♦ములనుండిబలెన్. 110

క. అతిమానుషతేజంబునఁ, బ్రతిబింబించెమువృకోదరక్రోధనునిఁ
మతి నెఱిఁగి విదురుఁ డీతని,కతన మహోపద్రవంబు ♦ కలిగెడు ననియెఁ. 111

తే. అంత ధృతరాష్ట్రునగ్నిహోత్రాలయమున
నఱచె రాసభములు వఱ ♦ ల్లతులితముగఁ
గాకులును గ్రద్దలును గూఁబ ♦ లేకసరఁగఁ
గూసె నాడుచు నంతట ♦ ఘోరగతుల. 112

వ. తత్త్వవేత్త లగువిదురభీష్మద్రోణగౌతము లాదుర్నిమిత్తంబు లరసి స్వస్తివచనంబు లుచ్చరించి రవుడు గాంధారవిదురు లామహోత్పాతంబులు ధృతరాష్ట్రున కెఱుంగఁ జెప్పిన నార్తుం డగుచు నతం డుదరిపడి దుర్యోధనుం జీరి యి ట్లనియె. 113

ఉ. చచ్చితి నోరి నీకతనఁ ♦ జాలఁగ వచ్చెను నాకుఁ జెల్లఁబిం
డెచ్చితి ద్రోవదిఁ సభకుఁ ♦ దెచ్చుచె కాక తదీయవస్త్రముఁ
విచ్చియు నీచ్చియుఁ నెఱులు ♦ వీడ్వడ కొప్పియు దెప్పరంబులం
గ్రుచ్చియు నొవ్వఁ జేసి తఁట ♦ కూడునె నీ కిటు నేఁత దుర్మతీ. 114

ధృతరాష్ట్రుఁడు ద్రౌపదికి వరంబు లిచ్చుట.

తరళము. అనలసంభవ రాజసూయమఖాత్తకీర్తి బతివ్రతా
జనశిరోమణి ధర్మతత్పర ♦ సత్యవాదిని ద్రోవదిఁ
మనుజకాంతగఁ నెంచి తేమొ మనంబునఁ నిసుఁగా జగం
బునఁ బూనర్చెమునాదిశేక్తిగఁ ♦ బోల్చి భక్తి భజింపుమా. 115

వ. అని కొమకుం బదరి పలుకుచుం బొంచాలిం జేరఁ బిలిచి సాంత్వనపూర్వంబుగా నామె కి ట్లనియె. 116

క. నాకోడండ్రులలో నీ,వే కమఁ బే రంది తిపుమ ♦ ప్రేముడి యయ్యెఁ
నీ కిత్తు వర మభీష్టము, చేకుఱ నభివాంఛితంబు ♦ చెప్పుము తల్లీ. 117

వ. అనిన ద్రుపదరాజపుత్రి మామ కభివందనంబు చేసి. 118

క. వర మొసఁగఁ దలఁచితేనియు, భరతర్షభ ధర్మసుతుఁడు ♦ వరపుడమినకుఁ
బరిముక్తుఁ డగుతెఱుఁ గెదఁ, గరుణింపుము జగ మెఱుంగఁ ♦ గరిపురనాథా. 119

వ. దానంజేసి రాజపుత్త్రుం డగుప్రతివింధ్యశకుఁ గురుకులామారులలో దాసపుత్త్రుం డను నపయశంబునుం దొలంగు ననుము నతం డట్ల యిచ్చితి నింకొక్కవరం బడుగు మనిన ద్రౌపదియు. 120

క. యమసుతునలువురుతమ్ములు, తమశస్త్రాస్త్రములతో ర♦థమ్ములతో ది
వ్యమణీనివహమ్ములతో, దమదాస్యమువలనఁ బాసి ♦ తనరఁగ వలయున్. 121

వ. అనిన నతం డిచ్చిటి నింకొక్కవరంబు వేఁడు మనిన నామెయును. 122

ఆ. వైశ్య కొకటి క్షత్ర,వనితకు రెండును, విప్రసతికి నూఱు, వేఁడ వచ్చు
వరము లేను లోభ,వశమున ధర్మహా,నికి సముత్సహింప, నృపవరేణ్య. 123

వ. అనిన నతం డామెధర్మతత్పరతకు మెచ్చుకొనుచు నుండె నప్పుడు కర్ణుం డిల్లరు విన
ని ట్లనియె. 124

ము. వినలే దింతకుమున్న యెన్నఁడును బృ,థ్వి న్నాథి యీరీతిగాఁ
బూనరింపం గము సబ్బరంబ యిది పెం,పుం దూలి దుఃఖార్ణవం
బునయందుం బడి మగ్ను లైనమగల, బోలంగఁ దా నుద్ధరిం
చెను బొంచాలి నిజప్రభావమున వా,సిం గూర్చుచుఁ వారికిఁ. 125

వ. అనిన వానిమాటలకు లోన గర్వించుచు భీమసేనుం డర్జునుండు విన ని ట్లనియె.

ఆ. నెలఁతకతనఁ బ్రాణము,నృపతిపుత్త్రుల కిట్లు
గతులు కలిగె నంట,కంకెఁ గట్ట
మొకఁడు గలడె తేజ, మొకఁడు గాక మఱొండు
పురుషుఁ డెనఁగుటకును, బూనఁగఁ గలడె. 127

వ. దేవలుండు చెప్పినకర్మవిద్యాపత్యంబులు మూఁడును బురుషుండు పొడవడంగినవెనుకం
బనికివచ్చు నిపుడు పరాక్రమించుటయ తేజం బనుచు విజయునిప్రతివచనంబు
లాదరింపక విజృంభించి. 128

ఆ. పలుకు దేటి కేమొ, బలపరాక్రమమునఁ, బోయి పగఱ నాజిఁ, బొడిచి గెలిచి
పుడమి యెల్లఁ గొండుఁ, బొమ్మని కనుల నం,గారకణము లురలఁ, గనలి కనలి.

వ. అట్లు కుటిలభ్రూకుటి యై కన్ను లెఱ్ఱఁబడ నోసు గఱచి కనిష్ఠభ్రాతృమధ్యంబుననుండి
మృగమధ్యంబున నున్నసింహంబునలె రోజుచుఁ గల్పాన్తాగ్నిరుద్రుం డనం
జూపట్టె నట్టియెడ యుధిష్ఠిరుండు చే యెత్తి వాని వారించి ధృతరాష్ట్రునకుం
బ్రాంజలి యై నీవ మా కీశ్వరుండవు మే మల్ల నిశానసంబున నుండం దలంచితిమి
మా కేమియాజ్ఞ యనిన నతం డతని కి ట్లనియె. 130

సీ. వత్స భద్రము నీకు, వఱలు స్వారాజ్య మే,ల్కొనుము నాశాసనం,బునను బొంది
వృద్ధసేవ యొనర్చి, విజ్ఞుఁడ వై నీవు, సమబుద్ధి నెడఁదఁ బ్ర,శాంతిఁ గనుము
పరులు చేసినతప్ప, పాటింప రుత్త మూల్, కొడుకుచేతకుఁ బగఁ, గొనకుమయ్య
జననిఁగా గాంధారి, జనకుఁగా ననుఁ వృద్ధుఁ, దలఁచి సుబోధను, గలసికొమ్ము

తే. పుత్త్రుల బలాబలంబులు, మిత్రకోటి,దర్శనంబును దెలిసి సం,తసము నొందఁ
గలుగు నని జూద మొప్పితిఁ, దెలివి లేక, దాన నింతలు వుట్టె నం,తయును మఱుము.

వ. మతియు సర్వశాస్త్రవిశారదుం డగువిదురునిమంత్రిత్వంబును నీధర్మంబును భీభత్సుని ధైర్యంబును భీమసేనునిపరాక్రమంబును గవలగురుశుశ్రూషయును నీకురుదేశంబుల లగ్గు సేయుచుండుఁ గావున నీవు నీసర్వస్వమ్ముతో ఖాండవప్రస్థమునకుం బొమ్ము నీకు భద్ర మ్మగుఁగాక నీతమ్ములతోడిసాభ్రాత్రంబు నెఱపుచుందువు గాక నీబుద్ధి ధర్మంబునఁ దిరం బుండుంగాక యని యంపి పుచ్చుటయు నజాతశత్రుండు విదురా నుమతమ్మునఁ దమ్ములుం దానును కృష్ణాసహితమ్ముగా వనసనాథమ్ము లగు గథమ్ము లెక్కి హర్షించుచు నింద్రప్రస్థపురమార్గంబు పట్టి చని రిట దుశ్శాసనుం డది యంతయు నెఱింగి సామాత్యమిత్రుం డగుదుర్యోధనునిసన్నిధికిం జని ఖిన్నుం డయి విన్నవించిన నతండు కర్ణశకునులతోఁ విచారించి వైచిత్త్యవీర్యునిపాలికిం జని యి ట్లనియె. 132

ఆనుశ్యూతపర్వము.

తే. ఏయుపాయంబునం గాని, హితులు గాని,వారిఁ గెలుచుట లగ్గని, పలికె మున్ను పాకశాసనుసకు బృహస్పతి నరేంద్ర, దేవగురుసీతిశాస్త్రమ్ము, నీవు వినవె. 133

మ. పలుమా ఱ్తెగ్గులు చేసి పాండవులకుఁ, భావింపఁ బ్రత్యక్షమై
రలసద్భావుల మై చరించుమను మో, రాజేంద్ర నే డెన్నిల
గ్గులు గావించిన వారికిఁ హితుల మై, కూర్పంగఁబో మర్మిలిం
దెలియం జాలక వారిని న్విడిచి యూ, ర్తిం దెచ్చి తే మందుఁ బో. 134

క. అలిగించి కోడెత్రాఁచుల, గళముకడఁ బిచుచునట్లు, గ న్విడిచితి వా
రల వారు కనలుచు న్మన,బలఁగంబుల మసల బడలు, పడఁ జేయ రొకో. 135

క. ద్రౌపదిని బట్టి సభలో, నాపగిదిం జేయుకతన, నాపాండవులీ
నీపుత్త్రుల మడియింపక, యేపగిదిం బ్రదికి యుండ, నెంతురు చెవుమా. 136

స్రగ్ధర. బద్ధద్వేషప్రవృద్ధ, ప్రథితధృతి గదం, బట్టి భీముండు వైయం
గ్రుద్ధుం డై గాండివంబుం, గొని ఘనశరముల్, గుప్పి భీభత్సుఁ డుద్య
ద్యుద్ధస్ఫార్ప్రసిద్ధిఁ, దొడరుకొనఁ గవల్, తోమరాద్యాయుధాళిఁ
వృద్ధిం గైకొన్న వైరుల్, విడివడ నెదురఁ, వీరు నీవా రధీరుల్. 137

వ. అది కావున నక్షవిద్యావిశారదుం డగుశకునికారణంబునఁ బునర్ద్యూతంబుఁ గల్పించి పాండవేయులం బరాజితులం జేసి పదిరెండువత్సరంబు లరణ్యవాసంబును నొక్కవర్షం బజ్ఞాతవాసంబును గావింపం బుత్త మట్లయిన మనకు సర్వరాజ్యంబును స్థిరపడు నవ్వల మహాసేనాసమూహపరిగ్రహులం జేసి దురం బైనం గెలువ దుర్లభంబు గా దనిన నాంబికేయుండు దాని కొం డాడ కొడంబడియె నంత శాంతనవ కుంభసంభవ భూరి

శ్రవస్సేనుడత్త బాహ్లీక విదు రాశ్వత్థామ వైశ్యాపుత్త్ర వికర్ణు లది కాదని గర్హించి పలుకుచున్నను వారిం గాదాడి సుతప్రియుం డగుధృతరాష్ట్రుండు పాండవేయులఁ బునర్జ్యూతమునకుం దేర నించె నపుడు గాంధారి శోకకర్శిత యై పతి కిట్లనియె. 138

గాంధారి దుర్యోధనునిఁ బ్రశంసించు మనుట.

మ. మనదుర్యోధనుఁ డుబ్బవిల్లునెడ గో♦నూయు ప్రకాస్వరం
బున నేఁ జ్చెఁ విదురుండు వీఁడు కులముం ♦ బోకార్చు గానం బరం
బున కేగింపుము వీని నించుఁ దెలిపెఁ ♦ బుత్త్రేప్సితం బూని నీ
వనుమానించితి వీనిమూలమున వం♦శాంతంబు గా నయ్యెడిఁ. 139

ఉ. ఇంతకు మూలకారణము ♦ వీ నయి లెన్నఁగ భ్రాతపుత్త్ర ల
క్షాంతము శాంతచిత్తముఁ ♦ గ్రాలుము నిండఁగ వారిఁ బిల్చి మ
శ్చింత దురోదరం బొకఁడు ♦ చేసి కలంచితి వారు కృద్ధు లై
యెంతకుఁ జాల కుండు రిఁక ♦ నే మనుదాఁ నినుం గురూద్వహా. 140

చ. కురుకులపాంసనుం డయిన ♦ కూరిరు నిఁ కైనఁ బరిత్యజించి భూ
వర పరమోత్తమం బయిన ♦ వంశముఁ గావుము పుత్త్రమోహమున్
దొరలెదవేని దత్పలము ♦ దోడన పొందెదు చెప్ప నేటికిఁ
సురుచిరధర్మమార్గమున ♦ శోభిలఁ జేయుము బుద్ధి బుద్ధిగన్. 141

వ. అని చెప్పుచున్నం ధృతరాష్ట్రుం డే దీని నివారించుటకు శక్తుండఁ గా నేది యెట్లు కా నున్న దది యట్లు కాక మాన దని వెండియుం బాండవులం దేరఁ బ్రాతికామిం బంచె సతండు నటఁ జని మార్గమధ్యంబునఁ బాండవులం గని మరల జూదమాడ రా వలయు ననుపిత్రనియోగంబు ధర్మ్యంబు కైకొంగించుటయు సతం డందు శకుని చేయు మాయ నెఱింగియున్నను విధినియోగంబునఁ బిత్రనియోగం బతిక్రమింపం జాలక పాంచాలీసహితుం డై సభ్రాత్కంబుగ హస్తిపురంబునకు మరలి చని యెప్పటియట్లు జూద మాడుట కుద్యుక్తుం డై యున్న శకుని వాని కిట్లనియె. 142

చ. కురువిభుఁ డెల్లసంపదలు ♦ గో మ్మని నీకు నొసంగెఁ గావునఁ
మరల నవన్నియుం బణము ♦ ం గెలువం గొనఁ బాడి గాదు భూ
వర మఱియెయొం డపూర్వ మన ♦ ఎచ్చినయట్టిపణంబు చెప్పుచిం
బరఁగఁగ నద్ది నీమదికి ♦ వచ్చిన నాకము లేక పీకమా. 143

వ. అది యెట్టి దంటివేని ఏను మీపునర్జ్యూతంబున నోటువడినవారు భాగ్యాభ్రాతృ సహితు లై వల్కలాజినంబులు గట్టి పదిరెండువత్సరంబులు వనవాసంబును నొక్క వర్షంబు జనపదంబున నజ్ఞాతవాసంబును జేయునది యజ్ఞాతవాసవత్సరంబునఁ దెలియఁ

బడికేని మరలఁ బండ్రెండువత్సరంబులు వనవాసంబును సజ్ఞాతవాసంబు నొనర్చునది యిట్లు త్రయోదశవత్సరంబులుం గడపినమెనుక వారిరాజ్యంబు వా రనుభవించునది యనిన ధర్మనందనుండును. 144

క. పిలువఁబడి జూదమాడఁగఁ, గలిగినవెఱవునను నాడఁ గా మగుమట రా
జులధర్మము గా దది నీ, తెలిపినవణ మొప్పి యాడఁ దివిరెద శకునీ. 145

—●—◆ ధర్మరాజు కొండపూటు జూదమాడి యోడుట. ◆—●—

చ. అని వచియించి ధర్మనుతుఁ డప్పుడ పాచికలం గ్రహించి గ
ల్లనురవ ముప్పతిల్ల వడి నాడి యొకించుకలోన నోడె దు
ర్జను లగువారు చూచి నగఁ జాగురె డైవవిధాన మెట్టి దై
నను ద్రసరేణుమాత్ర మయినం గడి దాఁటఁగఁ జాలరే కదా. 146

వ. అట్లు దుర్యోధనరాజితు లైనపాండవేయులు రాజచిహ్నంబులు విడిచి వల్కలాజినో త్తరీయంబులు దాల్చి వనవాసదీక్షితు లై యున్నసమయంబున బరిహసింపుచు దుశ్శాసనుం డిట్లనియె. 147

చ.* గెలిచితి మిట్లు పాండవులు కేవలదీనుల మై విపత్తిలో
పలఁ బడి రాజ్య మేద వసవాసము నాఁబడుదుర్గతిం బడఁ
బెలబెల దింక రార యను విన్నను వొప్పఁగ మీఁద ధార్తరా
ష్ట్రులకు నిరయుశపీభూత చొప్పము నెప్పము లోక మొప్పఁగఁ. 148

తే. దీర్ఘకాలము నరకపాతితులు పాండు
రాజపుత్రులు గావున రాజచిహ్న
ములు దుకూలములును మణీభూషణములు
విడిచి రురుచర్మములు దాల్చి వెడలఁ గలరు. 149

తరళము. ధనమదాంధులు తారు నవ్వరి ధార్తరాష్ట్రులఁ దొల్లి కొ
ల్వ్రిన ఫలం బిటు లంట వచ్చెను బో తలంపఁగ వారినిఁ
గనిన లోకు లెఱిఁగి యనంగ నఁగంగ నారయఁ గంటి మీ
ఘనుఁడు సౌబలుకారణంబునఁ గన్నుపండువ గా నిటఁ. 150

క. మండు లగుపాండవుల కా, ఖండలసమవై భవుండు గడెపో పాంచా
లుం డిడి కన్నియ నప్రా, జ్ఞుం డై వగవంగ నయ్యెఁ జూడం జూడఁ. 151

తే. అని యంతన పోక పాంచాలి నుద్దేశించి. 152

---

* విన్నవు = విధము.

చ. అకటకటా తలోదరి వనాంతములఁ మృగయూథములోఁ
సుకమిసుమంత లేక పడి ♦ సొక్కఁ కిరాతులుమోనిపాపపు
త్రుళులను గూడిమాడి కొనఁ♦దెం బడ నోకి ధార్తరాష్ట్రులం
దొకని వరించి సౌఖ్యముల ♦ నొందుము డెందము కందళింపఁగన్. 153

ఆ.*ఫలము లేనిషండ♦తిలలయట్లును జన్మమయమృగంబులట్లు ♦ మఱియుఁ గాక
యవలయట్లు పతితు ♦ లై వ్యర్థులగుపాండవులను గొలిచి తిరుగ ♦ఫలము గలదె. 154

వ. అని పరిహసించుచుం బరుషంబులు వాఁకుచున్న నాకర్ణించి సింహంబు మృగాలంబు
నుం బోలెఁ దఱిసి సింహసంహననుం డగుభీమసేనుం డత్యంతామర్షకర్షితుఁ డై ధర్మం
చుమ నుచ్చస్వరంబు నిట్లనియె. 155

శా. ఓరీ నీచుఁడ నీచభావమున నీ ♦ వుక్కెక్కఁ దూర్వాక్యవి
స్తారంభంబు మర్మముల్ తునుఁగఁ జే♦యం ద్రొంచి తొంకాఁ జే
ఘోరాస్త్రంబుల మర్మముల్ దునిమి నీ♦వుం గూర్చునీవారికిన్
స్వారాజ్యోత్సవమందు వెక్కఁ దలఁపిం♦పం జేయుదుం దీనికిన్. 156

తే. పలువ నే నీదువక్షము ♦ వ్రచ్చి పచ్చి,నెత్రుఁ ద్రావి శమించెద ♦ నాత్ర ముసుగ
సల్లు చేయక యున్నచో ♦ నగుదు సుకృత,గతికిఁ దప్పినవాఁడ నై ♦ కుతిలగుచువ.

క. అని పలుకసజ్జసిద్ధారని, గని దుశ్శాసనుఁడు తాఁ గి♦కాకిక గుచుఁ
ముసుఁగొని పఱవా పఱవా, యని పిలుచుచుఁ జేష్టలవాఁ♦ డై పెల్లార్చెన్.158

పాండవులు ప్రతిజ్ఞలు చేసి బయలువెడలుట.

వ. అట్టియవసరంబు దుర్యోధనుండు పాండవు లెల్లరుం దడయకఁ గీనిభాస్థలంబునుండి
వెడలి పోవుదు రని భరంజించిం బ్రభంజనాత్మజుండు రాజానుగుం డై నిమ్మ
మించుమని ట్లనియె. 159

ఉ. చండగదాతిసండము భు♦జద్వయిఁ ద్రిప్పుచు దుస్సహేనునిం
జెండి తదీయరక్తమును ♦ వీరులఁ ద్రుట్టి సుయోధనోరువుల్
పిండిగ మొత్తి తత్తనుస్రఁ ♦ బిండముగా నొనరించి మించి వే
లండలనండ నై ప్రతిభ♦ గాంచెద సూరిసమాజగర్జనన్. 160

వ. అజ్ఞనుం డి ట్లనియె. 161

స్రగ్ధర. గాఁడివి వ్యాధవం బు♦గ్రుం డవశేషులు ♦ నిద్రమున్మిఁ నుస్సుపా బై
యుండం జంపాస్త్రనేత్రు♦స్వతు బ్రతిభవి♦న్యున్నహస్రంబులో నా

* షండతిలలు — పొలుసునువ్వులు. కోయలు — పెప్పధాన్యము. (అనఁగా నిస్సారము లని తాత్పర్యము.)

నిండక్ కోపస్సునందుక్ ♦ నిలిచి రణముసక్ ♦ నేఁ గృతాంతుండ నై ద్వి
ట్తుండంబుం గూల్చి కూల్తుక్ ♦ చలఁగక కిలుష♦ద్రవ్యసంపూర్ణుఁ గర్ణుక్. 162

వ. నకులుం డి ట్లనియె. 163

మ. పరుషంబుల్ ప్రపదాత్మజం బలికి పా♦పస్వాంతు లై నప్పుడుం
బరిభావించిన ధార్తరాష్ట్రులఁ బకు♦ప్రాయస్తులాంభూలక్
శరివ్రాంబు ముంచి మించి నిజవో♦శౌర్యం బవార్యంబుగా
దురమందుం బడమార్చి చేసిక జు♦స్తోత్రాతిపాత్రుండ నై. 164

వ. సహదేవుం డి ట్లనియె. 165

ఉ. అక్షములందు నేర్చి ఖలు♦ నై యమునందను నాయఁ జేసి పు
ణ్యాక్షయమూల మైనసభ ♦ నాడె సిగుల్ పాంయించి మూకుఁ బ్ర
త్యక్షవిరోధి యై నిబ♦లాత్మజ సాత్మజబంధుసుత్రోణిక్
దక్షుఁడ నై రణాంగణము♦ను వ్యధియుం దెవి విక్రమించెదక్. 166

వ. అని ప్రతిజ్ఞలం బట్టుతమ్ముల యు గ్రాంది యు సాన్నిధ్యంబు, ధర్మజుండు ప్రయాణా
భిముఖుం డై భీష్మ ధృతరాష్ట్ర సోమదత్త బాహ్లీక ద్రోణ కృప శాల్వ విదురాదు
లను యుయుత్ససంజయాదులను ధార్తరాష్ట్రాదులను నామంత్రించి పోయివత్తు
మని, నెవ్వరు నేమియుం బలుకక నేరక తలలు వాంచుకొని యుండి రిపుడు విదురుం
డి ట్లనియె. 167

చ. పొనలిసపుత్త్రులం గనిన♦పుత్తులు గల్లినతల్లి మాద్రవం
గొదవఁగ నెల్లసౌఖ్యముల ♦ నొంది మెలంగఁగ నై నసాధ్వి సం
పదలను బాసి కాఱడవి ♦ వాసము సేయఁగ లేము కుంతి నా
సదనమునం గ్వసించుత మ♦జ్రము నాహరిచర్య లందుమక్. 168

వ. అనిన ధర్మశీలయుం డి ట్లనియె. 169

ఉ. తండ్రినిబోనియట్టిసిరి♦ంద్రపి గానొకొ నీపు నూను నే
వాంఛ్రను నిన్నుఁ బోలరు ధ్రు♦వంబుగ నీనుడి మాకు నేద మో
తండ్రి భవన్మతంబునను ♦ దమ్ములఁ నేనును నాగొనూర్మిఁ గో
డండ్రను సిల్వ యుందు మొకఁ♦ట స్మతి యెట్లు మెలంగఁ జెప్పవో. 170

వ. అనిన విదురుండు వెండియు ని ట్లనియె నయ్యా నీవు సకలధర్మజ్ఞుండవు భీమసేనుండు
పరాక్రమధనుండు ధనంజయుండు వివిధయుద్ధవిశారదుండు నకులుం డర్థసంగ్రహ
పుణుండు సహదేవుండు దివ్యజ్ఞానవంతుండు ధౌమ్యుండు బ్రహ్మవిదుత్తముండు

ద్రౌపది ధర్మార్థకుశలయుం ధర్మచారిణియు నట్టిమీ రనోభీష్ట ప్రేమానుబంధబంధురుల రై యుండుటం జేసి మి మ్మన్య లావరించి మోచింపువారి కాని ఛేదించువారు లేరిది నీకుశ్రేయాదిమ్లభం బగుట్టినమకల్యాణంబు మఱియుం దొల్లి హిమవంతంబున మేరు సావర్ణియు వాణీవరంబుచే గృష్ణద్వైపాయనుండును భృగుమంతంబున రాముం డును దృషద్వతీయంబు నగస్త్యుండును నీకు ధర్మోపదేశం బొనరించిరి భృగ్వాసితనారదులు నీకుం బరమగురువులు ధర్మార్థనిశ్చయంబు ధౌమ్యుండును నీకుం బురోహితుండు నీవుయుం దమ్ములును బుద్ధిబలంబునం బురాకృతంబుల నిరసించి బలపరాక్రమంబుల నిరసరాజులను ధర్మోపనేత దేవస్థులను బ్రభుత్వమహాప్రభావాదుల నింద్రయమవరుణకుబేరాగులం గెలిచితిరి మీకు బంచభూతంబులును జంద్రాదిత్యులును ప్రసూనాసనాదిగో విజయాసు లొనంగి రక్షింతు రెప్పుడు ప్రమత్తులు గా ప్రవర్తిల్లుడు మీ రకగదంబును శుభంబు గుం గోయుండు శీఘ్రమాగంబుం పుడ్డ్యు మమ్మెయ్యడుగాత మని బోధించి ధర్మసందనుం డట్ల యగు నని భీష్మద్రోణులకు నమస్కరించి ప్రయాణోన్ముఖుం డయ్యె నంత ద్రౌపది గొంతిక డకుం జని మ్రొక్కి దుఃఖించిన నామెయుం దుఃఖించుచు నిట్లనియె. 171

తే. తల్లి శోకంప వలదు నీ ♦ వెల్లధర్మ్మముల నెఱిగి యుండుదు ♦ పుణ్యవతివి
నీకతం గులద్వయము నిర్దోషబడియు, భూషణం బయ్యె నిర్మలాంతి ♦ పూజ్యమయ్యె.

తే. సమలాచారమతివి నీ ♦ న్మానయవల్ల,భులను నివిందువిధము నే ♦ డెలుప వలవ
దె నడగొట్టు సహదేవు ♦ వార్తి లేవు, డింతి నీ వెన్నుచుండి రక్షింతో వాని.

క. అనిం గనుఁగవ శ్రోవ్రు, లనిశేముఁ గాలువలు గట్ట ♦ నడలెమదానిం
దనకోడలిఁగోనిపోనిడినాని, చనుదెంచుమ గాంచి సుతుల ♦ సదమలమతులన్. 174

తే. దివ్యభూషాంబరాదులు ♦ దీసి వై చి, వల్కలాజినధారు లై ♦ పరిమముసుల
పగిది నవనితిముఖులగు ♦ వారిఁ గాంచి,ఎగిచి విలపించుచును గుంతి ♦ వలికె నిట్లు.175

అడవి కేగుపాండవులం జూచి కుంతి విలపించుట.

సీ. అయ్యయ్యొ నాకన్న ♦ యట్టిపుత్త్రకులార, విధివిచేర్యయ మిట్లు ♦ వెలయ నయ్యె
నెప్పు డేవేల్పుల ♦ కిని మధ్యాసంబు,నఁ నపరాధము చేసి♦నారొ కాని
వ్యసన మిట్లలతులు ♦ నడసినవారిక్కి,బలె మీకు రా నేల ♦ వలసి వచ్చె
నాభాగ్యదోషమే ♦ నాకన్నకొమకులు, కూమగుడ్డలు లేక ♦ కుతిలపడుట

ఆ. జోగు లై నమిమ్మ్రొ ♦ జూడక మీతండ్రి, పాండురాజు స్వర్గ♦భాగి యయ్యె
ధన్యశీమఁడు మాద్రి ♦ ధన్యాత్మురా లామె, మగనితోడఁ జనియె ♦ వగపు దక్కి.

మ. తనప్రాణంబులకన్న మిన్న యని సఁ ♦ దాత్పర్య మొప్పంగఁ గ
న్నొనుచుం దా నఱచేతఁ బెట్టుకొని యెం♦దుం బ్రీతి లాలించి మం
చిన ప్రాణేశునితోడఁ బోవ కిటు లీ♦చిండ్రంబులం బాడ నుం
డిన దానం బ్రమ కాన చేసితిని నీ ♦ నే నెంతి మర్బుద్ధినో. 177

చ. జనుఁగు విధాతి సఁ మఱచెఁ ♦ జాలఁ దపించుచుఁ బ్రౌణవాయువుల్
వెడలవు మేనినుండి యొక♦వేఁకునేనియుఁ దాళిజాల నె
వ్వఁడువునఁ గన్నచిడ్డలను ♦ గాసి వసింపఁగ నేర్తు నింట న
య్యడవుల కేనునుం జనుదు ♦ పక్కటి క్కెవఁ డింక నాకిటన్. 178

శా. హా కృష్ణా కమలాసనాదివినుతా ♦ హా దేవకీనందనా
హా కంసాంతక హా యదుప్రవర హా ♦ హా ద్వారకావాస హా
లోకత్రాణపరాయణా కరుణ నీ♦లో నూనవా కానవా
మాకష్టంబులఁ దీర్పవా మనిచి ప్రే♦మం గూర్పవా మాధవా. 179

అ. వాసుదేవ నిన్నుఁ ♦ బ్రస్తుతింతు రనాది,నిధనుఁ డనుచు మునులు ♦ నీవు సకల
లోకవర్తి వేము ♦ నీకటాక్షముసకుఁ, బాత్రతముల మయ్య ♦ పద్మనాభ. 180

క. ద్రోణుఁడు భీష్ముఁడుఁ గృపుఁడుం, ద్రోణాయని చూచుచుండ ♦ ద్రుపదేశ యిటు లై
క్షోణీనాథకుమారులు, ప్రాణములకుఁ దెగి వనాళిఁ ♦ బడ ధర్మంబే. 181

క. హా హా పాండుమహారా,జా హా హా పుత్రవత్స♦లా యెట నుంటీ
ద్రోహము వాపఁగ వే రా,వే హరి హరి యిట్లుపేక్ష ♦ యిది నీ కగునే. 182

శా. అన్నా కన్నకుమారుఁ డైన సహదే♦వా నీవు నారణ్యభూ
మి న్నిల్వం జనుచుంటివా యిపుడు నె♦మ్మి న్వీడఁగా నోప నే
నిన్ను న్నీ విట నుండు మన్న లరుగ ♦ న్నెక్కొండొ ధర్మంబుసఁ
బన్నుం బ్రాచి యట్టపుణ్య మిట నుం♦డన్న న్నిలిచి వచ్చుం జుమీ. 183

వ. అని విలసించుచున్నతెల్లికిం దండప్రణామంబు చేసి పాండవులు విగతానందు లై
వనంబునకుం బయనంబయి చని రంతఁ గుంతి నాశ్వాసించి విదురుండు తనగృహం
బునకుం బోవిపోనె నవు డట్టి గుహ్యకురుపులాంగన లెల్లరు సతులవెంబడి నడలుచుఁ
బోవ్రద్రోవదిం జూచి హస్తతలవిన్యస్తముఖాంబుజ లై కౌరవులం దూఱుచు
దుఃఖించి రయ్యవసరంబున.

సీ. మేఘోదయము లేక ♦ మెఱుఁగులు తఱు చయ్యె, ధరణి కంపించె గో♦త్రములతోడ
నాదిత్యునిఁ రాహు ♦ వపపర్వమునఁ బట్టె, నుల్కలు తప్పగా ♦ నుర్వి రాలెఁ

బెళపెళార్భటులతోఁ ♦ బిమగులు పడె రిత్త, దిశలఁ గావిరి గ్రమ్మె ♦ విశదముగను
బట్టసగిటఁ గూసె ♦ వఱుఖులు పుర మెల్లఁ, గాకులు గ్రద్దలుఁ ♦ గ్రమ్ముకొనియె
తే. మఱియు నిట్టిమహోత్పాత♦మండలంబు, లెన్నియేఁ బుట్టె ధృతరాష్ట్రు♦నింటిలోనఁ
జూడఁ జూడ సమంగ♦సుంచకిముగఁ, బాండుపుత్రు హస్తిపురి నెలు♦వడిసియుంత.185

న. ధృతరాష్ట్రుండు సుదర్శనహృదయుఁ డై పదరియుండఁ జూలక విదురుం బిలిచి నగ
నుచుఁ బాండవేయు లెల్లఁ బడి పోయి రని యడిగిన నతం డతని కి ట్లనియె.186

విదురుండు పాండవు లడవికిఁ బోయినరీతిఁ జెప్పుట.

సీ.*మొగము పై వసనంబు ♦ ముసుఁగుగా నిడికొని, గీనుఁ డై యేగె యు♦ధిష్ఠిరుండు
మాటిమాటికిఁ దన♦మేటిభ్రాతలు గనుం,గొనుచును బోయె భీ♦మోదరుండు
నిసుము చల్లుచు నిల ♦ విసువక తొఱుచుగాఁ, జనియె నన్నలఁ జూడి ♦ సవ్యసాచి
మే నెల్లఁ బాంసువుల్ ♦ మేదించుకొని కించ, నరిగె మా ద్రీసుమా♦రాగ్రజుండు
తే. చనియెఁ గడగొట్టు మసిఁ బూసి♦కొని మొగమునఁ
బోయెఁ గృష్ణ శిరోజముల్ ♦ మోముఁ గప్ప
ధౌమ్యుఁ డంది కుశంబులు ♦ యామ్యకాద్ర
సామములు పఠించుచు ప్రేలఁ ♦ జనియె నధిప. 187

వ. అనిన విని ధృతరాష్ట్రుండు వార లట్లు వివిధవిధాభిసియుంబులం బోన నేమిటి కని
యడిగిన విదురుండు వెండియును. 188

చ. వికృతిని రాజ్యముం ధనము ♦ నీవుఁ గొమాళ్లు హరించికొన్న లో
నకలుషధర్మబుద్ధిఁ గొను♦నాయుసూతి పరాభవంబునఁ
వికృతి వహించి ఘూర్ణిలుచు ♦ వీఁగనికోపముఁ జూపుచూపు లొ
ల్లకుఁ జెమ గంచు మోమునఁ బ♦టంబు ధరించి గమించు నెంచఁగఁ. 189

తే. సమరమునఁ బాహుబాలమున ♦ సాటి లేఁ డై
వండు నా కందు మెయ్యయంగ ♦ వచ్చు నమ్ముఁ
భుజము లుబ్బించుఁ గాంచుచుఁ ♦ బోవు వనికి
భీముఁ డఖిలశాత్రవాంతకుఁ♦భీముఁ డగుచు. 190

క. దురుముఖు లంతకుఁ బ్రబలుగ, వెగటులఁ గనుఁగొలుచు జిల్లి ♦ వెఱ్ఱుల గలుతుఁ
బరికింపుఁ డనుచుఁ దెలుపుచు, ధరఁ నిసుమున జల్లు నరుఁగు ♦ ధనుఃశతాధ్వా. 191

తే. తరుణు లందంచుఁ దనమూర్తి ♦ నరసి మోహ,పరవశంబునఁ బడుచురు ♦దురితమనుచు
ధూళిధూసరితాంగుఁ డై ♦ త్రోవ నడచె, నకులుఁ డత్యుత్తమక్రియా♦సుకలుఁ డధిప.

* కించ = విచారము. ఇట్లు గోదావరీమండలమున వాడుచురు.

క. దీన మగుశకునమొకాముం, గానఁగ రా దెవ్వ రనుచుఁ ♦ గమఁ బ్రాణి ధరం
దా నరసికొంచుఁ గించఁ, దీనుం డై పోయెను సహ♦దేవుఁడ డవికిఁ. 193

చ. ఎవరికతంబుఁగ దమకు ♦ నిట్టివిపద్దశ సంభవించె నా
హవమున వారు వారిజను ♦ లందఱుఁ ద్రెళ్లిరి వారికాంత లి
ట్లనవమతి గాంది కుంద గల ♦ రం చని తెల్ప విముక్తకేశి యై
తవిలినసుఖభాగము ♦ ద్రౌపది యోమె ధృతైకనన్ద్ర యై. 194

తే. కలన నీల్గి ధాత్రీ♦పుత్రులసు మన్త్ర,నక్రియల కని తెల్ను దన్భలును వారి
సతులయేప్పును సూచించ ♦ సామగాన, మెసఁగ ఛాయుధ్యుఁడు వారితో ♦ నేగె వనికి. 195

శా. హా హా పోవ్రమనున్న వాగలు ప్రభు♦త్వాలంక్రతి స్నేహి నం
దేహం బంచయు లేక మా స్రభువు లా♦ర్తి గానల మెట్టఁ గా
ద్రోహాబుం గొనిపించి గీపురుజనుల్ ♦ చుట్టాశ్మ్రి లంచుం బ్రజల్
మోహాంబుం దెలఁగాయ పోకడలి గొ♦ప్పం గొట్టి యప్పట్టునన్. 196

వ. అట్లు పాండవేయు లాకాశలింగంబుల దమమనోవ్యవసాయంబు వ్యక్తీకరింపుచు వ
ఱు కుం జని రిని చెప్పుచు నప్పు డుర్వీపాలంబు లగు నెఱింగించు చున్నంత. 197

ఉ. నాఁడుఁ జేగుదెంచి పదు♦నాల్గనయేఁటను భారతంబునన్
ఘోరరణంబు గల్గెడిని ♦ క్రూరసుయోధనకారణంబునన్
గౌరవ లెల్ల నీల్గుదురు ♦ కర్ణుఁడు భీముఁడ సర్జునుండునుం
గోరుచు లావ మాపురుడు ♦ భూభర మంతయు శాంతి నొందెడిన్. 198

వ. అని కాద్రవాస్త్రంబు లుచ్చరించి రుద్రప్రియుం డంతర్ధానంబు నొందె నంత దురోద్ధ
తుండు కర్ణశకుబులం గూడి ద్రోణాచార్యునిం దమకుం బరమాశ్రయంబుగాఁ దలం
చుచు నతనికడకుం జని రాజ్యం బంతయు నివేదించిన నతండు వారికిట్లనియె. 199

మ. శరణం బందిరి పార్థ పాంచాల్యులను నా♦జ్యశ్రీసమోపేతులన్
బరితోషంబున గూడి యుండఁడు నిజం ♦ బాంచాల్యమేశాశ్మ్రజుల్
పరివర్జింపఁగ రానివా రయిన దు♦ష్పక్షంబయై నన్నిని
బరిమార్పన్ ద్రుపదాత్మజుం డగుట నే ♦ వారిన్ విడం గోరితిన్. 200

తే. నేఁటికిం బదునాల్గవ♦యేఁట మేటి
యుద్ధ మగు నందు నాకు మృ♦త్యుస్వరూప
మైన ద్రుపదాత్మజునితోడ ♦ నాల మొదవు
ననుచు భయ మందు చుందు నే ♦నాత్మయందు. 201

ఇ. అని మఱియును. 202

శా. హేమంతంబున నాడినేడవలె నై ♦ యేర్పా టుగన్ సౌఖ్య మో
భూమీశోత్తమ! మీరలాని పొందువడము మే ♦ ము నీ మీరునుం గూడి యిం
కేమూఁడుంబది యేండ్లకాలము జగం ♦ బెన్నంగ నున్నంబులం
బ్రేమం జేయుఁడు పెట్టుఁడుం దినుఁడు కూ ♦ ర్మిం జేసి సం ప్రీతిగన్. 203

వ. అని గురుండు చెప్పిన వారును యథోచిత ప్రకారంబులం బ్రజల్లి పంపి జగత్సమాశులచిత్తుం డై నిట్టూర్పు పుచ్చుచున్న ధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె.

సంజయుండును విదురుండును ధృతరాష్ట్రునిఁ దూలనాడుట.

సీ. వగవ నేటికి నీకు ♦ నరసుతు లసకి పాం,డవుల రాజ్యము నొండి ♦ యవలఁ ద్రోలి
వారసంపద యెల్ల ♦ వరుస నీకొమరులు,వశము గాఁ జేసితి ♦ వసుమతీశ
బలవన్నిరోధంబు ♦ గలిగిం దని చింతి, యేమొ దానిక మూల ♦ మీవ కాదె
సదిసుతకలశాజుల్ ♦ పిదురుండుఁ గా దని, సుమవనే నీకు ని ♦ ర్ణయసుఁడుమును

ఆ. క్రుప్రదపుత్రి నట్లు ♦ కృప లేకఁ జేసిన,దాని ఫలము నొందఁ ♦ ఎగిదె మీకుఁ
గలుషభూతిబుద్ధి ♦ గలుగుఁ గాలాసన్న, మైనవారి కేమి ♦ యుఁగ వలయు. 205

వ. అనిన నాఁబికేయుండు విదురునిదిక్కు మొగం బై యి ట్లనియె. 206

చ. విదురుఁడి పిం డు సంజయుని ♦ వేఁడినముల్ క్రుప్రదాత్మజాతి నే
సదమున దూఱు మంటినె వ్ర ♦ సంగము వింటినె ప్రాతికామి వా
డదయుఁడు తెచ్చె నే మనుము ♦ లామె కొసంగిన దాస్య మేగ సం
పదలను గొంచరే సుతు ల ♦ వారిగ సన్నిటు లంట న్యాయమే. 207

వ. అనిన విని విదురుండును. 208

సీ. వినవయ్య జనినాథ ♦ వీరాధివీరు లా,పాండవుల్ వారికి ♦ బలము శౌరి
పాంచాలపృష్ఠు లా ♦ సకుంబువా రాత్మ, నోటమిఁ జెందరు ♦ మేటిమగలు
కాలదండముగో ♦ ధుగదాచండంబు, సనిఁ ద్రిప్పి యాము నా ♦ తాత్మజుండు
నిండ్రుచంతోడినాని ♦ నిట్టులుచెసిన,పిదయుగాండీవంబు ♦ వేఁడిసిసుగు

తే. కలను వసుఁ డందు విజయంబు ♦ కలదు నాకి, కాజరాసంధు నంతలో ♦ నాజి కోర్చి
నట్టిజగజెట్టి నెదిరింప ♦ నలతి గాదు, కాన నాపాండ్యో సంధిఁ ♦ గసు మహీశా. 209

క. శాంతి మనోదుఃఖములఁ, శాంతింపఁగఁ జేయు శాంతి ♦ సౌఖ్యం బూసఁగు
శాంతి మహాయశమున కగు, శాంతికిఁ బురు డెద్ది లేదు ♦ జగతీపతీ. 210

మత్త కోకిలము. వారు వీరును శాంతిఁ గైకొని ♦ వైరమున్విడ నాచుచున్
[illegible]ము లట్టులుండఁగ ♦ జేయు మీ యవివేక

ధారుణీస్థలి నీవు నీ ప్రజ ♦ చాన నొప్పగ శ్రేయముల్
భూరికీర్తి నెసంగు చుందురు ♦ పూరువంశవిభూషణా. 211

వ. అని గావల్గణంబున విదుర్మంప చేసినహితోపదేశంబు పుత్రహితైషి యగుధృతరాష్ట్రుండు గ్రహింప కుండె నని. 212

క. జనమేజయజనపతికిన్, మునివైశంపాయనుండు ♦ మున మెనయ బొదల్
వినిపించె సభాపర్వం, బుగ లకథ యెల్లఁ దెలియఁ ♦ బూర్ణప్రజ్ఞన్. 213

వ. అనిన విని నైమిశారణ్యవాసు లవలీనృత్తాంతంబు నెన్నఁ మని సూతు నడుగుటయును. 214

ఆశ్వాసాంతము.

మ. ప్రతివృష్టింబు నేఁడు పూఁ తుఱుముమేఘం బెక్కు తాఁ బారి
ప్రతులంబం గలసారి మెల్ల నిటు లొ♦స్పం గూర్చి నానేర్చి
ట్లతిభక్తిన్ భవదంఘ్రిపద్మయుగళం బర్చించితిన్ దీని ని
చ్చితచిత్తంబు నాఁ గించి నెలిమిం ♦ జేకొమ్ము లోకేశ్వరా. 215

మాలిని. నిరుపమగుణభూషా ♦ నిత్యకల్యాణవేషా
సురమునిజనపోషా ♦ శుద్ధసత్త్వప్రమోషా
సరసమధురభాషా ♦ సాసితాత్మీయతోషా
భరితజగదధీశా ♦ భవ్యతేజోవిశేషా. 216

గద్యము.

ఇది శ్రీమదధునాతనోభయకవిమిత్ర వేంకటయజ్వాగ్రిపుత్ర
సమారాధితవిబుధరాజ శ్రీపాదకృష్ణమూర్తి కవిరాజ
ప్రణీతంబు బయిన శ్రీకృష్ణభారతంబునందు
సభాపర్వంబున సర్గంబును
సమాప్తాశ్వాసము.

శ్రీ.